ADUA102B145

సంపాదకుని పీఠిక

"ఇదం కవిభ్యః పూర్వేభ్యో నమోవాకం ప్రశాస్మహే".

ఈ రెడ్డిసంచిక, ఆంధ్రేతిహాస పరిశోధకమండలివారు తెలుగులో ప్రచురించిన, నాలుగవ గ్రంథము. ఇది కాకతీయ రాజ్యము నాశనమైన తరువాత ఆంధ్రదేశము లోని విశేషభాగము నేలిన రెడ్డిరాజుల చరిత్రము. ఇందులో, క్రీ. శ. 1323 మొదలు కొని క్రీ॥ శ॥ 1440 వరకు, సుమారు ఒక శతాబ్దకాలములోని ఆంధ్రదేశ చరిత్రము కలదు. రెడ్డిరాజులు కొండవీడు రాజధానిగా ఆంధ్రదేశము లోని పెక్క భాగములను ఏలిరి. రాజమహేంద్రవర రెడ్డిరాజ్యము ఈకొండవీటి రాజ్యాంతర్భాగమే. ఈ సంచిక యందు రాజకీయ చరిత్రమును గూర్చిన వ్యాసములును, వాణిజ్య, సాంఘికాదివిషయము లకు సంబంధించిన వ్యాసములును, రెడ్డిరాజులు పోషించిన కవులను గూర్చిన వ్యాసము లును కలవు. ఇందలి సంపాదకీయ వ్యాసములను వ్రాయుటలో నేను పూర్వచరిత్ర కారుల గ్రంథము లన్నిటి సాహాయ్యమును పొందితిని. కీర్తిశేషులు కందుకూరి వీరేశ లింగంపంతులు, కొమర్రాజు లక్ష్మణరావు, చిలకూరి వీరభద్రరావు, జయంతి రామయ్యపంతులుగారలు రెడ్డిరాజులు, వారి కవులను గూర్చి వ్రాసిన వ్యాసములును, ప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు, డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు, బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మొదలగువారు వ్రాసిన అమూల్య వ్యాసములును, నాకు ఎక్కువగ తోడ్పడినవి. వీరికి నేను మిక్కిలి కృతజ్ఞుడను. నాకు రెడ్డిచరిత్రమందు అభిమానమును కలుగజేయుటకు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి శృంగారశ్రీనాథము కారణము. శ్రీశాస్త్రిగారు నాకు గురుతుల్యులు.

ఈ వ్యాసములను వ్రాయుటలో, ఎపిగ్రాఫియా ఇండికా, దక్షిణ హిందూదేశపు శాసన సంపుటములు, ఇండియన్ ఆంటిక్వరీ మొదలగు గ్రంథములు ఉపకరించినవి.

"రెడ్డిరాణి" పత్రికాధిపతులు కీ॥శే॥ మల్లిడి సత్తిరెడ్డిగారును, "భారతి" పత్రికాధిపతులు విశ్వవాణులు కీ॥శే॥ కా. నాగేశ్వరరావుగారును, వారిపత్రికలలో ప్రకటింపబడిన శాసనములను, కొన్ని వ్యాసములను, ఇందు నేను ప్రకటించుటకు అనుజ్ఞ నిచ్చిరి. వారికి నేను కృతజ్ఞుడను. ఈ సంచిక ప్రకటనలో అయిన ఆలస్యమును గూర్చి మండలి గౌరవకార్యదర్శిగారు వారి విజ్ఞాపనలో తెలియుపరచినారు.

ఈ సంచిక నేను ఇప్పటికయినను ప్రచురించుటకు శ్రీ రాళ్ళబండి సుబ్బారావు, శ్రీ మల్లిడి అన్నారెడ్డిగార్లు చేసిన ప్రోత్సాహ సాహాయములే ప్రధాన కారణములు. ఈ సంచిక భిన్నకాలములయందు భిన్న ముద్రాణాలయములయందు ముద్రింపబడుట చేతను అచ్చుపత్రికలు దిద్దుటలో నాలోపముచేతను అనేక తప్పులు పడినవి. వానికి చదువరులు నన్ను మన్నింప ప్రార్థించెదను. తప్పొప్పులపట్టిక ఇందు ప్రకటింపబడినది.

వడ్డాది అప్పారావు,
సంపాదకుడు

మండలి గౌరవకార్యదర్శి విజ్ఞాపన.

శ్రీ రాజమహేంద్రవరమున సుమారు 25 సంవత్సరములకిందట మాఆంధ్రేతిహాస పరిశోధకమండలి స్థాపింపబడుటయు, మేము ఆంగ్లమున ప్రకటించిన 60 చరిత్రాత్మక మగు పరిశోధకభాగములును, ఆంధ్రమున యింతవరకును ప్రకటించిన 3 చారిత్రిక సంచికలును విద్వల్లోకమునకు తెలిసినవిషయములే. 1939 లో ఈగ్రామమున రెడ్డిరాజ్య వర్ధంతినిజరిపి అనేక కారణాంతరములచేత రెడ్డిసంచికను యింతవరకును ప్రకటింపలేక ఇప్పుడు మండలివారు ప్రకటించి సఫలీకృతులగుట ముదావహము.

మాకీసందర్భమున ఆహ్వానసంఘాధ్యక్షులుగానుండి సహాయపడినట్టియు, శ్రీశ్రీశ్రీ గద్వాల్ మహారాణిగారివల్ల 500 రూపాయిలు మండలికి విరాళముగా నిప్పించినట్టియు, శ్రీ డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారికిని, మాచేవేర్పాటుచేయబడిన చారిత్రకవస్తుప్రదర్శనమును బహిర్గతమొనర్చిన అప్పటిజిల్లాకలెక్టరు శ్రీ యం.వి.సుబ్రహ్మణ్యం, ఐ.సి.యస్ గారికిన్ని, ప్రదర్శనమున పాల్గొన్న మద్రాస్ ఆర్కెలాజికల్ శాఖవారికిన్ని, రెడ్డిరాజ్యవర్ధంతిసభకు అధ్యక్షులుగ నుండి జయప్రదముగ సభను నడపింపగలిగిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారికిన్ని, యీ పనికై దయతో విరాళములనిచ్చిన మహాజనులందరకున్ను (విరాళముల నొసంగినవారిపేర్లు, మొత్తములు యిందు ప్రకటించబడినవి) ముఖ్యముగా మా మండలికి అధ్యక్షులును రాజపోషకులును ఇదివరలోనిచ్చిన భూరివిరాళములకు తోడుగా ఇప్పుడు తిరిగి రు 116 లు ఇచ్చిన శ్రీ న్యాపతి కామేశ్వర రావుపంతులుగారికిన్ని, మా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు. మండలి సంపాదకాయములనుబట్టి ఊరేగింపుటుర్సవము, (నాగస్వరము, వేదపఠనములతో) రెడ్డికాలమునాటి

గ్రంథములను (శ్రీనాథుడు, ఎట్టాపగడ మొకలగువారి గ్రంథములు) పల్లకీయందుంచి రాజవీధిగుండ ఊరేగించుట, అప్పటి మండలి కార్యకర్త శ్రీ భావరాజు వేంకటకృష్ణారావు గారివల్ల కార్యనివేదికను సభ్యులకు సమర్పించుట, చారిత్రిక వస్తుప్రదర్శనముయొక్కయు శ్రీ రెడ్డిరాజ్యవర్ధంతియుత్సవమున పాల్గొన్న ముఖ్యసభ్యుల ఛాయాపటములను తీయించుటయు, చారిత్రిక సారస్వత మహాసభలు రెండురోజులు జయప్రదముగ జరిపినతరువాత కొండపు పరిశోధకులచే రెడ్డిచారిత్రిక ప్రదేశములకు పరిశోధకయాత్రలు జరుపుటయు జరిగినవి. ఈ గ్రంథమున ప్రకటించిన కొరుగొండ దేవాలయపు చిత్రములు ఆర్కైలాజికల్ శాఖవారి అనుమతితో ప్రకటింపబడినవి. మండలికి విరాళములు సంపాదించినవారిలో ముఖ్యులు శ్రీ మల్లిడి అన్నారెడ్డి, యమ్.ఏ., ఎల్.ఎల్.బి., గారైయున్నారు. సంపాదకులయొక్క యితరపనితొందరలవల్లనేమి, ముద్రణాలయములలో జరిగిన ఆలస్యములవల్లనేమి, యుద్ధకాలపు అలజడుల వల్లనేమి, ఈ రెండు మాడు సంకలనములనుండి అముల్లోనున్న కాగితపు నిబంధనలవల్లనేమి, విరాళములనిచ్చిన దాతలున్న, చదువరులున్న ఎంతకుతూహలపడినను యింతవరకును మేమీ రెడ్డిసంచికను ప్రకటించలేకపోయినందుకు మిక్కిలి చింతిల్లుచున్నారము. దానునితప్ప దండముతో సరియనునట్లు ఆలస్యముగనైనను యీ గ్రంథమును విద్వల్లోకమునకందజేయగలిగినందులకు సంతోషించుచున్నాము. ఇదివరకే ఆలశ్యముగుటచేతనున్న, ముద్దముద్దకబిస్కిల్లాయనునట్లు ఒకొక్కపుటకు అధమము ఒకొక్కవారమూ ఆలశ్యమగుటచేతనున్న, కొన్నివ్యాసములను ప్రకటింప వీలులేకపోయినది. వ్యాపకర్తలు మన్నింతురుగాక.

ఈ మండలిలో ముఖ్యసభ్యులును, కమ్మవారి చరిత్ర గ్రంథకర్తయు అగు శ్రీ కొత్త భావయ్య చౌదరిగారు ఎంతో ప్రయాసతో వ్రాసివంపిన రెడ్డిచరిత్ర మను పద్యరచనమును మాత్రము చిగురున అచ్చొత్తించగల్గినందుకు సంతోషించుచున్నాము.


ఇట్లు బుధవిధేయుడు,
రాళ్లబండి సుబ్బారావు,
ఎం.ఏ., ఎల్.టి., ఎం.ఇ., యస్., (రిటైర్డు)
గౌరవ కార్యదర్శి.

12—8—1947,
ఆంధ్రేతిహాస పరిశోధకమండలి,
రాజమహేంద్రవరము.

రెడ్డిసంచిక — తప్పొప్పుల పట్టిక.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
12.	—	pursucd. Gat	pursued. Gate
20.	10	1317	1351
20.	16	13	1359
32.	Fn.	వ్రితొప	వ్రితాప
52.		ఫుట్‌నోట్ 27	25
		ఫుట్‌నోట్ 26 లో కళింగసంచిక— 25 ఫుట్‌నోటు	{ Local Records Vol. II-210. తీసివేయుడు
119.	18	దళమ	దళము
120.	24	యిసడ్డ	యసడ్డ
123.		12 ఫుట్‌నోటు	తీసివేయుడు
225.		(హెడ్డింగు) రెడ్డిరాజులనాటి సాంఘికచరిత్ర	పదునాల్గవ శతాబ్ది పూర్వపు రెడ్డిపీరుల యున్నతి.
303.	14	"వీలులేదు" తర్వాత	"దొరకిన యాశాన సంహితా భాగములో నట్టిశ్లోకము కానరాదు". అను మాటలు చేర్చవలెను.
307.	25	యుధార్ధారః	యుధార్థాకరః
311.	5	పారస్వతపత్రిక	సారస్వతసర్వస్వపత్రిక
315.	13	గూర్చినాడు	నోర్చినాడు
328 వ పేజీ తరువాయి		331 వ పేజీలో 3వ పంక్తినుండి చదువవలెను.	
333 వ పేజీ 4వ పంక్తితర్వాత		329 వ పేజీ మొదటినుండి చదువవలెను.	
354.	28	దావక్రాంత	దానక్రాంత.
	29	భూయిష్ఠ	భూయిష్ఠ

తప్పు.	ఒప్పు.	తప్పు.	ఒప్పు.
367.	369.	371.	373.
368.	370.	372.	374.
369.	371.	373.	375.
370.	372.	374.	376.



శ్రీ న్యాపతి కామేశ్వరరావు పంతులుగారు, బి.ఏ.,బి.ఎల్.,
ఆంధ్రోత్తిషాస పరిశోధకమండలి అధ్యక్షులు,
రాజపోషకులు.



డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి, ఎం. ఎ.(కాంటబ్) డి. లిట్.(ఆంధ్ర)

ఆంధ్రవిశ్వకళాపరిష దు[illegible] రెడ్డిరాజ్య జయంత్యుత్సవమున కాహ్వాన సంఘాధ్యక్షులు.

విషయసూచిక.

వ్యాసములు.—వ్యాసకర్తలు.

		పుటలు.
1.	రెడ్డి చరిత్రము.—వడ్డాది అప్పారావు- సంపాదకుడు	1—96
2.	రెడ్డపదోత్పత్తివికాసము.—కందూరి ఈశ్వరదత్తు బి.ఏ.,	97—118
3.	శ్రీ రెడ్డిరాజప్రశస్తి.- మహాకవి కాళ్ళకూరి హనుమంతరావుపంతులు	119—120
4.	వంట-దేసటి మహాన్వయము—వడ్డాది అప్పారావు-సంపాదకుడు	121—141
5.	రెడ్డిజయంతి.—మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి	142—144
6.	కొప్పులవంశము.— వడ్డాది శ్రీరామచంద్రమూర్తి, ఎం.ఏ.బిఇడి.	145—162
7.	ఆవచి తిప్పయసెట్టి.— కొమరువోలు వెంకటసుబ్బారావు, బి.ఏ.,	163—200
8.	రెడ్డిరాజులనాటి సాంఘికచరిత్ర.— అష్టావధాని, విద్వాన్: అంటి సూర్యనారాయణశ్రేష్టి, ఎమ్.ఎ.బి.యిడి.,	201—219
9.	వదునాల్గవ శతాబ్ది పూర్వపురెడ్డివీరుల యున్నతి. కొత్త భావయ్యచౌదరి	220—226
10.	రెడ్డిరాజుల తొల్లిటిశాసనములు.— డాక్టర్ నేలటూరు వెంకటరమణయ్య, ఎం.ఏ.పి.హెచ్.డి.	227—233
11.	వనంతోత్సవము.— డిటో.	234—238
12.	వామన భట్టబాణుడు.— సాగి వెంకటనరశింహము, ఎం.ఏ.	239—251
13.	ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశము-కీళాంబి రాఘవాచార్యులు, ఎం.ఏ.బి.ఎల్.	252—267
14.	శ్రీనాథమహాకవి— బండారు తమ్మయ్య.	268—352
15.	కాటయవేమునిశైదుష్యము.— వ్యాకరణవిద్యాప్రవీణ విద్వాన్: చిలుకూరిపాపయ్యశాస్త్రి.	353—367
16.	శిష్టలీలావిలాసము.— నిడుదవోలు వెంకటరావు, ఎం.ఏ.	368—376
17.	కుమారగిరిరెడ్డి నూతన అనవర్తికామ్రశాసనము.— కాళ్ళబండిసుబ్బారావు, ఎం.ఏ.ఎల్.టి.ఎం.యి.యస్.	377—387

18. రెడ్డిపదోత్పత్తివికాసము.— కుందూరి ఈశ్వరదత్తు, బి.ఏ., 388—392
19. కోరుకొండరెడ్డిచరిత్రము.— వడ్డాదిఅప్పారావు, సంపాదకుడు 393—398
20. ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము.— శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి. 399—413
21. అధ్యక్షోపన్యాసము.— శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి. 414—430
22. రెడ్డిఆధునికవిధి.— డాక్టర్: పర్. కట్టమంచి రామలింగారెడ్డి,
ఎం.ఏ.(కాంటబ్)వైస్ ఛాన్సలర్ ఆంధ్రా యూనివర్సిటీ. 431
23. గీతిక.— కవికొండల వెంకటరావు. 431
24. రెడ్డిరాజ్యవర్ధంతి.— శతావధాని, కవిభూషణ, కృత్తివెంటి
వెంకటసుబ్బారావు, ఎం.ఏ. 431
25. పద్యములు.—మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ. 432
26. రెడ్డిపౌరుషము.— బండారు తమ్మయ్య 432—433
27. రాజమహేంద్రివరరెడ్డిరాజ్యము.- వడ్డాది అప్పారావు, సంపాదకుడు 433—440

విషయసూచిక.

అనుబంధము—శాసనములు.

			పుట.
1.	వర్వేరుశాసనము.	I	1
2.	నకరికంటి శాసనము.	II	2
3.	చీమకుర్తిశాసనము.	III	2—3
4.	మంచాళ్ళశాసనము.	IV	3—9
5.	ముట్లూరిశాసనము.	V	9—11
6.	ఆతుకూరిశాసనము.	VI	11—13
7.	పెరవలి శాసనము.	VII	13—14
8.	అమరేశ్వరాలయ శాసనము.	VIII	14—
9.	రెడ్డిమల్లవరపు శాసనము.	IX	15—
10.	వేమవరం శాసనము.	X	15—16
11.	వేల్పూరి శాసనము.	XI	17—19
12.	అన్నపోతరెడ్డిదాక్షారామశాసనము.	XII	19—
13.	మోటుపల్లిశాసనము.	XIII	19—20
14.	కొల్లూరి శాసనము.	XIV	21—24
15.	కోడూరి శాసనము.	XV	24—25
16.	అమరావతి శాసనము.	XVI	25—28
17.	కొల్లూరి శాసనములోనిశ్లోకము.	XVII	28—
18.	నాగళ్ళకోడితాటిపల్లిశాసనములు.	XVIII	28—
19.	ఉప్పుగల్లుశాసనము.	XIX	29—30
20.	దృజ్జవరపుశాసనము.	XX	30—33
21.	వాడపల్లిశాసనము.	XXI	35—
22.	పర్వవరం శాసనం.	XXII	35—
23.	శాఖ్లూరి శాసనము.	XXIII	35—36

రెడ్డిసంచికకు విరాళములనిచ్చిన దాతలు.

1.	శ్రీశ్రీశ్రీ గద్వాల మహారాణి సాహెబాగారు	రు. 500/-
2.	శ్రీ తటవర్తి సీతారామశ్రేష్ఠిగారు	50/-
3.	పి. హెచ్. రామారెడ్డిగారు, మదార్సిమహారాజధాని డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చరు.	25/-
4.	శ్రీ ద్వారంవూడి శేషయ్యగారి కుమార్డు వెంకన్నగారు, తొస్సిపూడి	25/-
5.	శ్రీమతి ద్వారంవూడి వెంకటాద్రియాడుగారి భార్యా బుచ్చయ్యమ్మగారు	25/-
6.	శ్రీ పసలవూడి రెడ్డిమహాజనులు— డాక్టరు కె. బి. రెడ్డిగారిద్వారా	116/-
7.	శ్రీ కొవ్వూరి సత్యనారాయణరెడ్డిగారు, బలభద్రిపురపు పంచాయితీబోర్డు ప్రసిడెంటు	25/-
8.	శ్రీ సత్తి చినవెంకటరె[illegible] వెదురుపాకసావరం	25/-
9.	శ్రీ సత్తి సుబ్బన్న[illegible]డ్లగార్లు, సావరం	25/-
10.	శ్రీ మలిరెడ్డి వీరాస్వామిగారి కుమార్డు సుబ్బిరెడ్డిగారు, పండలపాక.	40/-
11.	శ్రీ మల్లిడి శేషయ్యగారి కుమార్డు అబ్బాయిగారు, పండలపాక	30/-
12.	శ్రీ ద్వారంపూడి వెంకయ్యగారు, సావరం	25/-
13.	శ్రీ కొవ్వూరి అబ్బాయిరెడ్డిగారు, బలభద్రిపురం	25/-

రెడ్డిసంచిక.

రెడ్డి చరిత్రము

వడ్డాది అప్పారావు

1

కాకతీయరాజ్య చరమదశ.

క్రీ॥ శ॥ 13 శతాబ్దాంతమువరకును వింధ్యాద్రికి దక్షిణమున నున్న భారతీయ స్వతంత్రరాజులు మహమ్మదీయుల సంసర్గము లేక వర్ణాశ్రమధర్మముల ననుసరించి, ప్రజారంజకముగా పరిపాలన నడపుచుండిరి. ఖిల్జివంశపు అలాఉద్దీను పరిపథమున దక్షిణహిందూస్థానమందలి దేవగిరి యాదవరాజ్యముపై క్రీ॥శ॥ 1294వ సంవత్సరమున దండెత్తెను. క్రీ॥శ॥ 1302వ సంవత్సరములో నాతడు త్రిలింగదేశమును జయించుటకు ఉలూగ్‌ఖానుఅను సైన్యాధిపతి నంపెను.[1] సుల్తానుసైన్యములు ఓరుగంటికోటను ముట్టడించెను. కొందరు మహమ్మదీయచరిత్రికారుల మతమున ప్రతాపరుద్రుడు ఉలుగు ఖానుతో సంధిచేసుకొని కప్పముల నిచ్చి పంపివేసెను కాని ఈదాడివలన సుల్తానుకు త్రిలింగదేశము స్వాధీనము కాలేదు. అందుచే త్రైలింగదేశమును జయించి వశము చేసుకొనుటకు సుల్తాను 1309 సంవత్సరమున అల్లాఉద్దీను తన సుప్రసిద్ధ సేనానియగు మాలిక్కాఫూరును రెండవసారి పంపెను. మాలిక్కాఫూరు విశేషమగు సైన్యముతో ఓరుగంటికోటను ముట్టడించెను. కొంతకాలము ముట్టడిజరుగగా, ప్రతాపరుద్రుడు సంధి

---

1. "In the year 702 H (1302—1303) the Imperial army marched against Tilang. When they reached their destination, the Rai of Tilang — who had under him innumerable elephants, horse and foot dared not oppose the Imperialists and took shelter in the fort. The Royal forces beseiged the fort and laid waste and plundered the surrounding country. The Rai of Tilang sought for quarters and having sent elephants and treasure as a present, made his homage. The Imperial army returned to Delhi.

Tarikh-i-Mubarakshahi — P. 78.

చేసుకొనెను. ఈ దాడివలనకూడ ఢిల్లీచక్రవర్తుల ఉద్దేశములు నెరవేరలేదు. త్రిలింగ సామ్రాజ్యముక్షీణించలేదు. సుల్తానుకు రాజ్యము వశముకాలేదు. అందుచే అల్లాఉద్దీను చనిపోయినతర్వాత కుతుబుద్దీన్ ముబారక్‌షా తన సేనాని ఖుస్రూఖానుని 1318 సంవత్సరమున ఓరుగంటికోట నాక్రమించి, దేశము వశముచేసుకొనుటకు పంపెను. ఈదాడి కూడ ఏమియు కార్యకారికాలేదు. కుతుబుద్దీన్ ముబారక్‌షా చనిపోయిన తరువాత ఘియాసుద్దిన్‌తుఘ్లుక్ చక్రవర్తి తనకుమారుడైన ఫక్రుద్దీన్‌జూనా అనెడి ఉలుగుఖానును 1321 సంవత్సరములో తిరిగిపంపెను. కాని కొలదికాలము ముట్టడిజరిగిన తరువాత ఉలుగుఖాన్ ఎవరికిని తెలియకుండ ఢిల్లీపలాయనమయ్యెను. 1323 వ సం॥రమున తిరిగి మరల ఉలుగుఖాను ఓరుగల్లును ముట్టడించి, కోటలోనికి జొచ్చి, ప్రతాపరుద్రుని చెఱగొని, బందీగా ఢిల్లీకి మాలిక్‌బీడర్ అనుసేనాని వద్దిలో పంపెను. కొందరి మహమ్మదీయచరిత్రికారులమతమున, త్రిలింగదేశమంతయు సుల్తానుస్వాధీనమై, ఆతనియధికారులపాలనములోనికి వచ్చెను. జియాఉద్దీన్ బార్నీ అను చరిత్రికారుని ప్రకారము ఓరుగంటికి సుల్తానుపూరు అను నామకరణము చేయబడెను. ఈదాడితో కాకతీయ సామ్రాజ్యము కూలిపోయెను. ప్రతాపరుద్రుడు కొందరి మహమ్మదీయచరిత్రకారుల ప్రకారము ఢిల్లీకిపోవుమార్గమునసే మరణించెను.[2] ఇది క్రీ॥శ॥ 1323 నాటిమాట.

ప్రతాపరుద్రుడు బందీగా కొనిపోబడినతరువాత తిరిగి స్వదేశమునకు వచ్చెనా? రాజ్యము తిరిగి ఏలెనా? అను విషయము చాల సంశయములకు లోనైయున్నది. క్రీ॥శ॥ 1323 సంవత్సరముతరువాత కూడ నాతడుబ్రతికియుండి రాజ్యమేలినటుల కొన్ని శాసనములబట్టి సందేహము కలుగుచున్నది. క్రీ॥ శ॥ 1326 సంవత్సరమునాటి కొలని రుద్రుని శాసనమొకదానిలో ఆతడు తనస్వామి ప్రతాపరుద్రుని పుణ్యమునకు దాన మిచ్చినట్లు తెలుపుచున్నది.[3] బళ్ళారిజిల్లాలోని హంపీగ్రామములోని నరసింహస్వామి దేవాలయములోని మహాసామంతజగధాళ ఇమ్మడి దేవరడ్డిపుత్రుడు పోలిరడ్డి దండనాయకుడు ప్రతాపరుద్రదేవ మహారాజులు ఓరుగంటను పృథ్వీరాజ్యము చేయుచుండగా శక. 1248 లో నృసింహస్వామికి రజితచషక సమర్పించివేయించినటుల మరియొకదాన

---

2. Elliot & Dowson Vol. III page 367 "when Sultan Mahomed sent the Rai of Telingana to Delhi the Rai died upon the road."

3. E. R. no. 308 of 1915.

శాసనముకన్పట్టుచున్నది. 4 వీనినిబట్టి ప్రతాపరుద్రుడు 1323 సంవత్సరముతరువాత ఓరుగంటినుండి రాజ్యము సాగించునటుల కనుపట్టును. కాని వీని ప్రామాణ్యమింకను పరిశోధింప తగియున్నది. కాకతి ప్రతాపరుద్రుడు బందెనుండి సుల్తానుచే సగౌరవముగ విడిచిపెట్టబడి మంత్రిన కాళేశ్వరసమీపమున విడిసియుండ రాజగురువు శివదేయ్య రాజునుదర్శించి ఓరుగంటిప్రయాణము నిలపి రాజుతమ్ముడు అన్నమదేవుని, సామంతులను, ప్రజలను మంత్రిన కాళేశ్వరమునకు రప్పించినటులను, రాజచటనేయుండి యోగయుక్తుడై శివలోకము చేరెననియును, ప్రతాపచరిత్రమునందు వ్రాయబడినది. ప్రతాపరుద్రమహారాజు తిరిగి స్వదేశముచేరి విరాగియై, స్వచ్ఛందముగ దేహము చాలించినటుల పైదానినిబట్టి గ్రహింపవచ్చును. ప్రస్తుతమున్న చారిత్రికాధారములతో ప్రతాపరుద్రుడు తిరిగి రాజ్యముచేసెనని విశ్వసించుటకు అవకాశము చాలదు. 5

కాకతీయులనాటి రాజ్యాంగము.

భారతీయరాజ్యతంత్రమునందు స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలములనెడివి ఏడును రాజ్యాంగములు. వీనియందు రాష్ట్రమనగా రాజు ఏలుబడినెఱపుచున్న దేశము. కాకతీయులకాలమున రాష్ట్రము, వ్యవహార, పరిపాలనాసౌకర్యస్థితులననుసరించి, గ్రామము, నగరము, పట్టణము, స్థలము, సీమ, నాడు మొదలగు భేదములతో నొప్పుచుండెడిది. ప్రజాసంరక్షణార్థమును, బలకోశాదులగు పుష్టికిని, శత్రువుల పరిభవించి వారిని భంగపరచి వారిసేనలను నాశనముచేయుటకును, యంత్రాదిసాధనపరికల్పితమైన దుర్గము పరిధానరాజ్యాంగము. భారతీయరాజనీతిలో దుర్గరచన, సంరక్షణములు అతిముఖ్యమై

---

4. రెడ్డికులనిర్ణయచంద్రిక. పుట 88 89, ఈ శాసనము గవర్నమెంటు శాసనశాఖవారిచే ప్రచురింపబడినట్లు తోచదు. ఈ ప్రోలరెడ్డి శాసనమింకొకటి రెడ్డికులనిర్ణయచంద్రికలో నీయబడినది. పుట 90.

కాకతీయసంచిక అనుబంధములోకూడ ఈ శాసనపు నకలీయబడినది. పుట 88.

పైయాధారముల ప్రామాణ్యము చాల సంశయాస్పదము. కాకతీయరాజ్యము క్రీ॥ శ॥ 1323 తో అంతమయ్యెనని మనము రూఢిగా నమ్మవచ్చును.

5. ఈవ్యాసము నేను వ్రాసినపిమ్మట శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 1942 సంవత్సరము మార్చినెల భారతిలో పోలయనాయకుని విలస శాసనోపోద్ఘాత వ్యాసము ప్రకటించినారు. శాసనమందు స్పష్టముగ ప్రతాపరుద్రుడు ఢిల్లీకి బందీగా కొనిపోబడుచుండగా నర్మదాతీరమున చనిపోయినట్లు తెలుపబడినట్లు వారు వ్రాసినారు. దీనినిబట్టి ప్రతాపరుద్రుడు తిరిగి స్వదేశమునకు వచ్చినటులగాని పరిపాలించినటులగాని ఊహించుటకు వీలులేదని స్పష్టము.

నవి. కాకతీయుల కాలములలోగాని మరియెన్నడు గాని దుర్గము సీమాదులవలె రాష్ట్ర విభాగముకాదు. [6] కాకతీయు లీరాజ్యాంగవిధానము ననుసరించియు ఆకాలపు దేశస్థితి గతుల పరిగణించియు, తమదేశమునందు శత్రుదుర్భేద్యములగు తావులలోను, కొండలపైనను దుర్గముల నిర్మించియుండిరి. వారు పరభూము లాక్రమించి రాష్ట్ర మును వృద్ధిపరచినపుడు, శత్రుదుర్గముల నాక్రమించుకొని, దుర్గమములుగా చేసి తమనాయకుల వశముచేసి, తద్ద్వారా పరిపాలన నడపుచుండిరి. ఈనాయకులీ దుర్గముల నుండి తమతమ స్వాధీనమందున్న సీమాదుల నేలుచుండిరి. కాకతి చక్రవర్తులకాలమున త్రైలింగరాజ్యమువందు ఇట్టివి డెబ్బదిరెండు దుర్గములుకలవు.[7] అవిచక్రవర్తిబంధువులును, ఇష్టులును, ధీరోత్సాహులు నగు సామంతనాయకుల అధీనమందుండెడివి. ఈనాయకులు

---

6. Dr. N. Venkataramanayya observes in his Vizayanagara Origin of the City and Empire page 107. "It is evident that the highest district was Durga: and sima and Nadu came after it".

7. "నానాదుర్గాధీశ్వరులైనదేశాధిపతులు" ప్రతాపచరిత్రము, ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక vol. 7p.2 9 మరియును కొలనియాది గణపతి కృతమైన శివయోగసారమున పీఠికాభాగములో అనేక చరిత్రాంశము లెమిడియున్నవి. దీనిలో

క. ఆహవమున వారురిపువ్యూహంబులు సడలుపఱచి యొక్కటగొనరే
బాహాత్తరిదుర్గంబులు సాహసులై రుద్రమాంబ శౌర్యము కతనన్,
కాకతీయ సంచిక అనుబంధము పుట 13. సుభాషి పుట 26.

సీ. కాకతరుతాళ్రింబ గాదిలిసుతయైన రుయ్యంబ బెండ్లాడి రూఢికెక్కి
అద్రిజలకుమాంబలన విలసిల్లెడు కులభామినుల మక్కువ వరించె
వడిఁ దాగెలిచిన డెబ్బదిరెండు ఘనదుర్గములెల్ల దనబంధువుల నిలిపె.

కాక. సంచిక అనుబంధము పుట 14; సుభాషి. పుట 28.

సీ. ధరణి పత్రాపరుద్రవిభుడు.....బాహాత్తరి దుర్గనాయకుడు నగుచు
ఘనముగ నాయగదావిభుడై చిరమతిరాయచౌహత్తమల్లుడగుచు
మాండలికచౌహత్తమల్ల శృంగారుడై వెండియు నిరువత్తుగండడగుచు.

కాక. సం. అను. పుట 10. సుభాషి. పుట 34.

లక్షలకొలది కాల్బలములను, వేలకొలది గుట్టివుబలములను సేకరించి చక్రవర్తికి పర భూములాక్రమించుటయందును, శత్రురాజులు రాష్ట్రముపైనెత్తివచ్చిన ఎదిరించి యుద్ధ ముచేయుటకును సిద్ధులైయుండిరి. చక్రవర్తి వీరికి నాయకత్వమిచ్చుటచే వీరు ఏటేట ఆతనికి కప్పములు చెల్లించవలసియుండెను. ఇట్టినాయకులలో ముఖ్యులు ముప్పిడినాయ కుడు కొలని (ఇందులూరి) రుద్రదేవుడు రేచెర్లరుద్రుడు, జట్టయల్లంక, గొంకా రెడ్డి, ముషునూరి ప్రోలానాయకుడు దేసటి పోలయవేముడు, మొదలగువారలు.

కాకతీయరాజ్యము నాశనమైనవెనుక సుమారు 100 సంవత్సరములకు వాలియు బడిన అనితల్లి కలువచేఱు శాసనములో పరితాపరుద్రుడు చనిపోయినతరువాత త్రిలింగదేశములో నేమిసంభవించినదియును వర్ణించియున్నాడు.[8] "ఆపరితాపరుద్రుడు స్వచ్ఛందమరణమును (స్వేచ్ఛతో మరణమును) పొందగానే త్రిలింగభూమి యవన మయమాయెను. మహాజలములందు మునిగినభూమి నుద్ధరించిన ఆదివరాహమూర్తి వలె, పోలయనాయకుడు యవనోదరస్థమగుభూమిని పైకెత్తి పరిరక్షించెను. పోలయ నాయకుడు చనిపోయినవెనుక కాపయనాయకుడు ఆభూమిని పాలించెను.

---

8. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. సంపుటము 2 పుటలు 106_107.

"తస్మిన్ పరితాపరుద్రే స్వేచ్ఛయైవ స్వస్థానం యాతవతి।
అధసా భూర్యవన మయీ జాతైవాహో, మహమహోమహిమా ॥
వరాహవద్వారిధి వారిమగ్నాం ధరామ శేషాంయవనోదరస్థాం
సముద్ధరన్ పోలయనాయకేంద్ర స్తతః పరిత్రాపయతిస్మ తద్వత్ ॥
స్వగాతిథౌ పోలయభూమిపాలే విశ్వేశ్వరాజ్ఞా మధిగమ్యగత్వా
అపాలయత్కాపయనాయకేంద్ర స్తదియ్య రాజ్యం తరణి పరితాపః॥
అథపంచోత్తర సప్తతినాయక సంసేవ్యమాన పదపద్మః
కాపావనీశ్వరః శ్రీవిశ్వేశ్వర కరుణయా క్షితిమరక్షత్ ।
తురుష్కైర్యేత్ర సమా కాంతాస్తే చాన్యేకాపభూభుజా ।
అగ్రిహారాః పునరత్తా భూయోభువ మభూషయత్ ।
విశ్వేశ్వరాయ వివిధాం పరివిధాయ సేవాం యాతే విభౌదివిచతత్పద సేవనాయ ।
తైనాయకైస్వనగరాణ్యధి గమ్యసవై్వస్సంరక్షితా గతవిరోధిక భైస్వదేశాః ।
తేషాం వేమనశేశ్వరః క్షితిభుజాం ధర్మాత్మ నామగ్రిణీః॥

పైశ్లోకములోని స్వేచ్ఛయైవ అనుశబ్దమునకు, బంధ (కారాగారము) నుండి విముక్తుడై అని అర్థము చెప్పచున్నారు. అది సరియైనదికాదు. పరితాపరుద్రుడు (భీష్మునివలె) స్వచ్ఛంద మరణమును పొందెనని మాత్రమే దానియర్థము.

కాపానాయకుడు శ్రీ విశ్వేశ్వరునిఅనుగ్రహముచే, డెబ్బదియైదుగురు 9 నాయకులచే సేవింపబడుచు, భూమినిపాలించెను. తురుష్కులచే ఆక్రమింపబడిన అగ్రహారములను బ్రాహ్మణులకు పునర్దత్తముచేసియు దానముచేసెను. మరికొన్ని క్రొత్తఅగ్రహారములను గూడ ఆతడు భూదేవి కలంకారముగ నిచ్చెను. కాపానాయకుడు విశ్వేశ్వరునిపదముల గొల్చుటకై కైలాసమునకేగినపిమ్మట ఆ(డెబ్బదియైదుగురు)నాయకులు శత్రునాశనము గుటచే తమతమ నగరములకేగి పరిపాలనమొనర్చిరి. వారలలో వంటవంశోద్భవుడగు వేమనరేశ్వరుడొకడు.

---

9. ఈనాయకులసంఖ్య ఎంత? డెబ్బదిరెండా? డెబ్బదివీడా? ప్రతాపచరిత్రమునందును, వెలుగోటివారి వంశావళియందునునాయకులు డెబ్బదివీడుగురు. శివయోగసారపీఠికలో డెబ్బదిఇద్దరు. ఈశాసనములో డెబ్బది ఐదుగురు. ఇందేదియు నిజమని నిర్ధారణచేయలేము.

నాపద్దనున్న వెలుగోటివారివంశావళి వ్యాఖ్యానములో ఈక్రింది నాయకులు పేర్కొనబడినారు.

వారల సంఖ్య 72.

1. రేచర్ల పద్మనాయకుడు
2. మల్లేపపాత్రుడు
3. ఆనాచి మల్లేవుండు
4. అల్లురుద్రదేవుండు
5. మురారి మల్లేవుండు
6. సంగరాజు
7. మేదుకూరి రామనాథుండు
8. అమ్మనబోలి రుద్రదేవుండు
9. సోమరాజు రుద్రయ
10. నాచిరాజు భీమయ
11. సందాయ దేవుండు
12. పోతికంటి మైలు
13. ఇందుమాళి
14. కొండపర్తి గణపతిదేవుండు
15. దాదినాగదేవుని సమాదేవుండు
16. మహాదేవనాయని సమాదేవుండు
17. మల్లికార్జునసేండు
18. కొలిపాక నాగిరెడ్డి
19. తాడిపర్తి గన్నారెడ్డి
20. చంద మల్లారెడ్డి
21. బాచిబూచారెడ్డి
22. గడ్డి మన్నారెడ్డి
23. బాచిపెంచల మల్లారెడ్డి
24. బెడదకోట భైరవదేవుండు
25. కోవూరి నాచిదేవుండు
26. కాళయముగ్గండు
27. కొఱవి నిశృంగుండు
28. మగదల గణపతిదేవుండు
29. గుండయనాయుండు
30. చెఱకుతోట చెన్న
31. సట్లవారి బాలయ
32. కుమారగణపయ
33. యత్తడి బాలయ
34. గోన కోటారెడ్డి
35. మల్లాది పోతయ
36. మారయసాహిని

ఈ నాయకులెవరు?

కొందరుచరిత్రికారులు ఆంధ్రిదేశములో నాయంకర నాయకవ్యవస్థ కాకతీయుల పరిత్యేకసంస్థయనియును ఇది పరిపరిధముమున కాకతి రుదాంబ పరితాపరుద్రులకాల ములో పరివేశపెట్టబడెననియు తలచుచున్నారు.[10] ఇది సరికాదేమోయనితోచుచున్నది. ఈ వ్యవస్థ బహుపూర్వమునుండియు ఆంధ్రిదేశములోనున్నటుల దృష్టాంతముల నేకము లున్నవి. చాళుక్యులకాలములోను నాయకులునునాయంకరములునుకలవు. ఏపట్టములోను కాకతి రుద్రిదేవుని కాలములోను గణపతిదేవుని కాలములోను నున్నటుల సుస్పష్టము.

శా॥శ॥ 1191 లో కాకతిరుద్రిని అంగరక్ష బొల్లినాయంకులు తమస్వామి రుద్ర దేవ మహారాజులకు ధర్మంవుగాను తమ నాయంకఅములో కాంజకల్యాణ కేశవదే వరకు ధర్మంవుగా 10 వుట్ల క్షేత్రిము పెట్టెను.[11] కాకతిరుద్రిడు ఇందులూరి నానగా

---

37. రుద్రిదేవుండు
38. ఎట్టసాహిని
39. మచ్చరుద్రిదేవుండు
40. వీరభల్లుండు
41. త్రికంటుండు
42. పెదకూచి రుద్రిదేవుండు
43. చినకూచి రుద్రిదేవుండు
44. ఇండులూరి అన్నమదేవుండు
45. అప్పక మల్లేవుండు
46. చోక (చోడ) దేవుండు
47. కరిదేవుండు
48. దేవరాజు
49. వీరన్న
50. విస్సన్న
51. విశాలాక్షుండు
52. వీణెకొమ్మయ
53. వెంకశేశ్వరుండు
54. మల్లు
55. కరణకుమారుండు
56. గోవులపోచినేడు
57. నాగనాధుండు
58. రాణిక్యదేవుండు
59. గుండయంగండు
60. పామిరాజుయేలు
61. అభంగరాహుత్తరాయడు
62. అన్నమదేవుని వెంక
63. ఝుంట వెంక
64. గోవువెంక
67. మాచర్ల వాగువెంక
68. కాటమల్లువెంక
69. మంకుగన్న వెంక
70. పారువారబ్రిహ్మ వెంక
71. ఉండవిల్లువెంక
72. ధిట్టకాము వెంక.

పైవారలలో నానాజాతులవారున్నారు. బ్రిహ్మణులు, రెడ్లు, వెలమలు, కాయస్థులు, క్షత్రి యులు. వీరలలో చాలమంది చారిత్రికపురుషులుగానే కనుపట్టుచున్నారు. కొందరనుగూర్చి శాసనాధారములు కలవు. ఈ నాయకులవిషయమై పరిశోధనలింకను జరుపవలసియున్నది.

10. Vizayanagara Origin of the city and the Empire. P. 111.
11. S. I. I. IV Nos. 705· 707; 743 (of the year Saka 1158).

ర్యుని కుమారులు పెదమల్లనకు నాయకత్వమును, చిన్నమల్లనకు కరణికము ఇచ్చిన ట్లును శివయోగసారములో చెప్పబడినది.

"అనుమకొండపురంబు గాదని యావిభుండిల నోరుగ
ల్లను పురంబు ఘటించి యచ్చటి కచ్చుగా నరుదెంచి యు
మ్మనుజ నాథుడు నాయకత్వము మల్లమంత్రికి చిన్నమ
ల్లనకు ధారుణిపెద్దసంపత్తి నాతతంబున నిచ్చినన్." 12

రేచెర్లరుద్రుని ప్రధాని రాజనాయకుడు, గణపతిదేవునికాలమున మిక్కిలి ప్రసిద్ధిజెందిన సేనానాయకుడు. గణపతిదేవునికాలములోనే బయ్యనానాయకుడు చక్రవర్తి రెండవశరీరమని ఉప్పరపల్లిశాసనమున వర్ణింపబడెను. వీనినిబట్టి మనమీ నాయకవ్యవస్థ కాకతిరుద్రునికాలమునుండియు నుండెనని యూహింపవచ్చును. 13 ఈ వ్యవస్థ ప్రతాప రుద్రునికాలములో ప్రథమమున ప్రవేశపెట్టబడినట్లు ప్రతాపచరిత్రమున నున్నటుల శ్రీ డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు వ్రాసియున్నారు.14 కాని ప్రతాప చరిత్ర మున, గణపతికాలమునుండియు ఈవ్యవస్థ ఉండినటులనే వ్రాయబడియున్నది. అందు గణపతిమహారాజునాయకత్వము అనవర్తులపైబెట్టుటచే, ఓరుంగంటికోట పంరక్షణము మొక్కలోయినటులను, అన్నివిధములను అర్హులగువారికేనాయకత్వము ఇవ్వవలెనని నియమముండుట అవసరమనిప్రతాపరుద్రుడు, నిర్ణయించిపద్మనాయకులకు ఓరుగంటి కోటసంరక్షణ మొసగినట్లును చెప్పబడినది. 15

శ్రీవెంకటరమణయ్యగారు తాముముద్రిసుయూనివర్సిటీనిమిత్తము ప్రచురించిన వెలుగోటివారివంశావళిలో రుద్రాంబకాలములో నిది రేచెర్లప్రసాదిత్యునిచే ప్రప్రథమ మున అమలులోపెట్టబడినట్లుతెలచుచున్నారు. ఇదిసరికాదు.చతుర్థకులజులగు నాయకులకు

---

12. కాకతీయసంచిక అనుబంధము పుట 12.

13. Hyd. Arch. Series No. 3 Upparapalli Inscription.

14. See Introduction to Velugoti Vari Vamsavali page 4. "But tradition embodied in Pratapacharitram on the contrary gives credit to introducing this reform to Rudramba's grandson and successor Pratapa Rudra."

15. ప్రతాపచరిత్రము ఆం॥సా॥ప॥ప 7 పేజీ 287 "గణపతిమహారాజు నానావర్ణంబులవారికి నాయకత్వంబిచ్చుటంజేసి బహునాయకంబైయున్నదిగనుక మొక్కలోయెను. ఇందుకు, తగినయుత్తమజాతులువారుగాని నాయకత్వంబునకు అర్హులుగారని రాజిట్లనియె."

బలిజ, రెడ్డి, కమ్మ, వెలమ, మొదలగు ఉన్నతశూద్రజాతులకు చెందినవారలకు, మొదట నాయకుడు, నాయుడు, నాయక ఇత్యాదిబిరుదము కాకతీయులకు పూర్వమునుండియు వాడబడుచుండెను. రానురానుక్షత్రియజాతియును, క్షత్రియ సేనానాయకులును గతించగా, ఈ నాయకశబ్దము ఎక్కువగా నానాజాతినాయకులకును వాడుకలోనికి వచ్చినట్లు తోచెడిని. [16] కాకతీయులకాలములో కర్నిమముగా ఈ వాడుక ఎక్కువై వారియనంతరము విజయనగరసామ్రాజ్యపు రాజ్యాంగములో ఇది సైనిక వ్యవస్థలో ముఖ్యమైన విభాగమాయెను.

ప్రతాపరుద్రదేవచక్రవర్తి 1323 లో బందీగాకొనబడుటతో కాకతీయరాజ్యమంతమొందినను, రాజ్యాంగపు కట్టుబొట్టుమాత్రము సుస్థిరముగా నుండెను. కాకతీయనాయకులు తమతమ నాయంకరములలో నుండి, దేశము స్వాధీనములో నుంచుకొని పాలించుచునేయుండిరి. ఏలూరు మొదలు సింహాచల పర్యంతప్రదేశము ఇందులూరి రుద్రదేవుని పాలనలో నుండెను. వీరికిందఁ కొప్పులరెడ్లు పిఠాపురము రాజధానిగా, కొఠాము, తత్పరిసరప్రదేశముల నేలుచుండిరి. కోరుకొండ రాజధానిగా ముమ్మిడినాయకుడును, తొయ్యేటి ముఖ్యనగరముగా ముషునూరి కాపనాయకుని సోదరపుత్రుడు అనపోతరెడ్డియును, రేకపల్లి ప్రధానస్థానముగా, ప్రస్తుతపు భద్రాచలము పాలవంచ పరగణాల ముషునూరి పోలయనాయకుడును ఆమనగల్లు రాజధానిగా కాపయనాయకుడును నాయకత్వము నెరపుచుండిరి. కమ్మనాటిలో చెఱుకువంశపురెడ్లును, పల్నాటి సీమయందు దేవరినాయుడును, తంగెడయందు శ్రీగిరినాయుడును, వెలనాటియందు సోమయాజుల రుద్రసేనానియును, వర్ధమానపురమునుండి గోనవంశపురెడ్లును, పాకనాటిలో ముప్పిడినాయకుడును, ములికినాడు, రేనాడు, పెన్నాతవాడి, సకలి, వేఱువ, పొత్తపినాడు, మార్జవాడి మొదలగు దక్షిణాంధ్రదేశభాగములను జట్ల యల్లంక, గొంకారెడ్డిగారలును, ఇంకను అనేకులగు నాయకులును కాకతీయ రాజ్యమునందలి ఇతరభాగములను తమ స్వాధీనమందే ఉంచుకొని ఉండిరి. ఓరుగంటి దుర్గపతన మాత్రమున మహమ్మదీయులకు యావత్కాకతీయరాజ్యమును స్వాధీనము కాలేదు.

---

16. చాళుక్యరాజ్యాంతమున తెలుగుదేశమునేలిన కాకతీయ, రెడ్డి, వెలమ ప్రభువులు క్షుద్రక్షత్రియరాజ్యసంస్థానముల నాశనముచేసినటుల దృష్టాంతము లనేకములు కనవచ్చును. "క్షుద్రక్షత్రియ శిక్షణవిధౌ ప్రోక్షిప్తకాక్షేయకాః" అని ప్రతాపరుద్రీయము,

దుర్గము స్వాధీనము కాగానే ఓరుగంటికి ఉలుగుఖాను సుల్తానుపూర్ 17 అని నామకరణము చేసెను. జియాఉద్దీన్ బార్నీ, యహియాబిన్ అహ్మద్ అను మహమ్మదీయచరిత్రకారులు తిలాంగ్ దేశమంతయు క్రీ॥శ 1323 లో సుల్తాను స్వాధీనములోనికి వచ్చినటులను, వ్రాసియున్నారు. ఈ వ్రాతలు విశ్వాశార్హములు కావు. ఒరంగలు పరిసరప్రాంతములుమాత్రమే మహమ్మదీయుల స్వాధీనములో నుండెననుటకు సంశయింప పనిలేదు. ఓరుగంటికోటనుండి దేశము పరిపాలించుటకు ముక్తియార్లను మేనేజర్లను మహమ్మదీయ చరిత్రకారులు వ్రాసినటుల, ఉలుగుఖాను నియమించి ఉండవచ్చును. కాని వారధికారముచేసిరని చెప్పుటకు ప్రమాణములు చాలవు. కాకతీయనాయకులు స్వదేశ, స్వమత, స్వధర్మరక్షణకు బద్ధకంకణులై, ఏకసంఘముగ మేళగించి సుల్తాను నియమించిన సేనలను నగ్గునూచముగగొట్టి ముక్తియార్లను దేశముసుండి తరిమివైచిరి. ఆంధ్రదేశ చరిత్రములోనేకాదు. యావద్భారతదేశచరిత్రములోను ఇట్టి సంఘశక్తిచూపిన అపూర్వ సన్నివేశము మరియొకటి లేదనియే చెప్పుట అతిశయోక్తికాదు. ఈ సంఘటనకు మూలకారకులు ముషునూరి పోలయ, కాపయనాయకులను మహావీరులు.[18] వీరల నామములు ప్రాతస్మరణీయములు. వైదికధర్మస్థాపనకును కాకతీయ రాజ్యమును నిలుపుటకును వీరు బద్ధకంకణులై మహావీరకృత్యముల నిర్వర్తించిరి.

---

17. Elliot and Dowson Volume III, p. 231-233 "The name of Arangal was changed to Sultanpur and all the country of Tilang was conquered. Officers were appointed to manage the country. five years tribute was taken." Tarikh-i-mubarakshahi, page 96 "The whole Tilang was brought under control and mukhtars and managers were appointed."

18. ఈ పోలయనాయకుని పేరు అనితల్లి కలువచేయు శాసనము బయలుపడువరకును చరిత్రకారులకు తెలియదు. అనితల్లిశాసనములో పోలయనాయకుడు గతించినవెనుక కాపయనాయకుడు భూమిని పాలించినటుల తెలుపబడినది. కాని వారిసంబంధమేమో తెలుపలేదు. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు ప్రకటించిన కాపయనాయకుని పోలవరపుశాసనములో వీరిసంబంధము స్పష్టముగా తెలుపబడినది. ఆ శాసనములోకూడ పోలయనాయకుని మహత్త్వమేమియు విశేషించి తెలుపబడలేదు. ఇప్పుడు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు మార్చి 1942 సంవత్సరపు భారతిపత్రికలో ప్రకటించిన పోలయనాయకుని విలసతామ్రశాసనములో ఈ మహావీరపురుషుడు ప్రతాపరుద్రుని అనంతరమితలింగరాజ్యలక్ష్మిని సుదరించుటకై చేసిన వీరసేవ, ఉగ్గడింపబడి ఆంధ్రదేశ చరిత్రకారులకు ఆమోదమును గూర్చుచున్నది ఈశాసనమును ప్రకటించి శ్రీ శర్మగారు చరిత్రకారుల కృతజ్ఞతకు పాలుపడియున్నారు.

మహమ్మదీయులను వీరు దేశమునుండి తరిమివేసినను త్రైలింగసామ్రాజ్యము ఏకచక్రముగా నిలువలేదు. రెడ్డివెలమరాజ్యములుగా చీలిపోయెను.

II

పోలయనాయక, కాపయనాయకులు; హిందూధర్మ పునస్థాపనము.

ఈ పోలయనాయక కాపయనాయకులు రెడ్లు. వీరి ఇంటిపేరు ముషునూరివారు. ఇక వీరల వంశక్రమము. త్రిలింగభూమి యవనాక్రాంతము కాగానే హిందువులకు జీవనము దుర్భర మాయెను. ఇదివరలో భరతఖండమందలి రాజులు జిగీషువులై పరస్పరము పోరాడుకొనుచుండినను, ఈ యవస్థ నెరుగరు. యుద్ధములు జరుగుచున్నను జనసామాన్యమున కెట్టి యిబ్బందియు లేకుండెను. మహమ్మదీయులు దేశమును కొల్లగొట్టిరి. ప్రజలను దోచుకొనిరి. కాఫర్లని, దైవద్రోహమైన కురానుయందు విశ్వాసములేనివారని, నిర్దోషులగు హిందువుల చంపిరి; హింసించిరి; స్త్రీలనుచెరగొనిరి; దేవాలయములను కూలగొట్టిరి; పూజార్హములగు విగ్రహములను ముక్కలుగ విరుగగొట్టి కాళ్ళతో మట్టివైచిరి. పూజనీయులగు బ్రాహ్మణులను హింసించిరి. వారి యగ్రహారముల లాగుకొని వారిగ్రామములనుండి తరిమివైచిరి. ఈ హృదయవిదారకమగు పరిస్థితి ప్రోలయనాయకుని విలసత్తామ్రశాసనమున కవిసోత్కర్షముగ ఇట్లు వర్ణించినాడు.[19] "పాపులయిన యవనులు బలాత్కారముగా వ్యవసాయము చేసినందువలన పంటపర్యాయములు లాగుకొనుటచేత దరిద్రులు, ధనికులు అను భేదములేక రైతుల కుటుంబములెల్ల నాశనములయిపోయినవి. ఆమహావిపత్కాలమున, ధనము, భార్య మొదలగు దేనియందును ప్రజలకు స్వాయత్తతాభావము పోయినది. కల్లుత్రాగవలెను; స్వచ్ఛందవిహారము చేయవలెను; బ్రాహ్మణులను చంపవలెను; ఇది యవనాధముల వృత్తి. ఇంక భూమిమీద ప్రాణిలోకము బ్రతుకు కెట్లు? ఈవిధముగా రాక్షసులవంటి తురుష్కులవలన పీడింపబడిన త్రైలింగదేశము రక్షించువారెవరును మనస్సునకుగూడ తట్టక, కార్చిచ్చు చుట్టుకున్న అడవివలె సంతపించిపోయినది." ఇది తత్కాలమందు

19. భారతి వృష-ఫాల్గునము-పుట 311. నేను శ్రీశర్మ గారి వాక్యములనే ఇచ్చట ఉల్లేఖించినాను.

స్వయముగా కంటితోచూచి వ్రాసిన కవివాక్యములు [20]

వీరల వంశక్రమమిట్టిది. [21] పోతననాయకుడు వంశకర్తఆతనికి పోచ, దేవ, కామ, రాజనాయకులను నలుగురుకుమార్తు అందు పోచానాయకునకు పోలానాయకుడు, ఎఱి పోతానాయకుడును పుత్రులు. దేవనాయకునకు కాపానాయకుడు ముమ్మడినాయకుడు అను ఇర్వురుసుతులు. కామనాయకునకు ఇమ్మడిశెకుడు, దేవనాయకుడుఅనువారలు కుమారులు వీరలలో రాజరెడ్డి నాయంకరము,తొయ్యేఱు. ఈతొయ్యేఱు ప్రస్తుతపు తూర్పు గోదావరిజిల్లాలోని మన్నెపుతాలూకాయగు చోడవరములోనిది యీనుటకుఎట్టిసందేహమునులేదు. పోలయనాయకుని రాజధాని గోదావరీపార్శ్వంతప్రదేశమున మాల్యవంత సమీపమున రేకపల్లి అను దేశివ్యవహారనామముగలగ్రామము [22] గణపేశ్వరపు శాశనములో [23] కాపయనాయకుడు అఱుమనంగంటిపురవరాధీశ్వరుడని తెలుపబడినాడు.

ఈ అఱుమనగల్లే ఆమనగల్లనియు, ఆవనగల్లనియు వ్యవహరింపబడుచున్నది. ఇది ఇప్పుడు నైజామురాష్ట్రములోని నల్లగొండజిల్లా మిరియాలగూడెం తాలూకాలో నొక గ్రామము ఆ పైశాసనములో "కాపయనాయకేశ్వరుని నిజభృత్యుండైన తుమ్మిడి ఉప్పలపుంబోలువెంక తన స్వామియైన కాపయనాయనింగారికి ధర్మముగా దివిగణప తీశ్వరునకు క్షేత్రము పెట్టినట్లు" తెలుపబడినది. వీనినిబట్టి కాపయనాయకుని నాయంకరము ఓరుగంటికి ఆగ్నేయదిశను కృష్ణాగోదావరి మధ్యపార్శ్వము దుండెననియు

---

20. ఇందతిశయోక్తి ఉన్నటుల తోచదు. See. E.D. III, page 365.

The Brahmin must either become a Mussalman or burned. .....the brahman refused to accept it. The brahman was tied hand and foot and cast into fire" (pile of faggots) .....and the pile was lighted."

E.D. III, p. 551. "They then struck the idol with an iron hatchet and opened its head."

E.D. III, p. 559. "They (the muslims) pursued the enemy to the gat and set everything on fire. They burnt down all those gardens and groves. That paradise of idol worshippers became like hell."

21. J.B.O.R.S. Vol. XX 260-274

22. భారతి మార్చి 1942 పుట 312.

(23) South Indian Inscriptions Vol. IV. No. 950.

ప్రస్తుతము కృష్ణాజిల్లాలోని గుడివాడ తాలూకా కూడ ఆతని ఆధీనమునసే యుండె ననియును స్పష్టము కాగలదు.

పైనవ్రాసిన దానినిబట్టి ఈ సుప్రసిద్ధమైన మునూరి కుటుంబపు రెడ్లు కాక తీయనాయకులనియును, వీరల నాయంకరములు కృష్ణాగోదావరీనదుల నాశ్రయించి త్రిలింగదేశపు ఆగ్నేయ భాగమునుండెనని మును మూహింపవచ్చును.[24]

పోలయనాయకుడు మహావీరపురుషుడు. నవలక్షధనుర్ధరాధినాథుడు ప్రతాప రుద్రుడు దివికేగి, తెలుగుసీమ యవనాక్రాంతమై, డెబ్బదియిద్దరునాయకులు నాథుడు లేని వారై, వైదికధర్మవైరులగు మహమ్మదీయులకు దేశమువశమైన దీనదశయందు, ధైర్యము గోల్పోక దేశరక్షణకు ఆతడు బద్ధకంకణుడయ్యెను. చెదరిపోయిన నాయకులను తన నాయకత్వముక్రిందకు చేదీసెను. నాయకుల కందరకును తాను నాయకుడై మహమ్మదీయుల చీల్చి చెండాడి, వారాక్రమించిన ఒకొక్కదుర్గమునుండియు వారలవెడల గొట్టెను. మహమ్మదీయులు వచ్చిరనువార్తవినగానే దుర్గాధిపతులు అశ్వభటాకుల మైన దుర్గములవదలి భయాకులులై అడవుల పాలగుచుండిరి. "ఆయాతాయవనా ఇతి క్షితిభుజః శ్రుత్వైవ వార్తామహో। దుర్గాణ్యాశ్వ భటాకులానిసభయా స్త్యక్త్వావనా

24. కాపయనాయకుని నాయంకరమైన ఆమునగల్లు ఆదిని కాకతీయుల సుప్రసిద్ధసేనాను లగు రేచెర్ల రెడ్లనాయంకరము. వీగల శాసనము లనేకములు హైదరాబాదురాజ్యములోని అన్నవరము, పిల్లల మట్టి, సోమవరము, నాగులపాడు మొదలగు గ్రామములలో కలవు. చూడుము:_ తెలంగానాశాసనములు_ పుటలు 35, 37, 39, 40; హైదరాబాదు ఆర్కె_లాజికల్ సీరిసు సంబరు 3, పాలంపేటశాసనము. వీరు ఆమునిగంటి పురవరేశ్వరులని పైశాసనములలో వర్ణింపబడినారు. వీరిప్రశంస శా. శ. 1157 పరువాత కను పడదు. ఈవంశ మేకారణముచేతనో రుద్రాంబకాలముతరువాత నశించినట్లూహించవలసియున్నది. కొందరు చరిత్రకారులు పై రేచర్లవంశమును వెలుగోటివారి వంశముగా భ్రమించియున్నారు. చూడుము_ సురభివారి వంశచరిత్రము, పుట 9. వంశవృక్షముల పరిశీలించిచూడగా ఈ రెండుకుటుంబములను భిన్నము లనియు, వేర్వేరుకాలపువి అనియును గోచరించును. వెలుగోటివారి మూలపురుషునకు ఆనుమనగంటితో సంబంధము కలదు. బేతిరెడ్డి అనుమనగంటిగోత్రపువాడు. ఆయూరి పాటిచేలోని కర్ణకుడు. కాని ఆనుమన గంటిప్రభువు కాడు. బేతిరెడ్డికి బేతాళుని దయలభించినపిమ్మట కాకతిగణపతి ఆతనికి "చెన్నుమీఱగ లక్ష సీమనిచ్చి".....పిల్లలమట్టి బేతాళరావని పేర్కొనబడెను. (వెలుగోటివారి వంశావళి_ మద్రాసు యూని వర్సిటీ ప్రచురణము_ పుట 4.) మరియొకచోట రేచెర్లపురవరాధీశ్వరుడనికూడ బేతిరెడ్డివంశావళిలో ప్రస్తుతింపబడెను. (వె. వంశా పుట 7) రేచెర్లరెడ్ల అనంతరము ఎప్పుడు, ఏసందర్భములో కాపయనాయకుని కీయూమనగంటినాయంకరము లభించెనో తెలియదు. కాపయనాయకుని అనంతరము పద్మనాయకు లీనాయం కరము వాక్రమించుకొనిరి.

న్యాయిశన్ ॥25 కొలదికాలములోనే అట్టిసుర్దినములు పోలానాయకుని ఆధిపత్యమున గడచినవి. పరిస్థితులు తారుమారై యవనులకట్టిస్థి సంభవించెను. పోలయనాయకుని విలసతామ్రశాసనములో "ముసునూరి వశజుడయిన ఆపోలభూపతి విశృంఖలమున్న విశ్వమునకు జీవనాధారములైన తన బాహాబలముచేత యవనుల ఆధిపత్యమును నాశనముచేసెను. ఆయవనాధములకు అతనిపేరు ఉచ్చాటన కర్మకారియయిన మంత్రిమాయేమి? ఏలనన ఆపే రుచ్చరించిన మాత్రమున అదీనలు దుర్గముల విడిచిపెట్టి, ఎక్కడికో పోయెడివారు. యవనులచే బాధింపబడినవారే వారిని (ఆ తురుష్కులను) చంపివేసిరి. ... ... పోలభూపతి ఈవిధముగ పరిబలులైన యవనుల జయించి" —26 అందుచేతనే కాపయనాయకుని పోలవరశాసనమున ఇతడు "అవనివిక్రమయశస్సంభావ్య బాహార్గలుడ" ని అభివర్ణింపబడికాదు. యవనమహార్ణవములో మునిగిన త్రిలింగభూమి నాతడు సముద్ధరించెను. కలువచేరుశాసనములో "వరహావద్వారిధి వారిమగ్నాం, ధరామశేషాం యవనోదరస్థాం సముద్ధరన్ పోలయనాయ కేంద్రస్తతః పరితిష్టాపయతి స్మచిద్వత్" అని ఆదివరాహమూర్తి సామ్యము కల్పింపబడినది. విలసతామ్రశాసనములో 'విష్ణువు తన అంశతోఅవతరించినట్లు పోలమహీపతి అవతరించి' భూభారమువహించినట్లు తెలుపబడినది. అనాటి పరిస్థితులలో పోలయనాయకుడు నిర్వర్తించిన మహాకార్యములు విమర్శించగా ఈ వాక్యములు ఎంత మాత్రమును అతిశయోక్తులుకావు.

పోలయనాయకుడు సద్బంధుచింతామణి. రాజ్యకాంక్షలేనివాడు. శాత్రవ జయమయినతరువాత ఆతడు ఏచ్ఛాధిపత్యముగ త్రిలింగభూమి నేలుటకు అర్హుడైనను, బలాత్కరించి రాజగుటకు ఇచ్ఛయించలేదు. తనతో కూడివచ్చిన నాయకుల స్వాతంత్ర్యమును ఏమియు హరించలేదు. పోలయవేమాదు లీయవనసంహారములో పాల్గొనియుండిరనుటకు సందేహింపబలిలేదు. కాని కార్యానంతరము వారివారినాయంకరములకు వెడలిపోయిరి. పోలయనాయకుని రాజధాని ఈ విజయానంతరముకూడ రేపల్లెయునియే విలసశాసనమునకలకు పోలయవేమాదులపై అధికారమునెరపుచున్నట్లు శాసనమునుబట్టి ఆధారముకనపడదు. పోలయవేమాదులు కలువచేరుశాసనములో చెప్పబడినటుల తమనగరములకుపోయి రాజ్యములను స్థాపించిపాలించుకొనుచుండిరి.

---

25. S. I. I. Vol. VI, page 111.

26. భారతి – వృష – ఫాల్గుణము – పుటలు 311, 312. శ్రీ సోమశేఖరశర్మ గారి వాక్యములనే ఉల్లేఖించినాను.

పోలయనాయకుడు లేవదీసిన ఈ యుద్యమములో నాయకులేకాక, యావ త్కాకతీయ రాజ్యమందలి తెలుగుప్రజలును ఉత్సాహముతో అందుకొని, పనిచేసిరి. వారికి శౌర్య సాహసములు లేకపోలేదు. ప్రతాపరుద్రుడు బందీకృతుడుకాగానే వారు నిరుత్సాహులైరి. పోలయనాయకుడు తెలుగుప్రజలకు, విలసశాసనములో చెప్పినటుల, మనుషవలె ఆశ్రయుడయ్యెను. ఆయాశ్రయమున వారు తమను హింసించిన, ఆతురుష్కుల నెదిరొక్కని జయించిరి. తెలుగుభూమిలోనుండి తురుష్కులు పూర్తిగా వెడలగొట్టబడిరి. ప్రజలు తురుష్కులదాస్యమునుండి విముక్తులైరి.

ఈ మహాకార్యమునందు పోలయనాయకునకు ఆతని పినతండ్రికుమార్లు అండయై నిలచిరి. అందు కాపయనాయకుడు ముఖ్యముగా పోలయకుడిభుజమైయుండెను. పోల యనాయకుడుమహాసాహసి: కాపయనాయకుడు సాహసుడేకాక నయోపపన్నుడుకూడ. పోలయ యవనసంహారానంతరము తనరాయంకరమునకుపోయి ధర్మార్జనతత్పరుడైశాంతి యుతముగ జీవనము గడపెనని విలసశాసనమునందలి విషయమునుబట్టి ఊహిం చవచ్చును. ప్రోలయనాయకుడు వదలినపనిని, అనగా యావత్త్రిలింగభూమిని, ఏకచ్ఛత్ర ములోనికి తీసుకొనివచ్చు భారము కాపనాయకుడు వహించెను.

ఈ తురుష్కులెప్పుడు త్రిలింగరాజ్యమునుండి వెడలగొట్టబడిరి.

ఈ త్రిలింగదేశమున, తుగ్లుకుచక్రివర్తుల పాలన మెప్పుడంతమయ్యెను? ఢిల్లీ సుల్తానుసైన్యము లెప్పుడు జయింపబడి, వెడలగొట్టబడినవను విషయమున చరిత్రకారుల మతములు వైవిధ్యముగనున్నవి. మహమ్మదీయ చరిత్రకారుడగు ఫెరిస్తాసుల్తాను కీపరా జకుము క్రీ. శ. 1344 వ సంవత్సరమ్ములో కలిగెనని వ్రాసియున్నాడు. డాక్టరు నేల టూరి వెంకటరమణయ్యగారు ఈవ్రాతను విమర్శించి, ఫెరిస్తా చెప్పినతేదీ చాల అల స్యముగ ఉన్నదనియును, ఢిల్లీసుల్తానులు కాపయనాయకునిచే త్రిలింగదేశమునుండి క్రీ. శ. 1336 సంవత్సరములో తరిమివేయబడెనని రూఢిపరచియున్నారు.[27] కాని కాపయ నాయకుడు త్రిలింగదేశమునుండి యవనులను వెడలగొట్టినది క్రీ. శ. 1330 వ సంవత్స రమునకు పూర్వమేయని చెప్పుటకు శాసనాధారములు కలవు. పోలయవేముడు, యవను లను కాపయనాయకత్వముక్రింద త్రిలింగదేశమునుండి వెడలగొట్టినతరువాత, తన

---

27. Indian Culture. Vol. V, pages 135 to 146.

సామ్రాజ్యంతరమునకు పోయి స్వతంత్రుడయ్యెను. చుట్టుపక్కల దుర్గములు నాక్రమించి, ధర్మరాజ్యమునుస్థాపించి, బ్రాహ్మణులకు అగ్రహారముల దానముచేసెను. శా.శ. 1252 లోని వర్వేరుశాసనమును, శా. శ. 1254 లోని నెరికంటిశాసనమును, శా.శ. 1257 లోని చీమకుర్తిశాసనమును కాపయనాయకుని స్వతంత్రతావాదమును పోషించుచున్నవి. ఆంధ్రదేశము ఢిల్లీసుల్తాను వశమందుండినయెడల పోలయవేముడు పూర్వసముద్రాధీశ్వరుడనియును, ఏకరాట్ప్రతిష్ఠాపనాచార్యుడ నియును, ఏకసింహాసనాలంకారుడ నియును, చెప్పుకొనుట తటస్థించియుండదు. చీమకుర్తిశాసనములోని "మద్బాహాదండపరిపాలనమైన సామ్రాజ్యమందు శ్రీశైలభూమిని" అనిసగర్వముగా చెప్పుకొనుట సంపూర్ణస్వతంత్రతను వ్యక్తీకరించును. డాక్టరు నేలటూరి వేంకటరమణయ్యగారుకూడ యిట్టియభిప్రాయమునే తమ కొత్తపుస్తకము- The Early Muslims Expansion in South India అనుదానిలో కొంచెముసూచించినారు.[28] కాని వారు త్రిలింగలో కొన్ని భాగములలో మహమ్మదీయులపరిపాలనము అంతమయియుండునని ఊహించినారు. కాని ఆంధ్రదేశములో క్రీ. శ. 1330 వ సంవత్సరమునాటికే యే భాగమును మహమ్మదీయులకు లోబడిలేదు. ఓరుగంటిపర్యంతమున కాపయనాయకుడు పరిపాలించుచుండెను. దక్షిణాంధ్రదేశము పోలయవేముని స్వాధీనమం దుండెను. ఈ ప్రత్యేక పరిపాలనము ఆంధ్రదేశము మహమ్మదీయుల పరిపాలనలోనుండుటను సూచింపదు.

III

కాపయనాయకుని పరిపాలనము.

A. D. 1330—1368.

పోలయవేమునంతరము[29] కాపయ నాయంకరత్వమును వహించి అచిరకాలములోనే త్రిలింగభూమిని శత్రువిష్కంటకముగ జేసెను. ఈతడు ఓరుగంటినగరమున

---

28. "The date on which Prolaya unfurled the standard of revolt is not precisely known. Ferishta places it in 1344 A.D ..... The rebellion broke out some seven years earlier in 1336 -1337 ..... Contemporary evidence clearly indicates that in certain parts of Tilang, Muslim authority came to an end in 1330 A. D." The Early Muslim Expansion in South India—page 1

"Maqbul holds way over eastern Tilang until about 1336, When he was expelled by Kapaya Nayak. — Ibid- page 159.

29. భారతి - వ్యవ- ఫాల్గుణము — పుట 315.

రాజ్యాభిషిక్తుడయ్యెననుటకు సందేహింప పనిలేదు. గణపేశ్వరశాసనములో[30] ఈతడు సమస్తరాజాశ్రయుడనియును, సమస్తజనపరివృతాలంకృతుండనియును, పిల్లలమఱ్ఱిశాసనములో[31] "ఆంధ్రిదేశాధీశ్వరుడనియును" వర్ణింపబడినను, అనుమనగంటిపురవరాధీశ్వరుడని నామాంతరత్వమును సూచించు పదముకూడ వాడబడినది. కాని పోలవరశాసనములో[32]

తస్యానంతర మంతరంగవిమలో భావప్రభావోదయః
శ్లాఘ్యప్రస్ఫుట ధర్మకర్మ చతురః శ్రీకాపపృథ్వీపతిః।
కాశ్యాం విశ్వపతేః ప్రసాదమహిమా ప్రాప్తాఖలప్రాభవః
క్షోణీంరక్షణదక్ష దక్షిణభుజ స్తంభో జరీజృంభతే॥
ప్రతాపరుద్రప్రతిమప్రభావః
శ్రీకాపభూపః కరుణాకలాపః
అశాదశేషాం భువమద్భుతశ్రీః
ఏకోపస న్నేకశిలానగర్యాం॥

ఏకశిలానగరినుండి కానొక్కడును కాపవృథ్వీపతి భూమిని పరిపాలించుచున్నటుల స్పష్టముగా తెలుపబడినది. కాపయనాయకుడు "Wali of Telingana" అని మహమ్మదీయచరిత్రకారులు వక్కాణించియున్నారు.[33] వీనినిబట్టి ప్రతాపరుద్రుని అనంతరము కాపయనాయకుడే త్రిలింగభూపాలుడని తెల్లముగుచున్నది. అనితల్లికలువచేరు శాసనములో[34] కాపావనీశ్వరుడనియును, ముమ్మడినాయకుని ఆర్యవటశాసనములో[35] "ప్రఖ్యాతాంధ్రసురత్రాణుడని" యును అభివర్ణింపబడినాడు. ప్రతాపరుద్రునికి వీరభద్రుడను కుమారుడుండెనటకుగాని, అతడు ఏకొలదికాలమైనను రాజ్యముచేసెనని చెప్పుటకు కాని, సరియైన శాసనాధారములు ఇంతవరకును కానరావు. ప్రతాపచరిత్రములోని వీరభద్రప్రశంస కల్పితగాథయే.

ప్రతాపరుద్రుడు పరిపాలించిన దేశమంతయు కాపయనాయకుని పాలనములో లేదు. యవనసమ్రాజ్యము కాగానే పోలయవేముడు అద్దంకిరాజధానిగా రాజ్యము

---

30. S. I. I. IV, 950.
31. తెలంగాణశాసనములు, పుట 163.
32. J. B. O. R. S. XX — 272.
33. Burhan-i-masir, I.A. XXVII, Page 145.
34. ఆం॥ సా॥ ప॥ ప॥ సం. 2, పుట 93—112.
35. ఆంధ్రభారతి, సం. 3, పే. 4.

ను స్థాపించి విజృంభించి అనేకదుర్గములు వంచించి, బంధుసామ్యకీర్తుగజేసి, అనుజ తనుజ బంధువుల సహాయముతో రాజ్యము చేయుచుండెను. అతని రాజ్యము పశ్చిమమున గుండ్లకమ్మ కుత్తరమున వ్యాపించియుండెను. కాపయ స్వాధీనములో తెలింగాణ మంతయు నుండెను. ప్రస్తుతపు గోదావరి కృష్ణాజిల్లాప్రదేశములును, హైదరాబాదు రాజ్యమందలి మెదకుసీమ, ఇందూరు, కైలాసకోట, నల్లగొండ, పానుగల్లు, దేవరకొండ, భువనగిరి ప్రాంతములును కాపయ రాజ్యములోనివే. కాపయ త్రిలింగరాజ్యమునకు దక్షిణమున కృష్ణానదియును, ఆగ్నేయమున గుండ్లకమ్మ పరిహద్దులు. దౌలతాబాదు రాజ్యమునకును, కాపయ పాలితమైన త్రిలింగదేశములకును మధ్య గోదావరి నది కొంతవరకును, మంజీరనది కొంతవరకును పరిహద్దులు. చిరకాలమునుండి సేవుణ, కాకతీయ రాజ్యములకుకూడ పరిహద్దు లీనదులే.

కాపయనాయకుడు — బహ్మనీసుల్తానులు

అలావుద్దీన్ హసన్ గాంగు బహ్మని అనునాతడు A.D. 1347 లో దౌలతాబాదు రాజ్యసింహాసన మెక్కి, కల్లోలముల నణచివేసి పరిపాలింపసాగెను. ఈతడు బహుసమర్థుడు. తన రాజ్యమును నలుదిక్కుల వ్యాపింపజేయుటకు అనేకదండయాత్రలు సాగించెను. కాని త్రిలింగరాజ్యమువంక నీతడు అడుగుపెట్టుటకు సంశయించెను. ఈతడు రాజ్యమునకు వచ్చినప్పటికే కాపయనాయకుడు త్రిలింగదేశమున స్థిరపడి, శత్రుభయంకరుడై యుండెను. ఫిల్లీసుల్తాను మహమ్మదు బిన్ తుఘ్లుకు చక్రవర్తి కాపయనాయకునిచేబడిన పాట్లును, కడగండ్లను అలావుద్దీన్‌కు పూర్తిగా తెలిసియుండుటచే అతడీతనియెడ ఆరంభమున జాగరూకుడై సుహృద్భావమును వహించియేయుండెను.

అలావుద్దీన్ బహ్మనీరాజ్యమునకు వచ్చిన ఒకటి రెండు సంవత్సరములలోనే సికందర్ ఖాను అను సేనాని నంపి విదర్భదేశమును (Bidar) వశపరచుకొనెను. సికందర్ ఖాను విదర్భదండయాత్రకు బయలుదేరినవెనుక కాపయనాయకునకు యేనుగులకొన్నిం టిని సుల్తానకు కానుకగా పంపవలసినదని కోరి, ఉత్తరమువ్రాసిపంపెను, అందుపై కాపానాయకుడు భయపడి, సుల్తానకు తనవిధేయతను, అణకువను తెలుపుకొనుచు, సంధిపత్రమును వ్రాసి పంపుకొనుచు సికందర్ ఖాను దర్శనమును కోరెననియును, సికందర్ విశేషసైన్యముతో తెలింగాణ ప్రాంతమునకురాగా కాపయనాయకుడు వారిని కలసుకొని, గజములను, ధనకనవస్తువాహనములను ఉలుపాలనిచ్చి పంపెననియును

బర్నానిమాసిర్ అను చరిత్రియందు సయ్యద్ అలీ బిన్ అబీద్ ఉల్లాటబాటబా యను చరిత్రికారుడు వ్రాసియున్నాడు.36

పైవ్రాతలు విశ్వాసార్హములుకావు. అలాయుద్దీను సీదండయాత్రినాటికి అనగా (క్రీ. శ. 1340-50 నాటికి) కాపయనాయకుని భయపెట్టదగిన బలసంపత్తిలో లేడు. కాపయస్నేహమునేకోరి, తనరాజ్యమునకు తూర్పుదిసనుండి ఒత్తిడిలేకుండ కాపాడు కొనుటకు కాపయతో సంధిచేసికొనెను. కాని క్రీ. శ. 1356 నాటికి సందర్భములు మారిపోయెను. పిల్లలమర్రిశాసనమునుబట్టియును, ఫెరిస్తావ్రాతలనుబట్టియు అలాయుద్దీను క్రీ. శ. 1357 సంవత్సరమునకు కొలదికాలముపూర్వము తెలింగానముపై దాడివెడలి,

---

36. Burhan-i-ma'asir — I.A. 28—145.

"Sikandar khan after his return sent a letter to Kana bayand, who was the Wali of Telingana, asking him to send a present of some elephants for the use of his army. When Sikandar khan's letter reached Kanabayand and he understood the contents, he wrote a reply tendering his *submission*, and sending a written treaty to that effect; he also expressed a great wish to see him. Accordingly Sikandar khan with a large force proceeded towards Telingana and a meeting between the two took place. Kanabayand presented many offerings and was made hopeful of much favour of the king. He sent two elephants and other suitable presents to the king through Sikandar khan. The latter on arrival ... ... sent the elephants to the Sultan and informed him of the good will of Kanabayand. The Sultan wrote a commendatory letter to Sikandar khan and elevated him to the umbrella; he also conferred royal favour on Kanabayand"

ఈగ్రంథపు అసలు వ్రాతప్రతియందు 'కపాబాయండు', 'కఫాసాయండు', 'కబాసాయండు' అని వైవిధ్యముతో ఈపేరు కనబడును. ఈగ్రంథముయొక్క బ్రిటిష్ మ్యూజియములోని వ్రాతప్రతియందు కబానండు అనియును, కనాసీడనియును కలదు. జియా ఉద్దీన్ బార్ని, కన్యానాయకుడనియును, ఫెరిస్తా కన్హ నాయకడనియును ఈపేరినే వ్రాసియున్నారు. వైగూపముల నన్నిటిని పరిశీలింపగా, కాపానాయకుడు, కాపానేడు, కాపానీండు అనునామమే మహమ్మదీయచరిత్రికారుల నోళ్ళ అక్షరపు తారుమారులచే వైవిధ్యము నొందినట్లు తెల్లము. వారందరు కాపయనాయకుని ఉద్దేశించియే వైవిధములగు పేళ్ళను వాడిరి. డాక్టరు వేటూరి వెంకటరమణయ్యగారు, తమ Vizayanagara Origin of the City and the Empire (Bulletins of the department of Indian History and Archaelogy No. 4) appendix C లో 171_176 పుటలలో A note on Kanya Nayak అను వ్యాసమందు జాగ్రత్తగా చర్చించియున్నారు.

దేశమును కొల్లగొట్టి, పంటలను నాశనముచేసి, దేవాలయమును భగ్నముచేసినటుల తెలియుచున్నది. ఈదండయాత్ర ఇందూరు (ప్రస్తుతపు నైజామాబాదు) కైలాసకోట (దీనినినే మహమ్మదీయచరిత్రకారులు కౌలాస్ అనివాడిరి) భువనగిరివరకును వ్యాపించెను. ఫెరిస్తావాక్యములనుబట్టి కైలాసకోట, ఇందూరు, ఈదండయాత్రలో కాపయనాయకునకును అలాయుద్దీన్ హసన్‌షాకును జరిగిన సంధిప్రకారము తెలింగాణమునుండి వీడి, బహ్మనీరాజ్యములో కలిసిపోయినది.[37] కాపయనాయకునకు తిరిగి ఇందూరు, కైలాసకోట అలాయుద్దీను జీవితకాలములో లభించలేదు. ఈభాగములు పద్మనాయకుల నాయంకరములై యుండెను.[38]

డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు కైలాసప్రాంతములు తెలింగాణమునుండి హరింపబడినది — 1317 వ సంవత్సర మైయుండునని తలచుచున్నారు. దీనికి ఫెరిస్తా నాధారముచూపినారు.[39] ఇది సరికాదు. ఫెరిస్తా, అలాయుద్దీను కైలాసప్రాంతముల జయించి కలుపుకొనెనని మాత్రమే వ్రాసినాడు; కాని 1351 సంవత్సరములో నని సంవత్సరము తెలుపలేదు. పైనవ్రాసిన పిల్లలమర్రిశాసనాధారమున కైలాసకోటపతెనము 1357 సంవత్సరమునకు అచిరపూర్వమున జరిగినట్లు ఊహించపలసియున్నది. కాపయనాయకుడును, పద్మనాయకవీరులును ఈకైలాసప్రాంతములు విశ్వప్రయత్నముల చేసి తిరిగి ఆక్రమించుకొనియుండిరి. అలాయుద్దీను 1357 సంవత్సరమున కాలముచేసెను. ఈతనియనంతర మీతని పెద్దకొడుకు మహమ్మదుషా బహ్మనీ గద్దె నెక్కెను. ఈతడు తండ్రియంత బలవంతుడు కాడు; సింహాసన మెక్కినక్రొత్తలో కొందరు సేనానాయకులీతనికి వ్యతిరేకులైయుండిరి. కాపయనాయకుని నెదుర్కొని యుద్ధముచేయుటకు తగిన సేన ఈతనికి రాజ్యప్రారంభమున లేకుండెను. అందుచే కాపయనాయకుడు పద్మనాయకుల పోషకత్వమున విజయనగరరాజగు మొదటి బుక్కదేవరాయల సహాయమున ఇందూరు, కైలాసకోట ప్రాంతముల తిరిగి క్రీ. శ. 1360 లేక 1361 లో స్వాధీనము

---

37. Ferishta, Vol. II—293. "He wrested kaulas also with its dependencies from the Raya of war angole with whom he formed a treaty of alliance.

38. L. R. 19, పేజి 150. సింగమనాయనిగూర్చి వ్రాయుచు "ఈయన పశ్చిమరాజ్యమందు మెతుకూ, కైలాసకోటా ప్రాంతమందు కొంతసీమ జాగీరు అనుభవిస్తూఉండెను"—

Ferishta Vol. II, p. 301—304.

39. Velugotivari Vamsavali — Intro. Page 12.

చేసుకొనెను.

కాపయనాయకుడు—పద్మనాయకులు.

పైనవ్రాసినదానినిబట్టి పద్మనాయకులు కాపనాయకునకు హిందూరాజ్యపున స్సంస్థాపనములో సహాయులైయుండి తెలింగానారాజ్యములో ఆతని లెంకలైయుండిరి. కాని పరాక్రమశీలురగువారా స్థితిలోనుండుటకు ఇష్టపడలేదు. పోలయవేముడు స్వతంత్రరెడ్డిరాజ్యమును స్థాపించి విజృంభించుచుండుటకూడ వారి తిరుగుబాటునకు ప్రోద్బలకారణమయ్యెను. అనపోతమాదానాయులతండ్రి సింగమనాయుడు కాపయనాయకుని ఓడించినటులవెలుగోటివారివంశావళిలో ఒకపద్యములోకలదు.[40] ఈసంఘర్షణమునకు సన్నిహితకారణమేమో తెలియదు. కాని లింగమనాయని కాలములో చెప్పబడిన పైపద్యము సంగతముగాలేదు. నిజమని నమ్ముటకు యితర ఆధారమునులేదు. సింగమనాయని కుమార్లు అనపోతానేడు, మాదానేడు. వీరు తనుతండ్రి శత్రుల్రవుల జల్లిపల్లిలో ఓడించి పద్మనాయకవీరుల నందరిని చేరదీసి కాపయనాయకుని అణగతొక్కుటకు వేచియుండిరి. కీ॥ శ॥ 1368-లోనో 1369-లోనో భీమవరమువద్ద వీరు కాపయనాయకుని ఓడించి ఓరుగల్లు వశపరచుకొనిరి. ఈ అంశము అయ్యనవోలిలోని అనపోతానాయని క్రీ॥శ॥ 1369లోని శాసనములోని "సింగమనాయని అనపోతానాయనింగారు ఓరుగల్లు, శ్రీభువనగిరి, రాజకొండ, సింగపురము మొదలైన తెనుంగుదేశము..... ధర్మరాజ్యముచేయుచు దిగ్విజయ యాత్రాప్రసంగానను ఓరుగంటి దక్షిణాన అయ్యన వోలుల్రవచ్చినట్లు వ్రాయబడినవాక్యములవలన నిస్సందేహమగుచున్నది.[41] ఈశాసనములో అనపోతానాయునికి ఆంధ్రదేశాధీశ్వర బిరుదములేదు. ఈ దిగ్విజయ అనంతరమే ఆబిరుదమితనికి వాడబడినది పైశాసనములోని శ్రీభువనగిరి, రాజకొండ, సింగపురము అనపోతానాయని పైత్రుకదాయమే. కాపయరాజ్యధానియైన ఓరుగల్లుమాత్రము అనతి పూర్వము జయింపబడినది. వెలుగోటివారి వంశావళిలోని ఒకవచనములో "భీమవరమువద్ద కాపానేన్నిచంపి ఖడ్గనారాయణ, గాయుగోవాళ, హిందూరాయ సురత్రాణ బిరుదులు,[42] అనపోతామాదానీలు తెచ్చినటుల స్పష్టముగా తెలుపబడినది. కాపయనాయకునితో తెలుంగాణములో రెడ్డిరాజ్య మంతమయ్యెను. పద్మనాయక స్వతంత్రరాజ్యచరిత్రము ప్రారంభమయెను. పోలయవేమునివంశ్యులకును, పద్మనాయక రాజులకును కృష్ణాగోదావరీ పరిసరప్రాంతముల ఆధిపత్యమునకై అర్ధశతాబ్దికాలము ఘోర, భీభత్సయుద్ధములు ప్రారంభమయ్యెను.

---

40 వెలుగోటివారి వంశావళి పుట 43 పద్యము 120 లింగమనేనిగూర్చిన పద్యములలో "చెలగి మీ ముత్తాత సింగక్షితీసుండు కాపభూపతిగెల్చి కదనమున—

41. సురభివారి వంశచరిత్రము పుట 36.

42. వెలుగోటివారి వంశావళి పుట 36. ఈభీమవరము పశ్చిమగోదావరిజిల్లాలోనిదికాదు. ఇది తెలుంగాణములోని గ్రామమే.

పంటరెడ్లు—కొండవీటిరాజ్యము.

ప్రోలయవేమారెడ్డి

I

1326—1350.

ముషునూరి ప్రోలయనాయకునకు ఆంధ్రదేశమునుండి మహమ్మదీయుల తరిమికొట్టి, హిందూధర్మ పునస్థాపనము చేయుటలో సహాయపడిన డెబ్బదిఇద్దరు నాయకులలో వేమారెడ్డి ముఖ్యుడు. యవనసంహరణము ముగిసినవెనుక వేమారెడ్డి స్వనగరమునకు పోయి, దక్షిణాంధ్రమున పూంగిదేశమున రెడ్డిరాజ్యస్థాపనమునకై బద్ధకంకణుడయ్యెను. ఈమహాకార్యములో వేమారెడ్డికి చేదోడుగా అతనిసోదరులు నల్లుగును, మేనమామ నాగసేనానియును ఉండి పౌరుష ఉత్సాహ బలపరాక్రమములను చూపియుండిరి. వీరసంఖ్యాకసైన్యముల సమకూర్చుకొని స్థలదుర్గ గిరిదుర్గములసాధించి, బహుభూములార్జించిరి.


వేమారెడ్డి తండ్రి ప్రోలయ; తాత వేమయ; ఈవేమయయే వీరివంశకర్త.[1] ఈతడే కాకతీయ రుద్రమదేవి కొలువున సైన్యాధిపతిగనుండి కటుంబమునకు పేరు ప్రతిష్ఠ దెచ్చెను. ప్రోలయకూడ ప్రతాపరుద్రుని సేనానాయకులలో నొకడని చెప్పుటకు సందియములేదు. ముట్లూరి శాసనమున "పుత్రస్తస్య స్వభుజాద్వి నిర్జితరిపుః ప్రోల క్షమాధీశ్వరః" అని ఈతడు వర్ణింపబడినను, స్వతంత్రుడగు రాజుకాడు. క్షమాధీశ్వరత్వ మిక్కడ నాయంకర పాలకత్వమును మాత్రమే సూచించును. ప్రోలయయు వేమయయు ప్రతాపరుద్రుని కాంచీవండయాత్రలో పాల్గొనియుండిరనుటకు ప్రోలయవేముని పాండ్య రాయగజసింహ, అప్పయగోపయు దిశాపట్ట సంగ్రామ,[2] అలగియవరద శిరిఖండన,[3] పల్లవాదిత్య, బిరుదములు తారాక్ష్యములు.

ప్రోలయవేముని మాతామహుడు దొడ్డయ సైన్యనాయకుడైన, మేనమామ 'నాగసేనాపతి' యును,[4] క్రీ.శ. 1323లో ప్రతాపరుద్రునకిని, ఢిల్లీసుల్తాను మహమ్మదు బిన్‌తుఘ్లూక చక్రవర్తికిని జరిగిన యుద్ధములలో పాల్గొనియుండిరి. ఓరుగంటి కోటముట్టడిని విడిపించి ప్రతాపరుద్రునికి జయముచేకూర్చుటకో రెడ్డిరాజులు ఎన్నిపాట్లు బడినను, చక్రవర్తి దైవోపహతుడగుటచే అన్నిప్రయత్నములను విఫలములాయెను. విలసితామాత్యశాసనములో చెప్పినట్లు "భూలోకమునందలి ప్రజాభాగ్యము తరిగిపోవుటచేత ఆవీరరుద్రమహారాజు రాజనీతిజ్ఞుండైనను, బలాధిక్యుడైనను, సహాయసంపత్తిగలవాడైనను కడకు అతురుష్కాధిపతికి వశుడయ్యెను.[5] కాని ప్రతాపరుద్రుని సేనానాయకుల లోపమేదియును లేదు.


---

1. ముట్లూరు శాసనము-రెడ్డిరాణి చూ॥ అనుబంధము 1 పుట 10.
2. EP. Ind. Vol. 21, pp 271-272. 3 S I.I. Vol. VI, p. 213.
5. ముట్లూరిశాసనము - రెడ్డిరాణి Vol. 3, P. 365. చూడుడు అనుబంధము I. పుట 9.
4. భారతి-వృష. ఫాల్గునము. పుట 311


99A



కోయకొండదేవాలయములోని ముమ్మడినాయకుడు — లక్ష్మీదాసి.



(3) శ్రీ చక్రాంకిత కళ్యాణి, రాగిపై చిత్రలేఖనం (మైసూర్ జిల్లా)



రాయలొంత లక్ష్మీవిలాస వాదేవా యాన. మండపము - స్తంభములు, శిల్పకల్పన.

పోలయవేముడు ప్రతాపరుద్రునికి దోహిహియై తిరుగుబాటొనర్చెనా?

కొందరు చరిత్రికారులు ప్రతాపచరిత్రమందలి గాథల నాధారముచేసుకొని ప్రతాపరుద్రునిచే పద్మనాయకులు అధికముగా గౌరవింపబడిరనియును, రెడ్లు తీసివేతగా చూడబడిరనియును, "అజ్ఞాతగా: వులనియును"[6] (అనగా రాజుచే గౌరవముచేయబడనివారని) వా ఁ యగౌరవమునకు ప్రతీకారముగా మహమ్మదీయులవలన లంచమును గ్రహించిరనియును, బొబ్బారెడ్డి ఆధిపత్యమున యుద్ధభూమిని విడచిపోయిరనియును వ్రాసియున్నారు. మరియు నీ కిష్టపరిస్థితులలోనే ప్రోలయవేముడు దోహిహియై, ప్రభువుపై తిరుగుబాటొనర్చి, ధరణికోటలో స్వతంత్రిరాజ్యమును స్థాపించి కాకతీయ రాజ్యము భ్రష్టమగుటకు కారణమయ్యెనియును తలచుచున్నారు.

ఈయూహ యుక్తమైనదికాదు. ప్రతాపచరిత్రలోని బొబ్బారెడ్డికథ నిజమని నమ్మటకు తగిన యధార్థమైయితర ఆధారమును ఇంతవరకును చూపట్టలేదు. ప్రతాపరుద్రునికాలములో రెడ్డినాయకులు చులకనచేయబడిరనిగాని, అవమానపరుపబడిరనిగాని నమ్మటకు తగిన యాధారములేదు. ఓరుగంటిదుర్గసంరక్షణమున నియోగింపబడిన వారిలలో అధికసంఖ్యాకులు పద్మనాయకులైనను, ఇతరజాతులవారును రెడ్లునుకూడ కలరు. వీరుకాక అనేకులగు రెడ్డినాయకులు రాజ్యమందంతటను చక్రవర్తికి భక్తులైయుండిరి. ప్రతాపరుద్రుని యనంతరము కాకతీయరాజ్యసంరక్షణకు బద్ధకంకణులైన పోలయ, కాపనాయకాదులు రెడ్లే. కాపనాయకుడు పోలవశాసనమున "ప్రతాపరుద్ర

---

6 కాకతీయసంచిక-పుట-75.

"క్రీ॥ శ॥ 1320లో నాంధ్రసామ్రాజ్యనాశమున కంకురార్పణ మొనర్పబడెను. కంపిలపై కేగిన సైన్యములింకను తిరిగియుండలేదు. ఇంతలో నుల్కలవలె నుత్తరమునుండి మహమ్మదీయులు దండెత్తి వచ్చుచుండిరనువార్త వినవచ్చెను. రాజధానీనగరమునందుండిన బలములను చక్రవర్తి యుద్ధమునకై సిద్ధముచేయుచుండుసమయమున దక్షిణదిశనుండి పోలయవేమారెడ్డి మున్నగువారలు ధరణికోటకేగి స్వాతంత్ర్యమును ప్రకటించిరనువార్త యేతెంచెను. ఇయ్యది ప్రతాపరుద్రుడు పద్మనాయకులయెడచూపిన పక్షపాతమునకును, దమకు గండికోటలో నొనర్చిన పరాభవమునకును రెడ్లొనర్చిన ప్రతీకారము. అతిశీఘ్రముగ చక్రవర్తి కొన్నిసైన్యములను ధరణికోటకు బంపెను. కాని పోలయవేముడు బలములను సులభముగ నిర్జించి వినుకొండ దుర్గమునుచేరి పరిసరప్రాంతమును నాక్రమించి యధికారము చేయసాగెను.

పుట 77. సామ్రాజ్యము జీవన్మృత్యుసమస్యకు లోనైయుండిన సమయమున పోలయవేమాదిరెడ్డి కులజులొనర్చిన రాజ్యద్రోహము మొదటిపరిహరణము. ఇంతటితో దృప్తినొందక రెడ్లుసంగ్రామము ఘోరముగా జరుగుచుండిన సమయమున మత్సరపిశాచపీడితులై యొకదుష్కార్యము నొనర్చినటుల ప్రాచీన వంశచరిత్రములనుండి తెలియుచున్నది యుద్ధరంగమున శౌర్యమును స్వామిభక్తిని జాపుటకు మాఱుగ నింకను చక్రవర్తిబలములోనుండిన రెడ్లు తమ మేధాబలమును వ్యర్థపరచి స్వామిద్రోహమునొనర్చిరి. పద్మనాయకవీరులద్వితీయముగ బోరుచు శత్రుసంహారమొనర్చుచుండ, పోలయవేమాదుల స్వాతంత్ర్యప్రకటనము నాలకించి, రెడ్డికులజులు బొబ్బారెడ్డి యాధిపత్యమున తురుష్కులతో పోరుటకేయ మొదలిడిరి. మహమ్మదీయులనుండి కొంతధనమును గైకొని వారలొకనాటి యుద్ధమునం ధ్రాంధ్రుల పక్షమున యుద్ధముచేయకుండుటకై యొడంబడిక చేసుకొనిరి"

ప్రతిమ ప్రభావు"డని వర్ణింపబడినాడు. ప్రతాపరుద్రునకు ద్రోహమొనర్చినవాడు తనను గూర్చి ప్రతాపరుద్ర ప్రతిమ ప్రభావుడని వ్రాయించుకొనునా? హోలయవేముడు ప్రతాపరుద్రుని జీవితకాలములో 1320-వ సంవత్సరమునసే ప్రతాపరుద్రునిపై తిరుగుబాటొనర్చి, ప్రతాపరుద్రుని సైన్యములను ధరణికోటలో ఓడించినటుల ఊహించుట కెట్టి ప్రమాణములును మాకు కాన్పించలేదు. ఇది నిజమే యైనయెడల ఎట్లాప్రగడగాని, వేముడొనర్చిన అగ్రిహార దానకృతుల రచించిన మహాకవులుగాని, హోలయవేముని ప్రతాపరుద్రుని జేతగానే వర్ణించియుందురు.

ఈ హోలయవేముడు 1345 నాటి ముట్లూరిశాసనమున 'మేచ్ఛాబ్ధి కుంభోద్భవుడని', యును, హరివంశమున ఎట్లాప్రగడచే "యవనన్పబలాబ్ధి వ్యాసిఖడ్గార్వవేగుడనియును, వసుంధర నుద్ధరించినవాడనియును, సమదమహమ్మదారుసైన్యుడనియును, ప్రతిభట వేదండఖండన ప్రచండుడనియును, ఆనియమండలికరగండడనియును, దారితారాతి దుర్గుడనియును వర్ణింపబడెను. హోలయవేమునితమ్ముడు మల్లారెడ్డి 'అల్లావదీనాదితురుష్క-' మల్లులను జయించినటుల ఒకశాసనములో కలదు. కాని ముట్లూరిశాసనములోని మేచ్ఛరాజు 1347 లో రాజ్యమునకువచ్చిన అల్లాఉద్దీన్ బహ్మనీ కాజాలడు. హోలయవేముడు జయించిన మ్లేచ్ఛసైన్యములు ఢిల్లీసుల్తాను మహమ్మదు బిన్‌తుగ్లుకు చక్రవర్తికి సంబంధించినవే అగునన్నటకు సంశయింప పనిలేదు. ప్రతాపరుద్రుడు బందీగా పట్టుకొనబడి చనిపోయినతరువాత హోలయనాయకుడు లేవనెత్తిన ఉద్యమములో హోలయవేముడుకూడ నున్నటుల అనితల్లి కలుపచేరుశాసనమునకలదు.

హోలయవేముడెపుడు స్వతంత్ర రెడ్డిరాజ్యమును స్థాపించెను?

ఈరెడ్డిరాజ్యము, ఢిల్లీసుల్తాను మహమ్మద్ బిన్‌తుగ్లుకు సైన్యములను వేముడు హోలయనాయకునితోకలసి అంధ్రదేశమునుండి తరిమివేసినతర్వాత స్థాపించబడినది. 1323-వ సంవత్సరంతర్వాత దీనికిరెండుమూడు సంవత్సరములకాలమునకన్న ఎక్కువపట్టియున్నటులతోచదు. హోలయవేముడు తననాయకుని రమునకేగి తనతండ్రి హోలయ నంపాదించిన ద్రవ్యముతో

సేనలగూర్చుకొనెను.[7] ఆదిని వీరల నాయకుడెవ్వరో నిర్ధారణగా తెలియదు. కొన్ని కొన్నికారణములచే వీరు గండికోట, ములికినాడు, పాలెనాడు, పూంగినాడు, సకలి, యేఱువ, పొత్తపినాడు మొదలగుప్రభుత్వముల నేలు మహామండలేశ్వర మండలీక బ్రహ్మారెడ్డసగండపెండార అంబదేవ మహారాజు సామంతులని, ఊహించవలసియున్నది. ఈస్వతంత్ర రాజ్యమును స్థాపించుటలో నీతని ప్రోత్సహించి నడపించినది గంగదేవుడు. ఈతడే

---

7. మంచాళ్లశాసనము "యద్భచ్ఛయాన్వర్ణకర ప్రసిద్ధిం లబ్ధాన్న మాంబాపతిరాబభూవ" అను హోలయనుగూర్చిన వాక్యము. ఈశాసనము హోలయవేముని కాలమున రచింపబడినది. ఆనాటికి జనులలో ప్రబలియున్న ప్రవాదము వినుట గర్హించినాడు. హోలయశౌర్యమునుబట్టి ప్రజలాతడు పరుసవేదిచే బంగారమును చేయగలడని నమ్మియుండిరి. హోలయ విశేషమువర్ణము నార్జించెనని చెప్పుటకే సందేహములేదు.

ఘూండెరాయ గంగదేవుడని వ్యవహరింపబడుచుండెను. ఈతడు శ్రీశైల తూర్పుద్వార పాలకుడైన త్రిపురాంతకదేవుని భక్తుడు; మహాపాశుపతయోగి; అంబదేవునిమంత్రి; గురువు; రాజనీతివేత్త; మహావీరుడు. ఈఘూండెరాయగంగదేవుడే లేకున్న పోలయ వేముడు రెడ్డిరాజ్యమును స్థాపించనేలేడు. ఈ రెడ్డిరాజ్యస్థాపనమున కీపురుషుడు కారణభూతుడని అనేకవిమాణములు కనబడుచుండినను, చరిత్రకారులు గుర్తింప కష్ట మాయెను. హరివంశము ఉత్తరభాగము రెండవయాశ్వాసమున మొదటిపద్యమిట్లున్నది:

శ్రీ పార్వతీభక్తి వ్యాపితగుణ ఘూండెరాయ గంగ గురుక్పా।
స్థాపిత వామాంజ్యసము ద్దీపిత వేమక్షితీంద్ర దీప్తిదినేంద్రా॥ 8

వావిళ్ళవారు అచ్చువేసిన హరివంశపు ప్రతిలో, పై రెండవ యాశ్వానము మొదట శ్రీమాద్యదాంధ్రజిక..... అను పద్యమున్నది. ఆప్రతిలో నాల్గవ యాశ్వాసము మొదటకూడ ఈపద్యమే స్వల్పమార్పులతో ఇవ్వబడ్డది. కాని దాని కొక అధోజ్ఞాపిక పెట్టబడి, పుటయడుగున శ్రీపర్వతేశయను పద్యమివ్వబడినది. రెండవ పాదమున యతిభంగమగుటచే వారిష్టమువచ్చిన మరొక పద్యమునిచ్చి ఎట్లాపగడచే వ్రాసినపద్యమను చరిత్రభాగము కలుగునను భయముతో తీసివేసిరి. రెడ్డిశాసన ములలోకూడ ఈఘూండెరాయగంగదేవుని సాహాయము వర్ణింపబడినది. క్రీ॥ శ॥ 1345 నాటి ఆతుకూరుశాసనములో9 "శ్రీపల్లవ త్రినేత్రాంకో, ధన్యో వేమమహీపతిః। శ్రీఘూండెరాయ గంగాఖ్య గురుపదాబ్జషట్పదః॥" అనియును, దృజ్జవరపుశాసనములో10 "తేషాం పశ్చాత్తనుహిమా పరపారిజాతః, శ్రీవేమభూమిరమణో జగనోబ్బగండః। శ్రీఘూండెరాయ గురువర్యదయావిశేషా త్సృధీవిం పశ్చాత్తి సకలామకలంక వృత్తిః॥" అనియును కలదు.

ఎట్లాపగడ కంటే కి రెడ్డిసామాజ్య స్థాపనహేతువు ఘూండెరాయగంగ దేవుని కృపయనియే. ఈఘూండెరాయగంగునిగూర్చి లోకల్‌రికార్డు సంపుటములలో విశేషముగా కలదు. ఈతనిశాసనములు త్రిపురాంతకములో కలవు. నెలందలూరు ఫ్రెఫీయతులో ఇట్లువ్రాయబడినది.11 "ఘూండెరాయ గంగిదేవయ్యగారు తన్నేలిన యాంబదేవమహారాజులకు పుణ్యముగానుశకవరుషంబులు 1209 (క్రీ.శ. 1287) అగు నేటి సర్వజితుసంవత్సరములో బహుళ 5 శుక్రవారమునాడు మకరసంక్రమణ పుణ్యకాలమందు అత్తిరాలనున్న పరుశరామేశ్వరదేవాలయము చుట్టు మంటపము కట్టించి నారికేళవృక్ష ములునూ్న వేయించి, ఆదేవునికి మాన్యమునూ్న యిచ్చి, ఆస్థలమున మహేశ్వరులకు

8. Telugu Academy mss. No. 4535 of Hari Vamsam.
9. Ep. I.Vol. VIII, Page 13. (అనుబంధము 1, పుట 11).
10. రెడ్డిగాణి—Vol. III. పుటలు 137-140.
11. Local Records Vol. 45 Page 12.

అన్నసత్రము పెట్టించి, ఇంకా కొన్ని గ్రామములయందు చెరువులు కాలువలు త్రవ్వించి పొత్తపినాటిసీమకు నేలకొలిపించి పొలికాటమరెడ్డి అడుగునకు ముప్పైరెండు కొలకట్టించి అత్తిరాలలోపరశురామేశ్వరుని దేవాలయం గోపురంవద్ద శిలాశాసనం వేయించినాడు." ఈతడుకాయస్థుడనితోచుచున్నది. క్రీ.శ. 1254లోని ఒకశాసనములో[12] కాయస్థ గండ పెండెర గంగసేనాపతిభార్య కమలాంబా కవలయి తనపేరిట కమలేశ్వరుని స్థాపించెనని చెప్పబడినది. పైశాసనములోని గంగసేనాపతి ఘూడెరాయ గంగిదేవయ యని మా యభిప్రాయము. హరివంశములో ఎత్తిపగడ వర్ణించిన గంగిదేవయయిన నెలంచులూరు పైఫీయతులోని ఘూడెరాయగంగిదేవయయు ఒక్కడే. ఈతడే రెడ్డిసామ్రాజ్యస్థాపకుడు.

'ఘూడెరాయలు'లను బిరుదు సేనానాయకులకు-ముఖ్యముగా అశ్వసాహినులకు చిరకాలమునుండి వాడుకలోనున్నది. క్రీ॥ శ॥ 1189 కాలచుర్య భిల్లమునికాలమునాటి ముత్తగిశాసనములో (Ep. Ind. XV. Page 33.) ఆతని సేనాపతి పేయయసాహిణి ఇట్లు వర్ణింపబడియున్నాడు "ఆయుతకీర్తివినుత శ్రీయుక్తం పట్టసాహిణాధీశనెనలు, పేయయసాహిణి ఘూడెరాయం పేశల్ వ్వెత్తసధిక్ జనరాధేయం" అనియును, "స్వస్తిసమస్తప్రశస్తి సహితం శ్రీమన్మహావర్ధానం, భూహత్ నియోగాధిపతి, పట్టసాహిణాధిపతి, సకలలష్కృపతి ఘూడెరాయం పేయయ సాహిణియగుమ్-దాహళదేశ ములో 12-వశతాబ్దములో ఇది సాహిణిలకు బిరుదుగా వాడబడుచున్నదనుట పైదానిని బట్టి నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఈఘూడియరాయ గంగిదేవునియెడ ఈరెడ్డిరాజులకు విశేషభక్తిగౌరవములు. ఈగంగదేవుడొక శైవపీఠమును స్థాపించియుండెను. గంగదేవుని తర్వాత సీపీఠమును ఘూడియరాయతిప్పురారి జియ్యంగారు అధిష్ఠించెను. ఈతిప్పురారిజీయంగారి ఆత్మ భవుడు "రాయగురు పరమేశ్వర సాధుజనవిధేయ ఘూడెరాయ సకలశాధామాది బిరుదభాస్వరుండగు" భీమేశ్వరుడు. ఈఘూడియరాయలు మొదట తిప్పురాంతకము నందుండిరి. కాని యేకారణముననో కుమారగిరిరెడ్డి రాజుమహేంద్రిముఖరాజ్యమును కాటయవేమారెడ్డికిచ్చినపుడు కాటయవేముడు యీతిప్పురారిజీయను రాజమహేం ద్రవరమునొనివచ్చియుంచెను. ఈతడు కాటయవేముని ఆస్థానమున చాలపలుకుబడి గలి గియుండి రాజగురువుగనుండెను. ఈతిప్పురారి వశిష్ఠస్మృి, శాసనములలోకూడ కలదు. కాటయవేమారెడ్డి కొమరుకూతురు అనపల్లి, యీఘూడియరాయతిప్పురారిజీయంగారి యును ఘూడియరాయ పినజియ్యంగారియును ఆనతిశ్రీమానను శా॥ శ॥ 1345 సంవ త్సరమున, మార్కండేయేశ్వరసన్నిధిని బ్రాహ్మణులకు సర్వమాన్యము ధారపోసెను.[13] ఈఘూడియరాయపినజీయంగారే, తిప్పురారి కైలాసవాసి కాగానే ఘూడియరాయభీ మేశ్వర నామధేయముతో రాజగురువై అనపల్లి, వేమ, వీరభద్రారెడ్ల రాజ్యమందు

---

12. E. R. 304/05 (ss. 1176).
13. S I. I. Vol. V, No. 114.

రాజ్యతంత్రము నడపించుచున్నట్లు స్పష్టము. శ్రీనాథుడు తన భీమేశ్వరపురాణములోను, కొమ్మన తన శివలీలావిలాసములోను, ఈభీమేశ్వరదేవరను విశేషస్తుతి చేసియున్నారు. శ్రీనాథుడుకూడ భీమేశ్వరదేవుని శిష్యుడైనటుల చెప్పవచ్చును. ఈ భీమేశ్వరదేవుడు పట్టిసక్షేత్రములో స్థిరనివాస మేర్పరచుకొని తపస్సానర్చుకొనుచుండెను.
శివలీలావిలాసములోని

"నివుణత్వంబున బ్రస్తుతి-పవలయున్ శ్రీవీరభద్రాచలా
గ్ర దివ్యాతత భర్మ్యహర్మ్యతల జాగద్ద్వీరభద్రా.....
..... సంపూర్ణభీమేశ్వరున్
త్రిపురారీంద్రగురూత్త మాత్మభవుఁ దేవేంద్రకోలాహల్."

"వీరలవంశగురుఁడును
దారగుణోత్తరుడునగుచు తత్త్వమహత్త
శ్రీరుచి ఘోడియరాయపదారూఢుడు
భీమదేశికాధిపుడోవ్పున్." అను పద్యము లీతని గురించినవే.

పట్టిసక్షేత్రములో నీతనిసభ దేవేంద్రసభవలె రాజిల్లుచుండెను. రాజమహేంద్రవర రాజుల దర్శనార్థమై వచ్చుపండితులు పట్టిసములో భీమేశ్వరదేవుని దర్శనముచేసి పరీక్ష పొందినగాని రాజదర్శనములేదు. ఘోడియరాయలు వేదశాస్త్రాది సమస్తవిద్యలు నేర్చినవారు. పట్టిసములో వీరు నిరన్నదానముచేయుచు పాశుపతమతమును వ్యాపింప చేయుచుండెనివారు. త్రిపురారియు, భీమయదేవుడును, నైష్ఠిక బ్రహ్మచారులని తోచుచున్నది. "త్రిపురారీంద్రగురూత్తమాత్మభవుఁ—" త్రిపురారిదేవుని మహత్తమస్తవసం యోగమువలన దీక్షనివ్వబడినవాడై నందున కుమారుని క్రిందనే కవి వర్ణించియుండెను. వీరలాంఛనమున శైవమతవ్యాప్తికి విశేషము తోడ్పడియుండిరి.

ఈరెడ్డిరాజ్యముయొక్క ఆంధ్రస్థాపన మెచటజరిగెనో తెలియరాదు. క్రీ॥ శ॥ 1380 నాటికే వేమభూపాలుడు గ్రామదానములను స్వతంత్రుడై చేయుచుండెను. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారి కొండవీటిసామ్రాజ్యమందు అనవేమమహీపాలుడు 1252 (ఆంగీరస) సంవత్సరములో గౌతమేశ్వరుని ప్రతిష్ఠించి భూదానమొనర్చినట్లు చెప్పెడి శ్లోకమొక టిచ్చియున్నారు. ఇందువేముడు బిలపర్వతము, లేక బిలముకొండ అనగా ప్రస్తుతపు బెల్లంకొండపాలకుడుగా చెప్పబడినాడు. ఈశాసనము మూలము మాకు దొరకలేదు. 1352 నాటికే ప్రస్తుతపు గుంటూరుజిల్లాయంతయు పోలయవేముని స్వాధీనములోనికి వచ్చినటుల నెరికింటి శాసనమువలన స్పష్టము. 1355 నాటి చీమకుర్తి శాసనముచాల ముఖ్యమైనది. ఆనాటికి వేమునిరాజ్యము "సామ్రాజ్య"మైనది. ఆనాటికే శ్రీపర్వత అహోబల పర్వతసోపానము నిర్మాణమైనది. వేముడు కుండి, పర్శి, సహ్యజా, పరిసర

పరిదేశములనవ్వటికి ఆకర్షించెను. కళింగదేశముపై నాతడు ధాటివెడలి, జంతు ర్నాటరాజులను జయించినట్లు, "జంతుర్నాటరాయ హల్లకల్లోల" అనుబిరుదులు చాటుచున్నవి. అవ్వటికి పోలయవేముడు పూర్వసముద్రాధీశ్వరుడు, ఏకసింహాసనాలంకారుడు, ఏకరాయస్థాపనాచార్యుడు. ఈశాసనమందలి తెలుగువాక్యబహు మనోహరముగా నున్నది. వేముడు సగర్వముగా, సవిలాసముగా "మద్బుజాదండ పరిపాలిత మైన సామ్రాజ్యమందు శ్రీశైలభూమిని అమ్మనబ్రోలిసీమలో రామతీర్థం సర్వాగ్రహారము" గా నొసగితినని దానపత్రము[14] వ్రాయించియిచ్చినాడు. 1345 నాటి మరియొకశాసనమున 15

ఆస్తేశ్రీగిరిపూర్వ పాదనికటాదాపూర్వ పాథోసఖేః,
కుండీతరంగిణీ ముభయతః శ్రీపూంగినామాంకితః,
తస్మిన్భానుర సౌధగోపుర వతో ఽత్సవాలంకృతా,
నందత్ పౌరజనా విభాతి నితరామద్దంకి నామాపురీ॥

శ్రీపర్వతపు తూర్పుపాదము మొదలుకొని తూర్పుసముద్రమువరకును గుండ్లకమ్మనది కిరువక్కలనుగల దేశము పూంగిదేశము. దానికి అద్దంకిరాజధాని. అందు పోలయవేముడు నివసించియుండి రాజ్యముచేయుచుండెను.

రాజధానియే?

పోలయవేముని రాజధాని మొదట అద్దంకియని బహుశాసనములు వాకొనుచున్నవి. ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశములో

"తనకు నద్దంకి తగురాజధానిగా బరాకర్మంబున బహుభూములాకర్షించి" అని అద్దంకినే రాజధానిగా పేర్కొనెను. వామనభట్టబాణుడు వేమభూపాలచరితమున శ్రీలింగమను జనపదము కలదనియు, అందు అద్దంకియను పట్టణము కలదనియును, అందు కామనృపతి నివసించుచుండెననియును, వ్రాసినాడు.

తస్యాంచ పురినివసన్ పురందర ప్రీతిమాన్ పూరితార్థిజనకామః,
కామనృపతి రేవనగరి నిర్విశేష మశిషదశేష మవనితాం" 16

ఆవంశమందే పోలభూపతి జనించెను. ఈ యద్దంకినుండి అన్నపోతారెడ్డి తండ్రి యనంతరము కొండవీటి దుర్గమును నిర్మించి రాజధాని నక్కడికి మార్చినటుల శాసనాధారము గాన్పించుచున్నది. కాని పోలయవేముని కాలములో రచింపబడిన మంచాళ్ల శాసనములో "సరాజధానీం జగతి ప్రసిద్ధాం శ్రీ కొండిసీనామ పురీమతిష్ఠత్

---

14. Ep. Ind. Vol. 21, p. 271.
15. E. p. Ind. Vol. VIII. Page 3.
16. Vema Bhupala Charitra Part 1 Page 17.

దిగంతభూమీశ్వర మౌళి మణిద్యుతిద్యోతిత పాదపంకజుఁ.'

అని రాజధాని కుండినపురముగా వర్ణింపబడినది. కుండినపురమునగా కొండవీడు.

కోమటిపోలయకు ఐదుగురు కుమార్లని వేమభూపాలచరితమును, పెక్కుశాసన ములును తెలుపుచున్నవి. వీరలగ్రిమము మూచారెడ్డి, కోమటి వేమారెడ్డి, దొడ్డారెడ్డి, అన్నారెడ్డి, మల్లారెడ్డి. హరివంశమునం దెల్లాపెద్దగడ మూచ, వేము, అన్న, మల్ల రెడ్డమమాత్రమే వర్ణించినాడు: కాని దొడ్డారెడ్డిని పేర్కొనలేదు.[17] దీనికి కారణ మేమియో తెలియదు. పోలయవేమునకు అనపోత, అనవేమారెడ్డను ఇద్దరు కుమార్లు. కాని హరివంశములో అనపోతారెడ్డిని వర్ణించి,[18] తదీయానుజుండు,

దానంబున గర్ణునిసరి, మానంబున పేర్మిననుపమానుడుబుధ స
న్మానచతురుండు పోలయ సూనుడు గోమటి సమస్త సులభుకరుణన్.

అని యుండుటచే పైపద్యము అనపోతారెడ్డి తమ్ముఁడు అనవేమారెడ్డిని గురించిన దై యుండవలయును. కాని పోలయసూనుడు కోమటి అని స్పష్టముగా నుండు టచే ఈ కోమటి, వేమునికు తమ్ముడగుచున్నాడు. వేమునకు కోమటియను తమ్ముడుండె ననుటకు యాధారములేదు. అనపోతారెడ్డికి 'కోమటి' యని మాత్రమే నామము కలి గిన తమ్ముడుండెననుటకు ఇతరయాధారములేదు. అవతారికా వచనమును పద్యమును పరస్పరవిరుద్ధములుగా నున్నవి. ఈపద్యము ఆంధ్రసాహిత్య పరిషత్తులోని మరికొన్ని ప్రతులతో సరిచూడగా వానిలో ప్రతిలోని పరిస్థితినే యున్నది.[19] ఈప్రతులన్నిటి లోను వాక్యంలో పొరపాటు దొర్లియుండవచ్చును. పద్యములో పోలయ అను పేరు వేమయకు బదులు పడియుండవచ్చును. కోమటియనునది వీరివంశములో సామాన్య ముగా పేరి మొదట అందరికును చేర్చబడు ఆచారము పోలయ, కోమటిపోలయ; పోలయవేమయ, కోమటివేమయ; అనవేమయ, కోమటివేమయ; మూచారెడ్డికొడుకు వేమయ, పెదకోమటివేమయ. కాని కోమటియనిమాత్రమే నామకరణము చేయబడుట ఈవంశములో కానము. కావున పైపద్యములోని కోమటి అనవేమని పిన్ననాటి వాడుక పేరైయుండి, ఎల్లాపెద్దగడచే పైపద్యపాదములో గ్రహింపబడి యుండును. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు తమ ఆంధ్రుల చరిత్రములో పోలయవేమారెడ్డికి అనపోత, అనవేమ, కోమటిరెడ్డను ముగ్గురు కుమార్లుండిరనియును, అందు కోమటిరెడ్డి పిన్నవయసునసే గతాసువయ్యెననియును వ్రాసినారు.[20] బహుశః వారాయభిప్రాయ మును పైహరివంశపద్యములోని పోలయసూనుడు అనుదాని నాధారముచేసుకొని వ్రాసియుండవచ్చును. ఇది సరికాదేమో! శాసనములన్నిటిలో సూర్యచంద్రులవలె

---

17. నేనుపయోగించిన హరివంశము వావిళ్లవారిది. 1926 కూర్పు.
18. హరివంశము పూ॥ భా॥ ఆ॥—30.
19. Tel. Ac. Nos. 1921, 2636.
20. ఆంధ్రులచరిత్రము — 3 వ భాగము, పుట 163.

వేమనృపతి కిర్వురు కుమారులని మాత్రమే చెప్పబడినది. అది సరియైనది. కోమటి అన వేముని వాడుకపు సంగ్రహనామమే.

కోమటి పోలారెడ్డి పెద్దకొడుకు మాచారెడ్డి, ఆదిరాజన్యతుల్యాచారనిధి యని హరివంశమునందున్న,[21] మహాభిమానియును, శిలాకథినకాయబంధుడనియును, ధనదపుర పరిభృతముల జయించినవాడనియును, వేమభూపాలచరితమందున్న,[22] వర్ణింపబడెను. ఎఱ్ఱాప్రెగ్గడ తత్సమకాలపువాడై వేమారెడ్డిసోదరుల నెఱిగినవాడు. ఆతడు బల పరాక్రమములకు అన్నారెడ్డిని మల్లారెడ్డిని వర్ణించి, వారలు వేమునకు సామ్రాజ్యనిర్మాణమునం దెట్లు సాహాయపడిరో చెప్పి, మాచారెడ్డిని వర్ణించుచు, "ఆదిరాజన్యతుల్యాచారనిధి" యని మాచారెడ్డి ధర్మగుణశీలములమాత్రమే ప్రాధాన్యముగా వక్కాణించుట చూడ మాచారెడ్డి శాంతియుతముగ నెక్కువగా పురాణకాలక్షేపము చేసినట్లు తోచెడిని. మాచారెడ్డి పోలయసంతానములో పెద్దవాడైనను, వేమారెడ్డి సింహాసన మెక్కుటకు కారణము సామ్రాజ్యము పరాక్రమముచే వేమునకు స్వార్జితమగుటయే. వేమారెడ్డి పరాక్రమముచే బహుభూమి లాక్రమించి, అనుజతనుజబాంధవుల కిచ్చెను.

అన్నయారెడ్డి.

ఈతడు పోలయవేముని తరువాతివాడు. మల్లారెడ్డికంటె పెద్దవాడు. ఈతని గుఱించి ఎఱ్ఱాప్రెగ్గడ 'సకలార్థసమన్వితుడు, అన్నదానసంపన్నుడు, బాహుబలరాసి, భవాంఘ్రిసరోజపూజనాసక్తచిత్తుడు, అవసన్నవిరోధి' యని వర్ణించినాడు. ఈపైవిశేషణములయందు అన్నయారెడ్డి భక్తిభావము, ధర్మతత్పరత విశేషించిగోచరించుచున్నవి. కాని అన్నయారెడ్డి పరదుర్గములపై దాడులలో వేమునకు విశేషముగసహాయపడినట్లును, శౌర్యపరాక్రమములను ప్రదర్శించినవాడనియును ఎఱ్ఱాప్రెగ్గడ వాక్రసెను.

"ద్వైతేయారికి మాఱుచేయుల క్రియనొప్ప రెండు జేదోడ్డవి
ఖ్యాతులు తమ్ములు వేఁ శ్రీనాథులపతి కన్నవిభుకు మల్లప్రభుకున్."

అని విష్ణుబాహుసాదృశ్యమును సూచించుటచే పరాక్రమము వ్యక్తమగుచున్నది. ఈ అన్నయారెడ్డి ఏయుద్ధమునందో వీరమరణము నొందినట్లు తోచుచున్నది. ఈతని పుణ్యమునకుగాను శ్రీశైలమందు మల్లికార్జునస్వామి దేవాలయమునందలి నందిమండపమునకు సమీపమున వీరశిరోమండపమనునది "(వీరమండపమనునది)" 1377 సంవత్సరములో అన్నవేమునిచే నిర్మింపబడినది.[23] ఈ వీరమంటపమందు వీరులనేకులు మహాసాహసకృత్యముల నొనరించుచుండెడివారు. తలలు, నాలుకలు, గండగత్తెరచే ఛేదించుకొనుచు

21. హరివంశము — పూ భా. ఆ. 22.
22. వేమభూపాలచరితము — ఉచ్ఛ్వాసము 3, పుట 101.
23. (1) F. R. 20 of 1915.

భక్తిని సాహసమును చూపినారని ఆశాసనమునందే వర్ణింపబడినది. ఈశాసనము పోలయవేమునిచే తమ్ముడగు అనవేమారెడ్డి కాలములోనిది. శాసనాంతమున తనతండ్రి అన్నయారెడ్డి పుణ్యార్థమై ఈమండపము కట్టింపబడెనని కలదు. శాసనశాఖవారు ఈఅన వేముడు చక్రవర్తియైన అనవేముడేయని యభిప్రాయపడుచున్నారు.[24] ఈయభిప్రాయము సరియైనదికాదు. ఈ శాసనము వ్రాసినది అనవేమచక్రవర్తి ఆస్థానకవి యగుటయు, శాసనాంత్యమున "అన్నవేమయు" బిరుదములు కొన్ని అనవేమారెడ్డికిగల బిరుదము లగుటయు ఇది అనవేమారెడ్డిదని చెప్పుటకు పోద్బలముగానుండుటచే శాసన శాఖవారును, మరియితరపరిశోధకులును అట్లభిప్రాయపడియుండవచ్చును. కాని శాసన ములో స్పష్టముగా మంటపదాత అన్నయారెడ్డికుమారుడగు "అన్నవేమయు" యని చెప్పబడినది[25] తన తండ్రి, పెదతండ్రి, పినతండ్రుల బిరుదముల నితడు వహించుటలో తప్పేమియునులేదు. రాజబంధువులును, మహాసేనాపతులును తమ ప్రభువుల బిరుదులు తాము ధరించి శాసనములలో వ్రాయించుకొనుట ఆనాటి సాంప్రదాయము. దీని కనేక దృష్టాంతములు శాసనములలో కనవచ్చును. ఈ అన్నవేమయుచక్రవర్తి అన వేమరెడ్డికి ఇష్టుడును, రాజకుటుంబములోనివాడును అగుటచే ఆస్థానకవియైనశాలనరస్వతి ఈశాసనమున వ్రాసెను. ఈతడు రాజమహేంద్రవర, నిరవద్యపురస్థల దుర్గముల నాక్రమించి, అనవేమారెడ్డికి జయముల నొసగూర్చియుండెను. ఈ అన్నవేమయును గూర్చి మరెక్కడను పరికంపడలేదు.

---

24. (2) G. R. 20 of 1912, part II, page 115.
The statement at the end of the Telugu portion that the Mandapa was built by Annavemaya for the merit of his father Annaya Reddi suggested that he was the son of Vema; he had high regard for his father's brother Anna Bhupa and respected him as his father.

25. ఈ వీరమంటపముకట్టిన శిల్పి పంచభిక్షం మల్లయ. రామనకుమారుడు, శైవాగమవిహిత మం త్రదీక్షాపరుడు పై వీరమంటపశాసనము తుదిని ఈక్రింది సీసపద్యము కలదు.

శ్రీపర్వత స్థలిచెలువగు శ్రీమల్లికార్జునస్వామి దేవాంగణమున
మహనీయ్యమగు వీరమంటపం అనేకప్లవిలసితంబగు పుణ్యస్థలినొప్ప
కట్టించి జగనొబ్బగండ న్నవేమవిభుని... ..శ్వర ధర్మకీర్తి
సకలదిక్కులనిండి సాంద్రమై ఆచంద్రతారకస్థితి నుర్వి తనరజేసె
శాంకరాగమమంత్రదీక్షావిభూతి దంచితాచారుం డగుచున్న పంచభిక్షం
రామనసూతుండు నిర్మ ..... వంశుండు మల్లనాఖ్యుండు శివభక్తిమార్గరతుండు.

రజతోత్సవ సంపుటము. ఆం. సా. ప. పుట 264.

శ్రీ రామయ్యపంతులుగారు - అనేకప్ల - అను శబ్దమేదియో తెలియుటలేదని వ్రాసినారు. అనేకోపల, (అనేకోప్ల) అని దీని సుష్ఠురూపము. అనేకశిలలతోగూడిన అని అర్థము.

మల్లారెడ్డి:— పోలయవేముని సోదరు లందరిలోను మల్లారెడ్డి మహా వీరుడు. శౌర్యాదర్పము గలవాడు. ఈతడును, మేనమామ నాగ సేనానియును వేముని సేనానాయకులు. చతుర్విధ దుర్గముల సాధించుటలోను మండలీకుల భూములాక్ర మించి రాజ్యము వృద్ధిచేయుటలోను వీరిసాహాయ్య మపారము. ఈమల్లారెడ్డి వీరుడేకాక విశేష విద్యావంతుడు, కవిత్వప్రియుడు. ఈతనియందు సమస్తసద్గుణములును మూర్తీభవించియుండెను. పోలయవేముని కీతనియందు చాల ప్రేమ. ఈతడు రాజనీతినిపుణుడు. వేమునిరాజ్యము మొదటలో గుండ్లకమ్మ కిరువంకను వ్యాపించియుండెను; కాని తూర్పుసముద్రతీరమంతయు శత్రురాజుల స్వాధీనములో నుండుటచే రాజ్యమున్ని దిక్కులను శత్రువులచే చుట్టుకొనబడియుండెను. రెడ్డిరాజ్యము సుస్థిరముగా పరిపాలింప బడవలసినచో తూర్పుసముద్రతీరమువరకును ఈరాజ్యము వ్యాపించియుండుటఅగత్యము. ఇది పర్యాలోచించి మల్లారెడ్డి పోలయ రాజ్యారంభములోనే ప్రయత్నముచేసి వేముని "పూర్వసముద్రాధీశ్వరుని" చేసెను. ఈ పూర్వసముద్రతీరమునందనేక పర దేశములతోను సమస్త దీవులతోను, విశేషవ్యాపారముల నమరు పట్టణములు కలవు. వానిలో మోటుపల్లి ఆదినములలో సుప్రసిద్ధమైనది. ఈ మోటుపల్లిని శత్రురాజుల ద్రోలి వశపరచుకొనెను.[26] ఇది 1335 సంవత్సరమునకు పూర్వమే జరిగెను. ఈమోటు పల్లి వశమయినతర్వాత వేముని బొక్కసము నుంకములచే విశేషముగా నిండెను..... అమరావతీ శాసనములోని "కరదస్సాగర స్థస్యస్యాగ్రే వేమభూపతిః" అను వాక్యము సార్థకము. ఈరేవుపట్టణమును స్వాధీనపరచుకొనుటకు విజయనగరరాజులు ప్రయత్నములు చేయుచువచ్చిరి. ఇది రెండుమూడుసారులు చేతులుమారుచువచ్చెను. పోలయవేముని రాజ్యకాలములోనే ఇది తిరిగి పరరాజ్యగతమవగా ఆతని యనంతరము అన పోతారెడ్డి తిరిగి దీనిని స్వాధీనపరచుకొని ఒకశాసనము వేయించెను. హరివంశము ఈమోటుపల్లి జయమును విశేషముగా ప్రశంసించియుండెను.[27]

ఈ ఎఱ్ఱాప్రగ్గడను మహాకవిగా గ్రహించి చేరదీసి పోషించిన దీమల్లారెడ్డియే. ఆతడే శంభుదానుని (ఎఱ్ఱాప్రగ్గడను) వేమునికిచ్చెను. ఈవిషయము హరివంశములో చక్కగా వర్ణింపబడినది. వేముడు ఎఱ్ఱనార్యునితో

"నాతమ్ముండు ఘనుండు, మల్లధినినాథుండు నిన్నాతని
శ్రీతోడ్కన్ సమువేతు జేసి యెలమిం జేపట్టి మాకిచ్చుటం"

జేసి, రామాయణమును చెప్పించినానని చెప్పినాడు. మల్లారెడ్డి గుణగ్రహణపారీణత

---

26. See Appendix Pages 19, 20.
27. శౌర్యాదర్పమునం ప్రతాపధరణీపాలావలిందోలియు।
శ్యామోదగ్రుడు మోటుపల్లి గొని సమస్తద్వీపసద్వస్తు సం
దోహంబున్ దనకిచ్చు నెచ్చెలి సముద్రం బ్రీతిగావించుచున్
మాహాత్మ్యంబుపహించె మల్లధినినాథుండు గాడోద్ధతిన్.

తెలుపుట కీఒక్క-విషయమే చాలును. ఎట్టాపొగ్గడ హరివంశమునందు తిరిగితిరిగి మల్లా రెడ్డి ప్రశంసచేసినాడు. మల్లారెడ్డియందు ఎఱ్ఱనార్యుని గుణపక్షపాతము స్పష్టము.[28]

ఈ మల్లారెడ్డి నాయంకరము కురుములూరి పురమని తెలియుచున్నది. ఈ కురుములూరే కుడుములూరను పేరుతో కడపజిల్లాలోని సిద్దవటము తాలూకాలోనున్నది.[29] క్రీ. శ. 1352 సంవత్సరములో అల్లాఉద్దీన్ బహ్మనీ రెండవసారి ఆంధ్రదేశముపై దండెత్తి కొల్లగొట్టెను. ఈ దండయాత్ర విసరు ఎక్కువగా తెలింగాణముపై సాగెను. కృష్ణానది దాటి దక్షిణముగా అల్లాఉద్దీను వేముని రాజ్యములోనికి కాలిడగానే మల్లారెడ్డి ఆతని విశేషసైన్యములతో ఎదురుకొని వెనుకకు తరిమివేసెను. ఈ విషయము కల్వచాముల శాసనములో [30]

వేమాధిపస్యా వరజోపిచ మల్లభూపల్లభో సౌజగదేకమల్లః
అల్లావదీనాది తురుష్కమల్లాన్ సమ్మల్ల సద్భంగ గణాన్విజిష్ణో.

అని ప్రశంసింపబడినది.

మల్లారెడ్డి క్రీ. శ. 1355 సంగమునకు కొద్దికాలమునకు పూర్వమే వీరస్వర్గమునందియుండెను. పోరిలయవేమునకిది గొప్పదెబ్బ. మల్లారెడ్డి అక్షయపుణ్యార్థమై అమరేశ్వరస్వామి గుడిమీద సువర్ణకలశలు అయిదున్నూ పసిండిపట్టమున్నూ కల్పాంతర స్థాయిగా సమర్పించెను.[31] మరియు ప్రస్తుతపు వంగలోలు తాలూకాలోని చెదలువాడ గ్రామమందు మల్లారెడ్డి రామలక్ష్మణ ప్రతిష్ఠచేసి దేవాలయము గట్టించెను. క్రీ. శ. 1355 సంవత్సరమందు వేముడా గ్రామమునకు రెడ్డికుల్లవరమని తనతమ్ముని పేర

ఉ॥భా. 7 _ 285. శ్రీమల్లచమూపతి సేవామధురి మనిత్య సుముఖవామవిచార
వ్యామూఢవిముఖ యర్చిత వామాంగ పరిత్వవాసవసత్వా-

ఉ॥ భా॥ 2 _ 189. బహుజలధిద్వీపాంతర మహీశ్వరప్రహిత కనక మణి మూక్తిక హస్తి హ
యార్పణసేవా బహుసుతి మల్లగధినీశ భక్తిప్రీతా॥

" 3 _ 247. "ధీయుక్తమల్ల రధినీనాయక మంత్రిప్రయుక్త నయపూర్వకకార్యాయత్త ఖడ్గవిభవ—

" 5 _ 249. రత్నాకరనాయక గుణగతోజ్జ్వల రెడ్డిమల్లరాజిత

28. హరి. పూ॥భా. 2 వ ఆశ్వాసము, 237 _ "మల్లచమూవర నిర్వంచకసోదరత్వనిత్యారాధ్యా-

" 3 " 249 _ మల్లచమూవరేణ్య సేవితహృదయా"

హరి. ఉ॥భా. 1 " 1 3

శ్రీమల్లచమూవల్లభ, మానాధిక చతురుపాయ సామర్థ్య నమ
స్థానమంత్రోజ్జ్వలవైభవసామగ్రీ లబ్ధ నఫలసౌభాగ్యసఖా॥

29. హరి॥ పూ॥ భా॥ 198.

సకల ద్వీపాంతర రత్నకలాప, నిరంతనార్చనా కలనారం
భక, కురుమలూరి పురనాయక మల్లచమూవరేణ్య హారినిష్ఠా.

30. L. R. III—469.

31. S. I. I. Vol VI no. 213.

పునర్నామకరణము చేసి దేవభోగముగా మల్లారెడ్డి ప్రతిష్ఠించిన రామదేవాలయము నకు దేవభోగముగా నిచ్చెను.[32] ఈ మల్లారెడ్డి కుమారుడు పినవేమటి.

నూంకయనాయకుడు : నల్లనూంకయ.

వేముని మాతామహుండు దొడ్డయనాయకుడని చెప్పియేయున్నాము. ఈతని కుమార్తెలు పోతయ, చిట్టయ, నాగయ యనువారలు. వీరిలో నాగసేనాని వేముని దండయాత్రలలో పాల్గొని రాజ్యవృద్ధికి కారకుడై యుండెను. ఈతడు వేముని జీవితకాలములో క్రీ.శ. 1343 కు పూర్వమే వీరమరణము నొందెను. ఈనాగసేనానికి పుణ్యార్థమై నాగపురమని పేరుపెట్టి, ముట్లూరను గ్రామ మష్టభోగసహితముగా జొన్నలగడ్డ మృత్యుంజయార్యునికి ఏకభోగముగా దానముచేసెను. చిట్టయకుమారుడు నూంకయ; ఈతడుకూడ నాగసేనానితోపాటు వేమారెడ్డి కయ్యములయందు పాల్గొని ఓటమి యెరుగకుండెను. ఈతడు "వేమధాత్రీపతికి పరమమిత్రుండును, సకలజగజ్జేత్రుండును, మాతులపితృపుత్రుండును, అని ఎఱ్ఱాప్రెగ్గడచే ప్రశంసింపబడినాడు. ఈ నూంకయ కుమారుడు నల్లనూంకయకూడ విశేషపరాక్రమవంతుడు. ఈ నల్లనూంకయకు వేమారెడ్డితమ్ముడు అన్నారెడ్డికూతురు వేమాంబిక నిచ్చి వివాహము చేసిరి. ఈనల్లనూంకయ కూడ క్రీ.శ. 1375 వ సంవత్సరమునకు పూర్వమే మరణించెను.[33]

వేమునిశీలము.

రెడ్డిరాజ్యస్థాపకుడగు వేముడు అన్నదమ్ములలో 'గుణజ్యేష్ఠుడు.' చిన్నతనమునుండి కాకతీయసేనానియై యుండి, పాండ్యుద్ధపరియోగముల నెఱిగినవాడు.[34] విశేషించి విలువిద్య నేర్చినవాడు. ఆనాటికి ప్రయోగములలోనున్న సమస్తశస్త్రక్రియలయందును పరిచితి గలవాడు. చతుర్విధోపాయకుశలప్రజ్ఞావంతుడు[35] మహావీరాన్వితుడు. త్రిపురాంతక, విశ్వనాథదేవ పాదారవిందసక్తమానసుడు, మహాశివభక్తుడు.

వేమునిశీలమునకు వైదికధర్మస్థాపనము బీజము. ఆగమశైవము కీలకము. సామ్రాజ్యస్థాపనమునకు, శ్రీశైలపర్వతేశ భక్తివ్యాపిత ఘోడెరాయగంగ గురువర్యుని ఆశీర్వచనము ప్రోద్బలకారణము. ఈతడు రాజ్యస్థాపనముచేయులకుముందు విశేషకోశ సంగ్రహణము చేసెను. ఆనాడేమి, ఈనాడేమి కోశదారిద్ర్యమున్నచో 'సమదమహాహాద్దామ' అసంఖ్యానీకసైన్యము లెట్లుపోగలను? ఈతని కోశాగారాధికారి గా కుమారగిరిరెడ్డి భండారికుడగు తిప్పయపూర్వుడు అవచిసెట్టి యుండెననుటకు హర విలాసములోని ... "రెడ్డివేమజగతీపతికిన్ ప్రాప్తైన యవచిధీమణి" యనువాక్యము

32. N. D. I. III no. 73 (Mallavaram).
33. E.R. 572 of 1925—26, L.R. 12—P. 200.
34. వేమభూపాలచరితము. పుట 102.
35. S.I.I. Vol. VI, P- 213.

స్మారకము. వేమభూపాలచరితమందు వామన భట్టబాణు డీవిషయమునుగురించి "కమలాకర ఇవ.....విహితకోశసంగ్రహశ్చ' అని వర్ణించెను.

వేముడు రాజ్యప్రారంభములోనే శ్రీశైల, అహోబిల, సోపాననిర్మాణము గావించి, తన ఈశ్వరభక్తిని ప్రకటించుకొనెను. ఈ సోపాననిర్మాణము రెడ్డిరాజుల సమస్తశాసనకృతులయందును ప్రశంసింపబడినది. ఈసోపాననిర్మాణకాల మెవ్వడో స్పష్టముగా చెప్పజాలము. హరివంశములో ఎట్లాపెద్దిగడ ఈ సోపాననిర్మాణప్రశంసయే చేయలేదు. హరివంశరచనమునాటి కీ నిర్మాణము కాలేదేమో. క్రీ. శ. 1335 నాటికి సోపానరచనము పూర్తిఅయినట్టు సీమకుర్తిశాసనమునుబట్టి తెలియుచున్నది. వేముడు అనేకఅగ్రహారములను విద్వత్పోషకులకిచ్చెను. వీనిలో ముఖ్యములు:—

వర్వేరుగ్రామము బ్రహ్మభట్లు అను బ్రాహ్మణునకు 1330 లోను, చిట్టమంచి తిమ్మనభట్టుశాస్త్రులవారికి శ్రీశైలభూమిని, అమ్మనబ్రోలిసీమలో రామతీర్థం 1335లో సర్వాగ్రహారముగను, చీమకుర్తి, భీమేశ్వరం, పులిగొండ, మైలవరం, గొమరిపురం గ్రామములలో కొన్నిభూములు సర్వమాన్యములుగానున్నూ, క్రీ. శ. 1344లో యలకూచి వల్లభశిష్టకు మంచాళ్లగ్రామము ముఖ్యాగ్రహార దానముగాను, 35 బొన్నలగడ్డి మృత్యుంజయార్యునకు క్రీ.శ. 1343లో ముట్లూరుగ్రామము ఏకభోగముగాను, కృష్ణానది ఉత్తరపుటొడ్డున అతుకూరుగ్రామము అగ్రహారముగాను, 1365లో చెదలువాడ రెడ్డి మల్లవరమను పేరుతో దేవభోగముగాను దానమిచ్చెను. పరాపరుదగ్రహారవర్తి దానమిచ్చిన విప్రాగ్రహారములు మ్లేచ్ఛులపహరించినవి అనేకములు తిరుగ ఉద్ధరించి పున ర్దానములొనర్చెను. చెరువులు గుళ్ళు ప్రతిష్ఠించెను. సత్రములు, చలిపందిళ్ళు, తోటలు నిధులు నిలిపెను. హేమాద్రి దానఖండములో చెప్పినదానములన్నియు నిర్వర్తించెను. వేముడు మహాశైవుడైనను విష్ణుగాథలయందు హెచ్చుగచిగలవాడు. రామాయణము, హరివంశమును నిత్యమును వినుచుండెనివాడు. తత్కథాప్రసంగమతి 36 వేముడు చుట్టపు మేరువు. సోదరులు, మాతులుడు, మాతుల పుత్రులు వీరందరను సామ్రాజ్యమునందు ముఖ్యపదవులయందుంచి వారలను తనసాహాగ్యముచే వశపరచుకొని సామ్రాజ్యభారము నిర్వర్తించుచుండెను. ప్రజలయందీతడు మిక్కిలి యనురాగము గలిగి వారి కేయపాయము రాకుండ కంటికి రెప్పవలె గాచుచుండెను.

వేముని రాజ్యాంగము.

వేముడు గిరిదుర్గముల నాక్రమించి వాటియందు తనబంధువులను సైన్యములతో నుంచి పాలించుచుండెను. క్రొత్తదుర్గముల నిర్మించెను. మంచాళ్ళ శాసనమందు వేముడు

---

35. ముఖ్యాగ్రహారమనగా పౌరోహిత్య, యాజకత్వ, ప్రభుత్వ. జ్యోతిస్సార, హేమాద్రి పరీక్షా, సాముద్రి, లేఖక, యాజమానములనెడు భోగాష్టకములతోను, నిధినిక్షేప, జలాశ్మసార, అక్షీణ ఆగామి, సిద్ధసాధ్య, మను అష్టలేజన్సులతోను, స్వామ్యదానాధికారములు కలిగినగ్రామదానము.

36. హరివంశము పూ. భా. 7—249.

చౌసీతిదుర్గముల నిర్మించినట్లు చెప్పబడినది. ఈ దుర్గములలో అశ్వ, గజ, భటులనుం చెను. కాకతీయ సామ్రాజ్యమందలి ఇతర కట్టుబాట్లన్నియు సుసిరముగనే యుండెను.

వేముడు—కాపయనాయకుడు.

ప్రోలయనాయకుడును, కాపయనాయకుడును, ప్రోలయ వేముడును, ఇతరనాయకులును కలసి మహమ్మదీయుల నాశనమొనర్చినతరువాత ప్రోలయవేముడు స్వనగరమున కేగి స్వతంత్ర రాజ్యస్థాపనకు అంకురార్పణ మొనర్చెనని ఇదివరలోవ్రాసియున్నాము. వేముడు కర్మకర్మముగా రాజ్యమును వృద్ధిచేయుచు, గుండ్లకమ్మ కిరుప్రక్కలను కృష్ణా నదికి దక్షిణముగాను, శ్రీశైలమునకు తూర్పుభాగమునను రాజ్యమును వ్యాపింపజేసెను. తెలింగాణమంతయు ఆంధ్రసుర్రాణుడగు కాపయనాయకుని ఆధిపత్యమునకే యుండెను. కాపయ ఒరంగల్లునుండి తెలింగాణమును, వేముడద్దంకినుండి దక్షిణాంధ్రదేశమును పరిపాలించుచుండిరి. వీరిద్దరును వారి జీవితకాలములలో ఒకరినొకరు ఎదుర్కొనియుండలేదు. రెండు రెడ్డిరాజ్యములును స్నేహభావముతోనే ఉండెను. ప్రోలయవేముడన్నడును కాపయనాయకునిలెంకకాడు. తురుష్కుల తరిమివేయుటలోకూడ ప్రోలయనాయకుడు కాపయనాయకుని ఆధిపత్యమును అంగీకరింపలేదు. ఒకేఉద్దేశముతో యిరువురును పాటుపడిరి. ప్రోలయ కాపయనాయకుల నాయకత్వమున ఆపనిని నెరవేర్చిరి. అంతమాత్రమున ప్రోలయవేముడు కాపయనాయకుని లెంకయని చెప్పుట సమంజసముకాదు. చీమకుర్తి శాసనములో 'ఏకరాయ స్థాపనాచార్య, ఏక సింహాసనాలంకార' యను విశేషణములు ప్రోలయవేమునికి వాడబడినని. వీనియర్థము కొంచెము మరుగుగానున్నను డాక్టరు వెంకటరమణయ్యగారి[37] విశేషణములు ప్రోలయనాయకునికి వర్తించునని వ్రాసియున్నారు. అయియుక్తముకాదు. ఆశాసనమందలి విశేషణములన్నియును ప్రోలయవేమునికి కన్పించునవియే. ఏకసింహాసనాలంకారుడు వేముడే. ఏకరాయ స్థాపనాచార్యుడును వేముడే.

శాసనములలోని ఏకరాయుడు ప్రోలయవేమునికంటె భిన్నుడని వాదించుటకవకాశమున్నది. ఏకసింహాసనాలంకారుడొకడును, ఏకరాయుడొకడును వేరనుటకు ఉపపత్తిలేదు. ఏపట్టములోను ఏకరాయుడు ప్రోలయనాయకుడు కాడు. ప్రోలయనాయకుడు సింహాసన మధిష్ఠించలేదు. పరశురాముని వలె ఆతడు, దేశము నిర్వ్యవనముగాజేసి ధర్మజ్ఞతత్పరుడై రాజ్యభారమును కాపయనాయకుని వశముజేసెను.

వేముని బిరుదములలో "కృష్ణవేణీ గోదావరీమహానదీ తటీద్వయాన్మధ్యదేశానే కాగ్నిహోర" దాతయని కలదు. ఈ కృష్ణవేణీ గోదావరీనదీ తటీద్వయమధ్యదేశ మప్పుడు కాపయనాయకుని స్వాధీనములోను, కాపయనాయకుని సన్నిహితబంధువ్రుల స్వాధీనానుభవములోను ఉండెను. ప్రోలయవేము డీదేశముపై దండెత్తిన, ఆతనికిని కాపయ

37. Vide The Early Muslim Expansion in South India, p. 173.

కును సంఘర్షణము కలిగియుండెడిది. దొరకినంతవరకును వేముని దానశాసనగ్రామము లన్నియును కృష్ణకు దక్షిణభాగములోనివే. కృష్ణాగోదావరీనదీతటీద్వయ మధ్యదేశ ములోని దేదియును లేదు. బహుశః వేమవరశాసనములో చెప్పినటుల ప్రతాపరుద్రునిచే నివ్వబడి, ప్లేచ్ఛపరిపాలనములో అపహరింపబడి, వేమునిచే ఉద్ధరింపబడిన కృష్ణా గోదావరీమధ్యదేశమునందలివి యీ యగ్రహారములైయుండును. కాని తాను పరిపాలించు దేశమ లోని యగ్రహారము లెంతమాత్రమును కావు.

చీమకుర్తిశాసనములోని కలింగరాయ మానమదమర్దన, మునియరాయవేంట కార, వొడ్డియరాయ నిర్మూలధామ, జంతుర్నాటరాయహల్లకల్లోల, బిరుదములు చరిత్ర కారులను, వేమునివిజయములగూర్చి మభ్యపరచుచున్నవి. నేమిడు క్రీ.శ. 1335 నాటికే తూర్పుసముద్రతీర మంతయును, ఒరిస్సాలోని కటకమువరకును గజపతులనోడించి అక్ర మించుకొనెనని కొందరు చరిత్రకారు లూహించుచున్నారు. ఇది నిజముకాదు. పైబిరు దములలో కలింగరాయ మానమర్దన, జంతుర్నాటరాయ హల్లకల్లోలయను బిరుద ములు వేమిడు కాకతీయసేనానాయకుడుగా నున్నపుడు జరిగిన కళింగదేశ దండయాత్ర లకు సంబంధించినవి. పైవానిలో కళింగరాయ మానమదమర్దన, ఒడ్డియరాయ నిర్మూలధామయను రెండుబిరుదములను, ఒరిస్సాగాజులను గురించికావు. ఈ ఒడ్డియరాయడు కటకము రాజధానిగాగల ఒరిస్సాదేశపరిభువుకాడు. కాకతీయ శాసనములోని, ఒడ్డియ రాజదిశాపట్ట వొడ్డియరాయ దళవిపాళ, బిరుదులును, కాకతీయ నాయకుల బిరుదావళుల లోని ఒడ్డియబలశాసనాధీశ్వర "వొడ్డియదేశసప్తాంగహరణ", "వొడ్డియదేవుని సర్వదళవిపాళ వొడ్డియదేశాధి సామంత గర్వాపహరణ" బిరుదులును, కళింగదేశమును ఏలిన ఓడ్ర రాజులవికావు. కపిలేశ్వర గజపతి క్రీ. శ. 1435 సంవత్సరములో సింహాసన మెక్కువరకును, కళింగమును గాంగవంశజులగు రాజులు పరిపాలించుచుండిరి. వీరిలోకడపటివాడు నాల్గవ భాను దేవుడు. ఈకళింగ గాంగవంశజులకు "ఒడ్డ" రాయలని సంజ్ఞలేదు. వీరలగూర్చి శాసనములలోగాని, కావ్యములలోగాని, కళింగరాయలనియే వ్యవహారము. కపిలేశ్వర గజపతి నాటినుండియు ఒడ్డరాజ్యము ప్రారంభమైనది. ఈతని కాలమునుండియే ఒడ్డరాజ్యమని కళింగ రాజ్యమునకు పేరు వచ్చినది. అంతవరకును ఒడ్డరాజ్యము లేనేలేదు. ప్రకృతశాసనమందలి ఒడ్డరాయలు వేరు. కడపజిల్లాలోని సిద్ధవటము తాలూకాలో ఈ వడ్డరాజుల శాసనము లనేకములు కలవు 38. ఈ వడ్డరాజులు చాలపరాక్రమవంతులు. వీరు రెడ్లయినట్లు నిదర్శన ములు కనుబడుచున్నవి. వీరిరాజ్యము ఘుండికోట రాజ్యములోని భాగమయి ఉండెను. వీరు అంబదేవుని సామంతులయి, ప్రతాపరుద్రదేవునిపై తిరుగుబాటొనర్చుటచే, ఆతడు

---

38 L. R. 18–183 "వడ్డెప్రభువు బ్రహ్మిరెడ్డి అనే వొడ్డిప్రభువులు అస్థళమందు రాజధాని కట్టుకవుండేవారు—"

సంవత్సరపర్యంతమున ఘుండికోట రాజ్యముపై దండెత్తి అంబదేవుని, అతనిసామంతులలో నివారగు ఈ యొడ్డెప్రభువులను ఓడించెను. అనాటినుండియు, ప్రతాపరుద్రుడును, అదాడిలో పాల్గొనిన సామంతనాయకులును. "యొడ్డియరాయ దిశాపట్టువైరి," "యొడ్డియరాయ దళ విఫాల బిరుదముల" ధరించుచు వచ్చిరి. పైకారణములబట్టి చీమకుర్తి శాసనములోని ఒడ్డియరాయ నిర్ధామధామ యనునది, వేముడు పర్యస్తతపు కడపజిల్లాలోని సిద్ధవటము తాలూకా నాక్రమించుకొని, వల్లూరు రాజధానిగానున్న వడ్డిరాజుల నాశనముచేసి, ఈబిరుదము ఆర్జించెను. ఈవేముడు మహానదివరకును దిగ్విజయయాత్ర చేసిననిగాని, గాంగవంశపు రాజులను ఓడించెననుటకుగాని ప్రమాణములేదు. శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు, "కటకాధిపతియైన గజపతి దండెత్తివచ్చినపుడు దోగ్దర్వమున వానినెదుర్కొని కృష్ణానదీ తటమున నోడించినట్లు ఆంధ్రులచరిత్రముల వ్రాసియున్నారు 39. వీనికాధారము హరివంశములోని,

బహుళ హయగజేంద్ర స్ఫార సేనాసహస్ర
ప్రహృత కాటక రాష్ట్రభ్రష్ట విధ్వష్టసంప
ద్గ్రహణపరమ ధనోద్యగ్రధాటీ భటశ్రీ
మహిత జయవిజృంభా మంజురాజ్యోపలంభా॥— 40

వీరభద్రరావుగారిందలి "పరిహృతకటక, రాష్ట్ర" యనుపదముల యర్థమును సరిగా చేసుకొనలేదని చెప్పవలసి యున్నది. కటకమనగా రాజధాని. కటకమను నగరముకాదు. రాజధానులనుండియు, రాజ్యములనుండియు వెడలగొట్టబడిన శత్రురాజుల సంపదలు గ్రహించిన దాడులుగలవాడు, వేముడని ఎఱ్ఱాప్రెగ్గడగారు వ్రాసియున్నారు. పైపద్యము కటకముపైగాని, కటకరాష్ట్రముపైగాని వేనుడు దండెత్తినట్లు చెప్పుటకు ఆధారముకాదు. కళింగగజపతి ప్రోలయవేముని కాలములలో ధరణికోట వరకును దండెత్తెనని వ్రాయుటకు, ఏయాధారమునులేదు. పోలయవేముని రాజ్యమునకు కృష్ణయే ఉత్తరపు సరిహద్దు. కావయనాయకుడు భీమవరమువద్ద రేచెర్ల అనపోత, మాదానాయలచే ఓడింపబడి చంపబడిన తరువాత తెలింగాణము వారల వశమయ్యెను. కృష్ణాగోదావరీ మధ్యదేశమందున్న కాపయసామంతులను జయించి వశపరచుకొనుటకు, రేచెర్లరాజులు పర్యత్నించి దాడుల చేయమొదలిడిరి. పోలయవేముడీ నాటికి స్వర్గస్తుడయ్యెను. అనపోతారెడ్డి రాజ్యమునకువచ్చి, కృష్ణాగోదావరీ మధ్యదేశము రెడ్డిరాజ్యములో కలుపుకొనుటకు సైన్యములనూర్చుకొని దండెత్త ప్రయత్నించుచుండెను. అంతటనుండి 50 సంవత్సరములు, అనపోత, అన్నవేమా రెడ్లకాలమంతయు, పద్మనాయకులతో, ఈప్రదేశములో ఘోరమగు పోరు సంభవించెను.

---

39 ఆంధ్రుల చరిత్రము— రెండవ భాగము పుట 145.

40 హరివంశము పూర్వభాగము 198.

పోలయవేముడు—బహ్మనీసుల్తానులు.

క్రీ. శ. 1347 లో అల్లాఉద్దీను బహ్మన్‌షా, దౌలతాబాదులో రాజ్యమును స్థాపించెను. ఈ రాజ్యమునకు తూర్పుసరిహద్దు కాపయపరిపాలితమైన తెలింగాణరాజ్యము అల్లాయుద్దీనుకును, కాపయనాయకుని మొదటలో సఖ్యమే—కాని అల్లాయుద్దీను రాజ్యమందు స్థిరపడినతరువాత తెలుగుదేశముపై రెండు దండయాత్రలనొనర్చెను. ఈ రెండవ దండయాత్ర అల్లాయుద్దీను స్వయముగా నడపియుండెను. ఈ దండయాత్ర ఒక సంవత్సరము పట్టెననియును, అందాతడు, యావదాంధ్రదేశమును కొల్లగొట్టెననియును, మహమ్మదీయ చరిత్రకారులు వ్రాయుచున్నారు.41 ఈ దండయాత్ర క్రీ. శ. 1357 లో జరిగియుండునని కొందరు చరిత్రకారులు, తలచుచున్నారు. వేమారెడ్డితమ్ముడు మల్లారెడ్డి అల్లాయుద్దీను నెదురొక్కని రెడ్డిరాజ్యమునుండి తరిమెనని ఇదివరలోనే వ్రాసియున్నాము. వేమనకును అల్లాయుద్దీనుకును సంఘర్షణ మీదండయాత్రలోనే. మల్లారెడ్డిపాల్గొనిన యుద్ధములుకూడ ఇప్పటివే. ఈ దండయాత్ర క్రీ. శ. 1357 లో జరిగెననుటకు ఆధారములేదు. 1357 లో జరిగినది అల్లాయుద్దీను కర్ణాటక దండయాత్ర. మల్లారెడ్డి 1355 సంఱకు పూర్వమే చనిపోయియుండెను. అమరావతీశాసనము మల్లారెడ్డి చనిపోయినతర్వాత వేయించబడినదే. మల్లారెడ్డి పోరినయుద్ధములు 1355 వూర్వమే అయిఉండవలెను. ఈ దండయాత్రలో అల్లాయుద్దీను భువనగిరివరకును తెలింగాణరాజ్యము ఆక్రమించుకొనెనని మహమ్మదీయ చరిత్రకారులు వ్రాసియున్నారు. వేముని రాజ్యములోనిదేభాగమును అల్లాయుద్దీనుకు సంక్రమించియుండలేదు. పోలయవేముని జీవితకాలములో, రెడ్డిరాజ్యముపై తిరుగ మహమ్మదీయుల దండయాత్ర రాలేదు

వేముడు—విజయనగరరాజులు.

విజయనగరరాజ్యమందు వేముని సమకాలికుడు మొదటిహరిహరరాయలు పాలించుచుండెను. వీరిరువురును మైత్రి పాటించియేయుండిరి. వేమునిరాజ్యము కృష్ణానదిమొదలు కందుకూరువరకును వ్యాపించియుండెను. పశ్చిమతపు నెల్లూరి జిల్లాలోని దక్షిణభాగము రెడ్డిరాజ్యములోచేరి యుండలేదు. శాసనములలోగాని, కావ్యములలోగాని, వేమునకును హరిహరరాయలకు నెట్టియుద్ధములుగలవని చెప్పబడియుండలేదు హిందూ స్వతంత్రతనుపోషించుటకై పుట్టిన ఈ రాజ్యములు రెండును, బహ్మనీరాజుల నెదిరించుటలో కలసిమెలసియుండెను. డాక్టరు వెంకటరమణయ్యగారు వేముని యవసానదినములలో రెడ్డిరాజ్యములోనిదగు, వినుకొండ క్రీ. శ. 1352 సంఱర మునకు పూర్వమే బుక్కరాయలు తన రాజ్య

---

41 Burhan 1. masir.—1. a. 28—152

ము:లో కలుపుకొనెనని వ్రాసియున్నారు. దీనికొరకెట్టియుద్ధములును జరిగినట్లు తోచదు. ఈ విషయమింకను విచార్యము.42

II

అనపోతారెడ్డి—క్రీ. శ. 1350—1370

ప్రోలయవేమారెడ్డి స్వర్గస్థుడుకాగా అతని పెద్దకొడుకు అనపోతారెడ్డి, అద్దంకిలో సింహాసనమెక్కెను. హరివంశ రచనాకాలమునాటికే యీతడు యువరాజుగ నుండినట్లు ఈక్రింది పద్యమువలన స్పష్టము:

వితతయువరాజ విభవోన్నత పోతయసైన్యనాథ నయమార్గసమా
హిత సంతతసేవావిలసితపుత్ర శ్రీ సమృద్ధ శివగుణసిద్ధా.1

ఈతడు యువరాజుగనుండి రాజనీతియు, తంత్రమును, తండ్రినుండియు, దండ నీతియు యుద్ధకౌశలమును పినతండ్రి మల్లారెడ్డి, మేనమామ నాగారెడ్డి, మేనమామ కొడుకు నూంకమరెడ్లనుండియునేర్చి విశారదుడై యుండెను. ఈతనివశమునకూడ, కొన్ని సైన్యములుంచబడి, దాడులలో నడుపబడుచుండెను. అనపోతారెడ్డి మహా వీరుడగుట లోకములో "వీరాన్నపోతనృపతి" యని పిలువబడుచుండెను. అనపోతారెడ్డి పితృక్రమాగతమైన రాజ్యము చిన్నది. ఈ రాజ్యము వృద్ధిచేయుభారమును, కోశమును వృద్ధిపరచుకొను భారమును ఈతనిపై బడెను. ప్రోలయవేముడు నయమార్గసంపన్నుడు గావున, రాజ్యము సుస్థిరముగ చేసుకొనువరకును కృష్ణానదికి ఉత్తరభూభాగమును వశపరచుకొనుటకు ప్రయత్నించలేదు కృష్ణాగోదావరీనదీద్వయ మధ్యప్రదేశమాతని రాజ్యములో చేరియుండలేదని ఇదివరలోనే వ్రాసియున్నాము. అన్నపోత అన్నవేము లీభాగమునుజయించి తమ రాజ్యములో కలుపుకొని పాలించుటకు ప్రయత్నములుచేసి తుదకు జయముగాంచిరి. వీరిరువురొనర్చిన యుద్ధములన్నియు ఈప్రదేశముకొరకే.

అనపోతారెడ్డి మొదటి దండయాత్ర.

గద్దెనెక్కిన మూడునాలుగు సంవత్సరములలోనే, అనపోతారెడ్డి బహుళసైన్య ములగూర్చుకొని, కృష్ణదాటి, కాపయనాయకుని సామంతులతోపోరి గోదావరీతీరమువర కును దండయాత్రసాగించెను.

---

42 Triveni Vol. VI No. 3 page 278. "The Reddis and the Raays Vizianagara-origin of the city & Empire Page 124.

1 హరి—ఉత్తర—9—260

అనపోతారెడ్డి రాజ్యమునకు రాగానే చేసిన మార్పులలో మొదటిది, రాజధాని అద్దంకికిమార్చుట. తన తండ్రినాటఅద్దంకి రాజధానిగానుండినను, కొండవీడుకూడ ముఖ్యమైన దుర్గముగా నుండెడిదనియును, అందుండికూడ పోరిలయవేముడు రాజ్యపాలన మొనర్చుచుండి ఉండవచ్చుననియును ఇదివరలో వ్రాసియున్నాము. అనపోతారెడ్డి రాజ్యము పశ్చిమమునకు విస్తరించుటకు సావకాశములేదు. అక్కడ సంగవంశపురాజులు, ఆనెగొందినుండి రాజ్యముచేయుచు, తూర్పునకు తమ రాజ్యమును విస్తరింపచేయుటకు పర్యత్నించుచుండిరి. ఉత్తరమునకు కాపయనాయకునికిందనున్న తెలింగాణముండెను; కాన ఆదికుక్కనకు రెడ్డిరాజ్యము విస్తరింప వీలులేకుండెను. ఈశాన్యముగా తూర్పు సముద్ర తీరము మొదలుకొని సింహాచలమువరకునుగల దేశము చాలభాగము మండలేశ్వరుల కిందనుండెను. వారలు, వారలలో కలహించుచుండిరి. కాన కృష్ణా గోదావరీద్వయ మధ్యభాగము జయించి స్వాధీనపరచుకొనుటకు ప్రయత్నములుచేయుట ఆవశ్యకమాయెను. అద్దంకి చిన్న నగరము. అందు బలమైన దుర్గము లేకుండెను. పరరాజులకు దుర్గమగు, గిరిదుర్గమొకటి రాజధానీస్థానముగనుండి, బలముగ రక్షింపబడవలసియుండెను. అట్టి దుర్గము కొండవీము. అనపోతారెడ్డి కొండవీటి దుర్గమును బలపరచి, కొత్తదుర్గముగ చేసి రాజధానినక్కడకు మార్చివేసెను. మన్యమాపురపు శాసనములో[2] ఈ విషయమిట్లు స్వాభావికముగా వర్ణింపబడినది.

తతోన్నవేమ నృపతిః । పటుః పాలన కర్మణి ।
అపాలయత్త స్యపుత్రః । తదంతేంధ్రీ వసుంధరామ్॥
కొండవీడుం రాజధానిం సచిత్రామకల్పయత్ ।
దృష్ట్వాత్వష్టాపి వైచిత్ర్యమభూద్యస్యాం స్వవిన్మయః ॥
ఉచ్చైశ్ఛశ్వితుల్య బలైస్తురంగైః కల్పద్రుమాభైశ్చవ దాన్యవరైః ।
రంభోపమానై రమణీజనైశ్చ । సాభాతి భూమావమరాతీవ ॥
సోన్నవోత నృపస్స్వేన నిర్మితాయాం పురస్థితః ।
కుర్వ్వహే మాద్రిదానాని చిరంభువమ పాలయత్ ॥

పైశ్లోకములలో "అన్న వేమనృపతిః" అనుచోట, అన్న పోతనృపతిః అని ఉండవలెను. తరువాతశ్లోకములో అన్న పోతనృపతియనియే యున్నది. అనపోతారెడ్డిదుర్గమునకు బలమైన ప్రాకారములు నిర్మించి, దుర్గమును యంత్రోపరికల్పితముగా చేసెను. దుర్గములోని గ్రామము రమణీయముగాచేసి, నివాసయోగ్యముగా చేసెను. కొండవీడుదుర్గము "పరరాజ్య, పరదుర్గ పరవైభవశీల తెగనాడునై, 'ముగ్గురు రాజులకును' మోహంపు యుర్వ్రీడై కొన్నిశతాబ్దములు వెలసెను. కొండవీడు పాడుపడి నేడుకూడ తన ప్రాచీనవైభవమును చాటు

(2) L. R. Vol 3

చున్నది. కొండవీడు రాజధానిగా మార్చుటచే, అనపోతారెడ్డి నిర్భీకుడై తూర్పుదేశము జయించుటకు బయలువెడలుటకు అవకాశము కలిగెను. అనపోతారెడ్డి రాజనీతి కౌశలము చూపుటకు ఈకొండవీటి దుర్గ నిర్మాణ మొక్కటియే చాలును.

క్రీ. శ. 1355 సంవత్సరములోనిది ద్రాక్షారామ శాసనము మొకటి3 ఈతని విజయములఁ బ్రశంసించునదిగా ఉన్నది—అందీతఁడు 'ద్వీపజేతా' యని ప్రశంసింపబడినాడు. ద్వీపజేత యనగా, కోనసీమను జయించినవాడు. ఈదండయాత్రవలన విశేషఫలమేమియును రాలేదు. అనపోతారెడ్డి ఈ ప్రదేశమును సుస్థిరముగా తనరాజ్యభాగముగా చేయవలెనన్న, కాపయనాయకుని జయించవలసి ఉండెను. కాని ఆతడు తనసామంతులైన రేచెర్ల పద్మనాయకుల ఒత్తిడివలన తెలింగాణమువదలి రాలేకుండెను. అనపోతారెడ్డి చేసినపనులలో మొదటిది మోటుపల్లి రేవునుగూర్చిన సంస్కరణములు. ఈమోటుపల్లె ఆదినములలో మహాప్రసిద్ధికెక్కిన రేవుపట్టణము. వివిధ ద్వీపాంతరములనుండి వ్యాపారమీ రేవు ద్వారా జరుగుచుండెడిది. ఈపట్టణపు సుంకములు రాజు ధనాగారమును నింపుచుండెడివి. కాని ఏకారణముననో సాంయాత్రికులు ఈరేవును వదలిపోవుచున్నట్లు కనుపడుచున్నది. దానివలన వ్యాపారముతగ్గి, సుంకాదాయము విశేషముగా తరిగిపోయెను. క్రీ. శ. 1358 సంవత్సరములో అనపోతారెడ్డి మోటుపల్లికి విజయంచేసి, సాంయాత్రికుల బాధలువిచారించి, ధర్మశాసన స్తంభమెత్తెను. 3 ఇది అనపోతారెడ్డి రాజ్యపాలనా కౌశలమును ఘోషించును. ఈధర్మశాసన మెత్తించుటలో సోమయామాత్యుడను మంత్రివిశేష శక్తి వహించెను. [4] ఈధర్మశాసనము, మోటుపల్లి కాపురంపచ్చే వర్తకులకునూ, వ్యసహారంనిమిత్తమెవచ్చే కరపట్టాల ద్వీపాంతరాల వ్యవహారులకునూ చేయబడినది. ఏవర్తకులు మోటుపల్లికి వచ్చినను వారిని గౌరవించి మన్నించుటకును, వారినెప్పుడును మరియొకతావునకు పోకుండగ ను—వారేయూరికి పోయెదమనిని, వారి నాటంకపెట్టకుండుటకును, వారేయూరిసరకు దెచ్చినను తమ విచ్చలవిడినమ్మికొని, కావలసినచోటులకు సరకు కొనిపోవుటకును వారినేవిధముగను అడ్డుపెట్టకుండగను అనపోతారెడ్డి అభయశాసనమిచ్చెను. అపుత్రికమను పన్నును, సుంకాదాయమును మానివేసెను. బంగారమునకు సుంకము తీసివేసెను. భగ్నమునలై ఓడలోనిసరకులలో పూర్వాచారము ప్రకారము కొంతపుచ్చుకొనుట కేర్పాటుచేసెను. వైఏర్పాటులనుబట్టి పోలయవేమని కాలములో సుంకమర్యాద చాలకఠినముగ నున్నట్లును, సుంకముల వసూలుచేయుటలో బేహారులను రాజనియుక్తులు

ల మోటుపల్లి, బాపట్లకు 17 మైళ్ళ దూరమున సముద్రతీరముననున్నది. వీనిని అనపోతారెడ్డి శాసనములో "ముకుళాహ్వయపుర"ము అనగా ముకుళపురమని పిలచినాడు. కాకతీయ గణపతి శాసన మొకటి మోటుపల్లిలో కలదు. See Epi. Ind xii 188 దానియందు ఈపట్టణము పేరు "దేన్యూయకర్రండపట్టణమనికలదు. (E. R. 605 of 1909) (V. R. Vol. II Guntur-Bapatla. 106 ఇందు దేశియుయ్యగొండపట్టణమనికలదు" E. R. 606 of 1909 లో పేలూనగరమని పిలువబడినది. దీనిసామాన్యనాము మోటుపల్లియే. మార్కోపోలో అను యాత్రికుడు దీనిని 'ముటఫిలి'యని పిలచినాడు.

4 See appendix page 19–20

చాలబాధపెట్టు చున్నట్లును ఊహించవలసియున్నది. రేవు పూర్వమువలె వృద్ధినందుట కయి అనపోతా రెడ్డి విశేషశ్రమపడెను. ఈయేర్పాట్లఫలితముగా సముద్రవ్యాపారము ద్వీపాంతరములతోను, హిందూదేశమందలి ఇతర రేవుపట్టణములతోను విరివిగా పెరిగెన నుటకు సందేహము లేదు. కుమారగిరిరెడ్డికాలమునాటికిది పెచ్చుపెరిగి అవచితిప్పయవంటి కోటీశ్వరులు తెలుగు దేశమునందుండిరి. ఈసముద్రవ్యాపారము యొక్కఉచ్చస్థితి శ్రీనాథుడు హరవిలాసములో వర్ణించినాడు. రెడ్డిరాజుల ఆర్థికస్థితి యనుకూలముగనుండి బొక్కస మెప్పుడును నిండి యుండుటకీ వ్యాపార మాధారమై యుండెననుటలో అతిశయోక్తిలేదు.

అనపోతారెడ్డి—రేచెర్లపద్మనాయకులు.

అనపోతారెడ్డి జీవితమంతయు నీపద్మనాయకులతో పోరాటములలో గతించెను. ఈరేచెర్లపద్మనాయకులు కాపయనాయకుని సామంతులు. వీరలనాయంకరములు తెలింగానా (North West భాగమునందు) లోని కైలాసకోట, ఇందూరు మెదకుప్రాంతముల యందుండెను. వీరు కాపయనాయకుని విజృంభణము సంహింపజాలక ఆతనిపై తిరుగుబా టొనర్చిరి. ఈతిరుగుబా టొనర్చినవారిలో ప్రధముడు ఎట్టిదాబోనాయని కొడుకు సింగ భూపతి ఈసింగభూపతి బహుప రాక్రమసంపన్నుడు. ఈరేచెర్లపద్మనాయకులు క్షత్రియ సామంతులపై దాడివెడలుచు వారలనాశనముచేయుచు వారలనాయంకరముల నాక్ర మించు కొనుచుండిరి. వెలుగోటివారి వంశావళియందు ఈయెఱదాచానాయని సింగడు కదనమున కాపభూపతి గెల్చినటుల చెప్పబడినది. 5 ఇది యేసంవత్సరమో చెప్పజాలము. కాని రెడ్డి, వెలమలమధ్య కలహాగ్ని, రాజుచునే యుండెను. ఎఱదాచానాయని సింగడు చింతపల్లి సింగమనాయని భావమఱిదిని క్షత్రియులు జల్లిపల్లికోటలో బంధించియుండగా విడపించుటకై, (సింగానాయడు) జల్లిపల్లికోటను ముట్టడించియుండగా క్షత్రియుల పోత్సా హముచే తంబళబొమ్మ జియ్య మాయోపాయమున పొడిచిచంపెనట. ఈపగదీర్చికొనుటకై సింగానాయనిపుత్రులు, అనపోతానాయడును, మాదానాయడును, జల్లిపల్లిపై దండెత్తి క్షత్రియకులమును, పరశురామునివలె నిక్షత్రియముగా జేసిరి. ఈజల్లిపల్లియుద్ధము "శార్వరి కార్తికశుద్ధ పక్షమునయని వ్రాయబడినది. 6 ఇది క్రీ. శ. 1361 అయిఉన్నది. ఇది వెలుగోటివారి వంశావళిలోని విషయము. ఇది ఎంతవరకు సత్యమో తెలుసుకొనుటకు తగిన ఇతరయాధారము లేనియును ప్రస్తుతములేదు. కాని పద్మనాయకులు విజృంభించి తెలింగాణములో కాపయను లెక్కచేయనటుల వీనిని బట్టి స్పష్టపడుచున్నది. ఇదివరలో కాపయనాయకుని నాయంకరము అనుమానగల్లని వ్రాసియున్నాము. ఈ అనుమన

(5) వె. వం పుట 43
(6) ,, పుట 23

గల్లు జల్లిపల్లయుద్ధమయినతర్వాత అనపోత మాదానాయకులు "బ్రాహ్మణోత్తముల కగ్రహారంబులిచ్చి, చక్రవరము నొకరాజు భట్టుకగ్రహారంబుగా నొసగి యనుమగల్లు పాలించిరనియును," "అనుమనగంటి పురవరాధీశ్వరులనియును," వంశావళియందు గద్య వ్రాయబడినది. 7 వీనినిబట్టి వారు కాపయనాకుని నాయంకరము నాక్రమించుకొనిరని స్పష్టము. ఇంతటనుండి కాపయనాయకునకును, అనపోతమాదా నాయనలకును స్పర్ధ హెచ్చయ్యెను. చివరకు కాపయకును వారికి భీమవరమువద్ద ఘోరసంగ్రామము నడచెను. అందు కాపయనాయకుడు హతుడయ్యెను. తెలింగాణపు రెడ్డిరాజ్యము పద్మనాయకుల వశమయ్యెను. వారు కాపయనాయకుని "ఆంధ్రదేశాధీశ్వర, ఖడ్గనారాయణ, గాయ గోవాళ, హిందూరాయసరతాణాది" బిరుదముల ధరించి తెలింగాణము పాలింప నారంభించిరి 8 ఇది కీ. శ. 1365 లేక 1366 సంవత్సర ప్రాంతముల జరిగియుండును. అప్పటికి అనపోతారెడ్డి సుమారు 15 సంవత్సరములకాలమై పరిపాలనము సల్పుచుండెను. ఇప్పుడు కృష్ణాగోదావరీ ద్వయమధ్యదేశమునకయి, అనపోతానాయడు మాదానాయన లతో, అనపోతారెడ్డికి పోరు సంప్రాప్తమయ్యెను. అనపోతారెడ్డి సైన్యముతో కృష్ణదాటి విడిసియుండగ మాదానాయడు సైన్యముతో మీదబడెను. వెలుగోటివారి వంశావళి యందు అనపోతారెడ్డి యుద్ధముచేయకయే పారిపోయెనని వర్ణింపబడినది.

"వాడె సింగయమాదడు వచ్చెవేగ
బాఱుతెండని రవుతులు చీరఁ బోఁతె
భీతి నన్నపోతారెడ్డి బిరుదులన్ని
వీటిబోవంగ దన్నాలకోటబయట" 9

మరియొకదారి తిరిగి ధరణికోటవద్ద అనపోతారెడ్డికిని పద్మనాయకులను యుద్ధము జరిగెను. దీనిలో అనపోతారెడ్డి గజ, హయ, రథాదిసాధనములన్నియును హతమాయెను. అనపోతడు ప్రాణములకై పారిపోయెను ఇదియును వంశావళిని బట్టియే తెలియు చున్నది.

దన్నలకోటముందర మదగ్రిమిలోద్ధతి గంగదారి సం
పన్న బలుండు సింగజనపాలుని మాదడు రెడ్డిపోతనిఁ
బన్ని నసేనలు దునిమిపాఱగదోలె"—ననియును
...మాధవాధిపునిధాకఁ భీతివిభ్రిష్టసా ధనుడై దన్నలకోట

యొద్ద ననపోతారెడ్డి మానంబుసి గ్గును బోనాడి రయంబునఁ బాఱె 10 ననియును వ్రాయబడినది. వీని సత్యమింకను విచార్యము. కాని రెడ్లకును, పద్మనాయ

(7) కా॥ వం॥ పుట 21
(8) ,, పుట 36
(9) ,, పుట 80
(10) ,, పుట 80

కులకు కృష్ణా గోదావరీ మధ్యప్రదేశమునకు జరిగిన యుద్ధములలో రెడ్లోడిపోయిరని యును ఊహించవచ్చును. ఇంతమాత్రముచే రేచెర్లపద్మనాయకులకు ఆరాజ్యము లభించలేదు. అనపోతారెడ్డి 1358 వ సంవత్సరమునాటికే దివిసీమ, గుడివాడ విషయము ప్రస్తుతము బందరుతాలూకాప్రదేశములను ఆక్రమించుకొని పాలించుచుండె ననుటకు నిదర్శనములు కలవు. శాలివాహనశకము 1280 సంవత్సరమున అనపోతారెడ్డి కొల్లూరి గ్రామమునకు అన్నవోతపుర మని పేరుపెట్టి, బ్రాహ్మణులకు సర్వాగ్రహారము ధారపోసెను. ఈ కొల్లూరు మలాపహానదీతీరమున నున్నటుల వ్రాయబడినది. ఈ మలాపహా నదీతీరమందలి గ్రామములు మరికొన్ని యితరప్రభువులచే ఇంతకుపూర్వమందును పరమందునుకూడ దాన మివ్వబడినవి. సుప్రసిద్ధపరిశోధకులు ఈ మలాపహానది ఏది, ఈను విషయమున భ్రమపడుచున్నారు. అన్నపోతారెడ్డి స్వబాహుబలముచే జయించిన దేశములోని దీనదియును, గ్రామమును గావున దీనియునికి నిశ్చయించుట అవసరము.

మలాపహా, మలాపహారి, మలఫ్ని అనుపేళ్ళతో వ్యవహరింపబడిన దీ యేఱు. ఇప్పుడిది కనపడదు. కాపయనాయకుని గురజ శాసనములో దత్తగ్రామము పోల్ల పరమీ మలఫ్నినదీతీరమున నున్నటుల వర్ణింపబడినది. ఫై శాసనములోని గ్రామ సీమాచిహ్నములలో సరిహద్దుగ్రామపు పేరు వేరొకటిలేదు. తుప్పలు, డొంకలు, పొదలు మాత్రమే సీమాచిహ్నములుగా తెలుపబడ్డవి.11 ఈ శాసనమును ప్రకటించిన సోమశేఖరశర్మగారు, తమ సంపాదకీయవ్యాసమందు మలఫ్ని యనునది కృష్ణా, గోదావరీ, గుంటూరి మండలములలోగాని నైజాముమండలములోగాని లేదనియును, కోటిపల్లిదరిగా ప్రవహించు గౌతమీశాఖ "మాతృగమనాపహరి" యను పేరిటిదనియును, అదియే మలఫ్ని యనియును వ్రాసినారు. తత్సమీపమున వెలుగగా అమలాపురము తాలూకాలోని ముమ్మిడివరసమీపమున గోదావరీతటమున పోలవరము కలదనియును అదియే శాసనోదాహృతమైన పోల్లవరగ్రామ మనియును వ్రాసిరి. కోటిపల్లిదగ్గర నదికి గౌతమి యనియే వ్యవహారము. స్థలపురాణములో దాని మాహాత్మ్యము వర్ణింపబడినది. మాతృగమనాపహారి యని గౌతమికి విశేషణము. అచ్చట స్నానము మాతృగమనావహదోషహారము. నదిపేరది కాదు.

అనపోతారెడ్డి ఫై శాసనములోని దత్తగ్రామము మలాపహానదీతీరమందలి కోడూరుగ్రామము. దీనికి సరిహద్దుగ్రామములు సంకనిపల్లి విస్సకోట కనుమెర్ల, పొట్టి

---

11. J. B. O. R. S. 20 — 260-274.

పాడు, కలువపూడి, గురుంజకోడు, పాలవట్టి, వట్లూరిగ్రామములు, కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకాలోనివి. గురుంజ, గురజ; పులపట్టు, పులిపాడు; నంకనిపల్లి, నంకర్షణపురము; సందేహము లేక మలాపహారి గుడివాడతాలూకాలోని యేటి ఱొహించవచ్చును. డంకేటు, వన్నేటు దీనిలోనికి ప్రవహించు గడ్డలు. పెదకోమటివేమారెడ్డి తమ్ముడు మాచారెడ్డి బంక మల్లయ్య అను బ్రాహ్మణునికి ఏకమూరు అను గ్రామము దానము చేసెను. ఈ ఏకమూరు నూజవీడుతాలూకాలోనిది. ఈ శాసనములో ఏకమూరు మలాపహారినీ భీమరథ్వంతర్వేది సంస్థితమని చెప్పబడినది. ఈ మలాపహారిశేయును, భీమరథియును కలసినవనియును వీనిమధ్యనున్న ఖడమందు—అంతర్వేదియందు—ఏకమూరు కలదనియును ఱొహించవచ్చును. అనంతామాత్యుడు భోజరాజీయములో తనమూరు పెరుమగూరు అనియును, అది కృష్ణవేణి, భీమరథీనదీత్రయాంతర్వేదిలో నున్నదని చెప్పినాడు. భీమరథికూడ కృష్ణాజిల్లాలోని ఏటే. కృష్ణ కానకట్ట కట్టబడినతరువాత భీమరథి, మలాపహారుల పూర్వస్వరూపములు మారి కాలువలైనవి. భీమరథి, భీమకాలువ, అనుపేరుతో మురుగుకాలువగ నున్నది. కోడూరు, జుజ్జవరము, గురజవిన్నకోట పుల్లేటిసమీపమున నుండుటచే, పుల్లేరు మలాపహారినిని గుర్తింపవచ్చును. అనవేముని దృజ్జవరశాసనములో ఈమలాపహారి ప్రశంస కలదు. దృజ్జవరము మలాపహారీతటమందు కలదు. "మలాపహారీతటకుక్తీదేశే, గ్రామోయమేవతే" మలాపహారి ఒడ్డున కుక్తీదేశమం దీగ్రామము వర్తిల్లుచున్నదని వ్రాయబడినది. ఈ గ్రామసరిహద్దులలోని పెరికపల్లి గుడివాడతాలూకాలోనిదే. కాపవరమున్ను, దగ్గుంబల్లి, దగ్గుమిల్లియు అచ్చటివే. తాపట్టు, బెజవాడగట్టు కృష్ణాజిల్లాలోనివే. దీనినిబట్టి కోడూరు గుడివాడతాలూకాలోనిదని చెప్పుట కేతమాత్రమును సందేహింపపనిలేదు. ఈవ్రాయము అనపోతారెడ్డి పరిపాలనకిందకు వచ్చియుండెను. ధరణికోటలోని పరాజయములవల్ల అనపోతారెడ్డికి రాజ్యభంగ మేమియు కలుగలేదు. పద్మనాయకుల కోవ్రదేశము తరువాతకూడ నెన్నడును స్వాధీనము కాలేదు.

అనపోతారెడ్డి — చోడభక్తిరాజు.

అనపోతారెడ్డికి కృష్ణా గోదావరీమధ్య మధ్యదేశము అంతయు స్వాధీనము కాలేదని వ్రాసియున్నాము. అనాటికి ఈవ్రదేశము పాలించుచున్న సుప్రసిద్ధ మాండలికవంశములు తిరిగి తిరిగి అనపోతారెడ్డిని యెదుర్కొని గొప్పయుద్ధములు చేయుచువచ్చిరి. ఈ మండలికవంశములలో ముఖ్యములు మూడు, నాలుగు కలవు.

ప్రస్తుతపు పడమటిగోదావరిజిల్లాలోని భీమవరముతాలూకా, నూజవీడుతాలూకాలను, జల్లిసీమయును ఉండిరాజుల వశమునం దుండెను. వీరు సూర్యవంశపు క్షత్రియులు. హారితసగోత్రులు. రావులపర్తిశాసనమందు[12] వీరి రాజధాని శూరవరపట్టణమని[13] చెప్పబడినది. ఇది నూజవీడుతాలూకాలోని గ్రామము. దేవరాజు ఈ వంశమూలపురుషుడు.

వీరు చోడులతో సంబంధబాంధవ్యములు కలిగియుండిరి. చోడభక్తిరాజుకుమారుడు అన్నదేవుడు, శ్రీ చక్రవర్తి కుమార్తెయును, పినయుండి రాజు సోదరియునగు ఇరుగాంబికను వివాహమాడెను[14] ఈ చక్రవర్తి క్రీ. శ.15 1382 లో రాజ్యము చేయుచున్న ఉడీశునకు (పెదఉండ్రాజునకు) ఎట్టిజ్ఞాతియో తెలియుటలేదు. బహుశః ఈతడు యుండిరాజు, పినతండ్రికొడుకై యుండవచ్చును. రావులపర్తిశాసనము పెదఉండిరాజు, వెంగు అను వారలచే ఇవ్వఁడి తద్దానపత్రిక వారల స్వహస్తాక్షరముల కలిగియున్నది. రాజమహేంద్రవర మ్యూజయమునందలి శాసనములో అనదేవుని భార్య ఇరుగాంబిక పినయుండిభూపుని తోబుట్టువనియున్నది. ఈపినయుండి సహాయముతోనే అనదేవుడు కాంక్షపర్తి యుద్ధములో కన్నడరాజుసేనలను వధించెను. ఈఉండ్రాజుల పిరనే, ఉండ్రాజవరము, ఉండీశపురమిత్యాది నామాంకితములుగల గ్రామములు వెలసి నేటికి వారల కీర్తిప్రతిష్ఠలను వ్యాపింపచేయుచున్నవి. వీరు స్వతంత్రులై వైరి జన భయంకరులైన మాండలికులుగా నుండిరి. వీర్పడేశమును చిరకాలమునుండి పరిపాలించుచు, నిడుదవోలి చక్రవర్తులతోను, ఏలువ భీమునివంశ్యులగు చోడులతోను సంబంధములు కలిగి బలవంతులై ఇప్పటి పడమటి గోదావరిజిల్లా కృష్ణాజిల్లాలోని భాగములను, అనగా నూజవీడు, ఏలూరు, భీమవరము తాలూకాలు వశమందుంచుకొనిరి. ఈ ఉండిరాజులు, పడగోటమల్ల రాజవేశ్యాభుజంగ, యోధనందిమేరు, అన్నదాన దీక్ష గుర్వాది

---

12 శూరవరపట్టణము నూజవీడు తాలూకాలోనిది. ఇది మాండలికుల రాజధానిగా చిరకాలము నుండి, ఉండికట్లు లోచుచున్నది. శివయోగిసారములో ఇందులూరి అన్నయదేవుడు, వేగిధర్త్రిలోవిలసిల్లు శూరవరమున గన్నయరుద్రుడుండి జల్లిసీమను పరిపాలించుచున్నట్లు వ్రాసినాడు. కాకతీయపంచిక అనుబంధము పుట 14 శూరవరము, ఉండికి నామాంతరమేమోయని వీరభద్రరావుగారు సందేహపడినారు. శూరవరము వేరు ఉండి, వేరు.

13. (ఆంధ్రులచరిత్రము, vol. 3 page 19) M.E.R. Part II-1917-18. C.P. No. 16

14. J. A. H. R. S. vol. 1 page 172—189; G. P. Nos. 26—42—48

15. M. E. R. Part II (1917 & 18) C. P. 16

బిరుదులగలవారు ఈ ఉండీశులు. శంకరభక్తులు. పరమశైవులు రావులవర్తికి ఉండేశ పురమును పేరిడి ఈ ఉండిరాజుచే గ్రామము శా 1304 శలో దానమివ్వబడినది. ఈ వంశమువారు సుమారొక అర్ధశతాబ్దకాలము గొండ వీటిరెడ్డిరాజులకు పక్కలోని బల్లెముపలెనుండిరి. వీరిని జయించువరకు గోదావరీ పర్యంతదేశము గొండవీటిరెడ్డలకు స్వాధీనము కాలేదు.

నిరవద్యపురము లేక నిడుదవోలు. నిడుదవోలురాజధానిగా మానవ్యసగోత్రీకులగు చాళుక్యులు తత్పరిసరప్రాంతముల పరిపాలనచే చిరకాలమునుండి చేయుచుండిరి. వీరు విశేషరాజ్యము వేలగపోయినను, వీరికి ఆంధ్రదేశమున గౌరవము మెండుగనుండెను. ఈవంశములోని ఇందుశేఖరుని కుమారుడే వీరభద్రుడు. ఈ వీరభద్రుడే కాకతిరుద్రమ దేవిభర్త. ఈతడు యువవయస్సులోనే మరణించెను. ఇందుశేఖర మహారాజునకును ఉదయమహాదేవికిని బుట్టిన కుమార్తె-చాళుక్య వీరభద్రునిచెల్లెలయిన-అన్నమాంబాదేవి, కోనమండలాధిపతియు హైహయవంశజుడును అగు భీమరాజు భార్య వీరికుమారుడే కోనగణపతి. తిరిగి కోనగణపతి దేవునకు, నిడుదవోలిచక్రవర్తి మహాదేవరాజు కూతురైన ఉదయమహాదేవినిచ్చి సంబంధము కలుపుకొనినారు.16 పోలయ వేమారెడ్డి, అన పోతారెడ్డకాలములో, ఈ మహాదేవరాజు నిడుదవోలినుండి రాజ్యముచేయుచు, వారల నెదుర్కొనెను.

కోనహైహయులు:—వీరు నిడుదవోలిచక్రవర్తులతో సంబంధులు. ఫలవంతమగు కోన చిరకాలము హైహయవంశజుల స్వాధీనములోనుండెను. క్రీ. శ. 1256 లో అన పోతారెడ్డి కోన జయించినపుడే హైహయులపై విజయము సాధించియుండెను17 కాని క్రమాలముగ ఇంతమాత్రమున పెట్టికివేయబడలేదు.18 వీరిలో చివర పరిపాలించినది కోనగణపతిగా కనుపట్టుచున్నాడు.

ఏఱువచోడులు: - భక్తిరాజు:

రెడ్డిరాజ్యము తూర్పున విస్తరించుటకు సుమారు యాభై సంవత్సరములు ఆడ్డు కొన్న దీ ఏఱువచోడవంశము. వీరి వంశకర్త ఏఱువభీముడు. ఈతనికే నల్లభీముడని

16. కొలను పాకశాసనము—తెలింగాణా శాసనములు—Page. 80–82.
ఆంధ్రులచరిత్రము—కాకతీయయుగము—vol. V-(1936) పుట 467–469.
17. S. I. I. vol. V. Nos. 121; 122; 123; 124; 125; 127;
18. S. I. I. vol. IV. Nos. 1387.

నామాంతరము.[19] వీరి వంశపుపట్టు కడవకుండలములోని ఏఱువ. ఇప్పు డీయేఱువగ్రామ ము నశించిపోయినది. ఇది కమ్మనాటికి పశ్చిమభాగమునను, అనగా కడపజిల్లాలోని బదివేలు, సిద్ధవటము తాలూకాలలోను, కర్నూలుమండలములోని మార్కాపురం తాలూ కాలోను చేరియుండను. కడపజిల్లాలోని పొద్దుటూరితాలూకాలోని ఏఱువపాలెము పూర్వపు ఏఱువకు సమీపమున నుండెనని ఊహించవచ్చును. ఈ ఏఱువమాండలికులు సూర్యవంశపు క్షత్రియులు; కరికాలచోడుని వంశజులని వీరి వంశపర్శస్తులు. మనకు దొరకిన కంద్వకొలను, రాజమహేంద్రివర మ్యూజియం శాసనములలో వీరికూటస్థుడు పైనవాసిన ఏఱువభీముడను నల్లభీముడు. ఈతని తండ్రిపేరు తెలియలేదు. చాటుపద్య ములలో విశేష అవదానస్తుతిపాత్రుడైన మైలమభీముడును, నల్లభీముడు అనబడు ఏఱువభీముడును ఒక్కరేయని నేనొకప్పుడు అభిప్రాయపడితిని. శ్రీ పర్భాకర శాస్త్రులవారుకూడ అట్టిఅభిప్రాయమునే వెలిపుచ్చిరి. కాని భక్తిరాజు కంద్వకొలను శాసనమును పరిశీలించిన టి. యన్. రామచంద్రగారును, సుప్రసిద్ధచరిత్రకారులగు డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారును దీనిని శంకించియున్నారు. అనదేవుని రాజ మహేంద్రివర శాసనములో ఏఱువ భీమభూపాలుని తండ్రిపేరుగల రాగిరేకు పోయినది. దొరకిన భాగములో "యుద్ధాంగణమందు చనిపోయిన ఆ వీరవరునిభార్య అన్నెమాంబ; 'జాత స్తయోరభవదేఱువ భీమభూపః" వారలపుత్రుడు ఏఱువభీముడు" అని యుండు టచే ఏఱువభీముడు అన్నెమాంబాపుత్రుడని బలవత్తరమైన యూహా పొడమచున్నది. ఇది సరియైనచో ఏఱువభీము డన్నెమభీముడగును; కాని మైలమభీముడు కాజాలడు. మైలమభీముడకూడ ఏఱువరాజవంశములోనివాడే. ఈతనితల్లి మైలమదేవి శాసన మొకటిశా. శ. 1043 నాటిది దాక్షారామదేవాలయమున కలదు.[20] ఈశాసనమును బట్టి ఆమెభర్తపేరు ఏఱువతొండయరా జయినట్లు తెలియుచున్నది. అందు "సమధిగత పంచమహాశబ్ద, మహామండలేశ్వర, వీరమాహేశ్వర, కోడూరుపురవరేశ్వర, సూర్యవం శోద్భవకులతిలక, కాశ్యపగోత్ర, కరికాలాన్వయాది సమస్తప్రశస్తి" సహితులని ఏఱువతొండని బిరుదావళి కలదు. ఈతడు పశ్చిమచాళుక్యచక్రవర్తి యగు త్రిభువన మల్లుని సామంతుడు. నల్లభీముడను నామాంతరము కలిగిన ఏఱువభీమునకీతొండనికిని ఎట్టి సంబంధముకలదో నిర్ణయింప వీలుచిక్కలేదు. చోడవంశవ్యాసమునందు వడ్డాది శ్రీరాము

---

19. చోడభక్తిరాజు కంద్వకొలనుశాసనములోని వంశావళియును, అనదేవుని రాజమహేంద్రివర శాసనములోని వంశావళియు పోల్చిచూచిన, ఈ విషయము తెలియవచ్చును.

20. S.I.I., IV — No. 1216.

చంద్రమూర్తి "అన్నెమాంబ ఏఱువతొండయరాజుల రెండవ భార్యయనియును, మైలమ మొదటిభార్యయనియును, నల్లభీమ, మైలమభీమ, ఏఱువభీమ నామములో కేవ్యక్తి సంకేతములనియును వ్రాసి, యుపపత్తులను చూపినాడు.[21] కాని వీయేవీ సరియైన దనుటకు ప్రస్తుతమున్న ప్రమాణబలము చాలదు. మైలమభీమ, నల్లభీములు వేరని చెప్పుటయే సమంజసమునియును, రామచంద్రన్, డాక్టరు వెంకటరమణయ్యగార్ల అభిప్రాయములు సరియని ఒప్పుకొనవలసియున్నది.[22] వీరివంశవృక్షము మూకొండవిధముగ నున్నది.

=అన్నెమాంబ
|
నల్లభీముడ నెడి ఏఱువభీముడు = పోలాంబిక
|
దామన్నపాలుడు = లక్ష్మి
|
సోమభూపతి = సూరాంబిక
|
గంగాధరుడు=ఇరుగాంబిక. ఈ ఇరుగాంబిక సోమవంశపు కామరాజు మమూర్తి;
[వెంగభూపాలుని సోదరి.
భక్తిరాజు శేష కామరాజు = అన్నెమాంబ
|
అనదేవుడు = ఇరుగాంబిక. పినయుండిరాజు సోదరి; శ్రీచక్రవర్తికుమార్తె.
|
విరభద్రుడు.

ఇందు వంశకర్తగా పేర్కొనదగిన ఏఱువభీముని సాహస, పరాక్రమములు చాటువు లందు వర్ణితమైనవి. తాళ్ళపొర్రిద్దుటూరునందలి శాసనములో ఈ ఏఱువభీము డొక్కధాటీవిజృంభణమున వీసరనాడును, చక్రిగొట్టమును, మన్యమును, వడ్డకేళియమును, వేంగి, కళింగాది మండలముల జయించినట్లు చెప్పబడినది.[23] ఈ దేశములను ఏఱువ

---

21. ఆం పా. ప. ప. 29, పుట 77-84

22. చిక్కనీతమ, మైలమభీము లొక్కరుకాదు. వేర్వేరువంశములలోని పురుషులు. చూడు- శ్రీరామచంద్రమూర్తిగారి చోడవంశము. ఆం పా. ప ప. 20—77, 84.
,, 30. 30—112, 115.

23 శాసనపద్యమంజరి- పుట 94. ఇందులోనిపాఠమునకును శ్రీ పరిభాకరశాస్త్రిగారి చాటుపద్యమణిమంజరి (2 వ భాగములోని పేజీ) పద్యమునకు పాఠమునకును కొంచెము వ్యత్యాసము కలదు.

భీము డిప్పుడు యేసందర్భమున జయించెనో చెప్పుటకు ఆధారములు చాలవు. పశ్చిమ చాళుక్య సామంతుడైన ఏఱువలొండని కాకతీయులు జయించి, ఏఱువ విషయమున కాకతీయులు తమ సామ్రాజ్యములో కలుపుకొనియున్నారు. కాకతీయనాయకులలో 'ఏఱువతొండ గోధూమ ఘట్టనఘర్ట' యని గోన గన్నారెడ్డిని, "ఏఱువభీముని సప్తాంగచూరకారి" యని పలచెళ్ళవారికిని, "ఏఱువరాజు రాజ్యస్థాపనాచార్య" యని ఏటుకూరివారికిని, "ఏఱువతొండభూపతి తలగుండుగండ" యని నిడిమానివారికిని బిరుదులు గలవు. ఈ యేఱువ, బ్రహ్మకాటిస గండపెండేర గంగయసాహిణి మహామండలములోనిది.[24] గంగయ్యసాహిణిని కాకతిగణపతిదేవుడు నిర్జించి, మండలాధిపతిగ నియమించెను. గంగయసాహిణి సామంతులగు ఏఱువమాండలికులు బహుపరాక్రమవంతులై అనేకులగు నాయకుల పైఅధికారులైయుండిరి.

తూర్పుదేశ కాకతీయుల చక్రవర్తుల విజయయాత్ర అనగా వేగి, కళింగ, మన్నె రాజ్యములు తూర్పుదేశవిజయయాత్ర ఏఱువమండలికులు ప్రధానస్థానమునువహించినట్లు తోచెడిని. ఈ యేఱువ భీముడుకూడ కాకతీయరుద్రమదేవికాలమునమండెనని ఊహించవచ్చును. ప్రతాపరుద్రుని డెబ్బదేడ్గురు నాయకులని వర్ణింపబడినవారిలో కొందరు యేఱువ రాజులకిని సామంతులుగానున్నట్లు తోచుచున్నది. ఆకవెల్లి నాయకులు ఏఱువతొండని దక్షిణభుజాదండులనియును, పెంపాలివారు, ఏఱువరాజ్యమూలస్తంభులనియును, కొమరవెల్లివారు ఏఱువరాజు మూలస్తంభులనియును, ఏఱువతొండ దక్షిణభుజాదండులనియును, బిరుదులు వహించినారు. అలఘుచర్ల పద్మనాయకుల బిరుదావళిలో, ఏఱువ రాజులకు, ఒక పల్లవరాజునకును జరిగిన యుద్ధము వర్ణింపబడినది. "పల్లవుండను రాజు, ఏఱువ సింహాసనంబునకెత్తినడచిన, ఏఱువరాజు తమ అలఘుచర్ల నాయంకవర్గంబుల బిలిపించి, కదనంబున కేర్పఱిచి, తురంగంబుల...ఆయుధప్రవీణులై పంచమహాశబ్దంబులతో పురంబువెడలి, యుద్ధసన్నద్ధులై తలపడి, భద్రగజంబులు కయ్యంబున కెదిరినట్లు సింహంబులు పోరాటంబునకు చేరినట్లు, బండోరులమీద తమదండంబులెత్తి మొత్తినతొత్తునియలై ..... శరణంబు వేడిన గాచి పల్లవులబిరుదులు గైకొని, తమ్మేలిన ఏఱువరాజు సమఖంబునబెట్టి విన్నపించిన, ఆనృపాలుడు మెచ్చి యిచ్చినబిరుదంబులు"—అలఘుచెర్ల వారానాటినుండియు, ఏఱువరాజ్యస్థాపనాచార్యులని బిరుదువహిం

---

24 L. R. VII, 80. అంబదివుడు "గండికోట, ములికినాడు, కేనాడు, పెన్నాటవాడి, పెక్కల్లు, పఱి యేఱువ పొత్తపినాడు" మొదలగు దేశములు పాలించినట్లు వ్రాయబడినది.

చిరి. కాని తరువాత ఎప్పుడో, ఏఱువసింహాసనమునుండి ఈ చోడులు కెడలగొట్టబడి నారు. ఈ ఏఱువ భీముడు మార్టల పద్మనాయకులవలన సంహరింపబడినట్లు వారి బిరుదులోని ఏఱువ భీముని శిరచ్ఛేదనయును బిరుదువలన తోచుచున్నది. జూపల్లివారి ప్రశస్తిలోని

ఏఱువసింహాసనమున
కేరిపాలింపరాజు నీలస్థలమునన్
నేరుపున నిలిమిబలిమిని
శూరతనిన్నెన్నియెన్న జూపలిచెన్నా"

పద్యముబట్టి ఏఱువవిషయము చోడుల హస్తములలోనుంచి జూపల్లె పద్మనాయకులచేతు లలోనికి వచ్చినదని నిస్సంసయముగ చెప్పవచ్చును. ఏఱువ భీముని యనంతరము ఆతని వంశస్థులు కృష్ణా గోదావరీ మధ్యదేశమునందు మండలికులై యుండి, 1323 సంవత్సర ములోని విప్లవములో, స్వతంత్రులైరి. అంతేకాని వారికేఱువలో ఏఱువ భీముని యనంత రము ఎట్టిరాజ్యమును లేదు. భక్తిరాజు కంద్రకోలను శాసనములోకాని, రాజమహేం ద్రవరశాసనములోకాని, భక్తిరాజుకు పూర్వపువారెవరును ఏరాజ్యమును పాలించినటుల చెప్పలేదు.

భక్తిరాజు విజయములు:—కామరాజు అనెడి భక్తిరాజు తనపేట కామపురి యనెడి నగరమును నిర్మించెను. ఈ కామపురివర్ణన విశేషముగా రాజమహేంద్రవరశా సనమున చేయబడినది. ఇది బహుశః ఎల్లవరము డివిజన్‌లోని కామవరమయియుం డును[25] భక్తిరాజు రాజ్యవిస్తీర్ణము ఎందును కాన్పించుటలేదు. కాని భక్తిరాజుకుమార్తు అనదేవుడు మన్నెము, వేసరినాడు, వేంగినాడు, మలయము. భీమ్రవోలిసీమ, తూర్పు నాటి అగ్రహారాల సహితమైన సమస్తభూమి"[26] యును ఏలెను. భక్తిరాజు కాలము లోకూడ ఈభూమియే ఈచోడులవశమందుండెననుట నిర్వివాదము. భక్తిరాజు మహా వీరుడు. యువవయసునసే గులపూడి సమీపమున ఇతడు బొగ్గరాది యవనులను జయిం చెను. తూర్పుదిక్కున గజపతిని పంచగార్లవద్ద నోడించి, కొప్పులపతికి పట్టముగట్టెను.

---

25. చూడుము — ఈసంచికలోని కొప్పులవంశమును వ్యాసము — పుటలు 145-162.

26. కళింగసంచిక పుట-632 to 635

27. నేను అనదేవుని రాజమహేంద్రవరపు శాసనమును ఆంధ్రేతిహాస పరిశోధకమండలివారి పత్రి కలో ప్రకటించి నిపుడిది కామవరపుకోటయని ఊహించితిని. కాని అది సరికాదేమో అని తోచుచున్నది.

సింగభూతలపతిని భరణిపాటిసమీపమున కొట్టెను. డబరుఖాను మొదలగు యవనులను పేడకొండపురివద్ద జయించెను; వీరాన్నపోతన్నపతిని, నూరవరసమీపమున క్రీడయందు వలె, వినోదముతో నిర్జించెను.

బొగ్గరాదియవనులెవరో తెలియరాకున్నది. ఈ యవనులను భక్తిరాజు చిన్న వయసుననే జయించెననుటచే, ఈవిజయము 1323 సంవత్సరము తర్వాత తుగ్లుకు చక్ర వర్తిపైననుటకు సందేహము లేదు. ఈయుద్ధము జరిగిన స్థలము గులపూండి సమీపమున నున్నదని చెప్పబడినది. ఈ గులపూండి ప్రస్తుతపు పడమటి గోదావరిజిల్లాలోని నూజ వీడు తాలూకాలోనిది అని చెప్పవచ్చును. ఈ గులపూడి ఏఱువ సమీపగ్రామము కానేరదు. ఏఱువభీమునికాలములోనే ఏఱువవిషయము అన్యాక్రాంతమై పోయియుండె నని పైన వ్రాసియున్నాము. భీముని కుమారుడో, పౌత్రుడో, గోదావరిసమీప ప్రాంత దేశము మాండలికత్వము సంపాదించియుండును.

భక్తిరాజు పంచధార్లవద్ద జయించిన గజపతి కళింగరాజగు మూడవ నృసింహ దేవుడో (1328-1352) లేక అతని కుమారుడగు మూడవ భానుదేవుడో (1353-1378) నిశ్చయముగ చెప్పజాలము.[28] కొప్పలవారి రాజ్యము పిఠాపురము మొదలు సింహాచలము వరకును వ్యాపించియుండెను. కొప్పలకాపయ 1338 మొదలు 1360 వరకును, ఆతని కుమారుడు పోలయ 1361-1368 వరకును పరిపాలించియుండిరి.[29] ఈ కొప్పుల వంశ్యులలో రెండవకాపయ మిగులసమర్థుడు. ఈతడు చనిపోయిన తరువాత నీతనికుమారుడు పోలయనాయకుడు రాజయ్యెను. బహుశః ఈసమయములో, కళింగరాజగు మూడవ భానుదేవుడు కొప్పులవారి రాజ్యముపై దండెత్తిరాగా, భక్తిరాజు సహాయముతో, కొప్పల పోలయనాయకుడు పంచధారాంగణమున కళింగ గజపతిని జయించి యుండును. అనదేవుని శాసనములో భక్తిరాజు గజపతిని జయించుటయేకాక కొప్పలపతికి పట్టాభిషేకమొనర్చినట్లు కూడ చెప్పబడినది. ఇది క్రీ. శ. 1361 పూర్వమున జరిగియుండవచ్చును. ఈ యుద్ధములో గజపతికి కోరుకొండ రెడ్లు సహాయము చేసిరని చెప్పుటకు ప్రమాణము లేదు. కోరుకొండ రెడ్లు కొప్పులవారి రాజ్యమునకును, భక్తిరాజు రాజ్యమునకును మధ్యనుండుటచే, వారిరువురకును వ్యతిరేకముగ కళింగునకు సహాయమునకు పోవుటగాని, కొప్పులవారిపై దాడి వెడలుటగాని సంభవించదు. ఆతరు

---

28. కళింగ సంచిక పుట—632 టు 637.

29. చూడుము—ఈ సంచికలోని "కొప్పులవంశమను వ్యాసము—పుటలు 145—163.

ణములో భక్తిరాజు కొప్పులవంతులు కోరుకొండరాజ్యమును సులభముగ ఆపోసనము పట్టియుందురు. మంచికొండ రెడ్డకును, కొప్పుల రెడ్డకును విరోధమున్నట్లు చెప్పుట కెట్టి యాధారమును లేదు.

భక్తిరాజు—సింగభూపతి.

భక్తిరాజు, భరణిపాటిపురీసమీపమున యుద్ధమందుజయించిన 'సింగభూతలపతి' ఎవరు? ఆకాలమందు 'సింగ' నామధేయులు ఇద్దరుండిరి. వారిలో ఒకరు రేచెర్లవ్వా యులు. రాచకొండరాజధానిగా ఎఱదాచానేనిపుత్రులైన సింగానాయనివారు. రెండవ వారు మంచికొండ గోత్రజులు. కోరుకొండ రాజధానిగా, ఉభయగోదావరీ మధ్య దేశములైన చెంగర, కరవాట, కోన, పానారములను పాలించిన ముమ్మిడినాయకుని తమ్ములు సింగనాయకులు. ముమ్మిడినాయకుడు ఒక తమ్ముని సింగయనాయకుని కోటి గ్రామమందును, మరియొక తమ్ముని గంగయనాయకుని తాడిపాకయందును నిలిపి తాను కోరుకొండయందుండి రాజ్యపాలన సాగించుచుండెను. ఆర్యవట శాసనములోని[30]

కోట్యాంపురి శ్రీ సుభగోరు కోట్యాం సతాడిపాకే సుకృతైకపాకే।
యుధాగ్రిమం తావనుజేనిధాయ తాభ్యాం సమేతోవసుధాం పగ్రిశాస్తే॥

ఈ సింగయనాయకుడు శాశ 1290 సంవత్సరమున సుప్రసిద్ధ ఆయుర్వేదవైద్యుడగు పరహితాచార్యునికి, అక్కలపూడియను గ్రామమునకు ముమ్మిడిసింగవరమని పేరుపెట్టి అగ్రహారముగా నొసగెను. ఈసింగవరపు తెల్లలు శాసనమునం దివ్వబడినవి. ఇది రాజమహేంద్రవరం తాలూకాలోని గ్రామము. వంగలపూడి యస్టేటునకుచెంది ఇప్ప టికిని సింగవరమని పిలువబడుచున్నది. ఈ కోరుకొండనాయకుల శాసనములబట్టి వీరు ఇతరదేశములపై దాడివెడలినట్లుగాని, శౌర్యసాహసములు చూపినట్లుగాని కనపడదు. కొప్పులరెడ్డకును వీరికిని విరోధమున్నట్లు చెప్పుటకు కారణములు లేవు. కొందరు చరిత్ర కారులు, ముమ్మిడినాయక సింగయనాయకులు కొట్టాము (ప్రస్తుతము తునిడివిజన్) వరకును గల కొప్పులవారి రాజ్యము ఆక్రమించుకొనుటచే వైరమేర్పడినదని అభిప్రాయ పడుచున్నారు.[31] ఇది తప్పుటూహ. సింగయనాయకుడు "కోట్యాంపురి" యం దుండి రాజ్యముచేయుచుండెనని వ్రాయబడినది. ఈ "కోట్యాంపురి" అనగా కొట్టా

---

30. ఆంధ్రశాఖరి—సంపుటము 3—పుట 4 Ep. Ind. XIII—259
31. E.P. Ind. XXVI page 24.

మని వారభిప్రాయపడియున్నారు. కీర్తిశేషులగు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు కూడ కోట్యాంపురిని కోట్టాముతో సరిపెట్టినారు.[32] ఇది యసంగతము. కొట్టాముసుండి సింగానాయకుడు ఎన్నడును పరిపాలన జరుపలేదు. కోటియనునది రాజమహేంద్రవరపు తాలూకాలోని గ్రామము. కోటీ అనుదానికి సప్తమీ ఏకవచనము "కోట్యాం" శాసనములో పురియనునది 'పురా' అని ఉండవలయును. "కోట్యాంపురా" అనగా కోటియను నగరమందు అనియర్థము. ఈ కోటి సింగయనాయకుని రాజధాని. దానమిచ్చిన సింగవరముకూడ రాజమహేంద్రవరపు తాలూకాలోనిదే. కోటికి దగ్గరదే. శ్లోకములోని "సతాడిపాకే సుకృతైకపాకే" అనుసప్తమ్యంతములుపైన వాక్యసినదానినే దృష్టపరచుచున్నవి. విభక్త్యంతమును పేరిలోనిభాగముగా వీరభద్రరావుగారు పొరపడియున్నారు. శాసనములో 'కోట్యాపురియని లేదు.' కోట్యాంపురీయని స్పష్టముగానున్నది. కొశాముకును 'కోట్యాంపురీ' కి శబ్దసాదృశ్యమైనను లేదు. పైరెంటిని నొకటిగా ఊహించుటకు అవకాశమేమియు లేదు. పొరపాటువలన కొప్పులవారి కొశాముసుండి సింగయనాయకుడు పరిపాలనము చేసినటుల ఊహించుట కవకాశము కలెను. కొశామెన్నడును కోరుకొండరెడ్డి స్వాధీనములో లేదు. మంచికొండ ముమ్మిడినాయనకు, భక్తిరాజునకును ఎట్టివైరమును ఉన్నటుల గాని యుద్ధములు జరిగినటులగాని ఎట్టి యాధారమును లేదు. భక్తిరాజు నిర్జించిన సింగభూతలపతి, మంచికొండసింగయనకాడని సుస్పష్టము. ఇక అప్పటి రెండవ "సింగభూతలపతి" రేచెర్ల ఎఱదాచానాయని కొడుకగు సింగానాయుడు. ఈతడు బహు పరాక్రమవంతుడు. ఈతడు బహుశః క్రీ. శ. 1320 మొదలు 1360 వరకును తెలింగానమునందు రాజుకొండను పాలించుచుండెను.[33] ఈతని వీరకృత్యములను వర్ణించు పద్యము లనేకములు వెలుగోటివారి వంశావళిలో కలవు. ఈతడనేక దాడులు దిగ్విజయార్థమై చేసెను[34] ఈతడే మొదట ముసునూరి కాపయనాయకునిపై తిరుగుబాటుచేసెను. "కాపభూపతిని కదనమున" సింగనాయడు గెలిచినటులనే వంశావళిలో చెప్పబడినది. ఈతడు కృష్ణాగోదావరీద్వయమధ్యదేశముపై చేసిన దాడులలో, భక్తిరాజునకును ఈతనికిని సంఘర్షణము పొడమి, భరణివాటివద్ద భక్తిరాజుచే జయింపబడియుండును.

---

32. ఆంధ్రుల చరిత్రము—సంపుటము—3—పుట 123.

33. V.V.C. Introductions page 10. The beginning of Anapota and mada's reign is given as 1360.

34. V. V. C. పుట 16. చూడుము పద్యములు 55, 56, 57, 58, 59.

అనపోతారెడ్డి-భక్తిరాజు. భక్తిరాజు వీరాన్నపోతనృపతిని సూరవరమువద్ద జయించె. ఈ వీరాన్నపోతనృపతి ఎఱుదాచానాయని సింగని కుమారుడు అన్నపోతానాయడా? లేక ప్రోలయవేముని కుమారుడగు అనపోతారెడ్డియా? అనపోతానాయడు గోదావరీపర్యంతదేశమును ధాటీయాత్రచేసినటుల ఆధారములు లభించుటలేదు. అనపోతారెడ్డి క్రీ.శ. 1355 నాటికే కోసహేహాయులనుజయించినటుల కలదు. తరువాతకూడ ఈతడు పునఃపునఃగోదావరీపర్యంతదేశముపై దాడులజరిపెను. ఈతరువాతిదాడు లేయేసంవత్సరములలో జరిగినదిని చెప్పుటకు ఆధారములులేవు. అనపోతారెడ్డి శాసనములలో పరిత్యబ్దమును ఈతడు పరితిపక్షదేశములను జయించుటకు దాడిసల్పుచున్నట్లు వ్రాయబడినవాక్యాలు సత్యదూరములుకావు. కావున భక్తిరాజు సూరవరపర్యంతములను ఉండిరాజుల సహాయముతో నెదురుకొని ఓడించిన దీరెడ్డి అనవోతునే.[34] సూరవరము ప్రస్తుతపు నూజివీడుతాలూకాలో ఉన్నది. ఇది చిరకాలమునుండి దుర్గముగానుండెను. శివయోగసారములో "వేగిధరిత్రిలో విలసిల్లునెడ శూరవరమునా దనపురవరముచేసి" అన్నయదేవుని రుద్రుడు పరిపాలన చేయుచున్నట్లు చెప్పబడినది.[35]

భక్తిరాజు క్రీ. శ. 1367 నాటివరకు జీవించియుండెను.[36] ఆతని జీవితకాలములో అనపోతారెడ్డికి గోదావరీవరిసరపర్యంతము లెంత పరిభూతించినను స్వాధీనముకాలేదు. చోడులు, హైహాయులు, ఉండీశులు, నిడుదవోలు చక్రవర్తులు కలసి రెడ్డివిజృంభణము నరికట్టిరి. అనవేమారెడ్డికాలములో గాని ఈ గోదావరీపర్యంతములు రెడ్డిరాజ్యములో భాగములు కాలేదు. అప్పుడుకూడ వీరు విశేషకలవరము కలుగజేయుచుండిరి. కాటయవేముడు, అల్లనయవీరభద్రులు, శక్తిమించి ఈపర్యంతములు సుస్థిరముగ రెడ్డిరాజ్యములో ఉండునటుల చేసిరి.[37]

---

35 సుభాషి—I—32 కాకతీయసంచిక—అనుబంధము పుట—14.

36. L. R. II—210.

37. జిత్వాక్రి యఃవోతభూతలపతి ర్వీరానరాతీన్ బలా
దా కృష్ణాతటినీ తటాద్భువ మవత్యా గౌతమీ సోత్రసఃl
ఆవింధ్యాదితి యత్క-వీంద్ర వచనం తస్యావదానస్తుతౌ l
పరిత్యబ్దం పరితిపక్షదేశ జయిన స్తత్పూర్వపక్షాయతేll

ఈశ్లోకము కొన్నియపోహాలను కల్పించుటకు కారణమైనది. ఇందలి ఆకృష్ణాతటినీ తటాద్భువమవత్యా గౌతమీ సోత్రసఃఅను వాక్యమున శబ్దార్థమును నిజమని భ్రమించి అనపోతారెడ్డి కృష్ణాతటమునుండి గౌతమీతీర

అనపోతారెడ్డి ధర్మములు.

అనపోతారెడ్డి తండ్రివలెనే ధార్మికుడు. రాజ్యమందలి ముఖ్యపదవులలో బంధు జనులను స్నేహితులను ఉంచి రాజ్యతంత్రమునడపెను. దీనినే శాసనములలో "రాజ్యం ప్రాజ్యం సుహృదోభజ్యంయ ఖురుతేర్థినా" మని వ్రాయబడినది.యవనులచే అపహరింప బడిన అగ్రహారముల పునర్దానముచేయుటయెగాక తాననేక గ్రామముల బ్రాహ్మణులకు ఇచ్చెను. ఇతడు ప్రస్తుతపు తెనాలితాలూకాలోని కొల్లూరుగ్రామమును అనేక బ్రాహ్మణులకు అగ్రహారదానముచేసెను. ఈశాసనము పూర్తిగా మనకు లభించలేదు. ప్రతిగ్రహీతలలో యర్రియపగడగారికి "తాడినగరపు పొలమున ఇరుపుట్టి 57 వేమూరి పొలాన 57 బెరసి కేసరిపాటి 53 ఖండిగ." ఈ ఎట్టియపెగ్గడగారు శంభుదాసుడేమో యని సందేహాములుగుచున్నది. ఈశాసనము శా. శ. 1286 (1364) సంవత్సరంలో బయలుదేరినదని తోచుచున్నది. అయినచో ఎట్టాపెగ్గడ అప్పటికి వృద్ధుడై జీవించి యుండవలెను. అనపోతుని యాస్థానము కవులతోను జ్యోతిష్కులతోను ధర్మశాస్త్ర వేత్తలతోను వేదవేత్తలతోను పండితులతోను నిండియుండెను. అనపోతుని యాస్థాన విద్వాంసుడు బాలసరస్వతి. ఈతని శాసనకావ్యముల పెక్కింటిని ఆతడే రచించెను. అనపోతారెడ్డి యనంతరముకూడ ఇతడు జీవించి అన్నవేముని యాస్థానమునకూడ అలంకరించెను. శాసనముల చివర "అన్నపోతనరేంద్రస్య విద్వాన్ బాలసరస్వతిః అకరోదా కరోవాచాం నిర్మలం ధర్మశాసనం॥ అని వ్రాసెడివాడు.

కృష్ణజిల్లాలోని గుడివాడతాలూకాలోని ఉప్పుగల్లు పూర్వస్థపాలుతచే చిర కాలముకీర్తింప యుపవారింపబడిన యగ్రహారము. అనపోతారెడ్డి ఆగ్రామమును పూర్వపు టగ్రహారికులకు తిరిగి యథాంశముగా ధారవోసెను. వినుకొండసీమ

మువరకు రాజ్యమును పాలించినటుల చారిత్రికాంశ మిందున్నట్లు కొంద రూహించుచున్నారు. ఇదినరికాదు. ఆపక్షములో శ్లోకములో "ఆవింధ్యాత్" అను మాటకు అన్వయ మెట్లు? దాని యర్థమేమి? అనపోతారెడ్డి వింధ్యపర్వతమువరకు పాలించినది చారిత్రాత్మకముగ నిజమా? ప్రస్తుతశ్లోకము ఆర్థమిది:- కవీంద్రులు అనపోతారెడ్డి శూరకార్యముల స్తుతించుసందర్భమున, "ఆతడు వీరులగు శత్రువుల జయించి "ఆకృష్ణాతటినీ తటాత్ ఆగౌతమీ స్రోతసః, ఆవింధ్యాత్ భువమవతి" "కృష్ణాతటము మొదలు గౌతమీతీరపర్యంతమును, వింధ్యాద్రి పర్యంతమును భూమిని పాలించుచున్నాడను" వాక్యములు, ప్రతి సంవత్సరమును నూతన శత్రు రాజ్యముల జయించు నాతనిచే (అనపోతారెడ్డిచే) పూర్వపక్షము చేయబడుచున్నవి." తాత్పర్య మేమనగా అనపోతారెడ్డి ప్రతిసంవత్సరమును శత్రురాజ్యముల జయించుచుండెను.

లోని నాగళ్ళయును గ్రామమును శా. శ. 1278 లో "అనపోతయ రెడ్డిగారు కంభంపాటి కొండు శాస్తులుంగారికి అలవణం అకరంగా సర్వాగ్రహారంగా ధారాగ్రహీతం" చేసెను.[38] కోడితాడిపల్లుకును గ్రామమును శా. శ. 1286 (1364) జమ్మలమడక పురుషోత్తమసోమయాజికి దానమిచ్చెను. దొరకిన శాసనములనుబట్టి వీనిని గుర్తింప గల్గితిమి. ఇంకను అనేక గ్రామముల దానమిచ్చినట్లు ఆంధ్రదేశమున తత్తత్ స్థానికుల లో ప్రవాదము కలదు. ఈతడు మంత్రియును ధాన్యవాటీ దుర్గాధిపతియునుఅగు కేతయ మల్లవేము శ్రౌరిచే అమరేశ్వరదేవరను శా. శ. 1283 లో పునఃప్రతిష్ఠాపనము చేయించెను. ఈ అమరేశ్వరదేవాలయము 1323 ఆపాంతమున తుఘ్లుకుచక్రవర్తి సైన్యముల చేతనో క్రీ. 1357 పాంతమున అల్లాయుద్దీను దండయాత్రలోనో నాశనము చేయబడి, దేవునివిగ్రహము భగ్నముచేయబడియుండును.

అనపోతా రెడ్డి—అనవేమా రెడ్డి.

అనపోతా రెడ్డి రాజ్యమునకు రాగానే, అనవేముని యౌవరాజ్యమునకు పట్టము గట్టెను. అనవేముడు రాజ్యభారములో కొంతభాగము తానుకూడ వహించి అన్నగారికి యుద్ధములయందును, పాలనమునందును సహాయుడుగానుండెను. అనపోతా రెడ్డి తండ్రి కాలములో యౌవరాజ్యమునకు పట్టముగట్టబడి, రాజనీతియం దసమాన్యపాండిత్యము గల పినతండ్రి మల్లయరెడ్డియొద్దను అనేకులగు మహామంత్రులయొద్దను రాజ్యతంత్ర శిక్షితుడాయెను.[39] శాసనములలో ఇతనికి "పటుపాలన కర్మణి" యని విశేషణ ముపయోగింపబడినది—సార్థకమే వినుకొండ, బెల్లముకొండ, కొండవీటిదుర్గముల నితడు శత్రుదుర్గములుగారచించెను. ఇదియొకటియే ఈతని నీతివేత్తృత్వమునకుచాలిన ఉదాహరణము. 1323 నాటి విప్లవములో దేశములో కృషియు వాణిజ్యమును నశించి పోయెను. మహమ్మదీయసైన్యములు పంటపైరులను నాశనమొనర్చియు, అపహరించి యు, కర్షకుల గ్రామముల పరశురామప్రీతి గావించియు, వారిస్త్రీల నఘోరపరచియు, గ్రామస్థుల జీవితమును దుర్భరముగ నొనరించిరి. కర్షకులు ప్రాణరక్షణకై అడవులకు పోయిరి. వణిజుల ధనధాన్యములు, వస్త్రములు, రత్నరాసులు బంగారమునెల్ల కొల్ల

---

33. కొల్లూరి అగ్రహారదానసందర్భమున ఈతడుగూడ ఆమహాజనులకే వేమూరిలో 15 పుట్లు, తాడి నగరి పొలంచుట్టూ 35 పుట్ల క్షేత్రమును, అన్నముతోకూడ దానమొనర్చుట వీరల సౌభ్రాత్రత్వ మును చెప్పక చెప్పుచున్నది.

39. Nellore Inscriptions—Ongole 78—page 1033.

గొట్టిరి. అందుచే అనపోతారెడ్డి వాణిజ్యమునకును, తద్ద్వారా కృషికిని పునఃప్రాణము పోసెను. బేహారులకు ఉపద్రవములనుండి అభయహస్తమిచ్చెను. వైద్య, స్మార్త్త జ్యోతిష, ఆయుర్వేదాది విద్యలకు పోత్సాహమిచ్చెను. అందుచేతనే ప్రజారంజకుడై యుండెను.

అనపోతారెడ్డి మంత్రులు.

మల్లనమంత్రి. అనపోతారెడ్డికి రామాపెద్దగడ వంశములోని మల్లన మంత్రిగా నుండెను. ఈతనినిగూర్చి విశేషమేమియును తెలియదు.

సోమయమంత్రి. ఈసోమమంత్రియే మోటుపల్లి రేవు నభివృద్ధిలోనికి తీసుకొని వచ్చుటకు కారణభూతుడయ్యెను.40 మోటుపల్లి రేవులో ఎకుబడిదిగుబడి సరకులవిషయమయిచేయబడిన మర్యాదలీతనిచే ఏర్పాటుచేయబడి అనపోతారెడ్డిచే ఆమోదించబడినవి. ఈతడీఏర్పాటులన్నిటిని చెక్కించి శాసనస్తంభము వేయించెను.

కేతయమల్లినాథవేమన. ఈవేమనంగారు అనపోతారెడ్డి కులక్రిమాగతమైన మంత్రిసేనాపతి. ఈ మంత్రిసేనాపతిపదవి ఆనాడు, రాజ్యాంగములో చాల ముఖ్యమైన పదవి. వీరు దుర్గాధ్యక్షులై విశేష అశ్వగజభటసైన్యముల నాయకులై యుండిరి. "అనుజతనుజబంధువులగు" రధినీనాథులతో సమానమైన గౌరవప్రపత్తు లీవేమునితండ్రి మల్లినాథునికి పోలయవేముడిచ్చెను. ఈతడు వేమునికి జయలక్ష్మిపరిదుడనియును, రాజ్యధురంధురడనియును, ఈశాసనములో వర్ణింపబడినాడు.41 ఈమల్లినాథునికి లక్కాంబికయందు జనించిన కుమారుడు వేమన. ఈతడు అనపోతారెడ్డికి కుడిభుజము. ఈతడు అల్లాయుద్దీను బహ్మనీదండయాత్రలో పాల్గొని, వారలను ఓడించి తరిమికొట్టెను. ఈతడు ధరణికోటదుర్గమును పాలించుచుండెను. కృష్ణగోదావరీద్వయ మధ్యదేశమందలి దండయాత్రలన్నియును ఈవేమనంగారి అధ్యక్షతను జరిగినవే. అమరేశ్వరుని పునఃప్రతిష్ఠాపన ఈతనిచే చేయబడెను. అందీతనికి పోలయవేమారెడ్డి బిరుదము లన్నియును వాడబడినవి. ఈతడు బ్రాహ్మణుడు కాడు. తనను వేమశౌరి యని వ్రాయించుకొనెను. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు ఈ కేతయమల్లచమూపతి నియోగిబ్రాహ్మణుడే మోయని శాసనములో కృతసోమపానయని వ్రాయబడి

40. అనుబంధము—పుట 20.

41. S. I. I. Vol. VI—111—114.

యుండుటచే సంధియము కలుగుచున్నదని వ్రాసినారు.42 కాని ఇది నిజముకాదు. శాసనములో పురోహితకృత సోమపాన అనియున్నది. ఈతడు చతుర్థవంశజుడైన మహా మంత్రి సేనాపతి. అమరావతి శాసనములో ఈతడు విశేషముగ వర్ణింపబడినాడు. అనపోతారెడ్డి యాదరణమున ఆశాసనమున వెలసినది. అందీతనిగురించి

అనపోత మహీశ బాహుదండః
పృథితారాతిని కాయకాల దండఃll
భువికేతయు మల్లవేమశౌరి న్నదయుం
రతితిరమ్య ధాన్యవాటీంll

అని చెప్పబడినది. ఇది యుక్తమే.

—

III

అనవేమారెడ్డి.

1370-1385

అనపోతారెడ్డి యనంతరము, ఆతని తమ్ముడు అనవేమారెడ్డి, పైతృకమగు సింహాసనమెక్కెను. ఈ అనవేమారెడ్డి ధర్మవేమన యని విశేషమగు కీర్తినిగడించిన వాడు. అనపోతారెడ్డి రాజ్యము చేయుచుండగనే, ఈతడు యౌవరాజ్యమునకు పట్టము గట్టబడినట్లు దోచుచున్నది. అనపోతారెడ్డి కుమారుడు కుమారగిరి పిన్నవయస్కుడగుట దక్షుడగువాడు సింహాసన మధిష్ఠించనిచో రాజ్యమందు విప్లవములు కలుగునని ఎంచి అనపోతారెడ్డియే ఆతని మరణకాలమున ఇట్టి ఏర్పాటు మంత్రుల ఆలోచనతో చేసి యుండెనని యూహించుట కవకాశము కలదు. ఈతడు కుమారగిరిని ద్రోహముచేసి గద్దెనెక్కెననియును, ఈతనికి సింహాసన మెక్కుటకు హక్కులేదనియును కొందరు చరిత్రకారులు తలచుచున్నారు.1 ఈయూహ భ్రమమూలకమే. అనపోతారెడ్డి చనిపోవునాటికి కృష్ణా గోదావరీ మధ్యప్రాంతదేశము ఆతని స్వాధీనములో నుండెనని యును, కాని రాజద్రోహులు పితూరీల లేవదీసి, దేశమునందు అలజడిపుట్టించిరనియును

---

42. అం—చ III—page 167.

1. Ep. Ind. 26—page 27 F. note I.

అట్టివానిని అనవేముడు అణచివేసి ఆ అవకాశమును తీసుకొని రాజ్యము అపహరించె ననియు తలంచుచున్నారు. అనపోతారెడ్డి కీదేశము స్వాధీనమై తిరిగితిరిగి రాజద్రోహ ముచే తిరుగుబాటులుకలిగినవను సిద్ధాంతముతప్పు. ఈదేశము అనపోతారెడ్డి కెన్నడును స్వాధీనమై ఆతని పాలనమందు లేదని ఇదివరలోనే ఋజువుపరచియున్నాము. కావున దేశములోని అరాజకస్థితిని ఆధారముగా చేసుకొని అనవేముడు భ్రాతృవ్యునికి ద్రోహ మొనర్చి సింహాసనమెక్కెనను సిద్ధాంతము ఆంధ్రదేశమునేలిన మహాధర్మప్రభువులలో అగ్రేసరుడగు అనవేముని కీర్తికి అకారణకళంక మాపాదించుట. ఇదియే నిజమైనచో కుమారగిరి శాసనములలో అనవేముని ప్రశంసయే యుండక వును. కాని కుమారగిరి అను పటితిశాసనములోని,[2]

హేమాద్రి దానాభరణోన్నతస్య తన్య క్షితీశస్య సదావభూతాం
శ్రీ యున్నపోతక్షితిపాన్న వేమమహేశ్వరా శాశ్వత ధర్మలోకా.

పైశ్లోకములో యున్నపోత, యున్న వేమనరేందుర్లు శాశ్వత ధర్మలోలురని కర్తోక్తముగ చెప్పబడినది. బాలుడగు తనను వంచించి గద్దె నపహరించిన ద్రోహి నిట్లు కుమారగిరి తన తండ్రితో సమముగా ధర్మతత్పరుడని వ్రాయించియుండునా? కాటయవేముని శాసనములలో అనవేముడు 'సుజనుడని' వర్ణింపబడినాడు.[3] కాటయ వేముడు సామాన్యుడు కాడే. తన స్వామిని ద్రోహమొనర్చినవానిని సుజనుడని వ్రాయించునా? పెదకోమటివేముడు తనకూరిమి పినతండ్రి అనవేముడు "విశ్వోత్తరుం డన్న వేమభూపాలుండని" చెప్పెనే![4] ఆవంశములో నెవ్వరును అనవేముని రాజ్యా పహర్తయని చెప్పలేదే! శ్రీశైలశాసనములోని రాజ్య రమారమణీస్వయంవర లబ్ధ నాయకయను వాక్యమున కపార్థము కల్పించుకొని కొందరు చరిత్రకారులు ఈఅపనింద కల్పించియున్నారు. ఆవాక్యమున్న శ్లోకమిది:—

"సోయం భ్రాతురనంతరం, నిజమహాభారం వహన్ పైతృకం।
రాజ్యశ్రీ రమణీస్వయంవరపతి శ్రీయున్న వేమప్రభుః
పూర్వం మ్లేచ్ఛనృపాల కైరపహృతాన్ శిష్టాగ్రిహారాన్ బహూన్
దాతుం కౌతుకవానుదారచరితో, జాగర్తి లోకోత్తరః॥

ఈశ్లోకము అనవేముని శాసనములు చాల వానిలోకలదు.[5] ఇందులో వ్యంగ్యముగా

---

2. J. A. H. R. S. XI—pages 191—213.
3. J. A. H. R. S. XI—page 209.
4. J. T. A. Vol. IX—319—328.
5. చూడుముకృష్ణవరం శాసనము appendix—page 29. Ep. Ind. XXI—27.

తన అసత్కార్యమును చెప్పినటుల గ్రహించుట విరుద్ధము. తండ్రి తదనంతరము పైతృకమగు రాజ్యభారమును వహించుచు, రాజ్యరమచే అనవేముడు స్వయముగా వరింపబడెను. పైతృకమనిచెప్పుటచే, రాజ్యము తాను క్రమపద్ధతిగా వహించినటుల స్ఫోరకమగుచున్నది. సింహాద్రి పర్యంతము దేశమును తాను సులభముగా జయించి వృద్ధిచేయుటచే రాజ్యరమారమణి స్వయముగా వరించినటుల అతిశయోక్తిగా చెప్పబడినది. పైగా అనవేముడు లోకోత్తరుడని చెప్పబడినది. దీని తాత్పర్యము అనవేముడు దొంగతనముగా రాజ్య మెత్తుకొనిపోయెననియా? ఇది యపార్థము. అన్నకుమారులు చిన్నవారైయుండగా తమ్ములు యువరాజ్యాభిషిక్తులై అన్న యనంతరము రాజ్యమున కువచ్చు ఆచారము చిరకాలమునుంచి కలదు. కోరుకొండపాలించిన ముమ్మడిరెడ్డి అనంతర మాతనితమ్ముడు సింగారెడ్డి రాజ్యమును పాలించెను. సింగనితరువాతనే ముమ్మడీందుని కుమార్తె రాజ్యమేలిరి. ఇది సంప్రదాయానుసారమే అయియున్నది. ఇందసందర్భముకాని అన్యాయముగాని యేమియును లేదు.

అనవేమారెడ్డి రాజ్యమునకువచ్చిన ఒకటిరెండుసంవత్సరములకాలము అన్నగారు ఒప్పజెప్పిన రాజ్యమంతయు సుస్థిరముగా జేసుకొనుటలో గడచిపోయెను. అనపోతారెడ్డికి సాధ్యముకాని గోదావరీపర్యంతప్రదేశమునందలి స్వతంత్రులగు మండలేశ్వరుల నిర్మూలముగా నొనర్చి తద్దేశముల స్వాధీనము చేసుకొనుటకు ఈతడు సంకల్పించి బహుళసైన్యముల గూర్చుకొని శా.శ. 1294లో దాడి బయల్వెడలెను. కృష్ణానదీ ముఖద్వారమందలి దివిసీమను అనపోతారెడ్డిజయించియుండెను. కాని తరువాత ఆతనికాలములోనే దివిసీమ పద్మనాయకుల స్వాధీనమయినట్లు తోచెడిని. అందుచే నాతడు మొదట నీదివిసీమను జయించి, ముందుసాగెను. శూరవరపట్టణము రాజధానిగానున్న యుండిరాజులను, కామవరము రాజధానిగానున్న భక్తిరాజును, నిరవద్యపురపుకోట స్థానముగాగల చాళుక్యరాజులను ఈతడు జయించి రాజమహేంద్రివరదుర్గమును ముట్టడించెను. నిడదవోలు, రాజమహేంద్రివరపుదుర్గములు భేదింపబడెను. తరువాత హైహయుల జయించి జలదుర్గమగు కోణసీమ స్వాధీనపరచుకొనెను. ఈతరుణముననే ప్రస్తుతపు రాజవోలు తాలూకా (దానికానాడు పానారసీమయని పేరు) కూడ వశపర్చుకొనెననుటకు సందేహములేదు. ఈసందర్భములోనే చంద్రగ్రహణసమయమున ఆతడుతనచెల్లెలు వేమసాని పుణ్యార్థమయి కోణసీమయందలి నడుపూరు గ్రామమును వేమవరమని పేరుపెట్టి శా॥శ॥ 1296లో బ్రాహ్మణులకు దానముచేసి, తామ్రశాసనము వేయించెను. అనవేముడు ఈ దాడిలో తాను రాజమహేంద్రివరమున నిలచిపోయి, తన దండనాయకుడగు చెన్నమ

నాయని రాజమహేంద్రవర పూర్వదేశమును జయించుటకై పంపెను.6 ఈతడు మొదట పిఠాపురము రాజధానిగానేలుచున్న కొప్పలనామక నాయకుని జయించి ఆతనినే అనవేమారెడ్డికింద మండలాధిపతిగా నియమించి, సింహాచలమువరకును జయించుటకై సాగిపోయెను. కొప్పలనాయకుని జయించుటచే కొండవీటిరెడ్డిరాజ్యము పిఠాపురము(కొప్పలవారి)కొఠాము, ఎలమంచిలి కళింగమువరకును వ్యాపించెను. సింహాచలపర్యంతదేశమానాడు మత్స్యవంశ్యులగు రాజుల పరిపాలనలో నుండెను. వీరి రాజధాని శారదా నదీతీరమందున్న వడ్డాది. ఇది ఇప్పుడు విశాఖపట్నంజిల్లా చోడవరంతాలూకాలో చోడవరమునకు సుమారు 10 మైళ్ళదూరమునన్నది. చిరకాలమునుండి ప్రసిద్ధినిగన్న మూడెములకపోవుమార్గమీ వడ్డాదిమీదనుండియే. ఈమత్స్యవంశీయులు చిరకాలమునుండి ఈరాజ్యమును పాలించుచుండిరి. ప్రసిద్ధిగన్న సింహాచల మీరాజుల రాజ్యములోనిదే. వీరు చిరకాలమునుండి కాళింగగజపతుల సామంతులుగా నుండిరి. వీరిరాజ్యము కళింగరాజ్యమునకును త్రిలింగరాజ్యమునకును మధ్యనుండుటచేతను, త్రిలింగరాజ్యముసింహాచల పర్యంతమునునమ్మకము చిరకాలము నుండియుండుటచే వీరికి కళింగరాజులవల్లను, త్రిలింగరాజులవల్లనుకూడ ఒత్తిడికలుగుచుండెడిది. వీరుతరచుగ ఉభయరాజ్యాధిపతులతోను మైత్రితో మెలగుచుండిరి. కొప్పలరెడ్లు మత్స్యవంశపురాజులనోడించి జయించిరనికాని, మత్స్యరాజ్యము వీరలపాలనములో నుండెనని చెప్పుటకుఆధారములేదు. వీరుసింహాచలస్వామికి దానముచేసిన అందలాపల్లిగ్రామము,మత్స్యరాజ్యములోనిదికాదు. ఈగ్రామము ప్రస్తుతపు నరసీపట్నం తాలూకాలోనిది—కొప్పలవారి పరిపాలనములోనిది.

క్రీ॥ శ॥ 1375 సంవత్సరములో అనవేమారెడ్డి కాలములో ఈ మత్స్యరాజ్యము వీరార్జునదేవుని పరిపాలనలోనుండెను. చెన్నమనాయకునకును అర్జునదేవునకును యుద్ధము జరిగియుండును; కాని చెన్నమనాయకుడు గెలచినట్లు ఊహించుట కవకాశములేదు. బహుశః చెన్నమనాయకునకును వీరార్జునదేవునకును సంధియైయుండును. చెన్నమనాయకుడు శా॥శ॥ 1297లో సింహాచలస్వామికి దానమిచ్చినభూమివీరార్జునదేవునిచేబడసెను.7 ఆ శాసనములో "శ్రీమాన్ చెన్నమనాయకో గుణనిధిః భూదేవ దేవద్రుమః।శ్రీమానాన్వయ మేదినీశ తిలకో:సంప్రాప్య వీరార్జునాత్। గ్రామం శ్రీకరమగ్రహారమకరోత్తం గోటివాడాభిదం" అనియును "అనవేమయరెడ్డి ప్రధానివారణదాసులకొడుకు చెన్నమనాయుండు తనకు ఒడ్డాది ఆర్జునదేవరాజుచేం బడసిన ఊరు, గొట్టివాడం.....అరుపుట్లజలహేత్రిము వెట్టెను."... మటిన్ని అనవేమయరెడ్డిగారు తమకు అభిష్టార్థసిద్ధికి

6 and 7. S. I. I. VI No. 785.

గాను.....పెట్టితిమి".....అనవేమా రెడ్డి పేరితోను తనపేరితోను దానమిచ్చి నవాడు చెన్నమనాయకుడే. తానువిజయియై వీరార్జును నోడించిన ఒడ్డాదిరాజ్యమున కధిపతి అనవేమయ యుగును. వీరార్జునునిచే గ్రామము "పడయుట" అనవసరము. అనవేమా రెడ్డివలననే గ్రామము వడసియుండును. ఒడ్డాదిరాజ్యమును సింహాచలపర్యంత దేశమును అనవేమయ రెడ్డికి లభించలేదనుట నిశ్చయము. కొందరు చరిత్రికారులు[8] కొన్నిశాసనములలోని[9]

"శ్రీశైలాదాసింహాశైలం తతః క్ష్మాంధత్తో ధర్మేణాన వేమక్షితీశః"॥

వాక్యము ఆధారంగా గొని "అనవేమభూపాలుడు కందుకూరు మొదలుకొని విశాఖపట్టణము మండలములోని సింహాచలము పర్యంతమును జయించి పరిపాలించెనని అభిప్రాయపడుచున్నారు. ఇది సరికాదు. పైవశ్లోకములోని సీమానిర్ణయము స్థూలారుంధతీ న్యాయముగా చేయబడినదైనను కావచ్చును. లేక కవుల అత్యుక్తియైనను కావచ్చును.

ఈ అనవేమా రెడ్డి పరిపాలనకాలమున కళింగదేశమునునాలుగవనరశింహదేవుడు పరిపాలన మొనర్చుచుండెను. ఈతడు క్రీ॥శ॥ 1379 సంవత్సరములో రాజ్యమునకువచ్చి క్రీ॥ 1414 వరకును రాజ్యము జేసెను.[10] ఒడ్డాదిరాజులీతని సామంతులనుటకు ప్రమాణములకలవు. ఈ నరసింహదేవుని భార్య పార్వతీ మహాదేవి శా॥శ॥ 1328 సంవత్సరమున నృసింహస్వామికి భూదానముచేసి శాసనము వేయించెను. "కళింగదేశమందున, అనకపల్లి,నావులపల్లి, పిశినకవాడ, వీడువాక నతుమను, ముమ్మడివాడ క్రయంగావించి"దానముచేసినట్లు వ్రాయబడినది. దీనినిబట్టి అనకాపల్లివరకును గలదేశము నాల్గవనరశింహుని పాలనకుక్రింద ఉండెనని యూహించుట న్యాయము. కళింగాధిపతిభార్య అనవేమా రెడ్డి గారి రాజ్యములోని గ్రామముకొని దానమివ్వవలసిన అవసరమేమి? భర్తరాజ్యములో కొనుటకు డొల్లేలేవా? శా॥ శ॥ 1299 (1377 A D) లో కళింగవరీక్ష పాత్రిధర్మదానజీయున అధికారమందు శ్రీనరశింహదేవరవు ఒడ్డాది అర్జునదేవరాజు, తన కిష్టార్థసిద్ధిగా భోగముపెట్టెను. ఈ అర్జునదేవుని కుంకురు పూరసానిగాణికూడ అప్పుడే ఒకనిబంధమేర్పాటుచేసెను.[11] ఈ కళింగపరీక్ష సుప్రసిద్ధమైన కళింగరాజ్యాంగములోని యధికారి. ఈతడు నాల్గవ నరసింహుని యధికారి. అర్జునదేవుడు కళింగసామంతుడు గానిచో ధర్మదానజీయున అధికారమందు భోగమేర్పాటుచేసెనని చెప్పుటలో అర్థమేమి?

---

8. ఆంధ్రులచరిత్రము III page 174.
9. మన్యమాపురపు శాసనము. — L. R. III — 234. S.S. (1304).
10. కళింగసంచిక_పుట 635.
11. S. I. I. VI. No. 876.

అనవేమారెడ్డికెన్నడును సింహాచలపర్యంత దేశముకాని, ఒడ్డాదిరాజ్యముకాని స్వాధీనముకాలేదనియు, పైసున్యమాపుర శాసనములోని, సింహాద్రిపర్యంత మేలెనను మాటల నాదరణీయములు అపరిమాణిశములనియు చెప్పుటకు రెడ్డిశాసనాధారములేశలవు.

కుమారగిరిరెడ్డి క్రీ॥ శ॥ 1335 లో రాజ్యమునకువచ్చెను. ఆ సంవత్సరమునే ఈతడు దిగ్విజయము నొనర్చుటకు ప్రయత్నమొనర్చి, తన అక్కపెనిమిటియును, సామదానభేద దండోపాయ తంత్రి పరివిణుడును, తన రాజ్యనిర్వహణ దక్షుడును అగు కాటయవేమునిని మహాదండనాయకునిగా నియమించి ఆతనితో ఇట్లుచెప్పెను:

"ఉదీచ్యా దాక్షిణాత్యశ్చ పశ్చిమాశ్చ మహీశ్వరాః
ఆచరంతి సదామైత్రీ మస్మాభిరతి కౌతుకాత్ ।
తస్మా త్సింహాద్రి పర్యంత పాశ్చాత్య ఏవ మహీశ్వరాః ।
జేతవ్యాస్త న్మహీపాలా నధునా జయలీలయా"॥

మనకుత్తర, దక్షిణ, పడమటి దిక్కులనుండు రాజులు మనతో సదా మైత్రిని పాటించుచున్నారు. కావున సింహాద్రి పర్యంతమునన్న తూర్పునాటిరాజులిప్పుడు మనచే జయింపబడవలసియున్నారు." [12] ఈనాటికి రాజమహేంద్రవరపు రాజ్యముసుస్థిరముగా కొండవీటిరెడ్డిచేతులలోనున్నది. కుమారగిరిరెడ్డిజేతవ్యులని చెప్పినరాజులు: తూర్పునాటిరాజులు ఎలమంచిలి కళింగులు, ఒడ్డాదినుత్స్యరాజులు, జంతుమునాటిగంగరాజులు, వీరభూట్టసు, సప్తమాడియములు, బారహా, దోంతి మన్నెరాజు, కళింగరాజు మొదలగువారు. వీరిని జయించి కొండవీటిరాజ్యమును సామ్రాజ్యముచేసి, పోలయవేమునిమనోభీష్టము ఫలింపజేయుపని కుమారగిరిరెడ్డి చేయుటకు సంకల్పించి కాటయవేమునిని నియమించి తన ఏకవుత్తుని ఈ దండయాత్రలో పాల్గొనుటకు పంపియుండెను. కావున సింహాద్రి పరిసర పాశ్చాత్యదేశము అనవేమారెడ్డి జయించి ఏలెననుట అసమంజసము. ఈదేశము జయింపబడలేదు. జయింపబడి హస్తచ్యుతము కాలేదు. ఈ గోదావరీ పరిసర ప్రదేశములు 1374, 1375 సంవత్సరములలో నిష్కంటకముగా అనవేమునిరాజ్యములోనికి వచ్చెను. కాని ఏజువ-చోడులుమాత్రము కామవరమునుండి రామవరపుదుర్గమునకు రాజధాని మార్చుకొని అనవేమునికిలోబడియుండిరి. అనవేముడు రాజమహేంద్రిదుర్గమున అధ్యక్షుని నిలిపి తిరిగి కొండవీడు చేరెను.

---

12. J. A. H. R. S. XI 203, 204.

అనవేముని రాజ్యపాలనము.

అనవేముడీ దిగ్విజయమైనతరువాత ఏయుద్ధయాత్రలను సాగించినటులకనపడదు. కొండవీటినుండి రాజ్యము "ప్రజాతోషకారి"యై వరిపాలించుచుండెను. ఈతని సభలు కవులతోను గాయకులతోను, వందిమాగధులతోను, బహుదేశపాలకులతోడను నింపియుండెను. విద్యలు పోషింపబడెను. ఈతనిపేరోలగము వానపల్లిశాసనమందీవిధముగా వర్ణింపబడినది:

కేచి ద్దేశాధిపత్యం కతిచనశిబికాచామ రచ్ఛత్రశోభాం
కేచిద్రాజ్యం స్వకీయం కతిచన విభవై ర్గ్రహారాను దారాన్ |
విందంతే లోకరక్షా విధిమహిప మహాభాగధేయేన్న వేమ
క్ష్మోణీపాలే సభాయాం సకలగుణనిధౌ రత్నసింహాసనస్థే॥

మోటుపల్లి రేవునుండి వర్తకము విరివిగా సాగుచుండెను. నానాద్వీపాంతరములనుండి వర్తకులు సామగ్రిల గొనివచ్చుచుండిరి. నానాదేసి బేహారులకును వేమునిరాజ్యము స్థానమయ్యెను. దేశమందు అలజడులు తగ్గి శాంతి హెచ్చయ్యెను. శాంతియుతమగు పాలనము రాగానే ధనధాన్యములును, పాడిపంటలును హెచ్చయ్యెను. విదేశబేహారములవలన ధన, కనక, వస్తువాహనమాణిక్య గాణిక్యములు ప్రజల కబ్బినవి. బొక్కసము పూర్తిగా నుండెను. మనసు సుఖమునుగోరు అవకాశము లభించెను. కస్తూరీ, కుంకుమ ఘనసార నంకు మద హిమాంబు, కాలాగరు, గంధసార ద్రవ్యంబులు కుప్పతిప్పలుగా తెప్పించి రాజున కిచ్చుచుండిరి. అనవేముడువిద్వాంసుడు. వాత్స్యాయనాదులు కామశాస్త్రజ్ఞులు తెల్పినట్లు కవి, గమకి,వాది,వాంశిక, వైతాళికాదులకు నుత్సాహమతిశయిల్లునట్లుగా అతడు వసంతోత్సవముల జరుపనారంభించెను. అందు అర్థులకుఅతడు అమితదానముల ప్రతిసంవత్సరమును చేయుచుండెను. ప్రజలందరీతనిని "వసంతరాయుడని" పిలుచుచుండిరి. ఈ వసంతోత్సవములో కస్తూరి, పచ్చకర్పూరము, మొదలగు వస్తువులు విరివిగా వాడబడుచుండెను. ఆనాడా వసంతోత్సవములకు రాజధానికి నానాదేశములనుండియు ప్రజలు వచ్చుచుండెడివారు. ఒకకవి యిట్లీ వసంతరాయుని వర్ణించినాడు:—

సపోర్ణిలమంబా తనయుఃకృతార్థో వసంతకాలీం పరిపర్వముర్వ్యాం |
కస్తూరికా కుంకుమ గంధసార హిమాంబు కర్పూరముచ్చైశ్చకార |
వసంతరాయశ్చ వసంతకేళౌ కస్తూరికా రేణుచయూంబువాహాఃl
క్షిప్తం హిమాంభో ఘనవర్ష ధారాఃకర్పూరఖండాఃకరకావికీర్ణాఃll 13

ఈవసంతోత్సవమునే ఈతని తరువాత కుమారగిరి ఇతోధికముగా సాగించినాడు.

---

13. దృజ్జవరము శాసనము అనుబంధము page 32.

అనవేముడు - వీరశిరోమండప నిర్మాణము.

అనవేముడు ఆగమశైవాచార తత్పరుడు. ఇతని కులదైవతము త్రిపురాంతక దేవుడు. రెడ్డిరాజ్యము 'త్రిపురాంతక దేవేనదత్తమ్మ' నికదా ప్రతీతి. క్రీ॥శ॥ 1377 లో అనవేముడు శ్రీశైలయాత్రి వెడలి అచ్చట వీరశిరోమంటపమును నిర్మించెను.14 ఈ వీరశిరోమండపమునందు అనేకవీరులు వీరశివభక్తియుక్తులైతలలను,నాలుకలను గండకత్తెరతో కత్తిరించుకొనివెంటనే కైలాసమునుపొందుచుండిరట. ఈవీరశిరోమంటపము అన్నవేమారెడ్డి తనతండ్రి అన్నయరెడ్డిపుణ్యార్థమయికట్టించెను. పోలయవేముని కాలమున పాతాళగంగకు సోపానములుకట్టిన పంచబిడ్డం రామలింగమీ వీరశిరోమంటపంకట్టెను. కానిఅన్నయరెడ్డి అనవేముని తండ్రికాడు. తండ్రితమ్ముడు. ఈవిషయము కొంచెము గూఢముగానున్నది. నడువూరి శాసనములో 15 తన "స్వసుఃపుణ్యార్థం" సోదరిపుణ్యార్థమయి నడువూరిగ్రామమును అగ్రిహారదానముచేసినట్లు అనవేముడు వ్రాయించినాడు. ఈ సోదరి "వేమసాని" లేక వేమాంబిక పుణ్యుడగు అన్నయరెడ్డి కొమార్తె. ఈమెను పైశాసనములో అనవేముడు తనసహోదరిగానే వ్రాయించినాడు. వీనినిబట్టి ఈ అన్నవేముని చిన్నతనమునుండియు అన్నయరెడ్డిపెంచియుండెనేమోయని బలవత్తరమగుఊహకలుగుచున్నది. లేనియెడల యిట్టిప్రేమభక్తిని అన్నయరెడ్డియు వేమసానియు పాత్రులైయుండరు. అన్నవేమారెడ్డి ఎంత సౌహార్ద హృదయుడో ఈ శాసనములు చెప్పక చెప్పుచున్నవి.

తస్యాన్న వేమచంద్రస్య లక్ష్మీరివ సహోదరీ
శ్రీనల్లనూంకస్య మహిషీ విష్ణుతేజసః।
వేమసానీతి విఖ్యాతా నప్తసంతానశాలినీ
నిత్యం హేమాద్రి కల్పోక్తదానరీవ్రితవిధాయినీ॥

ఎంత ప్రేమ భక్తి గౌరవముల ప్రకటించుచున్నవో పైశ్లోకములు! ఈమెయే వేలూరి రామేశ్వరదేవునికి ధర్మములుచేసి శాసనము వేయించినదని ఇదివరలోనే చెప్పియుంటిమి.

అన్నవేముని కవులు.

అనవేముని కవితారసికతను పొగడుచోటుశ్లోకములు,పద్యములు పెక్కులుకలవు. ఆతని యాస్థానియందు, బాలసరస్వతి—అనపోతారెడ్డి విద్వాంసుడు—విద్యాధికార

---

14. A. R. 20/1915.
15. Ep. Ind. III-287.

వదవియం దుండెను. ఇమ్మడి లంకశాసనకృతిపతి త్రిలోచనాచార్యుడు కూడ గొప్ప కవియే. ఇతనికి శారదావల్లభుడను బిరుదుకూడగలదని తోచుచున్నది. తన కవిత్వమును గూర్చి ఆతడు ఇట్లు చెప్పుకొనినాడు:

మహానట జటుచ్ఛటా నటనమందాకినీ
కలక్వణిత కంకణ వ్రజవిజృంభి వాగ్గుంభనః।
కవిః కవితలోద్భవో భువన భవ్యడిండ్వోదయ
శ్శివాగమవిశారదో జయతి శారదావల్లభః॥

కాని వీరు రచించిన కావ్యములేవియు ఇంతపరకును దొరకలేదు.

అనవేమారెడ్డి—మంత్రులు—దండనాయకులు.

అనవేమారెడ్డికి కులక్రమాగతమైన మంత్రిశ్రేష్ఠులుండిరి. వారి రాజనీతినిపుణతచే ఆతని ప్రయత్నములు అనాయాసముగాసిద్ధించుచుండెను. అట్టివారిలో మావిండి పెద్దన్న యొకడు. ఈ మావిండిమంత్రులు చిరకాలమునుండి ఈ రెడ్డికొల్వులో యుండిరి. వీరి మూలపురుషుడు పెదతూర్క-న.16 తత్సంతానక్రమమున "విక్రమసింహపురి సింహాసనాధ్యాసియైన" చిటిపెద్దనజన్మించెను. ఈతనికుమారుడు మావిడన్న. మావిడన్నమంత్రికి పెద్దన, వీరభద్ర, మారన, నామన యను నలుగురు కుమార్కు. వారిలో పెద్దన విద్యాబుద్ధులలోకూడ మిగిలిన మంత్రులకంటె పెద్దయే. ఈతడుఅనవేమారెడ్డికి దండనాయకుడును మంత్రియునుకూడ. ఈతడు "అనవేమాధిప రాజ్యభార భరణవ్యాపార దక్షుడని" ప్రశంసింపబడినాడు. ఈతని కుమారుడు సింగనామాత్యుడును పెదకోమటి వేమారెడ్డి ప్రధానమంత్రి సింగన యన్నలు. వేమన్న పెగ్గడన దండనాయకులు. కుమారగిరి రెడ్డి కొల్వు ఏల సింగనామాత్యుడు వదలెనో తెలియదు. అనవేమారెడ్డి పురియొక మంత్రి ఇమ్మడీందుడు17 లోహితగోత్రుడు. మల్లయమంత్రి కుమారుడు. సకలార్థవేది. గొప్ప పరాక్రమవంతుడు. సమస్తశాస్త్రవేది. ఈతనిగూర్చి వానపల్లిశాసనములో

"నీతౌమంత్రీశ్వరో, విద్యాగోష్ఠిషు విబుధాగ్రణీః।
మిత్రంహితోపదేశేషు భూభుజా మిమ్మడీశ్వరః॥ అని చెప్పబడినది. ఈ ముమ్మడీంద్రునకు అనవేముడు శా॥శ॥ 1300సంవత్సరములో ఇప్పటిగోదావరీమండలములో రాజమహేంద్రవరము తాలూకాలోనిదై యుండుఇమ్మడిలంక అనుగ్రామమును దానముచేసెను. ఇమ్మడీందుడు డాగ్రామములో సగము తానుంచుకొని మిగిలిన సగభాగము బ్రాహ్మణులకు దానముచేసెను. అనవేముని దండనాయకులలందరిలోను మిన్న అల్లాడరెడ్డి.

---

16. శ్రీనాథుని నైషధము I-20-44.
17. Ep. Ind. III—59—66.

అల్లాడ రెడ్డి.

ఈతడుకూడ అనవేముని మంత్రి సేనాపతియే. ఈతనిని అనవేముడు రాజమహేంద్రిరాజ్యమును జయించుటకును, పాలించుటకును ఏర్పరిచియుండెను. ఈతని శక్తి సామర్థ్యములవలననే తూర్పునాటిదేశము రెడ్డిరాజ్యములో భాగమయ్యెను. ఈతనిని గూర్చి రాజమహేంద్రి రెడ్డిరాజ్య చరిత్రములో విశేషములు తెలుపబడును.

మూలగూరమ్మ.

కొండవీటిరెడ్ల కులదేవత మూలగూరమ్మ. ఈమె దేవాలయము గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకాలోని అమీనాబాదు గ్రామమందున్నది. ఈపంట దేసటిరెడ్ల కీమె యెడల భక్తి అధికము. తూర్పునాటిసీమలలోపొందిన జయమునకు అనవేముడు మూలగూరమ్మను క్రీ.శ. 1377 లో దర్శించి ఆమె యుంగరంగభోగములకు కోటభూమిలోని పడిదరము, మూలగూరు, అమ్మనపల్లూరు అను మూడు గ్రామముల ధారవోసెను. ఈశాసనములు ఉనికి మొదట శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు స్థానికచరిత్రలో తని పెట్టి కొ॥శ్రీ లక్ష్మణరావుగారికి చూపగా[18] వారాశాసనమునుసవ్యాఖ్యానముగా ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రికలో ప్రకటించిరి.[19] అదిఅసమగ్రము. శాసనమునందలి రెండుసీస పద్యములను మాత్రమే స్థానికచరిత్రల సంపాదకులు అందువ్రాసిరి.[20] ఈశాసనములోని పద్యములు పెదకోమటిరెడ్డి కాలములో రచింపబడి చెక్కబడినవి. కాని శాసనోత్కీర్ణ కాలము ఈ పద్యములలో లేదు. అది తరువాతిపంక్తులలో నుండుననుటకు సందేహము లేదు. మొదటి సీసపద్యపాదమున స్థానికచరిత్రపాఠమున తప్పకలదు. ఆపద్యమిది:—

శాకాబ్దములు నహస్రమును యిన్నూట తొంబై యొనిమిదియు ననుభవ్యసంఖ్య
గలిగియొప్పారెడు నలవత్సరంబున మాఘమాసము పున్నమాదినమున
విశ్వోత్తరుండైన వేమభూపాలుండు దన కులస్వామిని కమ్రతకిరణ
రేఖావతంసమూల గూరమ్మకు నఖిలజగన్మాత కంగరంగ
భోగసంసిద్ధికై ధారపోసి యిచ్చె
గ్రామములు మూడు శ్రీకోట భూవిభుండు
పడిదరము మూలగూర మ్మనపల్లూరు
దానఖచరేందు డాచంద్ర తారకముగ.

---

18. L. R. Vol. 48 page 86.
19. ఆం. సా. ప. ప. 9_319_325.
20. శృంగారశ్రీనాథము_అనుబంధము_పుట 19. ఈ క్రిందివిధముగా శ్రీ ప్రభాకర శాస్త్రిలవారు వ్రాసిరి. "ఈశాసనము నమీనాబాదుకు పోయి నేనే పరిశీలించి వచ్చితిని. అది కొండ

ఈపద్యమునం దనేక తప్పులు కలవు. దీని సరియైన పాఠమును శ్రీ వ్యాఖ్యాన శాస్త్రులవారిచ్చి యున్నారు.[21] ఇందలి "విశ్వోత్తరుండైన వేభూపాలుండు" అనుమాట లక్ష్మణరావుగారిని భ్రమపెట్టి ఈశాసనకాలము శాలివాహన శకము 1298 లోనిదని యును కాలమిదియే యనియు వారికి తోపించినది. సరియైన శాసనపాఠము "విశ్వోత్తరుం డన్న వేమభూపాలుండు". ఈవిషయము శ్రీప్రభాకరశాస్త్రులవారు కనిపెట్టినారు. శా|శ| 1298 లో తన కూరిమి పినతండ్రి విశ్వోత్తరుండన్న వేమభూపాలుండు చేసిన గ్రామ త్రియు దానమును తరువాత నెవ్వడో తాను క్రమపరిప్రాప్త రాజ్యసింహాసనాధ్యాసియై స్థిరపరచి వానికిసర్వమాన్యత నొసగెను. శాసనములోని పద్యములయభిప్రాయము పెద కోమటివేముడు శాసనమునువ్రాయించి చెక్కించెననుట. సంవత్సరము, శాసనము అరిగి పోవుటచేదోరుకలేదు. పైపొరపాటువలన లక్ష్మణరావుగారు పెదకోమటి రాజ్యప్రారంభ కాలమును గూర్చి "ఈశాసనమునుబట్టి కొత్తగా తెలిసిన విషయమేమన క్రీ. శ. 1400 బహుకాలము పూర్వమే కీ.శ. 1377 లోనే పెదకోమటి వేమారెడ్డి కొంతదేశమునకు ప్రభువుగ నుండెను. కొంతవీటిరాజ్యమునకు రాకపూర్వమే దానధర్మాదులుచేసి శాసన ములు వేయించుచుండెను. కొండవీటికివేరురాజులున్నను ఈవంశమువారుకూడ సామ్రాజ్య సింహాసనాధ్యాసి రాజాధిరాజపరమేశ్వరాది బిరుదుల ధరించుచుండిరి." అనివ్రాసిరి. ఇదిసరియైనసిద్ధాంతము కాదు. అపపాఠము ననుసరించి చేసిన రాద్ధాంతము. పైశాసనము శా|శ| 1298లో వేయబడినదికాదు. పెదకోమటి వేముడు కుమారగిరిరెడ్డి అనంతరము క్రమపరిప్రాప్తరాజ్యసింహాసనాధ్యాసియై రాజాధిరాజ పరమేశ్వరాది బిరుదములధరింప వర్షాతకలిగిననాడు వ్రాయింపబడినదీశాసనముకాని అనవేముని రాజ్యకాలము వ్రాయింప బడినది కాదు. పెదకోమటివేముడు మూలగూరమ్మకు భువనమోహనమును అభ్రంకష మునుఅగు గుడియు, గోపురము, ప్రాకారములును తిరిగి కట్టించినపుడు పినతండ్రి దాన మును తిరుగ తన శాసనములో నిమిడ్చి చెక్కించియుండెననుటకు సందేహము లేదు. ఈశాసనోద్దేశ్యము అనవేముని దానమును అంగీకరించి స్థిరముచేయుటయే.

మీద గుడికడ జాతుఖండపై చెక్కబడి యున్నది. ఇరువదిబంతులున్నవి $8\frac{1}{2}$ బంతులు స్పష్ట ముగా చెక్కబడినవి. అవి యాం తదవహరింపబడిన రెండు పద్యములు. $11\frac{1}{2}$ బంతులు అక్షర ములు పయిపయినఁ జెక్కబడినవిగాన కొంత కొంత చదువదగియుండుటచేఁ దెలిసికొనగల్గి నాను. అందు పడితరము, మూలగూరమ్మ, పలకలూటు గ్రామముల సీమాచిహ్నములు వ్రాయబడి నట్లు కొంతకొంత చదువుటచే తెలుసుకొనగల్గినాను. విశ్వోత్తరుండన్న వేమభూపాలుండు అని స్పష్టముగా గానబడుచున్నది. ఆరెండు సీసపద్యములును ఒకనిచే చెక్కబడినవే పెద కోమటి వేమారెడ్డి నాటివే అనవేముని ధర్మమును చెప్పునవే.

21. శ్రీం. శ్రీ—అను—పుట 19.

అనవేమునిశీలము.

కొండవీటిరెడ్లందరిలోను అనవేమారెడ్డి ధర్మాత్ముడని ప్రఖ్యాతి యావద్భారత దేశమున గడించెను. హేమాద్రి దానకాండయుందు చెప్పినధర్మముల చేసెను. నిస్సీమ భూదానములను అగ్రహారదానములను బ్రాహ్మణులకు చేసి విద్యలనుపోషించెను. ఈత డును తండ్రితాతలవలెనే ఆగమశైవాచారతత్పరుడు. శ్రీశైలకుమారాచలపంచారామము లందు తనపేరితో నిత్యనైవేద్యములగు కట్టళ్ళ నేర్పాటుచేసెను. ఈకాలపు రెడ్లందరు కాశీవిశ్వేశ్వరభక్తులు. అనవేమారెడ్డికూడ శ్రీకాశీవిశ్వేశ్వరున కనేకభోగముల దత్తము చేసెను. ఈతడు శైవాచారతత్పరుడని విష్ణుద్వేషములేదు. శ్రీకూర్మమందును సింహాచల మందును కూడ భూదానాదికముల కావించెను. అంతమాత్రము బాహ్యాడంబరమేకాదు. నిత్యమును అరుణోదయ, తపనోదయ, సంగవ, మధ్యాహ్న, సాయంకాల, అర్ధరా త్రిలనెడి షట్కాలములందును శివపూజసేయు భక్తుడాతడు. అనవేముడుకూడ వీరాన్న వేమనృపతియని పేరొందిన రాజు. యుద్ధములం దీతని ధైర్యసాహసము లనన్యములు. అందుచేతనే ఈతడు "శూరికాసహాయుడని" వర్ణింపబడినాడు.

IV

కొమరగిరెడ్డి 1385—1407.

అనవేమారెడ్డి అనంతరము అనపోతారెడ్డి కుమారుడు కొమరగిరెడ్డి క్రీ॥ శ॥ 1385 సింహాసనమెక్కెను. ఈతని తల్లిపేరు మనుమాంబిక. కుమారగిరీశ్వరుని ప్రసాద మువలన జన్మించినవాడగుటచే కుమారగిరియని ఈతనికి నామకరణము చేయబడెను. ఈతనికి సింహాసనమెక్కినాటికే ఒకకుమారుడు, ఆతనికి తనతండ్రిపేరు 'వీరాన్నవోతు' అని పెట్టెను.

సుప్రసిద్ధులగు కొందరు చరిత్రకారులు ఈతడు సింహాసనమెక్కుటకు చాల శ్రమపడెనని తలచుచున్నారు. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు[1] "అనవేమారెడ్డి అనంతరము కొమరగిరెడ్డికి తనకోండవీటిపైతృకరాజ్యమంత సుకరముగ వశముకాలేదు. ధర్మరాజునకు కృష్ణుడేవిధమున రాజ్యమును సంపాదించి యిచ్చి యతనిని సింహాసన మున కూర్చుండబెట్టెనో అట్లే కాటయవేముడు కొమరగిరెడ్డిపాలిటి కృష్ణుడయి యత నికి రాజ్యము సంపాదించియిచ్చి యతనిని సింహాసనమున కూర్చుండబెట్టెను. క్రీ॥ శ॥ 1391 పూర్వము కొమరగిరెడ్డిశాసనములు కానరాకపోవుటకు ఈరాజకీయ క్షోభములే కారణమయియుండును. కొమరగిరెడ్డి పరిపాలనము సుస్థాపిత మొనరించుటకు కాటయవేముడు చాల దండయాత్రలు సాగించి పెక్కుయుద్ధము లొనరించినట్లు కన్న

1. ధాత్రిసంవత్సరాది సంచిక, పుట 286.

ట్లును." వ్రాసినారు. పైనవ్రాసినది యథార్థమైనట్లు తోచదు. కొమరగిరిసింహాసన
ప్రధిష్ఠించుటకు అడ్డంకులేదికుక్కనుండి వచ్చినదియును వారు తెలుపలేదు. కొమరగిరిశాస
నరాహిత్యమును పురస్కరించుకొనియు కాటయవేముని తొత్తరముశిశాసనము [2] లోని

"సింహాసనే నిధాయా సౌకుమారగిరి భూధరం
అతేజసా న్మహాతేజా శ్రీకృష్ణ ఇవధర్మజం"

కాటయవేముడు కుమారగిరిని సింహాసనమందుంచి శ్రీకృష్ణుడు ధర్మరాజునువలె ప్రకాశింప
జేసెను, అను వాక్యములవలనను, పైకుభిప్రాయమునకువచ్చిరని ఊహించుచున్నాము.
కాని అనుపఉతిశాసనము [3] బయలుపడకపూర్వమే దక్షిణహిందూదేశసంపుటములలోని
కొమరగిరిమంత్రులు దండనాయకుల శాసనముల [4] పరిశీలించినచో కొమరగిరి సుస్థిర
ముగా సింహాసనమందుండి పూర్వ దిగ్విజయయాత్ర సాగించుచుండెనని చెప్పవచ్చును.
అనుపఉతిశాసనము ఆంధ్రేతిహాస మండలి పత్రికలో ప్రకటింపబడినతరువాత సందేహ
మునకు తావేలేదు. రెడ్డిరాజ్యమునకు ఉత్తర, దక్షిణ, పడమటి దిక్కులరాజులు కుమా
రగిరితో కాతుకముతో అత్యంతమైత్రి నెరపుచుండిరని ఆశాసనమువలన తెలియుచున్నది.
ఇట్టివీరలలో నెవ్వరివద్దనుండియు భయమునకు సావకాశము లేనేలేదుకదా. పైత్రుకమగు
సింహాసనమును కొమరగిరి ఏవిధమైన చిక్కులేక సుకరముగనే అధిష్ఠించెననుట నిర్వి
వాదాంశము. కాటయవేముని తొత్తరమాడిశాసనములో "సింహసనే నిధాయా"ది
అంశములు మున్ముందు విమర్శింపబోవుచున్నాము.

హొలయవేముని కాలమునుండియు రెడ్డిరాజ్యము పూర్వసముద్రము తూర్పు
హద్దుగాను శ్రీశైలము దక్షిణసరిహద్దుగాను, ఉత్తరమున సింహాచలము సరిహద్దుగాను
విస్తరింపజేయు ఆశయము తీవ్రముగా నున్నటుల శాసనములలోని స్తుతిపూర్వకములగు
అవదానముల వర్ణనలబట్టి తెలియుచున్నది. ఈయాశము ననుసరించియే అనపోత, అన
వేమరెడ్లు తమరాజ్యమునువిస్తరింపచేసిరి. కుమారగిరిరెడ్డికి సింహాద్రిపర్యంతము రాజ్యము
వ్యాపింపజేయు భారము పైబడెను. "తస్మా త్సింహాద్రిపర్యంత ప్రాచ్యాఏవ మహేశ్వ
రాః జేతవ్యాః" అను నిశ్చయముమాతనికే కలిగెను.

కుమారగిరి రాజ్యమునకు రాగానే తనప్రియకుమారుని వీరాన్నపోతును యౌవ
రాజ్యాభిషిక్తుని చేసి [5] ఆతనికి కౌమారభుక్తికై సింహాద్రిపర్యంత దేశమును జయించి

---

2. Ep. Ind. IV—318.
3. J. A. H. R. S. XI—202—205.
4. S.I.I. V—nos. 155 (of A.D. 1385) Vol VI—no. 781 (of A.D. 1386).
5 "ఆధతస్మై కుమారాయ యౌవరాజ్యమభాసినే"—J.A.H.R.S. Vol. XI, 203
మండలివారి పత్రికలోనిపాఠము సరియైనదికాదు.

యివ్వగోరెను. అందునిమిత్తమై తన యప్ప దొడ్డాంబిక భర్తయును, సామ్రాజ్యనిర్వాహకుడును, చతుర్విధోపాయనీతిపరివీణుడును, మహాప్రభావుడును అగు కాటయవేమునిపిలచి, దిగ్విజయపర్యంతమునకు ఆజ్ఞ యిచ్చెను. కాటయవేముడు కొండవీటినుండి బయలుదేరి రాజమహేంద్రవరమునకు వచ్చి, నగరికోటలోని శ్రీ వేణుగోపాలస్వామికి తాను విజయియై వచ్చినయెడల గ్రామ మర్పణచేసెదనని మ్రొక్కుకొని, బహుళ సైన్యముల గూర్చుకొని తూర్పునాటిరాజులను జయించుటకు బయలుదేరెను. ఈ సంగతులు క్రీ. శ. 1885 లోనే జరిగియుండును. ఆ సంవత్సరము శ్రావణ బహుళ పాడ్యమినాటిదైన కాటయవేముని భూదానశాసన మొకటి పాలకొల్ని, క్షీరారామేశ్వరుని దేవాలయములో కలదు.[6] అందు కాటయవేముడు "జగనొబ్బగండ, కేళాదిరాయ, అనియమండలీకరగండ, జగదగోపాల, భుజబలభీమ, పాండ్యరాయగజసింహ, సంగ్రామధనంజయ, పల్లవత్రిణయన, పల్లవాదిత్య, జగరక్షణాది బిరుద మహోన్నతుడు" డని వర్ణింపబడినాడు.

ఈ దేవసందర్శనము రాజమహేంద్రవరము కాటయవేముడు వెళ్ళుచున్నపుడు త్రోవలో చేసినదయియున్నది. క్రీ. శ. 1386 సంవత్సరములో కార్తికమాసంలో తన యిష్టార్థసిద్ధియగుటచే సింహాద్రినరసింహస్వామికి 'నిత్యమున్ను ఒకదండ వనమాల' పెట్టుటకు చేసిన దానమైయున్నది.[7] ఇం దీతడు 'కొమరగిరిరెడ్డి ప్రధాని' అని చెప్పబడినాడు.

కాటయవేముని తూర్పునాటి దండయాత్ర.

ఈ తూర్పునాటి దండయాత్రనుగురించి విశేషాంశములనుగురించి తెల్పు శాసనములు దొరకలేదు. ఏయేదుర్గముల నాక్రమించినదియును మాత్రము కాటయవేముని "కుమారగిరిరాజీయ" వ్యాఖ్యావతారికలో చెప్పబడినది.

"ధాటీ ఘూటీ ఖురాగ్రక్షతిత గిరితటే యాత్ర మొల్లేటిదుర్గం।
దుర్భేదం వజ్రికూటం జితవతిరభసా, రామగిర్యాఖ్యదుర్గం।
విఖ్యాతం వీరఘూటం గలితమసృహృదాం ఫీకసన్నాహధాష్ట్యం।
దుర్గం కిమ్మ్నారుసంజ్ఞం దలితరిపుబలే దుర్గమం బెండపూండిమ్॥

ఇందు చెప్పబడిన దుర్గముల నిర్దేశము చేసినయెడల కాటయవేము డెవరిని జయించెనో యే దేశమును స్వాధీనపరచుకొనెనో తెలియును. పైనచెప్పబడినవానిలో వజ్రికూటము, కిమ్మ్నారు, బెండపూడి దుర్గములు పోల్నాటిలోనివి. అవి ఇప్పటి పెద్దాపురంతాలూకా

6. S.I.I Vol. V, No. 155.
7. S. I. I. VI, No. 781.

తుని డివిజనులలో కలవు. బెండపూడి చిరకాలమునుండి ప్రసిద్ధిచెందిన దుర్గమమగు దుర్గము. దీనిని స్వాధీనపరచుకొనుటకు కాకతీయరాజు లెంతశ్రమపడినదిని చెప్పు కథ యొకటి స్థానికచరిత్రలలో కలదు. తరువాత కాకతీయు లీదుర్గమును బలపరచి, పెద్ద సైన్యము నందుంచిరి.[8] మొల్లేటిదుర్గముకూడ పోలవరాటిలోనిదే. ఇప్పుడిది చోడవరం తాలూకాలోనున్నది. 'మాక్లేది' యను కొందరిపార మవపారము. ఈ మొల్లేటిదుర్గము చిరకాలము ప్రసిద్ధమైనది. క్రీస్తు 17 శతాబ్దమువాడగు వీనుగు వెదలట్ల్మణకవితుల్యా మహాత్మ్యములో పెద్దాపురసంస్థాన వర్ణనలోని యీ కింది పద్యములో మొల్లేటిదుర్గము పేర్కొనబడినది.

పీఠికాపురి, కొమ్మార్నారు, బిక్కవోలు।
తునియు గొత్తాము మొల్లేరు ఘనతనేలె।
వత్సవాయ తిమ్మభూపాల వరునిసుతుడు।
రాజమాతుండె రాయవరాజశౌరి॥

ఈపైదుర్గములన్నియును కొప్పలవారి రాజ్యములోనివి. ఆనాడు పిఠాపురము రాజధానిగా పంచధార్ణవరకునుగల ప్రదేశము—అనగా ఇప్పటి పెద్దాపురం తాలూకాలోని కొంతభాగము, తునిడివిజన్, నర్సీపట్నం తాలూకాలోని కొంతభాగము, ఎలమంచిలి తాలూకాలోని కొంతభాగము—కొప్పలరెడ్లు పరిపాలించుచుండిరి. వీరిరాజ్యము రాజమహేంద్రి రెడ్డిరాజ్యమునకు పరిహద్దు. క్రీ॥ శ॥ 1385లో ఈ కొప్పలరెడ్లరాజ్యాధిపతి పోలయనాయకుడు. ఈతనిని కాటయవేముడు జయించి, రాజ్యమును కొమరగిరిరాజ్యములో కలిపివేసెను. ఈ దండయాత్రతో కొప్పలరెడ్లు నిర్మూలమైనట్లు తోచెడిని.[9]

వీరఘోట్టమని పైశ్లోకములో పేర్కొనబడినది శాసనములలో వీరకూటమనియును, బీరకూటమనియును, బీరంగొట్టము, బీరగొట్టమనుపేర్లతో కనబడుచున్నది. ఇది కళింగదేశమందలి ముఖ్యమగు అంతర్భాగములలో నొకటి. ఈ వీరకూటమును భారద్వాజగోత్రులగు క్షత్రియులు చిరకాలమునుండి పాలించుచుండిరి. శాసనములబట్టి క్రీస్తు శకము 1350 మొదలు 1400 వరకును పురుషోత్తమరాజును, నరసింహారాజును, పురుషోత్తమరాజును పాలించిరి. ఈ రెండవ పురుషోత్తమరాజునకు సౌభాగ్యరాజు, నరసింహరాజును ఇద్దరుకుమారులు. వీరలలో సౌభాగ్యరాజు రాజ్యమును క్రీ॥ శ॥ 1400—1420 వరకు పాలించియుండెను. కాటయవేముడు బీరకూటముపై దాడి వెడలినప్పుడు పైనచెప్పినవారలలో రెండవపురుషోత్తముడు పాలించుచుండెను. కాటయవేముడు ఈతని దేశములో కొన్నిదుర్గములను జయించి స్వాధీనపరచుకొనియుండెను.

---

8. L.R. 19, page 84.
9. కొప్పలవంశమను వ్యాసమును ఈ సంచిక 145—162 పేజీలలో నున్నది. చూడుడు.

వీరకూటరాజ్యమంతయు కాటయవేమునకు లోబడినట్లు తోచదు. ఈవీరకూటపురాజులు స్వతంత్రులై క్రీ॥ శ॥ 1420 వరకును పరిపాలించుచున్నటుల శాసనాధారములు కలవు.10 ఈ వీరకూటపురాజులలో కొందరి శాసనములలో మానవ్యస కులజులనియును, విష్ణు వర్ధన బిరుదాంకితులనియునుకూడ కలదు. వీరకూటపుదాడితో విజయయాత్ర చాలించు కొని సింహాచలస్వామిని దర్శించి, కాటయవేముడు తిరిగి కొండవీడు క్రీ॥ శ॥ 1387లో చేరియుండును.

పైశ్లోకములో రామగిరియను దుర్గమొకటి కాటయవేముడు జయించినటుల చెప్పబడినది. ఇది యెక్కడిది? డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు తమ వెలు గోటివారి వంశావళిలోని ఉపోద్ఘాతములో ఈ రామగిరి తెలింగాణములోనిదనియును, కాటయవేముడు దీని నాక్రమించుకొనుటచే రెండవ సింగానాయనికిని ఆతనికిని వైర మేర్పడెనని వ్రాసినారు.11 ఆ వైరముసంగతి అటుంచి రామగిరి తెలింగాణములోనిదా యని పరిశీలింతము. రామగిరిదుర్గమిప్పుడేపేరుతో నున్నదియును స్థలనిర్దేశము వారు చేయలేదు. కాటయవేముడు తెలింగాణముపై దాడిచేసినటుల చూపు శాసనాద్యాధా రము లేమియును మాకు తెలిసినంతవరకు లేవు. పైన వర్ణింపబడిన దాడి "పార్శ్వనృపతుల"పైన యనియును, రాజమహేంద్ర సింహాద్రి మధ్యదేశముపైననియును అనుపతితి శాసనములో స్పష్టముగానున్నది. పైశ్లోకములోకాని, శాసనములలోకాని పేర్కొనబడిన దుర్గములు రాజ్యములు తూర్పునాటివేకాని తెలింగాణములోనివికావు. అట్టిసితిలో రామగిరిదుర్గమును తెలింగాణములోనికి కొంపోవుట ఉచితముగాదు. ఇది పశ్చిమతపు తూర్పుగోదావరిజిల్లాలోనే యుండవలెను. ఈ రామగిరిదుర్గ మింతవరకును పరికాశముగాక దాగియున్నది. దీనియునికి తెలసుకొనుట రెడ్డచరిత్రమునకుముఖ్యమై యున్నది. ఇది పశ్చిమతపు రామవరపుదుర్గమని చెప్పబడుచు తూర్పుగోదావరిజిల్లాలో చోడవరంతాలూకాలోనున్న కుగ్రామము. గవర్నమెంటువారి గ్రామపట్టికలలో ఇది కనపడదు. రాజమహేంద్రవరమునకు 20 మైళ్ళదూరములో నున్నది. ఇది యీనాడును దుర్గమము. దీని పూర్వచినపు ఘనతను చూపు చిహ్నములు శిథిలావస్థలో కలవు. ఇదివన దుర్గమును, గిరిదుర్గమునుకూడ. ఇదియే అనదీవచోడుని ముఖ్యపట్టణము. దీని నాశ్రయిం చియే ఆతడు రెడ్డను అనేకసార్లోడించి, క్రీ॥ శ॥ 1416 ఆపూర్వాంతమువరకును వారలకు పశ్చిమలో బలైమెయుండెను. ఈ దుర్గపశ్చిమంస లోకల్ రికార్డులలో కలదు.12 అనదేవ

---

10. S. I. I. Vol. VI. nos. 961; 988; 989; 999; 1101.

11. V.V. Madras University Publication. Introduction page 17 "Ramagiri one of the forts subjugated by Kataya Veema was included in Telingana"

12. L. R. 60 page 37. "అటుతరువాత సూర్యవంశోద్భవుడైన.....మహారాజు రామవరపు దుర్గమందు పట్టంకట్టుకొని మూడ్నాయి సంవత్సరములు రాజరికం చేసినాడు. తర్వాత ఈయనతమ్ముడు అన్నదేవ భూపాలుడు రామవరపట్టం పట్టాభిషిక్తుడై భీమవోలుసీమ గోదావరీతీరంమొదలుకొని తూర్పుకోన పరియంత రాజరికం చేసినాడు, తరువాత వేంగినిదేశం రెడ్డవారి స్వాధీనం అయినది.

Dr. BRAOU Acc No. 12173
LIBRARY Class No. 954.82 RED

చోడుడు సింహాసనమెక్కినపుడు వేయించిన శిలాశాసనమొకటి రాజమహేంద్రివర
ములో నుండెను. దానినకలు మొకంజే సర్వేయర్లు లోకల్ రికార్డులలో భద్రిపరచి
యున్నారు. దానిలోకూడ రామవరపుదుర్గము అనవేమచోడుని దుర్గమని స్పష్టముగా
గలదు. 13కాటయవేముడు పైనవ్రాసిన శ్లోకములో ఈ రామగిరిదుర్గమునే భేదించిన
టుల వ్రాసినాడు. అన్యముకాదు. తాత్కాలికముగా కాటయవేముడు గెలచినను
అన్నవేచోడుడు లొంగలేదు. తరువాత 30 సంవత్సరములు కాటయవేమారెడ్డి అల్లాడ
రెడ్డి,వీరభద్రారెడ్డిలకు వీనినిజయించి సంహరించుటకుపట్టినది.14 ఈదుర్గము తెలింగాణము
లోనిదికాదు. వెలమరాజులకు దీనితో సంబంధములేదు.

కొమరగిరిరెడ్డి పరిపాలనము.

రాజమహేంద్రివర సింహాచల మధ్యప్రదేశము కాటయవేముడు, అల్లాడరెడ్డి
సహాయముతో జయించి కొమరగిరికి సమర్పించెను. ఈ పూర్వరాజ్యమునకు రాజమ
హేంద్రివరము రాజధాని. కొమరగిరి దీనిని తన ప్రియపుత్రుడు అనపోతారెడ్డికి యువ
రాజ్యము పట్టముకట్టెను. కాటయవేముడు కొండవీటినుండి మహామంత్రిగా రాజ్యతం
త్రిము నడపుచుండెను. అపపోతునకు రాజమహేంద్ర రాజ్యపాలనములో మంత్రి
సేనాని - అల్లాడరెడ్డి. అనుపఱతి శాసనములో గజపతి మత్తద్విపముల కొమరగిరికి అర్ప
ణ చేసినట్లు చెప్పబడినది. ఇది అతిశయోక్తి యనియే భావించవలసియున్నది. పైవిజ
యముతో కొమరగిరిరెడ్డికి పరరాజ్య ఆక్రమణయందలి అపేక్ష వీడిపోయెను. ఆతనికి
తన చుట్టునున్న రాజు లందరితోను మైత్రియేయుండెను. ఒకరిరాజ్యముపై నొకరికి ఆశ
లేదు. చతుర్విధోపాయసంపన్ను డగు ఆతనిరాజ్యముపై ఇతరులకు కన్నెత్తిచూడ వీలు
లేదు. కాని డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు, తాము వ్రికటించిన వెలుగోటి
వంశావళ్యుపోద్ఘాతములో15 తెలింగాణములోని భాగమైన రామగిరిదుర్గమును కాటయ
వేముడు సాధించుటచే రెండవ సింగానాయనివారి యాగ్రహమునకు గురియైనదనియును
అందుచే సింగానాయని కొడుకులు దాచానాయుడు, మాదానాయుడు, కొమరగిరిరెడ్డి
నవమానవరచి రనియును, విశ్వేశ్వరకవి చమత్కారచంద్రికలోని ఒక శ్లోకములో
సింగానాయనికిని గౌతమీపరిసర తూర్పురాజులకును యుద్ధము జరిగినట్లు తెలుపుచున్న
దనియును, ఈ తూర్పురాజులు, కొమరగిరిరెడ్డియును తద్భృత్యగణపనియును సింహాచల
ములోని సింగానాయని శాసనమునుబట్టి వెలమరాజు లీరెడ్డిరాజ్యముపై క్రీ.1387 ఆ
ప్రాంతమున దాడిచెడలిరనియును, గజపతి కుమారగిరులు సంధి గావించుకొని రనియును

---

13. L. R. II—210. "సకలదేవాది బిరుద అన్నెడేవ భూపాలుండు కాంవరపు పట్టణమందు పట్టాభిషిక్తు డగుచున్నా.....ఇచ్చి శిలాశాసనము"

14. ఈ విషయము రాజమహేంద్రి రెడ్డిరాజ్య చరిత్రములందు విపులముగా వ్రాయబడినది.

15. V. V. pages 17—18.

Acc No 12173

వ్రాసియున్నారు. ఇదివరలో మేము రామగిరిదుర్గము తెలింగాణములోని భాగముకాద నియును, అనవేమచోడుని రాజధానీ దుర్గమునియును బుజువుచేసియున్నాము. అందుచే డాక్టరు వెంకటరమణయ్యగారు ప్రతిపాదించిన యుద్ధకారణము మృగ్యమగుచున్నది. క్రీ॥ శ॥ 1387 సంవత్సరపు సింహాచలశాసనమునుబట్టిమాత్రమే కుమారగిరిపైనను గజపతిపైనను సింగానాయడు దండెత్తినట్లూహించ వీలులేదు. ఆశాసనములో దండ యాత్ర ప్రస్తక్తిలేదు. అది స్వామిని దర్శించి వేయించిన సామాన్య దానశాసనమని చూపట్టుచున్నది. ఇక మిగిలినది విశ్వేశ్వరకవి చమత్కారచంద్రికలోని శ్లోకము అది యిది:

నిషిద్ధసంభవోయథా:—

సామోల్లాసిని పారసీక నృపతౌ సంధౌను సంధాయకే।
కన్యారత్న సమర్పణాత్ గజపతౌ సంబంధ గంధస్పృసి।
రైచెలాన్యయు శాజ్ఞిణం నరపతిం దర్షుంరణే సాహసం।
సంభావ్యం సహిగౌతమీ పరిసరభూదర్శి భూమాభృద్గణే॥
ఏవం విధనాయక సంరంభ సహన సాదరాత్ భూదర్శితిర్యేషు(న)
సంభావ్యమితి నిషేధా న్నిషిద్ధసంభవః॥ 16

విశ్వేశ్వరకవి రెండవ సింగానాయని ఆస్థానకవి. ఆతని నాయకునిగా చమత్కార చం ద్రికయను అలంకారగ్రంథము రచించెను. నిషిద్ధసంభవమను అలంకారమున కుదాహ రణమీ శ్లోకము. పైశ్లోకము తాత్పర్యమేమన

చతుర్విధోపాయములలోని సామోపాయము నాశ్రయించి సంధినికోరు పార సీకరాజుగాని, కన్యారత్నమునిచ్చుటచే సంబంధగంధము తగిలిన గజపతిగాని, రేచెర్ల గోత్రిమం దుద్భవించిన రణసాహసుడైన సింగానాయని శాజ్ఞిణని చూచుటకు సంభా వ్యము తగినది; కాని గౌతమీవరినరముల నున్న చిన్నభూత్రియరాజులకు, చూచుట సంభావ్యమా? చూచుట సంభావ్యము కాదు.

డా॥ వెంకటరమణయ్యగారు దీనినిబట్టి గజపతితో యుద్ధముజరిగెననియును, అం దాతడు ఓడెననియును, పిల్లనిచ్చి తాజీచేసుకొనెననియును తలచుచున్నారు. ఈ యూ హలకును బలవరచు చారిత్రికాధారములు ఏమియును లేవు. పైశ్లోకములోని విష

16. Velugotivari Vamsavali. Intruoduction page 17, 18.
ఇది నావద్దనున్న చమత్కారచంద్రిక తాటాకుప్రతిలోని పాఠము. దీనికిని వెంకటరమణయ్యగా రిచ్చిన శ్లోకమునకును స్వల్పపాఠభేదములు కలవు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

యదార్థములైనచో బహ్మనీ సుల్తానుతో సింగానాయుడు యుద్ధముచేసి గెల్చెనని యును, వారు సంధికోరుకొన్నట్లును, చారిత్రికాంశముగా చెప్పవలెను. కాని వెంకట రమణయ్యగారు అంతదూరముపోలేదు. పైశ్లోకమును దాని లక్షణమును కలపి చదివిన ట్లయిన గోదావరీ పరిసరమందలి చిన్నతిత్రియరాజులు లక్ష్యముగా గ్రహింపబడగా డా॥ రమణయ్యగారు వారలలో కొమరగిరిరెడ్డినికూడ గ్రహించుట న్యాయముకాదు. గౌతమీ పరిసరమందు రాజ్యముచేయుచున్న చిన్నతిత్రియరాజ్యములు అనాడు రెండే కలవు. ఒకటి ఉండ్రాజులది; రెండవది అనదేవచోడునిది. వీరు కుమారగిరి బ్రతికియుండగా రెడ్లకు లోబడలేదు. తూర్పుకనుమలు మొదలుకొని సముద్రమువరకును గల గోదావరిలోయ కుమారగిరికి లోబడియుండెననుదానికి ఆధారములేదు. పోలవరము తత్పరిసర మన్యప్రాంతములు భీమవోలుసీమ, వీసరినాడు, కాసరినాడు, మన్నెము, అనదేవుని పాలనలో నుండెను. ఉండ్రాజుల స్వాధీనములో పశ్చిమపడమటి గోదావరిజిల్లాలోని కొన్నిభాగములు స్వతంత్రములుగా నుండెను. ఈ తూర్పు త్రిత్రియులతో కుమారగిరిని కలపుటకు అవకాశములేదు. వారు ఆతని సామంతులు కారు. ఏవిధముగా చూచినను సింగానాయుడు కుమారగిరితో క్రీ॥ 1387 ఆ ప్రాంతమున యుద్ధముచేసెననుటకుగాని ఓడిపోయి సంధి గావించుకొనెననుటకుగాని పైశ్లోకము ఆధారముకాదు. అనపర్తిశాసనములో కుమారగిరి తనతో దక్షిణ, ఉత్తర, పశ్చిమ దేశపురాజులు అతికాతుకముతో మిత్రులయినట్లు వ్రాయించుకొనగా చరిత్ర కాంశములన్నియు దానికి బలమగుచుండగా పైశ్లోకములోని మారుమూల అలంకారమునకు లక్ష్యముగానిచ్చిన సందేహాస్పదములగు అత్యుక్తులకు విశేష గౌరవమిచ్చి, కుమారగిరిరెడ్డి పౌరుషమునకు కళంకమారోపించుట న్యాయముకాదు. కుమారగిరికిని వెలమలకును విరోధమున్నట్లుగాని, యుద్ధములు జరిగినట్లుగాని చెప్పుటకు సరియైన ఆధారములు ఇంతవరకును లేవు.

కుమారగిరి-గజపతులు.

కుమారగిరికాలమున కళింగదేశమును నాలుగవ గాంగ నృశింహదేవుడు పరిపాలించుచుండెను. ఈతనినాటికి గాంగరాజ్యము క్షీణదశలోనుండెను. గాంగరాజ్యమందలి దక్షిణభాగములు రెడ్లాక్రమించుకొనదొడగిరి. క్రీ॥ శ॥ 1399 సంవత్సరములో గజపతి—నాలుగవ నృశింహదేవు—రాజమహేంద్రిరాజ్యముపై విశేషసైన్యముతో దాడిచేసెను. కుమారగిరిరెడ్డి కుమారుడు వీరాన్నపోతు గజపతిని "విహారణగిరి"ముందు ఎదుర్కొని గొప్పయుద్ధములో ఓడించెను. ఈయుద్ధమునందు వీరాన్నపోతునకు గొగ్గ

యనాయకనికుమారుడు దేవనాయకుడు చాల శౌర్యముతో పోరాడినట్లు తోచెడిని.[17] ఈ విహరణగిరి ఎక్కడిదో తెలియదు. బహుశః యిప్పటి పెద్దాపురం, తుని డివిజన్లలోనిదై యుండవచ్చును. ఆటకొండ అనుదానికో తిరుగుడుమెట్ట అనుదానికో "విహరణగిరి" సంస్కృతీకరణము. ఈ యుద్ధానంతరము దేవనాయకుడును వీరాన్నపోతరెడ్డియును సర్వవరభావ నారాయణస్వామిని దర్శించి దానశాసనముల వేయించిరి.[18] ఈయుద్ధములో గజపతి ఓడిపోవుటచే కాటయవేమ, అల్లాడవేమ, వీరభద్రారెడ్డులక్రమముగ చిలకనముద్రిమువరకును ఆక్రమించుకొని రాజమహేంద్రి రెడ్డిరాజ్యమును విస్తరించిరి. కపిలేశ్వర గజపతి రాజ్యమునకు వచ్చువరకును వీరిధాటికి అడ్డంకిలేకుండెను.

కొమరగిరి—విజయనగరరాజులు.

విజయనగరరాజ్యమందు కొమరగిరి నమకాలీనుడు రెండవ హరిహరరాయలు. వీరిరాజ్యము రెడ్డిరాజ్యమునకు దక్షిణ, పశ్చిమములలో వ్యాపించియుండెను. నెల్లూరు జిల్లాలోని ఉదయగిరిదుర్గము వీరిరాజ్యములోనిదయియుండెను.[19] విజయనగరరాజులు క్రమముగా ఉత్తరపుదిశ రెడ్డిరాజ్యముపై ఒత్తిడికలుగజేయుచుండిరనుటకు సందేహములేదు. అనవేముని రాజ్యాంతకాలమందును, కొమరగిరిరాజ్య ప్రారంభకాలమందును, (క్రీ॥ 1385—1390 మధ్యకాలమందు) విజయనగరాధీశులు రెడ్డిరాజ్యముపై దండెత్తివచ్చినటుల వారల శాసనములబట్టి ఊహింపగలను.[20] ప్రౌఢ దేవరాయలు అద్దంకి రాష్ట్రములోని పరచూరుగ్రామమును బ్రాహ్మణునికి దానమిచ్చెను. మోటుపల్లి పట్టణములో సుంకముల విధించు శాసనమొకటి దేవరాయలది కలదు. త్రిపురాంతకమందు కూడ వీరలశాసనము లీనాటివి కలవు. వీనినాధారముగా చరిత్రకారులు త్రిపురాంతకమును అద్దంకియుకూడ కొమరగిరిరాజ్య ప్రారంభకాలములోనే పోయెనని తలచుచున్నారు. కాని అనుపలబ్ధిశాసనమ్ములోను, యితరశాసనములలోనుకూడ శ్రీశైల త్రిపురాంతకములు కుమారగిరిరాజ్యములోనివిగా చెప్పబడుటచేతను, కాటయవేముడు విజయనగరాధీశులతో సంబంధగంధము కలిగినట్లు శాసనములబట్టి తెలియుచుండుటచేతను దాక్షిణాత్యులైన నృపతులు తనతో అత్యంత మైత్రితో మెలగుచుండిరను కొమరగిరి వాక్యములవల్లను, త్రిపురాంతకమువరకునుగల దేశము రెడ్డిరాజ్యములోనుండి నష్టపో

---

17. S. I. I. Vol. VI—no. 1.
18. L. R. II—page 258.
19. L. R. 46—277. శక. 1265 (స్వభానుసంవత్సరములో ఉదయగిరిదుర్గము రూపణ్ణ ఒడయరు స్వాధీనమందుండెను).
20. Nellore Incriptions Vol. I; page 1, A.R. 270/1905; L.R. 42 p. 422-423

లేదని ఊహించుట కవకాశము కలదు. ఈ విషయమునుగూర్చి తగిన ఆధారములు లేవు. ఇంకను విమర్శింపతగియున్నది.

కొమరగిరి — కుమార అన్నపోతు.

కొమరగిరికి ఏకైకపుత్రుడు - అనపోతారెడ్డి. తాతవలెను మహాపరాక్రమవంతుడని చెప్పబడినాడు. తండ్రి కీతనియందు విశేషప్రేమయని వేరే చెప్పవలెనా? తాను రాజ్యాభిషిక్తుడు కాగానే ద్రాక్షారామభీమేశ్వరుని కుమారునితో దర్శించి, ఆతనితొడపై నిడుకొని తులాపురుష దానము చేసెను. క్రీ.శ. 1390 కి ఆతనికి యౌవరాజ్య పట్టాభిషేకము చేసి, దిగ్విజయాకాంక్షితమైన సింహాద్రిపర్యంత రాజమహేంద్రి రాజ్యము ఆతనికి ఇచ్చెను. ఆ సందర్భములోనే రాజమహేంద్రివరపు కోటలోని గోపినాథదేవరకు అనుపఅతిగ్రామమును అనపోతారెడ్డి, కాటయవేముల ప్రీత్యర్థము దానమిచ్చెను. ఈ అనపోతు క్రీ.శ. 1399 లో గజపతిని ఓడించిన ట్లిదివరలోనే వ్రాసియున్నాము. తరువాత నీతడెప్పుడో అకాలమరణము చెందెను. ఇది బహుశః క్రీ.శ. 1405, 1406 ఆప్రాంత ల జరిగియుండెను. ఈ దెబ్బ తిన్నతర్వాత కుమారగిరి తేలలేదు. క్రమముగా క్షీణించి శ. 1407 ఆప్రాంతమున చనిపోయెను.

కొమరగిరి - కాటయవేముడు.

కొమరగిరికిని కాటయవేమునకును గల సంబంధము ఈ రెడ్లచరిత్రములో ఒక అపూర్వసన్నివేశము. శాసనములను, కుమారగిరిరాజీయములోని శ్లోకములను సమన్వయము చేసుకొని, ఆలోచించినకొలదిని వీరల బంధుమైత్రి ఆశ్చర్యమై తోచుచుండును. కాటయవేముడు కొమరగిరిని పెంచి పెద్దవానిని చేయుటచే పితృతుల్యుడు; విద్యాబుద్ధులు, పాండిత్యము నెరిగిందుటలో గురుకల్పుడు; స్వామిహితైకపరుడగు మహామంత్రి; చతుర్విధోపాయనయజ్ఞుడగు మహాసేనాని; రాజ్యపాలనాదక్షుడగు అమాత్యుడు; సమస్తశాస్త్ర సంపన్నుడగు వ్యాఖ్యాత. వీనిని సర్వథా దృష్టియందుంచుకొని కొమరగిరి కాటయవేమునియెడల గౌరవానురాగములతో నుండెను. అనప రిశాసనములోని "చతుర్విధోపాయ నయపరీణం, సామ్రాజ్యనిర్వాహ మహాపరిభావం। స్వస్తుః పతిం కాటయవేమ భూపం రాగాదవాదీదతి గౌరవేణ" అన్న వాక్యము సార్థకము. కాటయవేమునకు కొమరగిరియందు ఎంత వాత్సల్యము! ఎంత స్వామిభక్తి! కొమరగిరి ఆచంద్రార్కస్థాయిగా ఆంధ్రావని నిలిచియుండుటకు యెన్ని దానములు చేసినాడు! ఎన్ని కొమరగిరిపురములు వెలయింపచేసినాడు!

కొమరగిరి కాటయవేమునకు, ఆతడు తనకుచేసిన సేవకుగాను, ఆతని పరాక్రమమునకు రాజమహేంద్రినగరీముఖమైన రాజ్యమును ఇచ్చివేసెను. దీనికి చరిత్రకారులితనిని పరిపరివిధముల నిందించిరి. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు, "కుమారగిరిరెడ్డి యెన్ని వసంతోత్సవములు గావించి యెంతకీర్తి గడించినను, విద్వాంసుడై విద్వాంసుల బూజించి, విద్వాంసులచే స్తుతు లెన్నిగాంచినను, తడ్రికాతలు పోయినమార్గమున పోక రాజ్యమును విభాగించి, మేనమఱదికి రాజమహేంద్రిపుర రాజ్యము నొసంగుట సర్వానర్థములకు మూల మయ్యెను. గావున నా కార్య మవివేకకార్య మసిపించుకొనక మానదు."[21] అని సామ్రాజ్యవిభాగమును గర్హించియున్నారు. కాని కొమరగిరి చేసిన దానిలో గర్హింపదగినది లేదు. ఏలనన, కాటయవేముడు స్వపరాక్రమమువలన సంపాదించిన ఆతని దేశము ఆతని కిచ్చుటలో విశేషమేమి? పైత్రికమగున దెద్దియును కాటయవేమునికివ్వలేదు. రాజ్యవిభాగమువలన రాజ్యాంగబలహీనత కాలేదు. కాటయవేముడు చివరవరకును కొమరగిరిని తన స్వామిగానే ఒప్పుకొనియున్నాడు. రాజమహేంద్రిరాజ్యము స్వతంత్రిరాజ్యము కాలేదు. కొండవీటిరాజ్యమువకు లోబడియేయుండెను. కుమారగిరి కుమారుడును, కాటయవేముని కుమారుడును బ్రతికియున్న యెడల ఈ రెండురాజ్యములకు వైర మేర్పడుటకు అవకాశమే లేకపోయియుండును. వారిరువురు చిరజీవులైయుందురని ఆశించియే వారీపనిచేసిరి. దైవము మరొకవిధముగ తలచునని వారనుకొనలేదు. ఈ విభాగమునకు కారణము కొమరగిరికి కాటయవేమునియందు గల ప్రేమయే కారణముగాని అన్య మేమియునుకాదు.

ఇదివరలో చరిత్రకారులలో చాలమంది కొమరగిరి జీవిత కాలములో కొడుకు అనపోతారెడ్డి చనిపోవుటచే పెదకోమటివేమారెడ్డి సింహాసనమునకు సన్నిహిత వారసుడయి రాజ్యమాతనికి పోవుట కాటయవేమునకు సహింపరానిదయ్యెననియును, కాటయవేముడు తానే సింహాసనము ఆక్రమించుకొనుటకు ఆశించెననియును, దానికి పెదకోమటివేముడు తగాయిదా చేసెననియును, అందుచే తునితగవుగ కొమరగిరిరాజ్యమును రెండుముక్కలుగ చేసెననియును వ్రాసియున్నారు.[22] ఈ యూహ కుమార అనపోతారెడ్డి చనిపోయినతరువాత రాజమహేంద్రివర రాజ్యదానము జరిగినదని తలచుట. ఇదిఅసంగతము. కుమార అనపోతారెడ్డి క్రీ॥శ॥ 1399 వరకును బ్రతికి

---

21. ఆంధ్రుల చరిత్రము, Vol. III — 193-194.

22. Trirevani Vol. VI—279—280 Velugotivari Vamsavali Introduction page 19.

యుండెనని, సర్పవరపు భావనారాయణస్వామి ఆలయముపైనున్న ఆతనిశాసనమునబట్టి యిదివరలోనే నిర్ణయించియుంటిమి. "కుమారగిరి భూనాథోయస్మై విక్రమతోషితః" అను రాజ్యదానశ్లోకము శా॥శా॥ 1315 క్రీ॥శ॥ 1315 నాటి కాటయవేముని గోపవరశాసనములోనేయున్నది. ఈశాసనము ప్రవర్తింపబడిన 4 సంవత్సరములు కుమార అనపోతారెడ్డి బ్రతికెనని చెప్పుటకు ఏమియు ఆక్షేపణలేదు. అట్టిస్థితిలో ఆతడు చనిపోయిన తర్వాత రాజ్యవిభాగము జరిగెననుట సరికాదు. హేతువుకూడ విసర్జనీయమే.[23]

కొమరగిరి మరణము.

కొమరగిరిరెడ్డి క్రీ॥శ॥ 1400 మరణించెనని శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారును[24] క్రీ॥శ॥ 1403 వరకును పరిపాలించినటుల డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారును వ్రాసియున్నారు.[25] బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "కొమరగిరి 1400, 1404 వరకు రాజ్యమేలెను" అని వ్రాసియున్నారు[26] వీరియుద్దేశపరికారము "అతడు (కొమరగిరి) అటుతర్వాతకూడ నాల్గయిదేండ్లు జీవించినట్లున్నాడు"అని రాజ్యచ్యుతిని సూచించియున్నారు. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారుకూడ "కొమరగిరిపాలనము క్రీ॥ 1400 లో ముగియుచున్నది. కాని యితడు క్రీ॥ శ॥ 1402 వరకయినను జీవించియున్నటులు శాసన ప్రమాణము కలదని వ్రాసియున్నారు.[27] మేమీ యభిప్రాయములతో నేకీభవించము. కొమరగిరి క్రీ॥ శ॥ 1399లో జీవించియున్నటుల సర్పవరములోని గొగ్గయదేవనాయకుని శాసనమువలనను, క్రీ॥ శ॥ 1402లో జీవించియున్నటుల తాళ్లూరి సాతానిమఠములోని భండారుశెట్టిప్రభువు శాసనమునుబట్టి తెలియుచున్నది. తాళ్లూరిశాసనములోని "స్వస్తి శ్రీశకవరుషంబులు 1324 అగునేఁటి చిత్రభాను సంవత్సర పుష్య బ॥ నాడు మకరసంక్రమణ పుణ్యకాలమందును కాటమరెడ్డి వేమారెడ్డిగారి ఆనతిని కొమరగిరి రెడ్డింగారికిని వారిదేవులకును శాశ్వతమైన కీర్తి సుకృతములు కలుగునట్లుగా..."స్వస్వామినః తద్వనితా జనస్య యశో, ధనశాశ్వత ధర్మహేతోఃll అను వాక్యములనుబట్టి కొమరగిరిరెడ్డి జీవించియున్నట్లు గ్రహించవచ్చును. కొమరగిరిరెడ్డిభార్యల ప్రశంసయున్నదికాని అనపోతారెడ్డిమాటలేదు. బహుశః అనపోతారెడ్డి అప్పటికి చనిపోయియుండవచ్చును. ఇట్టి

---

23. J. A. H. R. S. Vol. XI page 212.
24. ఆంధ్రులచరిత్రము—III—193.
25. వెలుగోటివారి వంశావళి—ఉపోద్ఘాతము—పుట 19.
26. శృంగారశ్రీనాథము—పుట—61.
27. ధాతృ—సంవత్సరాది పంచిక—పుట—285.

వాక్యములే సర్పవరములోగాక 1327 నాటి మరియొక శాసనమందున్నవి. వానిను దాహరింతును. "శకవరుషంబులు 1327 అగు నేంటి పాధివ సంవత్సర నిజఆషాఢ శుద్ధ ౧ బుధవారం కాటమరెడ్డి వేమారెడ్డింగారు తనస్వామి కొమరగిరిరెడ్డింగారికిన్నీ అమ్మాంగార్ల కున్నూ పుణ్యమవునట్లుగా" వసంతరాయమంటపము కట్టించెను.28 ఇదలి "కీర్తిసుకృతమవునట్లుగా" పుణ్యమవునట్లుగా అనుమాటలు జీవించిన వారినిగురించి చెప్పనవియే అయివున్నవి. మధురపూడి శాసనములో29 కాటయవేముడు "తనస్వామి కొమరగిరి రెడ్డిగారికి అక్షయసుకృతమౌనట్లుగా దానముచేసినది శక 1327 సం. క్రీ॥శ॥ 1405లోని శాసనమునుబట్టికూడ కొమరగిరి అప్పటికి జీవించి రాజ్యముచేయుచుండెనని ఊహించవచ్చును. కొందరు "అక్షయసుకృతమనుమాటలు మరణించినవారినిగూర్చి వ్రాయుదురని అభిప్రాయపడుచున్నారు. అది సరికాదు. అనేకశాసనములలో ఈ పదము బ్రతికియున్న వారలగూర్చి వ్రాయబడినది. చూడుడు. సర్పవరములోని శాసనములో30 కడియం మాచినేని.....తనకు స్వామియయిన కాటమరెడ్డి వేమారెడ్డిగారి కొమారుడు కొమరగిరిరెడ్డిగారికిని, వారిదేవులకున్నూ అక్షయసుకృతమౌనట్లుగా.....శక 1336లో శిలామండపము కట్టించెను. ఆనాటికి కాటయవేముని కుమారుడు బ్రతికియున్నట్లు ఇతర శాసనాధారము కలదు. శా॥శ॥ 1328, క్రీ॥శ॥ 1406 లోని మరియొకశాసనములో31 కాటమరెడ్డి వేమారెడ్డిగారికిన్నీ, వారిదేవులకున్నూ, కాటమరెడ్డి వేమారెడ్డిగారికుమార్డు కొమరగిరిరెడ్డిగారికిన్నీ వారిదేవులకున్నూ అక్షయసుకృత మౌనట్లుగా దాక్షారామ భీమేశ్వరస్వామికి తిరుచుట్టుమాలె కట్టించినట్లు గలదు. ఆనాటికి కాటయవేముడును ఆతని కుమారుడు కొమరగిరియును బ్రతికియున్నారనుట నిర్వివాదము. కావున కొమరగిరి క్రీ॥శ॥ 1405 తరువాత నెప్పుడో చనిపోయియుండునని యూహించుట సమంజసము.

కొమరగిరి శీలము.

ఈతడు భోగైకపరాయణుడనియును, వారాంగనాచింతితబుద్ధియనియును, అసమర్థుడనియును, వీరుడు కాడనియును, ఈతనిమూలమున రెడ్డిరాజ్యమునకు వినాశకాలము దాపురించెననియును, చరిత్రకారులు బహుగా ఈతనిని గర్హించివ్రాసినారు.32

---

28. L. R. II—258.
29. L. R. 19—111.
30. L. R. II—125. శృంగారశ్రీనాథము_అనుబంధము_పుట_8.
31. E. P. Ind. IV—page 390.
32. Triveni, Vol. VI—page 299. Anavema ... was succeeded by his incompetent nephew Kumaragiri who was more at home in the company of

ఈ యూహలు సరియైనవి కావు. కొమరగిరివేయించిన శాసనములు నిన్నమొన్నటిదాక దొరకలేదు; అవియైనను కొద్ది. ఈతనినిగూర్చి కాటయవేమునిని కుమారగిరిరాజీయము లోని పరిశిష్టశ్లోకములవలనను, శ్రీనాథుని హరవిలాసములోని కొమారగిరి వసంతోత్సవ ముల వర్ణనవల్లను పండితుల కెక్కువగా తెలియును. అవచి తిప్పయ సుగంధభాండా గార అధ్యక్షతను పరిశంసించువట్ల వసంతోత్సవముల వర్ణించెను. దానినిబట్టి కుమారగిరి భోగైకపరాయణు డనుట యుక్తము కాదు. కాటయవేమునిని మాళవికాగ్నిమిత్ర వ్యాఖ్యలోని

"భాగ్యంనామ సమగ్రమీదృశ మతిస్నేహైకపాత్రం యుతో
వీరం కాటయవేమ ముద్ధత రిపుధ్వంసే నియుజ్యస్వయమ్
నిత్యం నందతి నర్తనైరభినవైః కాంతైర్వసంతోత్సవైః
సంతానాభ్యుదయైః కుమారగిరిభూపాలో నృపాలోత్తమః—

అను శ్లోకము స్వోత్కర్షరూపమగు కాటయవేమునిని వీరత్వమును, రాజ్యపాలనదక్షత్వమును, కొమరగిరిభాగ్యమును, వైభవమును, సప్తసంతానశాలిత్వమును మాత్రమే సూచించును. అంతేనేకాని కొమరగిరి నిత్యము వారాంగనానాట్యములతో ఆనందించు వాడని, మిగతా యేపనీ చూడలేదను చారిత్రికాంశమం దిమిడియున్నటుల గ్రహించుట న్యాయముకాదని మా యభిప్రాయము. ఇట్టివానిని అనుసరించి కొమర గిరియెడల పూర్వచరిత్రకారులు దుర్భిమ చెందినారు. కొమరగిరిపాలనకాలము ఆంధ్ర దేశచరిత్రములో గొప్పఘట్టము. కొమరగిరి విద్యానగరరాజులతోను, బహ్మనీసుల్తాను లతోడను, వెలమరాజులతోడను చెలిమి పాటించియుండెను. వారీతనిపై ఎత్తిరాలేదు. కొమరగిరి వారలపై పోలేదు. దేశము నిరుపద్రవ ముగుటచే లలితకళలు విస్తరించెను. వసంతోత్సవములు, కవిపండిత పరీషత్తులకును, సంభావనకును సమయ మయ్యెను. కొమర గిరి ఆంధ్రప్రజల ప్రేమకు పాత్రుడయ్యెను. ఆతని నాట్యశాస్త్రపాండిత్యము, అభినయ విద్యకు పోత్సాహక మయ్యెను. "జయతి మహిమా" ఇత్యాదిశ్లోకము కొమరగిరి వేశ్యాలంపటు డగుటను తెల్పునది యనువారల యభిప్రాయము మాకు సమ్మతము గాదు. కొమరగిరివీరుడు. అనపర్తిశాసనములో ఆతడు ప్రతాపాభరణుడని చెప్పబడి

---

scholars and dancers than among his solidiers. The task of defending the kingdom fell upon his brother-in-law and minister, Katayavema."

శృంగారశిరోధము, పుట 86. ఆంధ్రులచరిత్రము, పుట—194

Vizianagara—Origin of the City and Empire — page, 125. "The decline of the Reddi kingdom began with the accession of Kumaragiri."

నాడు, కాటయవేముని కొమరగిరి పురశాసనములో[33] ఆతని ప్రతాప మిట్లు వర్ణింపబడినది.

యస్యాస్తాం విజయే సమస్తవిదితౌ శ్రీశైల సింహాచలౌ।
స్తంభే పశ్చిమపూర్వ దిగ్విభజన వ్యాఖ్యాన వైజ్ఞానికౌ॥
త్వంగత్కౌశ్యక తురంగ నిష్ఠుర ఖుర శ్రేణీ కృపాణ।
హేతుస్ఫూర్జచ్చంద్రకరాజి రాజిత లిపిస్తోమాంకితాదిత్యకౌ॥

గృహరాజసౌధము.

కొమరగిరి అనేకములగు లీలాగృహములు నిర్మించెను. తాను నివసించుటకై గృహరాజసౌధమనెడి మహోన్నతమైన ప్రాసాదము నిర్మించెను. దీనిప్రతిభ ఆనాడు దేశదేశములు వ్యాపించెను. కొండవీటికైఫీయతులో "ఈనోనేటికి పశ్చిమం హద్దు ఆనుకుని గృహరాజు మేడదిబ్బ" అనిన్నీ "రెడ్లవారు పరిభుత్వంచేసే కాలమందు కోమటి వేమారెడ్డిగారు ... ... వంటిస్తంభంమేడ కట్టించి, తమకు యిష్టమైన ఆదిలక్ష్మి, కామేశ్వరి అమ్మవారికి సింహాసనస్థానముగా నేర్పరచి"...అనిన్నీ ఉన్నది. గృహరాజసౌధము పెదకోమటివేమారెడ్డిచే నిర్మించబడినట్లున్నది. అప్పటికున్న ఆధారములమూలము[34] శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రులవారు దీని నంగీకరించిరి.[35] ఆంధ్రచరిత్రసమండలివారి పత్రికలో ప్రకటింపబడిన కాటయవేముని శక. 1330 సంవత్సరపు కొమరగిరిపురశాసనమునుబట్టి ఈగృహరాజసౌధము కొమరగిరిచే నిర్మింపబడినట్లు స్పష్టముగా చెప్పబడినది. పెదకోమటివేముడీగృహరాజసౌధమున తాను రాజైనతరువాత నివాస మేర్పరచుకొన్నట్లును, సంతానసాగరశాసనములోని ఈక్రింది శ్లోకమువలన తెలియుచున్నది.

"అశ్రాంతం గృహరాజసౌధ నివసల్లక్ష్మీ కరాభ్యంతర।
క్రీడాం భోరుహ తాళవృంత నటన ప్రస్తావవిస్ఫూర్జితః।
వాయుః కేసరవాసనా సురభితో యస్యార్థిచింతామణేః।
దాగ్గాచామతి దానకేలిజనితం స్వేతాంభసాం జాలకమ్॥"

VI. పెదకోమటి వేమారెడ్డి. 1407—1420

కొమరగిరిరెడ్డి కీర్తిశేషుడుకాగా, ఆతని సన్నిహితబ్రాతియగు పెదకోమటి వేముడు

---

33. J.A.H.R.S. Vol. XI, page 209.

34. లీలాగృహాక్ష కనకరత్న మయైరనేకా। పార్శ్వాదమున్నతశిఖర గృహరాజసంజ్ఞమ్॥
J.A.H.R.S. Vol. XI, 209-210. 35. శృంగారకవినాధము, పుటలు 106-120.

కొండపీటి సింహాసన మెక్కెను. కొమరగిరి జీవితకాలములో సీతనికి రాజ్యము కలదా యని యొకవివాదము విద్వాంసులలో నేర్పడినది. ఇది ఫిరంగిపురపు మూలగూరమ్మ గుడి పైని శాసనపు అపపాఠములపైని శ్రీ కొలక్ష్మణరావుగారు చేసిన వ్యాఖ్యానములపై నేర్పడినది. కాని కొమరగిరిరెడ్డి కాలములో సీతనకి స్వతంత్ర రాజ్యముండెనని యూహించుటకు ఆధారములులేవు. పెదకోమటి రెడ్డి తండ్రి మాచారెడ్డి కాలమునుండియు వీరికి కొన్ని "స్థలములు" భుక్తికై యివ్వబడి, వారల స్వాధీనములో నుండెనని ఊహించుట కవకాశముకలదు. పోలయవేముడు "పరాక్రమమున బహు భూములాక్రమించి, అనుజ తనుజ బాంధవ మిత్రజనులకిచ్చె" నని హరివంశమునందు కలదు. ఇట్టి సంప్రదాయము అనాటి భారతీయ రాజ్యాంగములో కలదు. వేమభూపాల చరితమందు ఇట్టి యూహను బలపఱచు వాక్యములు కలవు. పోలయవేముని అన్న మాచారెడ్డిని గూర్చి "ధనదపుర పరిభ్రతీనిశాఖా నగరాణి" అనగా ధనదపురము లేక చందవోలు, నగరమును జయించి నాడనియును, "భువన భారముద్వహన్" అనుటచే సామంతరాజ్య మేలెనయియును, ఊహించవచ్చును. అందే, పెదకోమటి రెడ్డినిగూర్చి, "తతఃక్రమేణ గుణజ్యేష్ఠోవిశేషతః పాలయితా బభూవ చతుర్దర్ణవమేఖలా యాధరాలక్ష్మ్యాః.....పెద్ద కోమటీందర్ని ఇతి రాజనికరా వదాతచరితో రాజరాజ పరిభావోరాజా-"అని చెప్పటచే పెద్దకోమటిరెడ్డి కూడా, తన తండ్రి సామంతరాజ్యమునకేలికై నట్లూహించవచ్చును. పెదకోమటి వేమారెడ్డి కొండపీటి గద్దెనెక్కక పూర్వమీ సామంతరాజ్యము పాలించెనని చెప్పట సమంజసమేయుగును. పెదకోమటి వేమారెడ్డి రాజ్యమునకు వచ్చినతరువాత తనతమ్ముడగు మాచారెడ్డికి కొండపల్లి స్థలమిచ్చెను. దీనినిగూర్చి బలిజేపల్లి శాసనములో "తస్యానుజో వేమనృపస్య మాచఖ్యతీక్ష్ణరో లబ్ధమహీవిభాగః శ్రీ కొండపల్లీం నిజరాజధానీంకృత్వాను భుదీవ్యతి ధర్మధుర్యః" [1] ఇందు వర్ణింపబడిన మహీవిభాగము కొపచారికముగా గ్రహింప వలసినదే.

పెదకోమటి వేముడు కొండపీటి రాజ్యమెపుడెక్కెననునది చాలచిక్కగు అంశముగా నున్నది. కొందరు చరిత్రకారులు కుమారగిరిరెడ్డి జీవితాంతపు కాలములోనే పెదకోమటివేముడు రాజ్యమాక్రమించెనను వాదమొకటికలదు. [2] దీనిసాధించు ప్రమాణములు మాకు కనబడలేదు. మూలగూరమ్మ కొండమీదనున్న శాసనములోని [3]

---

1. శృంగార శ్రీధరము అనుబంధము పుటలు 10_11.
2. ఆంధ్రుల చరిత్రము—3భా. పుట 196. 3. శృం॥ శ్రీ॥అనుబంధము పుట 19.

"క్రమపరిప్రాప్త సామ్రాజ్య సింహాసనాధ్యాసి యై యఖిల రాజాధిరాజ
పరమేశ్వరుండాజిసార్థుండు పెదకోమటన్న వేమాధీశుడు....."
అనుమాటలు ఈతడు కుమారగిరి పరిపాలనముచేయుచు కాలధర్మము నొందినతర్వాత, క్రమపరిప్రాప్త సామ్రాజ్య సింహాసనాధ్యాసియైనట్లు స్పష్టము చేయుచున్నవి.

పెదకోమటి వేముడు—కాటయ వేముడు.

కుమారగిరి జీవితకాలములోనే రాజమహేంద్రి ముఖరాజ్యమును కాటయవేము నికిచ్చివేసెనని ఇదివరలోనే వ్రాసియున్నాము. ఈ రాజ్యమును జయించి ఆక్రమించిన వాడు కాటయవేముడు. కొమరగిరి ప్రధానిగానే దీనిని జయించెను. ఇది కొండవీటిరెడ్డి రాజ్యములోని భాగమే అనిచెప్పవలెను. కాని కుమారగిరి దీనిని కొండవీటి రాజ్యములో నుండి వేరుపరచెను. కొండవీటి సామ్రాజ్యములో తిరుగ దీనిని కల్పుకొనుటకై పెదకోమటి విస్తారమగు సైన్యముల గూర్చుకొని రాజమహేంద్రివర రాజ్యముపై దండెత్తెను. కాటయవేముని విద్యాంకుడును, రాజమహేంద్రివర రాజ్యనర్వసేనాధిపతియునగు అల్లాడరెడ్డి వేముని సైన్యములను రామేశ్వరముపద్ద నెదుర్కొని, ఓడించెను. ఈ విజయ ప్రస్తావము అల్లయవేముని కోరుమిల్లి శాసనములోను కొమ్మన శివలీలావిలాసములోను కలదు. "హతాశ్వకోమటివేమ సైన్యనికరంభూయోపి రామేశ్వరాత్" అని[4] ఈ యుద్ధములో కోమటివేముని సైన్యములు నిశ్శేషముగ ఖండింపబడెను. కోమటివేముడు వెను కకుమరలిపోయి తిరుగ రాజమహేంద్రి రాజ్యముపై కన్నెత్తి చూడలేదు. రాజమహేంద్రిరాజ్యము శత్రునిష్కంటకమయి స్థిరపడెను.

పెదకోమటి వేమారెడ్డి కాలమునాటికి తెలింగానములోని వెలమరాజ్యము బలిష్ఠముగాలేకుండెను. వీరిరాజ్యము పశ్చిమమున గుల్బర్గా మహమ్మదీయరాజ్యపు ఒత్తిడిచేతను దక్షిణపుతూర్పుకెల్లల విజయనగర కొండవీటి రాజ్యముల ఒరపిడిచేతను విస్తరించలేకుండెను. పెదకోమటి, ఫిరోజిషా బహ్మనీసుల్తానుతో మైత్రినెరపుచుండెను. వెలమరాజులకును ఫిరోజిషాబహ్మనీకిని సంఘర్షణమేర్పడెను. ఇట్టిస్థితిలో కుమారవేదగిరి కొండవీటిపైదండెత్తెను. అందు వేముడోడిపోవుటయు, వేముని తమ్ముడగు మాచారెడ్డి తలగొట్టి కుమారవేదగిరి "తమ్మపడిగమున" బెట్టుటయుసంభవించెను.[5] ఈ యవమాన

---

4. Ep. Ind. XIII—241.

5. ఆ కొమారవేదగిరినేడే యనవేమరెడ్డి తమ్ముని మాచారెడ్డినిగొట్టి తమ్ముపడిగానబొదిగించిన శాయనవేమారెడ్డి పినవేదగిరినేనిజంపి తమ్ముపడిగానబొదిగించెను.

మును భరింపలేక పెదకోమటి వేమారెడ్డి గొప్పసైన్యముతో వెలమరాజ్యముపై దండెత్తి కమార వేదగిరినేని జంపి అతని తలతమ్మపడిగానబెట్టించెను.[6] వెలమలు వెంటనే ప్రతీకారముచేయుటకు శక్తిలేక వేదియుండిరి. ఈ కలహమింతటితో అగక కొండవీటి రెడ్డి రాజ్యభగ్నమునకు కారణమయ్యెను.

పెదకోమటి ఈవిజయానంతరము కొండవీటనుండి శాంతియుతముగ రాజ్యము చేయనారంభించెను. వేముడు రెడ్డిరాజులందరికంటెనూరసికుడు. స్వయముమహాకవి. పండితుడు. అలంకారశాస్త్రవేత్త. సంగీతశాస్త్రజ్ఞుడు అందుచేతనే.

చూడామణిర్నృపాణాం దుర్మదపరిపంథి శిఖరిదంభోళిః
సర్వజ్ఞచక్రవర్తీ పెద్దకోమటి వేమభూపతిర్జయతి॥

అను శ్లోకము దేశదేశములవ్యాపించెను. ఈతని విద్వారసికతను గ్రహించియే విద్యానగరరాజుల ఆస్థానిమండలి వామనభట్టబాణుడీతని నాశ్రయించెను. రసికుడు కావుననే శ్రీనాథుడీతనిసాన్నిధ్యము చేరెను. గృహరాజసౌధము సరస్వతీనందిరమాయెను. దేశములనుండియు పండితులు కవులు విద్వత్పరీక్షణలనొంది సన్మానితులగుచుండిరి. ఈపరిస్థితులు వాఙ్మయాభివృద్ధికిసోపానములుగదా! వేముడు సాహిత్యచింతామణియను అలంకారశాస్త్రగ్రంథమును, సంగీత చింతామణియను సంగీతశాస్త్రగ్రంథమును, వీరనారాయణచరితమను భాణమును శృంగారదీపికయను అమరుకకావ్యవ్యాఖ్యానమును, హాలుని సప్తశతిలో నూరు ప్రాకృతగాథలకు వ్యాఖ్యానమును రచించెను. ఇది చూడ, వేమునియాస్థానమున దేశభాషయగు తెలుగుకంటె దేవభాషయగు సంస్కృతమునకే ప్రాముఖ్యత అయినట్లు తోచుచున్నది. వేముని యాస్థానకవి వామనభట్టు బాణుడు. శ్రీనాథుడు ఆస్థానవిద్వాంసుడు; విద్యాధికారి. శ్రీనాథుని తెలుగుకవితాచమత్కృతిని ఆకాలమండలిరాజులు మెచ్చియుండరా? ఉన్నచో వారేల ఆతని కృతిభర్తలు కాలేక? ఏకారణమున కాశీఖండ భీమఖండములవంటి మహాకావ్యములకు మంత్రిలే పోషకులైరి? హరవిలాసమువంటి ఉత్తమకావ్యము అవచితిప్పయసెట్టికి ఏల అంకితము ఆయెను? చాళుక్యరాజరాజు ప్రారంభించిన దేశభాషాపోషకత్వము, కాకతీయులనా

---

6. పెదకోమటివేమనకును మాచారెడ్డికిని రామలక్ష్మణులకిద్దరకునుగల సౌభ్రాత్రమగలదనితోచెడిని.

వేమాథిపోమాచ విభుశ్చనందనా। శ్రీకోమటీంద్రస్య గుణైకసంశ్రయా।
భూలోకమోకోదర జన్మవాంఛయా। భూయోవతీర్ణావివ రామలక్ష్మణా।

అను ఆలపాటి కాసనములోని మాటలు సార్థకములు.

డును, రెడ్డనాడును, వెలమలనాడును అంతరించినది. వీరు సంస్కృతమునే యాదరించిరి. వీరిమంత్రులు, దండనాయకులు సామంతులు, దేశభాషనాదరించిరి. కాళిదాస భవభూత్యాదులతో పోల్చుటకైననువీలులేని వానినుడుకవియని పగిలల్చించుటయును సంస్కృతసాహిత్యమునందలి అనేకులగు మహాకవులకుద్దియైన శ్రీనాథుడు "విద్యాధికారీ శ్రీనాథోవీర శ్రీవేమభూపతే;" అని చెప్పుకొనుటయును నేడు మనకువింతగా తోచవచ్చును. అది సంస్కృతసాహిత్యముయొక్కపగితిభ. తిరుగ కృష్ణదేవరాయలు కాలమువచ్చువరకును, దేశభాషాపాధాన్యము గుర్తింపబడలేదు.

వేముడు మహాదానముల ననేకములజేసెను. అనేకాగ్రహారముల పాత్రులగు శాస్త్రపండితులకిచ్చెను. వైద్యశాస్త్రమునుపోషించెను ఆయుర్వేదశాస్త్రపారంగతుడు వరహితునివంశమందుజన్మించిన భూలోకధన్వంతరియగు భాస్కరార్యునికిపొన్నపల్లె వేమువరము శా|శ 1326 లో దానమిచ్చెను. పెరియవిళ్ల మునిమనుమడునుభట్ట భాస్కరార్యనిమనుమడును విళ్లయార్యునికొడుకును అగు సింగనామాత్యునికి పొన్నపల్లెను దానమిచ్చెను. ఈపెరియవిళ్ల కూడ, అష్టాంగమగు ఆయుర్వేదశాస్త్రపారంగుతుడు. పైగా శివభక్తుడు. కర్మ బ్రహ్మమీమాంస, పతంజలి మహాభాష్య, న్యాయశాస్త్రముల నభ్యసించినవాడు. మరియొక అగ్రహారప్రతిగ్రహీత పెద్దియజ్ఞ జ్యోతిష శాస్త్రపండితుడు. బ్రహ్మ సిద్ధాంత, సూర్యసిద్ధాంతముల నభ్యసించినవాడు, త్రికాలవేత్త. ఈతడు వేమునివలన శా॥శ॥ 1326 సంవత్సరము కల్వపాముల గాలినుమును పడసెను. శాలివాహనశక 1341 సంవత్సరమున గంగాధరజ్యోతిషికుని పెద్దకుమారుడును బ్రహ్మ సూర్య సిద్ధాంత వేదియునగు రామచంద్రజ్యోతిషికునకు రుద్రవరమగ్రహారముగాచేసి అందు 33 భాగముల నీతనికిచ్చెను. [7]

తండ్రి తాతలవలెనే వేమారెడ్డికూడ పాశుపతశైవమునందభినివేశము కలవాడు. వేమారెడ్డి తమ్ముడు మాచారెడ్డి పాలగుమ్మి శ్రీకంఠగురు శిష్యుడును, పంచాక్షరమంత్ర వరుడును అగు పోతనార్యునకు బల్లేపల్లి నగ్రహారమునిచ్చెను. వేముడు స్వయము శా॥శ॥ 1327 సంవత్సరమున శివరాత్రి పుణ్యకాలమున, పినపాడు గాలినుమును, శ్రీశైలమున శంకరదేశికునకు అగ్రహారమిచ్చెను. ఈ శంకరగురుని వంశమువారిప్పటికిని పినపాటి యుండున్నారనియును, ఉద్భటారాధ్య సంతతివారనియును శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులువారు వ్రాసియున్నారు. వేముని మంత్రి మామిడిసింగామాత్యుడు "శ్రీగురు శంకరమౌని దయాగోచర నిత్యవర్థితాన్యాయుడు" పైశంకర దేశికుడును ఈ గురుశంకర

---

7. వేమునిమంత్రియగు సింగనామాత్యుడు క్రీ|శ 1418 లో సోమసిద్ధాంతమునకు వ్యాఖ్యరచించిన, జ్యోతిషకశిఖామణి.

యొనియును ఒక్కరేయనుటకు సందేహములేదు. వేమని ఆస్థానకవి వామన భట్ట బాణుడునుకూడ శైవమతాభిమానయే! వీరనారాయణ చరితమునెడి వేమభూపాల చరితములో నాతడు వింధ్యవాసినీ దేవాయతనమున, పెడకోమటి వేమని సర్వోపకరణ సమగ్రమగు పూజను విపులముగా వర్ణించెను. 'జయమహాదేవీ—జయతు విభురాదికాపాలికః—జయతు భైరవతంత్రమ్-' ఇత్యాదివాక్యములపట్టి, వేముడును, వామనుమును కూడా కాపాలికభైరవతంత్రోపాసకులని నిరభ్యంతరముగా చెప్పవచ్చును. లేనియెడల చక్రవర్తి విజయమువర్ణిస్తి గూర్చిన గ్రంథములో ఈ విపులవర్ణన మనావశ్యకము—వేమునికిష్టము లేనిది వాక్రిసియుండడు—విద్యాధికారియగు శ్రీనాథుని శైవమతాభినివిష్టతను గూర్చి వేరేచెప్పనక్కరలేదు. అయినను వేముడు సమస్తమతసహనము కలవాడు. కల్వాపాముల అగ్నిహోత్ర ప్రతిగృహీత పరమ విష్ణుభక్తుడు—

ఆతనివర్ణనిట్టిది:—

"కారణబ్రహ్మ తత్వార్థస్థాపించదళమేచకం
లక్ష్మణానుచరంధామ రామాఖ్యంయస్యదైవతం"

ఆలపాటి వేమరాగ్నిహోత్ర ప్రతిగృహీత విశ్వేశ్వర విద్వాంసుని తండ్రి కాసామ గ్నిహోత్రుడగు లక్ష్మీనరసింహ మంత్రి సిద్ధుడు, పొట్లపాటిని అగ్నిహోత్రముగవడసిన, పిసిపాటి రామచంద్ర సోమయాజి, "బ్రహ్మవిద్వాంసుడు". వేముడు పోషింపని విద్వత్కవిలేదు. గౌరవించి ధనమొసగని పండితుడులేడు; ఆదరింపని కవిలేడు; అయుతాన్నదానము నకు ఏర్పాటుచేయబడని దేవాలయము లేదు. ఈ శ్లోకములుచూడుడు:

శ్రీశైలేస్థిర మూలకాణుపగతోవృద్ధిం కుమారాచలే
పంచారామ తపేపతాననుషమా సింహాచలేంద్రేతతః॥
శ్రీకూర్మే పురుషోత్తమే కుసుమితాయుద్ధర్మ కీర్తిర్లతా
కాశ్యాంవిశ్వపతేః పురఃఫలతీ నిత్యోపహారోచితా॥
కావేర్యాం త్రిపురాంతకే జయపురే కాశీపురే గోకులే।
పంచారామపురీషు పట్టసపురే మార్కండ శంభో. పురే
గంగాసాగర సంగమేషు నిరతం శ్రీ కొండవీటిపురే
చాళుక్యామయ దానాన్న నిరత శ్రీ వేమభూపప్రభుః—

ఆతనిగుణముల నొగడి ఇట్లు వర్ణించెను:—

"శ్రీ తపోషణ శివపోషణ
బుధతోషణ సత్యభాషణాదిగుణాన్।

కథతే దశరథరామ:

శ్రీగద్యకథాతు కోమటివిభువేను:॥"

ఇట్టివేముని కథానాయకునిగా చేసి వామనభట్టు బాణుడు వేనుభూపాల చరిత మను గద్యకావ్యమును బాణుని కాదంబరీకావ్య శైలినను సరించి వ్రాసెను. వాస్తవ చారిత్రిక విషయములను వదలి, యీ కవి అభూత కల్పనలతో యీ గ్రంథమును నింపి యున్నాడు. ఇందలి దిగ్విజయవర్ణన కాళిదాసుని రఘువంశ కావ్యమందలి రఘుమహా రాజు దిగ్విజయ వర్ణనను పోలియున్నది. పెదకోమటి వేముడట్టి దిగ్విజయయాత్రను చేసినటుల చారిత్రికాధారములు ఏమియును లేవు. వేమారెడ్డి కాశీయాత్ర చేసినసంద ర్భమును పురస్కరించుకొని చవ్వన్న దేశాధిపతులను జయించినట్లు అసత్యకల్పన చేసి నాడీకవి. అయినను వేనుభూపాల చరితమందు చరిత్రికారులకుపయోగములగు కొన్ని విషయములు కలవు. అందుచే దానిలోని ముఖ్యాంశముల నిచ్చుచున్నాము—చతుర్ధ వర్ణమందు, కృష్ణాగోదావరీ నదీగర్భితమగు త్రిలింగదేశమును కామాభిధానుడగు రాజు అద్దంకి రాజధానిగా పాలించుచుండెను. ఆతని మహావంశమందు పిన్నవయసునసే రాజ్యమును వహించిన "పోలి" డను రాజుపుట్టెను. ఆతడొకనాడు మృగయాకుతూ హలియై అరణ్యమునకు వెడలెను. అందు ఆశ్చర్యరూపియైన వారిణము నొకదానిచూది దానిని తరుముకొనివెళ్లి, వెళ్లి, ఒక ఉద్యానవనములో నొకసుందరాంగిని చూది ఆనం దించుచుండగా, తన విదూషకుడు ఒక రాక్షసునిచే పీడింపబడి కేకవేయుగా రాజాతని విడిపించుటకువెళ్లి, తిరిగివచ్చుసరికి ఆ సుందరాంగి కానరాకపోయెను. మరునాడు తిరిగి రాజు ఆ ఉద్యానవనమున వెడకుమండగా తనకు చిత్రఫలకమొకటి కంటబడెను.

ఆ చిత్రఫలకము వెడకుచు వచ్చిన పరిచారికను ప్రశ్నించి కానకోరిన సుంద రాంగి విక్రమసింహ పురీపాలకునకు సత్కందుని వరమువలను జన్మించిన కుమార్తెయగు* యును, అనంతాంబికా నామధేయ యనియును తెలుసుకొనెను. పోలిరుడు ఆ కన్యకు పాణిగ్రహణమును కోరుచు సందేశము పంపి, ఆమెను వివాహమాడెను. ఆమె యందాత నికి మాచ, వేమ, దొడ్డ, అన్న, మల్లా రెడ్డనెడు ఐదుగురు పుత్రులు కలిగిరి. అందువేమా రెడ్డి 'ధనుష్మతా మగ్రగణ్యః పాండ్యన్యపరియోగకుశలః శ్రుతపారదృశ్వా' యనియును, జగన్నొబ్బగండడనియును, రూపనారాయణుడనియును, "యవన మహాప్రలయార్ణవమధ్య పతిత" యగు వసుంధరనుద్ధరించినవాడనియును పరుశురాముని వలె మ్లేచ్ఛకులముల నాశనము చేసినవాడనియును వర్ణింపబడెను. మాచారెడ్డికి రెడ్డిపోత, కొద్దిగోమట్టినాగేం

---

* వాణీవిలాస ముద్రణాలయమున ప్రచురించబడిన వేనభూపాల చరితములో విక్రమసింహపురి రాజు పేరు "భూపతి" అనియును, కుమార్తె పేరు అనంతాంబిక యనియును కలదు. ఇవి సరియైన పాఠములనితోచదు.

దుర్గిలనెడి ముగ్గురుకుమారులు. అందు జ్యేష్ఠుడు కాకపోయినను గుణజ్యేష్ఠుడగు పెద్దకోమటి రెడ్డి రాజయ్యెను. ఆతడు యవనకుల కాలకూట కబలనమహాకాలుడు. ఆతనిభార్య అనంతాంబ. ఆతనికి చిరకాలము సంతానములేకపోగా, ఇందుగానారాధించి వేముడను పుత్రుని బడసెను. ఆవేమునకు మూడవసంవత్సరములోనే అక్షరశిక్షయాయెను.

పెదకోమటివేముని తమ్ముడు మూచారెడ్డి "వర్ణవ్యవహార నిర్ణయనిపుణుడనియును, షడ్గుణపరిమోగ కళలుడనియును, రంజిత పరికృతియనియును, ధర్మబలచారిత్రుడనియును, సాహిత్య సంగీత జీవాతువనియును, వీణావేణునాదన పరిధమసంపరిదాయియనియును, విద్వన్మణి ఘుర్ణనికషుడనియును, కంకరచకణ సరసీరుహా పరిమట్చరణుడనియును" వర్ణింపబడినాడు. ఈ మూచారెడ్డి సహాయముతో పెదకోమటివేముడు భూమిని పరిపాలించుచుండగా శరత్కాలమాసన్నమాయెను. దిగ్విజయ కుతూహలియై వేముడు ప్రస్థానభేరి మోగియించెను. వేముడు ఆహవకోలాహల మనెడి ఏనుగునెక్కి, విశేషమగు సైన్యముతో వెడలి తూర్పుసముద్రతీరమున విడిసెను. అచ్చటకు ద్వీపాంతర వర్తులగు రాజులు "యానపాత్రోపనీతములగు కనకమణి ఘుస్మణ కర్పూరకస్తూరికా చమరివాల చందనాదులగు ధనముల కానుకల గైకొని కళింగదేశముపై వెడలెను. కళింగరాజు మహేంద్రగిరిపైకి పారిపోయెను. తరువాత అంగదేశమును జయించి వంగబంగాళముల జలదుర్గములపైకి సాగెను. ఈ వంగబంగాళములు ఆనాడు నావికాసైన్యమునకు పేరుపొందినట్లు తోచుచున్నది. వీరినిజూర్చి గంగాసంగత సాగర జలదుర్గ దృప్తహృదయులనియును, నౌసాధనులనియును భట్టబాణుడు వర్ణించినాడు. వీరిని వేముడు నౌకాయుద్ధములో జయించెను. గంగాసాగరమందు మహాదానముల ననేకముల జేసెను. అచ్చటనుండి దక్షిణదిశకు మరలి కాంచినాకర్షించెను. పాండ్యుల నోడించెను. సేతువు దర్శించెను. తామ్రపర్ణినదిని దాటి కేరళదేశముల బట్టుకొనెను. మలయమునతిక్రమించి హూణసలమల్లగణములను, గుర్జరసౌరాష్ట్రులను జయించెను. సోమనాథుని దర్శించెను. పశ్చిమ తీరమునుండి పారశీకదేశమును జయించి, యవనులను, తురుష్కుల నోడించెను. సింధునది దాటి హూణ, కాంభోజ, కాశ్మీర, కేరళ, శక, మద్ర, బాహ్లీక దేశముల జయించెను. అంతలో వేసవి సమీపించెను. అంత హిమాలయ సానుప్రాంతముల పార్వతీయ బలముల నోడించి వేముడు స్వదేశ గమనోన్ముఖుడాయెను. వింధ్యాటవి ద్వారా పచ్చుచు నిషాదుల నోడించి, వింధ్యవాసినీ దేవాలయమువద్ద విడిదిసేసి, అనుపాదేవికి భైరవతంత్రి సమగ్రిస్వయగువరినప్య గావించెను. ద్రాక్షారామభీమేశ్వరునిదర్శించి, పెదకోమటివేముడు తిరుగ తన స్వవిషయమును నగరమును చేరుకొనెను.

వేమభూపాలచరితమందు, వామనభట్టబాణుడు అతిశయోక్తులతో వేమునివిజయములు వర్ణించినాడు. ఇందు చారిత్రకముగా నిజమయిన అంశము లేవియును లేవు. రఘువంశములో కాళిదాసు రఘుమహారాజు దిగ్విజయవర్ణనల మిషమున నిడుకొని, వేముని విజయపఙ్క్తిని గూర్చెను. పెదకోమటివేమాడు చేసిన కాశీ, రామేశ్వరాదియాత్రా నాధారముగా గైకొని, ఈకల్పనల నాతడు చేసియుండవచ్చును. వామనభట్టబాణుడును, శ్రీనాథుడును గూడ ఈకాశీయాత్రలో నాతనితో కెళ్లియుండిరి. కొండవీటిరెడ్డులు శైవిశ్వేశ్వరభక్తులు. పెదకోమటివేమారెడ్డి ధర్మకీర్తిలత శ్రీశైలమున వేరుకొని, కుమారాచలమున వృద్ధినంది, పంచారామములలో ఎగబాకి విస్తరించి, సింహాచల, శ్రీకూర్మ, పురుషోత్తమముల పుష్టించి, శ్రీకాశికా విశ్వేశు పన్నిధిని సిద్ధోపహారోచితమై ఫలించెను.

వేమునిమంత్రులు.

పెదకోమటి వేమునిమంత్రులలో మహాప్రజ్ఞావంతుడు మామిడిసింగామాత్యుడు. ఈతడు భారద్వాజసగోత్రుడు, వీరపూర్వకులలో చిటిపెద్దన్న కొల్లూరినాయకుడుగా కీర్తింపబడినాడు మామిడన్న అతనికుమారుడు. శివాచారతత్పరుడు, ఈతనికి నల్లురు కుమారులు—పెద్దన్న వీరభద్ర మారన్న నామనార్యులు.

అందుపెద్దన, "అనఘారాతివసుంధరాభరణ సప్తాంగోపహారక్రియా
ఘనసంరంభ విజృంభమాణపటుదో: ఖర్వాద్వితీయార్జునుండన
వేమాధిపురాజ్యభార భరణవ్యాపారధౌరేయుండు——."

ఈపెద్దనసుప్రసిద్ధుడగు అల్లాడమంత్రికుమార్తె తల్లమాంచికనువివాహమాడెను. వీరికి వేమన్న, శ్రీపెద్దన, సింగనార్యుడు అను మగ్గురుకుమారులు. అందు సింగన మంత్రి, పెదకోమటి వేమునిదండనాయకుడు. మహాప్రధాని. ఈతనికి "త్రిభువనరాయ వేశ్యాభుజంగుడనియును" బిరుదనగాండీవియనియును, జగన్నొబ్బగండడనియును బిరుదులుండెను. ఈతడు సుప్రసిద్ధజ్యోతిషికుడు, ఇతడు సోమసిద్ధాంతమను జ్యోతిషసిద్ధాంత గ్రంథమునకు గూడార్దదీపికయను వ్యాఖ్యానము క్రీ॥శ॥ 1418లో రచించెను. అందుచే తనే శ్రీనాథుడీతని "పంచాంగస్థిర మంత్రిమణి కళాప్రౌఢుండని" ఉభయార్థబోధకముగ వర్ణించెను. ఈతడు వేమభూపతి మహాసామ్రాజ్యరత్నము. "యవనాధీశ సభానిరంకుశ వచోవ్యాపార పారంగతుడనుటచే" అని బితురుమ్మపారసి మొదలగు భాషలలోపండితుడైయుండెననుటస్పష్టము. ఈతడును శ్రీనాథునివలెనే శైవాచారసంపన్నుడు. శ్రీగురు శంకరమానిదయా గౌరవనిత్యపరిశాన్వయుడు. ఈ గురుశంకరుడును పినపాటిశాసనము లోని శంకరగురుడును ఒక్కరే. సందేహములేదు. ఆశ్లోకమిది.

87. చూడు శృంగారశిరోభూషణము:—

ఆ స్తిక్షిమద్భరద్వాజగోత్రే శ్రోత్రియభూషణం। సప్తాచిట్టయార్యస్య పౌత్రోర్వీమంత్రిణ:
తనుజో పెద్దనార్యస్య శిరసి:హోవహాయకా: పెదకోమటి వేమేంద్రమంత్రిణోత్రేఫలీమతా
జ్యోతిర్విద్యానిరాఘాటపాట సర్వప్రకారజ్ఞనో! సింగయామాత్యరత్నేన భువిలోకహితైషిణా
కృతేయం సోమసిద్ధాంతవ్యాఖ్యా గూడార్థదీపికా॥

దాతా కోమటి వేమనామ నృపపతిః పాత్రం గురుః శృంగార
స్థానంచే త్సివపాదు రత్రితు కవిశ్శ్రీనాథ భట్టారకః
కాలశ్చే చ్ఛివరాత్రి పుణ్య సమయ స్సాక్షీ మహాన్ శ్రీగిరి
శ్శ్రీయుతః కిం సతువర్ణ్యతేను ఇవి భిశ్శృణ్వంతు తచ్ఛాసనమ్॥

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులవారు, ఈ శంకరగురుని వంశమువారు, ఉద్భటారాధ్య సంతతివారనియును. పినపాటియం దిప్పటికిని గలరనియును, శృంగార శ్రీనాథములో వ్రాసినారు - వారీ క్రింది శ్లోకము కూడ పినపాటి శాసనములోనిదే యని యిచ్చినారు.

కాకాబ్దే గిరినేత్ర విధుకేసం వత్సరే పార్థివే
మాఘేస్మిన్ శివరాత్రి పుణ్య దివసే శ్రీవీరనారాయణః
తస్మై శంకర దేశికాయ విదుషే భక్తాగ్రణీ పార్థివో
గ్రామం శ్రీ పినపాడు మిత్తమ మదా దాచంద్ర మాకారకమ్॥

సింగామాత్యుని శ్రీనాథుడీవిధముగా వర్ణించినాడు-

అరుదార న్వివిధాగ్రహారములతో నాందోళికా చ్ఛత్ర చా
మర కల్యాణ కళాధికాది బహు సమ్మానార్హ చిహ్నంబు లా
కర మొప్పారగ వేమ భూవరుని చేతంగాంచె సామ్రాజ్య సం
భరణ ప్రౌఢు డమాత్య సింగడు నయ ప్రాగల్భ్యగ రోన్నతిన్॥

—♦ సంతాన సాగర నిర్మాణము. ♦—

పెదకోమటి వేముని భార్య సూరమాంబ. ఈమె కృష్ణానదీ తీరమండలి ధాన్య వాటీపురపాలకుడగు గన్నమనాయుని కుమార్తె. ఈమె సంతానసాగర మను పెద్ద తటాకము కొరవానిని త్రవ్వించి క్రీ॥ శ॥ 1410 వ సంవత్సరమున ప్రతిష్ఠచేసెను. శ్రీనాథుడొక శాసనమును రచించినాడు. ఈ శాసనము ఫిరంగిపురగ్రామములోని వీరభద్రస్వామి దేవాలయమున కెదురుగానున్న శిలా స్తంభముపై చెక్కబడి యీ ధర్మమును ప్రకటించుచున్నది

—పెదకోమటి వేమారెడి - లింగనాయడు—

ఇదివరలోనే, పెదకోమటి తమ్ముడు మాచారెడ్డికి చేసిన అవమానమును సహింప లేక ప్రతీకారముగా వేముడు కుమార వేదగిరినేని చంపి ఆతని తల తమ్ముపడిగమున బెట్టినట్లు వ్రాసియున్నాము. వెలమలు ఆనాటికి తిరిగి ప్రత్యపకారముచేయు స్థితిలో లేరు. రెడ్లకును, బహ్మనీయుహమ్మదీయ రాజ్యమునకును మైత్రియుండి పరస్పర సహాయము చేసుకొనుచుండిరి. ఫిరోజిషాబహ్మనికి, వెలమల తెలంగాణమునుండి తరిమి వేసి ఆ రాజ్యము తా నాక్రమించుకొనవలెనని తలంపు ఉండెను. అందుచే వెలమలు ఫిరోజిషాకు మిత్రుడగు పెదకోమటి వేమునిపై దండెత్తి, ఓడించి రెడ్డిరాజ్యమును బల హీనముగా నొనర్చుటకు ప్రయత్నించి భగ్నమనోరథులైరి. విజయనగరరాజులు రెడ్డి రాజ్యమును కబళించి తమ రాజ్యమును వృద్ధిచేసుకొను ఉద్దేశ్యముతో నుండిరి. ఈ

శతాబ్దపు రాజకీయతంత్రమునకు, ఈ మూడురాజ్యముల స్పర్ధలే కీలకము. చివరకు విజయనగర హిందూరాజ్యమా? లేక బహ్మనీయ రాజ్యమా? దక్షిణ హిందూస్థానము నాక్రమించి పరిపాలించవలసినదను, ప్రశ్న ఏర్పడెను. క్రమక్రమముగా విజయనగర రాజ్యము బలిష్ఠమాయెను. వెలమ, రెడ్డిరాజ్యములుండుటకు తావులేక,నశించిపోయెను.

వెలమలు వేచివేచి, లింగమనాయుని నాయకత్వమున రెడ్డిరాజ్యముల నోడించుటకు సంరంభించిరి. ఈ లింగమనాయడు వెలమరాజు లందరిలో మహా పరాక్రమవంతుడుగా కాన్పించును. ఈతని గూర్చి వెలుగోటివారి వంశావళిలో అనేక స్తుతి పద్యము లున్నవి. ఈతడు, చలమచర్ల యుద్ధములో కన్నడుల గెలచినట్లును, "గంగ కాడను" గోదావరీ ప్రాంతమందలి "బోయగము"ల గెల్చినట్లును, తురుష్కుల బారదోలినట్లును, కూడ అందు వర్ణింప బడినది. ఈతని ఇతర జయముల నీ పద్యము వర్ణించుచున్నది-

హేమ్మాడదేవుని నేపార జూటూరి సూకునిపాశము ధారుణీశు
గోవర్ధనుని సోమదేవభూవల్లభు డెకుపచెండువరాయ దేవన్నవతి
అప్పచి చనాగిజు యా రాఘవుండును, యేచి విఠలదేవు రాచవార్ని
తిమ్మలేందుగిని అన్న దేవశ్రీనాథుని వీరాదిగాగల విభులతొల్లి
చంపి జయము చేకొనియె చాళుక్య భూపాల విదలితుండు సింగవిభుని మూమ
సమరమందు గెలుపు సంచెట పిన్నని విభవ సంగమాకవిభుని లింగా॥
సురథాను గెల్చినాడవు నరవరు ధట్టించి పంచినాడవు మున్నే
వరిరాజుల దోలినాడవు సరియెవ్వరు నీకు మాత జనపతి లింగా॥

పై పద్యములయందలి అంశము లెల్లను సమన్వయమునకు కుదురవు. కాని, లింగమనేడు మహావీరుడని మాత్రము గుర్తింపవచ్చును. ఈ లింగమనేడు పిన్న వయసునన్నే వండ్రిండవ యేటనే, పెదకోమటి వేమారెడ్డిపై నెత్తివచ్చెనను వది జమ్మెటకు వీలులేదు. ఈతడు యుక్తవయసులోనే పెద్దకోమటివేమని నోడించి, ఆతని తలగొట్టి, తమ్మ పడిగమున బెట్టెను. రెడ్డిరాజ్యము నంతను సంక్షోభింపజేసెను. ఈ ధాటి కొండవీటితో నాగలేదు. రాజమహేంద్రవరము వరకును పోయినది. వేమవీర భద్రారెడ్డినుగూడ నీతడు జయించెను. ఈ వెలుగోటివారి వంశావళిలోని-

"వేదగిరినేని తమ్ముడు లింగమనేడు ద్వాదశ వర్షంబులవాడై యుండి, తన బంధువర్గంబులహిత పరిజనంబుల గూర్చుకొని యమరులకు వెక్కసంబగు యుద్ధం బుచేసియున వేమారెడ్డిని గొట్టి తమ్ముడపిగానబొదిగించి, సింహాతలాట బిరుదును, తనచేతశ్రీనాథు డడిగికొంచు బోయిన సందికంత పోతురాజను కథారిని బుచ్చుకొనెను."

అను వాక్యమువలన లింగమనేడు పెదకోమటివేమునిని రెండు సార్లోడించినటుల స్పష్టపడుచున్నది. మొదటిసారి వేము డోడిపోయినపుడు 'సందికంత పోతురాజు' ను చూర

గొనబట్లును, అందుపై శ్రీనాథుడు వచ్చి తనను వేడుకొనగా తిరిగి యిచ్చివేసి నట్లును, రెండవసారి పెదకోమటివేమునిచంపి, తిరుగ ఆ జయఖడ్గమును లింగమనేడు హరించి నటుల పై వాక్యములలో స్పష్టముగానున్నది. ఏపరిస్థితులలో రెండుసారులీ రెడ్డి, వెలమ రాజ్యములకు యుద్ధము జరిగెనో వివరించుటకు తగిన సాధనసంపత్తి యిప్పుడులేదు.

శ్రీశిలుకూరివీరభద్రరావుగారు పెదకోమటివేమునిలింగమనాయుడు చంపినట్లు నమ్మలేదు. కాని పెలుగోటివారివంశావళిలోని ఆంశమునిజమని నమ్మటకుసావకాశము లేదు. పెదకోమటివేమునిగూర్చి చరిత్రకారులందరును భూషించియున్నారు. ఈతని పరిపాలనము ప్రశంసనీయముగనుండెను. ఈతని పరిపాలనముగురించి శ్రీచిలుకూరివీర భద్రరావుగారువ్రాసిన దానినుదహరించుచు, ముగించుచున్నాము. "పెదకోమటివేమ భూపాలుని పరిపాలనముసర్వవిధములచేత శ్లాఘాపాత్రముగానున్నది. ఆతడు మిక్కిలిస మర్థుడు విజ్ఞావంతుడు. ఆతనిమంత్రులెల్లరు విజ్ఞావంతులు బాహుబలనిధిమసంపత్తి కలవాడగుటచేత శత్రురాజులెవ్వరెన్నిధముల దపరాజ్యమాక్రమించుకొనవలయునని పలుమార్లంచినను వైరులపరాజితులగావించెను. కొత్తసుంకములవేయుక పాతపద్ధతు లనేబలపరచి సుంకములనురాబట్టుచుండెను. ఆర్యమతము వర్ణాశ్రమధర్మములను పోషించెను."

VII రాచవేమారెడ్డి. 1420—1423

పెదకోమటి వేమారెడ్డి అనంతరము, ఆతనికుమారుడు రాచవేమారెడ్డి కొండవీటి సింహాసనమునధిష్ఠించెను. ఈనాటికి కొండవీటిరాజ్యము, చాలనశించెను. వెలమరాజు లను, విద్యానగరరాజులను, రాజమహేంద్రవరరెడ్డిరాజులను, కబళించగామిగిలిన దేశ మునకు నీలిడు ఏకీకర్తయ్యెను. ఈతడు హేమాద్రిదానచింతామణీయనియును, అరి రాతు బసువళంకరుడనియును ఆజిఘల్లునుండనియును, వర్ణింపబడినాడు. ఈతడు వీరుడు గాని, విద్యారసికుడుగాని కాడు. ఈతడుచేసిన మహాకార్యము సంతానసాగరము నకు కాలువత్రవ్వించుట. ఈపని క్రీశ 1416 లో అనగా తనతండ్రిజీవితకాలములోనే జరిగెను. ఈకాలువపేరు జగన్నొబ్బగండకాలువ. శ్రీనాథుడీసందర్భమున ఈక్రిందిపద్యమును రచించెను.

"శాకాబ్దములు సహస్రంబునుమున్నూట మూప్పదియేడునుయొప్పుమిగుల।
మహనీయమైన మన్మథవత్సరంబున మఖమాసమునందు బూర్ణిమాదినమున।
హేమాద్రిదానచింతామణి యరిరాయబసువళంకరుండా జిఘల్లునుండు।
సమదారిరాయనేశ్యా భుజంగుండువేమయరాచవేమన క్ష్మావరుండు।
దల్లినూరాంబచే సమున్నన్నమగుచుంబరగు సంతానవారిధికివరునగాంగ।
నొలయుగిరివాహినుల జగన్నొబ్బగండకాలువ ఘటించెనాకారకముగాంగ॥

కొండపీటి దండ కివిలనునరించిచూడగా ఈరాచవేమన పరిజారంజకుడైనట్లుతోచదు. ఈతడు ప్రజలబాధించెను. పురిటిపన్ను విధించెను, బలిజనాయకనొకడు ఈపురిటిపన్ను కొరకు రాచవేమననుపొడిచి చంపెనట. ఈతనితోకొండవీటి రాజ్యమంతమయ్యెను.

రెడ్డిపదోత్పత్తి వికాసము.

కుందూరి ఈశ్వరదత్తు, బి. ఎ. (కాకినాడ)

వికసిమథనంజయులై, వితరణరాధేయులై, విజ్ఞానధౌరేయులై, విరాజిల్లిన రెడ్డిభూవల్ల భులచరిత్రలోనివివిధవిషయములు, వెల్లడించుటకు ముందుగా, రెడ్డిపదోత్పత్తివికాసమునుగూర్చి చర్చించి, సత్యమైన చరిత్రను తెలుసుకొనుట మనపరిధమకర్తవ్యమై యున్నది. ఈపరిశోధన, చరిత్రికారులకే కాక సారస్వతమునకు నత్యంతోపయుక్తమైన సంగతి యని నామనవి.

౧. ఆంధ్రిసారస్వతము - రెడ్డిపదము.

ప్రాచీనాంధ్రకావ్యములలో నీరెడ్డిపదము 'గట్టషి', 'రడ్డి', 'రెడ్డి', 'రడ్డు' అనురూపములను దాల్చి యున్నది. అందుకు ఈదిగువ పరిమాణముల నిత్తుము.

౧ మల్లికార్జున పండితారాధ్యకృత శివతత్త్వసారములో

క॥ పూజింపుఁడు పూజింపుఁడు
పూజింపుఁడు శివుని భక్తి పూజింపుఁడు మా
రోజ సెడి నడవకుండుఁడు
రాజులు రట్టళ్ళు నగుట రావెల్లిటికిన్. పద్యము ౨౦౦.

౨. కృష్ణదేవరాయకృతాముక్తమాల్యదలో. ఆ ౭; ప. ౧౯.

తే॥ అనిన లాఁతుగఁ గోల్పోక యతఁడు రడ్డు
రాజుఁ గనునని కొదయుఁ దీర్పంగ మగిడి
యంతపరియును బైపజ్జ కలికి పాటి
పోవ వాఁడును జెడపోట్లు వొడిచి చనియె.

౩. రామకృష్ణకవి పాండురంగమాహాత్మ్యములో ఆ ౩; ప. ౭౫.

క౦॥ ఎడ్డెతనపుఁగైసేతల
రడ్డులు నడచిరి పురస్సరద్భాభ్యముగా
గడ్డంబు చక్కిఁ గట్టం
బడ్డమహాశక్తి దివ్యభవనంబునకున్.

౪. మల్లారెడ్డిపరిణీత శివధర్మోత్తరములో ఆ ౧; ప ౬౦.

తే॥ రడ్డిపేటలు తిప్పాపురంబు సిరుల
బొడ్డలు లింగాపురంబును బోతసాని
పల్లెయును, మించు గట్టించె ధన్యకీర్తి
పరిబల మాయన్న కామిరడ్డిఘనుఁడు.

౫. తంజావూరి రఘునాథరాయల రామాయణమునందు, ఆ. ౨; ప. ౧౩.

ఉ॥ కప్పారభోగివంటకము౯ గమ్మనే వడియు న్బజించి మే
లుప్పటులట్లు మూరగల తోరపు౯బచ్చడము లెల్ల౦గ౯గా
గొప్పక డానిషై౯డి జిగిగుత్తపుటుం గరము ల్ల్ల-రంబులన్
దిగ్పిచు రచ్చసేయుదురు రెడ్డిదొర ల్తమి హెచ్చ నచ్చటన్.

౬. చేమకూర వేంకటకవి సారంగధరచరిత్రములో, ఆ ౨; ప. ౧౧౮.

తే॥ నిను౯గలయు భర్త కోపగా౯ డన౯గనేల ?
కోల భుజమున నిడి దున్న౯ దోలువాడు
అవ్వ యనవేల రాజైన రడ్డియౌనొ
నాటి కిపుడేమి? రారాదె? యేటి కల౯ప?

పైనుదాహరించిన రెడ్డి,రడ్డు, రడ్డి ప్రయోగాలు యతిస్థానములో నున్న వానిని చూపి నాను. ఈ దినములలో ప్రయోగాలు చూపుమంటే, యతిస్థానంలోగాని, ప్రాసస్థానంలోగాని చూపకపోతే, తోసివేస్తారను తలంపుతో నాకు తెలిసినంతవఱకు, యతిస్థానంలో నున్న పదములనే నుదాహరించినాను. అట్టి స్థానంలో లేని ప్రయోగాలు సారస్వతములో పరశ్శతములున్నవి. వాని నన్నిటిని నేకరవుపెట్టుట చర్విత చర్వణ మవుతుంది.

"రాజు-రట్టల్లు", "రాజు-రడ్డు", "రాజు-రడ్డి," "రెడ్డిదొరలు," అను ప్రయోగాలు అధికారవాచకములని స్పష్టముకదా! 'రట్టడి' పదమె రానురాను 'రడ్డు', 'రడ్డి', 'రెడ్డి' యై సారస్వతమున కెక్కినది. రట్టడి పద మాయర్థమున పదమూడవ శతాబ్దమునసనుండి వాఙ్మయమున కనబడదు. "రట్టడి-రెడ్డి" పదములు శివత్త్వరచనాకాలమైన పండ్రెండవ శతాబ్ది నాటికి పర్యాయపదములుగ వాడుకలో నున్నట్లు ప్రబలమైన శాసనాధారమును చూపుచున్నాను.

ఈశాసనము చరిత్రకును సారస్వతమునకును అత్యంత ప్రయోజనమైనది; మరియు రెడ్డిపదోత్పత్తి వికాసములో నొక ఘట్టమును నిరూపించుచున్నది. అది యేదనగా రట్టడియు; రెడ్డియు నొక్కవాచకమును స్ఫురింపచేయుటయు, నవి పర్యాయపదములుగ ద్యోతకమవుటయు నైయున్నది. ఈశాసనము గుంటూరు జిల్లాలోని ఎట్టిబాలెము గ్రామములోనిది, పండ్రెండవశతాబ్దికి చెందినది. శాసనకర్తయైన ఎట్టిమరట్టడి, తన తలిదండ్రుల ధర్మ్మవునకు గాను దానశాసనము వ్రాయించియిచ్చెను. ఇతడె శాసనపద్యభాగములో ఎట్టిమరట్టడిగాను గద్యభాగములో ఎట్టిమరెడ్డిగాను వాకొనబడినాడు; చూడుడు.

ఎట్టిబాలెము శాసనము*

౧ శ్రీధరునకు గోవ
౨ ర్ధనభూధరసా (ర్ధా)
౩ (ర) ణోగ్రభుజున
౪ కునా (చా) ర (గే) యు (న)
౫ కు నచ్యుతకును
౬ భూధరునకు హరికి
౭ సకలభూతాత్మ్రన
౮ కును॥ తమతల్లి
౯ దండు్రలకు మాడ్రి
౧౦ డ్డికి బొల్లసాని క
౧౧ తిధమ్మ్రెవుగా వి
౧౨ మలమతి నెట్ట
౧౩ మరట్టడి గొమ
౧౪ ఱొప్పంగ దివ్య
౧౫ పెట్టె గోత్రిము
౧౬ పెలుగను॥ స్వ
౧౭ స్తి స(శ)క వష౯ంబు
౧౮ లు ౧౧౫ (౭*) గునే
౧౯ (౧) టి కొత్తిక బహు
౨౦ ల పంచమి గు
౨౧ రువారం నాండు
౨౨ పెలిగండ్ల ఎట్టి(మ)
౨౩ రెడ్డి ఊండపెల్లి
౨౪ యనంతశయ
౨౫ నదేవరకు అఖ
౨౬ ండ దీపమునకు
౨౭ నిచ్చిన మోదలు
౨౮ ౨౫ వీనిం జేకొని
౨౯ కుప్పన బోయుం
౩౦ డు తన పుత్రి
౩౧ పవిత్రికం నిత్య
౩౨ న ం నెయి పోయం
౩౩ గలవాండు *

౨. రట్టడికము - రడ్రికము - రట్టడము.

'రట్టడి,' 'రెడ్డి,' 'రడ్డి' పదములు తద్భావార్థవిహితముగా 'ఇక,' 'రిక' ప్రత్యయాలతో చేరి, 'రట్టడికము,' 'రడ్రికము,' 'రడ్డికము' ఒకప్పుడు 'రట్టడము' అను వివిధరూపములతో, ఆంధ్రవాఙ్మయములోను, ప్రాచీనాంధ్ర శాసనములలోను ప్రయోగములు కనబడుచున్న శాసనములలోని ప్రయోగములు ప్రత్యేకముగ ననుబంధమునందు పరిశీలింప నగును. మనము 'రట్టడికము,' 'రడ్డికము,' 'రట్టడము' అనుపదములనర్థము గ్రహించుకొన్నప్పుడు "రడ్డి", "రెడ్డి" పదముల కర్థము సులభముగ తెలుసుకొనవచ్చును. సారస్వతములో 'రెడ్డికము' ప్రయోగమును ఈ దిగువ చూపుచున్నాను.

---

* ఈశాసనపుస్తకలు దయతోనిచ్చిన మదరాసు ఎపిగ్రాఫికల్ డిపార్టుమెంటు వారికి నేను కృతజ్ఞుడను.

No. 77 of 1917 *Madras Epigraphical Collections* dated S. S. 1157

"విప్పర్ల గోత్రేశ్వరుండును, వీరనారాయణ కేదారదేవ సాళ్వ మల్లిఖార్జునదేవ పరిముఖకొంకణ ఘూర్జర .....ఖండన, పరిచండాట్టలూరిభండనకీడాపరితోషిత కరికాలచోళదత్త చామరద్వయ వైరిగజాంకుశ మహాబిరుదుండును, శరణాగతవరదుండును, సుబ్బణి...రాయ పాణిమహీపాల భంజన..... దీచూరకాది వివిధకులబిరుదధుర్యుండును, చోళకటక రాజ్య ప్రతిష్ఠాపనాచార్యుండును, నగు జూపతి కొండలరాయ విభుండు పులికాలి యెట్టిద పులితోలుపక్కరబిరుసు రెడ్డికంబును గలిగి రాజ్యంబు సేయు..."*

చంద్రికాపరిణయములోని యుదాహరణము ననుసరించి 'రెడ్డిక' మనగా నొక యధికారపదవియని యూహమగుచున్నది. ఇక శాసనములలోనున్న ప్రయోగసందర్భములను పరిశీలింతము. తెలుగుభాగములోని 'రట్టడము'నకు సంస్కృతభాగములో 'రాష్ట్రకూట' మని శాసనలేఖకుడు, దేశ్యపదమైన 'రట్టడము'నకు 'రాష్ట్రకూట' మనే గీర్వాణరూపమును వాడెను. ప్రయోగ సందర్భమునుబట్టి ఈ 'రట్టడికము'న కర్థము, ఆంగ్లపరిభాషలో ఫీఫ్ (Fief) అను పదమునకు సరివచ్చునని నాయూహ. కొంత భూభాగమును గుత్తగా ననుభవిస్తూ, దానిపై సర్వాధికారములను జెల్లించుకొను నొక యార్థికపదవియే 'రట్టడ' మని తెలుసుకొనవచ్చును. 'రట్టడికము'న కధికారి 'రట్టడి' రట్టడియె భావార్థమున 'రట్టడిక'మయినది. అప్పుడు రట్టడి పదమునకు, నొక గ్రామముపైగాని, గ్రామకూటములపైగాని, తద్గ్రామాధికారమును, ఆపదవిని, ఆకాణాచిని, అష్టభోగ సల్విసంపదలతో† ననుభవించుట లేక వహించుట యని ప్రస్ఫుటమౌ చున్నది.

---

* ఎలకూచి బాలసరస్వతికృత చంద్రికాపరిణయములో (అముద్రితము) p. 629, Vol. II of '*A Descriptive Catalogue of the Telugu Manuscripts*'. Madras.

† (ప్రాచీనాంధ్ర) శాసనములలో భూదాన ధర్మశాసనములందు, అష్టభోగసల్విసంపదలనియు, అష్టభోగస్వామ్యములనియు, అష్టభోగతేజ స్స్వామ్యములనియు, నెనిమిది స్వత్వములు పేర్కొన బడినవి. అవి ౧ నిధి, ౨. నిక్షేప, ౩. జల, ౪. పాషాణ, ౫. అక్షీణి, ౬. ఆగామి, ౭. సిద్ధ, ౮. సాధ్యములు. శాసనపరిశోధకులు పైపదముల కాంగ్లభాషలో నీయర్థముల సూచించినారు.

అష్టభోగస్వామ్యము=Enjoyment of the whole or the eight products of an estate

నిధి=Treasure Trove

నిక్షేపము=Property deposited in land

జలము=Waters and their source

పాషాణాలు=Minerals

అక్షీణి=Actual privileges

ఆగామి=Prospective rights

సిద్ధము=The land cultivated

సాధ్యము=The produce of such kind

3. రట్టడికము - రాష్ట్రకూటము.

ప్రాచీనాంధ్ర శాసనములలోని సంస్కృతభాగమునందలి 'రాష్ట్రకూట' పదప్రయోగము తెలుగు భాగములలోని 'రట్టడిక' మనే దేశ్యపదమునకు సంస్కృతి యని తెలుసుకొనినగును. ప్రాచీనాంధ్రశాసనములుగాని, ఆంధ్రసారస్వతమునుగాని మనము పరిశీలించినప్పుడు, మనదేశములో దేశ్యశబ్దములకు గీర్వాణసంస్కారముచేసి, సారస్వతమునకును, శాసనముల లోనికిని, తత్పదముల నెక్కించుపిచ్చి, హెచ్చుగా నుండెనని తేటపడగలదు. ఉదాహరణము లందులకు వందలకొలది నియ్యవచ్చును, కాని, వినోదార్థము కొన్ని టిని వివరించుచున్నాను.

పిష్టపురము=పీఠపురము

డాకిరేమి=ద్రాక్షారామము

బెజవాడ=విజయవాడ

ఓరుగల్లు=ఏకశిలానగరము

చిలుకసముద్రము=కీరాంభోనిధి

కందుకూరు=స్కందపురము

నిరుమానూరు=నైరామనము

కర్నూలు=కందనవోలు

పెనుగొండ=ఘనశైలము

ఆర్వేలనాడు=షట్సహస్రదేశము

సల్కి=చాళుక్య

రొంపిచెఱువుపల్లి=పంకతటాకగ్రామము

మాల్ ఖేడ్=మాన్యఖేటము

దేశ్యపద మేమో తెలియనిసందర్భములో సంస్కృతరూపమును జూచి, దేశ్యపదమును గ్రహించుట దుర్ఘటకార్యమని మనవి చేయుచున్నాను. సంస్కృతపదమునకు మక్కికి మక్కిగా అర్థము చూచుకొంటే, కొన్నిటికి మాత్రము సులభసాధ్యముకాని, తెనుగులో పర్యాయ పదములు రెండు మూడున్నప్పుడు, ఇక మనకు దారియు తెన్ను గనబడదు. ఓరుగల్లునకు ఏకశిలానగరము, రొంపిచెఱువుపల్లికి పంకతటాకగ్రామము, గుడికి బారెడెచ్చుతగ్గుగ సరి పోవును. కాని డాకిరేమికి ద్రాక్షారామము, పిష్టపురమునకు పీఠపురము మొదలగువాటికి అటు కుదరదు. పైని సూచించిన పట్టికలో చిలుకసముద్రపదమునకు కీరాంభోనిధి యని సంస్కృతరూపమును చూడుడు. ఇక్కడ చిలుకకు కీరమును, సముద్రమునకు అంభోనిధి

యనియు, పదసమ్మేళన కుదిరినది. అది తెలిసినవారికే కరతలామలక మవుతుంది. ఇక తెలి యనివారికో? ఈపదము మన రెడ్డిచరిత్రమునకు సంబంధించినది. సప్తసముద్రములలో చిలుక సముద్రము కన్నదీ విన్నదీ కాకపోవడంచేత, గ్రంథకర్తకుగాని లేఖకునకుగాని చిత్తభ్రం శము చేకూరియుండవచ్చునని యెంచి, ముద్రాపకులు శ్రీనాథమహాకవి కాశీఖండకృతిలో, యతికి భంగము కలుగనీయకుండా, కీరాంభోనిధి యను చరిత్రాత్మకమైన ఒక పెద్దతటాక మును (ఇది గంజాము జిల్లాలోని రంభ యనేగ్రామమున కెదురుగానున్న పెద్ద ఉప్పునీటిసరస్సు) క్షీరాంభోనిధియని దిద్దివేసినారు. ఇంతకూ కారణము దేశ్యరూపమైన చిలుకసముద్రమునకు శ్రీనాథుడు కీరాంభోనిధి యని గీర్వాణావతార మిచ్చి, పద్యపాదములోని కెక్కించుటయు, పైని మనవిచేసుకొన్నట్లు పాలసముద్రము విన్నమాట కాబట్టి, కీరాంభోనిధి క్షీరాంభోనిధి యనియే యుండనోపునని పండితమ్మన్యులు తలపోయుటయునై, పర్యవసానము చరిత్రను గంగపాలు చేయుటయు నై ఉన్నది. శ్రీనాథుని కాశీఖండములోని ప్రథమాశ్వాసములో ౫౭ యీ పద్యమును జనువుకొన్నచో ముద్రాపకులు చేసినమార్పు తప్పని యెప్పుకొనక తప్పదు.

శా॥ ఔరా! యల్లయరెడ్డి దొడ్డవసుధాధ్యక్షుండు ధాటీచమూ
భేరీభాంకృతి ఘోర ఘోషమున నిర్భేదించె నొడ్డాది, శృం
గారంకోటయు లోతుగడ్డయును నుద్ఘాటించె నత్యుద్ధతిన్
కీరాంభోధితటంబునన్ నిలిపె దిక్కీమూజయ స్తంభముల్.

ముద్రితప్రతిలో నేటివఱకును క్షీరాంభోనిధియనియే యున్నది. సంస్కృతరూపమైన రాష్ట్రకూట పదము ననుసరించి రాష్ట్రకూటపదముల యర్థముల చూచుకొని, తెనుగున నున్న రట్టడికము, రట్టడము అనే పదముల అర్థమును గ్రహింపవచ్చునేమోయని యూహించెదము. సంస్కృత నిఘంటువులలో 'రాష్ట్ర,' 'కూట,' పదములకు నీయర్థము లున్నవి.

రాష్ట్ర=రాజ్యము, కొంతభూభాగము. (Realm; Region)

కూట=సమూహము, ఇల్లు, అపవాదము, మంత్రాంగము రాశి, అగ్రిము.

పైపదముల యర్థమునకును, రట్టడ, రట్టడిక పదములకు మనము మొదట చేసుకొన్న యర్థము నకును సమన్వయము కుదురదు.

రట్టగుట్టు - రట్టగుడి - రాష్ట్రకూటుడు.

'రట్టడము'నకుసంస్కృతరూపము 'రాష్ట్రకూటము'. ఆలాగే 'రట్టడి'కి సంస్కృతరూపమున

'రాష్ట్రకూట'. ఈ రట్టడి పదమే, ఏడెనిమిది శతాబ్దములందలి తెలుగు చోడుల శాసనములలో రట్టగుట్టు, రట్టగుడి, యను రూపములను దాల్చియుండెను.*

అనుబంధమును చూస్తే, ఈ 'రట్టగుట్టు,' 'రట్టగుడి', పదములే 'రట్టడి' పదమునకు పూర్వ రూపములనిన్నీ, ఈ'రట్టగుడి' పదమే వ్యవహారమున రట్ట+ఉడయై, రానురాను రట్టౌడ, రట్టోడ, రట్టడ, రట్టడి, రడ్డి, రెడ్డియైచివరకు కడపటిపదమె వాడుకలోకెక్కినది. 'రట్టగుట్టు', 'రట్టగుడి' పద మొక సమాసము. రట్ట+గుట్టు లేక రట్ట+గుడి యని పదములకూడిక. ఈ రెండుపదముల కర్థము మనము గమనించితిమేని, 'రాష్ట్రకూట' పదమునకును, రట్టడము, రట్టడికము, రట్టడి, రెడ్డి పదములకు అర్థమును మనము సులభముగా గ్రహింపగలుగుదుము. అప్పుడు మొదట మనము రట్టడి పదమున కిచ్చిన యర్థముతో సరిపోవుటయు సంభవించును. రట్ట, గుట్ట, గుడి యనునవి దేశ్యపదములు, పై పదముల కర్థము నిఘంటువుల ననుసరించియు, శాసనసందర్భములబట్టియు, సీదిగువ నిచ్చుచున్నాను.

రట్ట = reign, kingdom, empire, country, realm.
(*Pali-English Dictionary* by Rhys Davids and William Stede.)

రట్ట = kingdom, realm, conntry, district. land.
Pali-English Dictionary by Childers.

గుట్ట / గుట్టిక = A guardian; a town watchman, the chief constable.
Pali-English Dictionary by Rhys Davids and William Stede.

గుట్టు = Lease or lessee
Epigraphia Indica, Vol. VIII, p. 138 N.

తెనుగులో 'గుట్ట' పద మీయర్థమున నిప్పుడులేదు కాని, గుత్త యనే రూపమును దాల్చి, పైయర్థమునసే ఉన్నది.

గుట్టి / గుట్టిక / గుట్టె = A contract; a monopoly of Tenure; an exclusive right to sale or supply of anyconomodity; Farm; Rent; an income of uariable amount sold or let out for a fixed seen.
(*A Kissamwar Glossary* by K. Narasinga Rao; Glossary of *Revenue Terms and phrases* by Wilson)

---

* "*Raṭṭagudi* is an historic title largely used in the epigraphs under reference. Its significance as indicated by the context appears to justify our correcting it with the latter Sanskrit word *Rāshṭrakūṭa* which has been explained in the sense 'the head

పైన వివరించిన 'రట్ట', 'గుట్టు' అను రెండుపదముల కర్థమును సమన్వయించుకొని, 'రట్టగుట్టు' 'రట్టగుడి' పదమునకర్థము పరిశీలింతము 'రట్టగుట్టు' అనగా, కొంతభూమిని గుత్తగా గొని, దానిపై సర్వస్వత్వముల ననుభవించు నధికారియని నిర్ణయించుకొనవచ్చును. 'రట్టడ' మనగా కట్టుబడిమాన్యము స్థితి, (Feif) 'రట్టగుడి' యనగా రట్టడమున కధికారి, లేక రట్టడ మనుభవించువాడు ఒక విధమైన పాలెగాడు మొఖాసాదారు (Feudatory) [ఈరట్టగాండ్లు కుటుంబినులు అనగా కాపులు లేక వ్యవసాయదార్లు (Peasants or cultivators) వీరి ముఖ్య వృత్తి వ్యవసాయము]

కుటుంబిను లెవరు ?

కుటుంబిక పదమున కర్థము మనము ఈసందర్భములో పరిశోధించ వలసియున్నది. పూర్వచాళుక్య, గాంగశాసనములలోను, మఱికొన్నిటిలోను, దేశీయుల సంబోధించుచు వ్రాయించిన ఘట్టములలో "విషయనివాసినః కుటుంబినః", లేక, "విషయనివాసినో రాష్ట్ర కూటపర్యంత కుటుంబిన స్సర్వా సమాహూయ" యని రాష్ట్రకూటప్రముఖులగు కుటుంబినుల పరిశంస కలదు. ప్రాకృతభాషలోని, 'కుటుంబిక'పదమే సంస్కృతభాషలో 'కుటుంబిన్' పదమయ్యెను. కుటుంబిన్ పదమునకు భూస్వామి, సేద్యకాడు అనియే యర్థము. *


నిఘంటువులో స్థితివంతుడు, భూస్వామి, కుటుంబములో పెద్ద, కాపు, వ్యవసాయదారుడు అని యర్థము లున్నవి శాసనములలోని సంబోధనకర్థము విషయ నివాసులైన రాష్ట్రకూట పర్యంతులగు భూస్వాములు లేక వ్యవసాయదార్లు అని యర్థము. కొన్నిశాసన ములందు కుటుంబినః పదమునకు బదులుగా 'కర్షకాః' అని పర్యాయపదప్రయోగ ముండుట చేత, కుటుంబినపదము వ్యవసాయదారునే నిర్దేశించుచున్నదని నే నూహించు చున్నాను. రాష్ట్రకూటులనగా రట్టడముల కధికారులగు రట్టడ్లు అనియు, రాష్ట్రకూట పర్యంతు లనగా రట్టడిశ్రేష్ఠులనియు స్పష్టము కాగలదు. వీరు కుటుంబినులు. కావున రాష్ట్రకూట, రట్టడి పద ములు వృత్తివాచకములు. వృత్తితోకూడ నధికారమును సంక్రమించుటచేత తరువాత శాస నములలో నేమి, సాహిత్యములో నేమి ఈరట్టడిపదము నధికారద్యోతకమై చూపట్టుచున్నది.

---

man of a village'. The following other variants of *Raṭṭaguḍlu* are also found in the Chōḷa records of the Cuddapah district (1) *Raṭṭeḍlu*. (2) *Raṭṭagutta*, (3) *Raṭṭaḍlu*" *Epigraphia Indica*, Vol. XI, p 343.

* A man of property, a land-lord, the head of a family, a peasant, a cultivator. *Vide Pali-English Dictionary* by Rhys Davids and William Stede.

రెడ్డిపదోత్పత్తి వికాసము నీక్రిందివిధముగ నిర్ణయించుట కిప్పుడు వలనుపడుచున్నది.



రట్టగుట్టు, రట్టగుడి, రట్టడి పదములె రాష్ట్రకూట పదమయ్యెను. రాష్ట్రకూట పదము రట్టగుట్టు కాలేము. రాష్ట్రకూట పదములోని రాష్ట్ర+కూట పదములకును, రట్టగుట్టు పదములోని రట్ట+కుట్టు పదములకును పరస్పరసంబంధము సంపూర్ణముగాలేదు. 'రట్ట' పదమునకు రాష్ట్ర" పదము సంస్కృతరూపము. రెంటికిని అర్థములో సమన్వయము కలుగుచున్నది. కాని గుట్టు పదమునకును, కూట పదమునకును, అర్థములందు వ్యత్యాసమున్నది. కావున రాష్ట్ర+కూట పదముల కర్థము సంపూర్ణముగా తెనుగు రట్ట+గుట్టు పదములయర్థములతో సమన్వయింపజేయుట సమంజసము కాదు.

రాష్ట్రకూట పదమునకు శాసనపరిశోధకు లిచ్చిన యర్థము.

"రాష్ట్రకూట పరిముఖాక కుటుంబినః" అను సంస్కృతవాక్యభాగమునకు, శాసన పరిశోధకులుఆంగ్లభాషలో"House-holders Viz., the heads of provinces"అని తర్జుమాచేసిరి. అనగా గృహస్థులగు రాష్ట్రములయొక్క పెద్దలు లేక నాయకులు అని వారి సూచన. వారు వ్రాసిన యర్థము అసందర్భము, అసంపూర్ణము, అని స్పష్టముగా చెప్పగలను. "కుటుంబినః" పదమునకు గృహస్థులని యర్థము సందర్భముగాలేదు ఇచ్చట సేద్యకాండ్రు, వ్యవసాయదార్లు అనియే యర్థము చెప్పవలసి యున్నది.

శాసనపరిశోధకులు రాష్ట్రకూట పదములోని రాష్ట్రకూటులు అను రెండుపదముల కర్థము గలిపి, రాష్ట్రము లందలి పెద్దలు అని భావించుకొని, వీరిని వ్యవసాయదారులని యూహించుకొనుట సమంజసముగా నుండదని యెంచి, 'కుటుంబినః' పదమునకు గృహస్థని భావము కూడ కలదు కావున, వారిచ్చిన రాష్ట్రకూట పదార్థమునకు సందర్భానుసారముగా గృహస్థులనుగర్థమే కుటుంబినులను పదమున కిచ్చిరి. కొన్ని ఉదాహరణముల నిచ్చుచున్నాను.

౧. సర్వలోకాశ్రియ శ్రీ విష్ణువర్ధన మహారాజాధిరాజ, రాజపరమేశ్వర, పరమభట్టా రక, పరమబ్రహ్మణ్య, కిడ్లేరువాటి విషయనివాసినో రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుంబినః ఇత్థ మాజ్ఞాపయతి॥

"The illustrious Vishṇuvardhana, the king of great kings, the supreme master, the supreme lord, the most pious one, thus issues his command to the house-holders *viz.*, the heads of provinces, who inhabited the district of Kanderuvati".

౨. సర్వలోకాశ్రియ శ్రీ విష్ణువర్ధన మహారాజాధిరాజ, రాజపరమేశ్వరః పరమ భట్టారకః, పరమబ్రహ్మణ్య శ్రీ వీరచోడదేవః గుద్దవాటివిషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుంబిన స్సర్వాన్ సమాహూయ మంత్రి పురోహిత సేనాపతి యువరాజ ద్వైవారికసమక్ష మిత్థ మాజ్ఞాపయతి॥

The illustrious Vishṇuvardhana having called together all the householders, *viz.*, heads of provinces etc., who inhabit the district of Guddavati, thus issues his commands in the presence of ministers, the family priest, the commander of the army the heir-apparent and door-keeper*

వారు రాష్ట్రకూట ప్రముఖా అను పదములోని రాష్ట్రకూటపదమునకు రాష్ట్రముల నాయకులు, రాష్ట్రములోని పెద్దలు అని యర్థమును జెప్పి, ప్రముఖాన్ అను పదమును భాషాం తరీకరణములో వదలివేసిరి. ఈతబ్బిబ్బుల కంతకును కారణము రాష్ట్రకూట పదమునకుత్పత్తి యన్వేషింపక పోవుటయే. రట్టగుట్టు, రట్టడముల కర్థము తెలిసినప్పుడు, వీటి సంస్కృతా వతారమైన రాష్ట్రకూటపదభావముదురవగాహముకాదు. "రాష్ట్రకూటప్రముఖా కుటుంబినః" అను వాక్యమునకు సరియైనభావము, కర్షకులైన రట్టడిశ్రేష్ఠులు, లేక రెడ్డి ప్రముఖులుఅనియే.

ఈ సందర్భమున వైద్యాపండితుడు (C. V. Vaidya) వ్రాసిన హిందూదేశచరిత్రలో, పూర్వ చాళుక్యులను గూర్చి వ్రాయు నవసరమున, రాష్ట్రకూట పదమును గూర్చి ఆయన వ్రాసిన విషయము చదువరులు తెలుసుకొనవలసియున్నది. ఆ పండితుడు చేసిన చర్చవల్ల శాసనపరిశోధకులు, రాష్ట్రకూటపదమున కిచ్చిన యర్థము దుష్టమని స్పష్ట మవుచున్నది. శ్రీ వైద్యాపండితుడు, రాష్ట్రకూటుడనగా గ్రామాధిపతి యనియు, మహారాష్ట్రదేశమందున్న దేశపాండ్యా, దేశముఖ్ అను పదవికి తుల్యమైనదనియు, వక్కాణించి, తుదకు రాష్ట్రకూటు డనగా శుల్కమును వసూలుచేయు నుద్యోగి యని నిరూపించిరి.*

---

* *South Indian Inscriptions*, Vol. I, pp. 35, 46, & 60.

* C. V. Vaidya's *History of Medieval India*, Vol. I, pp. 306-307.

"Now the word 'Rāshṭrakūṭapramukhān' is singular in these Eastern Chḷukyan grants and is not found in any of the grants of ancient kingdoms of India. What does it mean? It is translated as 'Heads of Provinces' in the *Indian Antiquary*. But this is not quite acceptable. A *vishaya* is the lowest division and above it comes *rāshṭra* or *bhukti* and so on. The word '*rāshṭra* too occurs in these grants, *e. g.*, Krama *rāshṭra* and apparently shows a division larger than *vishaya*. Rashṭrakūṭa originally means heads of provinces but *rāshṭra* cannot come under *vishaya*. Of course we have a district due to the fact that 'Rāshṭrakūṭa' is not the name of a family as many think or thought, but it is the name of an office and is an exact equivalent of the modern 'Dēshmukh' or 'Dēshpāṇḍē' (Head patil or Head-writer) They are the higher officers of the District not the Taluk.....However, whether Rāshṭrakūṭa indica tes Maharatta people or not, this word Rāshṭrakūṭa occurring in the Eastern Chāḷukyan grants throws full light on the origin of the name of Rāshṭrakūṭa and shows that it means nothing more than a revenue official like the Dēshmukh of the modern days".

శ్రీ వైద్యపండితుడిచ్చిన యర్థము కొంతవఱకు సరిగా నున్నది. రాష్ట్రకూటపదము, వృత్తివాచకమును, నధికారసూచకమునై, రెండును మేళవించిన యొక స్వల్పగ్రామాధిపత్యమును నిర్దేశించుచుండెను.

పూర్వచాళుక్య శాసనములలోని రాష్ట్రకూటపదము-రాష్ట్రకూటరాజవంశము.

పూర్వచాళుక్య శాసనములలోని రాష్ట్రకూటపదమును, రాష్ట్రకూట రాజవంశములోని వంశవాచకమైన రాష్ట్రకూటపదమునొక్కటికావు. పూర్వచాళుక్యులకును, రాష్ట్రకూటులకును పరస్పరయుద్ధములు తొమ్మిదవశతాబ్దమునుండి ప్రారంభమయ్యెను. చాళుక్య నృపాలుడైన నరేంద్రమృగరాజు, విజయాదిత్యుడు, చాళుక్యభీముడు, రాష్ట్రకూట భూపాలురగు గోవింద రాజు, అమోఘవర్షుడు, కృష్ణరాజు ఒకరితో నొకరు పోరాడుచుండిరి. చాళుక్యుల రాజ్యముపై, రాష్ట్రకూటులు దండెత్తి రాకపూర్వమే, చాళుక్యరాజులు రాష్ట్రకూటుల నుద్దేశించుచు వ్రాయించిన శాసనము లున్నవి. చాళుక్యశాసనములలోని రాష్ట్రకూటులు విషయనివాసులై, సామంతులైన యధికార వర్గమునకు చెందినవారు. చాళుక్యులతో కలహించుచుండిన రాష్ట్రకూటులు, రాజవంశజులై, మాన్యఖేటమును రాజధానిగా మహారాష్ట్ర దేశమును పాలించిన విషయానంతర దేశాధిపతులైన వైరివీరులు. వీరికి చాళుక్యులశాసనములలో రట్టులుగ పేరిడిరి. చాళుక్యనృపాలుడైన నరేంద్రమృగరాజు గాంగులతోడను, రాష్ట్రకూటులతోడను పండ్రెండు సంవత్సరములు సంగ్రామము సల్పి, మూడవయింటి ఈశ్వరాలయములను నిర్మించినట్లు, మొగటి అమ్మరాజు గుంటూరు శాసనములో నున్నది. ఆ శాసనములోని ఈ క్రింది శ్లోకమును జూడుము.

శ్లో॥ గంగరట్ట బలై స్సార్ధమ్ ద్వాదశాబ్దా నహార్నిశమ్
భుజార్జితబలం ఖడ్గసహాయో నయవిక్రమైః॥
అష్టోత్తరం యుద్ధశతం యుధ్వా శంభోర్నవాలయాన్
తత్సంఖ్యయా ఒకరో ద్వీరో విజయాదిత్యభూపతిః[1] ॥

శ్లోకములోని రట్టపదమె రాష్ట్రకూటులను సూచించుచున్నది. మొదటి అమ్మరాజు యొక్క ఏడూరు శాసనములో గుణగ విజయాదిత్యుని తర్వాత రట్టులు లేక రాష్ట్రకూట రాజులు ఆంధ్రదేశ మాక్రమింప యత్నించినట్లును, వారిని చాళుక్యభీము డోడించి రాజ్యారూఢుడయినట్లును వర్ణింపబడినది.[2] పూర్వ చాళుక్యరాజుల శాసనములలో పేర్కొనబడ్డ రట్టులు, రాష్ట్రకూటరాజులని డాక్టరు ఫ్లీటు (Dr. fleet) దొర వక్కాణించి యున్నాడు.[3] అదియునుగాక, పూర్వచాళుక్యరాజైన రెండవ అమ్మరాజ విజయాదిత్యుని సామంతుడును, నతవాటిసీమాపరిపాలకుడును అయిన కాకర్త్యగుండన వ్రాయించిన ఒక శాసనములో తనవంశమునుగూర్చి "సామన్త వొడ్డి సంజ్ఞికుల మాసీత్" అని చెప్పుకొని, తనతండ్రి ఎఱ్ఱియ రాష్ట్రకూటు డైనట్లును, తాతగుండియ రాష్ట్రకూటుడైనట్లును వ్రాయించెను. తానుగూర్చి "గుండ్యనార్యః, కాకత్య గుండ్యననామధేయః" అని వ్రాయించుకొనెను. ఈ శాసనములలోని రాష్ట్రకూటపదము జాతి లేక వంశవాచకముగా ప్రయోగింప బడలేదని స్పష్టము ఈ శాసనమునుగూర్చి, ఆంధ్రచరిత్ర చతురాననుడు నూతనముగా వ్రాసి ప్రకటించిన కాకతీయాంధ్రయుగ చరిత్రములో వేఱొక సందర్భములో చర్చించి యుండెను.[4] రాష్ట్ర

---

1 ప్రథమచాళుక్యభీముని ఆత్తలి కామిశాసనము ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక సం ౧౧. పుట ౨౯౬ ఈ శాసనసంపాదకులైన శ్రీరామయ్య పంతులుగారు, పైని వివరింపబడిన శ్లోకమును, ఉపోద్ఘాతములో వ్రాసిరి,

2 "The *rattas* mentioned in the grant were Rāshṭrakūṭas themselves". *South Indian Inscriptions*, Vol. I, p. 37.

3 "The *rattas* here spoken of, are the wellknown Rāshṭrakūṭas of Malkhed of whom the reigning kings were Gunḍa III at the beginning of the reign of Vijayāditya II and Amōghavarsha I later on". The Eastern Chronology by Dr. Fleet, *vide* p. 101 of *Indian Antiquary*, Vol. XX.

4 కాకతీయాంధ్రయుగచరిత్రము. పు. ౨౩—౨౪.

"The chiefs of a subordinate family called 'Sāmantavoḍḍi' are here mentioned The first of these was Guṇḍiya-Rāshṭrakuṭa; his son was Eriya-Rāshṭrakūṭa and his son by Vandyamāmba was Guṇḍanārya, also called Kākatya Guṇḍyana. At the instance of the chief was granted to the Brahman Dōmana the village Mangallu on the occasion of the summer solstice". Para 24 of *Madras Epigraphical Report* for 1916-17, Amma II.

కూటపదము ఉద్యోగవాచకమని గ్రహింప వలెను. ఇంతవఱకు గ్రహించిన విషయమేమనగా చాళుక్యులశాసనములలోని రాష్ట్రకూటపదము జాతివాచకము కాదనుటయే. అది వృత్తి వాచకము. ఉద్యోగసూచకము. తూర్పుచాళుక్యులు రాష్ట్రకూట రాజవంశజులను రట్టులను గాను, విషయనివాసులగు రట్టడిక్షేత్రములను రాష్ట్రకూటపరిముఖులనుగాను శాసనములలో వ్యవహరించిరి. ఈ రాష్ట్రకూటపదముల రెంటికిని అక్షరసామ్యమె కాని అర్థసామ్యమేమియును లేదు.

రెడ్డి—నాయకపదములు.

రెడ్డిపద మధికారార్థమున సహితము వాడుకలోనున్నట్లు పండ్రెండవశతాబ్దమునందలి కొన్ని తెలుగు శాసనములబట్టి తెలియుచున్నది. ఉదాహరణముగ నీక్రింది రెండు శాసనములు చూపుచున్నాను.

౧

శ్రీ మచ్చుతర్థవంశేస్మి న్నూకినార్యస్య నందనః।
ఆసీ ద్వీరపరెడ్డి రితి విఖ్యాతో వినయాకరః।
తస్య లక్ష్మీసమానాయా లక్ష్మాంబాయా మభూ త్సుతా।
సతీ నూరమదే వీందువదనా వనితో త్తమా।

శ్రీ మన్మహామండలేశ్వర ఒడ్డాది జయంతిరాజుగొడుకు అర్జునదేవనిదేవి యైన శ్రీ మదాహవరామమున పెదమునూంటి ప్రేకేటి వీరపనాయకుని కూతురు నూరమదేవి.

౨

శ్రీ మచ్చాతుర్థవంశేస్మి న్మల్లినాయకనందనః।
ఆసీ ల్శ్రీ భీమరెడ్డీతి విఖ్యాతో వినయాకరః॥

పై రెండు శాసనములలో మొదటిదానిలో సంస్కృతభాగమున వీరపరెడ్డిని తెలుగు భాగమున వీరపనాయకుడుగాను, రెండవదానిలో మల్లినాయకుని కుమారుని భీమరెడ్డిగాను పేర్కొనడం పరిశీలించినపుడు రెడ్డి—నాయక పదములు సమానార్థముగ వాడుకలో నున్నట్లూహింపవచ్చును. *

---

* *South Indian Inscriptions*, Vol. IV, Nos. 1043 and 1178.

రెడ్లు—రాష్ట్రకూట వంశము.

రెడ్డికులనిర్ణయచంద్రిక యను గ్రంథములోనూ, పట్టమట్ట సోమయాజికృత సూత సంహిత కావ్య పీఠికలోనూ కాకతీయ మహాదేవరాజుసామంతుడును, కల్వకొలని పురాధీశ్వరుడును, ఇమ్మడిదేవరంగారిపుత్రుడునగు ప్రోలరెడ్డి దండనాయకునిశాసనమొకటి ప్రకటింపబడి ఉన్నది. ఆ శాసనము శా. శ. ౧౨౭౮ యగు అక్షయసంవత్సర చైత్రశుద్ధ పౌర్ణమీశుక్ర వారమునాడు శ్రీ హంపీ నృసింహదేవరకు అలంకారముగ రజితకవచము సమర్పించి వ్రాయించిన శాసనము. శాసనములోని వంశానుక్రమము ఈ దిగువ నిచ్చుచున్నాను.

బ్రహ్మ — మరీచి — కశ్యపుడు — సూర్యుడు — వైవస్వతుడు — ఇక్ష్వాకుడు — రఘుమహారాజు — అజమహారాజు — దశరథుడు — రాముడు — కుశుడు — నభుడు — పుండరీకుడు — క్షేమధన్వుడు — సుమిత్రుడు — విశ్వావసుడు — రాష్ట్రకూటుడు — ఇమ్మడిదేవరెడ్డి — ప్రోలరెడ్డి

పై వంశానుక్రమమును వ్రాయించుకొన్న రెడ్డిప్రముఖుని, శాసనకర్తయైన కవిశిరోమణిని వేనోళ్ళ పొగడినా తనివి తీరదు. ఇట్టి వంశానుక్రమములు, శాసనప్రశస్తులు, చరిత్రకారులకు కొత్తలుకావు. పురాణపురుషులనూ,నవగ్రహాల్నీ జోడించి,తమ పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకొనుట దుర్ఘటమవడంచేత, ఆశ్రితులైన కవిరాజులచే వంశానుక్రమణికలు వ్రాయించి, పురాణములు, ఖగోళశాస్త్రము, చరిత్రమును, కలగాపులగము చేసిన్యాయమైన చరిత్ర వృత్తాంతము గోదావరిలో కలిపెడి చాకచక్యము మన రెడ్డిమండలీకుని నొసటనే బ్రహ్మ వ్రాసియుండలేదు. అట్టి వంశానుక్రమములు ప్రతి రాజవంశమునకునూ గలవు. రాష్ట్రకూటాన్వయ రాజశిఖామణులు తాము యదువంశమున సాత్యకిసంతతిలో వాడైన రాష్ట్రకూట సంతతివారమని చెప్పుకొనిరి. మన రెడ్డినాయకుడు ఇక్ష్వాకువంశములోని రాష్ట్రకూటుని వంశములోనివాడనని చెప్పుకొనెను. రాష్ట్రకూటరాజుల వంశానుక్రమ మిక్రింది విధముగ నున్నది. *

చంద్రుడు
|
యదువు
|
సాత్యకి
|
రట్టుడు
లట్ట
|
రాష్ట్రకూటుడు

---

* *The Early History of the Deccan*, p. 85.

రాష్ట్రకూటులు రథికులు అను తెగవారుగా నుండి, వారు క్రమక్రమముగా బలదర్ప శౌర్యములచే, వీరభోజ్యములగు రాజ్యములను సంపాదించి, పరిపాలకులై, రాష్ట్రకూటులను ప్రఖ్యాతనామమును దాల్చిరి. * కుటుంబినులైన రాష్ట్రకూటులు, మొదట రట్టగుడు తర్వాత రాష్ట్రకూటులైనట్లే, రాజవంశమువారైన రాష్ట్రకూటులు మొదట రథికులై, రట్టులై, తర్వాత రాష్ట్రకూటులైరి. రట్టుడు రాష్ట్రకూటుడు ఒక పురుషుని నామములు గావు. అవి ఒక జాతిపేర్లు.

ఈ రెడ్డిపదము క్షత్రియవాచకమగు రాట్శబ్దభవము కాదు. రాట్శబ్దభవమైన తేడు ఆతేడుశబ్దపరిణామమైన పదమును గాదు. క్షత్రియోచితమైన దేశాధిపత్యము, రెడ్డివాచ్యులైన నరపాలురు వహించినంతమాత్రాన, వీరు క్షత్రియులని యూహించుటయు, ఆయూహానుగుణముగ, రెడ్డిశబ్దము రాట్శబ్దపరిణామమని ప్రతిపాదించుటయు సత్యమైన చరిత్రకు ప్రతిబంధకమైన దని మనవి చేయుచున్నాను.

ఇంతవరకు వ్రాసిన సిద్ధాంతమును సంక్షిప్తముగ జెప్పి, వ్యాసమును ముగిస్తాను. ఏడెనిమిది శతాబ్దములలో ఆంధ్రదేశములో రట్టగుడ్లు లేక రట్టగుట్లు అను తెగవారుండిరి. వీరె రట్టడులైరి. వీరు రట్టడము లనుచిన్న భూభాగముల కధికారులై, వానిని గుత్తగా ననుభవించుచుండిరి. ఆకాలమునందురట్టడములనునవి ఒకవిధమైన ఆర్థికసంస్థలు. ఆరట్టడములు వీరు అష్టభోగస్వామ్యములు గలిగి అనుభవించు చుండిరి. వీరి ముఖ్యవృత్తి మొదట వ్యవసాయము. రట్టడముల కధికారులురట్టడులు, రడ్డులు, రెడ్లుఅయిరి. మహారాజులు భూదానశాసనములవ్రాయించినప్పుడు, ఈరట్టడిప్రముఖులను, లేక రాష్ట్రకూటప్రముఖులను రావించి వారిసమక్షమునసే, దానముల ధారపోసే ఆచార ముండెడిది. వీరు విషయ నివాసులలో పలుకుబడి కలవారు. వీరికి అధికారములు సంక్రమించి గ్రామ, లేక విషయాధిపతులై, తర్వాత రట్టడ్ల సంతతివారై బాహుబలశౌర్యములచే మాండలికులై, స్వాతంత్ర్యమును వహించి, క్షత్రియోచితమైన ప్రజాపాలనము జనరంజకముగ సాగించి, ఆంధ్ర భూమండలము నందఖండ యశమునుజెంది, కీర్తికాయులైరి. ఇప్పుడీరెడ్డి పదము వృత్తివాచకముగా కాక, జాతిద్యోతకమై ఆంధ్రదేశములో వ్యవహరింప బడుచున్నది.

---

* The House and Nationality of the Rāshṭrakūṭas of Malkhed: Proceedings of the All-India Oriental Conference, Patna, pp. 65–73.

అనుబంధము.

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
రట్టగుడి	మాత్పీడుగు రట్టగుడ్లు	ఏడవ శతాబ్దము లేక ఎనిమిదవ శతాబ్దము.	Epigraphical Collections No 384 of 1904
	కురుమారి రట్టగుళ్లు		Epigraphical Collections No. 337 of 1905
	అరవళమహేంద్ర రట్టగుడి		Epigraphical Collections No 798 of 1917
	వల్లవ రట్టగుడి		Epigraphical Collections No. 400 of 1904
	చల్కిరట్టగుడి		do. do.
	రాజేంద్ర చోళదేవ రట్టగుడి		Epigraphical Collections No. 295 1922
	కొమ్మయరట్టగుడి		(ఇది కన్నడశాసనము)
రట్టోటి	(పోలమ రట్టోటి	836 (శా.శ)	No. 675 of stone inscriptions copied in 1917 (కోటపాడు-కర్నూలుజిల్లా)
రద్దొడి	వంకియరద్దోడి	పదియవ	పొదిలి శాసనము-22
రాదోడు	చామండరాదోడు	శతాబ్దము	నెల్లూరి జిల్లాశాసన సంపుటములు
రాదొడ్డి	కొల్లియరాదోడ్డి		
రటోడి	రటోడికాపులు	డిటో	కందుకూరు శాసనము, 67
			నెల్లూరు జిల్లాశాసన సంపుటములు
	మన్నియసామిత్యామెల్ల రట్టొడ్డకు		శక్తివర్మపృభుబట్టుశాసనము ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక సంపుటము, 2. సంచిక 4.

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
	భీమరట్టోడి రట్టోడకి ఏనుకూకలు	పదియవ శతాబ్దము	*S.I.I.*, Vol. VI, No. 115. గురిందగుంట శాసనము *J.A.H.R.* Society, Vol. I, Part II, p. 82.
రట్టడి	శ్రీభీమేశ్వర మహాదేవరయా నదీనిక సాక్షి. కత్తెప్పన విట్టప రట్టడియుంబోనిరట్టడియుం నడ కుదురిసురపరట్టడియుం అన్డపురి అయితమ రట్టడియుం		గొంకరాజు శాసనము *S.I.I.*, Vol. IV, No. 1174
	గుడ్డవాదినాంటి కడులనాంటి దుగ్గూదికి రట్టడికము. ముందటి రట్టడ్లు శ్రీభీమేశ్వర మహా దేవర పరియలమున		*S.I.I.*, Vol. IV, No. 1288.
	యంగిరట్టడి ఎఱుయమ రట్టడి	1080 (శా. శ.)	No. 114 of Stone Inscriptions copied in 1917.
	కమ్మనాట్లిలోని చిలగ్గరమున రట్టడి	1084 (శా. శ)	*S.I.I.*, Vol. VI, No. 168.
రట్టడికము	గుద్దవాది నాట్లికడలు నా...	1032 (శా. శ.)	do do. No. 1029.
	నపల్లి రట్టడికము నాలవుపాలు		
	గుద్దవాది నాంటి కడల నాంటి దుగ్గూదికి రట్టడికము		do. do. No. 1288.

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
	శ్రీభీమేశ్వరమహాదేవరకు పిట్ట మకొడ్కు మడపలి నూంకాండి యైయిన మగధరాయ జేప్రోలు నాండ్లం దమరట్టడికమున కవడ్డి రట్టడికమున ఆలమునకు	1044 (శా. శ.)	S. I. I. Vol. IV No. 1250.
	మహేశ్వర దేవర దేవదానమైన వేల్పూరిం రట్టడికము	1054 (శా. శ.)	do. do. No. 1248.
	రట్టడికాము ప్రతి గ్రహించ్చి అష్టభోగ నల్విసంపదలతో	1075 (శా. శ.)	do. do. No. 1186,
	అణ్ణమూరి రట్టడికములతోం అష్టభోగ నల్విసంపదలతో		
	మావిణ్డివాడ మా రట్టడికము వలయుచుట్ట అలము ఏనువుట్లు నేల	1057 (శా. శ.)	do. do. No. 1323.
రడ్డికము	శ్రీ భీమేశ్వరమహాదేవరదాన మైన పండ్రువాడ అలము రడ్డికము అష్టభోగ నల్విసంపదల తోంగ్రూడ జేపటి నివేద్యము నకు నిచ్చితిమి	1175 (శా. శ)	do. do. No. 1371.
రడ్డికము	బెజవాడ రడ్డికమును	1087 (శా. శ.)	do. do. No. 737.

పదము.	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
	సురపరడ్డినిచితిమి రడ్డికంసేను	1053 (శా. శ.)	S. I. I. Vol. IV No. 762.
రట్టడము	శ్రీభీమనాథప్రభుం దాక్షా రామ పురే సతా మనుదినం విద్యాదికార్యేఽపిణ్యభోక్తుం తత్ప్రమఠం విధాయ విధివత భక్త్యా తా నా మి హ క్రుం దొట్లాగ్రామే రాష్ట్రకూటంసభో గంవెల్లగ్రామేవన్నసక్షేత్ర... గుద్దవాదినాంటి కుంబుటం రట్టడము యష్టభోగ సల్వినంప దులతోంగూడ విలిచివెల్లయం దులపన్న సయన్ని వట్ల విలిచి		do. do. No. 1281.
	సతుగుద్దవాదివిషయే కొప్పల్లి గ్రామ రాష్ట్రకూటం క్రీత్వా ప్రాదాదాచంద్రార్కకాం విం శతిశివయోగినాం చ నిత్యం భోక్తుం.		do. do. No. 1237.
రడి	నడ్పిరడి పోలిరడి	1160 (శా. శ.)	do. do. No. 721
	గడలునాట్లిలోని మంజేటి గం గిరడి	1065 (శా. శ.)	do. do. No. 1361
	దాడికొమ్మిరడి తమ తండ్రి నారపరడికి	1132 (శా. శ.)	do. do. No. 767

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
రడ్డి	శ్రీమహాదేవరకు ఊడపరడి మలిరడ్డి	1198 (శా. శ.)	S. I. I. Vol. IV No. 768.
	పోలిరడి	1217-18 A. D.	కావలి No. 31 నెల్లూరి జిల్లా శాసనసంపుటములు.
	సూరపరడ్డి, పోతిరడ్డి	1053 (శా. శ.)	*S.I.I.*, Vol. IV, No 762
	వీసిజియమావిండి సబ్బరడ్డి	1054 (శా. శ.)	do do. No. 667
	బొల్లిరడ్డి కొడుకు సురపరడ్డి	1112 (శా. శ.)	do do. No 790
	బ్రిమ్మరడ్డి కొడుకు అమరిరడ్డి	1125 (శా. శ.)	do. do. No 791
	కాకతిరాజ్య సమర్థుం డైన రేచరుద్రిరడ్డి	1134 (శా. శ.)	do. do. No. 1117
	పోలిరడ్డి	1273-74 (A. D.)	ఒంగోలు No. 101 నెల్లూరిజిల్లా శాసనసంపుటములు.
	పోలిరడ్డి-నారపరడ్డి-దివిరడ్డి	1094 (శా. శ.)	*S.I.I.*, Vol. VI, No. 125
	కేతమరడ్డి-చాదిరడ్డి	1041 (శా. శ.)	do. do. No. 173
రెడ్డి	కేతిరెడ్డి-ముత్తిరెడ్డి	1053 (శా.శ.)	*S.I.I.*, Vol. IV, No 762
	ఆసీత్శ్రీభీవ రెడ్డితి విఖ్యాతో విన యాకరః	1174 (శా. శ.)	do. do. No. 1178

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
	ఆసీద్వీరపరెడ్డిరితి విఖ్యాతోవిన యాకరః	1174 (శా. శ.)	S. I. I. Vol. IV No. 1043
	కొమ్మిరెడ్డికి తమతల్లిసురసానికి తమ అన్న పోలిరెడ్డికి	1162 (శా. శ.)	do. do. No. 733
	మాంకిరెడ్డి తమతండ్రిమన్నేనికి	1204 (శా. శ.)	do. do. No. 756
	కామిరెడ్డి-సన్నపరెడ్డి	1244 (క్రీ. శ.)	O. 67 Nellore Inscriptions (ఒంగోలు)
	దేశిరెడ్డి-బమ్మిరెడ్డి- పెరుమాండిరెడ్డి-పిన్నమరెడ్డి	1290 (క్రీ. శ.)	O. 99 Nellore Inscriptions (ఒంగోలు)
	మయిలారరెడ్డి	1424 (క్రీ. శ.)	O. 104 Nellore Inscriptions (ఒంగోలు)
రాష్ట్రకూట పరిముఖాన్ కుటుంబినః	దిమిల విషయె కల్వకొండ గ్రామాధివాసినః కుటుంబినః	632 (క్రీ. శ.)	ప్రథమవిష్ణువర్ధనుని చీపురుపల్లి శాసనము. *Indian Antiquary*, Vol. XX, p. 15.
	గొమ్మలూరునామగ్రామ మధివాసతో రాష్ట్రకూట పరిముఖాన్ కుటుంబినస్సర్వాన్		
	దినకాడునామగాంమమధివాసతో రాష్ట్రకూట పరిముఖాన్ కుటుంబినస్సర్వాన్		మొదటి విజయాదిత్యుని శాసనములు. *JAHRS.*, Vol. V, pp. 51–56.
	(వాది విషయ)నివాసినో రాష్ట్రకూటపరిముఖ (ః) కుటుంబినః		నరేంద్రమృగరాజగు రెండవ విజయాదిత్యుడు (శా. శ. 716

పదము	ప్రయోగము	శాసన కాలము	ప్రమాణము
			764) *S.I.I.*, Vol. I, p. 33.
	కండేరువాటి విషయ నివాసినః సర్వా కుటుంబినః సమాహూయేతాం		మొదటి అమ్మరాజు *Indian Antiquary*, Vol. XIII. p 52.
	అత్తిలి విషయనివాసినో రాష్ట్ర కూట ప్రముఖా కుటుంబినః	814 (శా. శ.)	ప్రథమ చాళుక్య భీముని అత్తిలి తామ్రశాసనము ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక సంపుటము ౧౧ సంచిక ౬.
రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుంబినః	వెలనాండు విషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖా కుటుంబినః		రెండవ అమ్మరాజు. Amma II *Indian Antiquary* Vol. XII, pages. 91-92.
	పానునవర విషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖా సర్వా సమాహూయ		రెండవ భీముడు. Bhima II *Indian Antiquary* Vol. XIII page 213.
	అత్తిలి నాండు విషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖా నుకుటుంబినః సమహూయ		శక్తివర్మప్రభుపట్టు శాసనము ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక. రెండవ వాల్యూము పుట 410
రాష్ట్రకూట ముఖా సర్వా కషకా	అపిచ॥ నదీ మధ్యే జనపదే గ్రామనప్తతి సమ్మితే। రాష్ట్ర కూట ముఖా సర్వా కషకా...		*S. I.* Inscription. Vol. IV No. 1150.

* శ్రీ రెడ్డి రాజ ప్రశస్తి

మహాకవి, కాళ్ళకూరి హనుమంతరావు పంతులు.

శా॥ విద్యచ్చిత్త సరస్తరంగవలభీ ప్రేంఖన్మరాళంబు, పరి
జ్ఞాద్వీపుండగు కట్టమంచి కవి లింగారెడ్డి విద్యానిధిక
గద్వాల్రాజ్యరమానుషక్తయగు లక్ష్మాంబ న్మహారాణి, ను
ద్యద్విశ్రాంత యశోధనంబు లిడి పద్మాక్షుండు గాపాడుతక॥

సీ॥ ఆంధ్రసామ్రాజ్యభవ్యపతాపోగ్రవ । హ్నిచ్ఛటాభినవపాణింధమములు
సమదసరోషముష్కరతురుష్కావనీ । శాంబుద పరిలయ జఝూనిలములు
శత్రుధరాధవ సౌధబద్ధధ్వజ । భగ్నకార్యకియాపాటవములు
యవనపరాంతఃపురాంగనాజనబాష్ప । నిర్ఝరవ్రజధారుణీధరములు॥

గీ॥ ధణధణంధణ ధణధణధణ మహోగ్ర । పటహానిస్వనన ర్తిత పరిధనవిజయ
రెడ్డి ధాత్రీతలేంద్ర భూరిపతాప । బాహుఖడ్గంబులకుఁ జేతుఁ బ్రసవపూజ॥

సీ॥ కుంకుమజలధులగుంకులు సవరించి । నెత్తుగు పొగిద్దుల నెరులు పిడిచి
నొసట సింహారంపుటసలు బొట్టుగఁ దీర్చి । చిందుచుంగులకావిచీర గట్టి
కన్నెమోదుగపూలకచ్చు కొప్పునఁ గూర్చి । రాగధాతువుల పారాణి పూసి
యెడలెల్ల రతనంపుఁ దొడవులఁ గీలించి । యిసిరింత చూపులఁ గుసుమ వెట్టి॥

చ॥ చండకరవాలకీల లీరెండఁ గాయఁ । గలుష రిపుకంధర క్తదుగ్ధములు గ్రోలి
దశదిశారంగతలములఁ దాండవించె । దళమఁ గొని రెడ్డిభూప పతాపలక్ష్మి॥

సీ॥ ఊరూర వెలయించి రుదురాజమౌళికి । స్ఫటికోపలస్నిగ్ధభవనచయము
నర్చన కర్పించి రంబికాధవునకు । ఖండ్రికల్ మాన్యముల్ గ్రామసమితి
నభిషేక మొనరించి రలికలోచనునకు । నిర్మితపుష్కరణీజలముల
నిరుపొద్దిడుఁ బూజించి రిందుశేఖరుఁజూటు । బంతిపువ్వుల బిల్వపల్లవముల

గీ॥ నందులోఁ బుట్టి యందుల కాసవడకఁ । బుట్టుసావుల కెద రోసి మోక్షసరణి
జనిరి శివభక్తిచరితార్థజన్ములగుచుఁ । బరమభాగవతులు రెడ్డిధరణిపతులు॥

---

* 8—4—39 తేదీని జరిగిన రెడ్డిరాజ్య వర్ధంతి ఉత్సవములో చదివిన పద్యములు. (సంపాదకుడు.)

ఉ॥ పండితులై, కవీంద్రులయి, బంధురసత్కృతు లంది, వంశరా
ణ్మండలితో నమర్త్యమహిమ న్వీలసిల్లిరి, భూనభోంతరా
జాండము కీర్తిన ర్తకి కొసంగిరి, యర్థులు వేడకండ గా
గొండని పిల్చుచుం బసిడికొండల నిచ్చిరి రడ్డిభూపతుల్॥

సీ॥ వేదాంగవేత్తలపేదరిమి నశించె । వైశేషికుల నెవ్వ వదలిపోయె
శబ్దశాస్త్రజ్ఞులసంతాపమడుగంటె । భాష్యకర్తలలేమి పలుచ నయ్యె
సంగీతశాస్త్రులబెంగ రూపారెను । పౌరాణికులదుఃఖభరము దొలంగె
తత్వవాదులబీదతన మారుమూడయ్యె । లింగధారులపాలు పొంగి పొరలె॥

గీ॥ బహుకళాపోషకులు రెడ్డివంశనృపులు । పన్ను బండెలు లేకుండఁ బండునట్టి
యగ్రహారమ ల్మాన్యంబు లడిగినన్ని । కోరుకొనునట్టి సీమలఁ గూర్చుకతన॥

సీ॥ అగ్రహారములలో నాందోళికల నెక్కి । యెల్లున యెచ్చోట నీరువాఱె
గస్తూరిలో మన్ని కనకంబులో నాడి । శ్రీనాథుఁ డెచ్చోట సిరులఁ దూగె
పాళెంబులం గాంచి పైడియందలమెక్కి । సూరన యెచ్చోట సుఖముఁ జెందె
పల్లెలు మాన్యము ల్బడసి భోగములతో । గౌరన యెచ్చోటఁ గలిమిఁ బొదలె॥

గీ॥ నెచటఁ గవితావధూటి యాడేరి నగల । కులుకుతోఁ బ్రౌఢశృంగారములఁ నటించె
నట్టి రెడ్డి నృపాలరాజ్యపరిశ్రమఁ । దలఁప జలుజల్లుమని మేను పులకరించు॥

సీ॥ భారతఘంటంబుఁ బట్టి యశోడోల । నన్నయ్య యూగిననాటిచోటు
కవితాశ్వరాజంబు కాలినంకెల లూడ్చి । శ్రీనాథకవి చరించిన ధరిత్రి
గౌతమీతీర మార్కండేయ శశిమౌళి । రక్షకంబైన యాత్రాస్థలంబు
నుడికారమునఁ బేరువడిన యాంధ్రకవిత్వ । తరుణీమతల్లికిఁ బుట్టియిల్లు॥

గీ॥ వేమభూపాలదోశ్శౌర్యవీరవిజయ । ఖడ్గధారాతటి త్కాంతిఁ గనిన నెలవు
సకల సంస్కారకృతులకు జన్మభూమి । హృదయములనుంపుఁ డీ రాణ్మహేంద్రపురము॥

గీ॥ ఆంధ్రమునఁ బుట్టి యాంధ్రంబునందుఁ బెరిగి । ఆంధ్రరాజ్యంబుఁ బాలించి యశము గనిన
రెడ్డి వంశజులార ? యిసడ్డ గొనక । ఆంధ్రరాష్ట్రంబు పట్లఁ దోడగుఁడు మాకు॥

"పంట - దేసటి మహాన్వయము."

వడ్డాది అప్పారావు.

ఆంధ్రదేశము నేలిన ప్రసిద్ధ రాజవంశములలో పంటరెడ్లు మిక్కిలి ప్రశస్తి చెందిన వారు. మొదట అద్దంకి రాజధానిగాను, తరువాత కొండవీడు రాజధానిగాను పరిపాలించిన ప్రోలయవేమాదులున్నూ, కాటయవేమారెడ్డి అనంతరము రాజమహేంద్రము రాజధానిగా సింహాద్రిపర్యంతభూభాగమును ఏలిన అల్లయవీరభద్ర, వేమారెడ్లున్నూ, పంటవంశ్యులని గ్రంథములందు చెప్పబడినారు. ప్రోలయవేముని మంచాళ్ళ తామ్రశాసనము(1) లో విష్ణు పాదపద్మములనుండి చతుర్థవర్ణము పుట్టినదని చెప్పి,

"తద్వంశజాతామల పంటరెడ్డి కులామృతాంభోనిధి పూర్ణచంద్రః।
పోలాభిధః..... ....."

పంటరెడ్డికులమందు పోలుడు పుట్టినట్లు వర్ణించినాడు. ఆశాసనమందే మరియొక చోట "శ్రీమన్మహా పంటరెడ్డి వంశార్ణవ పూర్ణచంద్రః"(2)అని ప్రోలుడు పేర్కొనబడినాడు. ఎఱ్ఱాప్రగడ హరివంశములో, కృతిపతివంశవర్ణనాసందర్భములో,

"పంటకులస్వామి ప్రఖ్యాతు డౌర వేమయపితామహు డనుమాన్యతయును"(3)

అనియును మరియొక చోట,

"శ్రీమత్పంటకులాంబుధిసోమ"(4)

అనియును చెప్పినాడు.

శ్రీనాథుడు కాశీఖండములో వీరభద్రారెడ్డిని ఆతని వంశమును వర్ణించుచు(5)"పంటాన్వయ" "పంటకుల" "పంటవంశపావనా" అని వ్రాసినాడు. వీటినిబట్టి "పంట"

---

(1) రెడ్డిరాణి సంపుటము 1, సంచిక 6, పుట 179.
(2) రెడ్డిరాణి సంపుటము 1 సంచిక 6 పుట
(3) హరివంశము-వావిళ్ళ ప్రతి-(1926)-పుట 4, 22 పద్యము.
(4) హరివంశము, పూర్వభాగము-ఆశ్వాసము 3, పద్యము 1.
(5) కాశీఖండము - వావిళ్ళ ప్రతి (1916) ఆశ్వా 1-25; 1-38; 1-56 2-167; 4-306; 6-310 7-268.

శబ్దము జాతిపరముగానున్నూ, అన్వయ, కుల, వంశ, శబ్దములు పర్యాయపదములుగా నున్నూ వాడబడినట్లు స్పష్టము. ఇట్లే ఈపంట శబ్దము వ్యక్తిగతముగా ఉపయోగించబడినది. విజయనగరచక్రవర్తి, రెండవదేవరాయలమహాసామంతుడగు మైలారరెడ్డి దానశాసనములలో(6)"పంట మైలారరెడ్డి" యనిన్నీ కాకతీయ గణపతిదేవమహారాజు కాలమునాటి మరియొక శాసనములో "పంత బొల్లిరెడ్డికి కొమ్మాసానికిం బుట్టిన మల్లిరెడ్డి"(7) అనిన్నీ ప్రయోగాలు కలవు. వీటికి పంటకులములో పుట్టిన మైలారరెడ్డి, బొల్లిరెడ్డి అనియే అర్థము చెప్పవలెను. పై ఉదాహరణములనుబట్టి 13, 14 క్రైస్తవశతాబ్దములనాటికి ఈ పంటశబ్దము రెడ్లలోని అవాంతరశాఖ లేక కులమును నిరూపించుటకు వాడబడుచున్నట్లు తెల్లమగుచున్నది, కాని, విమర్శనాదృష్టితో కొంచెము పరిశీలించినట్టయితే, ఈశబ్దము మొదట నుంచీ, కులవాచకము కానట్లు అనుమానించుటకు తగిన ప్రమాణములు కనబడుచున్నవి. దక్షిణహిందూదేశ శాసనసంపుటాలలో ఆరవడానియం దీశాసన మున్నది.(8)

"కొట్టియదొన త్రిభువనమల్ల శ్రీకేశవదేవరకు అఖండదీపమునకుపెట్టిన మేంకలు 55. వీనిం జేకొని పంట్ట మాదెన బోయుండు తనపుత్రానుపవిత్రికము అఖండదీపమునకు నిత్యమానెండునెయి పోయంగలవాండు".

పై శాసనములోని "పంట్ట మాదెన బోయుడు" గొల్లబోయు డని స్పష్టము కదా! పతి దేవస్థానమునకు సంబంధించి ఇట్టి గొల్లవారు దీపదాతలవల్ల గొఱ్ఱెలను, మేకలను, మోదాలను గ్రహించి, నిత్యదీపమునకో, అర్ధదీపమునకో నెయ్యి పోయు ఆచార మున్నట్లు, శాసనపాఠకు లెరిగిన విషయమే! పై శాసనములో 'పంట' శబ్దము వంశమునుగాని కులమునుగాని తెలుపదు. అయినను, ఇంటిపేరై యుండవచ్చునని సంశయింపవచ్చును. మరియొక శాసనమున(9) ఇట్లున్నది.

"స్వస్తి శ్రీ శకవర్షంబులు
1089 గునేంటి మాఘ బ
హుళ ౧ ఆదివారమున, శ్రీ
మన్మహామండలేశ్వర పంట్ట దేవ
చోళ మహారాజులకు పుణ్యముగ....."

---

(6) *Epi. Ind.*, Vol. XIV; *N. D. I.* Vol. I—149.
(7) తెలంగాణా శాసనములు పుట 63 నంబరు 23.
(8) *S. I. I.*, Vol. VI, p. 641. ss. 1075.
(9) *N. D. I.*, Vol. I. p. 344.

పైశాసనములోని "దేవచోళమహారాజు", సుప్రసిద్ధ చోడవంశ్యుడు. ఈ చోళులశాసనము లనేకములు నెల్లూరు మండలమున కలవు (10) వీరల వంశపరిశ్రమ ఈ క్రిందివిధముగా ఉన్నది:—

స్వస్తి చరణ నర
సిరుహా విహిత విలో
చన, త్రిలోచన ప్ర
ముఖాఖిల ప్రిథివీ
శ్వరకారిత కావేరీతీర
కరికాలకులరత్న పరిదీ
పాహిత కుమారాంకుశ
శ్రీ మన్మహామండలేశ్వర.....చోడ మహారాజులు"

వీరు కరికాలవంశజులైన చోడులు(11)"పంట్టదేవచోళ మహారాజు" లోని పంట శబ్దము ఇంటిపేరున్నూ కాదు. జాతిపేరున్నూ కాదు. ఈ చోడ మహారాజులకు ఇంటిపే ర్లున్నట్లు శాసనములలో ఎక్కడనూ కనపడదు. దేవచోళమహారాజు 'పంట' దేశమునకు మహామండలేశ్వరుడు అని సమన్వయము చేసుకోవలెనని నాయూహ. "పంట్ట మాదెన బోయుండు" అన్నచోట కూడా 'పంట' నాటికి చెందిన మాదెన బోయుండు అనియే అర్థము. నాడీభేదమును సూచించు పదమే కాలక్రమమున ఇంటిపేరుగ గాని, జాతిలో అవాంతరభాగమును సూచించు పదముగా గాని మారవచ్చును. శాసనములో, కమ్మనాటి ద్విజులు "కమ్మద్విజులుగానూ"(12)కమ్మనాటి కోమట్లు, "కమ్మకోమట్లు"గానూ(13)చెప్ప బడినారు. అట్లె "పంట్ట" దేవచోడమహారాజును పేర్కొనబడెను.

పైవానిని బట్టి "పంట" మొదటినుండియు జాతిపరముగా ప్రయోగించబడి ఉండ లేదనిన్నీ, 10, 11 శతాబ్దులలో, దేశమును స్ఫురింపచేయు శబ్దమనిన్నీ, 14, 15 శతాబ్దు లనాటికి రెడ్లలో, అంతశ్శాఖను తెలియచేయు సంజ్ఞగా, రూఢమై, శిలానాథాసులచే ఉప యోగించబడినట్లున్నూ మనము ఊహింపవచ్చును.

---

(10) *N. D. I.*, Vol. I, p. 387; *N. D. I.*, Vol. II, p. 517; *S.I.I.*, Vol. VI, No. 624; *S.I.I.*, Vol. VI, Nos. 608; 610; 606.

(11) రెడ్లు చోడులే యన్న సిద్ధాంతమునకు పైన నే నిచ్చిన శాసన మాధారమా? అన్న అం శము ఈ సంచికలో వేరొకచోట చర్చించి యున్నాను.

(12) *S.I.I.*, Vol. No.

(13) *S.I.I.*, Vol. IV, No. 1012.

" పంటదేసటి "

శ్రీనాథుడు తన భీమేశ్వర పురాణములో తత్కృతిభర్త బెండపూడి అన్నామాత్యుని ప్రభువైన, అల్లయవేమ, వీరభద్రుల వంశావతారవర్ణనము చేయుచు,

"కైటభదైత్యవైరిపదపంకజమం దుదయంబు నొందె మి
న్నేటికి భూతధాత్రికిని నెంతయు నచ్చిన తోడబుట్టువై
హాటకగర్భముఖ్య నిఖలామరమౌళి మహామణిప్రభా
పాటలవర్ణమైన యొక పావనవర్ణ ముదీర్ణసంపదన్ "

ఆపుణ్యవంశంబు .....నిఖల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె, అందు బద్మనాయకులన వెలమలనఁగమ్మలన సరిసర్లన, వంటర్లన, బహుపకార శాఖోప శాఖా భిన్నంబులైన మార్గంబులం దిమార్గగంగాప్రవాహంబుంబోలె గోత్రంబులెన్నియేనియును జగత్ప్రవిత్రంబులై ప్రవహించుచుండఁ గల్పంబు లతిక్రమించి మన్వంతరంబులు జరిగి యుగంబులు సరికడచి వత్సరంబులు చని కాలచక్రంబు లతిక్రమించుచుండఁ జతుర్థకుల మౌళిమండనంబై కీర్తివిహార ఘంటాపథంబైన పంట దేసటి మహాన్వయంబు బాకనాటి దేశంబున భద్రపీఠంబు నధివసించి, సింహవిక్రమనగర, దువ్వూరు, గండవరాది పట్టనంబులు నిజనివాసంబులుగా భ్యాలతాదిష్టాష్టాదశ ద్వీపాంతరాళులగు భూపాలగ్రామణులన్ త్రిలింగభూమండలాఖండులులను బోలయ వేమాన్నపోతాన్నవేమ కుమారగిరీశ్వరాదులం బూజ్యసామ్రాజ్య పీఠస్థులం గాంచె ..... తత్సంబంధబాంధవంబునం, వసుంధరాభార ధౌరంధర్యంబునం గంధసింధుర ఘటాకూట కపట కిటి కచ్ఛపావతార నారాయణ భుజంగభూధరంబులకు జోడై.....అల్లాడ భూవల్లభుండు రాజమహేంద్రంబు రాజధానిగా సింహాద్రి పర్యంత.....భువన మండలంబుఁబరిపాలించె(14)"
నని చెప్పియున్నాడు.

---

14 పై పంక్తులు భీమేశ్వర పురాణము, కొత్తపల్లి అన్నపూర్ణమ్మగారి రెండవకూర్పు పుస్తకము (అశ్వా. 1-31, 32) నుండి వ్రాయబడినవి. కాని అందు "పంట దేసటి" కి బదులుగా "పంట" అనియే ఉన్నది. ఈవ్యాసములో నే నిచ్చిన పాఠము శ్రీ॥ వే॥ ప్రభాకరశాస్త్రిగారి 'శృంగారశ్రీనాథము'నుండి. పుట 148. శాస్త్రులవారే పైప్రతిలోని "భ్యాలతాదష్ట" అన్న దుష్టపాఠము సవరించి ఇప్పుడు నేనిచ్చిన భ్యాలతాదిష్ట...అన్న పాఠము ఇచ్చినారు. భీమఖండపు అచ్చుప్రతి ఆయోమయముగా నున్నది. సరియైన పాఠములతో భాషోద్ధారకు లెవ్వరైనా అచ్చువేయించిన, పాఠకులు కృతజ్ఞులగుదురు.

పైపద్యములో 'అందు' అనగా విష్ణుపాదమునందు, విష్ణుపాదమునుండి నాలుగవ జాతి పుట్టినదనియు, అందు దేసటులు జనించిరనియు చెప్పబడినది. చతుర్థవర్ణమందు, రెడ్డి వంశము గాని, పంట వంశము గాని పుట్టినదనిన్నీ, అందు "దేసటి" యింటిపేరు గలవారు జనించిరనిన్నీ కవి చెప్పలేదు. నాల్గవజాతి శాఖయగు దేసటివంశ ముద్భవించినదనే స్ఫురణ ఎక్కువగా పైపద్యమునందు కలుగుచున్నది. "దేసటులు" అన్న బహువచనము కూడా, జాతివాచకస్ఫురణకు సహకారి యగుచున్నది. శ్రీ వీరేశలింగము పంతులుగారు తమ కవుల చరిత్రములో(23) శివలీలావిలాసమును గూర్చి వ్రాయునందర్భములో "కృతిపతి వంశజులు కొండవీటి రెడ్డివంశజులవలెనే దేసటివారు" అని వ్రాసి పైపద్యమును ఉదాహరించిరి. శ్రీనాథునిజీవితము వ్రాయుపట్ల "అల్లాడరెడ్డి యింటిపేరు దొంతివారనియు, దేసటివారనియు గూడ నుండియుండును" అని వ్రాసిరి. ఒక్క కుటుంబమునకే రెండు యింటి పేర్లు ఉండునను సమన్వయము యుక్తిదూరము. ఇంటిపేర్లు గ్రామనామములుగా తరచుగా గలవనియు, దేసటి గ్రామనామ మనియు చెప్పుపక్షములో కూడా ఒక్క కుటుంబము రెండు యింటిపేర్లతో వ్యవహరింపబడుననుట, అనుభవవేద్యమున్నూ కాదు. సమంజసమున్నూ కాదు. కొండవీటి దండకవిలెయందు అల్లాడరెడ్డి యింటిపేరు దొంతివారని వ్రాయబడినది. పరంపరాగతమగు ఆసాంప్రదాయము తప్పని చెప్పుటకు తగిన ఉపపత్తులు లేవు. దొంతి యను గ్రామము కలదు. పంటరెడ్లు 'దొంతి' అను ఇంటిపేరు గలవారిప్పటికిని కలరు. దేసటి యింటిపేరని చెప్పుటకు ప్రమాణబలము చాలదు.

దేసటు లెవరు ?

రెడ్లవంశవర్ణాదికమును గూర్చి విచారణచేయుఅవసరమున ఈశబ్దము ప్రాచీనశాసనములలో ఎక్కడనైనను కలదేమో యని వెదకగా, కొన్నిట దొరకినది. తలచిచూచిన కొద్దియు ఈశబ్దము నిగూఢార్థము కలదని సంశయించితిని. పరిశోధనకు సత్యమే పరమావధి కావున సత్యాన్వేషులవిమర్శనకై నాకు తోచిన యభిప్రాయముల వెల్లడించుచున్నాను.

గుంటూరుజిల్లా, నరసారావుపేట తాలూకా, కొణిదెన గ్రామములోని శ్రీ శంకరస్వామివారిదేవాలయములోని యీదిగువ శాసనము కలదు.(24)

(1) "స్వస్తిశ్రీసున్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ పొత్తపిచోడ మహారాజుల యేలెడి భూమియైన కమ్మనాట్టి రాచకొడుకులు, మందడ్లు నూకనాయకులు, మొట్టవాడ గుణ్టికట్ట రాచకొడుకులు, దేసట్లు నూకనాయకులునై కూడి, శక వర్షములు

(23) కవులచరిత్రము సంపుట 1. (1917 ముద్రణము.) పుట 589.

1069 అగు నేంటిపౌషవిమల పాడ్యమియు గురువారము నుత్తరాయణ సంక్రాంతినాడు శ్రీ కొట్యదొనకేశవదేవరకు నిచ్చిన కాన్క-యూరరూకయు నుల్వరిపాదికయు నిచ్చితిమి"...

త్రిభువనమల్ల దేవ పొ త్తపిచోడడుకమ్మనాటికిని, గుండిక ట్రికిని, మొట్టవాడకునుప్రభువు. (25)కొట్యదొన ఆతని రాజధాని. కేశవదేవర ఆపట్టణములోని పరిధానదైవతము. కమ్మనాటి రాచకొడుకులును, మందడ్లును, నూకనాయకులును, గుండికట్లు మొట్టవాడలోని రాచకొడుకులు, దేసట్లును, నూకనాయకులును కలసి, శ్రీకేశవదేవరకు, "ఊరరూకయు, ఉల్వరి" పాదికయు కానికి నిబంధముచేసి ఆచందరితారార్కముగా నిచ్చిరి. ఇచ్చట ఉల్వరి కాన్కలు పన్నులు. ఇట్టి పన్నులను పరితివారును విధించ చాలరు. చక్రివర్తులు, రాజులు, రాజపురుషులు, మాండలికులు ఇట్టి పన్నులను విధించి, దేవస్థానములకు నిచ్చు ఆచారము కలదు.(26)అట్లే సుపరిసిద్ధము లైన "గణములు" ఆయముల విధించి దేవుళ్ళ అంగరంగభోగములకును, హవిర్బల్యర్చనలకును, ధూపదీపనై వేద్యములకును, కట్టడచేయుట పూర్వమర్యాదయై యున్నది. ఆయాగణములపరిపాలనకు లోనైనవా రా"సమయముల" విధిగా పాటించెడివారు.(27)ఇట్టి శాసనములు దక్షిణ హిందూస్థానమం దంతటను కలవు. (28)గ్రామమందలి జనులందరును కూడి ఇట్టి ఆయముల దేవాలయములకు ఇచ్చుట గూడ గలదు.

పైశాసనములో రాచకొడుకులు, నాయకులు, దేసట్లు, మందడ్లు, వంశనామముల గానో, ఇంటిపేర్లుగానో, జాతివాచకములుగానో, ఉద్యోగసూచకములుగనో ఒకేవిధముగ అన్వయించవలెను. ఒక పదము వంశపరముగను, మరియొక పదము గృహపరముగను గ్రహించుటకు న్యాయములేదు. నాయకులు అనగా నాయక అను ఇంటిపేరు గలవా రని సమన్వయింపవచ్చునా ? లేక రాచకొడుకులు అనగా ఒక వంశమని చెప్పవచ్చునా ? అట్టి యర్థము లీపరికరణసందర్భమున కుదురవు. ఇవి కుటుంబనామములుగా ఊహించినచో, నాలుగు కుటుంబములవారు రాజ్యములోని ప్రజలపై పన్నులు వేయుట ఎట్లు సాధ్యపడును ? పైనాలుగు పదములును అధికారములను తెలుపుపదములు. నాయకుడు అనునది పూర్వకాలమున, సైనికోద్యోగి యనునర్థమున విశేషించి వాడబడుచుండెను. నాయకులు రివెన్యూ ఉద్యోగస్థులుగ కూడ నుండిరి. అట్లే 'మందడి, దేసటి' కూడ.

---

(24) *S. I. I.* Vol. VI. No. 639.
(25) *S. I. I.* Vol. VI. No. 644.
(26) do. do. No. 635; 637.
(27) do. IV. No. 935.
(28) *Ep. Car.* VII. St. 118.
,, V pt. I B 177.

పై శాసనములో కమ్మనాటిలోని మందడ్లును, గుండికట్లు, మొట్టవాడలలో "దేసట్లును" పేర్కొనబడిరి. మందడిపేరుతో వ్యవహరింపబడెడి కొందరిశాసనములు దొరకి యున్నవి. ఆశాసనములను పరీక్షించినపుడు కూడ ఈశబ్దమునకు మొదటి యర్థము ఒక ఉద్యోగి యని స్పష్టపడును. "మందడ్లు" అనగా అశ్వసాహిణులు అని నాయూహ. మందడి యనగా శబ్దరత్నాకరములో గుఱ్ఱపుశాల యనియు, మందడీడు అనగా గుఱ్ఱపు వాడు అనియు అర్థములు ఇవ్వబడినవి. మందడీడు శబ్దమునకు బహువచనరూపము మంద డీడ్లు. ఇదియే కాలక్రమమున మందడ్లు అయి ఉండవచ్చును. ఈ మందడీడు శబ్దమునకు 'సాహిణి' అని అర్థము చెప్పవచ్చును. ప్రాచీన సైనికవ్యవస్థలనుగూర్చి ఇంకను చాలా పరి శోధన జరుగవలసి ఉన్నది. ఈపైశబ్దము సైనిక వ్యవస్థకు చెందినది. సేనలో అశ్వబలము, గజబలము, కాల్బలము అను మూడు భాగములు ఉండెడివి. అశ్వగజబలములు, అశ్వసాహి ణులకిందగజసాహిణులకిందను ఉండెడివి. "నాయకుడు" అన్నది సామాన్యపదము. సైనిక ఉద్యోగి నాయకుడని వ్యవహరింపబడెడివాడు. ఈసాహిణులకు, నాయకులకు జీత బత్తెములకై రాజు గ్రామము లిచ్చెడివాడు. శాసనములలో ఈసాహిణులు తరచు కన వత్తురు. ఒక శాసనములో(29)"కాకిత గణపద్దేవమహారాజు ప్రధాని గజసాహిణి" అని కలదు. ఇట్టివి ఇంకను అనేకములు గలవు భాస్కరరామాయణములో అరణ్యకాండకృతి పతి "సాహిణిమారుడు". శ్రీ వీరేశలింగము పంతులుగారు, కవిజీవితములలో "ఈతనిది సాహిణి వంశము" అని వ్రాసినారు. వారియభిప్రాయ మేమో బోధపడుటలేదు. సాహిణి మారుడు గుఱ్ఱపువాడని కథకూడ కలదు. ఇట్టి సాహిణులే మందడ్లు.

తరతరములనుండి, కులక్రమాగతమైన ఉద్యోగములనుబట్టి లోకవ్యవహారములో నిర్దిష్టతకు, వ్యక్తినామమునకు, పౌరుషనామమును కూడ చేర్చుట, తెలిసినదే. వంశపరం పరా, కరణీకము చేసినవారు 'కరణం'వారగును; భాట్టము (పూర్వమీమాంసాశాస్త్ర మున కుమారిలభట్టుమతము) బోధించు ఉపాధ్యాయులు 'భాట్టం'వారగుదురు. ఉపా ధ్యాయపదవియందున్నవారు 'ఒఝుల' 'వఝుల'వారగుదురు. అట్లే మందడి యన్న

(29) *S. I. I.* IV. 978; 979.
N. D. I., Vol. III. page 1083. గజసాహిణి రుద్రనాయకులు.
Do. Do. page 1128—
S.I.I., Vol. IV, No. 1217. లక్ష్మీరసదండనాయకుని సాహిణి గొన్నిసెట్టికొడుకు కృష్ణయసాహిణి.

ఉద్యోగము గాని దేనటి యన్న ఉద్యోగము గాని పరంపరాగతమైనపుడు పూర్వపుసంగతి మరచి లోకులనోళ్లలో ఇంటిపేరుగ మారవచ్చును.

గవర్నమెంటు శాసనశాఖవారు 'మందడ్లు'ను పేర్కొనుశాసనములను కొన్నింటిని సేకరించియున్నారు. శాసనశాఖ రిపోర్టులలో, మందడి ఒక కుటుంబము పేరని సూచించినారు(30)

పైన ఉదహరించిన శాసనములలోని కుటుంబము నాలుగవ జాతిది. ఇందు మూలపురుషుడు మట్టడు. ఈతడు మందడిగా వర్ణింపబడలేదు. కొండపడుమటివిషయమునకు దుర్జయవంశజుడైన మండనిదయవలన ప్రభుత్వము సంపాదించిన ప్రోలడు మాత్రమే మందడి. తంగెడగ్రామములో మరియొక శాసనములో ఈకుటుంబములోని కొండపనాయకుడు వర్ణింపబడినాడు.(31) ఈతనిది ఫణీంద్రకులము. విష్ణువంశము. పెనుగొండాన్వయము. మణినాగపురమునకు ప్రభువు. ఇందులో నీ"పెనుగొండాన్వయము"నకు పెనుగొండగ్రామ వాస్తవ్యుడనికాని, యింటిపేరు కలవాడనికాని చెప్పవలసి యున్నది ఈతడు 'నాయకుడు' మందడి. ఈ రెండు పదములును ఉద్యోగసూచకములు.

గుంటూరిజిల్లా పలనాటి తాలూకాలో మరియొక శాసనములో మందడి యొకడు పేర్కొనబడినాడు. ఈతడు మందడి కేవినాయకుడు. తనస్వామి, దోరయబేత

---

(30) Ann. Rep for Epigraphy for Southern Circle 1932—1933 page 74 In an epigraph which comes this year from Vaddavalli, in Sattenapalli Taluk (No. 342(dated Ś. S. 1078 figures a Mādaya Sani, the wife of Mandadi Kondapa Nayaka of Tanarumbariti. See also Ann. Report for Epigraphy 1908. p. 77 general remarks. "A pillar at Sattenapalli Tq. (No. 7 of 1908) contains a Sanskrit inscription in Telugu alphabet of local chiefs belonging to the Chaturthakula. The earliest of them was Matta. His son was Konda, Gadi-kotamalla; his sons were Nāva, Prola, and Matta Of these Prola or Mandadi Prola obtained the cheiftainship of the Giripaschima District, through the favour of Manda of Durjaya family. His brother was maṭṭa or Mandadi Maṭṭa nayaka. He became a subordinate of the Velanati chief Gonka II son of Choda. Maṭṭa bore the titles of Gadikota malla and called himself lord of Tanarumbariti. He built the temple of Trikōtīśwara at Velantur in the Kondapadumati District. The pillar bears on the other faces five other inscriptions registering grants to the same temple by members of the same family or their subordinates ranging from Ś. S. 1055 to 1091.

(31) *Ann. Rep.* Epigraphy (Southern Circle) 1925—26. (c) No. 397.

భూపాలుని అనుమతితో ఈతడు బిజ్జేశ్వర, ముగ్ధేశ్వర, రేవేశ్వర దేవరలను ప్రతిష్ఠించివేసిన దీశాసనము (31 a) ఇతడు మారట్ల గోత్రీకుడు; హైహయరాజ్యప్రతిష్ఠాచార్యుడు; మల్ల ప్రోలు పురవరాధీశ్వరుడు; శ్రీకాకొలని కేశవదేవర దివ్యశ్రీపాదపద్మారాధకుడు, ఇత్యాదిగా వర్ణింపబడినాడు. శాసనశాఖవారు ఇతడు పై కొండపనాయకుని కుటుంబమువాడని అభిప్రాయపడుచున్నారు. అది యుక్తము కాదు. కొండపనాయకుని గోత్రము మారట్ల గోత్రము కాదు. ఇద్దరును వంశభేదముచేతను, గోత్రభేదముచేతను భిన్నకుటుంబములవారను టకుసంశయము లేదు. భిన్నజాతులవారు కూడ అయిఉండవచ్చును. ఇరువురును మందడ్లు. ఇదియే వారిరువురకును సామ్యము. సామాన్యముగా గ్రామరట్టడ్లు మాత్రమే శాసనములలో కనవత్తురు. కాని ఇతడు మాహిష్మతీదేశరట్టడి. పైవర్ణననుబట్టి, మందడి కుటుంబనామము కాదనియు, ఉద్యోగసూచకమనియు గ్రహింపవచ్చును. ఇంకను ఏమైన సందేహ మున్న యెడల, ఈక్రింది శాసనమును విమర్శించినచో మందడి, గ్రామనామముగాని, కుటుంబనామముగాని, వంశనామము గాని, జాతినామము గాని కాదని స్పష్టపడగలదు. (31b) వెలనాటి గొంకరాజుల అమాత్యుడొకడు, "కొమ్మ" లేక "కుమార" నామధేయుడు కలడు. ఈ కొమ్మన శ్రీవత్స గోత్రీకుడు; బ్రాహ్మణుడు. ఒరిగాండి రేమన మనుమడు. రేమన రాజేంద్ర చిహ్నములను పొంది కమ్మదేశాధిపతిగా నియోగింపబడెను. సకలాగమపారగుడు దోణి డాతని కుమారుడు. ఈ దోణిని కుమారుడైన, కొమ్మన వెలనాటిగొంకరాజు అమాత్యుడై, తండ్రిపేరట కొండపడుమటి విషయములోని నారాయణవేరి గ్రామమున దోణిసముద్రమును చెరువును తవ్వించి, కుమారేశ్వరస్వామిని ప్రతిష్ఠించెను. ఈశాసనమునందలి సంస్కృతభాగమున కొమ్మడు, కొమ్మనామాత్యుడనియు, కొమ్మనపెగ్గడ అనియును 'ఒరిగాండి వల్లభుడనియు' వర్ణింపబడినాడు. శాసనమందలి తెలుగుభాగములో, ఈతడు "మందడి కొమ్మనపెగ్గడ" యనిన్నీ "మందడి కొమ్మనామాత్యు" డనిన్నీ చెప్పబడినాడు. ఈకుటుంబపు పూర్వనివాసము ఒరిగాండి గ్రామము. అదియే వీరి యింటిపేరగుట, ఆదిపురుషుడు "ఒరిగాండి రేమన" యని పేర్కొనబడిన విధమునుబట్టియే నిర్ణయించవచ్చును. ఇందుకు ఇంకొక ఉపపత్తికూడా

(31 a) *Ann. Rep.* for S. I. Epigraphy—1930—31
(B) No. 316 page 47; part II. para. 20.

(31 b) *Ann. Rep.* for S. I. Epigraphy—1932—33; (b) No. 314. and 317. part II. para 13.

కలదు. "ఒరిగాండి పురవఁశేశ్వరు" డని వర్ణింపబడిన, సోమనామాత్యుడు, భారద్వాజ గోత్రికుడు మరియొకడు కలడు.(31 c.) ఈతడు దత్తెనపెగ్గడ కొడుకు(31 d.) దీనినిబట్టి ఒరిగాండి పురవఁశేశ్వర, ఒరిగాండి వల్లభ శబ్దములకు, ఒరిగాండి ప్రభువులర్థమనుటకు వీలు లేదు. ఒరిగాండి యింటిపేరుగలవారని మాత్రమే చెప్పవచ్చును. తాతయింటిపేరు ఒరిగాండి వారనియును, మనుమని యింటిపేరు మందడివారనియు, చెప్పి సమర్థించుటకు న్యాయము లేదు. అట్లు యింటిపేర్లు మారుటకు చాలా పురుషాంతరములు గడవవలె ననుట లోక సిద్ధము.

పై కొమ్మనపెగ్గడ శాసనములో అమాత్య, పెగ్గడ, మందడి, సమానార్థద్యోతకము లనుట సిద్ధాంతము. ఈశాసనములో నిస్సందేహముగా 'మందడి' గృహ గోత్ర జాత్యర్థ సూచకముగా ఉపయోగింపబడలేదు. మంగడి అనగా ఒక ఉద్యోగి అన్న నిగమనము పాక్షించుచున్నది.

అట్లే "దేసటి" అనునది కూడ అధికారద్యోతక మగుశబ్దము. శ్రీకూర్మ దేవాలయములో ఈక్రింది శాసనము పరీక్షించినయెడల దేసటిశబ్దార్థము(32) స్పష్టపడును.

"శాకాబ్దానాంతు గణితే వ్యోమభూశశిసోమకే
సామ్యవాకేతు పంచమ్యాం శుక్లే చైత్రస్య పక్షకే
కొల్లూరాఖ్యే పురాగ్రామే పాలిభూ దెఱపదేసటిః
తత్పుత్రోభూ ఘుడ్యనో నామ గోంక్ష భూప చమూపతిః
తత్పుత్రః కులదుగ్ధాబ్ధి వర్ద్ధనే పూర్ణచంద్రమాః
కులోత్తుంగాంక వీరస్య పృథ్వీశస్య చమూపతిః
ఆదా భటగణేగణ్యాః పుణ్యాః శ్రీమా నెఱపనాయకః
వర్త్తేతే యావ దింద్వర్కే తావ త్కాలింగ దేశకే,
పితురుద్దిశ్య ధర్మార్థం పాలిదా ద్వీప మఖండకం
అస్మై శ్రీకూర్మనాథాయ పూర్ణకోటి నివాసినే....."*.

ఈశాసనము శకాబ్దములు 1110 నాటిది. దీని యర్థ మిదిः పూర్వము కొల్లూరనెడిగ్రామ

(31 c) *S. I. I.* Vol. IV, No. 1180.
(31 d) *S. I. I.* Vol. IV, No. 1179.
(32) *S. I. I.* Vol. V, No. 1338.

మందు, ఎఱపదేసటి పుట్టెను. ఆతని కుమారుడు ఘుడ్యన; గోంక్క-రాజు చమూపతి; ఆఘుడ్యనకుమారుడు ఎఱిపనాయకుడు. కులోత్తుంగమహారాజు చమూపతి; భటగణములో మొదట ఎన్నదగినవాడు; పుణ్యుడు. ఆతడు కూర్మనాథునకు తండ్రి నుద్దేశించి అఖండ దీపదానము చేసెను.

ఈ శాసనమును జాగ్రత్తగా పరిశీలింతము. ఇందు మూలపురుషుడు ఎఱిప 'దేసటి' కుమారుడు ఘుడ్యన చమూపతి; మనుమడు ఎఱిపనాయకుడు; తాత పేరును, మనుమని పేరును ఒకటియే. దేసటి, నాయక, చమూపతి శబ్దములు సమానార్థకములుగా నుపయోగింపబడినట్లును, ఉద్యోగమును తెల్పునవి యనియు విస్పష్టమే కదా! "దేసటి"వంశమును తెలిపితే మనుమని పేరునకును, కుమారుని పేరునకును చేర్పబడి యుండవలసినదే. ఛందోభంగమని శంకించుటకు కూడ వీలు లేదు—"ఎఱిపదేసటిః" "ఎఱిపనాయకః" ఏది యైనను ఒకటే. "దేసటి" పేరులోనిభాగమే ఐతే మనుమడు తప్పక ఎఱిపదేసటి అనియే పిలువబడియుండును ఇంటిపేరైనను, మిగతా వంశస్థులందరకును శాసనమందు చేర్పబడియే యుండును. పైకుటుంబములోని పురుషులందరును చాళుక్యులకడ సైనికోద్యోగములయందున్నారు. ఒకరికన్న ఒకరు ఎక్కువ అధికారపదవిని పొందినారు. 'దేసటి' సైనికవ్యవస్థకు చెందిన ఉద్యోగము. సేనాధిపతికన్న చిన్నది. దాక్షారామగ్రామములోని భీమేశ్వరాలయములో "దేసట్లి" మరియొక శాసనము కలదు. (౩౩)

"జయతి వినయవత్తే ..... శ్రీ బుద్ధవర్మ్మా-నృపః।

....

తద్వంశజే ష్వధ గుణ వ్రజసంయుతేషు

గచ్ఛత్స్వనేక ధరణీ జనవల్లభేషు

శ్రీకొణ్ణ్యదేసటి రభూ ద్విపులేషు తేషు

శ్రీదుర్జ్జయాన్వయలసద్గృహరత్న దీపః

కండ్రివాడి విషయం చ సకొండః

కోనరాష్ట్రమలభద్ధలితారిః

రాజలాంఛనసమున్నత ముద్య

ద్దార్జభీమధరణీశ్వర రత్నాత్॥

(33) *S. I. I.* Vol. IV No. 1153.

....

తస్మాత్ ఖ్యాత విచారశ్చ జాతః పోతః సుతో త్తమః ।
బాదః పశుపతిగుణ్డః ఇత్యాసు స్తనయా స్తతః ॥
తత్రాసీన్మహనీయ కీర్తిలతికా కందాల వాలోల్లసత్కో
జన్యాది మహాగుణైకవసతిః శ్రీకోనపోతః కృతీ
జిత్వా య స్త్రికలింగ వల్లభ మహారాజేంద్ర చోడాయ
వై ప్రాదా ద్దుజ్జయవంశ రాజతిలకః కాలింగ గణ్డద్వీపాన్॥
యః కులోత్తుంగ చోడస్య కారుణ్యేనాలభద్విభుః
వేంగీంద్రినామధేయం చ, వేంగీగ్రామసహస్రికం
తస్య జ్యేష్ఠో మహాతేజా రాజరాజనృపో త్తమః.....”

పైశాననము శా.శ. 1070 పార్థివములది. దుజ్జయవంశమందు బుద్ధవర్మ పుట్టెను. అతనివంశములో “కొండదేసటి” పుట్టెను. ఆ కొండడు, రాజభీమునివలన రాజలాంఛనము లతో కూడిన కోనరాష్ట్రమును పొందెను. ఆతని కొడుకు పోతడు. ఆతని తమ్ముడు భీమ పరాక్రమోపేతుడైన భీమడు. భీమనికి రాయడు, కొండడు, గండడు, కేతడు, పోతడు, బాదడు, పశుపతి, మండడు అనెడి కుమారులు కలిగిరి. అందు కోనపోతడు, అనేక మహాకార్య ములు చేసినవాడు; త్రికలింగవల్లభుని జయించి కాలింగ గండద్వీపముల రాజేంద్రచోడునికి కొనివచ్చెను. కులోత్తుంగుని కారుణ్యమువలన వేంగీదేశాధిపతియై వేంగీగ్రామసహస్ర మును పొందెను. ఇందు వంశకర్త కొండడు మాత్రమే దేసటి. మిగతా వంశ్యులందరును చాల పెద్దపదవులందిరి. వారు చాళుక్యులవద్ద సైన్యాధిపతులై, రాజలాంఛన సమేతులై, సామంతరాజులై యుండిరి. పైన చెప్పిన భీమడు మహామండలేశ్వరుడు; కోనకండ్రివాడి దేశాధిపతి; ఆతని శాసనములు మరికొన్ని కలవు.(34) అం దీతడు మహామండలేశ్వరు డని వర్ణింపబడినాడు. “దేసటి” పేరునకు చేర్చబడియుండలేదు. ఇది వంశనామము గాని గృహ నామము గాని అయినయెడల, తప్పక పేరునకు చేర్చబడియుండును. కొండడు మాత్రమే దేసటి పదవియం దుండెను. తరువాత వారు చమూపతులైరి. అందుచే వారు దేసట్లుగ చెప్పబడక, చమూపతులుగనే చెప్పబడిరి.

---

(34) *S. I. I.* Vol. IV No. 1151. See also No. 103 of *S. I. I.* Vol. VI. where a desati Panda is mentioned.

నెల్లూరిజిల్లాలోని మరియొక శాసనములో నిట్లున్నది:—

స్వస్తి శ్రీ శకవర్షంబులు 1110 అగునేంటి కీలక సంవత్స
రంబున ఉత్తరాయణసంక్రాంతిని పాకనాటిలోని విగుఱిత
కి దేసంగులు నల్గఱుల కాపదేసహి,
కొడుకు ప్రోల్ దేసహి తలాఱు ప్రోలినాయకునికి" .....

ఇందులో 'దేసహి' అన్నపదము "దేసటి"కి రూపాంతరము. ఇందలి కాపదేసహి, ప్రోల్ దేసహులు, జాతిచే దేసంగులు, ఇంటిపేరు నల్లఱులవారు. ఉద్యోగముచే దేసట్లు. తలాఱుప్రోలినాయకునికన్న తక్కువ ఉద్యోగస్థులు కనుకనే ప్రోలినాయకుని ధర్మార్థము దానముచేసినారు. "నెల్లూరిశాసనములలో "ఆతుకూరి దేశాటి"(34a) యని వ్యక్తినామము దేసటి (దేశాటి) కనబడుచున్నది.

పై ప్రయోగములను పరిశోధించగా 'దేసటి' వంశమును గాని, కుటుంబమునుగాని తెలుపదనిన్నీ, ఉద్యోగ మయియుండు ననిన్ని బలవత్తరమగు అనుమితి కలుగుచున్నది. ఇకను, ఈయనుమితి బలపడుటకు సహాకారులగు కొన్నియంశములను పరీక్షింతము:

"దేసటి" శబ్దముతో సజాతీయములైన కొన్ని శబ్దములు.

దేశ్య, దేసి, దేశి, సెట్టి, దేశాయిచెట్టి, దేసటి, దేసహి, దేశాయి ఇత్యాది పదములు పూర్వశాసనములలో కనపడును. ఆపురాతనపు సంస్థలు నశించినపుడు, ఈశబ్దములకు అర్థము సులభముగా గోచరించునా? దేశిశబ్ద మొక అధికారమును తెలుపును. "దేశిమారినాయుడు" (35) "దేశిపధానీ దుగ్గిసెట్టిః చక్రిగొట్టపు మహాపధాని దుగ్గిసెట్టి"(36) "కషాయపంచకే దేశిద్వానమధ్యే న్యవేదయేత్"(37)"తథా సమస్త శ్రీభ మ్మహాదేశ్య శాకంభర్యాం లవణకోటకం పృతివింశోపక మేకం దత్తం"(38) అని తొమ్మిదో, పదో శతాబ్దాలనాటి శాసనాలలో "దేశి" ఉద్యోగమని తెలుపునట్టి, ప్రయోగములు కలవు. "దేశాయి" (దేశాధికృత) రెవిన్యూ ఉద్యోగ మున్నది తెలిసినదే. ఇప్పటికి "దేశాయి"

(34 a) *N. D. I.* Vol. III page 1350.
(35) *S. I. I.* Vol. IV No. 679.
(36) *S. I. I.* Vol. IV No. 1223.
(37) *Ep. Ind.* Vol. II page 179.
(38) *Ep. Ind.* Vol. II page 124.

అను ఉద్యోగము వ్యవహారములో ఉన్నది. కొంద రీ 'దేసటి' 'దేశ సెట్టి' పదముల వికృతి యందురు. సెట్టి శ్రేష్ఠశబ్దభవము. అమరనిఘంటువులో "శ్రేష్ఠి పుష్క-లఃస త్తమః" అని కలదు. ఆ ప్రే నిఘంటువులో శ్రేష్ఠిః= The president of a mercantile or other guild అని యున్నది. గణముఖ్యుడుఅని దీనియభి ప్రాయము. చాలకాలమునుండి సెట్టి, కోమట్లను తెలు పుపదముగా వాడబడుచున్నది. కాని విమర్శించి చూచినచో ఈశబ్దమునకు గణముఖ్యుడు భండారి, (treasurer) నాయకుడు అను అర్థములు కనబడుచున్నవి. "చోడ గొంక్క-రాజు

సెట్టి, ముమ్మడి భీమావొరమున అయ్యపరడ్డి కొడుకు రడ్డిగొంక్క-న(39)ఇచ్చట సెట్టి యనగా భండారి. మరియొక శాసనములో, "భండారి కొండపరడికొడుకు పోతిరడి" అని కలదు. ఉత్తరార్కాడు జిల్లాలో ప్రతి తాలూకాకును దేశాయిచెట్టి అని ఒక అధికారి ఇప్పటికిని కలడు.(40) ఈ ఉద్యోగము 'justice of the peace'వంటి ది అనిThurston వ్రాసి యున్నాడు. ఈదేశాయిచెట్టి 'బలిజ' కులస్థుడు. పద్దెనిమిది వర్ణములవారిపైన అధికారము చెలాయించును. నేరస్థులను విచారణచేసి దండనవిధించును. ఈతనితీర్పులు కంపెనీసర్కారు వారు కూడా ఆమోదించేవా రట.

10 మొదలు 14-వ శతాబ్దమువరకును "వీరబలంజ" గణమొకటి దక్షిణ హిందూ స్థానమున నుండెడిది. వీరలశాసనములు తెలుగు, కన్నడ, తమిళ దేశములయందు పెక్కు-లున్నవి. వీరు వీరబలంజ ధర్మపరిపాలకులు. బలంజ శబ్దము వణిజ శబ్దభవము. వీరణిజి గలని బణంజిగలని వీరవణిగలని వీరు వ్యవహరింపబడెడివారు. వీరు అహిచ్ఛత్రిపురము నుండి, దక్షిణమునకు వచ్చిరి. వీరి ప్రధానస్థానము అయ్యవలె దీనినే ఇప్పుడు 'ఐహోల్' Aihole అందురు. వీరినిగురించి డాక్టరు బార్నెటుగారు ఇట్లు వ్రాసినారు:—(41)

"There was a vast organisation of associated traders which about the 12th and 13th centuries had spread a net work over the greater part of Southern India and Ceylon and perhaps even further and which beginning with simple commerce and thence developing an elaborate social and semi-military system, strikingly recalls Vīra Vālanjigar our East India Company. These were the Vīra Banajus, as they were called in Canarese or as they were styled in Tamil. The name signifies 'valiant merchants' and is therefore similar to our gentlemen adventurers.... They claimed to have come originally from Ahicchatra, but their central body was at

---

(39) *S. I. I.*, Vol. IV, No. 1139, Ś. S. 1061.
(40) Thurston Castes & Tribes, Vol. II, p. 121; see under Dēśayi.
(41) Page 98 of Vol. II of Dr. B. A. Saletore's "Social and Political Life in the Vijayanagar Empire".

Ayyavōle, the modern Aihole which was the seat of their Board of Directors, consisting of a council of 500 members".—The ancient Tamil Township and Village. Quoted from foot note 1 on p. 98 of Vol. II of Dr. B. A. Saletore's *Social and Political Life in Vijayanagara Empire*.

వీరి వర్ణనలనుబట్టి వైశ్యులుగానున్నారు. వీరి దైవతము కమలావాసవీకన్యకాపరమేశ్వరి. కాని వీరు చిల్లరబేర మమ్ముకొను వర్తకులు గారు. రాజ్యాంగమునందు ముఖ్యస్థానములలో వీరుండిరి. క్షుమాఖడ్గముచేతనే కోధశత్రువును జయించెడివార లైనను(41) రణరంగరాములు, నీతిరాజ్యవిభవులు, అనీతిరాజ్యదూరులు. ఛప్పన్న దేశములయందును 'పృభుముఖ్యులు'గా ఈదేశ "సెట్లు" ఉండెడివారు. గవర, గతి సెట్టి, సెట్టిగుత్త, అంకకార, వీర, వీరవణిజ, గండిగ, గావుండ, గావుండస్వామి ఇత్యాది పృభేదము లీగణమందు కలవు.(42) పట్టణములలో (సముద్రివ్యాపారము చేయునవి పట్టణములు) 'సెట్టి పట్టణస్వామి' యను ఉద్యోగ ముండెడిది.(43) మండలమునకుగాని, రాజ్య మంతటికిగాని "పృథ్వీసెట్టి" ఒక డుండెడివాడు. ఈ "పృథ్వీసెట్టి" రాజ్యమందలి వర్తకసంబంధమైన యావద్విషయమున కధికారియని చెప్పవచ్చును. ఈ "సెట్టి", "సెట్టిపట్టణస్వామి", "పృథ్వీసెట్టి"పదవులు ఉద్యోగములు. మొదట వైశ్యులు ఈయుద్యోగములయం దున్నను కాలక్రిమమున ఇతర జాతు లీపదవుల నాక్రిమించెను. తెలుగుదేశమునందీ వీరబలంజగణము విశేష పలుకుబడి గలిగి, రాజ్యాంగమందు చాల ఉన్నతస్థితియం దుండెను. ఇప్పుడు వైశ్య లెవరును బలిజల మని చెప్పుకొనరు. బలిజశాఖవారు తెలుగుదేశమందు అనేక పృభేదములతో, ఉత్తమ శూద్రివంశములకు చెందినవారుగా నున్నారు. ఈ 'పృథ్వీసెట్టి' పదవి యెట్టిదో ఈ క్రింది శాసనములవలన స్పష్టము కాగలదు.

వేమ, వీరభద్రిరెడ్డి అనంతరము రాజమహేంద్రిరాజ్యము, విజయనగర చక్రివర్తి ప్రౌఢదేవరాయల పాలనలో కొద్దికాల మున్నది. ఆచక్రివర్తి పృధానినొకనిని, రాజమహేంద్రిరాజ్య పాలకునిగా ఏర్పర్చెను. ద్రిక్షారామ భీమేశ్వరాలయమున అతడు వేసిన శాసనములో ఇట్లు కలదు (44)

(41) *Epi. Car.* VII S. K. 1.8.
(42) *S. I. I.* IV No. 794.
(43) *Epi. Car.* II No. 335 p 143.
(44) *S. I. I.* Vol. IV No. 1375 (Ss. 1366.)

"శ్రీ వీరపరితాప పరివృఢదేవరాయ మహాపధాన రాజమహేందరి పురవరాధీశ నాగభూపాలపుత్రి కోటిశంకర బిరుదాంకిత మూరురాయరగండ మల్లెభూపాలసేఖర నిజహిత శ్రీమత్పులియ మాకోక్కలు గండ పంచముల గోత్రి పెద్దినాయక మ్మారమాం బికాపుత్రి దేవాంబికామనః కమలమిత్రి బలంజెధమ్మ్ర ప్రతిపాలకుండైన పృధివీసెట్టిం ...గారైన అంకక్ తెలుంగరిసెట్టింగారు..."

ఈతడు 'అంక' తెలుంగరిసెట్టి. రాజమహేందరి పురవరాధీశుడు. "పృధివీసెట్టి". అట్టి యీతడు రాయవరము మొదలగు స్థలపెక్కండ్రసమావేశమున కధ్యక్షుడై భీమేశ్వర తిరువాకిటనున్న ద్రాక్షారామ బలంజెవారికి "విరాళంపన్ను" సర్వమాన్యము చేసెను. ఈ "పృధివీసెట్టి" దేశమున కంతకును పెద్ద ఉద్యోగస్థ డనుటకు సందేహమా ?

చాగివారు కాకతీయసామంతులై నాతవాడి, విజయవాటివిషయములక్రీస్తు 12, 13 శతాబ్దులలో పరిపాలించిరి. గుడిమెట్లలోని మూలస్థాన మల్లిఖార్జునస్వామికి కొన్ని ఆయ ములను వీరబలంజ పరిపాలకులగు ఈ సంఘము మహామండలేశ్వర చాగి దోరయ రాజులకు ధర్మార్థముగాఇచ్చెను. ఇందీ దోరయరాజులు "పృధ్వీసెట్టి" మహామండలేశ్వర చాగిదోరయ రాజు"లని ప్రశంసింపబడెను.(45) ఈశాసనము ప్రకటింపబడలేదు. ఆంధ్రులవాణిజ్యచరిత్ర మున కీశాసనము మిక్కిలి ఉపయోగకరమైనది. దీనినిబట్టి 'సెట్టి' 'పృధ్వీసెట్టి' యుద్యోగ ములని సిద్ధాంతీకరించవచ్చును. మహామండలేశ్వరుడే "పృధ్వీసెట్టి" దేశ, దేశములకును 'దేశ సెట్లు'ఉండెడివారు. ఈపదము ఏలా వాడబడినదిన్నీ పైన ఉదహరించియే ఉన్నాను. దేసి, సెట్టి, దేశసెట్టి, దేశాటి, దేసటి, దేసహి, దేశాయి పదముల పరీక్షవలన దేసటి మొదట అధికారమును తెలుపు పదమే యని సువ్యక్తమగుచున్నది.

---

(45) *Ann. Rep. S. I. Epi.* 1934—35
(B) Nos 277—278. Part II. Para 33 S.s. 1162.

"...registers a gift of certain toll incomes made to the temple of Mulasthana-Mallikharjuna at Gudimetta by several trade-guilds and commercial bodies for the merit of Mahamandaleswara chagi Doraya Raja entitled Prithvi Setti and of chagi ganapanya. It is stated that these commercial bodies among are mentioned Ubhaya nānā dēsis, Gavares, mummari dandas, had assembled together in a mahanadu for making the gift specified above."

దేసటి గ్రామనామమా ?

'వెలుగోటివారి వంశావళి' లో 'దేసట్లవారి' బిరుదుగద్య మున్నదనియును, అందు 'దేసట్లపురవరాధీశ్వర' అని కలదనియు, వారు రెడ్లనియు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు నాతో చెప్పియున్నారు(46) ఇట్టి పేర్లుగల ఊళ్ళనేకములు గలవు. బాపట్ల, తాడుట్ల, పిల్లుట్ల, పిరాట్ల అను గ్రామములు కలవు. ఆయా యింటిపేర్లవా రిప్పటికిని ఉన్నారు. పిల్లుట్లవారు పిల్లుటివారు కాలేదు, పిరాట్లవారు పిరాటివారు కాలేదు. సాదృశ్యమునుబట్టి 'దేసట్లవారు' దేసటివారు కాగూడదేమో ! శూద్ర గోత్రములలో ఇట్టి ఊరిపేళ్ళు కలవు. మారట్లగోత్రము, వేసట్లగోత్రము, ఆరట్లగోత్రము, వల్లుట్ల గోత్రము ఇత్యాదులు. ఇవి యేనియు మారలేదు. దేసట్లనుండి దేసటిరూపము పుట్టుటకు 'దేసట్ల' 'దేసట్లు' అని భ్రమించి, అది బహువచనరూప మని భ్రమించి, దానికి ఏకవచనరూపము దేసటి అని కల్పించి ఉండవలెను. వెలుగోటివారి వంశావళిలోని 'దేసట్ల' వారు ఏకాలమువారో నిర్దిష్టముగా నాకు తెలియదు. బహుశా 12, 14 శతాబ్దాలనాటివారు కానచ్చును. దేసటిఅన్న రూపమును, దానికి సంస్కృతమున ఏకవచనరూపము దేసటిః అని క్రీస్తు 11 శతాబ్దమునాటికే యున్నది. అంతకు పూర్వమే దేసట్ల, దేసట్లు, అయి, తరువాత, దేసటి కావలెను. అట్లయినదనుటకు శాసనప్రమాణము ఉన్నట్లు నాకు తెలియదు. దేసటిగ్రామ్ నామము కాదు. పండితులు దీనిని పరిశోధింతురుగాక.

దేసూరిరెడ్లు, దేసట్లా ?

రెడ్లలో అనేక అవాంతరభేదములు కలవు. పాకనాటి, పంట, వెలనాటి, రేనాటి, మొరస, పల్లె రెడ్డు, నాడీభేదమునుబట్టి ఏర్పడినభేదములు. గోకేటి, ఓరుగంటి, పెదకంటి, కుంచేటి, మోటాడి, దేసూరిరెడ్లు, నివాసగ్రామములబట్టి ఏర్పడిన భేదములు. దేసూరు పురమని స్పష్టము. దేసూరిరెడ్లు, దేసటిరెడ్లు కానేరరు. ఊరు ఔపవిధక్తి కశబ్దము గాన దేసూరి యగును; దేసటి ఎన్నడును కాదు. దేసూరు కాపులును, రెడ్లును కలరు. ఈ దేసూరు శబ్దము, దేహశూరశబ్దజన్యమని కొందరు చెప్పుచున్నారు. అట్టి వ్యుత్పత్తి సరియనితోచదు.

---

(46) ఈ అంశము సుప్రసిద్ధచరిత్ర పరిశోధకులైన మ. రా. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు వారికి చూపినట్లును కూడ శ్రీ శాస్త్రిగారు నాపేర వ్రాసినారు. వా రిరువురకును కృతజ్ఞుడను.

పంటరాష్ట్ర మెచట నున్నది?

పైన 'పంట' దేశమును రూపించుశబ్ద మని సిద్ధాంతీకరించితిమి. ఈపంట నాడు లేక రాష్ట్ర మెచట నున్నదిన్ని పరిశీలింతము. నెల్లూరి తెలుగు చోడరాజగు తమ్ముసిద్ధి కంచిలోని అరుళాళపెరుమాళ్ళ దేవాలయములో క్రీస్తు 1205, 1206 సంవత్సరమున వేసిన శాసనములో ఇట్లున్నది.(47)

.....సఖలు సమస్త సామ్రాజ్యాయ నెల్లూన్నగరే
కృతాభిషేకః శ్రీగణ్డగోపాల శ్రీదేవీవీరసూతి
మ్మహాసిద్ధి మహారాజానజన్మా తమ్ముసిద్ధి
మహీపాలః పాలయన్నఖిలానుణ్ణవాంబరామ్ ॥
దేవాయాస్మై హస్తిశైలేశ్వరాయ
స్వాయద్భూమ్నే సారయోగ్యే శకాబ్దే
.....ద్ధిమ్ పంటరాష్ట్ర పరిధానమ్
ప్రాదాత్ గ్రామం ముట్టియంపాక్క సంజ్ఞామ్ ॥

శ్రీ గండగోపాల శ్రీ దేవీపుత్రుడును, మనుమసిద్ధిమహారాజు తమ్ముడును అయిన తమ్ముసిద్ధిమహారాజు నెల్లూరునగరమున, సమస్త సామ్రాజ్యాభిషిక్తుడై, రాజ్యమును పాలించుచు హస్తిశైలేశ్వరదేవరకు 1127 శకాబ్దములునాడు (క్రీస్తు 1205—06) పంట రాష్ట్రమునకు పరిధానగ్రామమగు ముట్టియంపాక్కమును దానముచేసెను. ఈతమ్ముసిద్ధి మరి కొన్ని శాసనములనుబట్టి ఎట్టసిద్ధికొడుకని తెలియుచున్నది. ఎట్టసిద్ధియే పైశాసనమందలి గండగోపాలుడు. ఈతడు మనుమసిద్ధి జీవితకాలములోనే ఆతని సమ్మతితో రాజ్యాభిషిక్తుడై పరిపాలించినటుల కనపడుచున్నది. పంటరాష్ట్రము క్రీస్తు 13-వ శతాబ్దములో ఈతని పరిపాలనలో నున్నది. అంతకు పూర్వము ఈపంటదేశము 'దేవచోడమహారాజు' పాలనలో క్రీస్తు 1167-68 ప్రాంతముల నున్నటుల పైన స్థిరపరచి యున్నాము.(48) ఈ శాసనములబట్టి

---

(47) *Epi.* Ind. Vol VII. page 154. ఈ శాసనములో పంటరాష్ట్రప్రస్తి యున్నదని. సుప్రసిద్ధ చరిత్రపరిశోధకులగు శ్రీ డాక్టరు వేలటూరి వేంకటరమణయ్యగారు దయతో నాకు తెలిపిరి, వారి కిందుకు నేను మిక్కిలి కృతజ్ఞుడను.

(48) *N. D. I.* Vol I, Darsi 38.

పంటరాష్ట్రము పన్నెండు, పదమూడు శతాబ్దాలలో వాడుకలో నున్నది. నెల్లూరి చోడుల రాజ్యాంతర్భాగము. తర్వాత ఏకారణముననో 'పంట' వ్యవహారభ్రష్టమైనది. 'ముట్టియం పాక్క' ఎక్కడ నున్నదో తెలుసుకొన్న యెడల పంటరాష్ట్రము ఎచ్చటిదో తెలియగలదు. 'ముట్టియంపాక్క' ముట్టెంబాక అనుపేరుతో నెల్లూరిజిల్లా గూడూరితాలూకాలోఉన్నది. (49) ఇది పంటరాష్ట్రపరిధాన మని చెప్పబడినది. కాబట్టి ఈ ముట్టెంబాకచుట్టును ఉన్న దేశము పంటరాష్ట్ర మనుటకు సంశయింప పనిలేదు. ఈ పంటరాష్ట్రము చాలకాలము తమిళచోళులపరిపాలనలో ఉన్నది. తమిళరాజ్యములో ఇది జయగొండచోళమండలములో అంతర్భాగము. దీనిని పట్టినాడని వాడు వ్యవహరించినటుల అగపడుచున్నది. 'పాంక నాండు' ఆరవములో ఎట్లు 'పాక్కైనాడ'యినదో అట్లే 'పంట్ట' నాడు 'పట్టె' నాడును తరువాత 'పడై'నాడును అయి 'పంట' తెలుగులో కాలక్రమమున రూపుమాసిపోయి ఉండవచ్చును. విజ్ఞులు ఈవిషయమున పరిశ్రమింతురని కోరుచున్నాను.

పై చర్చవలన ఫలితమేమన?

(1) "పంట"—రాష్ట్రము. పంటరెడ్లు స్వదేశమును, విజిగీషువులై వీడి, పోయినతరువాత రాష్ట్రార్థమున వ్యవహారభ్రష్టమై కాలక్రమమున శ్రీనాథునినాటికి వంశార్థమున రూఢమయ్యెను. పంటరెడ్డు రెడ్లలో ఒక అవాంతరభేదము.

(2) "దేసటి" ఒక ఉద్యోగము. ఈయర్థము క్రమముగా నశించి, శ్రీనాథుని కాలమునాటికి, ఇదియును వంశార్థమునసే వాడబడు చున్నటుల కన్పట్టుచున్నది. పంటరెడ్లలో కొన్ని కుటుంబములవారు దేసట్లని చెప్పుకొనుచున్నట్లు కనపడుచున్నది. ఇంటిపేరుగా వాడబడుచున్నట్లు నిర్దిష్టముగాలేదు. శ్రీనాథుడు 'పంటదేసటి మహాన్వయ' మని గుదిగుచ్చి సామాన్యముగా అన్వయపరముగ వాడియున్నాడు. శ్రీనాథునాటికి వాటి ప్రాచీన అర్థస్ఫురణ వాడుకలో కలుగుచున్నట్లు తోచదు.

---

(49) List of villages (1906 Edn) Gudur Taluq.

* రెడ్డిజయంతి.

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

క॥ శ్రీకరుఁ డత్యుత్తమవిభ, వాకరుఁ డగునాదిదేవుఁ డచ్యుతుఁడు శుభ
శ్లోకుఁడు కరుణాన్వితుఁ డై, రేకెత్తంజేయుఁ గాక రెడ్డిజయంతిన్.

ఉ॥ రెడ్డి యనంగ నర్థ మది జేఁ డని చెప్పఁగ వచ్చు నట్టి శ్రీ
రెడ్డివిభుపితాపమును రెడ్డిపితృత్వము రెడ్డిదానమున్
రెడ్డియశంబు చాటుచును రెడ్డిజయంతి వచించు, వేలుపుం
గిడ్డులు రెడ్డివా రనుచుఁ గేరుచుఁ బద్యము లే వచించెదన్.

సీ॥ సకలవిద్యారససంగ్రహణంబునఁ బలికెడు కట్టశబ్దంబె సాక్షి
తను దూఱువారినేఁ దా దూఱఁ డనుటకుఁ బరఁగెడు నుంచిశబ్దంబె సాక్షి
నత్యవాజ్నిరతుండు సజ్జనుం డనుటకు నింపైన రామశబ్దంబె సాక్షి
శివభక్తిభరితుఁ డై చెన్నుమీఱెడు ననువాసికి లింగశబ్దంబె సాక్షి

తే॥ సుకవిజనులను బాలింప క్షోణి నైన, వలఁతి యనుటకు రెడ్డిశబ్దంబె సాక్షి
అట్టి సుజనైకవేద్యుఁడు ననఘుఁడైన, పురుషవర్యునిఁ గొనియాడఁ బోలదొక్కొ!

క॥ ఆతండు రెడ్డివంశ, ఖ్యాతుఁడు పండితుఁడు వానికడ రెడ్డివిభు
త్వాతతచారిత్రికథన్, జేతో మోదంబ కాని చెప్పం గలమే.

తే॥ నాకును బ్రిభాకరునకు నానాటినుండి - తాతమనుమలవరుస యూ; దానివలన
జంకుచుంటిని బద్యముల్ చదువుటకును - గాని కౌశికుఁ దలఁచి నేఁ గడఁగితి నిటు.

ఉ॥ పోలయ వేమ రెడ్డి మును భూపరిపాలన మాచరించునాఁ
డాలరిమూఁకలై తురక లాహవభూమి నెమర్ప వారలన్
గాలునివీటి కంచియు నీకం గలవారలఁ బొఱిందోలి తా
నేలెఁ బ్రిజన్ బ్రిబంధపరమేశ్వరముఖ్యుల సక్కవీంద్రులన్.

తే॥ వసుధ నద్దంకియు నమరావతియుఁ గోరు - కొండ గద్వాలయును దోమకొండదొట్టి
పట్టులఁ రెడ్డిపితృభువులు పితిభఁ గనిరి - రాణలెసఁగంగ నుర్వరారాజ్య మేలి.

తే॥ నూటయేఁబది వర్షముల్ మేటు లగుచు - రాజ్యమేలిరి యారెడ్డిరాజవరులు
వారిసిరు లెల్ల దేవళ్ళపాలు విపి - బృందములపాలయయ్యె నావేళయందు.

---

* 8-1-89 తేదీనజరిగిన రెడ్డిరాజ్య వర్ధంతిఉత్సవములో చదివిన పద్యములు (సంపాదకుడు).

క॥ అనితల్లి రుద్రిదేవియు - వనితామణు లయ్యు రాజ్యపాలనవిధులన్
ఘనకీర్తిం గాంచి మించిరి - ఘనులగు పూరుషులకంటెం గడు నబ్రిముగన్.

తే॥ వేమనయుం గోనబుద్ధుండు వీరభద్రి - కవి కుమారగిరియులోని ఘనచరితులు
రెడ్డివంశమునం బుట్టి యేడు లగుచుం - గవులు నై చాల విఖ్యాతిం గాంచి రవుదుం.

మహాస్రగ్ధర॥ అనవేమారెడ్డిముఖ్యుల్ హరునమునం ద్రిలింగావనీభాగ మెల్లన్
ఘనదోర్దర్పం బెలర్పన్ గయికొని విమతుల్ కాందిశీకత్వ మొందన్
బని తానంతాచ్ఛకీర్తిన్ బడసి నిజమహీపాలనం బొప్ప విద్వ
జ్జనులం బోషించి విద్యల్ జగతి నిలిపి రెంచంగ నర్వప్రిజాళుల్.

ఆ॥ కొండపేటిరెడ్డికుంజరంబులు బహు - దేశసమరవిజయదీపితు లయి
కవుల నాదరించి కావ్యంబులం గాంచి - రాజ్యమేలి రాదిరాజులట్లు.

సీ॥ అన్న, వేమారెడ్డి యధ్యక్షుండై ప్రిజాపాలనాదికమును బరపుచుండ
బెండపూ డన్నయ పెద్రిగడ యై రాజ్యతంత్రిం బెల్ల నేర్పున నడప్రుచుండం
గవిసార్వభౌముండు ఘనుండు శ్రీనాథుండు వరకృతు లిడి కీర్తి నెరపుచుండ
శివుండు మార్కండేయుం డవిఘ్నానుగ్రిహమున సిరుల్ దయచేసి పోర్చుచుండ.

తే॥ శ్యామలాంబయుం దోడునీ డై మెలంగ - ముళ్ళగూరి మహాశ క్తి ముదముం బెంప
రాణ్మహేంద్రిమునం దుండి రాజ్య మేలెం - బ్రితిభ నల్లాడ శ్రీవీరభద్రిరెడ్డి.

శా॥ దేవబ్రాహ్మణభ క్తితత్పరుం డుమాదేవీప్రియాంఘ్రిద్వయీ
సేవాసాదితవైభవుండు సుకవిశ్లేమంకరుం డుల్లస
ద్భావుం డై తగు వీరభద్రి డిచటన్ భద్రాసనాసీనుం డై
జేవ రాజ్యము సేయుచుం దెలుంగు వాసింగాంచం జేసెం ధరన్.

తే॥ అతండు మ్లేచ్ఛాపహృతములౌ నగ్రిహార -ములను వెండియుం బడసి విప్రుల కొనంగు
టది యొకండ కాక మఱియును నగ్రిహార-ములను బెక్కు లొసంగె విద్యలను బ్రోవ.

శా॥ దాక్షారామమునందు భీమవరమం దాయాప్రదేశంబులన్
లక్ష్మింపందగు దేవతాలయము లెల్లన్ రాణ్మహేంద్రింబునన్
సాక్షాదింద్రులు నాఁగ నొప్పినఘనుల్ క్ష్మామండలాఖండలుల్
లక్షల్ వెచ్చముం జేసి కట్టి రవి పోలం జెప్పవా వారలన్.

వ॥ ఎప్పుడో రెడ్డిరాజులు రాజిల్లిరని చెప్పు టేమిటి కిప్పుడును.

సీ॥ హైదరాబాదున నధికారి కొత్వాలు పరిధితుండు వేంకటరామరెడ్డి
యొడ్డేపలిన్ లక్ష లొప్పఁ బింగళికులపరిభవుఁ డావెంకటరామరెడ్డి
మునగాలపురి రాజపూజితుండును గుణ రత్న నాయని రంగరావురెడ్డి
కడపపురంబున ఘనుఁడు మేధాశాలి మేటియా కోఁటిరెడ్డి కోటిరెడ్డి
మణికొండలో రాజమాన్యుఁడు ధన్యుఁడు వరతౌటిరెడ్డి గోపాలరెడ్డి
నెల్లూరుపురమున నెరదాత రేబాలరాయండు పట్టాభిరామరెడ్డి
అనపర్తి నౌదార్యఖనియు భూస్వామి ద్వారంపూడి వరవంశరామిరెడ్డి
బుచిరెడ్డిపాలెమన్‌పురిఁ గృష్ణరాయలన్ సొజ్జనందిన రామచంద్రిరెడ్డి
తిన్నవెల్లిక సుగుణోన్నతుండును బ్రభుసన్నుతుండు కొమారసామిరెడ్డి
రాయవరంబునఁ బ్రధితయశుం డయి జానొందు మల్లిడి సత్తిరెడ్డి
చిత్తూర సత్ప్రభుశ్రేష్ఠుఁడు వలివేడు పరిభువై తలిర్చెడురాజురెడ్డి
ఆదోనిపురమున ననఘుండు ఘనుఁడు నై తళుకొత్తుచుండెడు తమ్మిరెడ్డి

తే॥ మఱియు దీపాలదివ్యోగ్రిమమున రామి - రెడ్డి కవికోకిలము, రామిరెడ్డి సుకవి
వరుఁడు యానాదిరెడ్డి గోపాలరెడ్డి - మొదలయిన రెడ్డిదొర లిష్ట పొదలుచుండ్రు.

సీ॥ శ్రీగౌతమీపవిత్రీకృతక్షేత్రిము రాజమహేంద్రినిరాజధాని
శ్యామలాంబామహాశక్తి రక్షితము శ్రీరాజమహేంద్రినిరాజధాని
దక్షిణకాశికాస్థలసమాభిఖ్యము రాజమహేంద్రినిరాజధాని
నన్నపార్యాదికవ్యున్నతిస్థానము రాజమహేంద్రునిరాజధాని

తే॥ సార్వభౌమునివెనుక తత్సములు వాసు - దేవుఁడును వ్యాసుఁడును లింగ మావల వసు
రాయఁడును లోనికవులకుఁ బ్రతిభఁ గూర్చి-రాజిలెడు రాణ్మహేంద్రునిరాజధాని.

ఉ॥ కాటయవేమరెడ్డినుడిగట్టిన కాటవరంబునందు నే
నాఁట నెసంగియుండుటను, నాగురుకావ్యము నాతఁ డొందుటన్
బాటిగ రాణ్మహేంద్రిమును బాలనజేసిన వీరభద్రిఁడక్
మేటి మదీయభావుకుఁడు మేలు దలంచి వచింతు నిత్తఱిన్.

చ॥ సురుచిరరాణ్మహేంద్రి పరిశోధకమండలివార లెంతయే
నిరతపరిశ్రిమంబున ననింద్యములైన చరిత్రిభాగముల్
పరిపరిరీతులన్ దెలిపి పండితపామరవందనీయులై
పరఁగుదు రంచు నేనిపుడు పల్కెద వారల మేలుఁ గోరుచున్.

కొప్పుల వంశము.

వడ్డాది శ్రీరామచంద్రమూర్తి, ఎం.ఏ., బి.ఇడి.

పదునాల్గవ శతాబ్దారంభమునకు దక్షిణ హిందూదేశమున గల ఆంధ్రులదగు కాక తీయ సామ్రాజ్యము మహమ్మదీయ దండయాత్రాఫలితముగా క్షీణించుట కారంభించెను. ధనకాంక్షయు, దక్షిణాపథపు రాజులలో ఐకమత్యము లేకపోవుటయుజేసి అల్లాయుద్దీను ఖిల్జీ అతని దండనాయకుడు మాలిక్ కాఫర్, తుగ్లకు వంశీయుడగు జునాఖానులు, దక్షిణ హిందూదేశముపై దండెత్తి దానిని పూర్తిగా కొల్లగొట్టిపోయిరి. కాకతీయ సామ్రాజ్య విచ్ఛిన్నమునకును, రెడ్డిరాజులు తిరిగి ఆంధ్రసామ్రాజ్యము నుద్ధరించుటకును మధ్య ఆంధ్రుల చరిత్ర, చరిత్ర నిర్మాణమునకు, సరిపడు గ్రంథాధారములు, శాసనాధారము లున్నను, యింతవరకు సరిగా నిర్మింపబడలేదు.

కాకతీయసామ్రాజ్య వినాశనమైన తర్వాత ఆంధ్రదేశమును కాకతీయ సామంతులు పంచుకొని చిన్నచిన్న నాయకవంశములు స్థాపించి ఆంధ్రదేశమును పాలించుట అనితల్లి కలవచేరుశాసనము[1] ననుసరించియు మహమ్మదీయ చరిత్రకారుల[2] వ్రాతల ననుసరించియు మనకు తెలియుచున్నది.

అనితల్లి కలవచేరుశాసనము ననుసరించి కాకతి పరితాపరుద్రుడు స్వర్గమునకేగిన పిమ్మట 'త్రిలింగదేశము యవనులచే నాక్రమింపబడియుండ, సముద్రములో మునిగి యున్న భూమండలము నాది వరాహావతారుడగు నారాయణు డుద్ధరించినట్లు యవనోదరస్థ మగు నాంధ్రదేశమును పోలయనాయకు డుద్ధరించెను. పోలయనాయకుని యనంతరము కాపయనాయకుడు రాజ్యమొనర్చి తురుష్కులచే నపహరింపబడిన యగ్రహారముల మరల బ్రాహ్మణుల కిచ్చుటయేకాక కొత్తగాకూడ ననేకాగ్రహారములు దానముచేసెను. అంత గొంతకాలమునకు కాపయనాయకుడు కాలధర్మమునొంద నాతని గొలుచుచున్న డెబ్బది యైదుగురు నాయకులును త్రిలింగదేశమును విభజించుకొని యొక్కొక్కడొక్కొక్కభాగము

---

1. Jour. Tel. Acad Vol. II pages 93—112.
2. Briggs: Ferista Vol. I P. 427; Elliot and Dowson Vol. III. P. 245.

నేలసాగిరి"[3]. ఈ కాపయనాయకునే మహమ్మదీయ చరిత్రకారులు కృష్ణనాయకుడని [4] యు, కన్యానాయకుడ [5]నియు వ్యవహరించిరి. ఈతడే ఆంధ్రసురత్రాణ [6],ఆంధ్రదేశాధీశ్వర, [7]అటు మనంగంటి పురవరాధీశ్వరు [8] డగు కాపయనాయకుడు.


పైన వర్ణింపబడిన పరిస్థితులకు పూర్వమే కాకతీయ సామంతులుగానుండి గోదావరీ కళింగ మధ్యభాగముల పరిపాలన సంపాదించి స్థిరత్వమేర్పరుచుకొన్న రెడ్డివంశమగు కొప్పులవంశము శక 1259 నాటికి కాకతీయసామ్రాజ్యవినాశనము నవకాశము చేసికొని స్వతంత్రరాజ్యము స్థాపించుకొని నేటి తూర్పుగోదావరి, విశాఖపట్నపు జిల్లాలపై పిఠాపురము రాజధానిగా నేలసాగెను. ఈకొప్పులవంశపు చరిత్ర క్లుప్తముగా వర్ణించుటయే యీవ్యాసముయొక్క ముఖ్యోద్దేశము. ఒక శతాబ్దపుకాలము గోదావరీ కళింగమధ్య భాగముల నవిచ్ఛిన్నముగా పాలించిన యీ రెడ్డివంశపు చరిత్ర మనకింకను సరిగా తెలియదు. [9]

కొప్పుల వంశము

ఈ వంశపుచరిత్ర తెలిసికొనుటకు మనకుగల శాసనాధారముల నీకిందఁ బొందుపరచుచున్నాను. మొదటిది 'శ్రీమతు సోమయదేవ దివ్య శ్రీపాదపద్మారాధక సకలాది భక్తుల పాదోదక ప్రసాదోపజీవి' పగమెచ్చుగండ కొప్పుల పోలయ, అతని చెల్లెలు ముప్పసాని, తమ్ములు దొడ్డదేవర, నగనబోయండును కలసి తమతాత కొప్పమారెడ్డికిని, తండ్రి నారెబోయనికిని, తల్లి కొమ్మసానికిని, దమ అన్నలు కొఱ్ఱుపుపాటి ఎఱపోతి నాయునికి, డొంక్కెన మార్నేనికి ధర్మార్థముగా బెజవాడ మల్లేశ్వర దేవరకు యిచ్చిన అఖండదీపముల దెల్పు శాసనము[10]. శక 1186 విభవ సంవత్సర మాఘ బహుళ చతుర్దశీ గురువారమునా డివ్వబడినది. మనకు లభించినశాసనము లన్నిటియందును యిదే ప్రాచీన మయినది. దీని ననుసరించి మనకీక్రింది వంశవృక్షము లభించుచున్నది.

---

3. Jour. Tel. Acad. Vol. II p. 95.
4. Briggis. Ferista Vol. I p. 427.
5. Elliot & Dowson Vol. III p. 245.
6. Ep Ind. XIII p. 259 ff.
7. Telingana Inscriptions p. 163.
8. S. I. I. Vol. IV No. 950.
9. శ్రీ మల్లంపల్లిసోమశేఖరశర్మగారిదివరకు యీ విషయముపై ఆంధ్రేతిహాస పరిశోధక మండలి వారి త్రైమాసిక పత్రికలోను, రెడ్డిరాణిపత్రికలోను కొంతవరకు చర్చించియున్నారు.
10. S. I. I. IV No. 765.



వీరింటి పేరగు కొప్పుల గ్రామనామముగా కనబడుచున్నది. కొప్పోలు గ్రామ మొకటి గుంటూరుజిల్లాలో నున్నది.[11] ఈశాసనమునుగూర్చి చర్చించుటకు పూర్వము శాసనదాత పొగడిన సోమయ దేవుడెవరో నిర్ణయించ వలసియున్నది. ఈసోమయ దేవుడు కొలని సోముడని పేరుగాంచిన, ఇందులూరి పెదమల్ల విభుని కుమారుడైన సోమమంత్రి కాని వేరొకరుకారని మన కాకాలపు రాజకీయపరిస్థితులు వలన తెలియును.

ఈ శాసనకాలమునాటికి కాకతీయ సేనానులు వేంగీదేశపాలకులగు వెలనాటి చోళులను కళింగరాజులను జయించి సింహాద్రిపర్యంతభూములను కాకతీయసామ్రాజ్యమున కలుపుటకు చాల ప్రయత్నములు చేయుచుండిరి. కాకతిగణపతి సేనానులగు రాజ నాయకుడు, మల్లల హేమాద్రిరెడ్డి, జాయపనాయక, ఇందులూరి సోమమంత్రులు వేరు వేరుగా కళింగముపై దండెత్తి దానిని వశపరచుకొనుటకు చేసిన ప్రయత్నములు వారి శాసనముల[12] వలనను, ఇతరగ్రంథములవలనను తెలియుచున్నవి. కాకతీయ సేనానులలో కళింగవిజయమునకు ముఖ్యులు ఇందులూరివంశీయులు. వీరిలో సోమమంత్రి, అన్న దేవుడు, రుద్రదేవుడు ముఖ్యులు. సోమమంత్రి కాకతి గణపతిదేవుని ప్రధానమంత్రి యనియు, దండనాథుడనియు, ఓరుగంటికి తూర్పుభాగమున నుండెడి దేశములనే గాక కళింగములోని భూములను గూడ జయించెననియు శివయోగసారమున[13] వర్ణింపబడినాడు.

---

11. List of villages of the Madras Presidency p. 107.
12 Hyderabad Arch. Series, No. 3, p. 16; *Ep. Ind.* III, p.84. శివయోగసారము.
13 సుభాషి, Vol. I, p. 25.

చ॥ ఇల బహుసైన్యముల్ కొలువ నేకశిలాపురి తూర్పుదిక్కునం
గల రిపుభూములెల్ల గొని గర్వముమై (నెరి) కాడిమండలీ
కుల నవలీల దోలి (నురి) గోగులనాడును గొల్నివీడునా
వెలసిన దుర్గముల్ గొనుచు వేగమె గౌతమి దాటి యిమ్మలన్.

క॥ మాడియు రెండుంగొనియూ,
డాడెడి పన్నెండు మన్నియములు నొడిచి తా
నాడె కళింగసీమకు
గూడిన భువిగొనియె సోమకులముఖ్యు డొగిన్.

పైశాసనములోని సోమయదేవుడీ ఇందులూరి సోమమంత్రి కాని వేరొకరు కారని నిర్ణయించుటచే మనకు శాసనములోని చాల విషయములు సుబోధకము లగుచున్నవి. ఇందులూరి సోమమంత్రి నాశ్రయించి అతని మెప్పువడసిన యీకొప్పులవంశములోని 'పగ మెచ్చు గండ' పోలయను, సోమమంత్రి తాను జయించిన కళింగభూభాగమును రక్షించు టకు పిఠాపురములోనుంచి యుండును పోలయశాసనము ననుసరించి మనకాతనియన్నలు ఎఱపోతినాయుడు, మార్నేడులు 'కొఱ్ఱుపుపాడు' 'డొంక్కి'లకు పాలకులుగా నగపడు చున్నారు. కొర్నిపాడను[14] గ్రామము గుంటూరిజిల్లాలోను, డొంకుని[15] అను గ్రామము గంజాం జిల్లాలోని ఉదయగిరి ఏజన్సీలోను కనపడుచున్నవి. అందుచే ప్రథమమున గుంటూరి జిల్లాలోనుండి దానిని జయించుటకు ఇందులూరి సోమమంత్రి వచ్చినప్పు డాతని నాశ్రయించి యాతని మెప్పువడసి, గుంటూరిజిల్లాలోని కొర్నిపాడునకు ఎఱపోతియు, నేటి గోదావరి విశాఖపట్టణపుజిల్లాలపరిపాలన పోలయయు, గంజాంజిల్లాలోని డొంక్కినవద్ద మార్నేడును పరిపాలకులుగా నియమింపబడియుందురు. కాకతీయసేనానులు గంజాంజిల్లా వరకుజయించి యుండిరనుటకు రాజనాయకుని విజయములు[16] మన శాసనమును బలపరచు చున్నది.

కొప్పులవంశచరిత్ర తెలుపు రెండవశాసనము ఆంధ్రమండల మందలి గోదావరీ కళింగ మధ్య భాగమును పిఠాపురము రాజధానిగా పరిపాలించుచు శక 1259వ సంవత్సర

---

14. List of Villages in the Madras Presidency P. 105.
15. ibid Page 27.
16. ibid Hyderabad Arch. Series No. 3 P. 16.

మున నామయ నాయకునిచే యివ్వబడిన దోనేపూడి శాసనము.[17] దీని ననుసరించి నామయ నాయకుని తండ్రిపేరు పోలయ యనియు తల్లిపేరు చోడనూంబ యనియు, తాత "పగమెచ్చుగండ" "ప్రత్యర్థి గర్వనిర్వాపణ" బిరుదాంకితుడగు కొప్పులకాపయ నాయకు డనియు తెలియుచున్నది.

బెజవాడ శాసన దాత కొప్పులపోలయకును, దోనేపూడి శాసన దాత నామయ నాయకుని తాత కాపయ నాయకునికిని, పగమెచ్చుగండయను బిరుదముండుట చేతను, యిసువురి కాలమును దగ్గరగా నుండుటచేతను "పగమెచ్చుగండ" "ప్రత్యర్థి గర్వనిర్వాపణ కొప్పులకాపయ నాయకుడు" పగమెచ్చుగండపోలయ కుమారుడని యూహించుట కేయాటంకమున్నట్లు కనబడదు. ఈశాసనమువలన కాకతి గణపతి దండనాథుడిందులూరి సోమనంత్రిచే పిఠాపురమున తమ ప్రతినిధిగా స్థాపింపబడిన పోలయ, అతని కుమారుడు కాపయయు, కూడ కళింగ దేశమును పూర్తిగా వశపరచుకొనుటకు కాకతిరుద్రాంబ ప్రతాపరుద్రాల కాలమున పంపబడిన సేనానులకు సహాయము చేసి వారి మెప్పుపొంది, "పగమెచ్చుగండ" లనియు, "ప్రత్యర్థి గర్వనిర్వాపణు" లనియు బిరుదావళులు సంపాదించి కాకతీయ రాజప్రతినిధులుగా గోదావరీ కళింగ మధ్యభాగమును పాలించిరని యూహించ వలసియున్నది.

ప్రతాపరుద్రుని యనంతరమువరకు యీ కొప్పులవంశములకు స్వతంత్రరాజ్య మేర్పరచుకొనుట కవకాశము చిక్కలేదు. దోనేపూడి శాసనదాత నామయనాయకుని కాలమునకు మహమ్మదీయ దండయాత్రాఫలితముగా కాకతీయసామ్రాజ్యము విచ్ఛిన్న మాయెను. అల్లాయుద్దీన్ ఖిల్జీసేనానాయకుడగు మాలిక్ ఖాపర్, తుగ్లక్ వంశీయుడగు జునాఖానులు, దక్షిణహిందూ దేశమునకు వచ్చి కొల్లగొట్టి కాకతీయసామ్రాజ్యమును పూర్తిగా నాశనముచేసి మహమ్మదీయదండనాయకుల నచ్చటచ్చట దేశ సంరక్షనార్థ ముంచి వెడలిపోయిరి. ఈపరిస్థితులవలన కాకతీయసామంతు లందరు తమచే పాలింపబడు దేశములో స్వతంత్రరాజ్యముల స్థాపించి, మహమ్మదీయ దండనాయకుల దరిమి హిందూ నాగరికతను రక్షించిరి. అట్టివారిలో తెలింగానమును రక్షించిన ముసునూరి పోలయ అతని అన్న కుమారుడు కాపయనాయకుడును, కోరుకొండరాజధానిగా నేలిన ముమ్మడి

---

17. E. P. Ind. IV p. 356.

నాయకుడును, కొండవీటి రాజ్యము పాలించిన దేసటి పోలయవేమారెడ్డియు, రాచకొండ రాజ్యము నేలిన వెలమరాజులును, విజయనగరసామ్రాజ్య స్థాపకులగు హరిహర బుక్క-రాయసోదరులును గోదావరీ కళింగ మధ్యభాగముల వశపరచుకొన్న కొప్పులనామయకుడు ను ముఖ్యులు నామయనాయకుడు అతని దొనేపూడిశాసనమువలన కీ॥ శ॥ 1337 నాటికి స్వతంత్రుడై గోదావరి కళింగ మధ్యభాగము పరిపాలించుచున్నట్లు మనకు తెలియు చున్నది. ఈసందర్భములో అనితల్లికలవచేరు శాసనములోని కొన్ని విషయములను చర్చించవలసియున్నది. అనితల్లిశాసనము ననుసరించి త్రిలింగదేశమంతయు పోలయ నాయకుని అనంతరము కాపయనాయకుని పరిపాలనలోనుండి అతని మరణాంతరము, అతని చేతికిందనుండెడి డెబ్బదియైదుగురు నాయకులకు వశమైనదని తెలియుచున్నది. కాని పోలయనాయకుడుగాని, కాపయనాయకుడు గాని త్రిలింగమంతయు కాకతీయ సామ్రాజ్య వినాశనమయినతర్వాత ఏకచ్ఛత్రాధిపత్యముగా పాలించలేదు. వారు మహమ్మదీయుల బారినుండి రక్షించిన దొక్క తెలింగానముమాత్రమే.

దీనికి కారణము కొప్పుల నామయనాయకుడు గాని అతని తరువాతవారు గాని తాము త్రిలింగదేశము రక్షించినట్టియు, అబుమనంగంటి పురవరాధీశ్వర, ఆంధ్ర సురత్రాణబిరుదాంకితుడైనట్టి కాపయనాయకునికి భృత్యులమని ఎచ్చోటను చెప్పుకొనలేదు. కాపయనాయకుని గణపవరము శాసనమువలన[17]గాని, పోలవరపు శాసనమువలన[18] గాని, పిల్లలమఱ్ఱిశాసనమువలన[19] గాని, అతనికి గోదావరీ కళింగమధ్యభాగముపై అధికార మున్నట్లు కనపడదు. కాపయనాయకునికి గల ఆంధ్రదేశాధీశ్వర, ఆంధ్రసురత్రాణ, బిరు దములు అతని నాయకత్వమున కాకతీయుల ముఖ్యసేనానులందరు కలసి మహమ్మదీయుల నరికట్ట ప్రయత్నించిరనుటకన్న ఎక్కువ అర్థమునుస్ఫురింపజేయజాలవు. ఏలయన మహమ్మదు బీన్ తుగ్లక్ కాలమున తిరుగుబాటు చేసెనని మహమ్మదీయచరిత్రకారులు వ్రాసిన 'కృష్ణ నాయక' కన్యానాయకుడే ఈఆంధ్రసురత్రాణ కాపయనాయకుడైన అతని తిరుగుబాటుక్రీ॥శ॥ 1336 కి పూర్వము కాజాలదు.[20] క్రీ॥శ॥1337లోని కొప్పుల నామయనాయకుని దొనేపూడి శాసనము గాని కీ॥శ॥ 1360 నాటి కొప్పులకాపయనాయకుని శాసనముగాని వీరు తెలిం

---

17. *S. I. I.* IV No. 950.
18. *J. B. O. R. S.* XX. P. 260.
19. Telingana Inscriptions P. 163.
20. Indian Culture Vol, V. P. 135. ff.

గానాపాలకుడగు కాపయనాయకునికి సామంతులని తెల్పుటలేదు. అందుచే మనకు దొనే పూడి శాసనదాత కొప్పులనామయనాయకుడు ప్రథమమున కొప్పులవంశములో స్వతంత్ర రాజ్యమును గోదావరీ కళింగ మధ్యభాగమున స్థాపించి పిఠాపురము రాజధానిగా పాలించె నని తెలియుచున్నది.

కొప్పులవంశపు చరిత్ర తెలుపు మూడవ శాసనము పోలక్కోణిపతి సింహాచల శాసనము.[21] దీని ననుసరించి పోలయతండ్రి కొప్పులనామయ యనియు, తాత ప్రోలయ నాయకుడనియు, ముత్తాత కృష్ణాగౌతమ వాహినీ పరివృతంబైన గుడ్రావాటీశ్వరుడగు కాపయ యనియు తెలియుచున్నది. ఈశాసనము లోని చివరభాగము కొంత పోయినది. ఉన్నదాని ననుసరించి మనము చివరశాసనదాత భార్యపేరు చెప్పబడినట్లు తెలుసుకొను చున్నాము.

"మధు ద్విషః శ్రీరివ మానినీ యా మహేశ్వర
స్యాజని.....గుణైస్తైః।

ఇది కాకశాసనము యొక్క కాలము దెలుపు భాగములో ,,విభవ శరదిశాకే ఖేందు....." అని యుండి మిగిలిన భాగము పోయినది. దీని ననుసరించి శాసనకా లము యొక్క శక సంవత్సరము మొదటి రెండంకెలు పోయినవి. ఆఖరి రెండంకెలు 10 అని తెలియుచున్నది. ఇది దక్షిణ హిందూదేశశాసనసంపుటి ఆరవ వాల్యూములో 822వ నెంబరు శాసనముగా పరిచురింపబడినది. 823 వనెంబరు గలిగి పైశాసనము వ్రాయబడిన చోటనే వ్రాయబడిన యింకొక శాసనము ననుసరించి, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారు వ్రాసినట్లు, పైశాసనములో పోయిన భాగములు పూర్తి చేయవచ్చును. ఈ శాసనము శక 1310 కార్తీక కృష్ణ సప్తమీ గురువారమునాడు కొప్పులయ్యంగారి దేవు లు ముప్పమాదేవిచే యివ్వబడినది.

పైరెండు శాసనములు ఒకేస్థలమున చెక్కబడియుండుటచేతను, రెండిటియందును దానమివ్వబడిన గ్రామమందలాపల్లి యగుటచేతను పోలక్కోణిపతి శాసనమున శరదృతు వనియు, ముప్పమాదేవిశాసనమున కార్తికమాసమని యుండుటచేతను రెండుశాసనములు ఒకేకాలమున పోలక్కోణిపతి యతని భార్య ముప్పమ కలసి వేసిన శాసనములని యూహింప వలసియున్నది. ఇంతియేకాక శాసనకాలము మొదటిదానియందు శక సంవత్సరము లాభి

---

21. S. I. I. Vol. V No. 822.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

రెండంకెలు 10 అగుటచేతను, ముప్పుమాదేవిశాసనము శక 1310 అగుటచేతను పోలి క్ష్మోణిపతి శాసనములోపోయిన అంకెలు 13 అనియు, శాసనకాలము శక 1310 అనియు గ్రహించుచున్నాము. శాసనమునం దివ్వబడిన విభవ సంవత్సరముకూడ సరిపడుచున్నది.

మనకు దోనేపూడి, సింహాచలశాసనముల ననుసరించి యీక్రింది వంశవృక్షములు లభించుచున్నవి.

దోనేపూడిశాసనము.

(Ep. Ind. IV p. 356)

కొప్పుల కాపయ

|

పోలియభార్య చోడమాంబ

|

నామయనాయకుడు శక 1259

సింహాచలశాసనము.

(S. I. I. VI No. 822)

కొప్పుల కాపయ

|

పోలియ

|

నామయనాయక

|

పోలియ శక 1310

సింహాచలశాసనదాత తండ్రిపేరు, దోనేపూడి శాసనదాతపేరు ఒకటే యగుటచేతను రెండిటియందును నామయనాయకులతండ్రితాతలపేర్లు రెండిటియందును ఒకటేయగుటచేతను రెండుశాసనములందలి పేర్లును ఒకరివేయని భావము ప్రథమమున పొడమకపోదు. కాని యీక్రింది కారణములవల్ల రెండు శాసనములలో నివ్వబడిన పేర్లు ఒకరివి కావని స్పష్టముగా తెలిసికొనవచ్చును.

పైరెండు శాసనములు తండ్రికొడుకులవని యూహించినచో శక 1282 లో సింహాచలములో దానముచేసిన కాపయనాయకునికి[22] కొప్పులవంశములో సరియైన స్థానమగుపడదు. వారి రాజ్యవత్సరములు సరిపడవు దోనేపూడి శాసనములోని కొప్పులకాపయ, పగమెచ్చుగండ, పరిత్యర్థిగర్వనిర్వాపణ బిరుదాంకితుడు మాత్రమే సింహాచలశాసనమందలి కాపయనాయకుడు కృష్ణాగౌతమవాహినీపరివృతంబైన రాజ్యాధిపతి.

అందుచే సింహాచలశాసనములోని కాపయదోనేపూడి శాసనదాతయగు నామయనాయకునికుమారుడనక తప్పదు. అప్పుడు శక 1282, శక 1291 లో[23] శాసనము లిచ్చిన కాపయ నామయనాయకులకు కొప్పులవంశములో సరియైనస్థానము కలుగుచున్నది. అప్పుడు కొప్పులవంశవృక్షము క్రింది విధముగా నిర్ణయింపబడుచున్నది.

---

22 *S. I. I.* VI. No. 821

23. *S. I. I.* VI. 924.

కొప్పుల వంశవృక్షము

కొప్పమారెడ్డి

|

నారెబోయడు=భార్య కొమ్మసాని

|

S. I. I. IV. No. 765

కొఱ్ఱపు పాటి ఎఱి పోతినాయడు	డొంకెన మార్నేడు	పగమెచ్చుగండ కొంప్పుల ప్రోలినయుండు	ముప్పసాని	దొడ్డదేవర	నగన బోయుండు

Circa 1230-1265 A. D. (శాసనదాత: శ. 1186)

|

,, 1265-1285 A. D. కొప్పుల కాపయ

|

Ep. Ind. IV, p356

,, 1285-1305 A. D. పోలయనాయకుడు భార్య చోడమాంబ

|

,, 1305-1338 A. D. నామయనాయకుడు (గోదావరీకళింగమధ్యభాగము పాలించెను.)
(శాసనదాత శ. 1259)

|

S. I. I. VI, No. 822

1338-1360 A. D. కొప్పుల కాపయనాయకుడు (కృష్ణా గోదావరీ మధ్యభాగము పాలించెను.)
(*S.I.I.*, VI, 821, Ś. S. 1282)

|

1361-1368 A. D. పోలయనాయక

|

1368-1378 A. D. కొప్పులనామయనాయకుడు
(*S.I.I.*, VI, 924. Ś. S. 1291)

|

1378-1388 A. D. పోలయ నాయకుడు భార్య = ముప్పమదేవి
(*S.I.I.*, VI 823) (శాసనదాత శక. 1310)

II

రా జ కీ య ప రి స్థి తు లు.

కొప్పులవంశవృక్షము నిర్ణయించుసందర్భమున వీరెట్లు ప్రథమమున కాకతి గణపతి పరిధానులలో ముఖ్యుడగు సోమమంత్రి నాశ్రయించి, ఆతని మెప్పువడసి రాజ్యము సంపాదించిరో చర్చించియున్నాము. పగమెచ్చుగండ కొప్పుల ప్రోలయయు, ఆతని కుమారుడు పగమెచ్చుగండ ప్రత్యర్థిగర్వనిర్వాపణ[23-a] కొప్పులకాపయయు, అతని కుమారుడు ప్రోలయయు, కళింగము జయించుటకు కాకతీయగణపతి, రుద్రాంబ, పరితాపరుద్రుల కాలమున పంపబడిన సేనానులకు సహాయముచేసి గోదావరీ కళింగ మధ్యభాగమును కాకతీయసామంతులుగా పాలించియుందురు.

పోలయనాయకుని కుమారుడు నామయనాయకుని కాలమునాటికి వీరు స్వతంత్రముగా రాజ్యపాలన చేయుచున్నట్లు నామయనాయకుని దోనేపూడి శాసనమువలన మనకు తెలియుచున్నది. పరితాపరుద్రుని మరణాంతర మిది జరిగినదని మన మిదివరకు చర్చించియున్నాము. నామయనాయకుని దోనేపూడి[24] శాసనము శక 1259 నాటిదగుటచేతను, పగమెచ్చుగండ ప్రోలయనాయకుని బెజవాడ శాసనము[25] శక 1186 నాటిదగుటచేతను, పగమెచ్చుగండ కొంప్పుల ప్రోలయయు, ఆతని కుమారుడు కాపయయు, ఆతని కుమారుడు పోలయయు, వానికుమారుడు నామయయు కలసి పదమూడవ శతాబ్ది మధ్యమునుండి క్రీ॥ శ॥ 1338 వరకు పాలించియుందురు.

కొప్పుల కాపయ

(Circa 1338—1360 A. D.)

క్రీ॥ శ॥ 1326 ప్రాంతముల కాకతీయ సామ్రాజ్యము విచ్ఛిన్నమగుటచే తెలింగాన ప్రాంత మంతయు ముసునూరి ప్రోలయనాయకుడును,[26] కృష్ణానదికి దక్షిణపార్శ్వమందున్న

23-a బెజవాడ శాసనదాత ప్రోలయకు పగమెచ్చుగండ బిరుద ముండుటచేతను, దోనేపూడి శాసనదాత నామయనాయకునకు పగమెచ్చుగండ ప్రత్యర్థి గర్వనిర్వాపణబిరుదములుండుటచేతను, ప్రోలయనుండి నామయవరకు యీబిరుదావళులు వంశపారంపర్యముగ వచ్చినవయి యుండునని నాయూహ.

24. Ep. Ind. IV p. 356.
25. S. J. I. IV No. 765.
26. J. B. O. R. S. XX p. 260.

కొండవీడు, వినుకొండ రాజ్యముల నాక్రమించుకొని అద్దంకి రాజధానిగా ప్రోలయవేమా రెడ్డియు,[27] ఏకశిలానగరమునకు దక్షిణభాగముపై శ్రీశైలనగరమువరకును రాచకొండ, దేవరకొండ రాజధానులుగా రేచెర్ల సింగమనాయడును,[28] గండికోట, పెనుగొండ, మొదలగు రాజ్యముల హరిహర, బుక్కరాయ సోదరులును[29] స్వతంత్ర రాజ్యముల స్థాపించుకొన్న సమయమున కొప్పులనామయనాయకుడు కూడ స్వతంత్రరాజ్యమును స్థాపించెను. క్రీ॥ శ॥ 1323 ప్రాంతముల కాకతీయరాజ్యముపై దండెత్తి వశపరచుకొని, రాజమహేంద్రవర ప్రాంతమంతయు వశపరచుకొనిన తుగ్లకువంశీయుడగు జునాఖాను రాజమహేంద్రవరప్రాంతము పాలించుట కొకపాలకుని నియమించి యచటి దేవాలయ మును షరీపు సాలార్ ఉల్వీ అనువానిచే మసీదుగా మార్పించెను.[30] ఈపాలకుని కొప్పుల కాపయనాయకు డోడించి గోదావరీ కళింగ మధ్యభాగమును వశపరచుకొని పిఠాపురము రాజధానిగా పాలించదొడగెను.

దోనేపూడిశాసన మిచ్చిన సంవత్సరమే అతని రాజ్యసంవత్సరములలో నాఖరుది గను ఆసంవత్సరప్రాంతమునసే అతనికుమారుడు కాపయనాయకుడు రాజ్యమునకు వచ్చి రేచెర్ల సింగమనాయనితో పోరి ఓడినట్లును ఈక్రిందివిషయమునుబట్టి తెలుసుకొనవచ్చును.

వెలమనాయకు డగు లింగమనాయడు అనపోతారెడ్డిని చంపి యతని కటారిని గొని వచ్చినప్పుడు, అనపోతారెడ్డి కుమారులు తమ తండ్రి కటారిని తిరిగి తీసుకొనివచ్చుటకు శ్రీనాథుని బంపిరనియు, అతనిచే లింగమనాయనిపై చెప్పబడిన పద్యములలోని దను[31] ఈ క్రిందిపద్యము ననుసరించి మనకు కొన్ని నూతనవిషయములు తెలియుచున్నవి.

ధాత్రీనీ ముత్తాత తాతెల్లదాచాఖ్యుఁ
డెలమితోఁ బాండ్యుల దళము గెల్చెఁ
జెలగి తాతకుఁ దాత సింగక్షితీశుండు

కాపభూపతి గెల్చెఁ గదనమునను

---

27. ఆంధ్రులచరిత్రము మూడవభాగము పేజి 5.
28. Ibid P. 6.
29. Ibid P. 6.
30. Sewell: Lists of Antiquities Vol. I. P 22.
31. సురభివారి వంశచరిత్ర. పుట 58.

దట్టించి మీతాత తండ్రి మాధవన్నపుం
డన్నపోతారెడ్డి నాజిం దునిమె
విజయియై మీతాత వేదగిరీందుర్రిండు
దిక్కులం దనయాజ్ఞ దీటుకొలిపె
మెఱసి లోక మెఱుంగ మీతండ్రి మాధవ
క్ష్మావరుండు గెల్చె గన్నడీలం
దొడరి చెలమచెర్లదుర్గంబు గొంటీవు
ధరణిలోన లింగనరవరేణ్య.

ఈపద్యమున లింగమనాయని తాతకు తాత సింగక్షితీశుడు జయించిన కాప భూపతి యెవరో మనము నిశ్చయించవలసియున్నది. ఈ సింగభూపతి ఏకశిలానగరము నకును శ్రీశైలమునకు మధ్య గల భూభాగమును పాలించిన రేచెర్ల సింగమనాయడు. ఈతడు కాకతి ప్రతాపరుద్రుని చివరరోజులలోనుండి క్రీ॥శ॥ 1344 వరకు రాజ్య మేలె ననియు, యితని కుమారుడు అనపోతానాయడు క్రీ॥శ॥ 1344 నుండి 1380 వరకు రాజ్య మేలెననియు చరిత్రిచతురానన చిలుకూరి వీరభద్రరావుగారు నిశ్చయించియున్నారు.[32] ఇక యీ సింగభూపతి కదనమునగెల్చిన కాపభూపతి యెవరో నిశ్చయించవలసియున్నది.

కొప్పుల నామయనాయకుని కుమారుడును క్రీ॥శ॥ 1338 మొదలు 1360 వరకు కృష్ణా గోదావరీ మధ్యభాగము నేలెననియు సింహాచల శాసనము[33]న చెప్పబడిన కొప్పుల కాపయనాయకు డొకడు. ఆంధ్రసురత్రాణ ఆంధ్రదేశాధీశ్వర అఖిలనంగంటి పుర వరాధీశ్వర బిరుదాంకితుడును తెలింగానాపర్యంతము నంతయు పాలించిన కాపయనాయకు డొకడు. ఈతని శాసనముల ననుసరించి క్రీ॥శ॥ 1345 నుండి 1357 వరకును పాలించినట్లు తెలియుచున్నను, యితడు క్రీ॥శ॥ 1336 పర్యంతములకు తెలింగాన మంతయు మహమ్మ దీయుల పాలననుండి లాగికొనినట్లు నిశ్చయింపబడుటచే[34] యీనిర్ణయము సరియైనయెడల యితడును రేచెర్ల సింగమనాయకునికి సమకాలికుడగుచున్నాడు. అందుచే రేచెర్ల సింగమ

---

32 ఆంధ్రుల చరిత్ర: మూడవభాగము పుట 20.

33. *S. I. I.* VI No. 822.

34. Indian Culture Vol. V p. 135 ff.

నాయ డోడించినవాడు తెలింగానమును పాలించిన కాపయనాయకుడో, కృష్ణా, గోదావరీ మధ్యభాగము నేలిన కాపయనాయకుడో తెలుసుకొనవలసియున్నది.

తెలింగానా పాలించిన కాపయనాయకుని మొదటి శాసనము[35] క్రీ॥శ॥ 1345 నాటి దగుటచేతను, ఆనాటి కప్పుడే శ్రీవీరభద్రావుగారి పరిగణనము ప్రకారము[36] రేచెర్ల సింగమనాయడు మరణించి అతని కుమారు డనపోతానాయడు రాజ్యాభిషిక్తుడగుటచేతను, రేచెర్ల సింగమనాయడోడించినవాడు కాపభూపతి యని యుండుటచేతను, సింగమనాయనిచే ఓడింపబడినవాడు కొప్పుల కాపయ కాని తెలింగానము పాలించినవాడు కాడేమో యని సందియము పొడముచున్నది. తెలింగానము రక్షించుటకును, మహమ్మదీయ సేనానుల దరుముటకును సకల ప్రయత్నములుచేయుచున్న అఱుమనంగంటి పురవరాధీశ్వర కాపయ నాయకుడు యితర నాయకులతో స్నేహముచేయ నుత్సహించునే కాని రేచెర్లసింగమ నాయనితో విరోధము తెచ్చుకొనుటకు ప్రయత్నించడు. ఇంతియే గాక సింహాచల శాసనమున[37] కొప్పుల కాపయ 'కృష్ణాగౌతమ వాహినీ పరివృతంబైన' భూభాగమున కధి పతియని వర్ణింపబడినాడు. ఇతని తండ్రి నామయనాయకుని ఆఖరి శాసనము[38] శక. 1259 నాటిదగుటచేతను ఇతని సింహాచలశాసనము[39] శక. 1282 నాటిది మనకు లభించుటచేతను, ఇతని రాజ్యకాలము క్రీ. శ. 1338 నుంచి 1360 వరకు వ్యాపించెనని చెప్పవచ్చును. ఇతడు రాజ్యమునకు వచ్చిన మొదటి నాల్గయిదు సంవత్సరములలో తన తండ్రి నామయ నాయకుడు సంపాదించిన గోదావరీకళింగమధ్యభాగమగు రాజ్యమును వ్యాపింపజేయు నుద్దేశముతోడను, ఆనాటి దేశములోగల అరాజకము తన కనువుగా నుండుటచేతను, దక్షిణదిగ్విజయయాత్రకు బయలుదేరి కృష్ణానదివరకు గల భూభాగమును జయించి యుండును. ఈదండయాత్రాసందర్భమునసే రేచెర్ల సింగమనాయనితో కృష్ణానదీప్రాంత ముల నెచ్చోటనో యుద్ధము తటస్థించుటయు, కొప్పుల కాపయ ఓడుటయు సంభవించి యుండును.

---

35. *J.* B. O R. S. XX p. 260.
36. ఆంధ్రులచరిత్ర మూడవ భాగము పే. 20.
37. S. *I. I.* VI. No. 822.
38. Ep. Ind. IV p. 356.
39. S. *I. I.* VI No. 821.

కాపయనాయకుడు సంపాదించిన రాజ్యము చాలకాలము కొప్పులవారి పాలనకింద నున్నట్లు కనపడదు. ఏలయన క్రీ. శ. 1340–1360 మధ్య ఆంధ్రదేశస్థితి పూర్తిగా మారిపోయెను. ఒకవైపున తెలింగాన మంతయు క్రీ. శ 1345-1357 మధ్య వశపరచుకొని,[40] చెంగర, కురవాట, కోన, వానారరాష్ట్రముల కధిపతియైన మంచికొండ ముమ్మడి నాయకునకు తన సోదరి కూతురు నిచ్చి వివాహముచేసి,[41] అతనికి కోరుకొండరాజ్యము సంపాదించుకొనుటకు సహాయము చేసిన, అఱుమనంగంటి పురవరాధీశ్వరుడు తనరాజ్యమును విస్తరించుటకు ప్రయత్నించుచుండెను. మరొకవైపునుండి కొండవీటిరాజగు వేమారెడ్డి సుప్రసిద్ధ సేనానులును, తన కాత్మబంధువులును యగు అన్నారెడ్డి, మల్లారెడ్డి, అనపోతారెడ్డ సహాయముతో "బహ్మకుండి, కృష్ణవేణ్ణా, గోదావరీ మహానది తటద్వయ" మధ్యదేశమంతయు జయించుటకు విపులప్రయత్న మొనరించు చుండెను.[42] వేమారెడ్డి అమరావతీశాసనములో[43] "మాద్యన్మన్నెనృపాలతూలపవన" అని వర్ణింపబడుటచే యీతడు కళింగప్రాంతములకు దండయాత్రకు వచ్చె నని కూడ యూహించ వచ్చును. వేరొకవైపున నేటి పశ్చిమగోదావరిజిల్లాలోని తణుకు, భీమవరము తాలూకా లనగా లంకసీమలో కొంత భాగమును, ఝుల్లిసీమనుపాలించు ఉండ్రాజుల[44] తో సంబంధబాంధవ్యములు నెరపి మన్నెము, కాసరనాడు, వేంగినాడు, మలయము, భీమ్రోలిసీమల రాజ్యపాలనచేసిన చోడవంశీయులగు భక్తిరాజు[45] అతని కుమారుడు అన్నదేవుడు రాజ్య విస్తీర్ణముకై ప్రయత్నించుచుండిరి. వీరందరు ఒకరితోనొకరు పోరాడుచు, మహమ్మదీయుల పారదోలి ఆంధ్రదేశమున సామ్రాజ్య ప్రయత్నమునకై పోరాడుచుండిరి.

అందుచే కొప్పుల కాపయనాయకుడు 'కృష్ణాగౌతమవాహినీ పరివృతంబైన' రాజ్యమేలెనని పోలయనాయకుని సింహాచల శాసనమున చెప్పబడినది నిజమైనను అది కొలది కాలముమాత్రమే యుండెననియు, అతని చివరరోజులనాటికి గోదావరివరకుగల రాజ్యము

---

40 *S.I.I.*, IV, No. 950; *J.B.O.R.S.* XX, 260; Telingana Inscriptions, p. 163.
41 *Ep. Ind.*, XIII, p. 259 ff.
42. ఆంధ్రుల చరిత్ర. మూడవభాగము పే. 146.
43. Ibid p. 147.
44. Ibid p. 190.
45. Bharati పర్వోత్పత్తి. ఆషాడమాసము. Also Local Records. Vol. II p. 210.

నితరు లాక్రమించియుండురనియు పైనవర్ణింపబడిన పరిస్థితులమూలమున తెలిసికొన వచ్చును.

కొప్పులకాపయనాయకుని ఆఖరిశాసనము క్రీ॥ శ॥ 1360 నాటి దగుటచేతను[45-a], అతని మనుమడు నామయనాయకుని శాసన మొకటి క్రీ॥ శ॥ 1369[46] నాటి దగుటచేతను, కొప్పులకాపయనాయకుని కుమారుడు పోలయనాయకుడు క్రీ॥ శ॥ 1361 మొదలు 1368 వరకు పాలించెననియు, అతని కుమారుడు నామయనాయకుడు క్రీ॥శ॥ 1369 నుండి ఇంచు మించు 1378 వరకు పాలించెనని యూహించవలసి యున్నది.

కాపయనాయకుని చివర రోజులలోనో, పోలయనాయకుని కాలముననో, కొప్పుల వంశీయులసహాయముతో చోడభక్తిరాజు గజపతిని ఓడించినట్లు భక్తిరాజు కుమారు డగు అన్న దేవచోడునిశాసనము[47] వలన మనకు తెలియుచున్నది.

"ప్రాచ్యాంచ కొప్పులపతి ర్దిశియేన పంచధారాంగణే గజపతిం జయతాభ్యపేచి" యని పైశాసనమున చెప్పబడినది. ఇంతియేకాక భక్తిరాజు గులపూండివద్ద బొగ్గరాది యవననాయకులను, భరణిపాడువద్ద సింగభూపతిని, వేడకొండవద్ద దిబారుఖానుని, సూర వరమువద్ద వీరాన్నవోతనృపతిని జయించినట్లు చెప్పబడియున్నది.[47].

ఈ కొప్పులపతి యెవరో గజపతి ఎవరో మన మిప్పుడు నిశ్చయించ వలసియున్నది. చోడభక్తిరాజు శాసనమొకటి శక 1277 నాటిది[48] మనకు లభించుటచేతను, అతని కుమారుడగు అన్నదేవుని మొదటి శాసనము శక 1289[49] నాటిదొకటి మనకగపడు

45-a *S. I. I.* VI 821.

46 *S. I. I.* VI 924.

47 *J. A. H. R. S.* Vol. I. P. 183.

48 భారతి, ప్రజోత్పత్తి, ఆషాఢ.

49 అన్నదేవుని యీశాసనము లోకల్ రికార్డ్సు రెండవవాల్యూములో 210 వ పుటలో కాపీచేయ బడినది. అందు ఈశాసన సంవత్సరము శక 1259 పరాభవ సంవత్సరమని వ్రాయబడినది. శక 1259 ధాత ఈశ్వర సంవత్సరమగును కాని పరాభవ సంవత్సరము కాజాలదు. పరాభవ సంవత్సరము శక 1289 లో వచ్చినది. అందుచే శాసనమున నివ్వబడిన శక 1259 శక 1289 గా దిద్దుకొనవలసియున్నది. శక 1259 అయినచో అన్నదేవునికాలము తండ్రి భక్తిరాజు కాలముకన్న ముందగుచున్నది. అందుచే యీ శాసనకాలము శక 1289 కాని 1259 కాజాలదు.

చుండుటచేతను భక్తిరాజు క్రీ॥శ॥ 1355 నుంచి 1367 మధ్యనున్నవాడని తెలియుచున్నది. ఈకాలమున కళింగమును పాలించిన రాజు మూడవ భానుదేవుడు. ఈతడు క్రీ॥ శ॥ 1352-78 వరకు కళింగమును పాలించెను. ఇతని కాలమున 'ఒరిస్సాదేశము బెంగాలు నవాబగు షామ్సుద్దీన్ ఇలియాస్‌చేతను, విజయనగరాధీశుడగు బుక్కరాయలచేతను, ఢిల్లీ చక్రవర్తి సుల్తాను ఫిరోజ్‌షాచేతను,' ముట్టడింపబడి చాల క్లిష్టపరిస్థితులకు లోనయ్యెను.[50] ఈ క్లిష్టపరిస్థితుల నవకాశము చేసికొని కాపయ నాయకుడు గజపతి రాజ్యములపై దండెత్తుటచేతనో, విజయనగరాధీశుడగు బుక్కరాయల దండయాత్రాసందర్భమున కొప్పులవంశీయు లతనికి సహాయముచేసిరను కోపముచేతనో క్రీ. శ. 1355-1367 మధ్య భానుదేవుడు, నేటి నర్వసిద్ధితాలూకాలోని దగు పంచధార్లవరకు దండెత్తివచ్చెను. ఈ దండయాత్ర కొప్పుల కాపయ మరణానంతర మయియుండును. గజపతి నెదుర్కొన తనకు సహాయముచేయుటకు కొప్పుల పోలయ చోడభక్తిరాజుసహాయ మపేక్షించుటచే ఇరువురును కలసి భానుదేవు నోడించి సింహాచలపర్యంతభూములను తిరిగి గజపతివద్దనుండి తీసికొనినట్లు ప్రోలయనాయకుని మనుమడగు ప్రోలయనాయకుని శాసనమువలనను,[52] అన్న దేవుని శాసనమువలనను తెలియుచున్నది. ఈవిజయమునే వర్ణించుచు అన్నదేవుడు తన తండ్రి పాగ్గిశను పంచధారయుద్ధమున గజపతి నోడించి కొప్పులపతిని సింహాసన మెక్కించె నని చెప్పుకొనెను.

క్రీ. శ. 1368 - 1378 వరకు పాలించిన నామయనాయకునిగూర్చి మన కేమియు తెలియుట లేదు. ఈతని శాసన మొకటి[51] శక 1291 నాటిది మనకు లభించుటచేతను, ఇతని కుమారుని శాసనము శక 1310 నాటిది యీవంశపు ఆఖరిశాసనముగా ఈక్రింద వర్ణింపబడిన పరిస్థితులవలన కనబడుటచేతను, నామయనాయకుడు క్రీ. శ. 1368 మొదలు 1378 వరకును, పోలయ క్రీ॥ శ॥ 1378 నుంచి 1388 వరకును పాలించిరని తెలియుచున్నది.

కొప్పులపోలయయు అతనిభార్య ముప్పమయొక్కయు శక 1310 నాటి శాసన ములు రెండు మనకు లభించుచున్నవి.[52] వీటిననుసరించి మనకు పోలయయు, అతనిభార్య

---

50. కళింగదేశచరిత్ర పే. 634. (ఆంధ్రేతిహాస పరిశోధక మండలివారి ప్రచురణము.)

51 *S.I.I.*, VI, No. 924.

52 *S. I. I.* VI Nos. 822 and 823.

ముప్పమయు సర్వసిద్ధి తాలూకాలోని అందలాపల్లి గ్రామము సింహాద్రినాథునికి సమర్పించినట్లు తెలియుచున్నది. దీనినిబట్టి చూడ శాసనదాతతాత పోలయనాయకుడు గజపతిని జయించి వశపరచుకొన్న రాజ్యమంతయు శక 1310 వరకు కొప్పులవంశీయులపాలనలోనే యుండినట్లు తెలియుచున్నది. లేనియెడల పంచధార్లసమీపమున నున్న అందలాపల్లిని పోలయ సింహాచలనాథుని కిచ్చుట సంభవింపదు.

కొప్పులవంశీయులలో ఆఖరివారగు పోలయనాయక నామయనాయక ఫోలయ నాయకులకాల మంతయు యుద్ధములతో సరిపోయినది. ఏలయన ఉత్తరమున భక్తిరాజు సహాయముతో పోలయనాయకుడు గజపతిని జయించి కళింగమువరకుగల తన రాజ్యమును నిలుపుకొనుసరికి దక్షిణమునుండి కొండవీటిరాజుల దండయాత్రి లారంభమాయెను. వారిలో బ్రిథముఁడును కొండవీటి సామ్రాజ్యస్థాపకుఁడునగు పోలయవేముని కాలమునుండియు వీరు గోదావరీపర్యంతభూముల నాక్రమించుకొనుటకు వివుల ప్రయత్నములు సలుపుచుండిరి. పోలయవేమునికి గల 'బ్రిహ్మకుండీకృష్ణవేణ్ణా గోదావరీ మహానదీ తటద్వయ తన్మధ్యదేశదత్తానేకాగ్రిహార'52a 'కళింగరాయమానమదమర్దన, మన్నియ రాయమృగవెంటకార, వొడ్డియరాయ నిర్ధూమధామ'52b మొదలగు బిరుదములు గోదావరీపర్యంతభూముల నాక్రమించియుండునని సూచించుచున్నవి. పోలయవేముని కుమారుడగు అనపోతారెడ్డి క్రీ॥ శ॥ 1356 లో దాక్షారామభీమేశ్వరున కిచ్చిన దానము ఆసంవత్సరమువరకు గోదావరీపర్యంతభూములన్నియు కొండవీటిరాజులపాలనలోనే యున్నట్లూహించవచ్చును. కాని ఆసంవత్సరపర్యంతములనే చోడభక్తిరాజు అనపోతారెడ్డి నోడించి యుండును.52c అనపోతారెడ్డితమ్ముడు అనవేమునికాలమున తిరిగి రాజమహేంద్రవరమువరకును జయించిన ట్లూతనిశాసనమువలన తెలియుచున్నది.52d అనవేముని తరువాత రాజ్యమునకు వచ్చినవాడు కుమారగిరి. ఇతనికాలమున ఇతని సుప్రసిద్ధసేనానాయకుడును, భావమరదియు యగు కాటయవేమారెడ్డి సింహాద్రిపర్యంతభూముల జయించుటకు శక 1307 మొదలు దండయాత్రలు చేయుచున్న ట్లూతనిశాసనములవలన తెలియుచున్నది. ఇతనిది శక 1307 నాటిదొక శాసనము పాలకొల్లులోను,53 శక 1308 నాటిదొకటి

52a. *S. I. I.* VI. No. 243.
52b. *Ep. Ind.* XXI. 272.
52c. *J. A. H. R. S.* I. P. 183. line 26.
52d. *M. E. R.* 20 of 1915.
53. *S. I. I.* V No. 155.

సింహాచలములోను,[54] శక 1310 నాటిదొకటి సర్పవరము[55]లోను లభించుచున్నవి. వీటి ననుసరించి పోలయనాయకుని శక 1307-1308 మధ్య కాటయవేము డోడించియుండును. కానిశక 1310నాటి ప్రోలయనాయకునియొక్కయు అతనిభార్య ముప్పమాదేవులయొక్కయు సింహాచల శాసనములలో తాము కొండవీటివారి సామంతులమని చెప్పుకొనకుండుటచే, శక 1308 - 1310 మధ్య తిరిగి స్వతంత్రిడయ్యెనని యూహింపవలసియున్నది. శక 1310 నాటికి ప్రోలయ పూర్తిగా స్వతంత్రించుటచేతనే కాటయవేముడు తిరిగి శక 1310 లో బయలుదేరి గోదావరి కళింగ మధ్యభాగముల జయించుటకు బయలుదేరవలసివచ్చి యుండును. కుమారగిరి అనపర్తిశాసనము[56] ననుసరించి శక 1312 నాటికి సింహాచల పర్యంతభూములను కుమారగిరి కుమారుడగు అనపోతనాయనిపేర రాజమహేంద్రవరము నుండి కాటయవేముడు పరిపాలించుచున్నట్లు తెలియుచున్నది. శక 1313 లో పిఠాపురములో కాటయవేముడు కుంతీమాధవస్వామి ఆలయమునకు ప్రాకారము నిర్మించెను.[57]

అందుచే ప్రోలయనాయకుని శక 1310 లో కాటయవేముడు పూర్తిగా నోడించుటయు, కొప్పులవంశము నశించుటయు, గోదావరీకళింగమధ్యభాగమును కుమారగిరి ప్రతినిధిగా రాజమహేంద్రవరమునుండి పాలించుటయు తటస్థించినవి.

ఈవిధముగా నించుమించొక శతాబ్దపుకాలము గోదావరీ కళింగ మధ్యభాగము పాలించి మహమ్మదీయుల దండయాత్రలనుండియు, గజపతుల దండయాత్రలనుండియు ఆంధ్రిదేశమును రక్షించి కాపాడినదీ కొప్పులవంశము.

కాటయవేముని దండయాత్ర తరువాత వీరు నేటి కొట్టాము ప్రాంతముల రెడ్లసామంతులై కాలము గడిపియుందురు. శక 1526 నాటి శాసనమొకటి "ఖులీపాదుషాగారి పంపున ఆశ్వారాయనింగారు కొప్పులవారి కొఠామును" సాధించెనని తెలుపుచున్నది.[58] దీని ననుసరించి చాలకాలమువరకు కొప్పులవంశీయులపేరు కొట్టాము ప్రాంతములనుండి, ఆభాగము కొప్పులవారి కొఠామని వ్యవహరింపబడియుండును.

---

54. *S. I. I.* VI No. 781.
55. *S. I. I.* V No. 7.
56. *J. A. H. R. S.* Vol. XI p. 191.
57. Ep. Ind. IVp. 328.
58. Local Records Vol 49 p 175· *S. I. I.* V. No. 1269.

అవచి తిప్పయసెట్టి.

ఆంధ్రుల నౌకావ్యాపారము.

కొమరవోలు వెంకటసుబ్బారావు, బి. ఏ.

ప్రాచీనాంధ్రోన్నత్యమును జాటు నాగరకచిహ్నములలో దివ్యావసథములు వాణిజ్య వ్యవహారములు మనము విస్మరింపరాని ముఖ్యాంశములై యున్నవి. ఏతద్విషయమై చర్చించునెడ దక్షిణభారతమునకుఁ గాంచీదామమువలె నొప్పారు పంపాతీరమునఁ గాంచీ నగర మొకటిమనకుగోచరించును. అందుగల యేడువాడలలో (1) శివకంచి,(2) విష్ణుకంచి, (౩) జైనకంచి ముఖ్యములైనవి. శివకంచిలో నేకామేశ్వరుఁడు, కరిగిరీశ్వరుఁడు, కామాక్షి మున్నగు దైవతములయొక్కయు, విష్ణుకంచిలో శ్రీవరదరాజస్వామియొక్కయు, జైన కంచిలో మహావీరునియొక్కయు దేవాయతనములు గలవు. ఇవి కాక యింకను కొన్ని బుద్ధవిగ్రహములును, జైనవిగ్రహములును జైనకంచిలో శిథిలావస్థయం దున్నవి. ఆయాయి చారిత్రికచిహ్నములను, బాహ్యీనగాథలను విచారించినచోఁ బూర్వము శైవము, వైష్ణవము, జైనము, బౌద్ధము మున్నగు మతశాఖలు స్వీయప్రాభవములను సుప్రతిష్ఠిత ములఁ గావించుకొనుటకుఁ గాంచీక్షేత్రమును యుద్ధభూమిఁ గావించికొని పరస్పరమేయే విధముగాఁ గలహించినవో విశదము గాఁగలదు. ఈనగర మాముష్మికసంపదల నొడఁ గూర్చు పుణ్యక్షేత్రమే కాక, యన్యదేశములతో నాంధ్రులు సలిపిన వాణిజ్యవ్యాపారము లకును ముఖ్యస్థానమై యుండినట్లు మన కనేక చారిత్రికతారాణములు లభించుచున్నవి. ఆంధ్రరాజ్యస్థాపకుల కవలంబనములై, యాగర్భశ్రీమంతులైన వణిక్ప్రంగవు లెందఱో పూర్వ మానగరమందు నివాసముండిరి. కావేరీవల్లభులును, నుభయరావలులును, గిష్కింధాచలక్రీడావినోదులును, నయోధ్యాపురాధీశ్వరులును నగు నావైశ్యకులమువార లందఱికిను దిరుకచ్చినంబి కూటస్థుఁడు.

అంగుళిస్ఫోటనమున నాశ్రమహరిణముల బెదరించినకతమున, దుర్వాసమహా మునిచే శపింపఁబడిన తుంబురుఁడను గంధర్వనియంశమున నుద్భవించి, వీరశైవవ్రతస్థుఁడై పట్టినవ్రతము సెల్లకుండినఁ దిరుబాసగా వర్తిల్లి, మాయామహాయోగియై తన్నుఁ బరీ క్షింప నేతెంచిన మహేశ్వరునకుఁ బుత్రమోహాము వాటింపక కన్నకొడుకును గూరగ వండిపెట్టి యాతని మెప్పించి, యాతనియనుగ్రహమునఁ దన బంధువులైన కంచి యేడు

వాడలవైశ్యకులమువారలకును, నఖిల జీవరాసులకును, జీవన్ముక్తి సమార్జించిన మహాత్ముఁడు చిఱుతొండనంబి. ఆతని చరిత్రమే శ్రీనాథవిరచిత హరవిలాసమున మొదటి రెండాశ్వాసములందును వర్ణితమయ్యెను.

తిప్పయసెట్టి వంశక్రమము.

ఈకాంచీపురవైశ్యవంశములలోఁ బేరెన్నికఁ గాంచి, కొండవీడు రాజధానిగాఁ బాలించిన రెడ్డిరాజులకుఁ బాఁపై విలసిల్లిన వణిగ్వంశ మవచివారిది. అవచి వంశస్థులు కౌండిన్యసగోత్రులు. వారిలోఁ జరిత్రికుఁ దెలిసిన మూలపురుషుఁ డవచి పావాణిసెట్టి. ఇతఁడు సింహవిక్రమపట్టణశ్రేష్ఠుఁడనియుఁ దన్నగరీశచంద్రశేఖరపదాబ్జవందనానందితాత్ముఁడనియు వర్ణింపఁబడినాఁడు. నేఁడు నెల్లూర వేంచేసియున్న శ్రీమూలస్థానేశ్వరుఁడే నాఁటి చంద్రశేఖరస్వామి కానగును. పావాణిసెట్టి సుతుఁడు దేవయసెట్టి. వివేకనిరంజనుఁ డైన రామనాథయోగీశ్వరునిపాదసేవ సేసియు, రెడ్డిసామ్రాజ్యసంస్థాపకుఁడగు పోలయ వేమారెడ్డికిఁ బాలంబనమై యుండియు, వీరమాహేశ్వరవ్రతనిష్ఠాపరుఁడై జీవనము గడపియు, దేవయసెట్టి విశ్వజగత్ప్రసిద్ధి వడసెను. ఆతఁడు శంకరభక్తకోటి కొనర్చెడు మృష్టాన్న దానములఁ జేసి యవచివంశ మప్పటికే సుప్రసిద్ధమగు వైశ్యవంశముగాఁ బేరెన్నికఁ గాంచెను- దేవయసెట్టికి మాచాంబయందుఁ ద్రిపురారి (త్రిపురాంతకుఁడు లేక తిప్పయ), తిరుమలనాథుఁడు చామిసెట్టియు ననుమువ్వురు తనయులుద్భవించిరి. అందు జ్యేష్ఠుఁడగు త్రిపురారి లేక తిప్పయసెట్టియే శ్రీనాథవిరచితమగు[1] హరవిలాసప్రబంధమునకుఁ గృతినాయకుఁడు. తిప్పయ పిన్ననాఁట మహాప్రధానియగు పిల్లలమఱ్ఱి పెద్దన్నకు శిష్యుఁడై

---

1 "హరవిలాసము" నాకుఁ దెలిసినంతవరకు నిప్పటికి మువ్వురచేఁ బ్రచురింపఁబడియున్నది. (1) శ్రీ కొచ్చెర్లకోట రామచంద్రకృష్ణరావుగారు (2) శ్రీవావిళ్ళ వెంకటేశ్వర్లుగారు (3)శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. వారుకావనవిహారములోని కొంత యశ్శ్లేషభాగము మాత్రము మచిలీపట్టణము శృంగారగ్రంథమాలవారు ప్రచురించినట్లు తెలియుచున్నది. ఆభాగము బ్ర. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించిన కీర్తిశేషాభిరామ పీఠికయందుఁ బ్రచురింపబడియున్నది, హరవిలాసమునకు మూలతాళపత్రప్రతి యొక్కటే తంజావూరుపుస్తకభాండాగారమునలభించినదని బ్ర.శ్రీ.ప్రభాకరశాస్త్రిగారు నాకు వ్రాసియున్నారు. శ్రీ వడ్డాది అప్పారావుగారు S, No. 5—1—35, R. 104 నంబర్లు గల రెండు ప్రతులను ఓరియంటల్ లైబ్రరీలో చూచి పాఠాంతరములను సేకరించి నాకు దయచేసినారు. ఇంకను మూలప్రతులను సంపాదించుటకై ప్రయత్నములు జరుగుచున్నవి. దొరకినచోఁ బాఠాంతరములఁ బ్రకటింపఁగలను.

యాతని గురుత్వమున నక్షరశిక్షయు, దైవమార్గసంపన్నతయు, వివేకపరిపాటియు నభ్య
సించెను. తండ్రి నానాద్వీపములతో వర్తకముఁ జేయుచుండఁ దానాయోడలకాధిపత్యము
వహించి, స్వయముగ నాయాద్వీపాంతరదేశముల కేగి యందందు దొరకు వాణిజ్యోచిత
వస్తుసామగ్రియు, నౌకాశ్రయములును మున్నగు[2] విషయముల గుర్తెఱిగి తదనంతరము
వర్తకవ్యాపారము తనహస్తగతమైనప్పుడు దానిని మెలకువతో
నడపుటకుఁ దగిన విజ్ఞానమార్జించికొనియుండెను. తిప్పయసెట్టి, భార్య యన్నమదేవియందు
మాచన, విశ్వనాథుఁడు, చినమల్లుఁడు ననుకుమారులఁ గాంచెను. హరవిలాసమునుండి
యవచివంశమునుగూర్చి తెలియఁదగిన ముఖ్యాంశము లివ్వియే. దేవయసెట్టియుఁ దిప్పయ
సెట్టియు సనిధముగ రెడ్డిరాజులపాలనమునకుఁ గారకులై వారియశముఁ గొంతలోఁ
గొంతఁ బంచికొనుటకుఁ బాత్రత వహించియున్నను, దత్పూర్వులు గూడ ప్రసిద్ధులై
యుండిరని హరవిలాసపీఠికవలన మనకుఁ దెలియుచున్నది. [3]అవచి తిప్పయసెట్టి తనతండ్రి
వైపువారును దల్లివైపువారును నగు తాత లెన్నెన్నో ఘనకార్యములఁ గావించినట్లు

---

౨ మాలిని॥ తిరుమలవిభు చామాధీశ్వరైకాగ్రిజన్మా
పరమగురు సపర్యాపాత్ర రామానుజన్మా
చిరపరిచిత లంకా సింహళద్వీపభూమీ
సరసిరుహభవోరు స్తంభ గోత్రాగ్రిగామీ. "హరవిలాసము"

౩ కట్టించె నొక తాత కంచివర్ష్యంబులు
హరిణాంకమౌళికేకాగ్రపతికి,
బాలార్క మనియెడు పద్మరాగముఁ దాచె
నొక తాత కంచినాయకుని నాభి,
నొక తాత కట్టించె యోజనత్రయదీర్ఘ
తరతటాకాంభోధిఁ దిరువహూరఁ,
గావేరిఁ గట్టించెఁ గార్ష్ణసరానుల
నుబ్బి చోడఁడు మెచ్చ నొక్క తాత,

౪॥ ప్రతిదినమ్మ్రోఁగపురప్రదీపములు వేయు
వ్రతముగా నొక్క తాత యీశ్వరున కొసఁగె
నిఖిలలోకప్రసిద్ధ వాణిజ్యవంశ
ధరులు మాతాత లుభయగోత్రములవారు.

హరవిలాసము పీఠిక, ప. 10. (వావిళ్ళవారి ప్రతి)

చెప్పుకొని యున్నాడు. ఏయేకార్యము లెవ్వరెవ్వరికిఁ జెందునో చెప్పఁజాలము క్రొత్తని యొక తాత కంచి[4] యేకామ్రనాథునకు గుళ్లు, గోపురములు గట్టించెను. [5]ఒక తాత బాలార్కమనియెడు పద్మరాగమణిని శ్రీ వరదరాజస్వామి బొడ్డునఁ బొదిగించెను. [6]ఇంకొక తాత తిరువళ్ళూర యోజనత్రయదీర్ఘమైన సముద్రమంతచెఱువుఁ దవ్వించెను. ప్రతిదినము మహేశ్వరునకుఁ గర్పూరపుదీపములు వేయు వ్రతముగా నొక తాత కైంకర్యముఁ జేసెను. [7]వేరొక తాత చోడరాజులకాలములోఁ గార్పాసరాసులతోఁ గావేరీనది కడ్డు

---

4 కంచి యేకామ్రేశ్వరాలయము మిక్కిలి సుందరమైనది. దానిలో నేటికి నలనాఁటి శిల్పచాతుర్యము వెల్లడించు చిహ్నము లనేకములు గన్పట్టుచున్నవి. అందుముఖ్యమైనది వేయికాళ్ళమండపము. ఈమండపము నాలుగువైపుల రాతిలోనే యందదుకులులేని గొలుసుల తోరణములు చెక్కబడివవి. కొన్ని చోట్ల నివి శిథిలమైపోయినను బురాతనవైభవమును దలపించుచు తక్కినచోట్లఁ దోరణములింకను వ్రేలాడుచున్నవి.

5 ఈపద్మరాగమణి సుమారు కుంకుడుకాయయంత పరిమాణము గలిగి నేఁడును కంచి శ్రీ వరదరాజస్వామి నాభీదేశమున కలంకారమై యున్నది. ఏటేట జరుగు బ్రహ్మోత్సవసమయములందు మాత్రమే యీమణిని హారమున గ్రుచ్చి, స్వామివారిబొడ్డునకుఁ దాఁకునట్టులుగా నలంకరింతురు. తెనుఁగునాఁట ''బొడ్డున మాణిక్యము బెట్టుకొనిపుట్టుట''ను నానుడి కలదు. దాని కాజన్మశ్రీమంతుఁడని యర్థము. తిప్పయతాతలనాటి కీ నానుడి యాచరణలోనే యున్నదన్నచో నది భాషలో నవతరించి యేనాఁడైనదో, దానినిబట్టి యీంధ్రులయైశ్వర్యపారిభవము లెంత పారీచినములైనవో యూహింపఁదగును.

6 ఈ చెఱువు నేఁటికినిఁ దిరువళ్ళూరఁ గాన్పించుచున్నది.

7 ఈ చోడరాజెవరో యేకాలమువాఁడో తెలిసికొనవలసియున్నది. ఆర్మకూరి విష్ణుదేవాలయమున దొరకిన బన్మిసాయకుని దానశాసనములో వంశావళి బిరుదములలో ''కారితకావేరీతీర కరికాలకులరత్నప్రదీప'' అని యున్నది.

Nellore inscriptions Part I. p. 253.

(ii) తిక్కన నిర్వచనోత్తరరామాయణములో కృతిపతి వంశావతారవర్ణనమున,

శా॥ చేసేతంబృథివీశు లందుకొనఁ గాశీ సింధు తోయంబులం
జేసెం మజ్జన ముంగుటంబున హరించెం బల్లవోర్వీశు ను
ల్లాసం బొందఁగ ఫాలలోచనము లీలంగట్టెఁ గావేరి హే
లాసాధ్యాఖిలదిగ్భుఖుండు కలికాల క్ష్మావిభుం డల్పుఁడే.

నిర్వచనోత్తరరామాయణము. ప్రతిలిపి. 26.

(*Footnote continued on next page*)

కట్టించెను. ఇట్లవచివంశమువారు సుప్రసిద్ధవాణిజ్యవంశధరులై రెడ్డినాజులకాలమునందు కాక తత్పూర్వాంధ్రరాజవంశముల కాలములయందును వెలసియుండిరని తెలియుచున్నది.

తిప్పయసెట్టి గుణగణములు — ప్రాభవము.

శ్రీనాథుఁడీతనిఁ "త్రిపురాంతకదేవదివ్యశ్రీపాదపద్మారాధకుండును, బరమసాధకుండును,—గమలభవోరువంశావతారుండును, ధర్మద్రావిడబిరుదాధారుండును,—సుజనవిధేయుండును, గర్పూరవసంతరాయుండును,—బ్రతిదినసమారాధిత పరమేశ్వరుండును,

---

(*Footnote continued from previous page.*)

(iii) ఇంతియే కాక నవచోళచరిత్రమున నిట్లున్నది.

"తెఱగొప్ప చప్పన్నదేశాధిపతులు
గరికాలచోడభూవరునాజ్ఞ మెఱసి
కరితురగాందోళికల రథంబులను
బఱతెంచి యాసార్వభౌముని గాంచి.

♦ ♦ ♦ ♦

తన యేలు పట్టణాంతరమునఁ గలుగు
వారును తమతమ వంతు నిత్యంబుఁ
గూరిమి దప్పక కొదువ గానీక
కావేరినది గట్టఁగా వచ్చువారు
భావింపఁ జోడభూపాలునియాజ్ఞ.

నవచోళచరిత్రము. ఆ. 1.

ఈ యుదాహరణములఁబట్టి కావేరీనది కడ్డుకట్ట కట్టించినవాఁడు కరికాలచోడుఁడని తెలియుచున్నది. కాని యాతఁడు రాళ్ళు, సున్నము, లోహముమున్నగువానితోడనే దానిని నిర్మించెనని నవచోళచరిత్రమునం దున్నది. కార్పాసరాసులతోఁగావేరిని గట్టించుటేమియో శోధింపవలసియున్నది. గోదావరికానకట్ట కట్టునప్పుడు కాటదొరగారు రాళ్ళు, సున్నము, సిమెంటు మొదలగువానిని వేయుటకు ముందుగా మొట్టమొదట నాలుగుకొళ్ళుగలకొయ్యగుఱ్ఱములను దయారుచేయించి వానికిఁ జీకిపోని అడవితీగెలను జుట్టించి నీటిలోనికి దింపించెననియును, నిప్పుడున్న యానకట్టకుఁ బునాది యా కొయ్యగుఱ్ఱములవరుసలే యనియు గోదావరియానకట్ట చరిత్రమునం దున్నది. అట్లే కావేరిని గట్టునప్పుడు కూడ దూదిబస్తా లెందునకైన నుపయోగింపఁబడినవేమో! వానిని తిప్పయ్యతాత సరఫరా చేసెనేమో! ఆతఁడు చేసిన సాహాయ్యమునుబట్టి వారివంశస్థులకుఁ గావేరీశులని బిరుదులు అభించియుండవచ్చును. శ్రీనాథుఁడీబిరుదమును హరవిలాసమునఁ దిప్పయసెట్టికి బహువారములు వాడియున్నాఁడు.

మాణిక్యసింహాసనాధీశ్వరుండును,— దానధర్మపరాయణుండును, నిమ్మడిగరుడనారాయణుండును,— నిజకీర్తి శాసనస్తంభాయమాన దిగంతదంతావళుండును, నభయదాత్రివిభుండును,—వశీకృతనిఖిలభూభుజుండును, సతతత్యాగధ్వజుండును,— వినిర్మలకులశీలుండును, పాండ్యరాజకందుకక్రీడావిలోలుండును,—గవిజనస్తోత్రిపాత్రుండును, గౌండిన్య గోత్రిపవిత్రుండును,—జతుష్షష్టివిద్యాభూమియు, నయోధ్యానగరస్వామియు" నని యంత్యనియమబద్ధముగా మిక్కిలి సొంపుగా వర్ణించినాఁడు. ఇందలి విశేషణములం దధికార్థగోచరమైన దొక్కటియుఁ గానరాదు. "ధర్మదాత్రివిడ", "ఇమ్మడిగరుడనారాయణ" "కర్పూరవసంతరాయే" త్యాదిపదము లతిశయోక్తులుగాఁ బైకిఁ దోఁచినను నిజముగా నవి యట్లు కావు. ఏలన తిప్పయసెట్టి కొమరగిరి వసంతనృపాలువలన నాందోళికాచ్ఛత్రచామరతురంగాది రాజ్యచిహ్నములు వడసినవాఁడు. మహారాజుల కుండెడు బిరుదచిహ్నము లన్నియు వారి యనుయాయులు, సామంతులుఁ గూడ ధరించుట నాఁటి యాచారమగుట శ్రీనాథుఁడు కొమరగిరికున్న బిరుదము లన్నియును తిప్పయసెట్టికిఁ గూడ వాడుటలోఁ దప్పులేదు. ఇంతకును దిప్పయసెట్టిని సామాన్యఁ డగు వైశ్యమాత్రునిగా మనము దలపోయరాదు.

శ్రీనాథుఁ డీతని యైశ్వర్యమహిమానుభావములఁగూర్చి చేసిన ప్రశంస జాగ్రత్తగాఁ బరిశీలించినచో నానాఁటి ప్రసిద్ధ నరపాలుర కనల్పమగు ధనమును వారివారి యనసరములకై బరాతముచేసి యిప్పించుచుఁ దిప్పయసెట్టి యందఱకును దలలోని నాలుకవలె మెలఁగుచుండెనని విశదము కాఁగలదు. ఈతఁడందువలననే కొమరగిరి క్షమారమణకుంజరుసుగంధశాలాధ్యక్షుఁడే కాక హరిహరరాయప్రేరోజిశహాగజాధిపాదుల మన్నన లందినవాఁడును, బాండ్యరాయ కందుకక్రీడావిలోలుండును, నయోధ్యానగరస్వామియోయనఁ బరఁగిన వాఁడును,[8] గిష్కింధాచలక్రీడావిలోలుండును గూడ నయ్యెను. పండువాష్టిల్లి రాధాదిపట్టణ

---

8 "స్వాతంత్ర్యము కొఱకు బెనఁగులాడి విజయమొందిన యా సెగొంది సామాన్యస్థలము గాదు. ఇదియే పూర్వము రామాయణకాలమందు మహావీరులగు వాలిసుగ్రీవులు రాజ్యముచేసిన కిష్కింధ యని తెలియువచ్చెను. ఈప్రాంతములందున హంపీసరస్సు మున్ను రామలక్ష్మణులకాతిథ్య మొసఁగిన శబరీనివాసము పంపాసరోవరమని గొప్ప యైతిహ్యము గలదు."

ఇచ్చటనే ఋశ్యమూకాద్రి, మాతంగపర్వతము లను పేర్కొనఁ గలగిరులు గూడఁ గలవు. తిప్పయ నాఁటి దేశమును రెండవ హరిహరరాయలు పాలించుచుండెను, ఆతనికి ధనసాహాయ్య మొనర్చుచు నాపార్శ్వంతములవర్తకముఁ జేసియుండుటచే శ్రీనాథుఁడు తిప్పని గిష్కింధాచలక్రీడావిన్యోది యని వర్ణించి యున్నాఁడు.

ముల యధిపతు లవచి త్రిపురాంతకుని యానపాత్రములు సింహళ ద్వీపక్షేత్రముల నుండి కొనివచ్చిన రత్నాంకురములను మూళ్ఁ దాల్చుచుండిరి. " కరదీపదాన బిరుదాభరణుఁ డనియుఁ " " గావేరీశుఁ డనియు, నీతఁ డనేక భంగులఁ బేర్కొనఁబడినాఁడు. రాజ్యచిహ్నములు వడసి చేదివిటీలు కాలి దివిటీలు వేయించుకొనుచుండుటఁ జేసి మొదటి బిరుదమును, " కార్వాసరాసుల " తోఁ గావేరి శాసించిన వాని వంశమునఁ బుట్టినంచున రెండవ బిరుదమును నీతని కాభరణములయ్యెనని గ్రహింపవచ్చును. ఇట్లు హరవిలాసమున వర్ణింపఁబడిన యంశములందుఁ గించిత్తైన నతిశయోక్తిలేని జీవితము నడపిన తిప్పయ్యసెట్టి యానాఁటి సుప్రసిద్ధచారిత్రక వ్యక్తులలో నొక్కఁడై నేఁటికిని మన మనస్సుల నాకర్షించుచున్నాఁడు. అంతియే కాని కొందఱు వ్రాసినట్లుగా ధనలోభమున శ్రీనాథుఁడు పాత్రౌచిత్యము వాటింపక సామాన్యుఁడగు కోమటిసెట్టిని సార్వభౌమునిగా వర్ణించె ననుట మిక్కిలి దూష్యము. శ్రీనాథుఁడు చారిత్రకవిషయముల వర్ణించు సందర్భమున నత్యంతజాగరూకుఁడు. తదితర కవుల గ్రంథములకంటె శ్రీనాథుని గ్రంథములు చారిత్రకాంశముల నేరుకొను పట్టున నత్యంత విశ్వసనీయములు. ఆతఁడు మిథ్యాలంకారావగుంఠనములతోఁ గప్పివైచి చారిత్రకాంశముల నగోచరములుగాఁ జేయఁడు. శ్రీనాథవిరచితములగు గ్రంథముల కిదియే విశిష్టత గల్పించుచున్నది.

కర్పూరవసంతరాయ బిరుదము—వసంతోత్సవములు.

తిప్పనికిఁ గర్పూరవసంతరాయ బిరుదము గూడఁగలదు. పై నుదహరించిన వచన మందేకాక యీక్రింది పద్యమునఁ గూడ శ్రీనాథుఁడీ బిరుదమును వాడియున్నాఁడు.

కం. సర్పకటకాంఘ్రిసేవక !
కర్పూరవసంతరాయ ! కావేరీశా !
దర్పితరిపుగర్వతమో
హర్పతి ! సౌకర్యదక్ష ! యంబురుహాక్షా !

హర॥ ఆ 2. ప 144

అనవేమారెడ్డికిఁ గూడ " వసంతరాయ " బిరుదమున్నను ముఖ్యముగాఁ గొమరగిరి రెడ్డికి నాతని సుగంధశాలాధ్యక్షుఁడగు తిప్పనికి మాత్రమే వసంతోత్సవముల కీర్తి మిక్కుటముగా లభించినది. దీనికి ముఖ్యకారణము హరవిలాసమే. ఆ కృతియే లేకున్నచోఁ గొమర

గిరిరెడ్డి చేయు వసంతోత్సవములఁ దిప్పఁడే నిర్వహించు చుండెనను విషయము లోకము నకుఁ దెలియకేపోయి యుండును. 9 ఈ బిరుదము ధరించినవాఁడగుటేకాక సందర్భం తరమునఁ గూడఁ గొమరగిరిరెడ్డి వసంతరాజనియే వ్యవహరింపఁ బడెను. అతనిచే రచింపఁ బడిన నాట్యశాస్త్రమునకుఁ గూడ "వసంతరాజీయ" మనియే నామకరణము గావింపఁ బడెను. దీనిఁబట్టి కొమరగిరిరెడ్డికి 10 వసంతోత్సవములన్న నెంతప్రీతియో సులభముగా వ్యక్తమగుచున్నది. ఆయాయుత్సవముల నిర్వహణమునఁగూఁడ దిప్పయ యెంతగా సాయ మొనర్చుచుండెనో యీ క్రింది పద్యము చెప్పక చెప్పుచున్నది.

" చ. హరిహరరాయ ఫేరొజిశహాసురధాణగజాధిపాదిభూ
వరులు నిజప్రభావ మభివర్ణనసేయఁ గుమారగిర్యధీ
శ్వరుని వసంతవై భవము సర్వము నొక్కఁడ నిర్వహించు మా
తిరుమలనాథసెట్టికిని ధీగుణభట్టికి నెవ్వరీడగున్.

హర॥ పీ॥ ప 23.

---

(9) "ప్రోక్తం వసంతరాజేన కుమారగిరిభూభుజా
నామ్నా వసంతరాజీయం నాట్యశాస్త్రం యదుత్తమం"

కౌటయవేముని శాకుంతలవ్యాఖ్య.

(10) వసంతోత్సవము. ఋతుచక్రసమాలింగితములై, మానవజీవితాభ్యుదయకారకములగు సమ యాధిష్ఠానశక్తులను బ్రసన్నములు గావించుకొనుటకై ప్రాచీనులేర్పఱచిన ప్రకృతిపూజాభేదములలో వసంతోత్సవ మొకటి. దేశాంతరాచార భేదములచే నియ్యది పెక్కు తెఱఁగులుగాఁ దోఁచుచున్నను వాని కన్నిఁటికిని ప్రకృతి దేవతారాధనమే ముఖ్యలక్ష్యముగఁ గన్పట్టు చున్నది. ఈ యుత్సవమే చైత్రోత్సవ మనియు, సువసంతక మనియు, హోలికోత్సవ మనియు, మదనోత్సవమనియు నిట్లనేక విధములుగా నిర్వచింపఁబడు చున్నది. స్థలాంతరాచార వ్యవహారములంబట్టి యీ యుత్సవముల నిర్వర్తించుటలో లౌకిక తంత్రములందు నేఁడీషద్భేదము లేర్పడియున్నవి. కాని యీ యుత్సవములతి ప్రాచీనములైనవి. అన్యదేశములందుసైతము పేరురూపముల నిది యాచరణయం దుండుట వలన సనాతనార్యజాతులందే యిది సెలకొని యుండి నట్లూహింప నగును.

శ్లో॥ చైత్రోత్సవే సకలలోకమనోనివాసమ్
కామం వసంతమలయాద్రిమరుత్సహాయమ్
రత్యాసహార్చ్య పురుషః ప్రవరాచ యోషిత్
సౌభాగ్యరూపసుత సౌఖ్యయుతాసదాస్యాత్॥

ద్వీపాంతర వ్యవహారములందు గడిదేరిన కోమటి బిడ్డకు వసంతోత్సవ మత్యంతా కర్షకముగాఁ జేయవలయుననుచో నెచ్చటెచ్చటినుండి యేయే యపురూపములగు వస్తు సామగ్రి తెచ్చి సమకూర్చుకొనవలయునో బాగుగాఁ దెలియును. కావున "సమ్మహారాజునకుఁ బ్రతిసంవత్సర వసంతోత్సవంబునకుం దగిన కస్తూరీ కుంకుమ ఘనసారసంకుమదహిమాంబు కాలాగురు గంధసారప్రభృతి సుగంధద్రవ్యంబు లొడఁగూర్చియుఁ జీనిసింహళతవాయి హు రుమంజి జలనోగిప్రభృతి నానాద్వీపనగరాకరంబులగు ధనకనక వస్తువాహన మాణిక్యం

అని భవిష్యత్పురాణమందు చెప్పఁబడియున్నది. వసంతుని తోడను, మలయానిలునితోడను గూడి నకలలోక మనోవర్తియైన మన్మథుని రతీదేవితోఁ గూడ నర్చించిన పురుషులు స్త్రీలు రూపసుతసౌఖ్యసౌభాగ్య యుతులై యుందురని వచింపఁబడినది.

"సువసంతో మదనోత్సవః తత్ర నృత్తగీత
వాద్యపార్శ్వాయాః క్రీడాః ఏతామహిమాన్యాః
క్రీడాః దేశ్యా ఆహ"

అని సువసంతకమును గూర్చియు

"మదనోత్సవో మదనపర్శితిపూజనమ్"

అని మదనోత్సవమును గూర్చియు,

"హోలాకాఫాల్గున పూర్ణిమాయాంశృంగ కాది ముక్తేన
కింశుకాది కుసుమరాగాంభసాశ్చ, పరస్పరోక్షణమ్
మిథఃపటవాస ప్రక్షేపశ్చ"

అని హోలాకోత్సవమును గూర్చియు వాత్స్యాయనుని కామసూత్రములకు, యశోధరుఁడు వ్రాసిన జయమంగళవ్యాఖ్యలో నిర్వచింపఁబడినది.

చైత్రశుద్ధ ప్రతిపత్తునుండి నవమివఱకు వసంతోత్సవములను జఱుపవలసినదిగా ధర్మసింధు నిర్ణయసింధువులు గూడవిధించుచున్నవి ఈతొమ్మిది పండుగరేలనే వాసంత నవరాత్రములు యందురు. ఈయుత్సవమునఁ బ్రతి దినమును నృత్యములు, నాట్యములు, పాటకచేరీలు మున్నగు వేడుకలు బహుళముగా నెరపుదురు. ఇట్లు చైత్రప్రతిపదమొదలుకొని వాసంతనవరాత్రము లారంభమగుచుండ ధర్మసింధుకర్త డోలాపూర్ణమాసిని గూర్చి వ్రాయుచు ఫాల్గుణకృష్ణపర్శితిపదమే వసంతారంభోత్సవ దివసమని నిర్ణయించినాఁడు. ఆనాఁడు మానవుఁ డుదయమునలే లేచి తైలాభ్యంగనాదులు గావించికొని, గోమయముచే నలికిన గృహాంగణమున శుక్లవస్త్రము నాసనముగాఁ జేసికొని పార్శ్వద్వారమునఁ డైనకూర్చుండి, సువాసినిచే వందనము, తిలకము నీరాజనమునొందు, చందనలిప్తమగు చూతకుసుమమును భక్షింపవలయును. పిమ్మట రక్తాశోక పాదపముక్రింద మదనపర్శితికృతి పూజచేయవలయును. తరువాత భర్గుండమోమగు పూలతో సిద్ధముచేసిన వసంతరసము పిచికారులతోఁ జల్లుకొనుట, బుక్కా జల్లుకొనుట మొదలగు మన్మథోద్దీపనములగు వేడుకలను గావింపవలెను. ఈయెల పున్నమనాఁడు డోలాగతుఁడగు గోవిందుని దర్శించు నరుఁడు వైకుంఠమును బొందునని చెప్పఁబడినది.

బులు తెప్పించి " యిచ్చుచు నాయుత్సవములకగు వ్యయమంతయుఁ దానే భరించుచుండు వాఁడు. ఆ యుత్సవసమయములందు కవినైగమికవాదివాంశికవైతాళికాకు లనేకు లరు దెంచుచుండువారు. ఆయర్థిజనుల కపరిమితముగ నర్థరాసుల గుప్పించి ధీరుఁడు నుదారుఁడు, గంభీరుఁడు, సదాచారుఁడని ప్రఖ్యాతి కెక్కినవాఁ డవచిత్రిపురాంతకుఁడు. ఇట్లు చక్రవర్తులు గూడ మెచ్చునట్లుగ నుత్సవముల నిర్వహించుట సామాన్యుఁడగు బచ్చుబేరగానికి సాధ్యము గాదు. దీనివలన తిప్పని యసమానమగు రసికతయుఁ గళావైదగ్ధ్యమును వ్యక్తమగును. వసంతోత్సవములకై మాణిక్యములతోఁ బాటు గాణిక్యమును గూడఁ దెప్పించిన తిప్పని

" నరాం డోలాగతం దృష్ట్వా గోవిందం పురుషోత్తమం
ఫాల్గున్యాం త్రయతో భూత్వా గోవిందస్య పురం వ్రజేత్ "

వంగదేశమున నీ పున్నమనాఁడు కృష్ణవిగ్రహము నూయెలలో నుంచి జనులు పూజింతురు. ఇట్టియుత్సవము కేవలము జీవనోల్లాసకరములగు వేడుకలఁ జేసికొనుటకే యుద్దేశింపఁబడియుండఁ గొన్ని తావులందీ పండుగపేరట నతి హేయములును జుగుప్సావహములునగు కార్యములను గావించుటాచారమై యున్నది. కొన్ని ప్రాంతములందు వీధులలో జను లొండొరులపై దుమ్ము వ్రోసికొందురు. పచ్చిబూతులతో నొకరొకరిఁ దిట్టుకొందురు. ఇట్టి పచ్చిబూతులు తిట్టుకొన్ననే కాని హోలికయను పండుగ రక్కసి తృప్తి పడదని శాస్త్రములు చెప్పుచున్నవి. కొన్ని ప్రాంతములందు వారవనితలను రప్పించి వారిపై వసంతము గుమ్మరించి యసహ్యకరములగు పనులఁ గావింతురు. ఈ పండువునాఁడు స్త్రీల కడ్డులేని స్వేచ్ఛ యాచారమిచ్చుచున్నది. ఆనాఁడు స్త్రీలు గుంపులుగాఁ గూడి యెంటరిగఁబోవు మగవారినిఁ బడఁ దోచి మొగముపైని గులాము పులిమి యూపిరి తిరుగకుండ వసంతము గ్రుమ్మరించి పాఱిపోవుదురు. వారి నేమనుట కానాఁడు వీలులేదు. కొన్ని ప్రాంతములలో నీయుత్సవరాత్రులందు ముష్కరులగు జనులు గృహస్థుల యిండ్లలో దూఱి భక్ష్యభోజ్యముల దొంగిలించుకొని పోవుదురు. వీధులందు మన్నుఱుని పటము దహింతురు. ఇంక నెన్నో హేయములగు పనులఁ గావింతురు. హరవిలాసమునను, నితర గ్రంథములందును జేయఁబడిన వర్ణనముల నవలోకించినచో నా కాలమున వారు చేయు నుత్సవములందుఁగూడ నీదురాచారము లున్నట్లే వ్యక్తమగును. కొమరగిరిరెడ్డి యొనర్చిన వసంతోత్సవము, నిజప్రాభవ ప్రకటనార్థమును, కవి నైగమికవాది వాంశికపరితోషణార్థమును, నిజవిలాసజీవన ప్రయోజనార్థమును నిర్వహింపఁబడెననుట నిస్సంశయము. ఇట్టియుత్సవములను పూర్వరాజన్యు లనేకులు చేయుచుండిరి. వానిఁగూర్చి వాత్స్యాయన కామసూత్ర వ్యాఖ్యానకర్త యిట్లు వ్రాయుచున్నాఁడు. " ప్రాచీనులగు భారతీయ రాజవరులీ యుత్సవసందర్భములందే పండితగోష్ఠులను, శాస్త్రవిచారణలను, నాటక ప్రదర్శనములను జరుపుచుండెడివారు. మొత్తము మీద నేయుత్సవమున సంగీతకము ప్రధానము. ఏతత్సూచకముగ వసంతరాగమని యొక రాగముఁగూడ మేళకర్తలు గావించినారు."

మహాకవి కాళిదాస కృతమగు శాకుంతలమున నాఅవయంకమున మధుమాసాగమనోత్సాహవివశలైన పరిచారికలు కామదేవార్చనమునకై చూతాఙ్కురాపచయముఁ జేయఁబోఁగాఁ గంచుకి యన్న మాటలు.

రసికతను గణింపక, కో॥ శే॥ శ్రీ వీరేశలింగముపంతులుగారు శ్రీనాథుఁడు కోమటిసెట్టిని "లలనాజనతారుషలక్ష్మనిభా" యనియు "నంబురుహాక్షా" యనియు ధనలోభమున వర్ణించెనని యాక్షేపించిరి. కోమటిజాతియం దందమైన వ్యక్తి జన్మించుట కలదా యని వారి దృఢానుమానమై యుండవచ్చును. లేకున్న "బహువత్సరములు" బ్రదికిన తిప్పఁడెట్లు తిరిగి లలనాజనమన్నథుఁ డయ్యెనని యైన వారనుమానించి యుందురు. ఏదెట్లైనను తిప్పని రసికతను వారు గుర్తింపలేదనియే నాయూహ. ఇంతియేకాను. "దర్పితరిపుగర్వితమోహా ర్పతి" యను విశేషణముఁ గూర్చికూడ వారాక్షేపించిరి. కోమటికి పౌరుష మెక్కడిదని కాబోలు వారి యనుమానము. ఇదియు నవిచారితమనియే నా విశ్వాసము. ఏలన నానాఁడు దక్షిణభారతమునఁ బడమటి తీర మోడదొంగలకుఁ బ్రసిద్ధి వహించి యుండెను. సముద్ర మధ్యమున నోడదొంగల వలన నపాయములా నాఁటివర్తకు లెఱుంగనివికావు. కనుక స్వప్రాణధనరక్షణమునకై ప్రతినౌకాయజమానియుఁ గొంత సిబ్బందినిఁ దన యోడపై నుంచుకొను చుండెను. అవసరసమయములం దుపయోగించుటకై వారును నస్త్రవిద్య నేర్చుకొని యుండెడివారు. తిప్పయసెట్టి చిన్నతనమునుండియు నౌకలకు స్వయముగా యాజమాన్యము వహించి బర్మానుండి పారశీకము వరకును గల సముద్రముపైఁ దిరిగి

"మాతావదాత్మజ్ఞే! దేవేనప్రతిషిద్ధే వసన్తోత్సవే త్వమామ్రకలికాభంగమారభసే."

శకుంతలా విరహ దోహదాయమానమానసుఁడై దుష్యంతుఁడు వసంతోత్సవమును నిషేధించినాఁడనికూడ నాతఁడు పిమ్మటఁ దెలిపియున్నాడు.

భోజుని రత్నావళి పఠితమాజ్ఞమున వసంతోత్సవ క్రీడలు విపులముగా వర్ణింపఁబడి యున్నవి. ఇంతియకాక సంస్కృతకావ్యనాటకాదులందు కవీంద్రులచే మిక్కిలి మన్ననలొందిన దీ వసంతోత్సవము దీనిశృంగార రసాశ్రయత్వమే యింతగా దీనికిఁ గావ్యములయందు ప్రవేశము గల్పించినది. ఆంధ్రచక్రవర్తులీ యుత్సవము నతిపేలముగా నాదరించిరి. కొమరగిరి రెడ్డియే కాక యాతని సమకాలికులగు విజయనగర రాజులును వారితరువాతఁ దద్వంశ్యుఁడగు శ్రీకృష్ణదేవరాయలును నీ యుత్సవము నాదరించిరనుటకు "హరి హరరాయ" యను హరవిలాసపద్యమును నీక్రింది పద్యమును నిదర్శనములు గాఁగలవు.

కం. పతివర్ష వసంతోత్సవ
కుతుకాగత సుకవినికర గుంభిత కావ్య
స్మృతిరోమాంచవిశంకిత
శతురాంతఃపురవధూప్రసాదనరసి కా.

పారిజాతాపహరణము.
ఆ. 1 ప 139.

వర్తకవ్యాపారము జేసెను. అట్టివారికి సాముగరిడీలు నేర్చుకొను టవసరమై యుంటచే నాతడును, సోదరుఁడగు చామిసెట్టియుఁ దప్పక సంగరవిద్య నేర్చియే యుందురు. కనుకనే శ్రీనాథుఁడు వారిని "సంధాభార్గవు!" లనియు "దర్పితరిపుగర్వత మోహర్పతు" లనియు వర్ణించెనని నా యభిప్రాయము కవుల వాక్యములం దతిశయోక్తులుండుట సహజము. అన్నియు నతియోక్తులే యని వారివాక్యములఁ ద్రోసివేయు టవిచారితము.

తిప్పయ—వీరశైవము.

తిప్పయసెట్టి యెంతటియైశ్వర్యవంతుఁడో యంతటి దైవభక్తి సంపన్నుఁడును, నంతటి వితరణశాలియు, నంతటి విద్యావంతుఁడును. "చాముండాపరమేశ్వరీవరకృపాసంవర్ధి తైశ్వర్య" యని వర్ణింపఁబడుటచే నీతని యెడల దైవభక్తియు నైశ్వర్యమును బరస్పర దోహదములయ్యెనని తెల్లమగును. "వీరశైవసమయవ్యాపారపారీణతాసామాన్యప్రతి భావనిర్వహణదీక్షుఁ" డనియు "హరచరణస్మరణపరిణతాంతఃకరణుఁ" డనియును "సర్వ కటకాంఘ్రిసేవకుఁ" డనియు "నుమాపతిపాదారవిందమధుకరమని" కూడ నీతఁడు వర్ణింపఁబడియున్నాఁడు. కాని తాను శైవుఁడైనంత మాత్రమున నాతఁడు వైష్ణవుల యెడల నిరసనభావముతోఁ బ్రవర్తింపలేదు. "శైవవైష్ణవ సమయదీక్షావివేక ధన్యమానసు లుభయ గోత్రములవారు, నా యభీష్టం బొకఁడు పిన్ననాటనుండి పరమమాహేశ్వరాచారభక్తి పథ" మని యాతఁడే చెప్పినవాక్యమును బరిశీలింపఁగా నీతనిపూర్వులు కొందఱు వైష్ణవభక్తి పరులును గొందఱు శైవదీక్షులు నని బోధపడుచున్నది. ఏకామ్రనాథునకు హర్మ్యములు గట్టించిన తాతలే కంచి శ్రీ వరదరాజస్వామికి బొడ్డున మాణిక్యముఁ బొదిగించినారు. ఇట్లు దైవమేదైనను సర్వమతములందు సామరస్యముతోడనే యవచి వారు వర్తించిరి. ఆ యిలువడి దప్పక తిప్పయ తాను మహేశ్వరభక్తుఁడై యుండియు, శైవప్రబంధములఁ గృతి నందియు "శీలితభారత రామాయణాది భవ్యపురాణుఁడు" ను "లక్ష్మణాగ్రజసుధాసిక్తాక్ష రాలాపుఁడు" నయ్యెను. ఇంతకును మతవైషమ్యములును, రాజవైషమ్యములును వైశ్యులు గూడ మనములంనుంచుకొని తాము శైవులైనంతన శైవులకు మాత్రమే సరకు విక్రయించి వైష్ణవులను వెలిబెట్టినచో బేరము సరిగా సాగదుగదా! అందువలననే శ్రీనాథుఁ డీతని "యుగంధరచాణక్యనీతిగతినిపుణుఁ" డని యుగ్గడించినాఁడు. కొమరగిరి క్షుమారమణుని సుగంధశాలాధ్యక్షుఁడగుటయే కాక హరిహరరాయ ఫేరోజిశహసురథాణ గజాధిపపాం డ్యాధిపులకుఁ బండువాఫిల్లి రాధాదిపట్టణముల యధిపతులకుఁ గూడ నీతఁడు కూర్మిచెలి

కాఁడై యుండెనని మున్నే చెప్పియుంటిమి. వీరిలో కొమరగిరికి స్నేహితులును, శత్రువులును ననేకులు గలరు. కాని తిప్పయ్య కందఱు స్నేహితులే. రాజవైషమ్యములకుఁ జోటిచ్చినచో వ్యాపార వ్యవహారము లెట్లభివృద్ధి నొందును? దీనిఁబట్టి తిప్పయ వాణిజ్యనీతి మనకుఁ జక్కఁగఁ దెలియును.

ఈతఁడు స్వయముగ రచించిన గ్రంథము లేవియో మనకుఁ దెలియవ్రుగాని "వాణీ నఖముఖముఖరితవీణానిక్వాణనిభకవిత్వఫణితి" గలవాఁడని శ్రీనాథుఁడీతని వర్ణించి యున్నాఁడు. కవియైనను గాకపోయినను భారతరామాయణాది భవ్యపురాణముల నాసక్తితోఁ బఠించినవాఁడని చెప్పఁబడుటచే వాణియు వాణిజ్యము నీతనియెడల సమానకటాక్షము నెరపు చుండెనని యూహింపనగును. తన తాతలవలెనే యీతఁడుగూడ శిల్పము నభిమానించె ననుటకు సాకిరిగా నేఁటికి నీతఁడు గట్టించిన దేవాయతన నిర్మాణములు గోచరించుచున్నవి. ప్రసిద్ధమగు కాళహస్తి గోపురమున కడుగున నీతఁ డొక పాతాళగుహాను కట్టించెను. నేఁడందులోఁ బాతాళగణపతి యను దైవతము ప్రతిష్టింపఁబడి యర్చింపఁబడు చున్నాఁడు. ఇట్లు నిరతిశయైశ్వర్యసంపదలతోఁ బాటు నిరుపమానమగు దైవభక్తియు బ్రాహ్మణభక్తియు, వితరణగరిమయు, రాజపూజ్యతయు వివేక పరిపాటియుఁ దన్నయాచితముగ వరింప, రెడ్డిరాజులకుఁ బ్రాలంబన యష్టియై, యాంధ్రనౌకా జీవనమునకుఁ బట్టుగొమ్మయై చారిత్రక పురుషుఁడై పేరొందిన యీవణిక్కులతిలకము మనకెల్లరకు వందనీయుఁడగు చున్నాఁడు.

తిప్పయ్యసెట్టి—నౌకావ్యాపారము.

11 ఆంధ్రుల నౌకాజీవనచరిత్రముఁ బరిశోధించుపట్టున 14, 15 వ శతాబ్దములలో మనకు ముఖ్యముగ గోచరించువ్యక్తి తిప్పయసెట్టి. "శ్రీ పర్వతసోపానస్థాపక వేమక్షితీశ సామ్రాజ్యశ్రీవ్యాపారముఖ్య" యనుటచే వణిగ్వ్యాపారమునం దవచివంశమువారు కొమరగిరిరెడ్డి కాలమునందేకాక రెడ్డిరాజ్య స్థాపకుఁడగు దేసటి ప్రోలయవేముని కాలము

ఆంధ్రుల నౌకాజీవనచరిత్ర మతి ప్రాచీనమైనది. తొల్లొల్ల నైతిరేయబ్రాహ్మణమునందుఁ బేర్కొనఁ బడిన యీవిషయము తరువాత బయలు వెడలిన పురాణాదులందుఁ గూడఁ బ్రశంసింపఁబడినది. మనుస్మృతియం దోడలకేవుల గుఱించియు నావికుల యజాగ్రత్తకు నపరాధములఁ గూర్చియు నపరాధ శుల్కములు విధింపఁ బడినవి. స్కాందపురాణాంతర్గతమగు సత్యనారాయణవ్రతమున సాధువను వర్తకుఁడు నౌకావ్యాపార మాచరించుచుండినట్లు వ్యవరింపఁబడి యున్నాఁడు. రఘుమహారాజు దిగ్విజయాత్రకు వెడలినప్పుడు వంగదేశాధీశులు నౌకలతో నాతని నెదుర్కొనగా వారి నోడించి యచ్చోట నారాజు జయస్తంభముల నెలకొల్పినట్లు

నందును నంతకు ముందును బ్రసిద్ధి వహించినవారని తెలియుచున్నది. వీరు బేహారమాడు సరకులు ప్రధానముగా రత్నములు, సుగంధద్రవ్యములును. ద్వీపాంతరములనుండి పద్మ రాగాది మణులను, ఘనసారాది సుగంధ ద్రవ్యములను, శాలి ధాన్యములను, గంధ సింధు రములను, తురంగములను చౌకధరలకుఁ గొనివచ్చి మారు బేరములకు హిందూదేశమున వారు విక్రయించుచుండెడివారు.తన్మూలమున వారికి లభించు లాభముగూడఁ గొలఁదికి మించినదిగా నుండెను. అర్థులకుఁ బ్రచుర వితరణము లొసఁగి "కీర్తి బేహారమాడు" నంతటి లాభమే వారికి వర్తకమూలమున లభించుచుండెననిన వారొనర్చు వర్తకమే కొలఁదినుండెనో గణింపఁ దగును.

కాళిదాసు రఘువంశమున వర్ణించి యున్నాఁడు. (IV - 36) అలెగ్జాండరు సింధునది దాటుటకు హైందవులచే నిర్మింపబడిన నౌకలనే వినియోగించెను. కౌటిల్యుఁడర్థశాస్త్రమునందు నౌకాశాఖనుగూర్చి విపులముగా వ్రాసియున్నాఁడు. మగధదేశము తరువాత బౌద్ధమతమును విశేషముగా నాదరించిన దాంధ్రదేశము. బౌద్ధ సారస్వతమునందు నౌకాయాన ప్రశంస యతిమాత్రముగాఁ గలదు. "దాతధాతువంశ" మను బౌద్ధమత గ్రంథమున రాజకుమారుఁడగు దంతకుమారుఁడు రాజపుత్రికయు నాతని దేవేరియగు హేమాచలదేవియు బుద్ధునిదంతములఁ దీసికొని యోడనెక్కి సింహళద్వీపమునకుఁ బాఱిపోవుచుండగా వారెక్కినయోడ వజ్రాల దిన్నెకడ మెట్టనెక్కెనని వర్ణింపఁబడినది. ఈ వజ్రాలదిన్నె కృష్ణానది ముఖద్వారమున నున్న ధరణి కోటయే యని ఫెర్గుసన్ పండితుఁ డూహించుచున్నాఁడు. భోజనరపతిప్రణీతమైన యుక్తికల్పతరుగ్రంథము నందు రత్నాశ్వగజపరీక్షాది విషయములు రాజ్యాంగనీతి మున్నగు విషయములతోఁబాటు నౌకా నిర్మాణ శాస్త్రముగూడఁ జేర్పఁబడియుండెను. నౌకానిర్మాణమున కుపయోగపడు కలప, వాని పరిమాణములు మున్నగు విషయములు వానియందుఁ జర్చింపఁబడినవి.

"సముద్రము మీదనే ప్రత్యేకము ప్రయాణము చేయుటకు నిర్మింపఁబడిన యోడల యడుగుభాగము నందలి చెక్కల నొకదాని కొకటి యతికించునప్పుడినుపమేకుల నుపయోగింపరాదనియు నట్లుపయోగించినచో నాయోడలు సముద్రమధ్యముననుండు నయస్కాంతపు శిలలచే నాకర్షింపఁబడి బ్రద్దలైపోవుననియు భోజుఁడు హెచ్చరించెను" (ప్రాచీనాంధ్రనౌకాజీవనము పుట 8.)

నుప్రసిద్ధములైన యమరావతి ధరణికోట సాంచీ స్థూపములందలి చిత్తరువులలోను శిల్పప్రదర్శనములలోను నజంతా చిత్రములందును తాళ్ళతోఁ గట్టఁబడి నవియుఁ దెడ్లతోఁ దోలఁబడుచున్నవియుఁ జుక్కాని ద్రిప్పుచున్నట్లున్న మనుష్యులతోఁ గూడియున్నవియును నగు చిత్రవిచిత్రములైన చిత్రములు గలవు. క్రీ. పూ. 200 నం।। మొదలు క్రీ. శ. 250 వరకు నాంధ్రకుషాణయుగమున గ్రీసు రోము చీనా యీజిప్టు మున్నగు దేశములతో నాంధ్రదేశము వ్యాపారము జేసెనని యు రోమకదేశమునుండి యమితముగ నాంధ్రదేశమునకు బంగారునాణెము లంపఁబడెనని యును ఆర్. సి. వెల్ వ్రాసియున్నాఁడు. ఆంధ్రదేశమున గుడివాడ, ధరణికోట ప్రాంతములలోఁ బ్రాచీనాంధ్రనాణెము లనేకములు దొరకినవి. ఈ నాణెములపై రెండు కొయ్యలుగల పెద్ద యోడల చిత్రము ముద్రింపఁ

ఇంక వారి వర్తకస్థానములన్ననో బహు దేశవ్యాప్తమై యుండెడివి. హరవిలాస పీఠికాభాగములోని పద్యములలో నవచివారు వర్తకముచేయు రేవుపట్టణము లనేకములు పేరొక్కనఁబడియున్నవి. ఈ పద్యముల నచ్చువేయుటలో పూర్వము హరవిలాస గ్రంథమును ముద్రింపించిన ప్రకటనకర్త లాయాయి పట్టణ నామములను దమకుఁ దోఁచినట్లు మార్చి యున్నారు. ఇటీవల బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచేఁ బరిష్కృతమై "యానంద ముద్రణాలయము" వారిచేఁ బ్రకటింపఁబడిన హరవిలాసప్రతి యందాయా పట్టణ నామము లకుఁ గొన్ని పాఠాంతరములు ప్రకటింపఁబడినవి. ఈ విధముగా శ్రీనాథకవి బేరొక్కనిన పట్టణములేవో నిర్ణయించుటకు వలనుపడకున్నది. కావున నిప్పటికి దొరకిన హరవిలాస గ్రంథపుఁ దాటాకు ప్రతులలోని పద్యములను యథామూలముగా నిం దుదాహరించు చున్నాను. దానినిబట్టి పరిష్కర్తలువానియందుఁ జేసిన మార్పులఁబాఠకులు గుర్తింపనగును.

బడి యుండెను. అన్యదేశములందలి భాషాలిపులకును బ్రాచీనాంధ్రభాషాలిపులకును సాదృశ్యముండుట వలన నాయాదేశములతో వాణిజ్యము సాగించుచుఁ బూర్వాంధ్రివర్తకు లాంధ్రలిపినందుఁ బ్రవేశపెట్టిరని యక్షరతత్వజ్ఞు లూహించుచున్నారు. బర్మాదేశమునందు సువర్ణభూమియని ప్రఖ్యాతిగాంచిన పెగూదేశమున 'మఁ' భాషలోని యక్షరములు ప్రాచీనాంధ్రి లిపివలెనే యున్నవని పరిశోధకులు కనుఁగొనినారు. "మఁ" జాతిస్త్రీలకును నాంధ్రులకును జనించిన వారలు "తలైంగ్" లేక "తైలింగు" లని పిలువఁబడు చున్నారు. నౌకాయానము సముద్రవాణిజ్యము కళింగరాజకుమారులు తప్పక యభ్యసింపవలసిన విద్యలుగా నుండెనని శాసనములవలనఁ దెలియుచున్నది. (Vide Hunter's Orissa Vol. 1 page 188) కళింగదేశము నుండి వలసపోయిన కాళింగులే సుమత్రా జావా ద్వీపములలోని "క్లింగు" లని చరిత్రకారులు విశ్వసించు చున్నారు. సుమత్రా జావా ద్వీపములలో దొరకిన రెండు శాసనములఁ బట్టియు నచ్చటి కొండలపైఁ జెక్కఁ బడియున్న హిందూరాజుల పాదములును, గొన్ని సంస్కృత శ్లోకములనుబట్టియుఁ బూర్వము పూర్ణవర్మయను పల్లవరాజీద్వీపములను జయించెనని పరిశోధకు లభిప్రాయపడుచున్నారు. (Vide Rawlinson Intercourse with India of the Western World page 139) ఇటీవల సుప్రసిద్ధచారిత్రక పరిశోధకుఁడగు Dr. H. G. Quaritch Wales పండితుఁడు సయాము, కాంబోడియా, మలయా ప్రాగ్భారత ద్వీపములు మున్నగు వానిలో పర్యటనము గావించి బహుపరిశోధనలు నడపి "The birth of Greater India" యను శీర్షికక్రింద ననేక వ్యాసములు వ్రాసి యాంధ్రులయు భారతీయులయు నౌకాజీవన చారిత్రమునం దనేకామూల్యనూత్న విషయముల వెల్వఱిచినారు. ఆ యాదీవులం దాంధ్రుల నౌకాజీవన ప్రాచీనతను దెలుపుచు వారిట్లు వ్రాసినారు.

"The type of the script used in the earliest Inscriptions found in Malaya and the other Indian colonies tells us that in the fourth and fifth centuries A. D. the Indian colonists seem to have set sail from the land between the Krishna and Godavari Rivers; but later when Pallava rule reached its heights, the ports of embarkation seem to have been further south. The Mahabalipuram (Seven Pagodas) near Madras was perhaps the chief one"

The Illustrated weekly of India— June 11,1939 P (13)

ఇట్లు తెలుగువారల నౌకాజీవన మతి ప్రాచీనమైనదని తెలిసికొననగును.

S. 5—1—35 వ్రాతప్రతి ఓరియంటల్ లైబ్రరీ 12 వ పుట.

సీ. పంజారఁగర్పూరపాదపంబులుదెచ్చె।
జలనొంగి బంగారుమొలకఁదెచ్చె।
సింహళంబునగంధసింధురంబులఁదెచ్చె।
హురుమంజి బలుతేజిహారులఁదెచ్చె।
గోవసంశుద్ధసంకుమదద్రివముదెచ్చె।
నాపగట్టాణి ముత్యాలుదెచ్చె।
భోటగస్తూరికా .....దెచ్చె।
జీనిఁజీనాంబరశ్రేణిదెచ్చె।

గీ. జగదగోపాలరాయ వేశ్యాభుజంగ
పల్లవాదిత్య భూదాన పరశురామ
కొమరగిరిరాజ దేవేంద్రికూర్మిహితుఁడు
జాణజగజెట్టి దేవయచామిసెట్టి.

మ. తరుణాశ్రితవాయి గోవరమణాస్థానంబులం జందనా
గరుకర్పూరహిమాంబు కుంకుమరజఃకస్తూరికాదర్వ్యముల్
శరధిం గప్పలిజోఁగుప (వ) ల్లివలికాసమ్మాన్లఁదప్పించునే
వ్వరిమ్మెవైశ్యకులోత్తముం డవచితిప్ప ండల్పుఁడే యిమ్మహిక్.

ఈ ప్రతిలోనే పీఠికలో నెం 7 రు వచనములో 'జలనోగి' కి బదులుగా 'జోణంగి' యని కూడఁ గలదు.

R. 104 — ప్రాతవ్రాతప్రతి.

పంజారం గర్పూర పాదపంబు దెచ్చె
జలనోంగ్గి బంగ్గారు మొలక దెచ్చె
సింహళంబ్బు.....ంధురంబ్బులం దెచ్చె
హరుముంజి బలుత్తేజి హరులం దెచ్చె
గోవ సంశుద్ధసంకుమదద్రిము దెచ్చె
యాంప గట్టాణి ముత్యంబు దెచ్చె
బోటు గస్తూరికా .....లు దెచ్చె
చీనించీ నాంబరశ్రేణి దెచ్చె

గీ. .....

.....

మ. తరుణా శీరి తవాయి గోవరమణా స్థానంబులం జంద్దనా
గరుకర్పూరహిమాబు కుంకుమరజఃకస్తూరికా ద్రవ్యముల్
శరధిం గప్పలి జోంగువల్లివలి (లె) కాసమ్మాన్లదప్పెంచునే
ప్పుర్రియై వైశ్యకులోత్తముం డవచితిప్పుం డల్పుడే యిమ్మహిన్.

మొదటి పద్యము మొదటి చరణములో 'బంగారు' నకు బదులుగా 'బన్నీ' రని కూడ నుండనగునని 12 బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తలచుచున్నారు. తిప్పయనౌకా స్థానములఁగూర్చి ప్రశంసింపఁబడిన పద్యములు మఱికొన్నిటి సీదిగువ నుదహరించుచున్నాను.

గీ. పండువాఢిల్లిరాఢాదిపట్టణముల
యధిపతులు మాళిఁదాల్చురత్నాంకురమ్మ్ల
లవచితిప్రురాంతకా నీతయానపాత్ర
సింహళద్వీపమండిత క్షేత్రిజములు.

శా. వ్యాపారిప్రవరాన్వవాయ గణనీయప్రౌఢిగంభీరస
ల్లాపానందిత విశ్వ ! విశ్వభువనాలంకార ! లంకాదిక
ద్వీపానీతసువస్తు తర్పితసమాధేయాఖిలక్ష్మాప ! వి
ద్యాపాండిత్యవివేక ! నిత్యకృతకృత్యా ! బంధుచింతామణీ !

శా. శంకాతంకవిహీన విక్రమకలాసాకల్యవిజ్ఞాన ! సా
హంకారోరు వివేకవిక్రమ ! సురాహీరాహితస్పర్ధిని
స్సంకాశోజ్జ్వలకీర్తివిభ్రమ ! మహాసంకల్పకల్పద్రుమా !
లంకాశంకరశైల మధ్యవసుధాలంకార భవ్యక్రమా.

---

12 పూర్వప్రకటితములగు హరవిలాసములలో లేని యీ క్రొత్తవిషయములను మొదటఁ గనుఁగొన్న వారు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. ఇంకను వారిచేఁ బరిష్కరింపఁబడిన హరవిలాస మచ్చుపడక పూర్వమే వారు నాకీవిషయములను దెలిపినారు. అటుపైని శ్రీ వడ్డాది అప్పారావుగారు ఓరియంటల్ లైబ్రరీలోని మూలపాఠములను వ్రాసికొనివచ్చి నాకు దయచేసినారు. పైపట్టణములలో 'పంజార' యనునది 'కాంబోడియా' దేశములోని దని శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు గుర్తించినట్లుగా శాస్త్రిగారునాకు వ్రాసియున్నారు. ఇందులకీ మువ్వురకు నేను కృతజ్ఞుఁడను.

మాలిని. మృగమదఘనసారోన్మేలనా సంప్రయోగ
ప్రగుణితహిమపాతప్రౌఢకేళీవిహారా !
యగురుఘుస్తణ పంకవ్యాప్తగంధాంబుగంధ
స్థగితదిగవకాశా ! దానవిద్యానిధీశా !

మాలిని. తిరుమలవిభు చామాధీశ్వరైకాగ్ర జన్మా !
పరమగురు సపర్యాప్రౌఢరామానుజన్మా !
చిరపరిచిత లంకాసింహళద్వీపభూమీ !
సరసిరుహ భవ్రోరుస్తంభగోత్రాగ్రగామీ !

కం॥ ఆపుణ్యశ్లోకునకును మాపతి పాదారవిందమధుకరమునకున్
ద్వీపాంతరమండలి కాభూపాలక మాననీయపురుషార్థునకున్.

ఈ పై పద్యములం దుదాహృతము లయిన యామా స్థానములను గుర్తించినచో నవచి తిప్పయ వ్యాపారయానపాత్రము లెంతమేర సముద్రమునఁ గ్రిమ్మఱుచుండెనో తేట తెల్లముగాఁ గలదు.

పంజాబు:—ఉత్తరహిందూస్థానమునందలి యొక పెద్ద రాష్ట్రము. హిమశైలానీతధాతు ద్రవ్యములు, సుగంధపు దినుసులు, మున్నగునవి యిచ్చట లభించును. సింధునదీ ముఖ ద్వారమున నోడలులోనికిఁ బ్రవేశింపవచ్చును.

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు హరవిలాస పీఠికా పద్యమునఁ 'పంజాబు' నకు బదులుగా 'పంజార' యను పాఠమే గ్రహించిరి. శ్రీసోమశేఖరశర్మగారు 'పంజార' యను పట్టణము కాంబోడియా దేశమున గుర్తించినారని శాస్త్రిగారు నాకు వ్రాసియున్నారు. కాంబోడియా దేశమున నేటివఱకును శాలివాహనశకమునే వాడుచున్నారు. దీనిఁబట్టి యాంధ్రులీదేశముతోఁ బ్రాచీనకాలమునుండియు సంబంధముగలవా రని తెలియుచున్నది. కాని కాంబోడియాదేశమునఁ 'బంజార' యను పట్టణమున్నట్లు నాకు గోచరింపలేదు. 'పంజార' కర్పూర పాదరసములకుఁ బ్రసిద్ధివహించి యుండినట్లుగా పద్యపాఠము వలన మనకుఁ దెలియుచున్నది. కాంబోడియాదేశమునఁ గర్పూర పాదరసము లున్నట్లు గ్రంథ గ్రంథేతర సాక్ష్యములేనియుఁ గాన్పించుటలేదు. ఇంతియకాక హరవిలాస పద్యోదాహృతమైన యీ కర్పూర పాదరసములు శర్మగారు తలంచినట్లుగాఁ గాంబోడియా దేశములోనివి కావేమో యని కూడ సందేహము గలుగుచున్నది. ఈ క్రింది పద్యముల జూడుడు.

శా॥ ఆయూవేళల మానిభార్యలు గృహవ్యాపార లీలాభవ
త్కాయక్లేశములు జ్జగింతురు లసత్కర్పూర రంభాతరు
ఛ్ఛాయా శీతలచంద్రికాంత మణిపాషాణప్రదేశంబుల
వాయుప్రేరణఁ బచ్చకప్పురముపై వర్షింపసక్కానలోన్.

హరవిలాసము. ఆ 5 ప 36.

సీ. పొరలెత్తి ఘనసార తరువులఁ దనుఁదాన
తొరగిన పచ్చకప్పురపు సిరము

మనుచరిత్రము. ఆ 2 . ప. 55.

పై రెండు పద్యము లాయూకావ్యములలో హిమవన్నగము వర్ణించుఘట్టములలోనివి. దీనివలన నాయూ కావ్యరచనా కాలములందు హిమవన్నగ ప్రాంతములలో ఘనసార తరువులు, విశేషముగా నుత్పత్తి యగుచుండెనని యూహించుటకుఁ బ్రబలమగు నవకాశములు లభించుచున్నవి. కావున ఘనసారోత్పత్తి కెన్నడును ప్రకాస్తి లేని కాంబోడియూ దేశముకంటె నాపదము హిమవత్పర్వత పాదశాయి యగు పంజాబునకే వర్తించునట్లుగఁ దలచుట సమంజసముగా నుండునని నాయభిప్రాయము. సుమత్రాద్వీపమునఁ గూడ కర్పూరపు చెట్లు విరివిగాఁ బెరుగును. ఈ పట్టణమక్కడిదైనను గావచ్చును.

జలనోగి లేక జోణంగి :—ఇది సుమాత్రాద్వీపమునందలి "పలఁబంగ్" అని నేనూహించుచున్నాను. "జలనోగి బంగారు మొలకఁదెచ్చి" యని పద్యపాదమున నున్నది. అన్య దేశములనుండి దిగుమతియగు నినుపగిల్టు సామానులను దేశాంతర్భాగములనుండి బంగారు సిరమును తెచ్చి యిచ్చి తద్ద్వీపవాసులు విలిచికొనిపోవుచుందురని చరిత్రజ్ఞులు వ్రాయుచున్నారు. 13 అవచి తిప్పయసెట్టి యాంధ్రదేశమునఁ దయారయ్యెడి లోహశిల్పసామగ్రి నీతీరుగ విక్రయించి బంగారు మొలకలను దెచ్చుచుండెడివాఁడని యూహింపవచ్చును.

---

13. "Indigo, saltpetre, sulphur, arsenic, brazil-wood the bread-friut tree, pepper, cassia, camphor, benzoin, coffee, cotton, cabbage-tree and the silk cotton tree are the produce of Sumatra and the forests contain, many valuable species of wood. Tin, iron, copper and lead are found but the mines are not worked so as to render them productive. Gold dust is brought from the interior to the sea-coast where it is bartered for iron tools and other articles of European manufacture" Universal Gazetteer Page 977.

3. సింహళము:—మన్నారుజలసంధిచే హిందూదేశమునుండి వేఱుచేయఁబడి దక్షిణ భాగమునన్న పెద్దద్వీపము. ఇది నానావిధజంతు సంతానమునకును నందును మదపుటేన్గులకు మిక్కిలిగను బ్రసిద్ధివహించిన ద్వీపము. 14 "సింహళంబున గంధసింధురంబులఁదెచ్చె" నని పద్యపాదమున నున్నది. మహోవిల్ల గంగయను గొప్ప నదీ ముఖద్వారమున నౌకలులోనికిఁ బ్రవేశింపనగును.

4. ఆంప లేక జాఫ్నా:—సింహళద్వీపమునఁ గల రేవుపట్టణములు. అవచివారి యోడ లిచ్చటిమండి యాణిముత్యాలు గొంపోయెడివి. సింహళద్వీపమున మఁత్స్యము లుత్పన్నమగు చుండెననుట కనేక తారాకాణములు గలవు. 15 ప్రాచీనకాలమునుండియు సింహళము సుమ తాత్రా జావా బోర్నియా మున్నగు ద్వీపములతో నాంధ్రవర్తకులు వాణిజ్యము గావించిరనుట కనేక తారాకాణము లున్నవి. సుప్రసిద్ధ విదేశయాత్రికుఁడైన ఫాహియాను హిందూదేశము నుండి సింహళము మీదుగా సముద్రమార్గమునఁ జీనాదేశమునకుఁ బ్రయాణము చేయుచు మార్గమధ్యమునన్న జావాద్వీపమున హిందువులను విశేషముగఁ జూచితిననియుఁ, దానెక్కిన యోడనడపినది కూడ బ్రాహ్మణులే యనియు, నొకప్పుడు తుపాను రాగా వారందఱు నాశ్రమణికుఁ డా యోడపైనుండుటచే వారావిపత్తునకుఁ బాల్పడవలసివచ్చినదని చింతించి యాతని మార్గమధ్యమున దింపివైచి వెడలిపోవ్రట కుద్యమించి రనియు వ్రాసియున్నాఁడు.

5. "హరుమంజి బలుతేజి హరులఁదెచ్చె"—పారశీకదేశములోని 'ఆర్మ్జ్' పట్టణ మనియు, బర్మాదేశము నందలి "హర్మంజి" పట్టణమనియు, నీహరుమంజిని రెండు విధము లుగా గుర్తింపవచ్చును. రెండువిధములుగా నిరూపించుటకును, సమాన బలముగల కారణము లున్నవి. మొదట "నార్మ్జ్" అని గుర్తించుటకుఁగల కారణముల వివరింతును.

---

14. "Of the animal tribes, this island is famous for its elephants, which are more esteemed than any others in India" Universal Gazetteer Page 488.

15. "The kingdom is on a large island extending from East to West fifty zozanas and from North to South thirty. Left and right from it there are as many as 100 small islands distant from one another ten or twenty le, but all subject to the large island. Most of them produce pearls and precious stones of various kinds. There is one which produces the pure and brilliant pearl—an island which would form a square of about ten le. The king employs men to watch and protect it, and requires three out of every ten such pearls which the collectors find—called the Mani pearl or bead. Mani is explained as meaning "free from stain". It is a symbol of Buddha and of his Law. The most valuable rosaries are made of Manies--

Fahien's travels-translated by James Legge-Page 101.

పారశీకదేశ ముత్తమాశ్వములకుఁ బ్రసిద్ధి వహించినది. ఆదేశమునుండి హిందూ దేశమునకు గుఱ్ఱములు పంపబడుచుండెనని పూర్వము హిందూదేశమును సందర్శించి పోయిన రాయబారులు, యాత్రికులు వ్రాసియున్నారు. 15 వ శతాబ్దమున విజయనగర చక్రవర్తుల కడకుఁ బారశీక చక్రవర్తిచే రాయబారిగాఁ బంపఁబడిన యబ్దుల్‌రజాక్ తన "మల్లూస్—ఉన్—సఅయిదన్' అను చరిత్రగ్రంథమున నిట్లు వ్రాసియున్నాఁడు.

"హార్మజు ఆరాజ్యమునకు ముఖ్యనగరము. అది గొప్పరేవు పట్టణము. దానికి జెరూన్ అని మఱియొక పేరుగలదు. నేనీనగరమున హిందూదేశ ప్రయాణమునకుఁ బూర్వము రెండు మాసములుండవలసి వచ్చెను. నేను వ్యాపారినేమో యనియు, సుంకమిమ్మాయక పారిపోవఁ దలఁచిన వాడనేమోయనియు రేవు సుంకాధికారులు నన్ను త్వరలో వెడలనీయక పరీక్షచేయ సాగిరి. నాపరివార మందుండిన గుఱ్ఱములను, మనుష్యులెక్కు జోఁగులో నుంచవీలులేదని యాగుఱ్ఱముల నొకకప్పలియందును. నాపరివారమును మఱియొక యోడలోను నెక్కించిరి. ఆరీతిగా రెండు నౌకలలో నేనును నాపరివారమును పయనమైతిమి.

* * *

మా యేలిక సుల్తానుషా—రుఖ్—ఖాకానీ—సయిద్ నృపాలుడు కళ్ళికోట నగరాధీశున కుత్తమాశ్వములను మేలైన జరీయంగీలును, కుళ్ళాయిలును మొదలైన యమూల్యములగు నుడుపులను సంవత్సరాది పండుగునాఁడు కానుకగాఁ బంపెను."

విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము. పుటలు 136—141.

"వనాయుజాః పారసీకాః కామ్బోజా బాహ్లికాహ్వయాఃః" అని యమరమున పారసీక దేశమునుండి దిగుమతియగు హయములకుఁ బ్రత్యేక నామ మిమ్మాయఁబడినది. ఇత్యాది కారణములచే పారసీకదేశమునుండి గుఱ్ఱములు భారతదేశమునకు దిగుమతియగుచుండె ననియును,

---

పద్యపాదములోని 'యాపగ' యను పూర్వపాఠమును గ్రహించి నది యని యర్థము జేసికొని దానిని శుక్తిమతీనదియని భావరాజు కృష్ణరావుగారు తమ ప్రాచీనాంధ్ర నాటకజీవనములో నిరూపించియున్నారు. కాని మూలపాఠము భిన్నముగా నుండుటచేతను. శుక్తిమతిలోని శుక్తిత్వము కవినంప్రదాయ బద్ధమును, కేవలపురాణాత్మకము నగుటఁజేసియు నావాదము సరిగాదని తోఁచుచున్నది. 'కట్టాణి' శబ్దములోనివర్తులత్వము, స్వచ్ఛత్వము, పాహియాను చేసిన 'మణి' శబ్దవాఖ్యానమునకు సరిపోవుచున్నది. వీనిఁబట్టి చూచినను 'యాంప' జాఫ్నాయే నని తలఁచుటకు మఱింత బలీయమగు కారణమేర్పడుచున్నది.

తద్దేశమున ముఖ్యమగు రేవుపట్టణమైన "యార్మజ్" హరవిలాసమునందలి "హురుమంజి" యనియు నూహింపవచ్చును. ఇంతియేకాక హురుముంజి శ్రీనాథుడు నాతని తరువాతి కవులును ముత్యములకుఁ గుఱ్ఱపుజీనులకుఁ గూడ బ్రసిద్ధివహించిన స్థానముగాఁ దమతమ గ్రంథములందుఁ బేర్కొనియున్నారు. 16 కావున మనము నిరూపింపఁబోవు పట్టణముగూడ ముత్యములు, కళ్ళేములు జీనులు, మున్నగు గుఱ్ఱపు సామానులకుఁ బ్రసిద్ధి వహించియే యుండవలయును. "ఆర్మజ్" పారశీకసింధుశాఖయొడ్డున నున్న రేవుపట్టణము. ఆసింధుశాఖలో ముత్యము లతివేలముగా నుత్పత్తి యగుచున్నవని చరిత్రజ్ఞులు వ్రాయుచున్నారు. పారశీకదేశము తోలుపనులకుఁ గూడ మికిలి ప్రసిద్ధి వహించియున్నది. ఈ కారణములఁబట్టి హరవిలాసమునందలి "హురుమంజి" "ఆర్మజ్" గావచ్చును.

కాని బర్మాదేశములోని "హర్మంజ్" యను రేవుపట్టణముగూడ నిన్నిలక్షణములను గలిగియుండుటేకాక "ఆర్మజ్" లో లేనియనునాసికసంజ్ఞ నెక్కువగాఁ గలిగియున్నది. హరమంజి లేవాయినదీతీరమున బంగాళాఖాతమునకుఁ దూర్పుభాగమునఁ బెనెస్సిరిమ్ రాష్ట్రమునన్న యొక రేవు పట్టణము.

---

16 సీ॥ పొలుపొందగ విభూతి బొట్టు నెన్నొసలిపైఁ దళుకొత్తుచెమట కుత్తలపడంగ
సొగసుగాఁ బూదండ జోపిన కీల్గొప్పజాఱఁగా నొకచేత సరుదుకొనగ
బిగిచన్నుఁగవమీద బిరుసుపయ్యెదచెంగు దిగజాఱి శివసూత్రి మగుపడంగ
ముక్కున హరుముంజిముత్యాల ముంగర కమ్మవాతెఱమీద గంతులిడఁగ
కానుజవ్వాడ మెట్టియల్గదిసి మోర్యఁగమ్మవిలుకాని జాళువా బొమ్మయనఁగ
మెల్లమెల్లన సింహద్రిమీదికేగె కన్నెపూఁబోడి యగసాలెవన్నెలాఁడి.

శ్రీనాథుని చాటువు.

సీ॥ పచ్చని హురుముంజి పనివాగె పక్కర, పారసిపల్లంబు పట్టమయమూ
రాణమొప్పారు పైఠాణంబుసింగిణి, తళుకుల కోరుల తరకసంబు
మిహిపసిండి పరుంజు మొహదాకెలంకుల తావుగుజ్జరిసేఁత కేవడంబు
డాకెలంకులసిరాజీకరా చురకత్తికుఱఁగట గొర్వాడి గొరకలపొది
పీలికుంచెతలాటంబుబేరజంబు, పుణుల మొగముట్టి నన్నిసాహిణి యొకండు
కర్త యెదుటికిఁ గొనివచ్చె గంధవాహబాంధవంబగు నొకమహాసైంధవంబు

మను. ఆ 4 ప 28.

ఇందు బేర్కొనఁబడిన దేశములనుండి యాయావస్తువులు దక్షిణభారతమున దిగుమతియయ్యేవి.

హురుమంజి:—కళ్ళెములు — సిరాజీ— కత్తులు—పారసి (పారశీకము)—పట్టగంతలు; పైఠాణము—ధనుస్సులు, బాణములు గుజ్జరి (గుజరాతి) కత్తులకు, బూయురంగులు— సింధుదేశము —గుఱ్ఱములు.

ఈ పట్టణపార్శ్వములందు పూర్వము కొన్ని యడవిజాతి గుఱ్ఱముల యస్థిపంజర భాగములు దొరకెననియు, నవి మంగోలియా దేశములో దొరకిన వనియుఁ బ్రపంచచరిత్రజ్ఞులు వ్రాసియున్నారు. పూర్వాంధ్రరాజులకుఁ బెంకెగుఱ్ఱములను లొంగఁదీయుట వేడుకగ నుండెడిది. అంతియేకాక యావేడ్కను వారి బిరుదచిహ్నములలో నొకఁటిగాఁ బ్రకటించుకొనియున్నారు గూడను. 17 ఈ యుత్సాహము దీర్చుకొనుటకై యన్యదేశములనుండి యాంధ్రరాజులు పెంకెగుఱ్ఱములను దెప్పించుకొనుచుండిరని తెలియుచున్నది. ఇట్టి విషమహాయము లకేకాక బర్మాదేశము ప్రసిద్ధములగు నితరజాతి గుఱ్ఱములకుఁగూడఁ బేర్వడసియున్నది. అచ్చటి "షాను" జాతివారలు మేలురకపు సోనీలను బెంచుచుండురు.18 బర్మాతీరము లందు నాణిముత్తెముల నుత్పత్తి చేయు రేవులుకూడఁ జాలనున్నవి. 19 ఈ కారణములబట్టి, "హుఱుముంజి" బర్మాదేశములోని "హర్ముంజి" కూడఁ గావచ్చునని సందియము గల్గుచున్నది. కృష్ణస్వామిఅయ్యంగారు, సుబ్రహ్మణ్యఅయ్యరుగారు, భావరాజు కృష్ణరావుగారు మొదలగు పరిశోధకులు దీనిని పారశీకదేశమునందలి "యార్మజ్" నగరముగనే గ్రహించినారు. బర్మాదేశముతో నాంధ్రులు చిరకాలమునుండి వర్తకము సాగించుచుండి యున్నట్లనేక ప్రమాణము లున్నవి. పూర్వమునఁగల రామ్రియను ద్వీపమున సముద్రపుటొడ్డున నిసుకలోఁ గూరుకొనిపోయిన యొకయోడలోఁ గొన్ని యాంధ్రనాణెములు లభించెను. వానిలోఁగొన్ని చాళుక్యరాజులలోఁ బ్రసిద్ధుఁడగు శక్తివర్మవిగను, మఱికొన్ని యాతని కుమారుఁడగు రాజ రాజనరేంద్రునివిగను గన్పట్టెను. 12, 13, 14 శతాబ్దములలో దక్షిణభారతదేశమునఁ దూర్పుతీరము ముత్యముల నేరుటకును బడమటి తీరమోడ దొంగలకును ప్రసిద్ధి వహించి

---

17 "స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర బాహుత్తరిని యోగాధిపతి .....వీరావతార, అతివిష మహాయారూఢ ప్రౌఢరేఖావంత" అలువలపాటి ఆంజనేయస్వామి యాలయశాసనము—త్రిపురారి దేవ మహారాజునుగూర్చి వాడఁబడినది.

Nellore Inscriptions Part I P. P. 283.

18. "The shans produce the finest breed of ponies known in any part of the Indian Empire".

Geography of India, Burmah & Ceylon by Henry F. Blandford P. P. 197.

19. The pearl oyster fishery is carried on in the Aru islands, Burma, the Persian Gulf, the Red Sea, Ceylon, along the coasts of North Queensland, North Eastern Australia and of West Australia, at New Guinea, and Pearl islands, on the Bay of Panama.

Page 844 of The New International Encyclopædia Vol. XIII.

యుండెను. తూర్పుతీరమునఁగల యాంధ్రమండలము బర్మాపడమటి తీరముతో ముత్యముల వర్తకము విశేషముగా సాగించుచుండెను. ఈకారణములఁబట్టి "హురుముంజి" బర్మాదేశము నందలి "హార్మంజి" కూడఁ గావచ్చునని నేనూహించుచున్నాను.

6. గోవ:—కొంకణతీరమునఁగల పోర్చుగీసువారికిఁ జెందిన యొక పెద్ద రేవుపట్టణము. ఇచ్చట సంకుమదము మున్నగు సుగంధద్రవ్యములు దొరకుచున్నట్లు శ్రీనాథుడేకాక తదితర కవయిత్రులుగూడ వర్ణించియున్నారు.20

7. బోటె లేక బోట:—భూటాన్ భారతదేశమున నుత్తరభాగమున నేపాల దేశము సమీపమున నున్నది. ఇచ్చట దొరకెడి రీతిగాఁ గస్తూరిమృగము లింకెచ్చటను దొరకవు. కస్తూరికాపుటకోశముల నవచి తిప్పయ యిచ్చటనుండి దిగుమతి చేసికొనెడువాఁడు.

8. చీని లేక చైనా:—చైనా సుగంధద్రవ్యములకును సన్ననేతపరిశ్రమకును నాఁడే గాక నేఁడును బ్రసిద్ధివహించియున్నది. ఇచ్చటనుండి యవచివారి యోడలు చీనాంబరములఁ గొంపోయెడివి.

9. తరుణా:—పారశీకదేశపు రాజధానియగు టెహ్రాన్. సుగంధపు దినుసులలో వర్తకముచేయు నత్తరు సాహేబు లింపుచాలమంది నివాసముచేయుచుందురు. ఇచ్చటనుండియే యందగత్తెలగు బానిసలను, పారశీక యువతులను గూడఁ గొనితెచ్చి యవచి తిప్పయ్యసెట్టి కొమరగిరిరెడ్డికి గాణిక్యముగా సమర్పించుచుండువాడు.

10. శీరి:—సిరియా—ఇది ఆసియాలోని టర్కీదేశమునఁగల యొక పెద్ద రాష్ట్రము. పట్టు, దూది, ఉన్నినేత పరిశ్రమలకుఁ, బఁమళ ద్రవ్యములకుఁ బ్రసిద్ధి వహించినది.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "తరుణాశీరి" యను దాని నేకపదముగా గ్రహించి దానిని బర్మాదేశములోని టెనెస్సరిమ్ రాష్ట్రముగా నిరూపించినారు. కాని బర్మాదేశములోని యారాష్ట్రములోనివే యగు వర్తకస్థానము లనేకములఁ జెప్పి తిరిగి చర్వితచర్వణముగా శ్రీనాథుఁడు దానినే స్థూలముగాఁ బ్రవచించెననుట నాకంత సమంజసముగాఁ దోఁచుటలేదు.

---

20 విరులుంచెనొకరామ విపలించిపన్నీటఁ, బదనిచ్చి గోవ జవ్వాజిఁ జమిరి.

ముద్దుపళని
రాధికాసాంత్వనము ఆ 1 ప 88

11. తవాయి:—బంగాళాఖాతమునకుఁ దూర్పుభాగమున నున్న యొక రేవుపట్టణము. ఓవాయినదీ ముఖమున దీనిఁజేరనగును. ఇచ్చటకిఁ జేరుటకు మార్గమైన బంగాళాఖాతము తుపానులతోను సముద్రోపద్రవములతోను నిండియుండును..

12. రమణ:—బంగాళాదేశము నందలి డక్కా యను పట్టణసమీపమున 'రమ్నా' నుండి యుండవచ్చునని యూహించుచున్నాను. 'రమణ' యను ప్రాతగ్రామమొకటి డక్కాలోఁ గలదు. డక్కా సన్నతేత పరిశ్రమకుఁ బ్రసిద్ధివహించినది. ఇతరులు దీనిని బ్రహ్మతీరమునఁగల రామ్రాయను దీవపట్టై యుండవచ్చునని తలఁచుచున్నారు.

13. పండువా:—పాడ్యువా. హుగ్లీతీరమునగల పెద్దపట్టణము. బౌద్ధయుగమున నిదియొక పెద్దవర్తక స్థానమని పేర్వడసెను.

14. రాధు:—బొంబాయి రాజధానిలోఁ గాంబేయఖాతమున కనతి దూరమున "రాడు" అను పేరుగల పట్టణమొకటి కలదు. రసపుత్స్థానమున నీపేరుగల పట్టణములు కొన్నికలవు. హరవిలాసమందలి రాధు వీనిలో నేదియో యొక్కటై యుండనగును.

15. ఢిల్లి:—సుప్రసిద్ధము.

అవచితిప్పయ్యసెట్టి యానపాత్రము లేయే రేవుపట్టణములకును దేశములకును బ్రయాణించెడివో వాని చరిత్రము క్లుప్తముగాఁ వివరింపఁబడినది. ఇంకొక్క యంతర్దృష్టాంతముతో నంధ్రజాతి యన్యజాతులపైని వ్యాపారరీత్యా విడచిపెట్టిన శాశ్వతమైన నాగరకముద్ర లెంత ప్రభావవంతములైనవో మనకుఁ దెలియఁగలదు.

రెండు దేశముల వ్యుత్పత్తి ప్రవాహము లొకదానితో నొకటి, వ్యాపారము వలనగాని, జయపరాజయముల వలనగాని, సంఘర్షణము నొందినప్పుడు, వారి యాచారవ్యవహారములలోను భాషాపరివర్తనములందును, తదితర మతసాంఘిక వ్యాపృతులందును పరస్పరముగా ననేక రీతులుగా వినిమయము జఱుగుచుండును. ఈ కుండమార్పు లన్నిఁటిలోను భాషాప్రచార మతి ముఖ్యమైనది. ఆంధ్రదేశ మన్యదేశములతో నొకావ్యాపారము జఱుపిన కారణమున ననేక భాషలలో నొకాజీవన పరిభాషలు మన భాషలోఁ ప్రవేశించినవి. ఆంధ్రుల నొకావ్యాపారము క్షీణించిన కొలఁది నాపరిభాష లొక్కొక్కటే భాషలోనుండి భ్రష్టములైపోయినవి. నేఁడొక్కటియు నట్టిది కానరాదు. ఇటీవల సుప్రసిద్ధాంధ్ర పరిశోధకులగు చిలుకూరి నారాయణరావుగారు రతి ప్రయాసమున నట్టి పదముల నేకరించి యొకచోఁ

బ్రకటించి యున్నారు. వాని చరిత్రము నరసినచో నాంధ్రదేశ మెన్నెన్ని సముద్రాంత దేశములతోఁ బూర్వము వర్తకము సాగించెనో మనకుఁ దెలియఁగలదు. వాని నన్నింటి నిక్కడఁ బరిశోధించుట నతివిస్తరమగును గావున హరవిలాసమున దొరకిన కొన్నిపదములకు మాత్రమే దిజ్ఞాత్రముగా వ్యాఖ్యానము గావించెదను.

(1) కప్పలిజోఁగు:—జావాదేశపు భాషలో మనుష్యులెక్క నోడకు "జోంగ్" అని పేరు. జావాదేశము లవంగములు, జాపత్రి మున్నగు పరిమళ ద్రవ్యములకుఁ బేర్వడసి చిర కాలమునుండి యాంధ్రవర్తకుల యాత్రోయాత వ్యాపారముల కాకరమై యుండుటఁజేసి కాల క్రమమున "జోంగ్" "జోఁగు" గా మారి తెలుఁగులో మనుష్యులఁ గొంపోవు నౌకయని యర్థమిచ్చు పదమయ్యెను. గుజ్జులు నేనుఁగులు మున్నగు జంతువులను, సరకులను గొంపోవు నోడకుఁ గప్పలియనిపేరు.

(2) చీనాంబరము:—సన్నని రవసెల్లాల నేతకు హిందూదేశము వలెనే చీనాదేశమును నెన్నికఁ గాంచినది. అచ్చటినుండి మంచు తెరలవంటి పట్టునూలు పావడలను గొనితెచ్చి హెచ్చు ధరలకమ్మి వర్తకులు లాభముఁ జేసికొనుచుండువారు. చీనిచీనాంబరము లనగా మనభాషలో సన్నని బట్టలనుటకుఁ బర్యాయపదమైనది. దీనినిఁబట్టి యనాదినుండియు చైనాదేశముతో నాంధ్రులు పట్టువస్త్రముల వ్యాపారము విశేషముగ సలుపుచుండిరని తెలియనగును.

(3) ఖుషి, సామాన్, నురథాణ:—ఈ మూడును నుర్దూభాషలోని పదములు. నిరంతము నరబ్బీపారశీకదేశములతోను భారతవర్షమునఁగల తదితర తురుష్కరాజ్యముల తోను వ్యాపారసంబంధము గల్గియుండుటచే నాయా వస్తువ్రలతోఁ బాటీపదములు గూడ మున భాషలోనికి దిగుమతియయ్యెను.

(4) తవాయి:—సముద్రోపద్రవము—తపాయితీకమును జేరు మార్గము సముద్రోపద్రవ భూయిష్ఠమైనది. పూర్వము తుపానులు గాలివానలకు వాడఁబడుచుండిన యామాట యిప్పుడు చిన్నచిన్న కలహములకు, హానికరములగు పనులకు వాడఁబడుచున్నది.

(5) దేహారము:—ఇది యొక హిందీపదము. జైనుల దేవాలయము లేక హిందువుల దేవాలయమని దీని యర్థము. పూర్వము హరవిలాసమును ముద్రింపించిన పరిష్కర్తలు దీని నర్థము లేని పదముగా భావించి, "ధీనిధి సెట్టినంబి తన దేహారము" దనుటకు బదులుగా "దేహమునందని" దిద్దివైచినారు. కొండొకచోఁ గాశీఖండమునఁగూడ నీపదమును శ్రీనాథుఁ

డుపయోగించినాఁడు, హిందీభాష మాట్లాడు పాఁతములతో సంబంధముఁ గలిగియుండుట చేతనే మనకీపదము లభించినది.

ఇట్లే యింకను బెక్కుమాటలు కాలక్రమమున వ్యాపారసంబంధమున నన్యభాషల నుండి యాంధ్రభాషలోఁ బ్రవేశించి యిట్లు గట్టుకొనెను. వానిని మహాకవులుగూడఁ బ్రయోగించి యున్నారు. అట్లే దక్షిణభారత భాషలలోని పదములును హీబ్రూ మొదలైన భాషలలోనికి వాణిజ్య సంబంధమునఁ బ్రవేశించెను. సువర్ణభూమిలోని యనేక భాషల లిపులకును బూర్వాంధ్ర భాషాలిపికిని నత్యంత సాదృశ్యమున్నది. పూర్వాంధ్ర వర్తకులే మన లిపి నాయాదేశముల ప్రవేశపెట్టిరని చరిత్రజ్ఞులు విశ్వసించుచున్నారు. ఇన్ని యన్య భాషాపదములు మనభాషలోను, మనభాషలోని పదము లన్యభాషలలోను, సామాన్య పదములుగా నాఁటికే యైపోయినవన్నచో, నావిధముగా నొక్కొక్కపదము భాషలో స్థిర స్థాన మాక్రమించుకొనుట కెన్నెన్ని యేండ్ల చరిత్ర మనుభవించెనో దానిఁబట్టి యెన్ని యేండ్లుగా నిట్లెడతెగని వర్తక మాంధ్ర లన్యదేశములతోఁ జేయుచుండిరో యూహింప నగును. శ్రీనాథుఁడు, ఎట్లాపెద్దగడ, మున్నగు నాకాలపుఁ గవుల కావ్యములందును నౌకా యానమునుండి గ్రహించిన పోలికల నతివేలముగా నుపయోగించి యున్నారు. ఆకాలమున రెడ్డిరాజులు ద్వీపాంతర వాణిజ్య వ్యవహారముల పైని విధింపఁదగిన శుల్క మర్యాదలఁ గుర్చి వేయించిన శాసనములుగూడ మనకు లభించినవి. సాగరుఁడు వారికి కరదుఁడనగాఁ బన్నుల నొసఁగువాఁడయ్యెనని ప్రశంసింపఁబడినది.20

---

20. చ॥ కవి కవితాబ్ధిలోన ముఖ గహ్వర మోడయు జిహ్వ్రత్రెడ్డు హృ
త్పవనుఁడు పీలికాఁడు మృదుభాషలు రత్నము .....
.....మాత్మ వర్తకుని కైవడి నీకు విశేష సత్కృతుల్
గవయఁగ నిచ్చె నీవలనఁ గావ్య సుఖ స్థితు లిచ్చుఁ గావుతఁ.

శివరా. ఆ 1 ప 6.

మార్తాండుండు కొండప్రక్కుం జిక్కి కడలి మొగ యక్కలిం దగులువడిన జోగునుం
బోలె నెదురు నడవ మరలం బఱవలేక చీకాకువడియున్నవాఁడు.

కాశీ. ఆ 2. 98.

ఇట్లు పూర్వాంధ్రుల నిత్యజీవితమందు నౌకాయానమొక మహాస్థాన మాక్రమించు కొని యుండెను. అంతియేకాదు, అది కవీంద్రుల కుపమానముల నొసంగునంతటి యుచ్చదశ యందుఁ గూడ నుండెను. ఇట్టి నౌకాజీవన చరిత్రమునకెల్ల నాకాశదీపమువలె శ్రీనాథుని పుణ్యమా యని, యాంధ్రుల హృదయములందు మినుకు మినుకు మనుచున్న యవచి తిప్పయ సెట్టిని గఱపించి యాంధ్రలోకమెల్ల గర్వింపవలసియున్నది. తిప్పయ నాలుగురాజ్యముల రాజులను వశంవదులనుగాఁ జేసికొని చక్రముఁ దిప్పిన మహా చారిత్రక వ్యక్తి. ఆతని మోడలు వివిధ ద్వీపాంతరములనుండి కప్పురపుఁ దిప్పలతోఁ బాటు ధనరాసులఁగూడఁ ద్రవ్వుకొనివచ్చి యాంధ్రదేశమున విరియఁ జల్లుచుండెను. ఆతని నౌకల యాతాయాత వ్యాపారములచే పూర్వమెన్నడో కాకతీయులనాఁడును నంతకుఁ బూర్వమును తెలంగాణమున నౌకాస్థానమైయుండి కాలవశమున విస్మృతమైన మోసలపురము లేక మోటుపల్లి తిరిగి తల యెత్తి ప్రాముఖ్యము వహించెను. ఆతఁడు బర్మా పారశీకములనుండి కొనితెచ్చు గుఱ్ఱములు తిరునల్వేలి జిల్లాలోని కెయిల్ (కయాల్) రేవుపట్టణమున దిగుమతి యగుచుండెను, ఆతని కాలమున నాంధ్రనౌక లేడెక పట్టణమునకును నాఫ్రికా తీరమునన్న జాంజిబార్ ద్వీపమునకునుగూడఁ బోవుచుండెను.

చ॥ భవజలరాశి దాఁటుసెడ భావజ వాయువు వీచినం దపః
ప్రవహణముల్ సమున్నతసుపర్వవధూకుచపర్వతాహతిం
బవిలిన దీనతావికలభావము నొందిన మౌనినావిక
ప్రవరుల భావచిత్రముల ప్రాసినవారు కపోత పాలికల్.

నైష. ఆ. 7 ప. 152.

ద్వీపాంతంబున నుండి వచ్చితివె భూదేవా?— క్రీడాభిరామము

కం॥ సకల ద్వీపాంతర ర
త్నకలాప సరంతరార్చనాకలనారం
భక కురుమలూరి పుర నా
యక మల్లచమూ వరేణ్య హరి నివేద్యా. హరివంశము

'రత్నాకరనాయక' హరివంశము.

'కరదస్సాగర స్తస్య' (పోలయ వేమారెడ్డినగూర్చి)

South Indian Inscriptions Vol VI P. 112

సిడంబులునుడి వడ వెడలించి జడసిధిలో నడయాడుచుండిన యోడలతో వీడు
ఓడాడు రథంబులును."

ఉ॥ హరివంశము. చ॥ ఆ॥ 213.

తిప్పయసెట్టియానపాత్రములు.

సముద్రముపై నింతటి దూరప్రయాణములు గావింపఁ గలుగుటకుఁ దెలుఁగువారినౌక లతి బలిష్ఠములై యుండవలయును. అట్టి బలిష్ఠములగు నౌకలను నిర్మించుటకు గోదావరి జిల్లా లోని రాజమహేంద్రవరము బౌద్ధీనకాలము నుండియు నిక్కిలి ప్రసిద్ధివహించి యుండె డిది. 13 వ శతాబ్దములో నాంధ్రులుపయోగించు నౌకలనుగూర్చి మార్కోపోలో యిట్లు వ్రాసియున్నాడు. "ఆయోడలు మిక్కిలి పెద్దవిగ నుండెడివి. ఒక్కొక్క యోడను 150 మొదలు 300 వఱకును బనివాండ్రు నడపుచుండిరి. ఒక్కొక్కయోడయందు రమారమి 6 వేల మిరియపు బస్తాలను వేయుచుండిరి. పెద్దయోడలతో రెండు మూడు చిన్న నావలు గూడఁ బయనమై పోవుచుండెను. నేటి స్టీమర్లవలెనే ప్రతినౌక ప్రక్కను నవసర సమయ ములం దుపయోగించుటకై 10 చిన్నపడవలను వేర్వేలాడదీయుచుండిరి. పెద్ద నౌకలందు వర్తకుల యుపయోగార్థము 60 గదులవఱకును నిర్మింపఁ బడియుండెను. ఓడయొక్క లోపలి భాగము 13 భాగములుగా విభజింపఁబడి యొక కానునుండి మఱియొక కానులోనికి నీరు చొరకుండునట్లు దట్టమగు చెక్కలతో నమర్పఁబడి యుండెను. ఇట్టి కానులుండుటవలన నోడ యేభాగమునకైన దెబ్బ తగిలినప్పుడా భాగమొక్కటియే హానినొందును గాని యోడకంత టికి నపాయము వాటిల్లదు. ఇట్టి విశేషము లనేకములు మార్కోపోలో తన గ్రంథమున వ్రాసియున్నాఁడు." 21

14 వ శతాబ్దమున హిందూదేశమునుండి మహమ్మదు తుగ్లకుయొక్క రాయబారిగఁ జీనాదేశమున కరిగిన "ఇబన్ బటుటా" యునునాతఁడును, 15 వ శతాబ్దమునఁ జీనాదేశము నుండి వంగదేశాధీశ్వరునొద్దకు రాయబారిగ వచ్చిన "నికొలిడి కొంటి" యునునాతఁడును "మార్కోపోలో"వలెనే దక్షిణభారతీయుల నౌకావ్రతమునుగూర్చి యభివర్ణించియున్నాఁడు. 14 వ శతాబ్దమున నరబ్బీ పారశీకదేశములనుండి యేటేటను రమారమి 10,000 గుఱ్ఱములు దిగుమతి యయ్యెడివనియు, దక్షిణ హిందూస్థానమునందలి వణిజులం దొక్కొక్క డొక్కొక్క యోడ 15000 బంగారు నాణెముల విలువచేసెడు 40 యోడలతో వర్తకము చేయుచుండె ననియు వీరి వ్రాతలవలన మనకుఁ దెలియుచున్నది. తిప్పయసెట్టి నౌకలగూర్చి వర్ణించు సందర్భమున శ్రీనాథుఁడు "శరధిం గప్పలిజోగు" లని పేర్కొనుటచే నిట్టి మహాయానపాత్ర ములు, మనుష్యులను గొంపోయెడివి, సరకులను బశువ్రజలను గొంపోయెడివి, మున్నగు రక

21. మనకీ దారిద్ర్యమేల పుట 131

ముల నౌకలాతని కెన్నోకలవని యూహింపవచ్చును. తాళపత్ర గ్రంథమున "వల్లివలికా" యను శబ్దములుగూడ నీ సందర్భమున శ్రీనాథునిచే వాడఁబడియున్నవి. కాని నౌకాపరి భాషలో వానికేమర్థమున్నదో యింకను విచారింపవలసియే యున్నది. మొత్తముమీఁదఁ దిప్పయసెట్టికూడ "నికోలిడికొంటి" వేరొక్కన్న 40 యోడల యజమానులలో నొక దొడ్డ సాహుకారై యుండనోపును ఆతని నౌకలుపై జేయబడిన వర్ణనమున కనురూపముగా నుండి యుండనోపును.

వాణిజ్య శుల్కములు

పూర్వాంధ్ర నౌకాచరిత్రమున బహు ప్రాచీనకాలమునుండియు మోటుపల్లి యను రేవుపట్టణము మిక్కిలి ప్రాధాన్యము వహించియుండెను. టోలమీ, పెరిప్లస్ గ్రంథకర్తలచేఁ బేర్కొనఁబడిన మసాలియాపురము గుంటూరుమండలములో బాపట్ల సమీపమున సముద్ర తీరముననున్న మోటుపల్లి (మోసలపురము లేక ముకుళపురము) యేయని చరిత్రకారులు నిర్ణయించినారు. 24 రవసెల్లాలకు, నద్దకపు గుడ్డలకు సున్నితమైన మల్లునేతలకు నీ పట్టణము ప్రాచీనకాలమునుండియుఁ బ్రసిద్ధిఁ గాంచియుండెను. ఆంధ్రరాజులు పూర్వమునుండియు నీ రేవుపట్టణము నభిమానించి యత్యంతోచ్చస్థితికిఁ గొనివచ్చిరి. కాకతీయులు, రెడ్డిరాజులు విజయనగరాంధ్రరాజులు నీ పట్టణము వర్తకస్థానముగాఁ జేయుటకు మిక్కిలి ప్రయత్నించిరి. క్రీ. శ. 1244 లో కాకతి గణపతిదేవమహారాజును, క్రీ. శ. 1358 లో ననపోతారెడ్డియు, క్రీ. శ. 1390 లో దేవరాజవొడయలును నీ మోటుపల్లికడ దిగుమతి యెగుమతి సరకులపై విధింపనగు సుంకములఁ గూర్చి శిలాశాసనములఁ బ్రతిష్టించిరి. వారివారి శాసనార్థములఁ బరిశీలించినచో నొకరు విధించిన శాసనముల నొకరు తొలగించియుఁ గొత్త వానినిఁ గూర్చియు, నట స్థిరనివాసము గల్పించుకొనువారికి భూదానాదికములగు సదుపాయములఁ గల్పించియు నిట్లనేక విధములుగా వర్తకుల నా రేవుపట్టణమునకు రావించుకొనుటకై యత్యంతాభిమానముతోఁ గృషి సలిపినట్లు మనకుఁ గోచరింపఁ గలదు పైని వివరించిన మూఁడుశాసనములలో గణపతిదేవమహారాజు శాసనమును ఎపిగ్రాఫియా ఇండికాలోఁ

---

24. అవచి తిప్పయ్యసెట్టినిగూర్చిన వ్యాసమున నంతగా నవసరముగాదని మోటుపల్లి చరిత్రమును వివరించుటలేదు. వానినిగూర్చి తెలిసికొనఁ గోరువారు ప్రాచీనాంధ్ర నౌకాజీవనము, నాంధ్రులచరిత్రము చూడవచ్చును.

బ్రిభుత్వశాసనశాఖవారే ప్రచురించియున్నారు. మిగిలిన రెండుశాసనములింతవరకు వారిచే బ్రికటితములు కాలేదు. అంద నపోతారెడ్డి శాసనమును శ్రీ భావరాజు కృష్ణరావుగారు తమ ప్రాచీనాంధ్ర నౌకాజీవనమునందును, శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు తమ యాంధ్రుల చరిత్రమునందును బ్రికటించియున్నారు. కాని వారి పాఠములు సరిగాలేవు. కొన్నివాక్యముల కన్వయము సరిగాఁ గుదురదు. కొన్ని మాటల కర్థము తెలియుటలేదు. కొన్నింటికి వారొనర్చిన వ్యాఖ్యానములు తిన్నగాలేవు. ఈ శాసనము పూర్వాంధ్రుల నౌకా జీవనచరిత్రలో ముఖ్యమైనది. రెడ్డిరాజుల రాజ్యాంగనౌకకు ధ్రువ తారవంటిది. వారి యాన్నత్యము స్మరించు పట్టున దీని ప్రశంస తప్పక చేయఁదగిన దగుటచే బ్రిభుత్వ శాసన శాఖవారినుండి యాశాసన మూలప్రతిబింబమును దెప్పించి దానితో నింతవరకుఁ బ్రకటింపఁ బడిన పాఠములను ద్వైధారువేసి చూచితిని. అవి మూలపాఠమున కత్యంత భిన్నములుగా నున్నవి. అందువలనఁ దచ్ఛాసన ప్రతిబింబమునకు సరియైన పాఠమును నిందు బ్రికటించు చున్నాను. 25

1. స్వస్తిశ్రీ శకవర్ష ంబు
2. లు గిరం అగునేం
3. టి విళంబి సంవత్సర
4. శ్రావణశుద్ధాష్టమిశ్రీమ
5. తు అనపోతయ రడిం
6. గారు మోటు పలికింగా
7. ంపువచ్చి వ్యవహారులకును
8. వ్యవహారం వచ్చి కరపట్టాల
9. దీపాంతరాల వ్యవహార్ల
10. కునూ యిచ్చిన ధరం మ—
11. సన స్తంభము మోటుపలిని
12. —వరుకాంపు వచ్చినాను
13. వారిమన్నించి పెద్దగాని ఉంపు
14. వారము వారు ఎప్పుడు మరి
15. ఒక రావునకుం బోయేమన్నా
16. ను కాంపనిపటక అనిపిపు
17. చ్చువారము ఏవూరి సరకు
18. దెచ్చినాను తమ విచ్చలవిడి
19. నంమివలసిన [చో] టకుం
20. గొనువారు గాని వేరొక
21. —పల్సనిసరకు అడ్డపై
22. ట్టము చిరాను [పవ]
23. డము పరదేశి వ్యవహారు
24. లకును అపుత్రికమును...
25. కదాయమును మానితిమి.
26. బంగారు సుంఖము

---

25. శాసనమూల ప్రతిబింబము నడుగగానే పంపినందులకును, దాని ప్రతిబింబమును నా వ్యాసముతో నీ సంచికతోఁ బ్రకటించుటకును ననుమతి నొసంగిన శాసనశాఖ వారికెంతయుఁ గృతజ్ఞుఁడను.

27. మానితిమి గంధమునకు ...
28. బడి సుంఖము పూవ మరి
29. యాదలోను మూంటను
30. ఒకటి మానితిమి. తేలినసర
31. కులకును మఱిసుంఖా
32. .....పూవ మయ్యాద
33. క్రిమాననే కొనువారము యా
34. క్రిమానుకు సవమయిన
35. వారును ....
36. .....వారికిలాను అభయ
37. హ స్తముగాని స్తిమి॥
38. జయతినయవి
39. శాలః పత్యహందా
40. నశీలః ధృత బుధ ప
41. రిపాలః సంగడీ ర
42. క్షపాలః అహిత
43. వనకృశాను వేమ
44. భూపాల సూనుః। సు
45. × లిత మహీశః సో
46. స్నవో తక్షితీశ।। శాకా
47. బ్దే గగనేభ సూయ్యాః
48. గణితే తీరే మహం
49. భోనిధేః పరిఖ్యాతే ము
50. కులాహ్వా ఏ పురవరే
51. శ్రీ సోమమంత్రిశ్వ
52. రః మర్యాదా మక
53. రోజ్జ గజ్జన నుతాం సా
54. ంయాత్రికాణామిమా
55. ంకీర్తి వేమయ అన్నమో
56. తనృపతేరా చంద్రిమా
57. తారకం॥ అంనవోత
58. మహీపాల శాసనోత్కీ
59. ణక భూషణం స్తాపిత
60. శ్శాసన స్తంభస్సోమయామాత్యే—
61. ధీమతా ॥ శ్రీ ॥
62. అనుస్యూ.....తజమా
63. .....అన్న పోత
64. మహీప తేః॥
65. అకరోద్యావదా
66. దిత్యకారకం.
67. .....శ్రీ...

కాకతిగణపతిదేవునిశాసనము క్రీ. శ. (1244)

135. తేనానేన శ్రీ గణపతిదేవ మ
136. స్మరాజేన సకల ద్వీపాంతరీ
137. పదేశాంతర పట్టణేషుగతా
138. గతం కుర్వాణేభ్యః సాంయం
139. త్రికేభ్య ఏ వమభయశాస
140. నం దత్తం। పూర్వరాజానః
141. పోత పాత్రేష్వ్యదేశాద్దేశాం
142. తరపరివృత్తేషు దుర్వాతేన సమా

143. పతితేషు భగ్నేష్వ తీర్థసంగతే
14 . షుచ సంభృతాని కనకకరితుర
145. గ రత్నాదీనివస్తూ సకలాని
146. బలాదప హరంతి। వయమ
147. పి ప్రాణే భ్యోపిగరీయోధ
148. నమితి సముద్రయాన కృత
149. మహాసాహసే భ్యస్తేభ్యఃక్లుప్తశ
150. ల్కాద [ల]తేకృప యాకీర్త్యధర్మా
యచ
151. సర్వావితతీరామ ఇతి। తచ్ఛుల్క
152. పరిమాణం ఏక్కమటిడిగుమ
153. టిని ముప్పయింటను ఓక్కటి
154. శ్రీగంధము తులాము ఓక
155. టికి 1 గ ౧౨ 1 కర్పూరమునకూ
156. చీని కర్పూరానకూ ముత్యాల
157. కూవేల 1 గంకి ౩॥ = పంనీరు
158. దంతము జవాదికర్పూరతై
159. లము రాగి తగరము రి [సే]
160. య సీసము పట్టు నూలుప
161. వడమూ గ్రింథ్య దివ్యాలకూ
162. నువేల 1 గంకి ౨౧।—మిరియా
163. లవేల 1 గంకి ॥।—పటలు ఏల్ల
164. వానికిన్ని స్వరూపము ఓకటికి
165. ని ౨౫ ॥ పోంకలు లక్ష ఓక్కట
166. ని 1గ ౧౨3। షట్పష్టాదికైకా
167. దశశత సంఖ్యే కోధినామ్నిశ
168. కవర్షే। మోట్టుపల్ల్యభిధానే
169. [దేశ్యాయ] కోండ పట్టణా మహ
170. [తి] (గ)ణపతి దేవః కీర్త్యస్థాపిత
171. [వాంశ్చా] సనస్తభం। కలికా
172 .ల కర్దమస్ఖలదనాది ధర్మా
173. వలంబ యష్టి మివ ... ॥శ్రీ

దేవరాజ వెడయలు శాసనము క్రీ. శ. (1390)

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౩౧౨ అగు నేటి దుర్ముఖిసంవత్సర మాఘశుద్ధ ౧ శుక్ర వారము స్వస్తిశ్రీ మన్మహారాజాధిరాజరాజ పరమేశ్వర హరి హరరాయ కుమారదేవ రాయ వెడయలు మోటుపల్లికి యిచ్చిన ధర్మశాసనము. ఓడదిగిన సరకులకు సుంకాలు మోటుపల్లి పట్టణ మర్యాదలు ఎప్పటికి ఎన్నిసరకులు దిగిన అయిదులెక్క ఆయం పసిడికవ్వటి దిగుమతి సరకులకు గరిశవకటింటికి యెనిమిది సుంకములు రాజకరుకను ఆరువల్లాలు. యేబడి పగడాలకట్టకు అయిదురూకలున్న అడ్డిగ. పడమట .....ల్లుతాపులు సేయించేవారికి తోపుమీద వెలచేసి యెనిమిదిచేసి తరుగు నూటికి రూకనుపెట్టి అయాలకుజారి పదింటికి ఒక్కటి ముద్రిసరుకునకు రెండుకాసులు, పొన్నూరి వెల్లపచ్చడాలకున్న ఈ మర్యాదను సన్నచీరెకు సారాపానకు నాలుగుకాసులు కయికాలచీరెకు. సారాపానకు కాసు రొక్కంనుచ్చవారు కొని అందు మూడవపాలు దేవరాజవృత్తియలు బడగుదురు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

పై శాసనముల వలన కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర ప్రభువులు మోటుపల్లిని వర్తక స్థానము గావించుట కెంతపాటుపడిరో మనకు జక్కగా దెలియుచున్నది. పూర్వ రాజులు సముద్రోపద్రవముల మూలమున భగ్నమై యొడ్డుపట్టిన యోడలలోని కనకకరితురగ రత్నపరిభృతి ద్రవ్యములను బలవంతముగా నపహరించెడువారు. కాని శ్రీ గణపతిదేవ మహారాజు కీర్తికొఱకును ధర్మము కొఱకును, తమ ప్రాణములకంటె ధనమునే యమూల్యముగా నెంచి, సముద్రయానమను సాహసమున కొడంబడిన వారిపై దయగలవాడై క్లుప్తశుల్కము గాక తక్కిన సర్వము విడచిపెట్టి ఎవ్వారి సరకులను వారికే యధీనము గావించెను. ఆ శుల్కము దిగుమతి యెగుమతులన్నింటను ముప్పదింట నొకటి

1. శ్రీగంధము తుల మొక్కటికి నొక వరహా పావుపణము.

2. వరహా విలువగల (దేశవాళీ) కర్పూరము, చీనీకర్పూరము, ముత్యాలకు నొకొక్కటికి ముప్పాతిక మువ్వీసము పణము.

3. ఒక వరహా విలువగల పన్నీరు, జవ్వాది, దంతము, కర్పూరతైలము, రాగి, తగరము, సీసము, పట్టునూలు, పవడములు, సుగంధద్రవ్యములు, రిసేయ–వీనిలో నొకొక్కటికి, పణముపైన పాతికమువ్వీసము.

4. వరహా విలువగల మిరియాలకు ముప్పాతిక మువ్వీసము.

5. పట్టుబట్టల మూటలకు స్వరూపమున కొక్కటికి నయిను పణములపై నరపణము.

6. లక్షపోకలకు నొక వరహాపైన మూడు పణములును, క్లుప్తశుల్కము నిర్ణయింపబడెను.

గణపతిదేవుడు డిట్లు శుల్కముల విడనాడియు, వర్తకులం బ్రోత్సహించియు మోటుపల్లిని బ్రసిద్ధమగు రేవుపట్టణముగ జేయుట కెంతయో ప్రయత్నించెను. ఈతని కుమార్తె రుద్రాంబ కాలమున వచ్చిన మార్కోపోలో యీ రేవులోనే దిగి దానిప్రాముఖ్యతను శ్లాఘించి యుండెను. కాకతీయుల యనంతరము రెడ్డిరాజు లాంధ్రదేశమునకుం బ్రభువులైరి. రెడ్డిరాజ్య స్థాపకుండగు ప్రోలయ వేమారెడ్డి తన సోదరుండగు మల్లారెడ్డిని బంపి మోటుపల్లిని వశపఱచుకొనియెను. ఎట్టాగైగడ హరివంశమున నీసంగతి నిట్లుప్రశంసించియున్నాడు.

శా॥ బాహాదర్పమునం బ్రితీపధరణీ పాలావళిం దోర్బలి, యు
త్సాహోదగ్రిడు మోటుపల్లిఁ గొని స ప్తద్వీప సద్వస్తు సం
దోహంబు దనకిచ్చు నెచ్చెలి సముద్రిం బ్రీతిఁ గావించుచుఁ
మాహాత్మ్యంబు వహించె మల్లరధినీ నాధుఁడు గాధోద్ధతిన్

ఈతని కాలమునందే యవచి దేవయసెట్టియు నాతని కుమారుఁడు తిప్పయసెట్టియు, వాణిజ్య వర్ధకులగు సుప్రిసిద్ధ చారిత్రిక పురుషులుగా వెలసియున్నట్లు శ్రీనాధుని హరవిలాసము వలన మనకుఁ దెలియుచున్నది. భోలయవేముని తరువాత ననపోతారెడ్డి రాజ్యమునకు వచ్చెను. ఈతఁడును మోటుపల్లిని వ ర్తకస్థానముగాఁ జేయుటకెంతయో ప్రియత్నించెను. కాకతీయ సామ్రాజ్యానంతరము తగిన సంరక్షణము లేమిచే వ ర్తకులు మోటుపల్లిని విడచి పోయినందున నా రేవుపట్టణము క్రిమక్రిమముగా, బ్రిముఖ్యమున క్షీణించిపోవుచుండెను. వేమారెడ్డి మోటుపల్లి నాక్రిమించుకొనెనన్నమాటయేకాని దాని నభివృద్ధిలోనికిఁ దెచ్చు ప్రియత్నమేమియుఁ జేసినట్లు కాన్పింపదు. కనుక నీయంశము లన్నింటిని దలపోసి యన పోతారెడ్డి తిరిగి మోటుపల్లికిఁ బూర్వపు ఔన్నత్యము సేకూర్చుటకు నభిలషించి తత్కార్య మునకుఁ దగిన మార్గముల నన్వేషించి, తనకుఁ బ్రితినిధిగ మోటుపల్లిని పాలించుచుండిన సోమయామాత్య నొక యభయశాసనము బ్రికటింప నాజ్ఞాపించెను. తదాజ్ఞానుసారముగా నాతఁడు ౧౩౮౦ యను విళంబి సంవత్సరములో నొక శాసనము ప్రికటించెను. నేటికిని మోటుపల్లి వీరభద్ర యాలయమున మంటప స్తంభముపై నది లిఖింపఁబడి నిలచియున్నది. ఈ శాసనము సంస్కృతాంధ్ర భాషలందేకాక, యరవమందుఁ గూడఁ బ్రికటింపఁబడి యున్నది దీనివలన మోటుపల్లిలో నాంధ్రివ ర్తకులేకాక తమిళవ ర్తకులు గూడ నుండినట్లు తెలియఁగలదు.

ఈ శాసనమూలమున మోటుపల్లికి కాపురమువచ్చు వ్యవహారులకు (అనగా వ ర్తకు లకు), నన్యదేశ ద్వీపాంతరవ ర్తకులకు నిచ్చిన స్వామ్యములు, సదుపాయము లేమనగా— మోటుపల్లికివచ్చు వ ర్తకులను మన్నించి, పెద్దచేసి వారికి భూములనిచ్చి వసతులఁ గల్పించి, సర్వవిధములగు వ ర్తకమర్యాదలను నడపువారము. వారి యిచ్ఛానుసారముగా మఱియొక

తావున కెప్పుడు పోవుదుమన్నను మోటుపల్లియేవారికిఁ గాణాచియని యడ్డుపెట్టక గౌరవించి పంపువారము. ఏయూరి సరకు లెవరు తెచ్చుకొన్నను వారి యిష్టానుసారముగా వారమ్ము కొనుటకును, పరదేశములకుఁ గొనిపోవుటకును ననుజ్ఞ నిచ్చువారమేకాని, యాటంకములఁ గల్పింపము. గుజ్జుపుజీనులు, సొమ్మ్నులు, ముత్యాలసరములు, పవడములు, ఈ మూడుసరకుల నన్యదేశములనుండి దిగుమతి యగునప్పు డపుత్రికసుంకము వసూలుచేయుట మానివేసితిమి. బంగారుపైని సుంకము తీసివేసితిమి. గంధమున కెగుమతి సుంకము, పూర్వమర్యాద లలో మూట నొకటి మానితిమి. స్వదేశమున తయారగుచున్న సరకులకు మెట్టసుంకములను మాత్రము పూర్వమర్యాదల ప్రమాననే కొనువారము—అని యన పోతారెడ్డి ప్రకటించెను.

ఇట్లనేక సౌకర్యములఁ గల్పించి వర్తకులను మోటుపల్లికి రావించుట కనపోతారెడ్డి యెంతయో ప్రయత్నించెను. ఈతని పిమ్మట రాజ్యమునకు రావలసిన కుమారగిరి బాలుఁ డగుటచే నితని సోదరుఁడగు ననవేమారెడ్డి ప్రజాపాలనము గావించుట తటస్థించెను. క్రీ. శ. 1380 వ సంవత్సరములో నాతఁడు మరణించుటచే బాలుఁడగు కుమారగిరి రాజ్యభారము వహించెను.

అనపోతారెడ్డి గావించిన నిరంతర కృషివలన మోటుపల్లి మిక్కిలి యభివృద్ధిలోనికి వచ్చినట్లే మన మూహింపవచ్చును తిప్పయ్యసెట్టి చేసిన నౌకావర్తక బాహుళ్యమును గమనించినచో సుగంధ ద్రవ్యములు, గుజ్జములు, మున్నగు సరకులు దిగుమతియగుటకు నాంధ్ర మండలమున నేదోయొక పెద్దరేవు పట్టణమూ కాలముననుండి తీరవలయును గదా! దానిని మోటుపల్లియె యని నిరూపించుటకు నసంఖ్యాకములగు నాధారములు గన్పించుచున్నవి. అన పోతారెడ్డి వర్తకులకు సదుపాయముల గల్పించి మోటుపల్లికి రావించి యొక విధముగా నాంధ్రుల నౌకావర్తకము నభివృద్ధిజేసి యుండగా కొమరగిరిరెడ్డి ద్వీపాంతర సద్వస్తు సందోహములు దిగుమతియగుటకు మిక్కిలి యవసరములగు పరిస్థితులఁ గల్పించి మఱియొక విధముగా నౌకాజీవమునకు దోహదము గావించెను. స్వయముగా విలాసజీవనుఁడు. ప్రతిసంవత్సరమాతఁడు నిర్వర్తించు వసంతోత్సవములకు ద్వీపాంతరములనుండి యపురూపములగు సుగంధద్రవ్యములు గావలసియుండెను. ఈ భారమంతయు నాతఁడు తిప్పయసెట్టిపైని వైచె

ను. ఎంతసరకు తెప్పించిన నంతసరకును విడుదలచేయుటకు వసంతోత్సవాద్యవసరములును, నంతసరకును కొనుగోలుకాతా వ్రాయుటకొక మహారాజుగారి ఖజానాయును, దొరకినప్పుడు వ్యవహారమంతయు కోమటిబిడ్డయైన తిప్పయ్యసెట్టి చేతిలో నున్నప్పుడు నిక నడుగవలయునా? ఇష్టము వచ్చినట్లు లాతఁడు సరకుఁ దెప్పించెను. ఇష్టమువచ్చినట్లు ఖర్చుపెట్టెను. ఇష్టము వచ్చినట్లు ద్రవ్యము వెదజల్లెను. దేశమానాఁడు వైభవముతో వెల్లివిరిసెను. ఆంధ్రదేశమానాఁడు స్వర్ణమణిమయ మండితమై, సుగంధద్రవ్యసురభిళమై, దేవతల రాజ్యమును గూడ ధిక్కరించెనేమోగదా! ఈవిధముగా కొమరగిరి రెడ్డిమాంధ్రుల నావికవాణిజ్యమును పెంపొందించెను. దీని కాతని తారుణ్యమే కారణము. ఆతని రాజ్యము సరిగా జరగిన నాంధ్రుల వర్తక మింకను నెంతగా నభివృద్ధి నందెడిదోకాని, యాతనికి బాంధవుల వలన యలజడులే విశేషమయ్యెను. ఆవల పెదకోమటి వేమారెడ్డి యప్పుడే పరాక్రమవంతుఁడై యాతఁడు రాజ్యము సేయుటకుఁ జూఁపోపకుండెను. దీనిఁబట్టియు స్వయముగ విలాసజీవనుఁడగుటచేతను గుమారగిరి రాజ్యమునకు వచ్చిన కొత్తలో నితరరాజుల విజృంభణమును తన పూర్వులవలె నరి కట్టఁజాలకపోయెను. అందువలన నితరరాజులు తమ సామ్రాజ్యములను విస్తరింపఁజేసికొనుటకు మంచి తరుణము లభించెను. విజయనగర పాలకుఁడగు రెండవ హరిహరరాయలు తన రాజ్యము నుత్తరమున విస్తరింపఁజేసి మోటుపల్లిని స్వాధీనము గావించుకొని కుమారుఁడగు దేవరాజవొడయలును దనకుఁ బ్రతినిధిగా నానగరమును బాలింప నియమించెను. కావున కుమారగిరికాలమునాఁటికి మోటుపల్లి రెడ్డిరాజుల యధీనమునుండి తొలగిపోయెను. ఒకసారి కాటయవేమునిబంపి మోటుపల్లినిఁ వశపఱచుకొనుటకుఁ గొమరగిరి ప్రయత్నించెను గాని విఫలమనోరథుఁడయ్యెను. అనపోతారెడ్డివలెనే దేవరాయవ్రెడయలును, మోటుపల్లిలో నొక ధర్మశాసనము వర్తకశుల్క పరిమాణముల నిర్ణయించుటకై ప్రకటించెను. కొత్తగా మోటుపల్లి నాక్రమించుకొనినవాఁడగుటచే నచటివర్తకులకుఁ దన వలన నుపద్రవములు దోఁపకుండుటకై యాతఁడు మొట్టమొదట నీశాసనమునఁ బ్రకటించి వారి కభయహస్తము నిచ్చెను. అనపోతారెడ్డి దిగుమతి సరకులపైని విధించిన సుంకములను దేవరాయలు మార్చెను. బంగారముపై ననపోతారెడ్డి మానియుండ నీతఁడు దానికై దవపాలాయము నిర్ణయించెను పగడాల కనపోతారెడ్డి మానినసుంకము నీతఁడు తిరుగ విధిం

చెను. ఏబది పగడాలకట్టకయిదు రూకలును నరరూకము సుంకము చెల్లింపవలసి యుండెను. ఎగుమతి సరకులపై గొన్ని నూత్నశుల్కముల బేరొక్కనెను. రత్నకంబళములను వెలచేసి మొత్తపువెల నెనిమిది భాగములు గావించి నూటికొకరూక తఱుగుపెట్టి మిగిలినవెలమీద పదింటికొకరూక సుంకము విధించెను. పొన్నూరువెల్ల పచ్చడాలకు రెండేసికాసులు సుంకము విధించెను. సన్నచీరలకు స్వరూపమునకు నాలుగు కాసులును, పట్టునూలుచీరకొక్క కాసును విధించెను. వసూలైన మొత్తములో మూడవపాలు దేవరాయవ్రేయలు బడయుచుండు వాడు. ఇట్లు మోటుపల్లి నభిపృద్ధిలోనికిఁ దెచ్చుట కాంధ్రరాజు లందఱు బ్రియత్నించిరి. వారి ప్రయత్నముల నీశాసనములు వేయి ముఖముల నుద్ఘోషించుచున్నవి. వారిపిమ్మట యాంధ్రుల నౌకావర్తక మాంగ్లేయుల హస్తగత మైనవ్వటినుండి సంపూర్ణముగా నది నాశనమే యైనది. ఇంతటి పూర్వవైభవముగల యాంధ్రుల నౌకావ్యాపారము నేటి కీవిధముగాఁ బరిణమించుటఁ దలఁచికొని యే యాంధ్రుఁడు కన్నీరు నింపకుండును.

"పశ్చిమదేశ సముద్రాధిదేవత ప్రాలక్సముద్రాధి దేవతను నిర్మూలించిన విధముకంటె
హృదయ విదారణమగు విషయ మింకొకటి లేదు"

"'డిగ్బీ' మనకీడారి ద్రవ్యమేల"

రెడ్డిరాజుల కాలమున నాంధ్రుల నౌకావ్యాపారమునకు దిప్పయసెట్టి నాధారదండమై నిల్చినవాఁడు. ఆతని కాలమునుగూర్చి బహు తీవ్రమగు వివాదములున్నవి గాని యీవ్యాస మిప్పటికే దీర్ఘ మగుటచే నా యంశముల నిచటఁ జర్చింపక విరమించుచున్నాను. రాజునాకు న్నను రాజ చిహ్నములఁ బడసి రారాజులకంటె మిన్నగా జీవించి దేశమునంతటిని సుగంధ ద్రవ్య సురభిళముగను, సంపత్సమేతముగను గావించి, కవులబోషించి, యాశ్రితుల మన్నించి, వసంతోత్సములచే నెల్లజనుల మనస్సులం దనురాగరసమును వెల్లికొల్పి, యన్యదేశములతో గీర్తి బేహారమాడి, చరిత్ర నలంకరించిన యవచి తిప్పయసెట్టివంటి వైశ్యవరులచే తిరిగి యేనాఁ డాంధ్రుల నౌకాజీవనము పునరుద్ధరింపఁబడునో యని యాశించుచు నింతటితో సెలవు గైకొనుచున్నాను.

———

రెడ్డిరాజులనాటి సాంఘిక చరిత్ర.

అష్టావధాని. విద్వాన్ అంబటి సూర్యనారాయణశ్రేష్ఠి. ఎమ్. ఏ., బి. యిడి.

సుమారు క్రీ॥ శ॥ 1320 సం॥ నుండి 1450 సం॥ వఱకు అద్దంకి, కోరుకొండ, కొండవీడు, రాజమండ్రి, కందుకూరు మున్నగు నాంధ్రనగరరాజములు రాజధానులుగా నాంధ్రదేశము బాలించిన రెడ్డిరాజులనాటి సాంఘికార్థికసారస్వతాదిపరిస్థితులు విస్మృతములై చరిత్రకంతగా వేద్యములు గాకున్నవి. కాన నాటియాంధ్రదేశమందలి సాంఘికాద్యనేకపరిస్థితులంగూర్చి నాచేనైనకొలదిఁ దెలుపఁ బూనితిని.

1. సంఘము:—ఆనాటిహైందవసంఘమునం దన్నికులములవారు వారివారి శక్తి సామర్థ్యములఁబట్టియు, తెలివితేటల ననుసరించియు, నధికారముల, గౌరవపదవులఁ బడయుచుండిరి. రెడ్డికులజుఁడైనను, ప్రోలయవేముఁడు తన బాహుపరాక్రమమున బహు భూములాక్రమించి కొండవీటిరెడ్డిరాజ్యమును స్థాపించెను. వయసున నతనికన్న పెద్ద యైనను, అతనియన్న మాచవిభుఁడు తనతమ్మునివలననే రాజ్యము వడయ గలిగెను. ప్రోలయవేమునితమ్ముఁడగుమల్లారెడ్డియు తనశక్తిసామర్థ్యములచేఁ దనయన్నకుఁదోడ్పడి నదేగాక, కందుకూరియందు రాజ్యము నెలకొల్పెను. కుమారగిరి యనంతరము కొండవీటఁ బెదకోమటివేముఁడును, రాజమహేంద్రసీమను కాటయవేముఁడును, అతని యనంతర మల్లాడరెడ్డియు రాజులగుట, వారివారి శక్తి సామర్థ్య వివేకాది గుణగణములఁబట్టి గాని, యన్వయోన్నతిఁబట్టి కాదు. రెడ్లయండే కాక, వైశ్య బ్రాహ్మణులంసమగూడ పెక్కురు వారివారి శక్తిసామర్థ్యముల ననుసరించియే యున్న తాధికారముల నందగల్గిరి. వైశ్యులగు అవచిదేవయ, తిప్పయ, చామయ, తిరుమలయ్య మున్నగువారు కొండవీటిరాజులయొద్ద సచివులై, రాజకార్యధురంధరులై వన్నె కెక్కిరి.[1] 1393వ సం॥లో కోరుకొండరెడ్డిరాజగు ముమ్మిడినాయకుడు మృతినొంద, అతని కుమారుడు బాలుఁడగుటచే నారాజ్యకార్యములను సింహాద్రిసెట్టి, ఓబిసెట్టియు ననువైశ్య శిఖామణులు నిర్వహించిరి. బెండపూడి అన్నయామాత్యుఁడు, శ్రీనాథుడు బంధువులై నను మొదటివాఁడు రాజమంత్రియు, రెండవవాఁడు రాజకవియు నగుట వారివారి వివేకవిజ్ఞతలఁబట్టికాని వేఱుకాదు. ఆకాలమందు వర్తమానకాలమున సంఘసంస్కరు

---

1. Local Records of Mackenzie, Vol. 19, Pp. 107.

లచే హేమముగా 'వరవిక్రియ' మని దూషింపబడు 'అరణము' (అనగా నల్లుని కత్తవారిచ్చు భూమి, సొమ్ములు, మున్నగు బహుమతులు) వాడుకయం దుండెను. కుసూరగిరిరెడ్డి తన చెల్లెలగు మల్లాంబను కాటయవేమున కిచ్చి, యామె కరణముగా నామెభర్తకు రాజమహేంద్రవరరాజ్యము నిచ్చెను. అటులనే అల్లాడరెడ్డి ద్వితీయపుత్రుడగు వీరభద్రారెడ్డికి, కాటయవేముని పుత్రియగు అనితల్లి నిచ్చి వివాహముచేయుటచే రాజమహేంద్రవరమునకు వీభద్రారెడ్డి రాజయ్యెను. ఆకాలమందలి అల్లాడ బాధగూర్చి "వెలయాలు, శిశువు, నల్లుడు, నిలయేలిక, యాచకుండు నేగురు ధరలోఁ గలిమియు లేమియుఁ దలపరు....."అని కాటయవేముని సంబోధించి చెప్పబడిన యొకచాటువు జాటుచున్నది.

ఆకాలమున జారత్వము మిగుల ప్రబలియుండెను. యతియగు ముమ్మిడి శాంతయ్య దప్ప దక్కిన శ్రీనాథుని వివిధగ్రంథభర్తలందు [2]కామినీకాములు గానివారెవ్వరును లేరు. శ్రీనాథుఁడు కస్తూరికాదానాదు లడుగుటయందును, మహాపుణ్యక్షేత్రమగు ద్రాక్షారామ వర్ణనమందును, ద్రాక్షారామభీమేశ్వరస్తుతియందును, భీమేశ్వరపురాణ కృతిభర్తయగు బెండపూడి అన్నయామాత్యుని వర్ణించుటయందును, శృంగారరసమును విచ్చలవిడి గురిపించుటఁ జూడ నక్కాలమున జారత్వము మిగులఁ బ్రబలియుండుటయే కాక, అది యొక ప్రతిష్ఠావహమును, పురుషుల కొక వర్ణనీయమగు గుణవిశేషముగా నెన్నిక కెక్కియుండెనేమో యని తోఁచుచున్నది.

[3]శా॥ కాంచీకంకణతారహారకటకగ్రైవేయభూషావళుల్
లంచంబిత్తురు దూతికాతతికి...బెండపూడన్ననిన్
.....కవయం బ్రార్థించి లోలోపలన్
.....పల్లెలబురిం బ్రాఢేందుబింబాననల్.

ఈపద్యముఁబట్టి, రాజమంత్రియు, బ్రాహ్మణోత్తముఁడును, శివభక్తుఁడును, శ్రీనాథుని బంధుప్రను, భీమేశ్వరపురాణకృతిభర్తయు నగు బెండపూడి యన్నయామాత్యుడు జారుఁడనియు, యతనిఁగవయఁగోరి పల్లెలఁ, బట్టణములఁగల ప్రౌఢస్త్రీలు

---

2 తనకృపాణము.....రాయవేశ్యాభుజంగబిరుద.....సింగనామాత్యవరుఁడు—
శృంగారనైషధము-ప్ర॥ 9 పద్య.
లలనా జనతారుషలక్ష్మనిభా—ద్వితీయాశ్వాసంతపద్యము—హరవిలాసము.

3 భీమేశ్వరపురాణము.

తామై కాంచీకంకణాద్యనేకాభరణములు లంచము లిచ్చుచుండిరనియు, నాలంచములు గొని వారికార్యము నెరవేర్చుచుండిరనియుఁ దెలియుచున్నది. ఈకాలమందువలె ఆకాలమందును,తిరునాళ్లుయాత్రాస్థలములు నిట్టియసభ్యతల కాలవాలములుగానుండినవి. కృష్ణా తీరముననుండు 4శ్రీకాకుళ స్వామితిరుణాళ్ళు,ద్రాక్షారామక్షేత్రము నిట్టివిగావర్ణింపఁబడినవి. ప్రబంధలక్షణములనైనఁ బాటింపక భీమేశ్వరపురాణమున ద్రాక్షారామపురవర్ణనమందు శ్రీనాథుడాక్షేత్రమందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదులెవ్వరు లేనట్లుగా నొక్కసానిజాతివారిని మాత్రమే వర్ణించియుండుటఁ జూడ నక్కాలమున నట్టియాత్రాస్థలములీసానులకు, వారి జారత్వమునకుఁ బట్టుగొమ్మలై యుండియుండవలెనని మనకుఁ దట్టకమానదు. మీదుమిగుల 5"దక్షపురిసాని కూతులఁ దవిలినాడు| విశ్వలోకకుటుంబి భీమేశ్వరుండు" అని జారత్వ మొక మహద్గుణవిశేషముగా ద్రాక్షారామభీమేశ్వరునికే యారోపింపఁబడెను.

కాళికాది శక్తిదేవతల జాతరలు జరుగుచుండుటయు, నాదేవతలకు "గొఱియలు, మేకపోతులును, గొమ్ముపొట్టేళ్ళను" బలులిచ్చుటయు వాడుకగానుండెను. అట్టివాడుక బ్రాహ్మణేతరజాతులయం దెక్కువ విరివిగా నుండుటచే గాబోలు, పల్నాటికమ్మవారి పోరితాన్నహముచే శ్రీనాథుడు రచించిన "పల్నాటి వీరచరిత్రమున" ఈజాతరలు, జాతరలందలి బోనగావళ్ళు, కుంభము, దున్నపోతుల బలులు మున్నగువానిఁగూర్చిన వర్ణనలు జేయఁబడినవి. "తిరుజోణము, పణ్యారము" అను నైవేద్యవిధానములుగూడ అప్పటి దేవతారాధనమందు వాడుకగానుండెను.

శ్రీనాథుడు తన కాలమం దెంతయో ప్రజాసామాన్యమునకు, అందు ముఖ్యముగా పల్నాటిజనులకు ప్రీతికరములుగా నుండిన వినోదవిశేషములఁగూర్చి వర్ణింపఁగోరి కాబోలు తన పల్నాటి వీరచరిత్రమందు కోడిపందెములు మున్నగు ద్యూతములు, జాతరలు, వీరపూజలఁగూర్చి విరివిగా వర్ణించియున్నాడు. అచ్చియుండినచో రెడ్డిరాజుల కాలమందును, కాకతీయులకాలమందువలె ప్రజలు వివిధద్యూతక్రీడాలోలురై యుండిరనవలెను.

ఆకాలమందు బంధువులయం దనురాగము, నన్నదమ్ములంపు సౌభ్రాతృత్వము

---

4. వల్లభాభ్యుదయము.
5 భీమేశ్వరపురాణము,

మిగులఁ గొనియాడదగినది. 6ప్రోలయవేముఁడు తాను సంపాదించిన రాజ్యమును, "తన యనుజతనుజబాంధవమిత్రజనుల" కిచ్చుటయు, నతని రాజ్యసంపాదనమం దతనితమ్ముల తనికి సాయపడుటయు, రాజమహేంద్రవరపు రెడ్డిరాజులందును, 7వేమారెడ్డి, దొడ్డా రెడ్డి, తమసోదరుఁడగు వీరభద్రారెడ్డికి పొరుగానుంటయు నిందుకు ప్రబలనిదర్శనములు. రాజులందే కాదు, 8వర్తకులందు నట్టి సౌభ్రాతృత్వము వెలయుచుండెను. వైశ్యశిఖా మణియగు నవచి తిప్పయ్యసెట్టి తనిమొదటితమ్ముఁడగు తిరుమలసెట్టి రాచకార్యములు నిర్వహించియు, రెండవతమ్ముఁడగు చామిసెట్టి వ్యాపారనిర్వహణమందుఁ దోడ్పడియు తమ సౌభ్రాతృత్వము నెఱపిరి.

2. ప్రజాసామాన్యము:— ఆకాలమందు సామాన్యప్రజలు, ముఖ్యముగా మెట్టభూములుగల రేనాడు, పల్నాడు మున్నగు నాంధ్రమండలములందు ఱగుల నిరా డంబరజీవనులై, యమాయకులునైయుండిరి. అందు బ్రాహ్మణులుగూడ జొన్నన్నము, జొన్నకలి, జొన్నంబలి, జొన్నపిసరు, సజ్జలఅన్నమునే తినుచుండిరి. ఇప్పటి పల్లెలందు వలె ఆనాటిపల్లెలందును విస్తళ్ళభోజనము, కుండలవంటకము, కొంచెమిల్లు, పసులగాటికి పోక్కన మంచముపై పడక, చద్దియన్నము భుజించుట వాడుకయం దుండినవి. కాని పట్టణములందు ధనికులుగా నున్నవారు ముఖ్యముగా సన్నన్నము, అరిసెలు, బూరెలు,

---

6. తనకు నద్దంకి తగు రాజధానిగా బ । క్రమంబున బహుభూము లాక్రమించి
యనుజతనుజబాంధవమిత్రజనులకిచ్చె । నెదురు లెవ్వారు వేమమహీశ్వరుండు.

కం. సర్వధురీణ.....మల్లచమూవర । నిర్వంచక సోద
రత్వ.....హరివంశము—ఎఱ్ఱాప్రెగడ.

7 గీ॥ రాజరఘురాము లల్లాడరమణతనులు.....
వేమభూవల్లభుండును వీరవిభుఁడు
నన్నదమ్ములు హలియును హరియుఁబోలె
—భీమేశ్వరపురాణము

శా॥ ఔరా! యల్లయరెడ్డిదొడ్డవసుధాధ్యక్షుండు.....
.....నిలిపె దిక్కీమాజయస్తంభముల్
—నిశ్శంక కొమ్మనామాత్యుని శివలీలావిలాసము

8 గీ॥ తమ్ములిద్దలు తనయాజ్ఞ తలఁగరించి । యన్నిదీవులఁ దెచ్చి లాభార్థకోటి
యర్థులకు నిచ్చి కీర్తి బేహారుమాడు నవచి త్రిపురాంతకుఁడు.....
—హరవిలాసము

పాయసములు, వడలు మున్నగునవి భుజించుచుండిరి. విన్ననమంత్రివంటి భాగ్యశాలురు శ్రీనాథునివంటి కవీంద్రుల పంక్తిని హేమపాత్రాన్నము భుజించుచుండిరి. బియ్యము, తిలలు, పెసలు, బెల్లపుచెఱుకు, జొన్నలు, సజ్జలు, మినుములు, మున్నగు ధాన్యములు బండింపఁబడుచుండెను. బెల్లము, నూనె, చింతపండు, ఖండశర్కరలు, నెయ్యి మున్నగు నితర భోజ్యవస్తువులు దయారుచేయబడుచుండెను. కదళీఫలములు పట్టణములందు భోజన సమయమున వాడుచుండిరి. తాంబూల మొక గౌరవసూచకముగా నివ్వబడుచుండెను. రాజులు బ్రాహ్మణభక్తులై, హైందవమతోద్ధరణకుఁ గంకణపాణులగుటచే బ్రాహ్మణులగ్రహారములఁ బడసి, మాణిక్యాంగుళీయకాద్యనేకాలంకారములతోడ అగ్రహారములందు విరాజిల్లుచుండిరి. వైశ్యులుగూడ రాజాదరణచే వాణిజ్యము వృద్ధిగాంచ ధనాధికులై, పెక్కు దానములు గావించుచు, కవిపోషకులై, రాజసచివులై కీర్తికెక్కియుండిరి. "అగ్రహారములు విద్యాతపోవృద్ధవిప్రుల కిచ్చె" అని శంభుదాసుఁడు పోలయవేమునిఁ గూర్చి పల్కినవాక్యముఁబట్టియు 9"ధరియింపనేర్చిరి దర్భపెట్టెడువేళ్ళ లీల మాణిక్యాంగుళీయకములు.....బ్రాహ్మణోత్తము లగ్రహారములయందు వేమభూపాలుఁడనుజన్మ వీరభద్రు ధాత్రినేలింప" అని రాజమహేంద్రవరపు రెడ్డిరాజులఁగూర్చి శ్రీనాథుఁడుపల్కిన పద్యముఁబట్టియు, నాటిరాజులకున్న బ్రాహ్మణాదరణ తేటతెల్లమగుచున్నది.

"కోమటారచెరువులు గుళ్ళు ప్రతిష్ఠించి.....నిధులు నల్లిండ్లును నిలిపె దోటలు సత్ర | ములు చలివిందరల్ వెలయఁబెట్టె" అని శంభుదాసుఁడు పోలయవేమనఁగూర్చి చెప్పిన మఱియొక పద్యపాదమువలన రెడ్డిరాజు లెంత చల్లగా రాజ్యము చేసిరో ప్రజల కెంత హాయి, నెమ్మది నొదవించిరో విశదమగును. అట్టి నెమ్మదిగలవారగుటచేతనే ప్రజలు తండోపతండములుగా శ్రీశైలాదిదుర్గమక్షేత్రములకు యాత్రలు విరివిగా జేయుచుండిరి. అట్టియాత్రికుల సౌకర్యార్థము, శ్రీశైలమునుండి పాతాళగంగవఱకును, అహోబిల నృసింహక్షేత్రమునుండి దిగువవరకును సోపానముల బోలయవేముడు గట్టించెను. అట్లు యాత్రికులు నిరాఘాటముగా, నెమ్మదిగా యాత్రలకేగుచుండుటచేతనే శ్రీశైలమందలి జంగమమఠాధికారులు లక్షాధికారులై శ్రీనాథునివంటి కవీశ్వరులఁ బోషింపగల్గిరి. అంతవిరివిగా బ్రజలు శ్రీశైలాదిదుర్గమక్షేత్రయాత్రలు సాగించుచుండుటఁజూడ నాకాలమందు మార్గములందు దారిదోపిళ్ళు, కూరారణ్య

---

9 కాశీఖండము.

మృగబాధలు, పరరాజుల దాడిమున్నగునవేవియు లేకుండెనని తెలియనగును. అట్టి సుకరములు, సుగమములు, నిరపాయములు నగు మార్గములుంటచేతనే శ్రీనాథాదులు కొండవీటినుంచి యోరుగంటికి, అక్కడనుండి విజయనగరమునకు, నందుండి రాజమండ్రి మున్నగు స్థలములకు రాజాదరణార్థము, కవిత్వప్రదర్శనార్థము విచ్చలవిడి ప్రయాణములు సాగించగల్గుచుండిరి. అట్టి నిరపాయమార్గసహాయమువలననే అవచి దేవయ్య, తిప్పయ్యవంటి వర్తకులు పంజారతోడను, సింహళముతోడను వ్యాపారము జేయగల్గిరి.

ప్రజ లిట్టి నెమ్మదినేకాక, సకలసంపత్సమృద్ధిచే విరాజిల్లుచుండిరనుట కెన్నియేని నిదర్శనములు గలవు. దూరదేశములనుండి చందనాగరుకర్పూరహిమాంబుకుంకుమ రజఃకస్తూరికాది సుగంధద్రవ్యములును, చీనిచీనాంబరశ్రేణులు, నానిముత్యాలు మున్నగు భోగ్యవస్తువులు విరివిగా దెప్పించి యవచి తిప్పయ్యవంటి వర్తకులు వ్యాపారము సాగించుచుండుట యొక కుమారగిరిరాజుకొఱకుగానే యైయుండదు. పల్లెలవారు, హీనకులజులు కాకున్నను, మధ్యతరగతి పట్టణవాసులైనను బెక్కు రట్టి ద్రవ్యములు వస్తువులు విరివిగాఁ గొని నిత్య ముపయోగించుట వాడుకయందు లేకున్నచో నట్టివర్తక మంత విరివిగాఁ జరిగియుండదు. కనుక నాకాలమందు పట్టణవాసులు మిగుల భోగలాలసులై యుండిరనుటయం దావంతయు సందియములేదు. ఇంతియేకాదు. ఆకాలమున 10"ద్రాక్షారామపురీవిహారవరగంధర్వాప్సరోభామినీ | వక్షోజద్వయకుంభికుంభములపై వాసించునది" కస్తూరి; బ్రాహ్మణోత్తములందు కల్పింపనేర్చిరి.....కస్తూరికాపుండ్రికముల నొసల; "అక్షయ్యంబగు కస్తూరికాభిక్షాదానము"లే శ్రీనాథునివంటి కవీంద్రి లాశించుచుండిరి. ఛాందసులగు అగ్రహారపుబ్రాహ్మణులే "జన్నిదముల మోదిలఁ దారహారములు ముత్యాలసరులు" సవరించి, "శిఖల, నెన్నడుములఁ గమ్మని కొత్త చెంగల్వవిరులు చెరువంగనేర్చిన" యాకాలమున, శృంగారనిధులగు స్త్రీ లెట్టి భోగలాలసులై యుండిరో! నగరము లట్టి వర్తకస్థానములచేతను, అనేక నగరోపకంఠ ప్రతిష్ఠాపిత వివిధారామములచేతను, సకలసంపద్వైభవోపేతములై విరాజిల్లుచుండుటఁ గాబోలు అందుండి శ్రీనాథుడు పల్నాటియందలి పల్లెల కేగినపుడు "అంగడి యూరలేదు, వరియున్నములేదు, శుచిత్వమేమిలే దంగనలింపుగారు ప్రియమైన వనంబులు లేవు... దాత లెన్నంగను సున్న....."అని వాపోయినాడు. 11"ఆతత భక్తిసంపద నహర్ని

---

10 తెలుగురాయని శ్రీనాథుఁడు కస్తూరి వేడిన పద్యము.

11 హరవిలాసము.

శముల్ ఘృత ఖండశర్కరా | పాతముతోన పూపములు పాయసముల్ గదళీఫలం బులుఁ స్నేహముగాగ నన్నమును" శ్రీనాథునివంటి శంకరభక్తికోటికి బెట్టెము దాత లుండు కొండవీటినగరమునుండి పోయినవాఁకి పల్నాటిపల్లెలందు దాతలు సున్నగాఁ మఁజేమగుదురు? పట్టణము లట్టి భోగభాగ్యములకు, శృంగారములకు, వైభవములకుఁ బెన్నిధానములై యుండఁ బల్లెలు పాప మిప్పటి పల్లెలఁబోలె మిగుల హీనదశయుం దుండెను. బ్రాహ్మణపురోహితునికే పల్లెలందు దోసెడు కొంపెలో బసులలొక్కిడి మంచము, పాసిన వంటకంబు, మాసిన గుడ్డలు, వంటకుండలు, రాసెడు కట్టెలే గతియై యుండ నిక యితరపల్లెల ప్రజయొక్క శుచిత్వముఁగూర్చికాని, జీవనదశఁగూర్చికాని చెప్పబనియేమున్నది. [12]"చిన్న చిన్న రాళ్ళు చిల్లరదేవుళ్ళు, నాగులేటినీళ్ళు నాపరాళ్లు, సజ్జొన్నకూళ్ళు సర్పంబులును దేళ్ళు, పల్లెనాటిసీమ పల్లెటూళ్ళు"అను శ్రీనాథునిపద్యము వలన నానాటి పల్లెల హీనదశయు, పల్లెటూరివారి దీనదశయు విశదముగాఁ దెలియు చున్నది.

అట్లున్న సీపల్లెటూరివారు మిగుల నమాయకులై, నిరాడంబరజీవనులై యుండిరి. అందువలననే శ్రీనాథునివంటి రసికుడు [13]"రసికుడు పోషడు పల్నా| డెసగంగా రంభయైన నేకులు వడకున్ | వసుధేశుడైన దున్నును |కుసుమాస్త్రుండైన జొన్నకూడే కుడుచున్", నని యున్నాడు. ఏకులువడకు పల్లెటూరి స్త్రీలు రంభలైనను, 'దాక్షారామపురవిహార వరగంధర్వాప్సరోభామినీ వక్షోజంబుల, కస్తూరికావాసనల యూహింపానుభవము గల శ్రీనాథునివంటి రసికుని కింపుగాని యంగనలగుటం దబ్బిమేమి? పరమచాందసులగు "నగ్నిహోరపు బ్రాహ్మణులుగూడ ముత్యాలహారములు వేసి, చెంగల్వ విరులుఁ జుట్టి, కస్తూరిపుండ్రములఁబెట్టి, యహర్నిశము నెయ్యి, చక్కెర, పాయసము, కదళీఫలా దుల మెక్కుట నిత్యముగాంచు శ్రీనాథునికి, దున్నుటయే వృత్తిగాగల్గి, జొన్నకూడే యాహారముగాగల పల్లెటూరి ప్రజలు వసుధేశులైననేమి, కుసుమాస్త్రులైననేమి, రసికులుగా గన్పట్టుదురా?"

అట్లయినను కవులు ఖండకావ్యములు, శతకముల రచించుట కవుడపుడే ప్రారం భించుటచేఁ బ్రజాసామాన్యమందు విద్యాభిరుచి కలిగినట్లు దోఁచుచున్నది. కవియు,

---

12 శ్రీనాథుఁడు పల్నాటికిఁ బోయినపుడు చెప్పిన చాటువు.

13 *Ibid*

బహుషట్తర్క-వేత్తయును, భాషావిశారదుడును, [14]వాగ్వాదనిపుణుడును, లౌకిక విజ్ఞానసంపన్నుడును పురాణాగమజ్ఞాననిధియు నగు శ్రీనాథుఁడు కోమటివేము నాస్థాన మున విద్యాధికారియై పండితులకవుల పరీక్షఁ జేయుచుండెను.

ఆకాలమందు పన్ను లెగగొట్టునట్టి నేరస్థులకు మన కీనాఁడు తెలియని కొన్ని విధములగు దండనలు వాడుకయం దుండినవి. [15]"నగరవీథుల నెండకెదురుగా నూరే గించుట, నల్లనిగుండు భుజమున మోయించుట, కాళ్ళకు సంకెళ్ళువేయుట, ముంజేత వెదురుగొడియ ననుచుట" మున్నగునట్టివి. ఈదండనలు శ్రీనాథునికి బొడ్డుపల్లెను గుత్తకు దీసుకొని ఫలము కృష్ణానది వఱదలవలనఁ బోయి పన్ను చెల్లించలేనపుడు గలిగినవి.

3. మతము:— రెడ్డిరాజులు మొదటినుండియు ముఖ్యముగా శైవులు. అందులోఁ గొందఱు కొంతకాలమునకు వైష్ణవు లైరి. శైవులైనను రెడ్డిరాజులు వైష్ణవద్వేషము లేనివారు. విష్ణ్వాలయాదరణగూడ గలవారు. పోలయవేముఁడు [16]శ్రీశైలదేవాలయ మందువలె అహోబిలనృసింహక్షేత్రమునందు యాత్రికుల సౌకర్యార్థము సోపానములఁ గట్టించెను. [17]1410 వ సంవత్సరములో కాటయవేముని భార్య మల్లాంబిక రాజమహేంద్ర వరమున మార్కండేయశివాలయమునుఁ గట్టింపగా, నామెభర్త 1405 లోనే సర్వవరము భావనారాయణస్వామి దేవాలయమందు వసంతరాయమండపముఁ గట్టించెను. పెద కోమటిభూపాలుఁడు శైవుఁడగు శ్రీనాథునిఁ బోషించెను. పార్వతీపరిణయాది శైవ గ్రంథముల రచింపించెను. వీరు శైవు లైనను వైష్ణవమతసహానాదరణలఁ గల్గియుండి రనుట నిర్వివాదాంశము.

[18]కోరుకొండరెడ్లు మొదటిశైవు లైనను, ముమ్మడినాయకునికాలమందు వైష్ణవు లైరి. ఆతనికాలమునందే లక్ష్మీదాసి యను నొకవేశ్యచే కోరుకొండపురమున పరాశర

---

14 విద్యాధికారీ శ్రీనాథో వీరశ్రీవేమభూపతేఃకవిరాజుకంఠంబు..... నెదురెండ.....

—ఫిరంగిపురశాసనము & పొన్నపల్లిశాసనము.

15 సీ॥ నగరివాకిట నుండు నల్లగుండు.....

—మెకన్జీదొరవారి స్థానికచరిత్రము.

16 కం॥ శ్రీపర్వతసోపాన । స్థాపకుఁడు..... —హరవిలాసము.

శ్రీశైలే.....సోపానవీథీం శుభాం.....— మల్లాంబికయొక్క తొత్తరమూడిశాసనము.

17 *Ibid* & *L. R.*, Vol. 2, p. 237.

18 ఆంధ్రులచరిత్ర—Part III.

నృసింహమూర్తియాలయము గట్టఁబడెను. ఎటులైననేమి, రెడ్డిరాజులు హైందవమతోద్ధారకులు. కాకతీయుల రాజ్యము విచ్ఛిన్నమైనపుడు హైందవమతసంరక్షణార్థము ప్రోలయవేముడు నూతనముగా రెడ్డిరాజ్యమును స్థాపించినవాడు గాన "అగ్రహారములు విద్యాతపోవృద్ధవిప్రుల కిచ్చి యజ్ఞకర్తలు"గఁ జేసెను. రాజాదరణ గల్గిన యాకాలమందు విప్రుల కేమికొఱత? యజ్ఞములకు లోభమేమి? ఇదంతయు రెడ్డిరాజులయొక్క హైందవమతాసక్తికి, బ్రాహ్మణభక్తికి నిదర్శనము. యజ్ఞము లొనర్చుటయం దాసక్తి మంత్రులకు గూడ నుండినట్లు తెలియుచున్నది.[19] కందుకూరి కోమటిరెడ్డికి మంత్రియైన కొమ్మనామాత్యుడు గొప్ప వేదవేదాంగవిదుఁడై, యజ్ఞములు గావించి సోమయాజి యయ్యెను. 1430 సంవత్సరమునందు యజ్ఞేశ్వరస్వామినిఁ బ్రతిష్ఠించెను.

హరవిలాసము, శివలీలావిలాసము, కాశీఖండము, భీమఖండము, శివరాత్రిమహాత్మ్యము మున్నగు శైవగ్రంథరచన యాకాలమందే చేయబడి యప్పటి యాంధ్రదేశమందలి శైవమతప్రాబల్యమునఁ జాటుచున్నది. అయినను శంభుదాసుఁడు గూడ రామాయణము, హరివంశము, అహోబిలక్షేత్రమహాత్మ్యము మున్నగు వైష్ణవమతప్రాధాన్యత గలగ్రంథములు గూడ రచించెను. అట్టి హరివంశమునకు శైవమతానుయాయియైనను ప్రోలయవేముఁడు భర్తయాయెను; అహోబిల క్షేత్రమహాత్మ్యమును విని కాబోలు నతడాక్షేత్రమందు సోపానములుగట్టించి, వైష్ణవభక్తులకు, వైష్ణవక్షేత్రయాత్రికులకుగూడ తనరాజ్యమున స్థానాదరణలున్నవని చాటెను. అయినను శ్రీశైలమందలి జంగమమతాధికారులు లక్షాధికారులుగాను, కవిజనపోషకులుగా నుంటఁ జూడ రాజాదరణయే కాక, అధిక జనాదరణగూడ గల్గి శైవమతమెక్కుడు ప్రబలదశయందుండినట్లు రూఢిగాఁ దెలియుచున్నది. కాని యప్పటి మఠాధికారులు కేవలము మతముపేరిట తమ తమ హక్కులకు, సుదరపోషణకుగాఁ బెనగులాడువారుగాక తమధనఘనతలను, శిష్యులను, తెలివితేటలను, హైందవమతోద్ధరణార్థము, విద్యాపోషణార్థము, నూతనహిందూరాజ్యనిర్మాణార్థము వినియోగించిరి. శ్రీశైలమఠాధికారులు శ్రీనాథకవినిపోషించుటయు, నతనిచే శైవమతవ్యాప్తికి శివరాత్రిమహాత్మ్యమును వ్రాయించుటయు, శంకరపీఠాధిపతియగు మాధవవిద్యారణ్యులవారు విజయనగరసంస్థానాభివృద్ధులకుఁ గారకుఁడగుట నిందుకు తార్కాణము. ఇట్టి మఠములకేమి, ఎన్నియో శైవవైష్ణవాలయముల కేమి, తదాలయార్చకుల కేమి, రెడ్డిరాజులు పెక్కుదానము లొనర్చిరి. వారేకాక వారిభృత్యులు, భార్యలు, బిడ్డలు తమ

19 *Ibid*

తమ యజమానుల యొక్కయు, భ్రాతల యొక్కయు, తండ్రుల యొక్క పుణ్యము నకుగాను వివిధదేవాలయములకుఁ బెక్కు దానము లొనర్చిరి. 20పోలయవేముడు తనతమ్ముడగు మల్లారెడ్డికి పుణ్యముగా నమరావతీనగరమందలి యమరేశ్వరాలయ శిఖరమునఁ బసిఁడికలశము స్థాపించెను. 21కాటమరెడ్డి వేమారెడ్డి 1391లో భీమవరపు మండే నారాయణస్వామి యాలయమునకు, దదాలయార్చకునికిఁ బెక్కు దానములు గావించెను. 22ఈ వేమారెడ్డి భృత్యుడగు కడియం మాచినేనిగారు వేమారెడ్డి కుమారుడగు కుమారరెడ్డి కటకీయసుకృత మానట్లుగా ద్రాక్షారామ భీమేశ్వరుని కాస్థానశిలా మండపముఁ గట్టించి తన దైవభక్తియు, స్వామిభక్తిఁగూడఁ బ్రకటించెను. కాటయవేముని భార్య మల్లాంబిక పతిహితముగా రాజమహేంద్రవరమున మార్కండేయేశ్వరాలయముఁ గట్టించెను. ఆయాలయమునకు సంబంధించినవాడై యుంటచేఁగాబోలు నృసింహశాస్త్రియనువాని కామె మల్లవరమను గ్రామమును దానమిచ్చెను. 23ఈ మార్కండేయశివాలయములోనే 1423వ సంవత్సరమందు వీరభద్రారెడ్డి భార్య అతని తల్లి, మార్కండేయశివసన్నిధిని దేవబ్రాహ్మణ క్షేత్రములమీది పన్ను తీసివేసెను.

ఈరీతి రాజులు, రాజసంబంధులేకాక, ధనాధికులుగానుండిన వైశ్యులుగూడ పెక్కుదానములు గావించి వారి మతాశక్తియు, దైవభక్తియుఁ బ్రకటించిరి. 24[1382]వ సంవత్సరమునఁ బోలిశెట్టియను వైశ్యుడు తనతండ్రి పుణ్యమునకుగాను రాజమండ్రి నగరేశ్వరస్వామి గుడికి స్తంభదానముగావించెను. 25[1393] లో కోరుకొండయందు ముమ్మడినాయక పుత్రుని రాజ్యకార్యనిర్వాహకులుగానుండిన సింహాద్రిశెట్టి, ఓబిలిశెట్టి అను వైశ్యద్వితయము కోరుకొండయందలి శ్రీరంగరామాలయమందలి విమానమండపమును, గోపురములను గట్టించిరి. 26[1404]వ సంవత్సరమున పెనుగొండవాసియగు వీరగిరిశెట్టియను వైశ్యుడు కొండవీటినగరేశ్వరాలయమునకు స్తంభదానము గావించెను.

---

20 ఆంధ్రులచరిత్ర—Part III.

21 *L. R.*, Vol. II, p. 235.

22 *Ibid*, p. 124 and 222.

23 సురవిప్రక్షేత్రకరం మార్కండేయేశ సన్నిధే.....

—అనితల్లియొక్క కలువచేఱుశాసనము.

24 *L. R.*, Vol. 2, p. 211.

25 *L. R.*, Vol. 19. p. 107.

26 *L. R.*, Vol. 23, p. 283. —Kondaviti Inscriptions

[27]1431వ సంవత్సరమున గంగమల్లిశెట్టియను కోమటి దాక్షారామ రుద్రేశ్వరునికి శిలా నిర్మితమైన గుడికట్టించెను. [28]ఈ దేవాలయములం దప్పుడు నిత్యనై వేద్యదీపారాధనలును, తిరుబోణములును, పణ్యారములును వాడుకయందుండెడివి. ఈమామూలుపూజలకైనగర కట్టడియనునది యుండెడిది. దానిననుసరించి కొంత బియ్యము, మూడుమాని కెల పెసలు, రెండుశేర్లన్నర చింతపండు, నెయ్యితవ్వెడు, బెల్లముపీశెడు, మినుములుఅడ్డెడు, నూనెమూడు మాని కెలుగా భీమవరపు మండే నారాయణస్వామి యాలయమున కేర్పాటుగానుండెను. ఇట్టి నగరికట్టడినే 1391లో నితరదానములతోఁబాటు కాటయవేమారెడ్డి యా దేవాలయమున దానమిచ్చెను. సాధారణముగా దానములఁ గ్రహించుటయే యలవాటుగల బ్రాహ్మణులుగూడ తమకు రాజులవలన గల్గిన వృత్తి గృహారామక్షేత్రాదులెల్ల తిరిగి దైవార్పితముగ దానము జేయగల్గిన యక్కాలమందలి దైవభక్తి, త్యాగశక్తి, మతాసక్తి నెంత కొనియాడినఁ దనివిదీరను? [29]1435వ సంవత్సరమున లింగమభట్టు అను బ్రాహ్మణుడు, తనకు 'అల్లాడరెడ్డి వేమారెడ్డి (వీరభద్రారెడ్డి అన్న) వలనగలిగిన వృత్తి గృహారామక్షేత్రములు దాక్షారామ భీమేశ్వరార్పితముగ నిచ్చివేసెను. అదే వత్సరమునసే అదేస్వామికి గౌతమజ్యోషి యను మఱియొక బ్రాహ్మణుడుగూడ అల్లాడ రెడ్డి వేమారెడ్డివలనఁ దనకు గల్గినదెల్లయు దానము గావించెను.

4. రాజులు, రాణులు:— పైన నుడివినరీతి రెడ్డిరాజులు మొత్తముపైన శైవ మతానుయాయులైనను, తదితరమతములయెడ సహనభావముఁ గలిగియుండిరి. శైవకవులైన శ్రీనాథాదులనే కాక హరిహరోపాసకు లగు నెఱ్ఱాప్రెగ్గడ మున్నగువారిఁ గూడఁ జేరదీసిరి. శ్రీశైలాది శివాలయములకు, నహోబిలమాది విష్ణుక్షేత్రములకుఁ బెక్కు దానములు గావించిరి. కవులఁ బోషించుటయేకాక, తాముఁ గూడ కవులై యెన్నియో గ్రంథముల రచించిరి. కుమారగిరిభూపాలుడు వసంతరాజీయమును రచించెను. అతని బావమరది కాటయవేముడు, కాళిదాసు నాటకములకు వ్యాఖ్యానము రచించెను. పెదకోమటివేముడు 'శృంగారదీపిక' యను 'అమరుక' వ్యాఖ్య రచించెను. తాము కవులై, కవిజనపోషకులై, వారి సచివులకు, సంబంధులకు, మతాధికారులకు, వర్తకులకుఁ గూడ మార్గదర్శకు లయిరి. అవచి తిప్పయ్య, మామిడి సింగన, బెండపూడి

---

27 *L.R.*, Vol. 2, p. 175.
28 *Ibid*, p. 235 & 241.
29 *L. R.*, Vol. 2, p. 124—125.

అన్నయామాత్యాదులు ముమ్మిడి శాంతయ్య, కాటయవేమ, అల్లాడ వేములు, దొడ్డా రెడ్డి మున్నగు రాజబంధువులును, కవిపోషకులుగా నెన్నదగినవారు. అందు మామిడి సింగన, కాటయవేముడు గ్రంథముల గూడ రచించిరి.

ఇంతియేకాక యప్పటిరాజులు ప్రజాహితకార్యపరాయణులు. పోలయవేముడు చెఱువులు, గుళ్ళు ప్రతిష్ఠించెను. తోటలు, సత్రములు గట్టించెను. చలివిందరలు బెట్టించెను. నగరోపకంఠములు నారామములు వేయించెను. [30]రాచవేముఁడు జగన్నొబ్బగండ కాలువఁ ద్రవ్వించెను. [31]కందుకూరిరెడ్డియందు శ్రీగిరిరెడ్డి గొప్ప చెఱువులఁ ద్రవ్వించెను. ఇతని మంత్రియగు కొమ్మన సోమయాజియు, నతని పుత్రులును, కందుకూరు, కొవ్వూరు చుండిగ్రామముల సమీపమున సస్యాభివృద్ధికి వలయు చెఱువులు, బావులఁ ద్రవ్వించిరి. శ్రీగిరిరెడ్డి పుణ్యమునకుగా నతని పెద్దతమ్ముఁడు రాచవేమన యనువాఁడు కందుకూరిలోని జనార్దనస్వామిపేర నొక చెఱువును బెద్దపూడి గ్రామమున 1398 వ సంవత్సరమునఁ ద్రవ్వించెను.

రాణులందుఁ గూడ కొందఱు ప్రజాహితకార్యము లెన్నియో నొనర్చిరి. [32]పెద కోమటివేమునిభార్య సూరాంబ సంతానసాగర మనుచెఱువును ద్రవ్వించెను. [33]వీరభద్రా రెడ్డిభార్య యగు ననితల్లి పరహితాచార్యుఁడను పరహితపరాయణుఁడగు వైద్యవరేణ్యు నకు భూదానము గావించి వైద్యవృత్తినిఁ బోషించెను.

మాచల్దేవియవతారమే ద్రాక్షారామమందలి భువనమోహిని చిన్నపోతిరాజులిట్టి వారగుటచేతనే కాబోలు, జారత్వమొక ప్రతిష్ఠావహగుణముగా నానాఁడుఁ బరిగణింపఁ బడెను. [34]భీమేశ్వరుఁడే సంతతము దేవవేశ్యాభుజంగుఁడై యుండినకాలమందు రాయ వేశ్యాభుజంగులైన కాకున్న రాజులప్రతిష్ఠ లోపమురాదా?

---

30 ..... రాచవేమక్ష్మావరుండు । తల్లి సూరాంబచే
సముత్పన్నమగుచు । బరగుసంతానవార్ధికి వరువ
గాగ । నొలయు గిరివాహినుల జగన్నొబ్బ గండ ।
కాలువఘటించె అమీనాబాదు శాసనము—శ్రీనాథ విరచితము.

31 ఆంధ్రులచరిత్ర—Part III.

32 ఫిరంగిపురశాసనము.

33 కలువచేటుశాసనము.

34 కాలకూటోపసంహారకారి ..... దేవవేశ్యాభుజంగుఁడతఁడు ..... భీమఖండము.

5. కవులు:— కనకాభిషేకములు, కస్తూరికాదానములు, హేమపాత్రాన్న ములు, రత్నాంబరములు, లభించుచుండ నక్కాలమునఁ గవులకేమి కొదువ? అట్టి కాలమునన్న కవులుగదా ధన్యాత్ములు: వారికిగల గౌరవప్రతిష్ఠ లక్కాలమం దెవరి కిని జరిగియుండవు. అట్టి మహాయుగముగాబట్టియే యపుడు వాఙ్మయ మభివృద్ధిఁ జెంది నది. ఆకాలమందలి కవులుగూడ మునుపటికవులబోలె ఛాందసము లేక, లౌకిక విజ్ఞాన సంపన్నతఁగలిగి, కేవలము కవితాగోష్ఠియందే తగుల్కొనక ప్రభుత్వ కార్యనిర్వాహ కులుగాగూడ నుండిరి. అందువలననే, నన్నయభట్టుకు పిదపఁ జాపుభయముచే మున్నూ రేండ్లుగా నేకవిచేగాని స్పృశింపఁబడని అరణ్యపర్వశేషము శంభుదాసునిచే నీకాలమునఁ బూరింపఁబడెను. మామమిగుల నీతడు పోలయవెమని తమ్ముడగు మల్లారెడ్డికి మంత్రి యైయుండెను. ఇక శ్రీనాథుడో చెప్పఁబనిలేదు. ఆతడరయని ఆంధ్రదేశము, నాశ్రయిం పని యాంధ్రకవితాపోషకుఁడు, రచింపని వాఙ్మయశాఖ లేనేలేదు. విద్వదౌషధమగు నైషధము నాంధ్రుల కమృతపాయము గావించెను. అయఃపిండమగు కాశీఖండము నాంధ్రసరస్వతికి రసగుళికగాఁ జేసెను. వీరగేయముల రచించి ఆంధ్రుల కుడుకెక్కిం చెను. క్షేత్రమహాత్మ్యములఁదెల్పి ప్రజలమనసులఁ జూరగొనెను. శృంగారకావ్యములల్లి భోగలాలసులకుఁ గిలిగింతఁబెట్టెను. విద్యాధికారియై ప్రభుత్వాధికారప్రజ్ఞ ప్రకటించెను. కొడకండ్లమభట్టు నుద్భట వివాదపాత్రిఁ నోడించి ముత్యాలశాలయందు పాత్రదేవరా యనిచేఁ గనకాభిషేకముఁ జేయించుకొన్న కవిసార్వభౌముఁడై "సుకవితాయద్యస్తి రాజ్యేన"కిమ్మనుసదిలక్ష్యముగాఁ గల్గెను. కుళ్ళాయిపెట్టి, కోకజుట్టి మహాకూర్చాసముఁ దొడ్డిరాజదర్శనము గల్గునట్లు సందర్భోచితరీతివేషములువేసి, వలయువారికడ నాదరణ వడయగల్గిన లౌకికవిజ్ఞానసంపన్నుఁడైన శ్రీనాథుని కెన యెవ్వరు? [35]బహుభాషాకోవిదు లందు శ్రీనాథుఁడు మిన్న. విద్యాధికారియై విద్యాపరీక్షణవేళలందు బహుదేశజనులతో భాషింపనేర్చిన బహు భాషావిశారదుడు. [36]సంస్కృత ప్రాకృతశౌరసేనా ముఖ్య భాషా పరిజ్ఞానపాటవంబు గలవాఁడు. ఈతఁడే గాదు, నీతనిచే వాదమున నోడింపఁబడిన డిండిముఁడుగూడ అష్టభాషావిశారదుఁడనిచెప్పఁబడినాడు. ఈయుగమందలి మఱియొక కవియగు నాచనసోముఁడు గూడ అష్టభాషలయందుఁ గవిత్వముఁ జెప్ప గల్గినవాడు.

---

35 భీమఖండము.

36 నాచికేతూపాఖ్యానము—దగ్గుపల్లి దుగ్గన

ఇట్టికవులలేకాక, కవితాగోష్ఠియందు కౌతుకముఁ గల [37]బెండపూడి అన్నయామాత్యాదులు గూడ బహుభాషాపజ్ఞఁ గలవారుగా నుండిరి.

ఎట్టులైననేమి, ఆంధ్రకవితకు, నాంధ్రవాఙ్మయమున కీయుగము సువర్ణయుగమని చెప్పకఁ దప్పదు. ఏదృష్టితోఁ గాంచిన కవితకుఁ గవుల కాకాలమునఁ గల్గిన గౌరవప్రతిష్ఠలు మఱియేకాలమం దాంధ్రలోకమున గలుగలేదు; యిక గలుగనేరవని కూడ తలతును. అందువలననే ఆకాలమందు కవులేకాక కవయిత్రులుగూడ వెలయగల్గిరి. విజయనగరరాజవంశమునకుఁ జెందిన కంపరాయనిభార్య గంగాదేవి సంస్కృతమున మధురావిజయ మనుగ్రంథమునురచించెను. ముమ్మిడి శాంతయ్యతల్లి [38]యొమ్మమాంబ సకలవిద్యాప్రౌఢ భారతిఁ బోలినదిగాఁజెప్పఁబడినది.

6. వ్యాపారము:— రెడ్డిరాజుల కాలమందు దేశమన్నివిధముల నెమ్మదిగల్గియుండుటచే దేశమందలి వ్యాపారము మిగుల నభివృద్ధియయ్యెను. విదేశములతోటి వ్యాపారముగూడ వృద్ధి జేయగోరి మోటుపల్లిరేవున వృద్ధిగావించుటకు [39]అనపోతారెడ్డి క్రీ॥శ॥ 1358 సంవత్సరమందు నంచు నెలకొని, అందుమూలమున వ్యాపారముసాగించువారికి సుంకములేవియు లేకుండఁజేసెను. మరెన్నియో సదుపాయములు గావించి యారేవున వ్యాపారము వృద్ధిగాఁ బ్రోత్సహించెను. ఈ సదుపాయములఁ బాశ్చాత్యదేశముల వారీకాలమునఁ దమదమ దేశవ్యాపార పారిశ్రామికాభివృద్ధికొఱ కవలంబించు 'Free Trade policy' అనుదానికిఁ బోల్పనగును. ఇందువలన రెడ్డిరాజు లాంధ్రుల వ్యాపార పారిశ్రామికాభివృద్ధికి దోహదమిచ్చిన వారైరి. [40]పంజాబు, సింహళము, చోటంగి, తవాయి మున్నగు దేశాంతరములనుండియు, ద్వీపాంతరములనుండియు చందనాగరు కస్తూరి మాణిక్యగాణిక్యాదివస్తు సంచయముఁ దెప్పించుచుండిరి. కుమారగిరివంటి రాజు లిట్టివాని నుపయోగించుటకు వసంతోత్సవాదులఁ గావించి రాజాదరణ రాజపోషణ (Royal Patronage) చేకూర్చి యావ్యాపారమునకు వృద్ధిగూర్చుచుండిరి.

---

37 అరబీభాష తురుష్కభాష గజకర్ణాటాంధ్ర గాంధార ఘూర్జరభాషల్ .....అచ్చెరువై వచ్చు నరేటియన్నానికి
—భీమఖండము.

38 శివరాత్రిమాహాత్మ్యము.

39 *L. R.*, Vol. 42, p. 423—425 & Ins. 103
Inscriptions of Madras Presidency by Rangachari, Vol.II.

40 హరవిలాసము.

[ఇప్పటివలె యంత్రపరిశ్రమలు లేకున్నను వలయు గ్రామపరిశ్రమలు విరివిగానే సాగు చుండినవి. అందు ముఖ్యమైనవిగాఁ బేర్కొనఁ బడదగినవి:- (1) నూనెపరిశ్రమ (Oil making industry), (2) బెల్లము పరిశ్రమ (Gur making industry), (3) పాత్రపరిశ్రమ (Vessel-making industry), (4) సుగంధద్రవ్య పరిశ్రమ (Perfumery industry), (5) ఏకులు వడకుట (Spinning industry), (6) ఆభరణ పరిశ్రమ (Jewellery industry).

ఇందు నూనెపరిశ్రమ, ఏకులు వడకుట పల్లెటూరులందు స్త్రీలే సాగించుచుండిరి. సుగంధద్రవ్యముల కధికముగా బేముండుటచే విదేశమునుండి రప్పించుటయే కాక, ఆంధ్రదేశమందందు కొన్నికొన్ని చేయబడుచుండినవిగా దోచుచున్నది. అబ్దుల్ రజాక్ మున్నగువారివాక్రితలవలన నక్కాలమున విజయనగరమందు గులాబిపువ్వుల నెక్కువ ప్రియముగా గొనుచుండిరని తెలియుచున్నది. బహుశా గులాబిపువ్వులంత ప్రియముగా గొనుట, అక్కాలపుప్రజాసామాన్యమునకుఁబ్రియతమమైన అత్తరు, పన్నీరు మున్నగు సుగంధద్రవ్యములఁ జేయుటకుగా నుండవచ్చును. ఈపరిశ్రమలకుఁ దోడుగాఁ గుళ్ళాయిలు, కూర్పాసములు కుట్టుట మున్నగునవికూడ దేశమున విరాజిల్లినవి. ఇట్లువ్యాపారపరిశ్రమలచేత వర్తకము మిగుల నభివృద్ధి గాంచుటచే వైశ్యులు ధనికులై, ప్రజారాజ సమ్మానితులై యుండిరి.

మీదుమిగుల నాకాలపు వైశ్య లిప్పటి యాంధ్రవైశ్యులవలె రాజకీయములందు విముఖతఁ బాటించి ప్రభువులచే ముప్పుతిప్పలుఁ బడువారుగారు. అందుచే ప్రభువులు గూడ వారి నుపేక్షింపకుండిరి. 41అవచి దేవయ సెట్టి పోలయవేమునికిఁ గుడిచేయిగా నుండగలిగిన సచివోత్తముడు. అవచి తిప్పయ్య కుమారగిరికిఁగూర్చు మిత్రుడై అతనిచే ఛత్రచామరాదిరాజ చిహ్నములఁ బడసెను. అతనితమ్ముడగు తిరుమలశ్రేష్ఠి వసంతోత్సవాది రాజకార్యముల నిర్వహణమందు మిగుల సమర్థుఁడై యుండెను. 42సింహాద్రి శెట్టి, ఓబిలిశెట్టి అనువారు కోరుకొండ రాజ్యప్రభుత్వమునే యొకప్పుడు నిర్వహించిరి. అప్పటి వర్తకులు సకల విధ వ్యాపారములు గావించి, విరివిగా ధన మార్జించి ప్రభువులతోఁ వలయు పలుకుఁబడిఁగల్గి, శిల్పకవిత్వాది లలితకళలకుఁ దోడ్పడి ప్రఖ్యాతిఁ గాంచిరి. ఇప్పటి కొందరు వర్తకులఁబోలె నోడనెక్కి- సముద్రప్రయాణముఁ జేసిన

---

41 హరవిలాసము.

42 *L. R.* Vol. 19, p. 107.

వారిని సంఘబహిష్కారముఁ జేయు మూర్ఖాందస చాదస్తమానాటి విశాలమనస్కులగు వర్తకుల మనముల నావరించి యుండలేదు. కాన వారంతటివా రానాడు గాగలిగిరి.

7. శాస్త్రవిద్యలు, లలితకళలు:— వైద్యము, జ్యోతిష్యము, తర్కము, వేదాంతము, ధర్మశాస్త్రము, ఆగమములు మున్నగు శాస్త్రవిద్యలును, కవిత్వము, సంగీతము, నాటకము, శిల్పము మున్నగు లలితకళ లాకాలమందు బాగుగా నభివృద్ధిఁ గాంచినవి. రాజులు వీనిఁ దామై పోషించుటయేకాక, తమవారినిఁగూడ పోషింపఁ బ్రోత్సహించిరి. పెదకోమటివేముని యాస్థానమున సింగనార్యునివంటి భిషగ్వరులును, మామిడి సింగనవంటి దైవజ్ఞశిఖామణులు నుండిరి. [43]సింగనార్య వైద్య శేఖరునికి 1408 సంవత్సరమందు కృష్ణాతీరమున నున్న పొన్నుపల్లి గ్రామమును దానమిచ్చెను. మామిడి సింగన్న సోమసిద్ధాంతమను జ్యోతిషగ్రంథమునకు వ్యాఖ్య రచించెనని పైన నుడివినాఁడము. వీర భద్రారెడ్డి భార్య అనితల్లి పరహితాచార్యుడను వైద్యునికి కలువచేరను గ్రామము దానముజేసెనని పైనఁ జెప్పఁబడినది. ఈ యాచార్యుడు పరహిత భిషజుడు. అట్టివాని సంభావించి పోత్సహించుట ప్రజలఁ బ్రజలఁబోలెఁ గాంచు ప్రభువులైనవారికెల్లవిధి. కాన రెడ్డిరాజులఁబోలె, వారి సమకాలికులగు విజయనగరప్రభువులుగూడ యీశాస్త్ర విద్యలకుఁ బ్రోత్సాహమొసఁగిరి. [44]మాధవ విద్యారణ్యుల వారొక్కరే సకలశాస్త్రవిశారదులై మాధవనిదానమను వైద్యగ్రంథమును, వ్యవహార మాధవమను న్యాయశాస్త్రగ్రంథమును, కాలమాధవమను జ్యోతిషగ్రంథమును, మాధవవృత్తియను భాషాశాస్త్రగ్రంథమును, మాధవ వేదార్థప్రకాశమను హిందూవేదాంతగ్రంథమును రచించెను.

శాస్త్రవిద్యలవలె లలితకళలుగూడ నీ రెడ్లయుగమునఁ బెంపొందినవి. కుమారగిరి వసంతరాజీయమను నాట్యశాస్త్రమును రచించెను. కాటయవేముడు నాటకత్రయమునకువ్యాఖ్యలు రచించెను. [45]నరసింహకవియొక్క కాదంబరీనాటకమును, విశ్వనాథుని సౌగంధికాపహరణనాటకమును రెడ్లకాలమందే రచింపబడినవి. పెదకోమటివేముడును వీరనారాయణచరితభాణమును (నాటకవిశేషము) రచించెను. ఈతని యాస్థానకవియగు 'వామనభట్టుబాణుడు పార్వతీపరిణయము, శృంగారభూషణము' అనురూపకద్వయమును రచించెను. ఇటు నాటకముఁ బెంపొంద, దానితోడ సంగీతకళయుఁ బోషింపఁ

---

43 పొన్నుపల్లిశాసనము.

44 ఆంధ్రి ఉగాదిసంచిక of 1911.

45 శుక్ల సంవత్సర ఉగాదిసంచిక

బడెను. పెదకోమటివేముఁడు మిగుల సంగీతపాండిత్యముఁగలవాఁడై 'సంగీతచింతామణి' యను సంగీతగ్రంథమును రచి చెను. [46]కంచుకూరి రెడ్డయందు శ్రీ గిరిరెడ్డి మిగుల సంగీతవిద్యాపవీణుఁడు. కోరుకొండ రెడ్డిరాజగు ముమ్మడినాయకుడు విద్యాధికుల, శాస్త్ర విద్యలఁ బోషించెను. [47]విద్యానగరరాజులందు శ్రీనాథునికి కనకాభిషేకము గావించిన ప్రౌఢదేవరాయలు 'మహానాటకసుధానిధి'ని రచించెను. ఇతని యాస్థానపండితుడు అరుణగిరినాథుఁడు వీరభద్రవిజయమును డిమము (నాటక విశేషము) రచించెను. [48]ఈప్రౌఢదేవరాయనికాలమున, నతని యాసనమునకెసటనున్న తెరకావలఁ బడుచులు సుందరవస్త్రాలంకారభూషితలై నృత్యములు సల్పుచుండిరని 1443-వ సంవత్సరమున విజయనగర వైభవముఁ గాంచవచ్చిన 'అబ్దుల్ రజాక్' అనువాఁడు వ్రాసియున్నాఁడు. ఆకాలమందు వీధినాటకముల వేయుచుండిరి. టంకశాలకు వెనుకనున్న బజారునఁ గల యిండ్లగోడలపై సింహావ్యాఘ్రాదుల యాకారములు చిత్రింపఁబడిన వని అబ్దుల్ రజాక్ వలననే తెలియుచున్నది.

శిల్పము:—హైందవమత పునరుద్ధారణకు బద్ధకంకణు లగుటచే రెడ్డిరాజులును, పెక్కు దేవాలయములు శిల్పకళాచాతురి మెఱయఁగట్టించిరి. నృసింహపురాణాది క్షేత్రమాహాత్మ్యములఁ దెల్పు గ్రంథములును, హరవిలాసాది భక్త్యుద్బోధకగ్రంథములునుఁ బ్రచారమునకు వచ్చుటచేఁ బ్రజలు దైవభక్త్యావేశవశులై పెక్కు రిట్టి దేవాలయ శిల్పనిర్మాణమునకుఁ దోహద మొసఁగిరి. ముత్యాలశాలలు, గృహరాజుమేడలు గట్టగల్గిన శిల్పకళావిశారదు లెందఱో వెలసిన కాలమది. ఈ రెడ్డిరాజులకు రాచకొండయందు సమకాలికుఁడగు రావుసింగభూపాలుఁడు గూడ [49]లలితకావ్యనాటకాలంకారచతురుఁడు సకలశాస్త్రవిశారదుఁడై యుండెను. కాన రెడ్డిరాజులకాలమందు, తమ రాజ్యమందేకాక, ఆంధ్రదేశమున నెల్లెడలఁ గవిత్వ సంగీతాది లలితకళలును, వైద్యజ్యోతిషాదిశాస్త్రవిద్యలును, మిగుల వృద్ధిఁజెంది ప్రసిద్ధికెక్కినవనుటకు సందియమించుకయు లేదు. [50]అల్లాడరెడ్డి, వేమారెడ్డి, గౌతమజ్యోషియను నొక జ్యోతిష్కుని కెన్నియో దానము లిచ్చెను.

---

46 ఆంధ్రులచరిత్ర, Part III.
47 శుక్ల సంగీర ఉగాదిసంచిక.
48 *Forgotten Empire*—R. Sewell.
49 వెల్లోటివారివంశచరిత్ర.
50 *L. R.* Vol. 2, p. 124—125.

10. వింతలు, విశేషములు, వినోదములు:—ఆకాలమందు విజయనగరాదిక్షపట్టణములందు పూటకూటి యిండ్లుండినవి. కాని యీపూటకూటియిండ్లయందు వెల్లుల్లి, తిలపిష్టము, చల్ల, అంబలి మాత్రము దొరకుచుండెనివి.

[51]అప్పటివంటకములగూర్చి వెంకటేశ్వరశతకమందొక పద్య మున్నది.

చం॥ అరిసెలు నూనెబూరెలును, నోగులు, జక్కెరమండెగల్ వడల్
బురుడలు, వాలుమండెగలపూపము లయ్యలమేలుమంగ నీ
కరుదుగ విందుబెట్టెఁ బరమాన్నశతంబుల సూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతుల సోనల వెంకటేశ్వరా !

ఇట్టి విందులు దేవతలకే ఇక దేవతా భక్తకోటికన్నచో

ఉ॥ [52]ఆతతభక్తి సంపద నహర్నిశమున్ ఘృతఖండశర్కరా
పాతముతోన పూపములు పాయసముల్ గదళీఫలంబులున్
స్నేహముగాగ నన్నములు పెట్టును శంకర భక్తకోటికిన్.....

ఇట్టి సుఖభోజనములు, నిర్భయమునబోవు యాత్రలు, కస్తూరివాసనాది శృంగారములు, చింతారహితజారత్వము, రత్నాంబరధారణము, తారహారాద్యనేకాభరణములు, నా రెడ్డికాలమున, ఆచల్లనిరాజ్యమున నెమ్మదిగా గల్గి హాయిగాఁ గాలముగడపిన ఆంధ్రులకంతటిదశ యిక నేనాటికైన గల్గునా?

ఆకాలమందు మనదేశమందు, పాశ్చాత్య దేశములందువలె; దీనారములు, టంకములు, మాడలు మున్నగు బంగారునాణెములు వాడుకయుండినవి. ఈ టంకములు జేయుశాలనుబట్టియే నాణెములొనర్చుయంత్రశాలకు 'టంకశాల' యను శబ్దము మనయాంధ్రదేశమున నీనాటికి వాడుకయుండున్నది.

ఇట్టి బంగారునాణెములతోఁ, బ్రఖ్యాతిగాంచిన శ్రీనాథునివంటి కవులకుఁ గనకాభిషేకములుఁ జరుపుచుండెనువారు. అప్పటిరాజులు, గుజ్జుపుస్వారి, వేట, వేశ్యా సంపర్కము, విద్వాగోష్ఠి, పరరాజ్యములపైదాడి, వసంతోత్సవాది వినోదవిశేషములఁ గాలము గడుపువారు. [53]వీరభద్రారెడ్డి సోదరుడు దొడ్డారెడ్డి గుజ్జుపుస్వారియందు

---

51 తాళ్ళపాక అన్నమయ్యగారి వెంకటేశ్వరశతకము.

52 హరవిలాసము.

53 ఆంధ్రుల చరిత్ర—Part III.

యుండిన యాతనితల్లియగు వల్లాసాని యాతనిపేరిట పోలేశ్వరాలయ మొకటి గట్టించి నామిరెడ్డి యనుమతితో గొంతభూమి నాదేపళమున కొనంగినట్లు నామిరెడ్డి శాసనము వల్ల తెలియుచున్నది.[15] ఈశాసనమందు చెయ్యూరను యింటిపేరు కన్పడకున్నను, సందర్భముల నన్నిటిని యోచించి చూడగా, వల్లాసాని కుమారుడగు పోలయయే చెయ్యూరిపోలిరెడ్డిగాని యన్యుడుగాడని యూహించవలసి వచ్చుచున్నది. పిల్లలమర్రి రాజ్యమంతకు పూర్వమునుండి వెలుగోటివారివంశీకులదని వారివంశచరిత్రకారులు నిశ్చయించి నామిరెడ్డి సోదరుడగు బేతిరెడ్డిని, చెయ్యూరిపోలిరెడ్డి కుమారుడును భేతాళరెడ్డి యను నామాంతరముగల చెవిరెడ్డిని యొకరిగనే తలంచిరి గాని వారిర్వురకుగల సంబంధమునుఁ గనిపెట్టజాలకపోయిరి.[16]

చరిత్రకారులలో కొంద రిప్పటివరకును లోగడ చెప్పబడిన రేచెర్ల రెడ్డి వంశమున కును, వెంకటగిరివారి మూలపురుషుఁడగు బేతాళరెడ్డి వంశమునకు సంబంధములేదనియు రేచెర్ల రెడ్డపాలనముతర్వాత నీవెలమకులజు లారాజ్యమును సంపాదించిరనియు తలంచి యున్నారు. కాని యావంశీకు లనోన్యసంబంధము గలవారేనని యూహింపవలెను.[17]

నామిరెడ్డి యనంతర మాతని కుమారులగు కాటెర్డియు, కామిరెడ్డియు మేనల్లుఁడగు చెవిరెడ్డియను బేతాళరెడ్డియు గణపతిదేవచక్రవర్తికడ సేనాధిపతులుగా మెలంగుచు వచ్చిరి గాని అమనగంటి లేక పిల్లలమర్రిరాజ్యము నామిరెడ్డి కుమార్తెలే పాలించుచు వచ్చిరి. వారి శాసనములలో బేతిరెడ్డి, నామిరెడ్డు వహించిన బిరుదావళులే కన్పడుచున్నవి.[18] అచట చెవిరెడ్డి పాలనము లేకుండుటవల్లనే యాతని శాసనము లేమియు నాప్రాంతమున గన్పడుటలేదు. గణపతిదేవచక్రవర్తి (క్రీ. శ. 1261 సంలో) చనిపోయినపిమ్మట చెవిరెడ్డి కుమార్తెలు (దామ పసాదిత్య, రుద్రనాయడులు) రుద్రమదేవి చక్రవర్తినికి బాసటగా నిల్చియుండిరి. అందు పసాదిత్యనాయఁడామెకు బట్టము గట్టి కాకతిరాజ్యస్థాపనాచార్య బిరుదును వహించెను. మరియు రాయపితామహాంక బిరుదునుగూడ బొందెను.[19]

---

15 తెలింగానా శాసనములు, పుట 30.

16 వెలుగోటివారి వంశచరిత్రము.

17 కాకతీయ సంచికలోని శ్రీ మా. రామారావుగారివ్యాసము.

18 తెలింగానాశాసనములు పుటలు 40, 51.

19 వెలుగోటివారి వంశావళి.

చెవిరెడ్డివంశీకు లప్పటికి దేశమున విజృంభించిన వీరవైష్ణవమతమున బ్రవేశించి సంఘసంస్కరణము నారంభించి, యితర హీనకులస్థులతో సమానముగ వ్యవహరించుట వల్ల నప్పటినుండియు వెలమవారనుపేరిట బ్రసిద్ధినొందినట్లు గన్పడుచున్నది.

రుద్రిమదేవిచక్రవర్తిని చెవిరెడ్డికుమార్ల సమర్థతను గుర్తించి పిల్లలమర్రి పాలనమును వారి పరముజేసినట్లు కన్పడును. గణపతిదేవచక్రవర్తి చనిపోయినపిమ్మట నాతనికిని, తమ తల్లిదండ్రులకును పుణ్యమునకై నామిరెడ్డి మనుమలగు గణపిరెడ్డి, మరెడ్డి, నామయ, మల్లయలు వ్రాయించిన నాగులపాటి శాసనములలో[20] వారేవిధమైన బిరుదములను ధరించినట్లు వ్రాయకపోవుటవల్ల నప్పటికి పిల్లలమర్రి రాజ్యమును, రుద్రిమదేవిచక్రవర్తిని చెవిరెడ్డికుమార్ల పరమొనర్చియుండెనని తలంపవచ్చును. ఈశాసనములలో నుదహరింపఁబడిన రక్తాక్షి, ఓయసంవత్సరములు వరుసగా క్రీ. శ. 1264, 1266 సంll ల నాటివిగా గన్పడుచున్నవి. అప్పటినుండియు నీరేచెర్ల గృహనామస్థుల విషయము చరిత్ర ప్రసిద్ధి గాలేదు గాని చెవిరెడ్డివంశీకుల ప్రతిభ క్రమముగా హెచ్చి, వారే వెలమకులమను పేరిట ప్రత్యేకతెగవారై నాటినుండి నేటివరకు పారంపర్యముగ ననేక స్థలముల బాలించుచు వచ్చినట్లును, ఆ తెగలోనివారే నేటి వెంకటగిరి సంస్థానాధిపతులనియు వెలుగోటివారి వంశావళివలన స్పష్టపడుచున్నది.

రుద్రిమదేవిచక్రవర్తి కాలమునసే శా. శ. 1216 సంll నాటికి గోన గన్నారెడ్డి యను వీరుఁడు మిక్కిలి ప్రసిద్ధివహించి చక్రవర్తినికి సామంతుఁడుగా వర్ధమానపురము రాజధానిగా నాంధ్రరాజ్యములోని పడమటిభాగమున నధికారము వహించియున్నట్లు గన్పడును. ఈయనవద్ద విఠలనాథుఁడను సేనాని యుండెను. ఇతఁడుగూడ మిక్కిలి శూరాగ్రేసరుఁడై యుండెను. రాచూరిలోని యొక శాసనమునుబట్టి చూడగా నతఁడా మండలములోని ఆదవాని, తుంబుళము, మానువ, హాలువ మున్నగు దుర్గములు సాధించినట్లు తెలిసెడిని. ఈ గోనగన్నారెడ్డి ననేక బిరుదావళు లుండెను. సమస్త గుణగణాలంకార, సత్యరత్నాకర, సౌజన్యగౌరవ, అరిగండభైరవ, సాహసోత్తుంగ, కాకతీయకటక సన్నాహ, వీరవితరణోత్సాహ, కడుపులూరి పురవరాధీశ్వర, వీరలక్ష్మీనిజేశ్వర, మనుమ కులమార్తాండ, మాసరగండ, ఉభయబలగండ, గండరగండ, అభంగగండభేరుండ, హన్నిబ్బరగండ, హాదిమువ్వరగండ, లాడకువరపెండార, చోళజగదాళవీరకాంతికార,

---

20 తె. శా. పుటలు 67, 68.

గళమాళి, దుష్టతురగకేళీ రేవంత, సమరసమయ, దుర్వారవీరావతార, కోసగిమ్మెలితల గొండుగండ, ఉప్పలసోమనితలగొండుగండ, ఏండిభూపాలుని తలగొండుగండ, మేడిపలి కాచయనాయకుని శిరసుండ, కందూరికేశినాయని తలగొండుగండ, అపాకభీమనిర్మూమ థామ, నిరుపమసంగ్రామరామ, తెప్రాలజాటదిశాపట్ట, ఎఱువతొండ భూమఘట్టనఘు రట్ట, బేడచెలుకినాయని నిస్సాణహరణ, సహజకార్యభరణ, కోటపెమ్మాడిరాయ కంఠాభరణచూఅకార, చోడోదయపట్ట సూత్రితురంగాపహార, రుద్రదేవ దక్షిణభుజ దండ, నిజకీర్తిపూరిత బ్రహ్మాండకరండ, పరబలోద్దండ, శ్రీ సోమనాథదేవదివ్య శ్రీపాద పద్మారాధక, పరబలసాధక, మున్నగు బిరుదము లితఁడు ధరించినవి.

వీనినిబట్టి రుద్రమదేవి రాజ్యారంభమున ధిక్కరించిన సామంతరాజు లనేకులతో నీ మహావీరాగ్రేసరుఁడు యుద్ధమాడి జయించినట్లు స్పష్టపడుచున్నది. వీనిని చర్వితచర్వణముగా జెప్పుటకన్న, పైబిరుదములవల్లనే సులభముగ గ్రహింపవచ్చును.

పైన నుడివిన రెడ్డివీరులందరివలెనే యీ గన్నారెడ్డియు శైవభక్తుఁడై యుండెను.

ఈకాలమునఁనే గోనవిఠలరాజు కుమారుఁడు బుద్ధరాజనునతఁడు మిక్కిలిప్రసిద్ధికి వచ్చి 'కవిలోకభోజుఁ' డను బిరుదును వహించి రంగనాథరామాయణ మను ద్విపద కావ్యమును రచించి తనతండ్రికి కృతినొసంగెను. ఈతనితండ్రియగు విఠలరాజునకు "అరిగండభైరవ" బిరుదమున్న ట్లాగ్రంథమున వ్రాయఁబడెను. అందుచే విఠలరాజు గూడ నొక సేనాధిపతిగనే యున్నట్లూహింప నగుచున్నది.

ఈ బుద్ధరాజు తన కుమార్తె కుప్పాంబను దుర్జయవంశీకుఁడును, రుద్రమ దేవిచక్రవర్తినికడ నొక సేనాధిపతియు నగు మల్యాలగుండ దండాధిపుని కిచ్చి వివాహమొనర్చెను.[21] ఈబుద్ధరాజుకుమారులలో 'మాసరగండ' బిరుదాంకితుఁడగు కాచవిభుఁడను నతఁడు ప్రసిద్ధికి వచ్చెను. ఈ బిరుదమువల్లనే యితఁడు గూడ నొక సేనానిగ గన్పట్టును. కాచవిభుఁడు వీరపురుషుఁడగుటయే గాక తనతండ్రివలెనే కవీశ్వ రుఁడై యుండి తానును దనతమ్ముఁడగు పినవిఠలభూపతియును గలిసి యుత్తర రామా యణమను ద్విపదకావ్యమును రచించి తమతండ్రి కంకిత మిచ్చిరి.

వీరప్రతాపరుద్రదేవచక్రవర్తి పాలనమునాటికి (క్రీ. శ. 1296 సం॥) గోనబుద్ధ రాజునకు కాచమాంబయందు జనించిన మారయసాహిణి యనునతఁడు ప్రసిద్ధుఁడై,

---

21 వర్ధమానపుర, బూదపురశాసనములు.

యాచకగిర్తివద్ద అశ్వసైన్యాధిపత్యమును వహించియుండెను. ఇతఁడు భాస్కరరామాయణమునకు కృతిభర్త యయ్యెను. భాస్కరరామాయణము కృతినొందిన మారయ సాహిణి నియోగిబ్రాహ్మణమంత్రి యని 32 మంత్రులచాటుపద్యమున వ్రాయబడిన వ్రాత నిరాధారమైనదిగ గన్పడుచున్నది. పైన నుడివిన గోనవంశమువారందరును వరుసగా రామాయణములే వ్రాయించియున్నట్లు కన్పడుటవల్ల నీయనగూడ నీవంశములోనివాఁడేననియు, దన పూర్వీకులపోకడనే పోయెననియు గ్రహింపవచ్చును.

ఈతఁడు కృతినొందిన రామాయణమును మల్లికార్జునభట్టు, కుమారరుద్రదేవుడు, భాస్కరుడు, అయ్యలార్యుఁడు నను నల్వురకవులచే బూరింపఁబడినది. ఇందలి కొన్ని భాగములుశివునకంకితము చేయఁబడియున్నవి. ఈమారయసాహిణిపుణ్యమునకై పల్నాటి సీమ కధికారిగానుండిన మాచయసాహిణి క్రీ. శ. 1311 సం॥లో నొకధర్మముగావించి శాసనమువ్రాయించెను. వీరప్రతాపరుద్రదేవునికడ నింకను గొందరు రెడ్డిప్రముఖులుద్యోగులుగా నున్నట్లు నిదర్శనములుగలవు. వేమారెడ్డి, బొబ్బారెడ్డి మున్నగు ప్రముఖులు సేనాధిపతులుగా నున్నట్లును వారు రుద్రదేవుని పరిపాలనాకాలము చివర ననగా క్రీ.శ. 1323 సం॥లో జరిగిన మహమ్మదీయ దండయాత్రలలో బోరాడుచున్నట్లును స్థానికచరిత్రలవల్ల దెలియుచున్నది.

పైన నుదహరించిన రెడ్డిప్రముఖులేగాక నాంధ్రదేశమున నున్నతస్థితికివచ్చిన రెడ్డిజనులాకాలమున ననేకులుండెడివారని యాంధ్రదేశమునగల వారిశాసనములను బట్టి నిశ్చయింపవచ్చును. ఇట్టి శాసనములు కొన్ని భీమేశ్వరాలయమునను, బెజవాడలోని మల్లేశ్వరాలయమునను మరికొన్ని చోట్లను గలవు. దిజ్మాత్రముగ నుదహరించిన పైవిషయములనుబట్టి 12, 13 శతాబ్దములలో రెడ్డిపేరు లాంధ్రదేశమున క్రమముగా పలుకుబడి సంపాదించి, దేశపాలనలో బాల్గొనుచు, కాకతీయ చాళుక్యసామ్రాజ్య నివాసస్థులుగానుండి క్రీ.శ 1323 సం॥ ప్రాంతమున ప్రతాపరుద్రుని యొరుగంటిరాజ్యమును మహమ్మదీయులు భగ్నపరచినపిమ్మట నద్దంకిలో వేమారెడ్డిచే స్వతంత్రరాజ్యమును స్థాపించుటకు దోహదమిచ్చిరని తలంపవలసియుండును.

రెడ్డిరాజుల యజ్ఞాతశాసనములు.

నేలటూరు వెంకటరమణయ్య,

రీడర్ - మద్రాసు యూనివర్సిటీ.

ఈక్రింది నాలుగుశాసనములును కొండవీడు రాజమహేంద్రవరములు రాజధానులుగా సమువర్తీరాంధ్రదేశమును బరిపాలించిన రెడ్డిరాజులవి. షుమారు ౧౩౦ సంవత్సరములక్రింద కర్నల్ కాలిన్ మెకంజీగారు శాసనసంపాదనార్థము పంపిన గుమాస్తాలు ఈ శాసనముల మాత్కళలనుజూచి నకళ్ళు వ్రాసికొనిరి. ఆ నకళ్ళబడి వ్రాసుకొన్న పద్యములను ఇచ్చట ప్రకటించుచున్నాను.

ఇందు ౧వ శాసనము దాక్షారామములోనిది. అసంపూర్ణము - శాసనము జెక్కియుండినరాయి మెకంజీసర్వేవారు చూచినప్పుడె భిన్నమై అందొక తునకమాత్రము వారికి లభించెను. లభించిన తునకపై నాలుగు (౧, ౨, 3, ౪) సంపూర్ణశ్లోకములును మూడు (౫, ౬, ౭) శ్లోకభాగములును గలవు. ఇవి వీరాన్నవోతనరపాలుని వంశమును వర్ణించుచున్నవి.

అనవోతారెడ్డి భార్య మనుమాంబిక

|

కుమారగిరిరెడ్డి

|

వీరాన్నవోతన్నపతి.

ఈ శాసనలేఖ మింతను గవర్నమెంటు శాసనశాఖవారికి లభ్యపడలేదు. మఱి యెవ్వరును దీనినెచ్చటను బ్రకటించినట్లు తోచదు. దీనివల్ల నూతనమైన విషయములు రెండు తెలియవచ్చుచున్నవి. ౧. అనపోతారెడ్డి భార్యపేరు మనుమాంబిక యనుట మొదటిది. ఇతరత్ర ఎచ్చటను అనపోతునిరాణి బేరొక్కనబడియుండలేదు. శ్రీ వే. పట్టాభిరామశాస్త్రిగారు శృంగారశ్రీనాథమున 'ననపోతారెడ్డికి మనుమాంబయను భార్య' యుండినట్లు వ్రాసియున్నారు; కాని ఈ శాసనము బేరొక్కనరైరి. ౨. రెండవది, యనపోతమనుమాంబికల పుత్రుడైన కుమారగిరికి వీరాన్నవోతనరపతియను కుమారుడుండెననుట - కుమారగిరిరెడ్డికి పుత్రుడొకడుండెనని యాంధ్రుల చరిత్రాంతర్గత

మైన రెడ్డిచరిత్రను బఱించినవారంద ఱెర్గినవిషయమే. "కుమారగిరిరెడ్డి కొక కుమారుఁడున్న ట్లొకటిరెండుశాసనములవల్ల దెలియు" వచ్చుచున్నట్లు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు ఆంధ్రులచరిత్ర తృతీయభాగము ౧౯౩౪ పుటయందు వ్రాసియున్నారు. ఆశాసనములెవ్వియో, ఆకుమారిని నామధేయ మేమో వారు తెల్పరైరి. మఱియు శ్రీ వే. పట్టాభిరామశాస్త్రులవారు "కొమరగిరిరెడ్డికి ననపోతరెడ్డియని కొడుకుండెను..... ఒక దాక్షారామశాసనమున 'శ్రీమత్కుమారగిరి భూపతేః కుమారో వీరాన్నవోత నృపతిః' అని కలదు. తర్వాత రాయి పగిలిపోయినది" అని వ్రాసియున్నారు. ఆ దాక్షారామశాసనమే ఇది. ఇంతకుమించిన విషయము లీశాసనలేశనము దెల్పునవేవియును లేవు.

తక్కిన మూడుశాసనములును కాటయవేమునివి. ఇందు మొదటిది (౨) కాటయవేముఁడు చాళుక్యభీమవరములోని మండనారాయణస్వామికిఁ జేసిన భూదానముఁ దెల్పుచున్నది. శాసనము శకాబ్దము ౧౩౧౩ ఆంగీరసనాటిది. అప్పటికి కుమారగిరిరెడ్డి ఇంకను రాజ్యము సేయుచుండెను. అయినప్పటికిని రాజుప్రస్తావన మీశాసనమున నెచ్చటను గానరాదు. దీనినిబట్టిమే చదివినవారికి చాళుక్య భీమవరపర్యంతమున నాకాలమున రాజ్యముసేయుచున్న రాజు కాటయవేముడని తోఁచకపోదు. ఇట్లే రాజును బేర్కొనక కాటయవేముని మాత్రము బేర్కొను శాసనములు మఱికొన్ని కలవు.[1] ఇందువల్ల కాటమరెడ్డి వేమారెడ్డిరాజ్యమున రాజునకు సమానుఁడై రాజ్యపాలన మొనర్చుచున్నట్లు తోఁచుచున్నది. ఈయూహ సరియైన దనుటకుఁ గాటయవేముని శాసనములలోఁ గొంత యాధారము కలదు. తొత్తరమూడి శాసనమున

సింహాసనే నిధాయాసౌ కుమారగిరిభూవరమ్
అతేజయన్మహాతేజాః శ్రీకృష్ణఇవధర్మజమ్॥ ౨

అను శ్లోకము కాటయవేముఁడే కుమారగిరిని సింహాసనము నెక్కించి యతనికిఁ బ్రాపై ధర్మరాజును శ్రీకృష్ణునివలె రక్షించుచున్నట్లు తెల్పుచున్నది. మఱియు నీతఁడు రెడ్డిసామ్రాజ్యమునకు నిర్వాహకుఁడై యుఁడినట్లు అనపర్తిశాసనమందలి

---

1 *S. I. I.*, V, No. 155; 259 of 1897. *S.I.I.*, V, No. 7.

2 *Ep. Ind.*, IV, p. 323. ఈశ్లోకమే ఇటీవల ఆంధ్రేతిహాసపరిశోధకసంఘపుఁ ద్రైమాసిక యందు ప్రకటింపఁబడి యనపర్తిశాసనమునఁ గూడ గాన్పించుచున్నది. (*J.A.H.R.S.*, XI, p. 210.)

గొప్ప పేరొందినవాఁడు.[54] శ్రీనాథునికిఁ గనకాభిషేకము గావించిన పోలిశ దేవ రాయలు, 'ఏనుగవేట'యందు మిగులనిపుణుడగుటచే 'గజబెండె' దేవరాయలని బిరుద మందెను. కుమారగిరిరెడ్డి వసంతోత్సవములందే మున్ని తేలుచు వసంతరాజనుఁ బేరున వెలసెను.

అనపోత, పోతనాదికదేశీయనామశబ్దము లన్నికులములందున నెన్నియో వాడుక యందుండినవి. స్త్రీలకు గౌరవవాచకముగ సానిశబ్దము వాడబడుచుండెడిది.[55] బ్రాహ్మణ కవీంద్రుఁడగు బమ్మెరపోతన గూడ పోతనయే. ఈ ద్రావిడదేశీయ శబ్దము లప్పటి శక్తి దేవతాపూజాధికతవలన విరివిగా వాడుకయం దుండినవేమో?[56] శ్రీనాథునివంటి కవీం ద్రుఁడుగూడ యొంటిస్తంభపుమేడ విషయముగాఁ దనమాట నిలుపుకొంటకు నవులూరి లోని పోతరాజను దేవునికే జాబువ్రాసెనట. ఆతని పోషకుఁడగు పెదకోమటివేమున ముల్లగూరిమహాదేవికి, నాగవరపుఅమ్మ, వేమలమ్మ, పుట్టలమ్మ, ముత్యాలమ్మ మున్నగు శక్తిదేవతాలయములఁగట్టి కల్పోత్సవములఁ జరిగించెను.

[57] చేతివ్రాతగూడ ఆకాలమున నొకలలితకళ. కాటయవేమునికడఁ బసిండిగంట మునఁ 'గంటకమంత్రిలగుండెలు' జలుజలు జల్లుజల్లురన, సత్కవివర్యులు మేలుమేలన వ్రాయగలిగిన 'రాయనిబాచడు' అను వ్రాయసకాడొకడుండెను.[58] బెండపూడి అన్న యామాత్యుడుగూడ 'కాకితమందలి వర్ణపద్ధతులు గన్నులపండువై యమరు' నట్లు పసిడి గంటముతో సయకావ్యసరణిని వ్రాయగల్గినవాఁడు.

---

54 కొ॥ లక్ష్మణరావుగారి హిందూదేశచరిత్ర—మహమ్మదీయనుహాయుగము.

55 ఆంధ్రులచరిత్ర—Vol. III.

56 *L. R.*, 57—p. 21—23.

57 ఆంధ్రులచరిత్ర—Part III.

58 భీమఖండము & ఆంధ్రులచరిత్ర.

పదునొల్గవ శతాబ్దిపూర్వపు రెడ్డివీరుల యున్నతి.

కొత్త భావయ్యచౌదరి.

వేంగీదేశమున చాళుక్యసామ్రాజ్యమును, ఓరుగంటియందు కాకతీయసామ్రాజ్యమును విజృంభించుచుండిన 11, 12, 13 శతాబ్దులలో రెడ్డికులజు లెచ్చటగాని ప్రత్యేక రాజ్యమును పాలించుచుండలేదు గాని చాళుక్య, కాకతీయసామ్రాజ్యములలో నప్పటికి నివసించుచునే యచ్చటచ్చట కొందరు రెడ్డిపేరులు రాజసేవలోనుండి, దేశపాలనలో పాల్గొనుచు వచ్చినట్లు యిప్పటికి దొరకిన శాసనములనుబట్టియు, మన యాంధ్రభాషా వాఙ్మయమువల్లను స్పష్టపడుచున్నది. రెడ్డికులజులు ప్రత్యేక మొకతెగగా నేర్పడిన పిమ్మట ననగా దాదాపు 12వ శతాబ్దమునుండి వీ రెచ్చటెచ్చట రాజసేవలో ప్రసిద్ధి నందుచు వచ్చిరో యావిషయములను సంగ్రహముగ నీవ్యాసమున జేరొక్కనెదను.

శా.శ. 1039 స॥లో కమ్మనాటిలోని పేరింపల్లి (బాపట్ల) ప్రాంతమున మావుం దల కొమ్మిరెడ్డి కొడుకు పోతిరెడ్డి యనునతఁడును, శా. శ. 1085 స॥ ప్రాంతమున తాడూరి పురపాలకుఁడగు మారసాని కేతిరెడ్డి చేజెర్లవద్దను ప్రసిద్ధిజెందిన రెడ్డివీరులుగ గన్పడుచున్నారు. వీరి శాసనములు బాపట్లలోను, చేజెర్లయందును గన్పడుచున్నవి.[1]

శా. శ. 1061 స॥ ప్రాంతమున వెలనాటికులోత్తుంగ గొంకరాజువద్ద ముమ్మిడి భీమవరం అయ్యపరెడ్డి కొడుకు నూంకారెడ్డియనునతఁ డొక సెట్టిగానుండి ద్రాక్షారామమునందలి శ్రీ భీమేశ్వరస్వామి కఖండదీపదానము గావించియుండెను.

శా. శ. 1080 స॥ ప్రాంతమున కులోత్తుంగరాజేంద్ర చోడరాజువద్ద ఇలింద వాడ సూరపరెడ్డి యనునతఁడు ముదుసరియను నుద్యోగమునందుండెను. ఇతఁడుగూడ శ్రీ ద్రాక్షారామభీమేశ్వరాలయమునందలి ఆదివినాయకదేవునకు మధ్యాహ్నసంధ్యవేళల యూరగింపునకై 1500 చెట్లుగల పోకతోటను దానమిచ్చి శాసనము వ్రాయించి యుండెను.[3]

---

1 దక్షిణహిందూదేశశాసనసంపుటము VI శా. సంఖ్య 105, 598, 600.
2 డిటో IV ,, 1130.
3 డిటో IV ,, 1174.

తూర్పు చాళుక్యచక్రవర్తియగు కులోత్తుంగచోడదేవుని విజయరాజ్యము 15 సం॥ నాటికి (క్రీ. శ. 1091 సం॥) ద్రాక్షారామపర్యంతమున తెప్పనవిట్టపరట్టడి, బోనిరట్టడి, నడకుదిరి సూరపరట్టడి, అండపురి అయితమరట్టడి, బెండనిపూడి కామిరట్టడి, పెంబల్లి వాడసోమురట్టడి యనువారలు పర్యసిద్ధిగానుండి శ్రీభీమేశ్వరసన్నిధానమున వెలనాటి గొంకన్నపాలుని యానగా బ్రతిజ్ఞ జేయుచు వ్రాయబడిన యొకశాసనమున చేవ్రాళ్ళనుంచినట్లు గన్పడుచున్నది. ఈరట్టడి బిరుదాంకితులందరును రెడ్డివీరులే యైయుండిరని తలచుచున్నాను.

గుడిమెట్టసీమను శా. శ. 1112 సం॥పర్యంతమున పాలించుచు వచ్చిన చాగిదోర యరాజను మహామండలేశ్వరునివద్ద గంధసిరి సూరపరెడ్డి యనునతఁడొకయుద్యోగిగానుండి బెజవాడలోని శ్రీమల్లేశ్వరస్వామి కఖండదీపదానము గావించియుండెను.[5]

శా. శ. 1065 సం॥ పర్యంతమున కడలునాంటిలోని ముంజేటిగంగిరెడ్డి యనునతఁడుండి తనవృత్తియైన అలమును సకలసంపదలతో శ్రీభీమేశ్వరునకు ధారాపూర్వకముగా మొనర్చియుండెను.[6]

ధరణికోటను పాలించుచు వచ్చిన కోట బేతరాజువద్ద శా. శ. 1163 సం॥ప్రాంతమున ముత్తసాని కాటమరెడ్డి యనునతఁడొక యుద్యోగిగానుండి తనతమ్ముడు బైరెడ్డితోను, చెల్లెలు దెన్నసాని కుమారుఁడు యెర్రంగొమ్మనాయఁడుతోను, మరదియగు సూరపనామనితోను కలిసి బేతరాజునకు ధర్మార్థముగా యనమదల గ్రామమందు (గుంటూరుతాలూకాలోనిది) వీరభద్రస్వామిని ప్రతిష్ఠించి యాదేవునికి పల్లపుభూమి మరుతును, మెట్టచేను ఖ3 ను దానమిచ్చి శాసనమువ్రాయించెను.[7] కమ్మరాష్ట్రము నందలి రెడ్డివీరు లీవిధమున బ్రసిద్ధిజెందుచుండుకాలమునసే కాకతీయరాజులవద్దగూడ కొందరు సేనాధిపతులుగ బ్రసిద్ధినందుచు వచ్చిరి. అట్టివారిలో మొదట బేర్కొనదగిన వాఁడు రేచెర్ల బమ్మసేనానిఅనుబమ్మిరెడ్డి. ఇతఁడుకాకతీయప్రభువుక్రీ.శ.1050-80 సం॥లకు మధ్యపాలించిన మొదటి ప్రోలరాజువద్ద సేనాధిపతైయుండి, కాంచీపురచోళరాజులతో జరగిన యుద్ధమున వారిని జయించి మిక్కిలి ప్రఖ్యాతి బడసెను.[8] ఆతనితర్వాత నాతనివంశ

---

4 డిటో 1174
5 డిటో 790
6 డిటో 1361
7 డిటో 933
8 కాకతీయసంచిక. అనుబంధము. 18, 19 శాసనములు.

మున వరుసగా ముచ్చసేనాని, కాటచమూపతి, కామచమూపతి యను వీరులద్భవించి కాకతిరాజుల కొలువులోనే యున్నట్లు కన్పడుచున్నది.9 కామచమూపతి క్రీ.శ. 1155-1158 సం॥ల మధ్య పాలించిన రెండవపోలరాజు కాలమునసుండి మంథన్యగుండాధిపుడను పోలరాజు పర్యర్థిని సంహరించి ఖ్యాతిగాంచెను.10 ఈ కామచమూపతి కుమారులగు రేచెర్ల బేతిరెడ్డి, నామిరెడ్డి యనువారలు వరుసగా కాకతిరుద్రదేవునివద్దను (క్రీ. శ. 1156—1195 సం॥ మధ్య పాలించినవాడు) గణపతిదేవచక్రవర్తివద్దను (క్రీ. శ. 1198—1261 సం॥) సేనానులుగ వ్యవహరించిరి.11

ఈ యిర్వురును మిక్కిలి ప్రసిద్ధులుగా నుండినట్లు వీరికిగల బిరుదావళులే తెలుపుచున్నవి. సకలగుణగణాలంకార, పరనారీదూర, ఆమనికంటి పురవరేశ్వర, వీరలక్ష్మీనిజేశ్వర, మార్బలభీమ, రణరంగరామ, వితరణకర్ణ, శౌర్యసౌపర్ణ, పతిహితాంజనేయ, శౌచగాంగేయ, సత్యరత్నాకర, దుష్టజనభీకర, స్వామిద్రోహరగండ, బేతనదండ, మనుమకులాదిత్య, సుభటసంస్తుత్య నామాదిబిరుదములు బేతిరెడ్డియు, నాతనితర్వాత నామిరెడ్డియు వహించుచు వచ్చిరి.12

బేతిరెడ్డి భార్యయగు యెల్లక్కసానియు, నామిరెడ్డియు పిల్లలమర్రియందు వరుసగా శా. శ. 1130, 1117, 1124 సం॥ల యందు శ్రీ ఎలకేశ్వర, కాచేశ్వర, కామేశ్వర, నామేశ్వరదేవాలయములను గట్టించి వాని కనేక భూదానములను గావించియుండిరి.13 బేతిరెడ్డి కుమారుడగు మల్లారెడ్డిగూడ మిక్కిలి ప్రసిద్ధిగలవాడనియే యెల్లక్కసాని శాసనమున నభివర్ణింపబడియున్నాడు.14

ఈనామిరెడ్డి, బేతిరెడ్డు నేటి వెంకటగిరి సంస్థానమువారికి మూలపురుషుడుగా వారివంశావళియందు బేర్కొనబడిన చెయ్యూరిపోలిరెడ్డికి మేనమామలుగా గన్పడుచున్నారు. ఈపోలిరెడ్డి శా. శ. 1124 సం॥కు పూర్వమే సంతానముగల్గినపిమ్మట ననగా చెవిరెడ్డి యను కుమారుని గాంచినతరువాత చనిపోవుటవల్లగాబో లప్పటికింకను జీవించి

---

9 తెలింగానాశాసనములు. పుటలు. 13, 27, 32.


10 పాలంపేట శాసనము. (Hyd Arch Ser m. 3.)

11 కాకతీయులచరిత్రము కాకతీయ సంచిక.


12 తె. శా. పుటలు, 30, 35.

13 డిటో 18, 30, 35.

14 డిటో 14.



చారిత్రక వస్తు ప్రదర్శనము



కోరుకొండ: శిఖరముమీద దేవాలయము, మండపము.

చతుర్విధోపాయ సమ్యక్పరీణం
సామ్రాజ్యనిర్వాహ మహాప్రభావం
స్వసుఃపతిం కాటయవేమభూపం
రాగాదవాదీదతిగౌరవేన॥

యను శ్లోకమువల్ల స్పష్టమగుచున్నది.3 కావున కాటయవేముఁడు కుమారగిరిని రాజ్యాభిషిక్తునిఁ జేయుటయేగాక యతని సదా రక్షించుచు యతనికి మారు రెడ్డిరాజ్యమును పాలించుచుండెననుట నిశ్చయము. ఈ కారణముచేతనే కాటయవేముఁడు రాజగు కుమారగిరిని దలపెట్టక శాసనములను దనపేర వేయించుకున్నది.

ఇందలి మూడవశాసనమును గొన్నియేండ్లక్రింద డాక్టరు మాచేమండ రామారావుగారు ప్రబుద్ధాంధ్రలో ప్రకటించిరి. నాల్గవశాసనములోని విషయమునకును దీనికిని సంబంధముండుటచేత దీని నిచ్చట మరల ప్రకటింపవలసివచ్చినది. ఇది కాటయవేమారెడ్డి తన కులస్వామియగు కుమారగిరిరెడ్డిగారికి అక్షయసుకృతము గలుగుటకై చేసిన దానము తెల్పుచున్నది. "అక్షయసుకృతము" అనుమాట నాధారపఱచుకొని కొంద రప్పటికిపూర్వమే కుమారగిరి స్వర్గస్థుడాయెనని తలఁచుచున్నారు. అట్లు తలఁచుటకుఁ గారణము మృతినందినవారి యాత్మకు సుకృతమును కలిగించుటకే ఇట్టి యక్షయసుకృతి దానములు సేయుదురన్న నమ్మకము. 'అక్షయసుకృతి'లోని 'అక్షయ'శబ్దము, 'అక్షయోదకము'లోని 'యక్షయ'శబ్దమువలె మరణానంతరదశకన్వయించునని వీరిభావము. కాని ఇందుకు విరోధముగ జీవదశయం దుండువారికి సుకృతమును గల్గించుటకు సైతము నిట్టి యక్షయసుకృతదానము సేయుచుండిరనుట కొక యాధార మగపడుచున్నది. క్రీ. శ. ౧౭౨౮ సం॥ నాటి యొకశాసనమువల్ల విశ్వేశ్వర గురువులు అను శైవాచార్యులొకఁడు "తమకు అక్షయసుకృతం అవునట్టుగాను" 'కాలోచితమూల్యం పెట్టి క్రియంకొన్న క్షేత్రం' భీమవరపు 'భీమేశ్వరప్రాకారంలోని మూలస్థానం సిద్ధేశ్వరలింగానకు' సమర్పించినట్లు తెలియుచున్నది.4 కావున, అక్షయసుకృతధర్మములను జీవదశయం దున్నప్పుడుకూడ సేయుటకలదని తలఁచవలసియున్నది; కాని జీవదశయందున్న వారి యక్షయసుకృతము కొఱకుఁ జేయబడిన దానములను దెలియజేయు శాసనము లరుదు. నాయెఱిఁగినంతవఱకును అట్టిశాసన మిదియే. మఱియును నీవిశ్వేశ్వర

3 *J.A.H.R.S.*, XI, p. 203.
4 *S.I.I.*, V. Nos. 52, 57.

గురువులు సన్యాశి యైనట్లు తోఁచుచున్నది. అగునేని నిజమరణానంతర మట్టిదానమును
సేయువా రుండరని తలఁచి పుణ్యలోకావాప్తికొఱకు జీవించియుండగనే తానే యట్టి
దానమును జేసుకొని యుండవచ్చును. బ్రతికియుండగనే తమ యంత్యకర్మలను శ్రాద్ధ
ములను జేసుకొనువా రిప్పుడును లేకపోలేదు. కావున, కుమారగిరి రెడ్డి క్రీ.శ. ౧౪౦౫ వ
సం॥నకు తరువాత జీవించియుండెననుటకు సంశయాస్పదముకాని సాక్ష్యము బయల్పడు
వఱకును అతఁడు ఈ సంవత్సరమునకు పూర్వమే గతించెనని తలఁచుట యుచితము.
అట్టి తలంపసమంజసము కాదు. ఏలన కొన్ని శాసనములవల్ల కుమారగిరి
క్రీ. శ. ౧౪౦౫ వ సం॥నకు పూర్వమే మృతియుంది యుండునను నూహ పొడము
చున్నది. క్రీ. శ. ౧౪౧౦ వ సం॥ నాటి కాటయవేముని యమోఘబలశాసనమున
"ఆకొమరగిరయ్యంగారే ఈ కొమరగిరయ్యంగారై అవతరించిన ఈ కొమరగిరయ్యం
గారికి" అను నర్థవంతమైన వాక్య మొకటి గానవచ్చుచున్నది.[5] ఇచ్చట 'ఆ', 'ఈ' లును
'అవతరించిన' యను మాటయును పరామర్శించదగినవి. 'ఆ', 'ఈ' లు అపరోక్ష
పరోక్ష భావములను సూచించును. ఆకుమారగిరయ్యంగా రపరోక్షుఁడు. మృతినందిన
వాఁడేనియు, సన్నిధానమున లేనివాఁడేనియుఁ గావచ్చును. ఈ కుమరగిరయ్యంగారు
పరోక్షుఁడు. శాసనము వేయించినవారియెదుట నున్నవాఁడు. అపరోక్షుఁడైన
'ఆ కొమరగిరయ్యంగారు' పరోక్షుఁడైన 'ఈ కొమరగిరయ్యంగారై అవతరించెనట.
అవతరించుట యనఁగా జన్మాంతరము నంది పుట్టుట. కావున 'ఆ కుమరగిరయ్యంగారు
ఈ కుమరగిరయ్యంగారై అవతరించిన' అనుటవల్ల ఆ కుమారగిరయ్యంగారు మృతినంది
జన్మాంతరమెత్తి ఈ కుమారగిరయ్యంగారై పుట్టిరని భావము. ఇందు పేర్కొన్న
ఆ'కుమారగిరయ్యంగారు' అనపోత మనుమాంబికల పుత్రుఁడును గొండవీటిరాజును నగు
కుమారగిరిరెడ్డి. ఈ కుమారగిరయ్యంగారు కాటయవేమతల్లాంబికల పుత్రుఁడు. వేముని
యనంతరము రాజమహేంద్రవరమున స్వల్పకాలము రాజ్యముసల్పిన ప్రభువు.
'ఆకుమారగిరయ్యంగారు ఈ కుమారగిరయ్యంగారై అవతరించె' ననఁగా కొండ
వీటి రాజైన కుమారగిరి రెడ్డి మరణము నందిన తరువాత కాటయవేమారెడ్డికి
పుత్రుఁడొకఁడు పుట్టెను. మృతినందిన కుమారగిరిరెడ్డియే జన్మాంతరమెత్తి తనకుఁ గుమా
రుఁడై పుట్టెననియెంచి ఆతని పేరే తన కుమారునకుఁ బెట్టెను. కావున క్రీ॥శ॥ ౧౪౧౦వ॥సం॥
మునకు పూర్వమే కొండవీటి రాజగు కుమారగిరి కాలగతి నందెననియు, తరువాతఁ

---

5 84 of 1915.

దనకుదయించిన పుత్రికా చనిపోయిన రాజుపేరు కాటయవేమఁడు పెట్టెననియును నహోబలశాసనము దెల్పుచున్నది. అప్పటికి పూర్వమిది జరిగి యెంతకాలమాయెనో ఈశాసనమునాధారపఱచుకొని చెప్పటకు వీలుకాదు. కాని ప్రస్తుతవ్యాసమున కాధార మైన నాల్గవశాసన మీ విషయమును వ్యక్తముసేయుచున్నది. ఇందలి పృథమశ్లోకము వల్ల కాటయవేమారెడ్డి పుత్రుఁడగు కుమారగిరిరెడ్డి క్రీ. శ. ౧౪౦౫ వ సంవత్సరమున జననము నందినట్లు తెల్పుచున్నది. ఇందువల్ల కొండవీటిరాజగు కుమారగిరిరెడ్డి తత్పూర్వమే మృతినందెననుట నిశ్చయము. అతని రాజ్యకాలములో కడపటి శాసనము క్రీ. శ. ౧౩౯౪ వ సంవత్సరమునాటిది. తరువాత నితఁడెంతకాలము రాజ్యముచేసెనో తెలియదు. పరంపరగవచ్చు నొక ప్రాచీనచాటువున నితఁడు ౧౨ సంవత్సరములు రాజ్యము సల్పినట్లు తెల్పియున్నది. ఇది నిజమగునేని ఇతని రాజ్యకాల మీ సంవత్సర మునఁనే సమాప్తినంది యుండవలయును. ఇది యెట్లుండినను కొండవీటియందు పెదకోమటి వేమారెడ్డి ప్రభుత్వము క్రీ. శ. ౧౪౦౪ వ వర్షమున బ్రారంభమాయెను.[6] కొంచె మించుమించుగ నాకాలమునుండియే కాటయవేముని పాలనయు రాజమహేంద్రవరమున నారంభమైనట్లే క్రింది మధురపూడి (౪) శాసనమువల్ల తెలియుచున్నది. కావున, కుమారగిరిరెడ్డి క్రీ. శ. ౧౪౦౪ వ సంవత్సరమునకు పూర్వమే మృతినందినట్లు తోఁచు చున్నది.

౧

ద్రాక్షారామభీమేశ్వరుని ఆలయములో పశ్చిమ ప్రాకారం దగ్గర పడియున్న పగిలిపోయినరాతిమీఁద శాసనం:—

అనవోతప్రభోఃపత్నీ సపత్నీధరణీశ్రియోఃా
అనేకసుగుణైశ్లాఘ్యాంబికామనుమాంబికా॥ ౧

కుమారగిరినాథస్య ప్రసాదాత్తనయస్తయోఃా
కుమారవిక్రమోజాతఃా కుమారగిరిభూపతిఃా॥ ౨

శ్రీకీర్తిప్రమదాస్వయంవరపతిఃా శ్రీవీరనారాయణ
స్సోయమ్ తత్ప్రకుమారగిర్యధిపతిఃా ప్రాయేణకీర్తిప్రియఃా॥
కీర్తిశ్రీబహుమానమేవకురుతే మానాదికాదిస్వయం
కీర్తిర్భోగ్యమిదం శ్రియస్సుచరితం తస్యాధవానైపుణమ్॥ ౩

6 A. 13 of 1919—20.

అత్యంతం చిత్రమేతత్ కొమరగిరినృపస్సంగడీరక్షపాలః
సద్యస్సంతోషమాపాదయదపరిమితం చాస్థివా-పరేషాం
నానాదేశక్షితీశవ్రజ ... ...
... ... ౨
.....కుమారగిరిభూపతిః జయతిభోగసంక్రిందసః ౩
కుమారగిరిభూపాలరత్నాకరసుధాకరః
అన్నవోతకుమారేందోర్లోకానందాయవర్ధతే ౪
శ్రిమత్కుమారగిరిభూమిపతేః కుమారో
వీరాన్నపోత నృపతిః.....॥ ౫

౮

పిఠాపురం తా॥ పైకి మ॥ భీమవరంలో మండనారాయణస్వామి అర్చకుడు భావ వరపు జానకిరామాచార్ల వద్ది తామ్రశాసనం నకలు:—

నప్తాకాటయశౌరేః పౌత్రోకుమారస్య కాటవిభుసూనుః
వీరాన్నపోతనృపతేః జామాతా జయతి వేమభూపాలః॥

స్వస్తిశ్రీ శకవరుషంబులు ౧౩౧౩ అగు నేటి ఆంగీరససంవత్సర శు ౧౦ గురు వారమునాటి మకరసంక్రాంతి పుణ్యకాలమందు శ్రీ చాళుక్యభీమవరపు శ్రీ మండె నారాయణస్వామి దేవరల అర్చకులు చిట్టూర్పుల తిరుమలయ్య వెంకటయ్యగారికి కాటమరెడ్డి వేమారెడ్డిగారు తమ తండ్రి కాటమరెడ్డిగారికిన్ని తమ తల్లి దొడ్డసానమ్మ గారికిన్ని అక్షయసుకృతముగాను శ్రీ చాళుక్యభీమవరపు మండనారాయణదేవరలకు నిత్య నైవేద్య దీపారాధనమహోత్సవాలకు తూర్పుపొలములోను సుగతివారి యీడ వనువఖ యెన్నిదిపుట్ల భూమిన్ని లక్ష్మిదేవికి మూడుపుట్ల భూమిన్ని ఆళ్వార్లకు రెండుపుట్ల భూమిన్ని ముప్పై పాడిఆవులున్ను శ్రీరామార్పణముగాను సమర్పిస్తిమి గనుక అందుల ఫలం స్వామికి సమర్పణచేస్తాను మా పుత్రిపౌత్రిపారంపర్యం సుఖాన్న వుండ్డిది. యిది గాక నగరికట్టడ ముక్కసబియ్యము మూడుమానికెల పెసలు రెండుశేర్లన్నర చింత పండు నెయ్యి తవ్వెడు బెల్లము వీశెడు మిన్నులు అడ్డెడున్ను నూనె మూడుమానికెలున్ను దక్షిణాతాంబూలానికి తన్విలేను సమర్పిస్తిమి. యిందు యెవరు తప్పినా కాశీలో గోబ్రాహ్మణవధచేసిన పాపాన బొందుదురు.

కాటమరెడ్డి వేమారెడ్డివార్లు.

మిని వసంతోత్సవము నాచరించినను సామాన్యముగా దీనిని వసంతర్తువునందే నడపు మరు. అట్లుగాదేని వసంతోత్సవ మను పేరు నిరర్థకమగును. దీనిని మధ్యయుగమున నాంధ్రదేశమున వసంతర్తువునందే జరుపుచుండినట్లు తెలియుచున్నది. క్రీ. శ. 14-వ శతాబ్దాంతమున నుండిన కొఱవి గోపరాజు వసంతోత్సవ కాలమును గూర్చి ఇట్లు వ్రాసియున్నాడు:

ఉ. ఇంతుల మానభంగము మ హీరుహపంక్తుల దర్పమూల మ
త్యంతమహోత్సవంబుల విహారము
.....ప్రజల్
సంతసమంద నంతట వసంతమువచ్చె వనాంత భూమికిన్.

—సింహా. 7.7.

గీ. పూజ్యులైనవారిఁ బూజింపకున్న చో
మేలుదొలఁగునండ్రు మేదినీశ
యష్టసిద్ధులాదినగపడ్డవనక నే
డవ్వసంతపూజ కరుగవలయు.

—సింహా. 7:18

కావున వసంతోత్సవమును వసంతర్తువుననే జరుపుచుండిరని పైదానివల్ల తెలియ వచ్చుచున్నది. ఈ యుత్సవమున కధిదేవత వసంతుఁడు. కాలములయందు వసంతకాల ము శ్రేష్ఠతమము. వసంతుఁడు ఋతువుల నేలెడి దొర. వసంతుని బూజించుటవలన కాలాత్మకుఁడైన పరమేశ్వరుఁడు ప్రియమందును. పూజ్యులను బూజింపకుండిన మేలు దొలఁగును. కావున పూజనీయుఁడగు వసంతుని బూజించుట యవసరము.

క. ఇంతియకాదు నరేశ్వర
యింతులతోలువేట ఋతువు లేలెడి ఘనుఁడా
కంతుని ప్రాణసఖుండు వ
సంతుండున్నాఁడు కొలువఁగా జనవలయున్.

క. కాలోవసంతయనువా
క్యాలంకృతి నన్నిఋతువులందధికుఁడు త
త్కాలోచిత పూజలచేఁ
గాలాత్మకుడైన విభుఁడు గడు ప్రియమందున్.

వసంతోత్సవమును, తత్సంబంధమైన వేడుకలను ఉపవనమున జరిపెడివారు(7:19). అందు తియ్యమామిడికింద మంటపము నొక్కదానిని నిర్మించి (3:145), దానిని రంభాస్తంభంబులతోడను (3:172), మించుబట్టల మేలుకట్లతోడను, బంగారు తోరణముల తోడను నలంకరించి తన్మధ్యమున పంచశరాధిదేవతల పట్టులుగా మణివేదికల పంక్తిని నిల్పుదురు. మఱియు నావేదికలను మృగనాభితోడ నలికి, కర్పూరము రంగవల్లికలచే నలంకరించి, పూర్ణకలశము నుంచి వానిని మరువకావృత పర్యంతమును గావించెదరు (3:172). అందు వసంతుని, రతిమన్మథులను, లక్ష్మీనారాయణులను, గౌరీశంకరులను, శచీపురందరులను నెలకొల్పెడివారు (7:26). రాజు నగరినుండి హయారూఢుడై వసంత పూజ యొనర్చుటకు బయలువెడలును (7:22). ఈమహోత్సవమున కాభరణంబులు అంగనలు(7:21). కావున సాలంకృతలగు స్త్రీసముదాయముతోడను, సుగంధద్రవ్యములను మోచి తెచ్చు పరిచారికలతోడను, విటనట పీఠమర్ద విదూషక వైతాళిక వందిబృందంబులతోడను, కవిగాయకశూరాదిజనులతోడను వెడలి (3:140,7:21) మార్గమునకు ఇరుపక్కలను నుత్సవసందర్శనాగతులైన జనులు నిలిచి చూచుచుండ (7:140) భేరులు, శంఖములు మొదలగు మంగళవాద్యములను పెద్దగొరులపై నాసీనులైన వాద్యకాండ్రు మొరయింప (7:21) మహాకోలాహలముతో గూడ జనును. సామంతరాజబృందము ఉపవనమునరాజురాకకై వేచియుండి అతఁడువచ్చినవెంటనే తాము దెచ్చిన కప్పమర్పించెడివారు. మంత్రియంతట వారినిరాజునకు పేరుపేరున నెఱింగించును. రాజు వారిని కుశలమడిగి వీడియము లిప్పించి గౌవించును (7:23, 24). తరువాత మంటపము బ్రవేశించి పైబేరొక్కన్న దేవతలను అర్ఘ్యపాద్య ధూపదీపాదినిడుశోపచారంబులనారాధించి (3:172) పూజింప నారంభించును. అప్పుడు గాయనులుదుందుభిమర్దళములు మొదలయిన తూర్యములను, పంచ మహావాద్యములను (3:172) మ్రోయింప స్త్రీలు ఆటపాటలవినోదమును సూపుదురు.

వసంతఖేలనములు:— ఈ ఖేలనములకు కర్పూరాదిసుగంధద్రవ్యము లుపకరణములు: (1) పూజజరుగునప్పుడును తదనంతరంబును స్త్రీపురుషులొండొరులపై కర్పూరమును (3:172, 173, 174, 175) గంధసారము కస్తూరి, కుంకుమ, హిమాంబువు మొదలగు (హర: 1.305 4.96) సుగంధద్రవ్యములను జల్లుకొనువారు. ఈ సుగంధ ద్రవ్యములను రాజుసేకరించి, వసంతఖేలనములలోబాల్గొనువారికి పంచియిచ్చువాఁడు(4:98). వసంతోత్సవక్రీడయం దత్యంతాసక్తుండును, కర్పూర వసంతరాయ సార్థబిరుదాంకితుం

డును నగు కొండపీటి రెడ్డి రాజు కొమరగిరి నరపాలుని నగర సకల సుగంధద్రవ్యముల నొడగూర్చి యుంచి బండరు ఎొకటి యుండెడిది. దానికి యవచిదేవయ తిప్పయ యను సింహపురి వైశ్యశిఖామణి యధ్యక్షుండు (హర. 1:30). ఇతండు వ్యాపారి. ద్వీపాంతరములకుఁ దనయోడల నంపి సరకులను దెప్పించి భరతఖండములోని నృపాలురకు విక్రయించెడివాఁడు. ఇతఁడు కొమరగిరి కర్పూర వసంతరాయనికి "ప్రతిసంవత్సరోత్సవము నకుం దగిన కస్తూరీకుంకుమఘనసారసంకుమదహిమాంబు కాలాగరు గంధసార పరిభృతి సుగంధద్రవ్యంబు లొడగూర్చె"డివాఁడు (హర: పీఠి. 7). ఇవి యెక్కచోట దొరకు పదార్థములు గావు.

"తరుణాచీని తవాయి గోవరమణాస్థానంబులన్ జందనా
గరుకర్పూర హిమాంబు కుంకుమ రజ:
కస్తూరికా ద్రవ్యముల్ శరధిం గప్పలిజోగులన్ విరివిగా..."

-హర. పీఠి. 27.

దెప్పించి 'కుమారగిర్యధీశ్వరుని వసంతవైభవము సర్వము నొక్కడ నిర్వహించు, (హర. పీఠి. 23) వాఁడు. ఇట్లానీతములయిన పరిమళద్రవ్యములను వసంతోత్సవసమయమున నరుదెంచిన కవిజనబృందంబుల కొసగెఁడివాఁడు (హర. 1.30). (2) సుగంధద్రవ్యములతోఁబాటు వసంతమును గూడ నొండొరులపై జల్లుకొను నాచారము గూడ కలదని తోఁచుచున్నది.

క. "సుందరులగూడి వైభవ
బృందారకపతివసంత పీతాంబరుఁడై
బృందావనమున గోపీ
బృందాన్వితుఁడైన కృష్ణవిధమున నొప్పెన్".

అను (సింహా. 3.176) పద్యమే పైయూహా కాధారము.

(3) వసంతఖేలనములయం దింకొక్కటి జలకేళి. (4) పుష్పావచయము, (5) డాగురుమాతలు, (6) ఉద్యానలూగుట మొదలైనవి మఱికొన్ని.

మఱియు వసంతోత్సవసమయమున పైఁబేరొక్కనఁబడిన క్రీడలయందే కాక విద్యావినోదములయందును కాలముగడపెడివారు. కొమరగిరి యాస్థానమునకు వసంతోత్సవము దిలకించుటకుఁగవులువచ్చెడివారనిశ్రీనాథుఁడు దెల్పుచున్నాఁడు (హర. 1.30). కర్పూర వసంతరాయనివలె ప్రతివర్ష వసంతోత్సవ నిర్వహణమునం దత్యంతాసక్తిగల రాజు ఆంధ్రభోజుఁడగు కృష్ణరాయఁడు. ఈ యుత్సవవేళయం దాతఁడు కవితాగోష్ఠియందు విద్యావినోదములకాలము గడపువాఁడు.

క. ప్రతివర్ష వసంతోత్సవ
ఋతుకాగత సుకవిని కరగుంభిత కావ్య
స్మృతి రోమాంచ విశంకిత
చతురాంతఃపురవధూ పరిసాదనరసికా.

అను ముక్కు తిమ్మనార్యుని పద్యమునుబట్టి ఈవసంతోత్సవసమయమున మిక్కిలి కౌతూహలముతో వచ్చు కవులు రాయనికిఁ దాము విరచించిన కావ్యములను వినిపించు వారు. కవులతోఁ బాటు విద్వాంసులును విద్యానగరమునకువచ్చి రాయనిగూడి విద్వా వ్యాసంగమునఁ బ్రొద్దుపుచ్చెడివారు. కవిపండితగోష్ఠులయందేగాక నాటక ప్రదర్శనము లయందును కాలము గడచెడిది. వసంతోత్సవ మప్పుడే విరూపాక్షదేవునికి చైత్రోత్స వము సాగుచుండెడిది. అప్పుడు ప్రదర్శనార్థము రూపకములను కవులు నూతనముగ రచించి తెచ్చువారు. కృష్ణరాయవిరచితమునాఁ బడు జాంబవతీకళ్యాణము విరూపాక్షుని ముందు వసంతోత్సవసమయమునఁ బ్రదర్శించుటకు ప్రాసినదే. జాంబవతీ కళ్యాణమే గాక వసంతోత్సవమునఁ బ్రదర్శించుటకు వ్రాసినవి మఱికొన్ని నాటికలును, ప్రహసన ములును గూడ కలవు. అందు విద్యారణ్యుని శిష్యుఁడగు వామనభట్టబాణుఁడు వ్రాసిన శృంగారభూషణ మొక్కటి. దీనిఁ జూడవచ్చిన విద్వాంసులను బాణుఁ డిట్లు వర్ణించి యున్నాఁడు.

రతితంత్ర దేశికానాం
రతిపతి నిగమాస్త్ర వావదూకానామ్,
వైదగ్ధ్యభూషణానా
మేషా పరిషత్సమాగతా విదుషామ్.

వసంతోత్సవకాలమునఁ బ్రదర్శింపఁదగిన నాటకము శృంగారభూషణము. త న్నాటకమునుఁ జూడ నరుదెంచిన ప్రేక్షక లిట్టి లక్షణములు గలవారలుగానే గదా యుండవలయును? అరుణగిరినాథ ప్రణీతమగు సోమవల్లీ యోగానంద ప్రహసనము మఱియొకటి. ఇందు శృంగారమును పచ్చిబూతులతో వర్ణించినాఁ డీకవిసార్వభౌముఁడు. కావున వసంతోత్సవము క్రీడాప్రధానమేయైనను కళాభివృద్ధికికూడ కారణమైనది. వసం తరాయని వసంతోత్సవాసక్తి నాట్యసంగీతశాస్త్రములకు ఊత ఇచ్చినది. వసంతరాజీయ సంగీతచింతామణ్యాదిగ్రంథములయుత్పత్తికి బీజములను నాటినది. అట్లే యాంధ్రభోజుని వసంతానురాగము ఆంధ్ర ప్రబంధనిర్మాణమునకును సంగీతసూర్యోదయ, స్వరమేళకళా నిధ్యాదిగ్రంథరచనకును బురికొల్పినది.

4

పిఠాపురం తా॥లో చేరిన మువ్వజే తొట్లేపు అనే గ్రామకరణము వైదికి చివుకుల వీరన్న గారివద్దవున్న తాంబ్రశాసనముయొక్క నకలు.

శ్రీ కోరొ్కండపతి ర్మ్మహోత్సవ గదా శంఖాది భృద్రక్షకః
శ్రీ లక్ష్మీనరసింహానామకహరిః భక్తాభివేష్ట(?)పరిదః
వామాంకస్థరమా పరీతవిభవః పద్మాసనస్థో జగ
న్నాథః శ్రీ కొమరాద్రిరెడ్డి జనానాభీష్టోజయత్యచ్యుతః॥ ౧
శ్రీ శాకేగిరినేత్రవహ్ని శశిభగ్ణ్యేశరద్యుత్తమే
కృష్ణే పార్థివనామ్ని వారేగురో ఫాల్గుణే
శ్రీ కోరొ్కండ హరేర్మ్మదేదత భరద్వాజాయనాసత్యవత్
ఖ్యాతాయా కరణోద్య బాధకయుతం వశ్చైక భోగ్యాభిలమ్॥ ౨
ధన్యః చివుకుల మాధవాయ విదుషే తొట్లే డభిఖ్యాంచితం
ఆచంద్రార్కమ గారవస్తు సహితం వేదార్థవిత్ ధీమతే
పితొర్రిస్త తున్నకృతాయ కాటమసుతోమారస్య పౌతొర్రి (హ్యదాత్)
గ్రామం కాటమరెడ్డి వంశతరణిః శ్రీ వేమభూపాలకః ౩
స్వదాత్తాద్విగుణం పుణ్యపరదత్తాను పాలనమ్॥

3

పిఠాపురం తాలూకా పైకిమ॥ తొరేడు గ్రామం కింద మజరామదురపూడికి దక్షిణభాగం చెరువు లోతట్టున పాతివున్న శిలాశాసనం నకలు:—

స్వస్తి శ్రీ శకవరుషంబులు ౧౩౭౭ అగు నేటి తారణసంవత్సర పుష్య బ॥ ౧౦ గురువారమునాటి మకరసంక్రాంతి పుణ్యకాలమునందు కాటమరెడ్డి వేమారెడ్డిగారు తమ కులస్వామి అయిన కొమరగిరి రెడ్డిగారికి అక్షయసుకృత మౌనట్టుగాను మదుర పూడి కొమరగిరివరదుని పేరను వేదాద్రి శ్రీ నరసింహదేవరకు ఆచంద్రార్కస్థాయి గాను ధారవోసి సమర్పణచేసిరి. మంగళమహాశ్రీ.

234

వసంతోత్సవము.

డాక్టరు. వేలటూరి వెంకటరమణయ్య,
రీడర్: మద్రాసు యూనివర్సిటీ.

ఇది ప్రాచీనకాలమునుండియు హిందువు లాచరించు వార్షికోత్సవముల యందొకటి. మధ్యయుగమున దాక్షిణాత్య హిందూరాజులు ఈ యుత్సవమును మహావైభవముతో ప్రతివర్షమును నడిపెడివారు. వాత్స్యాయనకామసూత్రముల యందిది 'సువసంతక' మనియు, 'మదనోత్సవ' మనియుఁ బేర్కొనఁబడినది. "సూ: 206. యత్ర రాత్రిః, కౌముదీజాగరః, సువసంతకః,...మదనోత్సవః" ఇత్యాది. ఇందుపై సంస్కృతవ్యాఖ్య-"సువసంతక ఇతి: సువసంతో మదనోత్సవః, తత్ర నృత్త గీతవాద్య ప్రాయాః క్రీడాః ఏతామహిమాన్యాః క్రీడాః-దేశ్యాఆహ" అని మఱియు, దీనినే ఇంచుకంత విపులీకరించి బ్ర. శ్రీ. పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు తెనుఁగున ఇట్లు వ్రాసియున్నారు:

"సువసంతకము: సువసంతక మనఁగా మదనోత్సవము. ఈ యుత్సవమును తొమ్మిది దినములు జరుపుదురు. ఈ తొమ్మిది దినములను వసంతరాత్రి లనియు, వాసంతనవరాత్రిము లనియు నందురు. ఈ యుత్సవసందర్భమునందు ప్రతిదినము నృత్యములు, నాట్యములు, పాటకచ్చేరీలు మున్నగు నుత్సవముల నన్నిటిని జరుపుచుందురు. ప్రాచీనులగు భారతీయ రాజవరులు ఈ యుత్సవ సందర్భములందే పండితగోష్ఠులను, శాస్త్రవిచారణలను, నాటకప్రదర్శనములను జరుపుచుండెడివారు. మొత్తము మీఁద నీ యుత్సవములందు సంగీతకమే ప్రధానము. ఏ తత్సూచకముగ వసంతరాగమని యొకరాగమును మేళకర్తలు కావించినారు. ఇంతవఱకును చెప్పిన యీ మూఁడును మహిమాన్యములగు క్రీడలు. అనఁగా వ్రతోత్సవసందర్భములందు ఆచరించునట్టి క్రీడావిశేషములని భావము...సువసంతకమును కొందఱు మాఘశుక్లపంచమిని నాచరింతురు."
(వా. కా. సూ. ఆర్య్భారతీ గ్రంథమాలిక. కు 2 పు 137.)

పైనుదాహరింపఁబడిన సంస్కృత వ్యాఖ్యయందు లేని సమాచారమును శ్రీ ఆదినారాయణశాస్త్రిగారే యే గ్రంథములనుండి కోర్కీకరించిరో తెల్పియుండిన పరిశోధకులకు సహకారిగ నుండెడిది. శాస్త్రిగారు వ్రాసినట్లు ఏకొందఱో మాఘశుక్ల పంచ

పామనభట్ట బాణుడు

సాగి వెంకటనరసింహము, ఎం. ఏ.

ఉపోద్ఘాతము: సంస్కృతాంధ్రవాఙ్మయములను రసజ్ఞశిఖామణు లగు రెడ్డి చక్రవర్తులు సమానగౌరవముతోఁ బోషించిరనుట ఎల్లరకుఁ దెలిసిన విషయమే. అయి నను ఆకాలపుఁ బరిస్థితుల ననుసరించి యాంధ్రమునకంటె సంస్కృతమునకే పూజల కెక్కువ గౌరవముండెడి దనుట నిర్వివాదాంశము. ఇట్టి సంస్కృత ప్రాముఖ్య మనాది నుండియు భారతజాతీయ జీవనమున మనకు గోచరించుచునే యున్నది. రెడ్డిరాజు లును విశేషముగా సంస్కృతకావ్యపోత్సాహకులై స్వయముగా సంస్కృత కావ్యనిర్మా తలై ప్రసిద్ధి వడసిరి. ఎఱ్ఱాప్రగడ, శ్రీనాథుఁడు మొదలగు నాంధ్రకవులు వారిచే బోషింపఁబడిరనియు సింగనఅన్నయాది మంత్రిసత్తముల మూలమున తెలుగుకవులకు ఆదరము లభించెననియు నాంధ్రకావ్యములు ప్రదర్శించుచున్నవి.

రెడ్డిరాజులసంస్కృతభాషాభిమానము, అద్వితీయమని వారిదానశాసనములును వారు స్వయముగా వ్రాసిన సంస్కృతకావ్యములును చాటుచున్నవి. అనపోత, అనవేమ మహాపాలురకాలమున వారియాస్థానకవియగు బాలసరస్వతి వారియాజ్ఞచే బెక్కుశాస నములను వ్రాసెను. ఆకాలమునందలి శాసనములన్నియు మనోహరములైన సంస్కృత శ్లోకములతోఁ రాజవంశాదిప్రశంసచేయుచుండెను. ఇఁక దానప్రతిగ్రహీతలలో దిగ్దంతుల వంటి సంస్కృతపండితులు గలరు. శ్రీనాథుని సంస్కృతపాండిత్యము రెడ్డిరాజులయాస్థా నమున నాతనికి మొట్టమొదట, స్థానము లభింపఁజేసినదని తోఁచుచున్నది. అతని తెలుగుకృతులలో కాశీఖండముతప్ప మిగిలినవి మంత్రులు గ్రహించిరేగాని రాజులు గ్రహింపలేదు. ఆస్థానకవి యను గౌరవము గూడ సంస్కృతకవులకే లభించినట్లు కాన్పించుచున్నది.

రెడ్డిరాజులసంస్కృత వాఙ్మయాభిమానము వారిగ్రంథములలోనే కాననగును. ఇందు కూటయవేమారెడ్డివ్రాసిన, కాళిదాసనాటకత్రయ వ్యాఖ్య, కుమారగిరీయమను పేరిడి అగ్రస్థానము వహించుచున్నది. ఇఁక పెదకోమటి వేమారెడ్డి వైదుష్యము నాతని సర్వజ్ఞచక్రవర్తి యనుబిరుదమే చాటుచున్నది. అతని వ్యాఖ్యలు శృంగారదీపిక, సప్త శతసారటీక మొదలగునవి. సాహిత్యచింతామణి యతని యలంకారగ్రంథము. అందు

"మమైవ కావ్యే" "మమైవ భాణే" అనుటచే నతఁడు పెక్కు-కావ్యములు వ్రాసె ననుట నిక్కువము. అట్టిచక్రవర్తిసఁ ఆస్థానకవీశ్వరుఁడైన వామన భట్టబాణుఁడను కవి చంద్రు నుద్దేశించి యీవ్యాసమును వ్రాయుచున్నాను.

ఆధారములు: వామనభట్టబాణుఁడు వ్రాసిన పార్వతీపరిణయము బాణకృతి యని పూర్వము (వాఙ్మయ చరిత్రము లారంభమైన కాలమునఁ) గొందఱు తలఁచిరి. కాని దక్షిణదేశగ్రంథాలయములనుఁ బరిశోధకులు వీక్షించినపిదప ఆ సంశయము వీడి పోయెను. శ్రీరంగమున వాణీవిలాస సంస్కృత గ్రంథమాలలో మొదటిదిగా 'పార్వతీ పరిణయము'ను, పదునారవదిగా వేమభూపాలచరితమునుఁబ్రకటింపఁబడినవి. బొంబాయి నిర్ణయసాగర ముద్రణాలయమున, కావ్యమాల ఏబదియెనిమిదవకుసుమముగా శృంగార భూషణభాణము ప్రకటితమైనది. రఘునాథాభ్యుదయము, నలాభ్యుదయము ననుకావ్య ములను శబ్దరత్నాకరము, శబ్దచంద్రిక యను నిఘంటువులను, హంససందేశ మను ఖండ కావ్యమును స్వయముగా జూచితిమనియు, ఇంకను రెండు మూడు గ్రంథము లెఱుఁగ వచ్చుచున్నవనియు, వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ 'శృంగార శ్రీనాథమున' వ్రాసి యున్నారు. ఇందు నలాభ్యుదయము తిరువాన్కూరులోఁ బ్రకటింపఁబడినది. శ్రీనాథుని భీమఖండమునుండియు, వామనభట్టబాణుని వేమభూపాలచరితమునుండియుఁ గొలఁదిగ పోలికలనుఁ జూపు వ్యాసము నొకదానిని కురుగంటి సీతారామయ్యగారు భారతి 1936 మే సంచికలో వ్రాసిరి. ఇంకను సంస్కృత వాఙ్మయ చరిత్రములయందు 'కీతు' 'కృష్ణ మాచార్యార్' ప్రభృతు లీకవిని పేర్కొనిరి.

కవి వంశాదులు: ఈ కవిది వత్సవంశము. పేరు వామనుఁడు. వత్సవంశజుఁడైన బాణునికవిత్వమువంటి కవిత్వముగలవాఁడు గావున నితనికి భట్టబాణుఁ డను బిరుదము లభించెను. ఈతఁడు వరదాగ్నిచిత్తులపౌత్రుఁడు. కోమటియూజ్వపుత్రుఁడు. విజయనగర మహానగరస్థాపనాచార్యుఁ డగు విద్యారణ్యుఁ డీయన గురువు. ఈయంశములు శబ్దచం ద్రికాశబ్దరత్నాకరారంభములం దిట్లుఁ బేర్కొనఁబడినవి.

"విద్యారణ్యగురూన్, సార్వభౌమాద్యఖిల సత్కవీన్
నమస్కృత్యాథ బాణేన క్రియతే శబ్దచంద్రికా
వరదాగ్నిచితః పాత్రిః పుత్రిః కోమటియజ్వనః
జాగర్తివామనోబాణో వత్సవంశశిఖామణిః."

ఇతఁడు విజయనగరమున కొంతకాలముండినట్లు శృంగారభూషణభాణము'చాటు చున్నది. విరూపాక్షచైత్రయాత్రాసమయమున విలాసశేఖరుఁ డను సరసుఁడు విజయ

నగరపుభోగపువీథినివర్ణించినట్లాభాణమున వ్రాసిఉండుటచే నితఁడు తన విజయనగరాను భవమును, పెదకోమటి వేమారెడ్డిచే బాలింపఁబడుచుండిన కొండవీడు చేరినతరువాత వ్రాసినాఁడని తలఁచుచున్నాను. ఈ భాణమును విజయనగరములోనే వ్రాసెనని కొందరనిరి గాని యందు అతనిఉత్తమస్థితి పేర్కొనఁబడియుండుటచే యది తరువాతి రచన మనవచ్చును. విజయనగరమందే యతఁడంత ప్రశంసనీయుఁడై యుండెననుటకుఁదార్ఢ్యాణములు లేవు.

చూడుఁడు. భాణమున,

"సౌభాగ్యస్య నిధిఃశ్రుతస్య వసతి ర్విద్యావధూనాం వరో
లక్ష్మ్యాఃకేలిగృహం ప్రసూతిభవనం శీలస్య కీర్తేః పదమ్।
నిస్సామాన్యవికాసయా కవితయా జాగర్తి వత్సాన్వయఃశ్రీమాన్ వామనభట్ట బాణసుకవిఃసాహిత్యచూడామణిఃll"

విజయనగర సామ్రాజ్యమున విశేషముగా వినఁబడనట్టియు, కొండవీటి సామ్రాజ్యమున సుప్రసిద్ధమైనట్టియు, కోమటి నామ మీతని తండ్రికుండుటఁ బట్టియు నితరాంతరంగికసాక్ష్యములవలనను, ఇతఁడు కొండవీటిసీమయందు జన్మించియుండుననియు, ప్రసిద్ధమైన విజయనగరమున జగత్ప్రఖ్యాతులైన విద్యారణ్యుల సేవించి, కొంతకాలమచ్చట డిండిమసార్వభౌమాదికవుల నాశ్రయించి, మరల కొండవీడుచేరి రాజాదరణముఁ బొంది యాస్థానకవి యయ్యెననియు నేనూహించుచున్నాను. ఇది యింతను నిశ్చితమని చెప్పఁజాలను. ఎటులైనను కొండవీటనున్నకాలమున నాతఁడు వయస్సుమీరినవాఁడై యుండునని, అతని వీరనారాయణచరితమును (అనఁగా వేమభూపాలచరితము)బట్టిచెప్పవచ్చును.

శ్రీనాథుఁడప్పుడు విద్యాధికారిగను, శాసనాధికారిగను నుండినను, వామనునికే యెక్కువ గౌరవముండెనని తోచుచున్నది. ఈసందర్భమున విద్యాధికారి యనగా పండితపరీక్షార్థము శ్రీనాథుఁడు విద్యాధికారిగాని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తలచినట్లు విద్యాశాఖాధికారి (Director of Public Instruction) అనుట సమంజసము గాదు. అట్లనుటకు తగిన యాధార మేమియు లేదు. రాజు చిత్తము ననుసరించి వామనునకు వినయము చూపుచుండియు, శ్రీనాథుఁడు నిద్యామాత్సర్యముచేఁ గాబోలు తనగ్రంథములలో నాతనిఁ బేర్కొనలేదు. డిండిమునివలె వామను నెమర్కొనుటకు వీలులేదయ్యెను. కాని ఆస్థానకవి కృతి యెల్లరకు గ్రాహ్యమైనదగుటచే స్వకృతియైన శాసనమునందు శ్రీ

నాథుఁడు, వేమభూపాల చరితమునందు వామనుఁడు చేసినరాజప్రశంసను చేర్చవలసి వచ్చెను. అది ఇట్లు

శ్లో॥ చూడామణి ర్న్మృపాణాం దుర్మతి పరిపంథి శిఖరిదంభోలిః
సర్వజ్ఞచక్రవర్తీ పెద్దకోమటి వేమభూపతిర్జయతి.

పెద్దకోమటివేమారెడ్డి క్రీ.శ. సుమారు 1404-1420 సంవత్సరమువఱకురాజ్యము చేసినట్లు, శాసనములవలనఁ దెలియనుగావున నప్పటికి వృద్ధుఁడైన వామనుఁడు, తన బాల్యమును, యౌవనమును విజయనగరమున 14-వ శతాబ్దాంతిమభాగమును గడిపి ఉండుననుట తగియున్నది. వామనునిపేరుగల 1441 సం॥ తామ్రశాసన మొకటి కలదు.♦

వామనభాణుని కృతులు:—

ఇతనిగ్రంథములనుబట్టియు, తదాదులయందలి గంభీరములైన ప్రతిజ్ఞలనుబట్టియు నితఁడు గొప్ప పండితకవియనుట స్పష్టము. వేమభూపాలచరితాంతిమశ్లోకమునుజూడుడు.

గాథాస్తథాగతా, వోదధతు వితథతాం తార్కికాస్తత్త్వవిద్భిః
సతాం సతాం సభ మాధ్వం ఫణిఫణితిజుషోవః కృతం ప్రక్రియాభిః
భూమ్నాం సాహిత్య సీమ్నామధిభువి భువనే వామనే భట్టబాణే
దీవ్యత్యస్మిన్ కవీంద్రే జహిత జహిత భోః కద్వదా విద్వదాస్థామ్.

ఈతఁడు పద్యకావ్యములు, నాటకములు, భాణములు, గద్యకావ్యములు నిఘంటువులు మొదలగ నన్ని ముఖములను తన ఘనతను వ్యక్తపరచెను. ఇతని కావ్యములెన్ని కాలవాహినిలోఁ బడిపోయినవో తెలియదు.

నలాభ్యుదయము: ఈకావ్యము గణపతిశాస్త్రిగారిచే సంపాదితము. తిరువాన్కూరు గ్రంథమాలలోఁ బ్రకటితము. 8 ఆశ్వాసములగ్రంథము. 9-వ ఆశ్వాసములో 3-వ పద్యముతో ప్రాతప్రతి ఆగిపోవుచున్నదఁట.

రఘునాథ చరిత్రము. 30 ఆశ్వాసముల కావ్యము. తంజావూరు కేటలాగులో VI 2634 సంఖ్యగలదిగాఁ బేర్కొనఁబడినది.

హంససందేశము: ఇది మేఘసందేశమునకు నకలు.

♦ ఒక శాసనము నకలు లోకల్ రికార్డు 46 వాల్యూములో నున్నది. అనుబంధములోమూలము చేర్పబడినది. —సంపాదకుడు.

కనకలేఖ: నాలుగంకములనాటకము. ఇది వీరవర్మకుమార్తెయైన కనకలేఖతో వ్యాసవర్మవివాహమును వర్ణించును. ఋషిశాపముచే నీదంపతులు మానవజన్మ మెత్తిన గంధర్వులు. (కుప్పస్వామిశాస్త్రిగారి రిపోర్టు 1919-21-2).

బృహత్కథామంజరి: కాదంబరీకథకు సంబంధించిన భాగముమాత్రము కలదు. ఇది అడయారు గ్రంథాలయములోఁ గలదట. నెం. II. 4. ఈకథనే బాణుఁ డాధారముచేసికొని కాదంబరి వ్రాసినాఁడని గ్రంథముచివర నున్నది. ఇది బాణకృతియని యుండుటచే వామనుఁడే దీనిని వ్రాసియుండవలయునని తోఁచుచున్నది. క్షేమేంద్రుని బృహత్కథామంజరిలో నిట్టికథ లేదు.

శబ్దచంద్రిక: (తంజావూరు కేటలాగు III 3380) ఇది యొక నిఘంటువు.

శబ్దరత్నాకరి: (అడయారు గ్రంథాలయము II 16) ఇదియు నట్టిదే.

పైనుదహరించినవానిలో నలాభ్యుదయముదక్క నన్నియు నముద్రితములే. ఇవియమ్. కృష్ణమాచార్యులవారి సంస్కృత వాఙ్మయచరిత్రమునఁ బేర్కొనఁబడినవి.

మిగిలిన ముద్రితగ్రంథములలో పార్వతీపరిణయ మనునాటక మొకటి కలదు. అది బాణకవి గ్రంథ మనుకొనుటచే దానికి కొంత ప్రశంసవచ్చినది. కాని బాణుని ప్రతిభను అది వ్యక్తపఱచుట లేదు. ఇప్పుడది బాణునిది గాదని తేలినదిగావున దాని నిక ఆవిధముగా తలఁచువారుండరు. ఐనను వామనబాణుని గూర్చిన వ్యాసమునందు దీనికిఁ గొంచెము తావు గలదు.

కథాసంగ్రహము:—

నారదుఁడు హిమగిరికి వచ్చును - హిమవంతుఁడు పరిజనులయెదుట పార్వతికిఁ బెండ్లియాడు వచ్చినదనును. 'ఆభోగశాలి కుచకుట్మల మాయతాక్ష్యా' ఇత్యాది జగు ప్నాకరవర్ణన మిచట గలదు. నారదుఁడు శివునిసేవింపఁ బార్వతిని నియోగింపు మనును. హిమవంతుఁడు వల్లెయనగా నారదుఁడు, 'ఉపక్షిప్తం బీజం' అనును. ఇది ప్రథమాంకము. ద్వితీయాంకము— వాస్తవిక రంభతో పార్వతి శివుని నారాధించు చున్నదని చెప్పును. ఇంద్రసభలో శివుని జయింప కాముని ప్రతిజ్ఞ. తృతీయాంకము— మన్మథుని ప్రతిజ్ఞ నెరవేరును. శివుఁ డంతర్ధాన మగును. పార్వతి విరహము. చతుర్థాంకము— శంకరుఁడు కపటవటువుగా వచ్చి పార్వతియెదుట శివనింద గావించి తిరస్కృతుఁ డగును. పంచమాంకమున వివాహము వర్ణింపఁబడినది. చివరకు నారదునితో హిమవంతుఁ డిట్లనును.

'భవదుపయోక్తృప్రస్య ఫలమిదం బీజస్య' అనగా ఇది నీవు నాటినబీజమునకు ఫలమనిఅర్థము ఈనాటకకథ కుమారసంభవకావ్యము ననుసరించి యున్నది. కుమార సంభవమునుండి కొన్ని భావములు గూడ యథాస్థితముగ గ్రహింపఁబడినవి. ఉదాహరణము—

"స కామః కామ్యకే సముధత్త మనోహరం బాణమ్"

పార్వతీ పరిణయము.

సంమోహనం నామచ పుష్పధన్వా ధనుష్య మోఘం సమధత్తబాణం.

కుమారసంభవము.

(2) "దనుజోవా మనుజోవా మునిరపివా ముగ్ధచంద్రచూడోవా
సురలోక సుందరీణాం సభవతుబద్ధ కటాక్ష శృంఖలయా.

పార్వతీ పరిణయము.

కుర్యాం హరస్యాపి పినాకపాణే ర్ధైర్యచ్యుతిం కే మమధన్వినోఽన్యే"॥

కుమారసంభవము.

బాణుని యనుకరణమున కొక తారాక్షణము.

"యథాయథా సమాపత్తి దూతా వరాణాం
వరాకీ లజ్జామూనేవ చింతా తథాతథా నితరాం
ప్రవిశతి మే హృదయమ్—హర్ష చఁతమ్
కుచయుగలం పరిణద్ధం యదాయదా వృద్ధిమేతి తన్వంగ్యాఃి
వరచింతాహృతమన స్తథా తథా కార్శ్యమేతిమే గాత్రమ్".

పార్వతీ పరిణయము.

ఇందలి కథానిర్మాణమునందు చమత్కార మేమియు లేదు. ప్రస్తావన రత్నావళీనాటకము ననుకరించును. శైలి మనోహరముగ నున్నను ప్రత్యేకముగ ప్రశంసింప వలసిన దేదియు నందులేదు.

శృంగారభూషణభాణము: భాణలక్షణము ననుసరించి ఇందొక్కటే అంకము. ఒక్కటే పాత్రము. శృంగారము రసము. తానే ప్రశ్నించి ఇతరులప్రత్యుత్తరముల ననువదించుకొని సమాధానముచెప్పుటతో సంభాషణము నిర్వహింపఁబడును.

రాజపురుషులు, సైన్యములు, ధనికులు, విటులు బహుళముగా నాశ్రయించుచుండిన యాకాలపు విద్యానగరపు భోగపు వీధిని వర్ణించుటయే దీని సారాంశము. నాయకుఁడు విలాసపురుషుఁడైన విలాసశేఖరుఁడు. ఆకాలపుపరిస్థితులనెఱుంగుట కుపకరించునని కథాసంగ్రహము నిచ్చెదను. సమయము విరూపాక్షునిచైత్రయాత్రామహోత్సవమట.

శ్రీనాథునివీథినాటకము, రావిపాటి త్రిపురాంతకుని ప్రేమాభిరామము గట్టివి. అందు పాత్రలిద్దరు. వర్ణనలొక్క వీథులేగాక పెక్కు-విషయములను దెలుపునవి. అందు శృంగార మింత పచ్చిగా నుండదు. కోడిపుంజులు, పొట్టేళ్ళపందెములు, రెంటను సమానముగానే ఉండును., ఇందు నాందినుండి భరతవాక్యమువరకు శృంగారోపాసనమే. అందు కొంత యితర ప్రశంస యున్నది. రంగ మోరుగల్లుపురము.

ఇక కథలోనికి వత్తము. సూత్రధారపారిపార్శ్వకులు, శృంగారప్రశంస, కథా సూచనము మొదలగునవి చేయగా విలాసశేఖరుడు ప్రాతఃకాలమున తనప్రియభోగిని యింటినుండి లేచి వేశవాటమున బయలుదేరి నడచుచు సాయంకాలమునకు కనకమం జరి కూతురైన యనంగమంజరి ప్రథమార్తవమహోత్సవమున కందుకొనవలయునని సంకల్పించును. ఇదె ఈక్రింది శ్లోకములోఁ జెప్పఁబడినది.

"దివసమఖిలం నీత్వాతాం తాం విలోకచమత్కృతాం
ముదితహృదయః సాయం గంతా సఖీమహమీక్షితుమ్"

ముందొక హర్మ్యముపై 'మలయవతి' యుండగా దానితో మచ్చటాడినట్లు నటించును. అంత కలావతి కూతురు కమలవతి ఇంటియరుగుమీదఁ గూర్చుండియుండుటఁ గాంచును. ఆపె మలయగంధుని పెండ్లిసంపి మాధవగంధుని రప్పించినదట. అయిల్లు గడచి యొక యింట మాధవుని కొడుకు మందారకుడుండ వానిని హెచ్చరించును. అతఁడు యజ్ఞమునకై తండ్రిదాచిన ధనమునుదెచ్చి మన్మథసత్రమున దీక్షితుఁడయ్యెనఁట. తర్వాత పూర్వానుభూతయైన రత్నావలిని తాంబూలగ్రహణముచే నాదరించి, కనకలతాకామం దకులను బ్రోత్సహించి, ఇందుమతిచేయు కందుకక్రీడ (బంతియాట) గాంచి, జార గ్రహగృహీతయైన తల్లిచేమేడమీద నిర్బంధింపఁబడినవాసంతికనుసంభావించును. పిదప ధనమిత్రుని నేరమునకై పూదండతోఁ గొట్టుచున్న కలకంఠిని మందలించి, బాలచంద్రికకు గణదత్తుడు నేర్పుచున్న నృత్యమును గాంచి, డోలోత్సవమున మందారికా మకరందులను గాంచును. అచ్చట మందారిక పాడుచున్న హిండోలాగానమును మెచ్చుకొనును. ఆపైన విలాసవతి యనునది విటశేఖరునితో నాడుచున్న అక్షద్యూతమును దిలకించును. ఇప్పటికి మధ్యాహ్నమైనందున మనకథానాయకుఁడు చంద్రావతీమందిరో ద్యానమున కొంచెము విశ్రాంతి బొందును. అటనుండి లేచి వేత్రవతీగృహమును, పొట్టేళ్ళ పందెమును, కోడిపోరును, మల్లయుద్ధమును (కుస్తీ) చూచి, మాలతికొరకు

మాధవసేన, చంద్రసేనుల ఖడ్గయుద్ధమును జూచును. అందు చంద్రసేనుఁడు జయించి యభినందితుఁ డగును. తరువాత యింటిలో మత్తకోకిల కూతురు మంజుభాషిణి గాథను పాడగా విని ఆనందించి, "కింకిం నకరోతి గీత మబలానాం" అనును.

ఇప్పటికి పొద్దు గుంకవచ్చినది. కామమంజరి యిల్లు వర్ణించి, అనంగమంజరి పీఠముపైఁ గూర్చుండియుండ కన్నులపండువుగాఁజూచును. "సఖికిమతః పరేణానందేన" అని భరతవాక్యము.

ఇందు శైలినిగూర్చి విశేషముగా వ్రాయదగినది లేదు. పూర్వకవుల పోకడలను జక్కగ ననుకరించినా డనవచ్చును. కథావిశేషము తెలియనే తెలిసినది.

శైలి కొక్క ఉదాహరణము.

'ఉపదిశతి లోచనం తే కాముకలోకస్య కిమపి కౌటిల్యం'

దీనితో పూర్వకవిరచితము, 'ఉపదిశతి కామినీనాం యౌవనమద ఏవ లలితాని' అను నది పోల్చవచ్చును.

ఇతని కవితకు మెచ్చి పడ్భాషావల్లభ, కవిసార్వభౌమ అను రెండు బిరుదము లను రాజితని కిచ్చినట్లు తెలియుచున్నది. పాత్రకృతమును నిర్వహించుటలో నితడు పూర్వకవుల కేమాత్రమును తీసిపోడు. పోతుపండెను నుదహరించెదను. చక్కని స్వభావోక్తి.

శ్లో॥ పశ్చాత్కించి దివోపసృత్యమిలితౌ తిర్యఙ్ముఖక్రంధరౌ
శృంగగ్రాహిత లోహశృంఖల ఖలాత్కారకృధామేదురౌ।
కూటాస్థాలన ఘోరమస్తకయుగవ్యాఘూతభీమారవౌ
కుర్వీతౌపరిహతిం విటపరిణిహితౌ మేషౌ సరోషావివా॥

ఈభాణములో నొక్క ముఖ్యాంశమును తెనిగించెదను.

"అహహా ఈమె యెవతె? ముసలిరూపుతో చేతులో నొక పత్రికను బట్టుకొని, ఒక యువకు నీక్షించుచున్నది. అవును. సామెత నిజమే. లంజ ముదిసినకోతి యగును. నిజముగా నీమె తనకు అల్లునివలెనున్న మాధవదత్తునిడబ్బింతయు లాగి "నవమాలిక" ముఖము చూడవద్దని తఱుముచున్నది. పత్రికతీసికొని, ఈ వేత్రవతి కోర్టు కెక్కనున్నది. ఈవిషయమున నేనుగూడ సభ్యుఁడ నయ్యెదను. "ఓ వేత్రవతీ, ఆడదానికి తగిన ట్లింత దారుణమాచరించుచున్నావేమి? ఏమంటివి? అసరసుఁడుగా మాధవదత్తుఁ

డాచరించుచున్నాఁడనియా? అయిన చెప్పుమతని నేరము. 'ఇంట ఆరునెల లల్లుఁడుగా నుండి దమ్మిడి యివ్వ లేదనియా? (అపవారించి) అన్నా! నీపట్టమే మాట్లాడుచున్నానోయి! (ప్రకాశము) విను! వేత్రవతీ! నిజమే మాధవదత్తుఁడు దరిద్రుఁడే, నీకుమార్తె యింక, ఆరునెలలు బాకీయున్నది గదా? ఏమంటివి? ఇది నవ్వులకు సమయము గాదు. పత్రిక చూడుమనియా? (అని పత్రిక తీసికొని చదువుచున్నాడు).

"స్వస్తి మన్మథనామసంవత్సరమున విజయనగరవాసి మాధవదత్తుఁడు వేత్రవతి కూతురు నవమాలికకు వ్రాసి యిచ్చిన పత్రము".

"ఆరుమాసములు నీవుఋణయిచివిగా నుండునియమముతో నేను నూరు నాణెము లిచ్చుటకును, ప్రతినెల జోడు మంచిచీరె లిచ్చునట్లును, రోజు కొత్తదండలు, కస్తూరి కర్పూరపుతాంబూలములు 100 ఇంకను కోరినవన్నియు నిచ్చునట్లును ఒప్పుకొన్నాను."

నాయనా! మాధవదత్తా! వ్రాసియిచ్చిన తరువాత యింక వ్యవహార మేమున్నదోయి? కనుక జవాబు చెప్పు!

ఏమనుచున్నావు! (ఈసిశాచి నన్ను మోసగించి, డబ్బులాగి యింకొకనిని రప్పించుట కీయుపాయము చేయుచున్నదనియా? అందుకని నాచీరెలునాకు తెమ్మనుచున్నావా? "అన్నా! ఈతప్పు మన్నించు! వేత్రవతీ! అల్లునిపిలిచి లోపలికి పొండు!" ఏమనుచున్నారు బావగారిఆజ్ఞ దాటరానిదనియా? సరి! గాని, సాయంకాలము అనంగమంజరి ఉత్సవమునకు రావలెను సుమా!"

వేమభూపాలచరితము:— ఇది వామనభట్ట బాణుని గ్రంథము లన్నింటను మిక్కిలి ముఖ్యమైనది. దీనిని 'ఆఖ్యాయిక' యందురు. బాణు ననుకరించు నుద్దేశముతో నిది వ్రాయబడినది. బాణుఁడు తన చక్రవర్తి పేర హర్షచరిత్రమును వ్రాసినట్లే, ఈకవి తన రాజుపేర నీరనారాయణచరిత మను నామాంతరముగల వేమభూపాలచరితమును వ్రాసెను. హర్షచక్రవర్తి తన యన్నను సంహరించి రాజ్యమునకు వచ్చెనని ప్రతీతి కలదు. దానిని కప్పివేయుటకు బాణుఁడు పెక్కువస్తులు పడినట్లే, దాయాదులను నెట్టివేసి రాజ్యమునకు వచ్చిన పెదకోమటివేమారెడ్డి చరిత్రమును గూడ కొంత కప్పివేసి వ్రాయవలసివచ్చినది. కాని హర్షునిరాజ్యము స్థిరమైనది. అతనికీర్తి దిగంతవిశ్రాంతమైనది. అందువలన నెన్ని యతిశయోక్తులు వాడినను బాణునకు చెల్లిపోయినది. పెదకోమటివేమారెడ్డి కట్లుగాదు. ఒకవైపు రాజమహేంద్రపు రెడ్డిరాజులు తనబంధువులు పక్కలో బల్లెములు. ఒకవంక మహమ్మదీయులు రాజ్యమును మ్రింగుటకు సిద్ధపడి

యుండిరి. వేఱొకవంక వెలమ లనుఁగణము కాలుదువ్వుచుండిరి. పెక్కు ఓటములు తటస్థించెను. ఈస్థితిలో వామనభట్టబాణుఁడు ప్రయోగించిన యతిశయోక్తు లన్నియు నసత్యములక్రింద పరిణమించెను. సకలజగద్దిగ్విజయయాత్ర పరిహాసాస్పదమైనదయ్యెను. బాణు ననుకరించెదనని, బాణుని మించెదనని యెన్ని అంకెలు వేసినను, అవియన్నియు వమ్మైనవి, "పుణ్యైర్యశోలభ్యతే". హర్షచరిత్ర పీఠికవంటి పీఠిక వామనుఁడు వ్రాసినాఁడు. కాని బాణునికున్న వినయ మాతనికి లేదయ్యెను.

"బాణాదన్యేకవయః । కాణాఃఖలుసరసగద్యసరణీషు
ఇతిజగతి రూఢమయశో । వామనబాణోఽపమారి వత్సకులః ॥
ప్రతికవిభేదన బాణః । కవితాతరు గహన విహరణమయూరః
సహృదయలోక సుబంధుః । జయతి శ్రీభట్టబాణకవిరాజః ॥"

ఇంకను మరిరెండు గర్జనములు గలవు. పాఠకులు హర్షచరిత్ర పీఠికను, కాదంబరి పీఠికను చూచి పోల్చుకొందురు గాక!

బాణుఁడు విష్ణువును వర్ణించినను శివభక్తి మెండుగా గలవాఁడు వామనుఁడు శివుని వర్ణించినను విష్ణుభక్తి యెక్కువగా గలవాఁడు.

బాణుఁడు-శివవర్ణనము— "అమలముక్తా శిలాఘటితలింగమశేషత్రిభువనవందిత చరణం చరాచరగురుం చతుర్ముఖ, భగవంతం త్ర్యంబకమ్"—

వామనుఁడు-విష్ణుప్రశంస— "సాక్షాన్నారాయణ ఇవ సకల లోక వంద్యః— క్రూరగ్రాహగృహీత గజపతి రక్షణక్షణావిర్భూతస్య గరుడధ్వజస్యేవ సర్వలోక శరణ త్వమ్, విశ్వమివ నారాయణమూర్తిః"

మనకవి తనపరితాపమును జూపింపఁదలఁచి నగరార్ణవ శైలర్తు చంద్రోదయాములన్నియు వర్ణించెను. పదవిన్యాసమాధుర్యమున, ఆశయావిష్కరణ గాంభీర్యమున, సరసాలంకారయోజనమున, విప్రలంభశృంగారాదివర్ణనమున నాయికలసముచితాపసరణిని బాణునకు వామనబాణుఁడు తీసిపోవుననుటలో సందేహము లేదు. ఇతఁడు బాణునే గాక ఆయాసందర్భముల నితరకవులను గూడ ననుసరించెను. కాని కాదంబరీకథానుసరణము మిక్కిలిగ గలదు. ప్రోలభూపతివేట చంద్రోపీడుని వేటవంటిది. అతడు లేకని వేటాడుచు సుగంధవాయ్వాఘ్రాణమునఁ బోయి కన్యను జూచుట చంద్రోపీడుడు 'అశ్వాముఖద్వాఁద్వము' ననుసరించి పోయి మహాశ్వేతను జూచినట్టిది.

ఇరువురభేరీనాదములు పరిపూర్ణపటహములు, సైన్యపుదుమ్ము సమానముగ నున్నవి. వింధ్యాటవీవర్ణనము రెంటనుఁ దుల్యము. వామనుఁడు రఘువంశము ననుసరించి వేమ భూపాలునిజైత్రయాత్ర వర్ణించెనుగాని కాళిదాసువలె దేశముచూచినవాఁడు కాకపోవుట చేగాఁబోలు, భూగోళశాస్త్రమును తారుమారుచేసినాఁడు. చరిత్రము గూడ యుక్తముగాలేదు. అయిననుచరిత్రములే తక్కువగానున్న దేశములో నిట్టివైనను చరిత్రకావ్యము లమూల్యము లనుట నిక్కువము.

కథాసంగ్రహము:— ఈగ్రంథమున నాలు గుచ్ఛ్వాసములు గలవు. అందు మొదటిదానిలోని కథ.

సుప్రసిద్ధమగు త్రిలింగమను జనపదము గలదు. అందద్దంకియను నగరి ఉన్నది. విష్ణుపాదోద్భవమగు నాల్గవవర్ణమున కామాభిధానుఁడు జనించి యవనిఁ బాలించెను. అతనివంశములో పోల్లభూపతి వర్ణనీయుఁడు. ఆయనవేటకైబయలుదేరి లేడిచే దూరా కృష్టుఁడై కన్యనుగాంచెను. ఉభయుల మోహము.

రెండవ ఉచ్ఛ్వాసము— ఆసమయమున విదూషకునిరాక్షసుఁడు పట్టుకొనగా రాజు వెళ్ళి వానిని విడిపించి, మరలివచ్చి కన్యనుగానక విరహక్షుఁడయ్యెను. ఆతఁ డింటికిఁజేరి ఉద్యానమున కాలము గడపుచుండగా, కన్యాచిత్రఫలకముతో నామె చెలి కత్తెవచ్చి రాజపుత్రివిరహము నతనికిఁ జెప్పెను.

విక్రమసింహపురి యందు తుఙ్గభట్టరాజుకూతురు అనంతాంబిక యాకన్య. నాయికావిరహమును విని రాజు సందేశ మంపును. ఇచ్చట 'దూరంబిససితయా' అను బాణునిశ్లోకమువలె చక్కని శ్లోకము గలదు.

శ్లో. జానా సివానవా త్వం బహుధా మమహృదయమదయ సంరంభః
తాడయతి చంద్రివదనే । త్వదపాంగనిదేశకింకరో మదనః.

మూడవ ఉచ్ఛ్వాసము— స్వయంవరము. వివాహము. ఆమె యం దతనికి మాచ, వేమ, దొడ్డ, అన్న, మల్ల పేర్లుగల కొడుకులు గలిగిరి. అందు మాచన్నకు రెడ్డి పోలితభూపుఁడు, కోమటీందుఁడు, నాగేందుఁడు అను ముప్పురు పుట్టిరి. అందును గుణజ్యేష్ఠుఁడు పెద్దకోమటీందుఁడు రాజయ్యెను. అతఁడనంతాంబను పెండ్లియాడి, ఇందుర్నిర్చించి వేమభూపునిగనెను. రెండవకొడుకు మాచభూపాలుఁడు. వేమభూపుఁడు రాజయి శరత్కాలమురాగా డిగ్విజయము బయలుదేరెను. సేనలు తూర్పు సముద్ర తీరమున విడిసెను.

నాల్గవ యుచ్ఛ్వాసము — తరువాత కలింగఅంగవంగభంగాలములను జయించి గంగఒడ్డున విడిసి సముద్రము వెంబడి దక్షిణమునకు వచ్చి ద్రావిడుల నాకర్షించి, కాంచి చేరి పాండ్యులజయించి, సేతువుజూచి, తామ్రపర్ణిలో స్నానము జేసెను. పిదప కేరళమునుజూచి, మురచనదినిదాటి, మలయపర్వతములకడ విడిసి, కొన్నా ళ్ళుండెను. అనంతరమున పశ్చిమదిశగా నేగి ఘూర్జర సౌరాష్ట్రములజయించి సోమనాథు నర్చించి, పారశీకమున కేగి యవనులజయించి అపరాంతరాజ్యము నాకర్షించెను. సింధురాజుతో బోరి జయించి, హూణులను, కాంభోజులను, కాశ్మీరులను వంచి ఎండకాలమున హిమశైలమున విశ్రమించెను.

అంతట సైన్యముతో వింధ్యాటవికి వచ్చి చండికాలయమున ఆదిభైరవిని తంత్రవిధితో బూజించి ద్రాక్షారామపురికివచ్చి, భీమేశ్వరునకు మొక్కి వేశవాటిని కేవలావలోకనమున ననుగ్రహించి, వసిష్ఠగౌతమసేవితయగు గోదావరిని సేవించి తనపురికి వచ్చి భోగియై సరసకవికావ్యశ్రవణభూషణభూషితుఁడై పరమానందమున నుండె".

ఇందలి ద్రాక్షారామవిలాసినీవర్ణనము భాణములోనివర్ణమును దలపించుచున్నను ఇక్కడ వేశ్యలను మెచ్చుకొనుటకంటె విమర్శించుటయే యెక్కువచేసినాఁడు. వర్ణనము విదూషకుఁడు చేసెననియు, అది విని రాజు నవ్వెననియు విదూషకునకుఁ బారితోషికమిచ్చెననియు సరిపుచ్చి అందఱి గౌరవమును కాపాడెను. పోలయవేమారెడ్డి శ్రీశైలమునకు మెట్లుగట్టించెనని, యవనులజయించెనని మొదలగు చరిత్రాంశములచ్చటచ్చట నున్నవి. ఇఁక దండయాత్ర చదివినవారికి అది అసంగతములపుట్టయని బూటకముల బుంగ యని గోచరముగాక మానదు. వంశవృక్షము గూడ సరిగా చెప్పక దాటివేయ వలసివచ్చినదని యీపటికే చెప్పినాను. ఇంతకంటె చరిత్రాంశములలోనికి వెళ్లుట నా వ్యాసమునకు తగదు. అపనిని పెక్కురు ఇతరవ్యాసములలో చేసియుందురు అని నా నమ్మకము. చర్వితచర్వణమేల?

వామనభట్ట బాణుఁడు — శ్రీనాథుఁడు

ఇరువురు నొకరినొకరు పేర్కొనలేదు. ఏకారణముచేనైన నేమి? ఇరువురు సమర్థులైన కవులు. రెండుభాషలలో విడివిడిగా విజృంభించినవారు. ఇరువురు బాణుని కాదంబరినుండి పుటలకొలదిగా తమగ్రంథములలోనికి దింపుకొనియున్నారు. శ్రీనాథుని కాశీఖండము, శివరాత్రిమాహాత్మ్యములను బరిశీలించినవారి కీసంగతి వేరుగఁ జెప్పనక్కఱ లేదు. ఇఁక శ్రీ కుచిమంచి సీతారామయ్యగారు చెప్పినట్లు భీమఖండములోను,

వేమభూపాలచరితములోను పెక్కు-వర్ణనములు తూచినట్లు సరిపోయినవి. వేమభూపాల చరితములోని త్రిలింగదేశవర్ణనము, భీమేశ్వరపురాణములోని దాక్షారామపురవర్ణన మును సరిగా పోలియున్నవి.

పరమసమర్థుఁడయ్యు శ్రీనాథుఁడు వేగముగా కృతులు రచించు తొందరలోను, నిరంకుశత్వము చేతను బాణు ననుకరించినట్లే వామనబాణుని గూడ ననుకరించెననుట అంత సత్యవిరుద్ధము కాఁజాలదు. అంతమాత్రముచేత శ్రీనాథుని పరపతి కేమియు నష్టము రాదు. ఈవర్ణనలన్నియు నీవిధముగ నెండైన నున్నవని యెవరైన చూపగలుగు వరకు నిట్లే భావింపవచ్చునని తలఁచుచు కొంచె మావిషయము ముదాహరించి యీ వ్యాస మును ముగించుచున్నాను.

ఆంధ్రులచరిత్రము ప్రశంసనీయముగఁ జేయుటలో వామనబాణునివంటి సం స్కృతకవుల కృషి యనల్పమని మనవిచేయుచున్నాను.

త్రిలింగదేశవర్ణనము (వామనభట్ట బాణుఁడు)

"సమంతాదఖండితాంభః సమృద్ధిః, విశ్వంభరా భ్రూలతానుకారి సేతులేఖైః తటతరుకుసుమాంతర క్షీరదమంద మకరంద స్యంద కందళితకల్లోలైః సలిలకేళీలోల కలహంస కామినీ కోలాహలానుకృత జలదేవతామణినూపుర ఝుణఝుణాత్కారైః కారండవ పక్షివిక్షేపపరిచలిత పంకజపరాగపాళీవిరచితాళీక సంధ్యానుబంధచకిత చక్రీ వాకయుగైః స్తనంధయైరివ సాగరరాజస్య అనేకైస్తటాకైరుపశోభితః..... లలిత లవలీలతాంగిత లవంగైః ॥

దాక్షారామపురవర్ణనము (శ్రీనాథుడు)

"అఖండితాంభః సమృద్ధి విజృంభించి విశ్వంభరాభ్రూలతానుకారి సేతురేఖాలం కారంబులై తటతరుకుసుమాంతరక్షీరదమందమకరందస్యందన కల్లోలంబులైన సలిలకేళీ లోల కలహంసకామినీ కోలాహలానుకృతజలదేవతాచరణమణినూపుర ఝుణఝుణా త్కారంబులై, కారండవపక్షివిక్షేపసంచరితపంకజపరాగపాళీవిరచితాళీకసంధ్యానుబంధ చరిత చక్రవాకమిథునంబులై, పయోధిగన్న బిడ్డలుంబోని యొడ్డుచెరువులచేతను..... లలితలవలీలతాలింగితలవంగంబులును నగు శృంగారారామములచేతను."

ఎఱ్ఱాప్రెగ్గడ — హరివంశము


కిళాంబి రాఘవాచార్యులు, ఎమ్. ఎ., బి. ఎల్.

ఆంధ్ర వాఙ్మయప్రపంచమున మూలపురుషులై మహాభార తాంధ్రీకరణముచేఁ గవిత్రయంబని విఖ్యాతిగాంచిన కవీశ్వరులలో నెఱ్ఱాప్రెగడ మూఁడవవాఁడు. ఆంధ్ర కవిత్వమునకు వీరు మార్గదర్శకులనియు వీరి రచనను మిగిలినకవులు సప్రమాణముగఁ గైకొనిరనియు నంద రంగీకరించిన విషయమే. ప్రబంధకవియు నెఱ్ఱాప్రెగడ కించుమించుగ సమకాలికుఁడు నగు నాచన సోముని నెఱ్ఱాప్రెగడకు మిన్నయని కొంద రిటీవల నిరూపింప ప్రయత్నించిరి. 'అలికంబున నఱిని డాచినట్టి సర్వజ్ఞుఁ' డని చిన్నయ సూరిచే నుతింపఁబడిన నాచన సోమన ప్రబంధకవులలో నున్నతస్థానమును వహింప నర్హుఁడే కాని కవిత్రయముతో సమానుఁడని సహృదయు లంగీకరింపజాలరు.

—: కవివంశాదికము :—

ఎఱ్ఱాప్రెగడ క్రీ. శ. పదునాల్గవ శతాబ్దమువాఁడు. ఆపస్తంబసూత్రుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. నెల్లూరుమండలములోని గుడ్లూరు యతని నివాసస్థలము. ఇతని యింటిపేరు చెదలవాడవారని యతనివంశస్థుఁడును విప్రనారాయణచరిత్రకర్తయు నగు మల్లన వ్రాసిన 'ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పెఁ గవులకుఁ జెవులపండువులుగాగ' యను వద్యమువలనఁ దెలియుచున్నది. ఇతనితాత ఎఱపోతన వేఁగినాఁట కర్తావర్తివృత్తిమంతుఁడని నరసింహపురాణమున గలదు. ఎఱ్ఱాప్రెగడ ప్రథమమున గుడ్లూరునివాసియై తరువాత చెదలవాడ యందుండెనని మన మూహింపవచ్చును. నరసింహపురాణమున గల వంశవర్ణమువలన నీక్రిందివంశవృక్షము మనకు లభింపుచున్నది.

భీమన
|
బొల్లన = పోలమాంబ
|
ఎఱపోతన = పేరింకమాంబ
|



పై వంశవృక్షము విస్పష్టముగ నున్నను, భాగవత షష్ఠస్కంధము నాంధ్రీకరించిన ఏర్చూరిసింగనకు బూర్వుడైన యెఱ్ఱనయు, కొకోక్కగ్రంథకర్తయగు యెఱ్ఱనయు, నెఱ్ఱాప్రెగడయు నొకరేయని కొందఱు విమర్శకులు వ్రాసియుండుట ప్రమాదజనితమని యూహింపనగును.

ఎఱ్ఱాప్రెగడకు మూలపురుషుఁడగు భీమన వెలనాటిచోడునివలన మిగుల మన్ననగాంచియుండెను. (క్రీ.శ 1156-1163); అతని కైదవతరమువాఁడైన ఎఱ్ఱాప్రెగడ, కాకతీయసామ్రాజ్య పతనానంతరము స్వతంత్రుఁడై క్రీ. శ. 1328-49 వఱకు నద్దంకి రాజధానిగ రాజ్యపాలన మొనర్చిన పోలయవేమారెడ్డికి దన రామాయణ హరివంశముల గృతి నొసంగియుండుటచేఁ బదునాల్గవ శతాబ్ది ప్రథమభాగమున నుండెనని మనము నిర్ణయింపవచ్చును. 'ఉన్నత సంస్కృతాది చతురోక్తిపదంబుల గావ్యకర్తయై .....నరణ్యపర్వ శేషోన్నయమంధ్రీభాష సుజనోత్సవమొప్పగ నిర్వహించుటచే' ప్రబంధపరమేశుఁడనియు, 'గిరిశపద భక్తిరసతత్పరభావము కలిమి' శంభుదాసుఁడనియు బిరుదములు వచ్చినటుల గవి నరసింహపురాణమునఁ దెలిపికొనియున్నాడు. ఎఱ్ఱాప్రెగడ శంభుదాస బిరుదాంకితుఁడై శంకరయతీంద్రుని శిష్యుడైనను శివకేశవులయందు సమానమగు భక్తిని గనబఱచెను. రామాయణ హరివంశరచనమే యిందులకు తార్కాణము. 'గోవింద గుణాదరసోమనస్య ధన్యుఁడ'నని కూడ దన్ను నరసింహపురాణమునన్నే వర్ణించుకొనియుండెను.

ఎఱ్ఱాప్రెగడ గ్రంథములు

ఈతడు రచించిన రామాయణములోనివని యొండు రెండు పద్యములు లక్షణగ్రంథములను దాహృతములగుటయేకాని యాగ్రంథము మనకు లభించి యుండలేదు. వేమారెడ్డి యనుజన్ముఁడగు మల్లారెడ్డిపోషణమున నుండి తరువాత వేమారెడ్డి నాశ్రయించి రామకథను జెప్పినటుల హరివంశమున గలదు. మిగిలినగ్రంథములగు నరణ్యపర్వశేషము, హరివంశము, నరసింహపురాణమును మనకు లభించి యతని కాంధ్రవాఙ్మయపరిపంచమున నత్యున్నతస్థానమును సమకూర్చుచున్నవి. భారతారణ్యపర్వమున

'స్ఫురదరుణాంశురాగరుచి' యనుపద్యమునుండి యతనికవిత్వము ప్రారంభమని పలువు రంగీకరించియున్నారు. అయినను ఎఱ్ఱాప్రెగడ రచించినది నష్టభాగపురాణ మని యొక వింతవాదము నిటీవల కొందరు లేవనెత్తిరి. అది నిరాధారమగుటయే గాక గ్రంథాంతర పరిమాణములకును, జనశ్రుతికిని విరుద్ధము. ఎఱ్ఱాప్రెగడ రచించినభాగమును నన్నయ తిక్కనాదులకవిత్వముతోఁ బోల్చిఁ జూచినచో నిది మఱియు విస్పష్టము కాగలదు. అతఁడు తనగ్రంథములందు నన్నయతిక్కనలనుమాత్రమే స్తుతించియున్నాడు. 'నన్నయ భట్ట మహాకవీంద్రు సరససారస్వతాంశపరిశ్రు' తన్ను జెందినదనియు, 'దక్కవితారీతి యుఁ గొంతదోఁప దదర్చనయకా నారణ్యపర్వశేషమును బూరించితిననియు నతఁడు దెలిసికొనెను. అట్టి రచనయే నష్టభాగపురాణమనుభ్రమను గలుగజేసినది. కాని సవిమ ర్శముగ భారతభాగములఁ జదివినచో గవిత్రయకవనభేదము నెఱుంగవచ్చును. తరు వాతి కవీశ్వరులందఱితని మహాభారతకర్తగ బరిగణించియుండుట విదితము. అయినను విమర్శకులలో గొందఱు 'అరణ్యపర్వశేషోన్నయ' మనుదాని కొక విపరీతార్థమును స్ఫురింపఁజేసి ఎఱ్ఱాప్రెగడ రచించినది నష్టభాగపురాణమే యనియు స్వతంత్రరచనము కాదనియు వాదించుచున్నారు. ఇది పండితజననమాదరణీయము కాదు.

ఎఱ్ఱాప్రెగడకు నన్నయతిక్కనలపై గల భక్తివిశ్వాసములు హరివంశమున బాగుగ దెలుపఁబడియున్నవి. 'ఉన్నతగోత్రసంభవము' అను పద్యమున నన్నయభట్ట కుంజరంబును, 'తన కావించినసృష్టి తక్కొరులచేతంగాదునా' యను పద్యమున కవి బ్రహ్మయగు తిక్కననుఁ బ్రశంసించుటయే గాక వారుచూపిన త్రోవపావనంబని వచిం చెను. అందు నన్నయభట్టకృతభారతభాగమును ముందునిచికొని రచించుటచేనారణ్య పర్వశేషము 'తద్రచనయకా' స్ఫురించుటలో వింతయేమియును లేదు. ఆరణ్యపర్వశేష మున, నరసింహపురాణము నన్నయరీతిని సంస్కృతసమాసజటిలంబుగ రచింపఁబడినవి.

ఎఱ్ఱాప్రెగడ నృసింహపురాణమును అహోబలనాథునికంకితమొనర్చెను. తన తాతయగు నెఱిపోతన తనభావమున సాక్షాత్కరించి తనప్రియదైవతంబగు నహో బలేశ నరసింహునిగూర్చి కావ్యమును రచింపఁ బ్రోత్సహించెనని యతఁడు వ్రాసి యున్నాడు. తిక్కనయు తనజనకుఁడగు కొమ్మనదండనాథునియానతిచే దాను భారత మును రచింపబూనితినని విరాటపర్వమునఁ బీఠికయందు వర్ణించియుండెను. అట్టి పద్ధతినే ఎఱ్ఱాప్రెగడయు నవలంబించియుండెననుట స్పష్టము. తిక్కనయెఱ్ఱాప్రెగడలకాలమున బ్రజలు శివకేశవులయం దభేదప్రతిపత్తిగలవారై హరిహరారాధన మొనర్చుచుండి రని

తలపవలసి యున్నది. నాచన సోమనయు నుత్తరహరివంశమున హరిహరనాథుని గీర్తించుటయే గాక ద్వితీయాశ్వాసమున హరిహరులయైక్యతను నిరూపించి 'ఎల్లలోకంబులకు దైవమేకమగుట, హరిహరాత్మ నెఱింగితిమనిరి సురలు' అని వర్ణించెను. అట్టి యైక్యతను గుర్తెఱింగియే శివభక్తితత్పరులమన్య, తిక్కనయెఱ్ఱాప్రెగ్గడలు ఉత్తరరామాయణము హరివంశనృసింహపురాణములు మొదలగు విష్ణుభక్తి ప్రతిపాదకగ్రంథముల రచించిరి. పురాణముల మూలగ్రంథముల విమర్శకదృష్టినిఁ బరిశోధించినచో విష్ణుసంబంధములగు పురాణముల నంబికాశివ స్తుతులును, శివపురాణముల లక్ష్మీనారాయణస్తుతులునుఁ జేర్పఁబడుట నిస్సంశయముగ నెఱుఁగనగును.

హరివంశము ఎఱ్ఱాప్రెగ్గడ రచించిన గ్రంథములలోఁ దుదిగ్రంథమని కొందరు తలంచుచున్నారు. నృసింహపురాణమున నరణ్యపర్వప్రశంసయు, హరివంశమున రామకథాప్రశంసయు మాత్రము గలవు. వానివలన గ్రంథముల పౌర్వాపర్వముల నిర్ణయింప వీలులేదు. కొందరు మల్లన విప్రనారాయణచరిత్రమునందలి 'ప్రతిభతో నారణ్యపర్వశేష'మనుపద్యమునఁ దెలుపఁబడిన వరుసయే నాయాగ్రంథరచనలవరుస యని యంగీకరించియున్నారు. అదెట్లున్నను హరివంశ మటనిని గ్రంథములలో నత్యున్నతస్థానమును వహించుననుటలో సందియము లేదు. హరివంశమును భారతపరాంశమని బుధులిపారగఁ జెప్పుదురని కవి తెలిపియున్నాడు. మఱియు 'బంధురాష్టాదశపర్వనిర్వహణసంభావితంబగు మహాభారతంబు హరివంశపరిపూర్ణమగునట్లుగాఁ గ్రమవ్యాఖ్యాన మొనరించితసఘు నీవు' (హరి. ఉత్త- 10:291) అనుటచే హరివంశముయొక్క ప్రాముఖ్యత మనకు విదిత మగుచున్నది.

ప్రోలయవేమారెడ్డి

ఈహరివంశగ్రంథము అద్దంకి రాజధానిగ యాంధ్రదేశమునేలిన ప్రోలయవేమారెడ్డి కంకితము సేయబడినది. వేమారెడ్డి పంటదేసటికులమున జనించి, కాకతీయసామ్రాజ్యమున సేనానాయకుడై తురుష్కులదండయాత్రలచే నాసామ్రాజ్య మంతరించెడు తరిని యద్దంకి రాజధానిగ కందుకూరుమొదలు గోదావరితీరమువఱకును తనభుజబలము చే రెడ్డిరాజ్యమును స్థాపించెను. ఈతఁడు క్రీ. శ. 1325-1350 వఱకు రాజ్య మేలెనని యు, నతనియనంతర మతని పుత్రులు అనపోత, అనవేమారెడ్డులు రాజ్యము చేసిరనియు మనకుఁ దెలియును. ప్రోలయవేమారెడ్డికి సోదరులగు అన్నారెడ్డియు, మల్లారెడ్డియు, కుమారుఁడగు అనపోతారెడ్డియు, మేనమామకుమారుఁడగు నూకారెడ్డియు సేనానా

యకులై యుండిరి. అందు మల్లారెడ్డి తనబాహుబలముచే సుపర్ణసిద్ధరేవుపట్టణ మగు మోటుపల్లిని జయించి స్వాధీనపఱచుకొనెను. ప్రోలయవేమారెడ్డి తాను పరాక్రమము చేనాక్రమించినభూములను తన యనుజతనుజమిత్రబాంధవుల కిచ్చెనని హరివంశమున గలదు. తురుష్కులదండయాత్రలచే దేశ మంతయు నల్లకల్లోలముగ నుండుటచే నతడు వర్ణాశ్రమధర్మములకును, వేదాదివిద్యలకునుఁ దగిన చేయూత యొసగి తన యశశ్చంద్రి కలనాంధ్రదేశమున వెదఁజల్లెను. అతనిభాగ్యవైభవము, రాజ్యపాలనము, దానములు, తటాకారామప్రతిష్ఠలును 'అగ్రహారములు విద్యాతపోవృద్ధులకిచ్చి' యను పద్యమున వర్ణింపఁబడినవి. (హరి. పూ. ౧-19).

ఈవేమారెడ్డియే శ్రీశైలయాత్రా బలక్షేత్రముల సోపానముల గట్టించెను. అందునఁజేఅపరిమితభూదానపరశురాముడు, అనేకనగరోపకంఠప్రతిష్ఠాపిత వివిధారాముడు, పర్వతాత్రాబలనిర్మితసోపానుఁడు మొదలగు బిరుదములను వహించి కీర్తి కెక్కెను. మఱియు నతఁడును నతనివంశీయులును గ్రామముగ ధరించిన 'పల్లవాదిత్య, జగన్నొబ్బ గండ, కేళాధిరాయ, చెంచుమలచూరకార, సంగ్రామధనంజయ, వీరనారాయణాద్యనేక సుపర్ణసిద్ధబిరుదములు హరివంశమునఁ బేర్కొనఁబడినవి. (1-11) బ్రహ్మకుండిసహ్యజా గౌతమీజలక్రీడావినోదుండనుటచేతనే యతనిరాజ్యవిస్తీర్ణము విదితము. అతడు గజపతి సేనలనుగూడ జయించెను. హరివంశమున (పూర్వ ౧-199)

మాలిని— బహుళ హయగజేంద్ర స్ఫారసేనాసహస్ర
పరిహత కటకరాష్ట్రభ్రష్ట విద్విష్ట సంప
ద్గ్రహణ.....

యనుపద్యమున వర్ణింపఁబడినది. ఎట్టాపెగడగ్రంథములలో వేమారెడ్డి కుమారుడగు అనవేమారెడ్డి ప్రశంసగానరాదు. అనవేమునిపూర్వజులగు అనపోత కోమటీందులు మాత్రమే పేర్కొనఁబడిరి. కొన్నిప్రతుల 'ప్రోలయసూనుడు గోమటి' యను చోట 'మాచయసూనుడు గోమటి' యనియు పాఠాంతరము గలదు. (పూర్వ ౧-32) హరివంశరచనమునాటి కనపోతారెడ్డి యువరాజుగ నుండెను. కాని యనవేమారెడ్డి జన్మించియుండలేదనియో, లేక బాలుఁడై యుండెననియో యూహింపవలసి యున్నది. మఱియు కవి యీగ్రంథమున కృతిపతిని ప్రోలయవేమా, అన్నయవేమా యని వేర్వేఱుగ సంబోధించినను, యవి యన్నియు ప్రోలయవేమారెడ్డినిగూర్చియే యనియెఱుంగ నగును.

—♦ సంస్కృతహరివంశము ♦—

సంస్కృత హరివంశము మహాభారతమున నొక భాగమనియు, ఖిలమనియు ప్రశంసించుట గలదు.

హరివంశ స్తతః సర్వపురాణాం ఖిలసంజ్ఞితమ్
ఏతత్పర్వశతం పూర్ణం వ్యాసేనోక్తం మహాత్మనా.

(మహా-ఆది ౨ అధ్యా)

హరివంశమును మహాభారతమునకుఁ జేర్చనిదే దానికి లక్షశ్లోకపరిమితి రాకపోవుటయు, హరివంశగద్యముల 'ఖిలేషు హరివంశపర్వణి' యని యుండుటయు పై యూహలను బలపఱచుచున్నదని విమర్శకుల యభిప్రాయము. మహాభారతమున కురుపాండవ వంశములు వర్ణింపబడినరీతిని హరివంశమున వృష్ణి, అంధకవంశములు వర్ణింపఁబడినవి. హరివంశమును పురాణమని పండితపామరు లంగీకరించియున్నారు. ఇప్పటికిని నేపాళ దేశమున న్యాయస్థానములందు సాక్షులు హరివంశమును దమ దలపైనిడుకొని ప్రమాణముచేయుట గలదని వింటర్నిట్జ్‌గారు వ్రాసియున్నారు.[1]

సంస్కృత హరివంశమున (బొంబాయిప్రతియందు) సుమారు పదునారువేల శ్లోకములును, హరివంశ విష్ణు భవిష్యపర్వములని మూఁడుపర్వములును గలవు. హరివంశమునకును మిగిలిన పురాణగ్రంథములకువలె భిన్నప్రతులు కనవచ్చుచున్నవి. హరివంశమున పండ్రెండువేల శ్లోకములు గలవని మహాభారతమున గలదు.[2] మహాభారత హరివంశముల శ్లోకసంఖ్యనుగూర్చి వ్రాయుచు సి. వి. వైద్యగారు వ్రాతప్రతులయందు 12580 శ్లోకములు గలవని వ్రాసియున్నారు.[3] బొంబాయిప్రతియందలి శ్లోకసంఖ్య పదునారువేలకు మించుచున్నది.

ఆ ప్రతియందు ప్రథమపర్వమగు హరివంశపర్వము బ్రహ్మవాక్యవర్ణనముతో సమాప్తమునొంది ఏబదితొమ్మిదిఅధ్యాయముల గలిగిఉన్నది. విష్ణుపర్వము పూర్వార్ధ ఉత్తరార్ధములతోగూడి ఉషాహరణముతో ముగిసి నూటముప్పదియొక్కటి యధ్యాయ

---

1. History of Indian Literature. Vol I. P. 452 (notes)
2. ఖిలేషు హరివంశ శ్చ భవిష్యం చ ప్రకీర్తితమ్
   దశశ్లోక సహస్రాణి వింశచ్ఛ్లోక శతాని చ (పర్వసంగ్రహ-373)
3. Mahabharata— a criticism — by C. V. Vaidya.

ములతో నున్నది. మూడవదగు భవిష్యపర్వమున నూటముప్పదినాల్గు అధ్యాయములు గలవు. కలకత్తాప్రతులయందును, మన్మథనాథదత్తుగారిఆంగ్లానువాదమునందును మొదటి రెండుపర్వములో కేపర్వముగ జేర్పబడి హరివంశ విష్ణుపర్వవిభాగము లేకఉన్నవి. అందు మొత్తమున నూటఎనుబదియేడుఅధ్యాయములు గలవు. భవిష్యపర్వమునలో 48 అధ్యాయములు మాత్రమే యున్నవి.

హరివంశపర్వమున సృష్టిపరికారము, మన్వంతరములు, సూర్యచంద్రివంశ వృత్తాంతములును, విష్ణుపర్వమున శ్రీకృష్ణుని చరిత్రమును వర్ణింపబడినవి. విష్ణుపర్వ పూర్వార్థమున పారిజాతాపహరణమువరకును, ఉత్తరార్థమున నుషాహరణాది వృత్తాంత ములును వర్ణితములు. ఈపర్వమున శ్రీకృష్ణుని మహిమయు, బాల్యాదికీడలును భాగ వతదశమస్కంధమునందువలెనే వివరింపఁబడినవి.

భవిష్యపర్వమునందలి గాథలు యాంతరంగిక సంబంధము లేకయుండుటచేతను, హరివంశమునకు సంబంధింపనివిషయములు పెక్కులుండుటచేతను, పాశ్చాత్య విమర్శకులీభవిష్యపర్వమును దరువాత జేర్పబడినదానిగ దలంచుచున్నారు. ఇందు జనమేజయ వంశవర్ణనము, భూతోత్పత్తిపరికారము, యజ్ఞాదికర్మలఫలము, మధుకైటభసంహారము, అవతారపరిశంస, శ్రీకృష్ణుని కైలాసయాత్రి, ఘంటాకర్ణవృత్తాంతము, పౌండ్రకవాసు దేవవధ, హంసడింభకోపాఖ్యానము మొదలగునవి కలవు. హరివంశపు పరిశీలించిన నీపర్వమునఁ జాలమార్పులు కలిగినవని స్పష్టముగ నిర్ణయింపనగును. అందు కలకత్తాపరితులలో నృసింహునితో దైత్యులయుద్ధము (44-46 అధ్యా) బలి యభిషేకా నంతరము నాకలోకముపై దండెత్తుట దేవతలపరాజయము (49-65 అధ్యా) శ్రీకృష్ణుని కైలాసయాత్రి, ఘంటాకర్ణహంసడింభకోపాఖ్యానములు, త్రిపురవధయు (74,131,133, 134 అధ్యా) లేవు. కొన్నియధ్యాయములు (17 మొనలు 19, 27 మొదలు 29) సం గ్రహముగ నున్నవి. మిగిలిన రెండు పర్వములందు నట్టిమార్పులు లేకుండుటయే గాక అధ్యాయములు, శ్లోకసంఖ్యయు నూడ సరిపోవుచున్నవి. కలకత్తా ప్రతుల శ్లోకసంఖ్య సుమారు 1300 మాత్రమే.

ఎట్టాపెరిగడ యాంధ్రీకరించిన హరివంశమున బొంబాయిపరితులందువలె పర్వ విభాగములేక పూర్వోత్తరహరివంశములని విభజింపబడియుండును. నాచనసోమనయు దా నాంధ్రీకరించిన భాగము నుత్తరహరివంశమనియే పేర్కొనియున్నాడు. అందువలన

నాఁటి కాంధ్రిదేశమున బ్రిచారములోనున్న హరివఁశపు పర్వితులు పర్వవిభాగములేక పూర్వోత్తరభాగముల మాత్రిము కలిగియుండెనని మన మూహింపవచ్చును.

సంస్కృతగ్రింథము.	ఎఱ్ఱాప్రెగ్గడగ్రింథము.
(1) హరివంశపర్వము.	పూర్వభాగము ఆ 5-78 వఱకు.
(2) విష్ణుపర్వము-పూర్వభాగము.	ఉత్తర ఆ 4 చివరకు
(3) ,, ఉత్తరభాగము.	,, పంచమాశ్వాసము (1-114 పద్య), సప్తమాశ్వాసము.
(4) భవిష్యపర్వము.	పంచమాశ్వాసము (115-250 ప) షష్ఠాశ్వాసము, అష్టమ నవమాశ్వాసములు.

ఎఱ్ఱాప్రెగ్గడ యాంధ్రీకరణము కొంచెమించుఁగ మూలానుసరణముగ నుండును. ఆతడు నన్నయతిక్కనలరీతిని కొన్నిఘట్టముల విపులీకరించియు, గొన్నిటిని తగ్గించియు, పురాణములందువలె నీతి, మతవిషయములను వదలక యాంధ్రీకరించెను. భవిష్యపర్యంతమునగల శ్రీకృష్ణుని కైలాసయాత్రి మొదలగు కథాభాగము భవిష్యపర్వగాథలకు సంబంధములేకపోవుటచే నయిదాఱు ఆశ్వాసముల జేర్పఁబడినవి. మూలగ్రింథములోని కొన్నిభాగము లేలొకో తెనిగింపఁబడలేదు. అందు ముఖ్యముగ పారిజాతహరణ వృత్తాంతమును పేరొక్కనవచ్చును. ఇది పది పద్యములతో ముగింపఁబడినది. (ఆ 4. ప 212-222) నారదుఁడు కృష్ణునికి పారిజాత మొసంగుటయు, నతడు రుక్మిణికి దానినీయ సత్యభామ యాగ్రహించుటయు, మొదలగు కథాభాగములును, పుణ్యకవ్రత విధానమును పూర్తిగ విడువబడినవి.

సంస్కృతహరివంశ విష్ణుపర్వమున నరువదినాలుగవ యధ్యాయమున నరకాసుర వధానంతరము శ్రీకృష్ణుఁడు సత్యభామతో గరుడవాహనారూఢుఁడై త్రిదీవంబునకు జని, యట పౌలోమవాసవులచే నభ్యర్చితుఁడై, యదితికి కుండలములనొసంగి, యామెచే దీవనలనంది, నందనోద్యానమునఁ బారిజాతము గాంచి పెకలించి తార్క్ష్యనిమూపున నిడి ద్వారకకుఁ గొనిపోయినట్లు కలదు. ఈవృత్తాంతమును విని యింద్రుఁడతని ప్రశంసించెనట! ఇది పారిజాతహరణ గాథకును, యిందోక్తేందుల యుద్ధవర్ణనమునకును విరుద్ధముగనున్నది. (శ్లో 64-70). దీనివలన పారిజాతవృత్తాంతమంతయుఁ దరువాతఁ జేర్పబడినదాయను సంశయము కలుగకమానదు. రసోచితములగు ఘట్టములనాంధ్రీకరించిన సోమని గ్రింథమున గ్రూడ పారిజాతహరణవృత్తాంతము గన్పడదు.

మఱియు విష్ణుపరోక్షోత్తరార్ధమునందలి షట్పురవధ, భానుమతీహరణము, ప్రభావతీప్రద్యుమ్నోపాఖ్యానము, భవిష్యపర్వమునందలి హంసడింభకోపాఖ్యానమును, యెఱ్ఱాప్రెగడగ్రంథమున లేవు. ఆంధ్రహరివంశమున గల ఊర్వశీనరకాసురఘట్టము, సత్యభామయుద్ధము మొదలగునవి సంస్కృతగ్రంథమున (బొంబాయి కలకత్తా ప్రతుల) గన్పడవు. యెఱ్ఱాప్రెగడకు లభించిన మూలమున పారిజాతహరణాదులు లోపించి యుండెనా? ఎఱ్ఱాప్రెగడగ్రంథమున నీభాగములు లేకుండుటచేతనే యిటీవల నేమాని భైరవకవి యాయాఘట్టముల నాంధ్రీకరించి వానిని హరివంశోత్తరభాగమున నాలుగవ యాశ్వాసముచివర 5, 6, 7 ఆశ్వాసములుగఁజేర్చి, యందలి అయిదవ యాశ్వాసమును యెనిమిదవదానిగా మార్చియున్నాడు. అందు కోటగిరి శ్రీనివాసభూపతి యెఱ్ఱనార్యుని గ్రంథమున 'పారిజాతహరణాదికథావళి లేకయున్నచో.....యెఱ్ఱనార్యుండు తెలిఁగింపఁ డేలనొకొ్క, తెలుఁగుఁజేసినపిదపను దొలగెనొకొ్క' యని వితర్కించి యాకథలను దెలిగింపుమని ప్రోత్సహించినట్లు భైరవకవి వ్రాసెను.

ఈ సందర్భమున మనము నాచనసోముని గ్రంథమును గూడ విమర్శింప వలసియున్నది. సోము యెఱ్ఱాప్రెగడ కించుమించుగ సమకాలికుడు. అతని హరివంశమున భవిష్యపర్వములోని గాథలు కొన్నిమాత్రమే చేరియున్నను, అది కూడ నుత్తరహరివంశమునియే పిలువబడుచున్నది. మూలగ్రంథమున గల పర్వవిభాగమందును లేదు. లభించినగ్రంథమున కృత్యాదిపద్యములును లేవు. ప్రథమాశ్వాసమున 'వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె' నని ప్రారంభింపబడినది. దీనివలన సోముడు పూర్వభాగమును గూడ రచించెననియు నది నశించియుండుననియు గొంద ఱూహించుచున్నారు. ఇందులకు దగిన యాధారములుమృగ్యములు. సోమునిగ్రంథమున జరాసంధుడు మధురపైదండెత్తుట, రుక్మిణీపరిణయము, పారిజాత వృత్తాంతమును లేవు. రుక్మిణీసత్యభామలతోజూదము, హంసడింభకోపాఖ్యానము యెఱ్ఱాప్రెగడ హరివంశమున లేవు. ఆంధ్రదేశమందలి కొన్ని వ్రాతప్రతులయందు రుక్మిణిపరిణయాంతముపరకుగల భాగము పూర్వభాగమునగలదని కీ. శే. నడకుదుటి వీరరాజుపంతులుగారు వ్రాసియున్నారు. మఱియు నూర్వశీనరకాసురసంభాషణము యాంధ్ర పరిశోధక మండలివారి హరివంశపుప్రతియందును, బొబ్బిలి ప్రతులయందును గలదట.

శ్లో. జయ మాఘోషయామాస నరకోదానవోత్తమః
అమరావతీం తదా దైత్యః ప్రవిశ్య చ మహాసురః
ఊర్వశీం చ సమాహూయ వచనం చేదమ బ్రవీత్

భజ మామిహ వామోరు నిర్జితశ్మక్ర ఆహవే
అహ మిన్ద్రో యమో రాజా వరుణో యాదవాం పతిః.
ఊర్వ్యాం ఋషయో యదితేరాజన్ యష్ట్యై క్రతుభి స్సదా
తదా భజామి దైత్యేన్ద్రి నాత్రకార్యావిచారణా. 127 అధ్యా.

సోమన యెఱ్ఱాప్రెగడలు.

ఎఱ్ఱాప్రెగ్గడ నన్నయతిక్కనల ననుకరించి పురాణములరీతిని మూలానుసరణ మొనర్చుచు హరివంశమును రచించియున్నాడు. నాచనసోముడన్నటో కొన్నిరసవత్తరము లగుఘట్టములమాత్రము గైకొని, ప్రబంధవర్ణనాదుల నిమిడ్చి శ్రీనాథాదులకు మార్గదర్శకు డయ్యెను. అతనిగ్రంథమున నరకాసురవధ, ఉషాపరిణయము మొదలగునవిమూలాతిరిక్తముగ విపులీకరింపబడినవి. ఇరువురు రచించిన హరివంశభాగముల నొకదానితో నొకటి పోల్చి సోముని కొందఱును, ఎఱ్ఱాప్రెగడను మఱికొందఱును మిన్నయని విమర్శకవ్యాసముల వ్రాసియున్నారు. ఈకవుల నీరీతిని విమర్శించుట సమంజసముగాదని తోచుచున్నది. వారివారి యాదర్శములు వేరు. ఎఱ్ఱాప్రెగడ భారతమున కనుబంధముగ హరివంశమును రచింపుచు పురాణములరీతిని మూలము నతిక్రమింపక, చక్కని తేటతెలుగు పదములతో తిక్కన భారతభాగము నాదర్శముగ గైకొనియున్నాడు. కథాంశములకే ప్రాముఖ్యము నొసంగి రసభావోచితములగు పదములచేతను, యౌచిత్యపోషణము వలనను తన కవిత్వమున కొక గాంభీర్యమును యున్నతస్థానమును సమకూర్చియున్నాడు. అందుననే మహాకవు లతని నన్నయతిక్కనలతో జేర్చి ప్రశంసించిరి. శ్రీనాథుడును 'పరిఢవింతు ప్రబంధపరమేశ్వరుని నేవ సూక్తివై చిత్రి నొకొక్కమాటు' అని యతనిఁ బొగడియుండుట మనకు విదితమే.

సోముడు ప్రబంధకవులలో నత్యుత్తమస్థానమును వహింప నర్హుఁడు. అతని గ్రంథరచన ప్రబంధకవులకు మార్గదర్శకమై వర్ణనములు, శబ్దాలంకార వైచిత్ర్యములు, ప్రౌఢకవిత్వపు పోకడలు, కవితాశైలిలో బిగువు, కాఠిన్యమును గలిగియుండును. ప్రబంధకవులలో మిన్నయని యంగీకరించుటతోఁ దృప్తినొందక యెఱ్ఱనార్యునికంటె నతని కున్నతస్థానము నొసంగ బ్రియత్నించుట కేవల మభిమానపూర్వకమని యెఱుంగ నగును. అట్టి యభిప్రాయము ననుసరించియే యెఱ్ఱాప్రెగడ భారతరచనము నష్టభాగ పురాణముకాని స్వతంత్రరచనముకాదను వింతవాదముకూడ బయలుదేరినది. ఆ భాగము నన్నయపద్ధతిని రచింపబడియుండుటయే యందులకు కారణము. భక్తిపార

వశ్యమున దన్మయత్వమునుజెంది పోతనరచించిన రుక్మిణీకల్యాణాది భాగవతభాగముల నెట్లాపెగిడ హరివంశభాగములతో బోల్చుటయు సరియగు విమర్శనోపద్ధతి కాదు. పోతన కవిత్వము మూలగ్రంథముయొక్క ప్రాశస్త్యముచేతనేగాక భక్తిపారవశ్యతచే నెగిరి గంతులువైచుచున్నది.

నన్నయభిక్కనాదుల భారతభాగములరీతిని కవితాగాంభీర్యము, ఔచిత్యము, పదములకూర్పు, సహజములగు ప్రకృతివర్ణనములు, కథాంశముల ప్రాధాన్యమును గలిగి యెట్లాపెగిడ కవిత్వము పండితజనాదరణీయమని వేఱుగఁ జెప్పనక్కరలేదు. తిక్కనవలెనే యెట్లనార్యుఁడును హరివంశమున దెనుగుపదముల విశేషముగ వాడి యున్నాఁడు. ప్రాచీనాంధ్రభాషాస్వరూపమును బాగుగ దెలియగోరువారు కవిత్రయ రచిత గ్రంథముల విమర్శకదృష్టితో బఠింపవలయుననుట యతిశయోక్తికాదు. తన సమకాలికులవలన బ్రిబంధపరమేశ్వరబిరుదమునంది, శ్రీనాథాదులచే సూక్తివైచిత్రికి గొనియాడబడిన శంభుదాసునిగూర్చి భిన్నాభిప్రాయములకు దావులేదని చెప్పవలసి యున్నది. పింగళి సూరనార్యుని యీకింది పద్యములు కవిత్రయాధిక్యమును వేనోళ్ళ జాటుచు నాంధ్రివాఙ్మయప్రపంచమునకు వారలసేవను విశదీకరించుచున్నవి.

చ. పలుకఁదలంప దవ్వులగు భారతరామకథార్థము ల్విభా
సిలఁగ నరంటిపం డొలిచి చేతికి నిచ్చినరీతి నాంధ్రివా
క్సలలితశక్తి నందఱకు సుప్రథితంబులు చేసినట్టి ధ
న్యుల నుతియింతు నన్నయబుధోత్తముఁ దిక్కన నెట్టి సత్కవిన్.
(కళాపూర్ణో)

ఉ. ఏయెడ నర్థగౌరవసమృద్ధియు శబ్దవిశుద్ధియుం దిరం
బై యనవద్యతం బఱుగు నంధ్రివచస్థితి భారతంబు రా
మాయణమున్ వచించిన మహాత్ములనాత్మ దలంచెదం జగ
ద్ధేయుల నన్న పార్యునిని దిక్కసుధీమణి నెట్టి సత్కవిన్.
(రాఘవ పాండ).

హరివంశాంధ్రీకరణము.

కవిత్రయమువారి భారతహరివంశముల యాంధ్రీకరణపద్ధతి యొక రీతిగనే యుండును. అవసరమగుపట్టుల భారతీయధర్మములు, వేదాంతవిషయములు సులభముగ శ్రోతలకు బోధపడునట్లుగ గ్రంథరచనచేయబడినది. కథావేగము నరికట్టి వర్ణనాంశముల భేం

చుట వీరిపద్ధతికాదు. రసోచితమగు శైలి, సంభాషణావైచిత్ర్యము, భావగాంభీర్యము, ఔచిత్యమును గలిగియుండుటచే భారతభాగవతహరివంశముల స్త్రీపురుషాదు లందఱు పఠింపుచు నానందమును బొందుచున్నారు. ఎట్టాపెర్గడ కూడ మూలము నొకొక్కచో రసానుగుణ్యముగ బెంచియు, నొక్కచోసంకుచితమొనర్చియు, రసపోషణమొనర్చియున్నాడు. మూలమునందలి పితృదేవతా ప్రభావమును, కలియుగధర్మములను గూడ నాంధ్రీకరించెను.

శ్లో. తతః స్వయంభూ ర్భగవాన్ సిసృక్షుర్వివిధాః ప్రజాః
అప ఏవ ససర్జాదా తాసు వీర్య మవాసృజత్ 1-27.
ఆపో నారాయితిపోక్తా ఆపోవై నరసూనవః
అయనం తస్యతాః పూర్వం తేన నారాయణస్మృతః 1-28.
హిరణ్యవర్ణమభవత్ తదణ్డముద కేశయమ్.
తత్ర జజ్ఞే స్వయం బ్రిహ్మాస్వయంభూరితినః శ్రుతమ్ 1-29.
హిరణ్యగర్భో భగవాన్ ఉషిత్వా పరివత్సరమ్
తదణ్డమకరో ద్వైధ దివం భువ మథాపి చ 1-30.
తయోశ్శకలమయోమధ్య ఆకాశమసృజత్ ప్రభుః
అప్సుపారిప్లవాం పృథ్వీం దిశ శ్చ దశధా దధ 1-31.
తత్రికాలం మనోవాచం కామకోధ మథోరతిమ్
ససర్జ సృష్టిం తదూర్ధ్వాం స్రిష్టుమిచ్ఛన్ ప్రజాపతీ 1-32.

పైశ్లోకములందలిభావమునుఎఱ్ఱనార్య డొకసీసపద్యమునగెట్టిమిడ్చెనో చూడుడు.

సీ. అఖిల జగత్సృష్టి నాత్మ నపేక్షించి
యాత్మోద్భవుండు నారాయణుండు
జలముల సృజియించి సమధికంబగు
నిజవీర్యమం దిడుటయు విస్మయముగ
విమల హేమాణ్డతి నమరు మహోండమై
కరమొప్పెం దద్భ్రిగర్భమూర్తి
యై యుండి బహువత్సరాత్మకం బగు
కాలమేగిన నది యవియించుకొనుచుం

తే. బుట్టి యుజుఁడు క్రిందటి వర్ష్యభునియు మీఁది
వర్ష్యదివియును నడుమం బరంబుఁ జేసి
దిశలు కాలంబు మనసు బుద్ధియును వాఁక్క-
గామరోషరీత్యాది సర్గము నొనర్చె. హరివం. పూ. ౧.55

మఱియు సగరవంశవర్ణనమున (హరి. 14 అధ్యా.)

భగీరథునిగూర్చి కథాభాగమును

శ్లో. దిలీపస్యతు దాయాదో మహారాజా భగీరథః
యః స గంగాం సరిత్శ్రేష్టామవతారయత ప్రభుః -15.
కీర్తిమాన్ సమహాభాగః శక్రితుల్య పరాక్రమః
సముద్రిమానయచ్ఛైనాం దుహిత్వేన కల్పయత్ -16.

ఎట్లాపెగడ యెట్లు మనోహరముగా బెంచెనో దీనివలన తెలియగలదు.

వ. ఆదిలీప మహీపతికి భగీరథుండు జనియించి యేకరథంబునన వసుంధర యంతయు జయించి సార్వభామపదంబు నొంది

చ. (గిరిశజటాటవీ నియతఖేలనలోల తరంగయై సురా
సురనరసేవనీయ జలశోభితయై యసమాన పావన
స్థిరమహిమాఢ్యయై) పరగు దేవ తరంగిణిఁ దెచ్చి యుర్వపైఁ
బరపి నిజప్రసూతయను ప్రస్తుతినందఁగఁ జేసె నెల్లెడన్.
పూర్వ. 2.71.

నన్నయతిక్కనల ననుసరించి యుండుటచే నెట్లాపెగడ కవిత్వము, మృదుమధురమై, భావగాంభీర్యము, ఔచిత్యపోషణము, రసోచితమగు శైలి, కూర్పు పొందికయును గలిగియున్నది. శృంగారవర్ణనములనౌచిత్యము పాటింపఁబడినది. ఈవిషయమున ప్రబంధకవులు పురాణకవులకు భిన్నముగ శృంగారాదివర్ణనములవిస్తరించి గతానుగతికమగు మార్గము నేర్పఱచుకొని తీవ్రమగు విమర్శనమునకు గురియైరి. ప్రబంధములయందలి ప్రకృతివర్ణనములు మొదలగునవి అతిశయోక్తులతోడను; యస్వాభావికమగు కల్పనల తోడను నిండియుండును. నాచనసోమునిగ్రంథమునగూడ ప్రబంధకవులకు మార్గదర్శకముగ వర్ణనాభాగములు విపులీకృతములైనవి. ఎట్లనార్యుడు రెండు పద్యముల దేల్చివైచిన యూర్వశీ భరతాసురుల సంభాషణ యందిరువదియేడు పద్యములుగ రచింపఁబడినది.

అందు శృంగార మతిభూమిం జెరెననుట నిర్వివాదాంశము. బొంచాయి ప్రతియందు నూటయిరువదియాఱు శ్లోకములుగల నరకాసురవధ నూటయెనుబది పద్యములైనది.
(ఉత్త.ఆ.7)

ఉషానిరుద్ధులకథయందు జిత్రిరేఖ అనిరుద్ధునిఁ దోడ్కొనివచ్చిన సందర్భమున నెట్టాప్రెగడవారిప్రేమరసమును వర్ణించినపద్య మెంతసరళమై యుత్తమ శృంగార వర్ణనమున కుదాహరణముగ నున్నదో చూడుడు.

సీ. కలలోన నొండొరులఁ గలసిన యప్పటి
యానందపూర్ణ ధన్యత్వములును
బెలసి యొండొరులపైఁ బ్రేముడి బెరసిన
సంతాప బహుళ దశాంతరములు
నెమ్మి నొండొరులకు నెచ్చెలికతమున నబ్బిన
యసమభాగ్యాతిశయము
గ్రియల నొండొరులకుఁ గీల్కొని యొదవిన
యౌవనోచిత కళావాప్తివిధముఁ

జెన్నుమిగుల నొండొరులకుఁ జెప్పికొనుచు
నద్భుతంబులు భయములు నాదరములుఁ
గాతుకంబులుఁ బొరిపొరిగాగఁ బ్రియుఁడు
ప్రియయుఁ గ్రోలిరి నూతన ప్రేమరసము.
(7-204)

ఇటులనే రుక్మిణీకృష్ణుల సరససల్లాపములును వర్ణింపఁబడినవి.

మ. అనురాగంబులు ధన్యతం బొరయ నెయ్యంబుల్ ప్రియంబంద నె
మ్మనముల్ గోర్కులు చూఱలాడఁ దనియన్ మాధుర్య సౌందర్యతం
గని జృంభింపగ సోయగంబులు సముత్కర్షంబు వాటింప న
వ్వనజాతుండు విదర్భరాజసుతయున్ వర్ణిల్లి రిచ్ఛాగతిన్.
(హరి. ఉత్త. 3-173)

శ్రీకృష్ణుడు చాణూరుని జంపినపుడు దేవకి మాతృప్రేమ మును గన్నవాడఁ
దవ్వునఁ బాఱిపైచిన... యనుపద్యమున సహజముగ వర్ణింపఁబడినది.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

ఇట్టి రసనిష్యందములగు పట్టు లెన్నియేని యెట్టాపెట్టిగడ కవిత్వమునఁ జూప వచ్చును. ఇతని వర్ణనాచమత్కృతియు గ్రీష్మవర్షశరచ్చంద్ర వర్ణనముల గాంచిన స్పష్ట మగును.

మ. హరి యంభోనిధిసొచ్చె శంభుఁడు తుషారాద్రీంద్రముంబ్రాఁకె వా
గ్వరుఁ డుద్యన్మకరంద దుర్దినసమగ్రంబైన యుత్పల్ల పం
కరుహంబున్ భజియించె దీని మునుగల్గం గాంచియే కాక యె
వ్వరి నింకేల సహించు గ్రీష్మమనఁగా వర్ణిల్లె దాపోద్ధతుల్.

(పూర్వ. 6-134).

క. లలిత గగనరంగంబున నలయక క్రొమ్మొఱుఁగు గొండ్రియై యాడెడుచో
నలవడియె మొగులు దెరలును బొలుపగు వడగండ్లగములపుష్పాంజలులున్.

(పూర్వ. 6-109).

శరత్కాలవర్ణనము—

మ. తెలినవ్వు ల్వెలిదమ్మి నెమ్మొగములం దీపార నేపారు చూ
పులుదారై మదలోల భృంగరచన ల్వొల్వార వీచీ భుజా
వళి యాలింగనకేళి కత్తలపడ వార్ధిం దగంగూడుచోఁ
గలఁకల్దేఱి తనర్చె నేఱులు శరత్కల్యాణ కల్యాకృతిన్.

(పూర్వ. 7-112).

కేవలము వర్ణనములందే గాక సంభాషణములందును కవి గనఁబఱిచిన నేర్పు మనోహరముగ నుండును. ఆసంభాషణములు పాత్రోచితములై, యాంధ్రభాషాసాష్ట వమును వ్యక్తీకరించుచుండును.

ఉ. తెల్లని తమ్మిపేరులకఁ దివ్యపునెచ్చెలులైన కన్నులం
జల్లని చూపుచూచి యిటు సంగతులై చనుదెంచినారు మీ
రెల్లను లోకముల్ శుభసమేతములే యనురాధముల్ పరి
వర్తిల్లరుగా సమస్త జగత్ పరిపీడ యొనర్పఁ గ్రమ్మఱిన్.

(పూర్వ. 6-4).

క. అన్నా యిలుగకుమీ నాకన్నది యిదె యాఁడుబిడ్డ గావుము దీని
న్నిన్నొకటి సేయుఁగలఁ డే కన్నియ యతిలోక పురుషకార సమగ్రున్.

(పూర్వ. 5-125.)

ఉ. కన్నియచేయి చేతఁగొని కాతుకవేషమనోజ్ఞుఁడైన యా
వెన్ననిఁ జేరఁదెచ్చి యిది వీరభవద్భుజవీర్యశుల్కయై
మిన్నక కాదు నీదయి మేనమఱందలు నీకచేరె నీ
కన్నెఁ బరిగ్రహింపుమని కాంతకరంబుఁ గరంబు జేర్చినన్.

(పూర్వ. 6-170).

క. పని చాలఁగలదు కమలానన క్రమ్మఱవత్తు నీవు నాసొమ్మని యు
వ్వనిత విడిపించుకొని తానును బలుఁడును నగుచు నతిమనోహర లీలన్.

(పూర్వ. 9-40).

శంభుదాసునికవితావిలాసములవివరింపనెన్ని యుదాహరణములైనఁజూపవచ్చును. ఇతని కవిత్వరీతుల దరువాతి కవులును నాచనసోముఁడును ననుకరించి మెఱుగుపెట్టుటకై పర్యత్నించిరి. ఎట్టాపెగడ గ్రంథములందు హరివంశము ప్రధానమై యతనిబరిణతకవిత్వసంపదల కాలవాలమై వెలయుచున్నది. ఆంధ్రకవితాప్రపంచమున నన్నయ తిక్కనలయనంతర మెట్టాపెగడయే యున్నతస్థానము వహింప నర్హుఁడని నిస్సందేహముగ జెప్పవచ్చును.

శ్రీనాథ మహాకవి

బండారు తమ్మయ్య.

మ॥ స్మరసంహారక పాదపద్మయుగళీ ♦ సంసేవనోన్మత్తుఁడై
సరసప్రాకట సత్కవిత్వగరిమన్ ♦ సాటెందునున్ లేక సు
స్థిరమౌ కీర్తిని గాంచినట్టి కవితా ♦ శ్రీనాథు, శ్రీనాథు, మ
ద్గురునాథున్ మదిలోన నెల్లపుడుఁ గొ ♦ ల్తున్ భక్తి విస్ఫూర్తిమై.

శా॥ బ్రాహ్మీదేవ్యవతారమూర్తి, కవితా ♦ భద్రాసనాధ్యాసి, శ్రీ
బ్రాహ్మేంద్రాది నుతేశ్వరార్చనసుధా ♦ పాథోధివీచీఘటా
జిహ్మానూన విహారధీరకలహం ♦ సీభూతచేతస్కు, స
ద్బ్రాహ్మిష్ఠు భజియింతు నైషధమహాం ♦ ధ్రి గ్రంథసంధాయకున్.

శ్రీనాథుఁడు పదునేనవశతాబ్దియందు వెలసిన ప్రఖ్యాతాంధ్రకవిసార్వభౌముఁడు. "మణినావలయం వలయేనమణిః" అనునట్లు సుకవిమణియగు శ్రీనాథునిచే రెడ్డిసామ్రాజ్యవలయమును, దత్సామ్రాజ్యవలయముచే శ్రీనాథకవిమణియు ననోన్యము వన్నె కెక్కి విశ్రుతిని గాంచిరి. అఖండశివపూజాధురంధరులగు రెడ్డిరాజుల యాస్థానముల నలంకరించి తనయసమానకవితామృతముచే వారికిని వారి యాశ్రితులకును నామెతలు వెట్టి తనతోపాటు వారినెల్ల స్థిరకీర్తులుగ నొనర్చి రెడ్డిసామ్రాజ్యవైభవమును జిరస్మరణీయముగ నొనర్చిన ధన్యమూర్తి యీకవిచక్రవర్తి. సుప్రసిద్ధుఁడగు నిట్టి సుకవిచంద్రుని చరిత్రము గూడ నిస్సంశయముగ మనకుఁ దెలియరాకుండుట శోచనీయము. దానిని గూర్చి వివాదగ్రస్తములగు విషయము లింకను వెలయుచుండుట విచారకరము.

ఈకవిసార్వభౌముని కవితావిహారమున కాంధ్రకర్నాట దేశములు రెండునుగూడ రంగస్థలములై యుండెను. "కర్నాటదేశ కటకపద్మ వనహేళి శ్రీనాథభట్టమౌళి" అని కాశీఖండమందుఁ జెప్పిన యొక పద్యమును, "తల్లీ! కన్నడరాజ్యలక్ష్మి! దయలేదా నేను శ్రీనాథుఁడన్" అని యొకానొక సందర్భమునఁ బలికిన మఱియొక చాటుపద్యమును నాధారముగఁ గొని యిట్టి ప్రఖ్యాతాంధ్రకవిని గర్నాటుఁడని వాదించు మహానీయులు కొందఱు గలరు. ఇది కేవల మవిచారమూలకమని వేఱె చెప్పనక్కఱలేదు. శ్రీనాథుఁడు నిరంతరము కీర్తికాంతాలోలుఁడు. ఇతనికి యశోభిలాషమపారము. యశోధనసంపాదనార్థ మతఁడు సైతమ్యాత్రలొనర్చుచుఁ బెక్కు రాజాస్థానముల సందర్శించుచుండెడి

వాఁడు. కర్నాట సార్వభౌముఁడగు ప్రౌఢదేవరాయల యాస్థానమందలి డిండిమ భట్టారక కవిసార్వభౌమునిఁ దన పాండితీ సౌండీర్యమున నోడించి యచ్చటఁ గనకాభిషేకాదిసత్కారములఁ బడయుటకై కర్నాటదేశమునకు వెడలినప్పుడు రాజాశ్రీయ సందర్శనాదులు లభింపక విసిగి వేసారి దినములు వెచ్చించు సందర్భములోఁ జెప్పిన "తల్లీ కన్నడరాజ్యలక్ష్మీ" అను పూర్వోక్తపద్యముగాని, అటుతరువాత నచ్చటి రాజాస్థానమున మనోరథసిద్ధిని, స్వర్ణస్నానాది సత్కారములను బడసి స్వదేశమునకుఁ దిరిగి వచ్చిన కొలఁది కాలమునకు వ్రాసిన గ్రంథములోఁ దన యఖండ పాండిత్య ప్రభావమునఁ గర్నాటాస్థానమునఁ గలిగించిన పండితహృదయరంజనమును సూచించుచుఁ బలికిన "కర్నాటదేశకటకపద్మవనహేళి" అను విశేషనామముగాని శ్రీనాథుడు పుట్టుక చేఁ గర్నాటదేశస్థుఁడనుటకు సాధకములు కానగునని బుద్ధిమంతు లెవరు నంగీకరింప జాలరు.

రాజమహేంద్రవరమున రెడ్డిసామ్రాజ్యమును బరిపాలించిన యళ్ళయవేమ వీర భద్రరెడ్డమంత్రియగు బెండపూడి యన్నమంత్రి కంకితమొసంగిన భీమఖండములో శ్రీనాథుఁడు "పాకనాటింటి వాఁడవు బాంధవుఁడవు" అని యన్నమాత్యుఁడు తన్ను సంబోధించినట్లు వ్రాసియున్నాఁడు. ఆగ్రంథమునఁనే తనతాత కమలనాభామాత్యుఁడు, 'వినమతాకతిసార్వభౌముఁడు', 'వారిధితటీకాల్పట్టణాధీశ్వరుఁడు నని పేర్కొనినాఁడు', మఱియు నాప్రబంధమందే వేమవీరభద్రరెడ్డ వంశావతారవర్ణన మొనర్చుచుఁ దనయాశ్రయులగు నీరెడ్డిరాజులఁ బుటదేసటి మహోన్వయంబు పాకనాటి దేశంబున భద్రపీఠంబు నధివసించి సింహవిక్రమనగర, మువ్వూరు, గండవరాదిపట్టణంబులు నిజనివాసంబులుగాఁ దనరెనని ప్రశంసించినాఁడు. పైకారణములచే, ఆంధ్రదేశమందలి పాకనాఁడు శ్రీనాథుని జన్మదేశమనియు, నతనితాత పరిపాలించిన కాల్పట్టణ మందే సముద్రతీరమున నుండియుండుననియుఁ దలంచుటకెట్టి సంశయము నుండరాదు.

పాకనాడు తొలుదొలుత పూంగినాడు, పూఁగినాడు, పోఁకనాడు, అని వ్యవహరింపఁబడుచు రానురాను పాకనాడుగా మాఱినట్లు తెలియుచున్నది. పూర్వకాలమున నిది యిరువదియొక్కవేయి గ్రామములను గలిగిన విశాలవిషయముగా నన్నెచోడుని కుమారసంభవమునుబట్టియు, మంచన కేయూరబాహుచరిత్రమును బట్టియుఁ గాననగును. ప్రోలయవేమారెడ్డినాఁటి శాసనమొకదానిలో పూంగినాటి విస్తీర్ణమిట్లు వర్ణింపఁబడినది. "ఆస్తే శ్రీగిరి పూర్వపాద నికటా దాపూర్వపాథోనిధే ర్దేశః కుండితరంగిణీ ముభయతః శ్రీపూంగి నామాంకితమ్" అనగా గుండ్లకమ్మనది కిరువంకలను శ్రీశైలము తూర్పుభాగ

మునుండి తూర్పుసముద్రము వఱకు వ్యాపించిన దేశము పాకనాడని తెలియు చున్నది. దీనినిబట్టి కొందఱు విజ్ఞులిప్పటి కర్నూలు మండలములోఁ గొంతవఱకుఁ గలిసి నెల్లూరుజిల్లాలోని కందుకూరునకును గుంటూరుజిల్లాలోని కొండవీటికిని మధ్య నున్న ప్రదేశము పాకనాటిసీమగా నిర్ణయించియున్నారు. కమలనాభామాత్యుని కాల్పట్టణము నెల్లూరు, గుంటూరు జిల్లాలలో సముద్రతీరమున నెచ్చటనో యుండి యుండును. కాని యట్టి పట్టణమేదియు నిప్పుడు కానరాదు. ఇది నెల్లూరుజిల్లాలోని కృష్ణపట్టణ, కొత్తపట్టణములలో నొకటియైయుండునని కొందఱు, కృష్ణామండలమందలి కలువటమని కొందఱు, నరసాపురమునకు బందరునకు మధ్య సముద్రతీరముననున్న కాళీపట్టణమని కొందఱు తమ యభిప్రాయములను బ్రకటించిరి. కాని యందొకటియు సత్యసమ్మతమని నిర్ణయింపరాకున్నది. ఈ చెప్పినవన్నియుఁ జాలవఱకు రెండువందల సంవత్సరములకు లోపున నూత్నముగ బయలుదేఱిన గ్రామములేగాని పదునాల్గవ శతాబ్దినుండియు వెలసియున్న ప్రాచీనపట్టణములుగాఁ గానరావు. అందునను నెల్లూరు జిల్లాలోని కొత్తపట్టణము కొత్తకొత్తఁగ నేఁబదియేండ్లలోపున వెలసినదనికూడఁ దెలియుచున్నది. కలుపటమాత్రము కలుపట్టణమను పేరితోఁ దొమ్మిదవ శతాబ్దికిఁ బూర్వమునుండియు వెలసినటు లొకశాసనమువలనఁ దెలియుచున్నది. కాని కలుపట, కాళీపట్టణములున్న కృష్ణామండలము పాకనాటిసీమలోని భాగముగాఁ బరిగణింపఁదగిన యవకాశములే కానరావు. శైథిల్యములవలనఁ బ్రాచీనప్రాభవమును సూచించుచు ఒంగోలుతాలూకాలో సముద్రసమీపముననున్న కాల్స్థానకోటయను గ్రామమే యీ కాల్పట్టణమై యుండునని యొకరు వ్రాసినారు. "పాకనాటింటివాఁడవు" అనగాఁ బ్రథమస్థలమగు పాకనాడు విడిచి మఱియొకదేశమునకు వలసవచ్చినవాఁడని యర్థ మనియు, శ్రీనాథుని తాతయో యాతని పూర్వులో మొదటఁ పాకనాటివారైనను దరు వాతఁ గృష్ణామండలమునకుఁ గాఁపురము వచ్చియుందురనియు, ఆ మండలమందలి కలుపట, కాళీపట్టణములలో నేదియో యొకటి శ్రీనాథుని జన్మస్థానమై యుండుననియు, "నికటముననుండి శ్రుతిపుటనిష్ఠురముగ । నడరికాకులు బిట్టు పెద్దఱచినప్పు । డుదధి రాయంచ యూరకయుంట లెస్స । సైపరాకున్న నెందేని చనుట యొప్పు" అను భీమఖండపద్యమందలి "ఉదధిరాయంచ" యను విశేషణమువలనఁగూడ నిది ధ్వనించు ననియు, నామిత్రులు శ్రీ కేకుమళ్ళ కామేశ్వరరావుగారు అభిప్రాయపడుచున్నారు. (కాని యిచ్చట "ఉడిగిరాయంచ" యను పాఠముకూడ నున్నది). కృష్ణామండలమున వెన్నకోటగ్రామమునఁ గాఁపురముండి యచ్చటి స్వామికిఁ దన భల్లాళచరిత్ర మంకిత

మొసంగిన వాలేశ్వరుఁడుగూడ తాను పాకనాటింటివాఁడనని వ్రాసికొనెనని వీరు తమ యభిప్రాయమున కుపపత్తిగాఁ దలంచుచున్నారు. శ్రీనాథుని మఱఁది దగ్గుబల్లి దుగ్గన యింటిపేరగు దగ్గుబల్లి కలుపట, కాళీపట్టణములకు సమీపమున నుండుట పైవాదమునకుఁ గొంత సాధకముగా నున్నది. శ్రీనాథుఁడు తన ముప్పగడవని కడపటిదినములలోఁ గృష్ణాతీరమున బొడ్డుపల్లెను గుత్తగొనుటయుఁగూడ నిందుకు సహాయక మగును.

కావున శ్రీనాథుని పూర్వులసలు పాకనాటివారైనను, అతఁడో యతని తాతయో తరువాతఁ గృష్ణామండలమునకుఁ గాఁపురమువచ్చిరని తలంచుట చాలవఱకు సంగత ముగఁ గానవచ్చుచున్నది. కమలనాభుని కాల్పట్టణము, కలుపటము, కాళీపట్టణము, కాల్‌స్టాన్‌కోట, యను మూఁడింటిలో నేదియో యొకటి కావచ్చును. లేదా యది కాల వశమునఁ గడలిగర్భమున నడఁగియుండవచ్చును. ఏదియెట్లున్నను శ్రీనాథుని తాత కమలనాభుఁడు కాకతీయచక్రవర్తి యగు రెండవ ప్రతాపరుద్రుని కాలమున నిప్పుడు నెల్లూరు, గుంటూరు, కృష్ణామండలములలోని సముద్రతీరప్రాంతమును బరిపాలించు చుండిన యొక దండనాథుఁడో, దేశపాండ్యవంటి యధికారమందిన యమాత్య చూడా మణియో యైయుండవచ్చునని నిస్సంశయముగా నెంచవచ్చును. భీమఖండ కృతిపతి యగు బెండపూడియన్నామాత్యుని తాత యన్నమంత్రి కాకతిప్రతాపరుద్రుని మంత్రి యగు కొలను ప్రతాపరుద్రునివలన, అరేఁబగాత్రము నగ్రహారముగ గ్రహించినట్లు లోగ్రంథావతారికవలనఁ దెలియనగును. కావున నాతని సమకాలీనుఁడగు శ్రీనాథునితాత కూడ రెండవప్రతాపరుద్రుని రాజ్యావసానకాలమగు క్రీ॥ శ॥ 1323 ప్రాంతమునఁ బ్రసిద్ధుఁడై యుండునని తలంపవచ్చును. అప్పటికి శ్రీనాథునితండ్రి మారయబొలుఁడై యుండు ననియు నాతనికి నలువది సంవత్సరముల వయస్సునిమీఱినపిదపనే శ్రీనాథుఁడు జన్మించి యుండుననియుఁ దలంచినచో శ్రీనాథుని జన్మకాలము క్రీ॥ శ॥ 1365—1370 కంటెఁ దరువాతికి వచ్చుట కవకాశములులేవు. పలువు రిట్లే తలంచుచున్నారు. శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు నిశ్చయించిన శ్రీనాథునితాతతండ్రులకాలమునుగూర్చి యేమియుఁ బ్రశంసింపకయే, కాశీఖండావతారికయందలి

సీ॥ చిన్నారి పొన్నారి ♦ చిఱుతకూఁకటినాఁడు ♦ రచియించితి మరుత్తరాట్చరిత్ర ।
నూనూగు మీసాల ♦ నూత్నయౌవనమున ♦ శాలివాహనసప్త ♦ శతి నొడివితి ।
సంతరించితి నిండు ♦ జవ్వనంబునయందు ♦ హర్షనైషధకావ్య ♦ మాంధ్రభాష ।
ప్రౌఢనిర్భరవయః ♦ పరిపాకమునఁ గొని ♦ యూడితి భీమనా ♦ యకుని మహిమ

గీ॥ ప్రియమింతకు మిగులఁ గై ♦ వ్రాలకుండఁ ♦ గాశికాఖండ మను మహా ♦ గ్రంథమేను ।
దెనుఁగు గావింతుఁ గర్ణాట ♦ దేశకటక ♦ పద్మవనహేళి శ్రీనాథ ♦ భట్టమౌళి॥

యను పద్యమునుబట్టి యందుఁ బేర్కొనఁబడిన వయోవిభాగములను దమయిచ్చవచ్చిన రీతిని నిర్ణయించి దానినిబట్టి శ్రీనాథునిజన్మకాలము క్రీ॥ శ॥ 1385 కంఁటె వెనుకకుఁ బోవీలులేదని తమశృంగారశ్రీనాథములో వ్రాసినారు. కాని దానినంగీకరించుట కనేక బాధకములున్నవని నాయభిప్రాయము. కొన్ని శాసనములవలన క్రీ॥ శ॥ 1404 నాఁటికి శ్రీనాథుఁడు పెదకోమటి వేమారెడ్డి యాస్థానమున విద్యాధికారిపదవి నలంకరించినట్లు కానవచ్చుచున్నదని శ్రీ శాస్త్రిగారే వ్రాసినారు. అనఁగా మయినారిటి వదలియు వద లని 18 లేక 19 యేండ్లచిఱుతప్రాయమునాఁటికే యాతఁడట్టి ప్రౌఢపదవి నందెనని చెప్పవలసియుండును. శ్రీనాథుఁడెంత సహజప్రతిభాశాలి యైనను నిది కేవల మసంగతము లోకవ్యవహారవిరుద్ధము నని వేఱుచెప్పనవసరములేదు. శ్రీనాథుఁడు తనతాత కమలనాభామాత్యునియొద్దనే విద్యాభ్యాసాదిక మొనర్చియుండవచ్చు నని కూడ వీరూహించిరి. పరితాపరుద్రుని జీవితకాలములో నాతనివలన సమ్మానమందిన కమలనాభామాత్యుఁడా సార్వభౌమునిరాజ్యావసానకాలమగు క్రీ.శ. 1323 నాఁటికయిన నలుబదియేండ్లవయస్సు గలిగియుండునని తలంచుట సర్వవిధముల సంగతముకాకపోదు. అట్లయినచో 1385 నాఁటి కతఁడు నూఱేండ్లు నిండినవాఁడగును. అట్టివానియొద్ద శ్రీనాథుఁడెట్లు విద్యాభ్యాస మొనర్చియుండును? శాస్త్రిగారిపై యభిప్రాయము పరస్పరవైరుధ్యములకుఁ బ్రబలావ కాశ మొసంగుచున్నది.

కావున బహువిధములఁ బర్యాలోచింప శ్రీనాథునిజన్మకాలము క్రీ॥ శ॥ 1365, 1370 ప్రాంతమనినిర్ణయించుటయే చాలసంగతముగానుండును. కాశీఖండమందలి "శ్రీనాథ భట్టమౌళి" అనుప్రయోగమునుబట్టియు, శాసనములందలి "శ్రీనాథభట్టారకః" అను విశేషణమును జూచియుఁ గొందఱీతఁడు వైదికుఁడేల కాఁగూడదని తలంచిరి. పదునా ల్గవశతాబ్దికిఁ జాలఁబూర్వమే బ్రాహ్మణులలో వృత్తినిబట్టి వైదికనియోగభేదము లేర్పడి నటులనేక ప్రమాణములున్నవి. శ్రీనాథుఁడు తనతాతకుఁ దండ్రికిఁ గూడ "అమాత్య" శబ్దమును జేర్చినాఁడు. బెండపూడి యన్నమంత్రి యీతనిని బాంధవుఁడ వనెను. దగ్గు బల్లిదుగ్గనామాత్యుఁడు శ్రీనాథునకుఁ దాను గూరిమి మఱఁదినఁనెను. ఇత్యాది బలవత్ప్ర మాణములు శ్రీనాథుఁడు నియోగిశాఖాజనితుఁ డని రాద్ధాంతమొనర్చుచుండ నతఁడు వైదికుఁడనియెంచుట కెట్టి యవకాశములును లేవు. భట్ట, భట్టారక శబ్దములు పాండితీ సూచకములగు పూజ్యవాచకములు. తత్సూచకముగనే శ్రీనాథుఁడు గ్వాచిత్కముగ వానినుపయోగించికొనెను. శ్రీనాథుఁడు సరసకవితాశ్రీనాథుఁడేకాక సకల విద్యాసనా

థుఁడని కూడ నాతనిగ్రంథములవలన వ్యక్తమగును. కృతిపతులీతనియెడ నుపయోగించిన "బ్రాహ్మీద త్తవరప్రసాదుఁడవు" "ఉరుప్రజ్ఞావిశేషోదయాఽజిహ్మస్వాంతుఁడవు" "బ్రహ్మాండాది మహాపురాణచయతాత్పర్యార్థనిర్ధారితబ్రహ్మజ్ఞానకళానిధానమవు" "ఆగమజ్ఞాననిధివి", "తతార్థఖనివి" "బహుపురాణాజ్ఞుఁడవు" అను విశేషణములు, "అధ్వర్యువేదశాఖాధీతినిష్ణాతుఁడ" నని యాతఁడుచెప్పికొనిన వాక్యము నీవిషయమును బ్రస్ఫుటమొనర్చును. ఈతనిశిష్యుఁడు మఱిఁదియు నగు దగ్గుబల్లి దుగ్గనామాత్యుఁడు తన నాసికేతో పాఖ్యానమున వ్రాసిన యీక్రిందిపద్యముకూడ నిందులకు సాక్ష్యమిచ్చును.

సీ॥ సంస్కృతప్రాకృత ♦ శౌరసేనీముఖ్య । భాషాపరిజ్ఞాన ♦ పాటవంబు
పన్నగపతిసార్వ ♦ భౌమభాషితమహా । భాష్యవిద్యాసమ ♦ భ్యాసబలము
అక్షపాదకణాద ♦ పక్షిలోదీరిత । న్యాయకళాకౌశ ♦ లాతిశయము
శ్రుతిపురాణాగమ ♦ స్మృతిసాంఖ్యసిద్ధాంత । కబళనవ్యుత్పత్తి ♦ గౌరవంబు
గీ॥ పూర్వకవిముఖ్య విరచితా ♦ పూర్వకావ్య । భావరససుధా చర్వణ ♦ పాకిలతయును
గందళింపంగఁ గాశికా ♦ ఖండనైష । ధపరిముఖవివిధపరిబం ♦ ధము లూనర్చి॥

"చిన్నారిపొన్నారి" యను కాశీఖండపద్య మీతఁడు లేఁబాయమునుండియే కవితాశక్తిని గల్గియుండెనని ప్రకటించును. ఇట్టి యఖండపాండితీసంపద నీతఁ డెంతకాలములో నార్జించెనో యేయే గురువులయొద్ద విద్యాభ్యాసమొనర్చెనో తెలియఁదగు సాధనములీతని గ్రంథములందుఁ గానరావు. విద్యాగురువుల నెవరి నీతఁడు పేర్కొనలేదు. సహజప్రతిభాశాలులకు స్వల్పసంస్కారమాత్రమునచే "పరిపేదిరే పాక్తన జన్మవిద్యా" యనునట్లు లఘువిద్యలు కొలఁదికాలమునచే యధీనములు కాఁగలవు. కావున గురుకుల వాసశ్రమ మత్యంత మక్కఱలేకయే సకలకళల నీతఁడు స్వల్పకాలమునచే యార్జింపఁగల్గెనని తలంపనగును. సామాన్యులకైనచో నిందులకేండ్లును బూండ్లును బట్టునని వేఱి చెప్పనక్కఱలేదు. "కవితావిద్యాధరుఁడు; కవిపితామహుఁడు; సరససాహిత్యసామ్రాజ్యచక్రవర్తి" పద్మపురాణసంగ్రహ కళాకావ్యప్రబంధాధిపుఁడు "కలితకావ్యకళాలాభుఁడు" నగు తన తాత కమలనాభునియొద్దనే బాల్యమునఁ గొంతవఱి కీతఁడు విద్యాసంస్కారము నొందియుండును. తరువాత "విద్యారాజీవభవుఁ"డగు తండ్రి మారయామాత్యుఁడు గూడ నీతనిని విద్యావినీతునిగ నొనర్చియుండును. "పుణ్యాచార"యగు తల్లి భీమాంబికాదేవి సుశిక్షణముగూడఁ బవిత్రశీల మలవడఁజేసి "అనఘు" "పరమపుణ్యు" "పాతుక్రి" "కులపవిత్రు" మున్నగు విశేషణములతోఁ దన్ను వర్ణించుకొనఁదగినంత గుణవంతునిగ దిద్దియుండును. మఱియు "బ్రాహ్మీదత్త వరప్రసాదుఁడ"వను విశేషణము

శ్రీహర్షునివలె నీతఁడుగూడఁ జింతామణీమంత్రసిద్ధిని గలిగియుండెనని సూచించును. ఏనుగు లక్ష్మణకవి యొనర్చిన యీక్రింది స్తుతికూడ నిందుకు సాధనము. "మహితచింతామణీ దివ్యమంత్రసిద్ధు నైషధాది ప్రబంధసందర్భనిపుణు, సకలవిద్యావిశారదు, సత్కవిత్వపట్టభద్రుని శ్రీనాథుఁ బ్రస్తుతింతు". పై కారణములలో దేనివలననయిననేమి శ్రీనాథుఁడు చిరకాలమునకే పెక్కు విద్యలను సాధించి చిఱుతప్రాయమునాఁటికే చక్కని కవితాశక్తిని గలిగియుండెనని నిరయింపనగును.

ఇట్టిప్రతిభాశాలులు సహజముగ నొకమూలఁ గూర్చుండి కాలక్షేపమొనర్చుచు నాత్మసంతుష్టి నందఁజాలరు. వారికి యశోభిలాషము మిక్కుటముగానుండును, మహాదాశ్రయమునఁ గాని వారి విద్యలు వన్నె కెక్కనేరవు. మఱియు శ్రీనాథుని తాత కమలనాభుఁ డెంతయార్జించినను నాతఁడు "ప్రదాత" యగుటచే నాయముకంటె వ్యయమే యెక్కువయై శ్రీనాథునికాలమునాఁటికివారికుటుంబమార్థికముగ సామాన్యస్థితియుండేయుండియుండును. కావున స్వార్థము, తీర్థముగూడ నొనగూడుటకై యీతఁడు మొదటినుండియు నున్నతపదస్థులయాశ్రయసాహచర్యముల నాశించుచుండెను. కమలనాభుఁడు, మారయ, శ్రీనాథుఁడు అనునామములు విష్ణుదేవతాపరములయినను వీరి కుటుంబము శైవమతాభినివిష్టమే యయియుండెనని తలంచుట కనేకావకాశములు గానవచ్చుచున్నవి. మఱియు నాకాలమున "రాజానుమతో ధర్మ" యనునట్లు రాజాశ్రయము నభిలషించుమంత్రులు మున్నగువారు తమతమ రాజుల మతములనే తామునూడ స్వీకరించుచుండిరి. కాకతీయులు మొదట జైనమతస్థులయినను రానురాను పాశుపతమునో, వీరశైవమునో స్వీకరించినట్లు లనేకాధారములున్నవి. వారియొద్ద సామంతులుగానుండి తరువాత స్వతంత్రరాజ్యములను స్థాపించిన పోలయవేముఁడు మున్నగు రెడ్డిరాజులు గూడఁ గాకతీయులవలెనే శైవమతావలంబన మొనర్చిరి. వారినిబట్టి వారి మంత్రులు, కవీశ్వరులు గూడ నామతమునందే యభినివేశము గలిగియుండిరి. కావుననే శ్రీనాథుఁడు నిండుజవ్వనమునాఁటికే "ఈశ్వరార్చనకళాశీలుండ" వని పరిశంసింపఁదగినంత శైవమతాచారసంపత్తిని గలిగియుండెను. "భక్తమతి, లింగపతి" "తస్మైదేయంతస్మాద్ధార్హ్యం" మున్నగు శైవమతరహస్యముల నాతఁడు మొదటినుండియు గ్రహించి స్వార్థతీర్థములు చరితార్థములగుటకై పాకనాటిసీమలో భూపాలనమొనర్చు స్వమతస్థులగు రెడ్డిరాజుల రాజధానులు కొండవీడు, దుర్వ్వారు, నెల్లూరు మున్నగు పట్టణములకుఁ జిన్నప్పటినుండియుఁ జనుదెంచుచు, వారిపూర్వాదికములకయి ప్రయత్నమొనరించుచుండెను. పరమధార్మికుఁడు, షట్కాలశివపూజారతుండు నగు అనవేమారెడ్డిని సందర్శించి "అనవేమమహీ

పాల! స్వస్త్యస్తు తవబాహవే । ఆహవే దిపుదోర్దండ । చంద్రమండల రాహవే'' అను శ్లోకమును జెప్పి సన్మానమందిన యాఱువేల నియోగిణవి శ్రీనాథుడే యని కొందఱి యభిప్రాయము. వినుకొండనివాసియు, నెఱుదాతయు నగు రాయనభాస్కరుఁడు, అన వేమారెడ్డివలన నగ్రహారాదిసమ్మానమందినట్లు తద్వంశ్యుఁడగు చింతగుంట కోదండ రామకవి తన సునందాపరిణయములో వర్ణించినాఁడు. అనవేమారెడ్డి యన్న యల్లుఁడగు కాటయవేమారెడ్డియొద్ద నీ రా య న భా స్క రుఁ డు మం త్రి గా నుం డి న ట్లు "కలయఁబసిండి గంటమునఁ గాటయవేమసమక్షమందు స । త్కులముగ రాయనిప్రభుని బాచఁడు ♦ వ్యాసిన వ్యాలమోక్షితలునఁ । గలుగలుగల్లుగల్లురన ♦ గంటకమంత్రుల గుండెలన్నియున్ । జలుజలుజల్లుజల్లురను♦ సత్కవివర్యులు మేలుమేలన" అనుపద్యము వలనఁ గాననగును. ఈపద్యము శ్రీనాథ రచితమేయని కూడఁ గొందఱు తలంతురు. దీనినిబట్టి యనవేమారెడ్డికాలమునఁ గాటయవేముఁడు వినుకొండసీమకుఁ బరిపాలకుఁడు గా నియుక్తుఁడయ్యెనని యూహింపఁదగును. శ్రీనాథుని యవసానకాల చాటువునందలి "భాస్కరుఁడు మున్నె దేవునిపాలికరిగె" అనుపద్యపాదమునుబట్టి శ్రీనాథుఁడు తనచిన్న తనములో అనవేమకాటయవేమ రెడ్లకాలమున రాయనిభాస్కరునియాశ్రయమునుగూడఁ గలిగియుండెనని తలంపవచ్చును. రెడ్డిరాజులలోఁ గాటయవేముఁడు స్వయముగ గొప్ప విద్వాంసుఁడు. కాళిదాసనాటకత్రయమున కాతఁడు వ్యాఖ్యలొనర్చెను. శ్రీనాథుఁ డీత నిని గూడ దర్శించి, సమ్మానమందియుండవచ్చును. పాకనాటిసీమలో రెడ్డిసామ్రాజ్యము విస్తరిల్లుచున్నప్పుడు వీరమాహేశ్వరవర్తుఁడైన కంచి చిఱుతొండ నంబివంశమునకుఁ జెందిన వైశ్యకుటుంబమొకటి వాణిజ్యాభివృద్ధికై కంచినుండి యరుదెంచి సింహవిక్రమ పురమనఁబడు నెల్లూరునందుఁగూడఁ దాత్కాలిక నివాసమేర్పఱుచుకొని వాణిజ్యము నెఱపుచుండెను. ఆవంశస్థులలో అవచి దేవయసెట్టియు, నాతని కుమారుఁడు తిప్పయ సెట్టియుఁ బ్రసిద్ధులయవేమ, అనపోతవేమ, అనవేమ, కుమారగిరి రెడ్లకాలమున వారిరాజ ధానులగు అద్దంకి కొండవీడుపురముల కరుదెంచి వర్తకవ్యాపారములు గొనసాగించుచు వసంతోత్సవసమయములందు వారి సుగంధభాండాగారాధ్యక్షులుగ వర్తిల్లు చుండిరి. అట్టి సమయములందు శ్రీనాథుఁడు శివభక్తుఁడగు తిప్పయసెట్టితోఁ గూడ సఖ్యమొనర్చి యాతని సత్కారములఁగూడఁ బడయుచుండెడివాఁడు. ఇట్లు బాల్యమునుండియు, శైవ మత ప్రవిష్టులగు రాజులు, మంత్రులు దండనాథులు వ్యాపారులు మున్నగువారితో మెలంగుచు శ్రీనాథుఁడు శివభక్తిప్రబోధకములగు గ్రంథముల రచించుటయందాసక్తిఁ గలిగి యుండెను.

చిన్నారిపొన్నారి చిఱుతప్రాయమునుండియు నతఁడు గ్రంథరచనమునకుఁగడంగి యనేకగ్రంథముల రచించెను. అవియన్నియు లోకమునకింకను లభింపలేదు. కొన్నిటికిఁ బేరులుగూడఁ దెలియరావు. ఉపలబ్ధములై శ్రీనాథునివని నిస్సంశయముగ గ్రహింపఁబడిన గ్రంథములు (1) శృంగారనైషధము, (2) హరవిలాసము, (3) భీమేశ్వరపురాణము, (4) కాశీఖండము, (5) శివరాత్రిమాహాత్మ్యము. వైగ్రంథములలో నీతనిచే నుదాహృతములై యింతవఱకు దొరకనికృతులు (1) మరుత్తరాట్చరిత్రము (2) శాలివాహనసప్తశతి (3) పండితారాధ్యచరిత్రము. ధనంజయవిజయమను కృతిఁగూడ నీతఁడు రచించినట్లు దంతులూరి బాపిరాజు తనమూర్తిత్రయోపాఖ్యానమున నుదాహరించెను. ఇవికాక (1) పల్నాటివీరచరిత్రము (2) కాటమరాజుకథ మున్నగు ద్విపదకావ్యములను మఱికొన్ని గేయకృతులను వీథినాటకమునుగూడ నీతఁడు రచించెనని వ్యవహారముగలదు. ఇందు మొదటిరెండును బూర్తిగలభింపలేదు. కొంతవఱకుఁబాశ్చాత్యలిఖిత గ్రంథాలయమున వ్రాఁతప్రతులున్నట్లు తెలియుచున్నది. వీరచరిత్రమందలి బాలచంద్రుని యుద్ధకథమాత్రము శ్రీ అక్కిరాజు ఉమాకాంతము పంతులుగారు ప్రకటించియున్నారు. శ్రీనాథునిగ్రంథముల వివరములఁగూర్చియు వాని పౌర్వాపర్యములఁగూర్చియునిఁక జర్చించెదను.

(1) మరుత్తరాట్చరిత్ర:— "చిన్నారిపొన్నారి చిఱుతకూఁకటినాఁడు" దీనిని రచించితినని శ్రీనాథుఁడు కాశీఖండావతారికయందు నుదాహరించెను. కావున నిది యాతని ప్రథమకృతియని స్థూలదృష్టిని దలంపవచ్చును. క్రీ॥ శ॥ 1380, 1385 ప్రాంతమున అనవేమారెడ్డి కాలమున నిది రచింపఁబడియుండవచ్చును. ఈగ్రంథ మింతవఱకు లభింపలేదు. మరుత్తుఁడు జగతీచక్రము నేకచ్ఛత్రముగఁ బరిపాలించి యఖండ యశమార్జించిన చక్రవర్తి.

"ఈతనిచరిత్రము స్వల్పభేదములతో నైతరేయబ్రాహ్మణమునను భారతాశ్వమేధపర్వమునను,మార్కండేయపురాణమునను హరివంశమునను వర్ణితమైనది. వత్సంబ్రభూపాలునిసంతతియందుఁ గరంధముఁడనునామాంతరముగల బలాశ్వుండు జనించెను. వీర్యచంద్రుఁడను రాజు పుత్రిక వీరమహాదేవియం దతనికి అవీక్షితుండను కుమారుఁ డుదయించెను. భామినియను గంధర్వకన్యక యగస్త్యశాపవశమున విశాలరాజపుత్త్రియై జన్మించెను. ఆవైశాలినీస్వయంవరమున అవీక్షితుఁడవక్రపరాక్రమమున నసేకనృపాలురను నిర్జించి యామెను గ్రహించుటకై సంరంభమొనరింప సధర్మయుద్ధమున నాభూపాలురు బల్మిని నాతని బంధించిరి. ఈవార్త విని శత్రురాజులతో నిగ్రహించి కరంధముఁడు పుత్రుని బంధముక్తునిఁ గావించెను. స్వపరాక్రమమునఁ గాక శత్రులనుండి జనకునివలన విడుదల నొందుట కెంతయు లజ్జించి యవీక్షితుఁడు తండ్రి యెంత వలదనినను వినక వైశాలినిని గాని మఱి యెవ్వతెను గాని వివాహమాడక శాశ్వతబ్రహ్మచర్య మవలంబింతునని ప్రతినయొనర్చెను. వైశాలిని

యు నిట్టి పరాక్రమవంతుని విడనాడి మఱెవ్వనిని జేపట్టనని ప్రతినగైకొని తల్లిదండ్రుల వీడి తపోవనమున కేఁగెను. అట్టులామె తపమొనర్చుకాలమున వృద్ధనాగేంద్రుఁ డొకఁడామెను నాగలోకమునకుఁ గొనిపోయి యామెనుబూజించి మునుముందామె కుదయించు నందనుఁడు నాగులవలనఁ గలిగెడి యపకృతికలిగి వారిని నిర్మూలింప నుద్యమించుననియు నప్పుడాతనిని నివారించి వారిని రక్షింప వరమొసంగుమనియుఁ బ్రార్థించును. అందుకామె యంగీకరించును. అవీక్షితుఁడు తనతల్లి యొనర్చు కిమిచ్ఛకవ్రతసందర్భమున నెవ్వరేమి యర్థించిన నది యొసంగుమనని ప్రతినయొనర్చును. అప్పుడాతనితండ్రి కరంధముఁ డడియే సమయమని యెంచి సుపుత్రు నిఁబడసి కులమునుద్ధరించుమని యాతని నర్థించెను. మాఱుమార్గములేక యెట్లయినను ప్రతిజ్ఞాభంగము తప్పదని యూహించి యవీక్షితుఁడు తండ్రిప్రార్థన మంగీకరించును. అరణ్యమునఁ దపమొనర్చు వైశాలిని యొకప్పుడు దృఢకేశుఁ డనుపలాశివలన బాధింపఁబడి యాక్రోశమొనర్ప వేఁటకై యరుదెంచిన యవీక్షితుఁ డాయార్తా రవమును విని యచ్చటికిఁ జని రక్కసునిఁ జక్కడంచి యామెను రక్షించును. గంధర్వరా జేతెంచి వైశాలినీ పూర్వవృత్తాంత మెఱిఁగించి యామెప్రార్థన మంగీకరించి యామెను పాణిగ్రహణ మొనర్పుమని వేఁడికొనఁగా అవీక్షితుఁ డెట్టకేల కందులకియ్యకొని యాతనితో గంధర్వలోకమున కేఁగి యామెను బరిణయమై సుఖక్రీడలఁ దేలుచుండును. అచ్చట నాదంపతులకు మరుత్తుఁ డుదయించును. పత్నీపుత్రసహితముగ అవీక్షితుఁడు తండ్రి యొద్దకేఁగి యాతని నానందమున నోలలాడించును. తపశ్చరణమునకై వనమునకేఁగనెంచి కరంధముఁడు రాజ్యము స్వీకరింపుమని యెంతచెప్పిననువినక యవీక్షితుఁడు తనపూర్వావమానమునే స్మరించి రాజ్యమునకుఁ దానర్హుఁడనని నిరాకరించును. ఎట్టును నాతనినొడఁబఱుపనేరక కొడుకునొడబాటుతో మనుమఁడుమరుత్తునకుఁ బట్టాభిషేకమొనర్చి కరంధముఁడు వెక్కువత్సరములు ఘోరతపమొనర్చి యనంతరము పుణ్యలోకముల నలంకరించును. ఆతనిభార్య వీరమహాదేవి యాశ్రమమునఁ దపమొనర్చుచుండును. మరుత్తుఁ డవక్రవిక్రమంబున నవనీపాలనమొనర్చుచు దేవదానవయుద్ధములలో మహేంద్రున కనేక పర్యాయములు సాయమొనర్చుచు నాతని మన్ననలఁ బడయుచుండెను. కాని కొంతకాలమునకు మరుత్తునిప్రాభవమునకు మహేంద్రుఁ డసూయఁగొని యాతనియాగములయం దుపద్రష్టగా నుండవలదని బృహస్పతి కుద్బోధించును. బలారి దురుద్బోధనమునకుఁ జెవియొగ్గి వాచస్పతియు మరుత్తునకు వంశానుగతముగ నొనర్చు యాగోపదర్శనము దానిఁక జరుపఁజాలనని వార్తనంపును. మరుత్తుఁ డీదుస్తంత్రమునకై వగచుచుండఁగ నారదుఁ డాతనికడ కేఁగుదెంచి బృహస్పతిచే నవమానితుఁడై కాశీక్షేత్రమున శివునిఁగూర్చి తపమొనర్చుచు నున్మత్తాకృతిని జరించునాతనితమ్ముఁడు సంవర్తనివృత్తాంత ముదెలిపి యాతనిని యజ్ఞోపదర్శిగా గ్రహించి కృతార్థుఁడవు గమ్మని బోధించి యాతనిని గాశినుండి గొనితెచ్చి నుపాయములఁ జెప్పి ప్రవర్తించును. సంవర్తుఁడును మరుత్తునిప్రార్థన మంగీకరించి శివానుగ్రహము గలుగు పొంటె నాతనికి శివమంత్రోపదేశ మొనరించి, హిమవత్పార్శ్వంతమున సువర్ణమయమై యున్న ముంజ పర్వత ముకడకాతనిఁ గొనిపోయి శివునిఁగూర్చి తపమొనరింపఁజేసి తత్ప్రసాదమున నచ్చటి పసిడిని దగ్ధ్వి తండము లుగఁ గొనితెచ్చి యాగోపకర్మణ మొనరింపఁజేయును. ఇంతలో నౌర్వాశ్రమమునఁ దపమొనర్చు మరుత్తుని పితామహి వీరమహాదేవి, నాగులచ్చటి తాపనులసేద్యారఁ గఱచి మరణింపఁజేసి యచ్చటి జలాశయముల విషదూషితమొనర్చిరనియును నాగసంహరణ మొనర్చి రాజధర్మనిర్వహణ మొనర్పుమనియును సందేశమును బంపును. ఈవార్త విని సంవర్తాస్త్రప్రయోగమున నాగలోకనిర్మూలనమొనరింపమరుత్తుఁడుసంరంభించునంతలో నాగులాతనితల్లి భామినిని శరణుచొచ్చి పూర్వప్రదత్తవరము నామెకు జ్ఞాపకముచేయ నామెయు భర్తయగు అవీక్షితున కీవృత్తాంతమును విన్నవించి శరణాగతత్రాణమొనరింపుమని ప్రార్థించును. అందుల కవీక్షితుఁడు వల్లెయని కొడుకుతో సంవాదించియు నాతనియుద్యమమునుండి విరమింపఁజాలక యాతనితో యుద్ధమునకు

డీకొనును. ఇట్లు తండ్రికొడుకులిర్వురు పరస్పరము నిజధర్మనిర్వహణమునకై యొకరినొకరు సంహరింప సంరంభించునంతలో సురలును మునులును నేతెంచి వారిని వారించి మృతులైన మునులేడ్వురను నమృతప్రదానమున బ్రదికించి మరుత్తుని నాగలోకప్రణాశమునుండి మరలించిరి. సంవర్తునిమంత్రప్రభావమువలన నింద్రాదిదేవత లెల్ల మరుత్తునియాగమున కాకృష్టులై హవిర్భాగములగ్రహించి యజ్ఞఫలములనాతని కనుగ్రహించిరి. మరుత్తు నఖ సకల సామ్రాజ్యాధిపత్య మొసంగి మహేంద్రుఁడు నాతనితోఁ బూర్వమైత్రితో మెలంగుచుండెను. నిరంతరయాగదీక్షచే సురలను, సమధికస్వర్ణదక్షిణలచే మహీసురులను సంతృప్తులఁజేయుచు మరుత్తచక్రవర్తి చిరకాలము జగచ్చక్రమును శాసించి వెలుఁగొందెను. ఇది పలుతావుల విభిన్నరీతుల వెలయు మరుత్తుని సంకలితచరిత్రసంగ్రహము".

భారతమార్కండేయపురాణములయందలి కథనుగైకొని, శివానుగ్రహమున సంవర్తుఁడు బృహస్పతిని, మరుత్తుఁడు మహేంద్రుని ధిక్కరించి చరితార్థత నొందినట్లు నిరూపించుచు శివభక్తిమహిమ నుద్ఘాటించుటకయి శ్రీనాథుఁ డీగ్రంథమునుఁ జిఱుతప్రాయమునసే రచించి శివునకో లేక యొక శివభక్తునకో యంకిత మిచ్చియుండును. శ్రీనాథుని చిన్నారిపొన్నారి ముద్దుపలుకులతో వెలయు నీగ్రంథమును జదివి యానందించు భాగ్యసంపద లోకమున కెప్పటికైనఁ గలుగునో లేదో!

2. శాలివాహనసప్తశతి:—శ్రీనాథుఁ డీకృతిని నూనూగుమీసాల నూత్న

యౌవనమున రచించితినని చెప్పికొనియెను. అనగా నాతనికి రమారమి యిరువదేండ్ల ప్రాయమప్పు డిది రచియింపఁబడియుండును. హాలుఁడు, శాలివాహనుఁడు, సాతవాహనుఁడు అను నామాంతరములఁ బరఁగు నాంధ్రరాజు ప్రాకృతభాషలో నార్యావృత్తములలో దీనిని రచించెను. సామాన్యజనుల జీవితవిషయములకు, శృంగారచర్యలకు సంబంధించిన గాథ లిందుఁ గూర్పఁబడినవి. ఒకొక్కశ్లోక మొకొక్కగాథను సూత్రీకరించుటయుఁ గద్యము. అందుచే నీకృతియందుఁ బ్రత్యేకకథావస్తువు గానరాదు. ఆంధ్రగీర్వాణకవీశ్వరులు పలువురువలె శ్రీనాథుఁడు గూడ సహజముగ శృంగారరసప్రియుఁడు. అందుచే శృంగారరసప్లుతములగు సప్తశతీశ్లోకములను వెలుఁగునకుఁ దార్చవలెనను తలంపీతనికి నూత్నయౌవనప్రాయమునఁ గలుగుట నైసర్గికమే. ఆంధ్రుల యభాగ్యమువలన నీకృతిగూడ నింతవఱకు లభింపలేదు. లక్షణగ్రంథములలో

ఉ॥ వారణసేయ దావగొన ♦ వా! నవవారిజమందుఁ దేటి క్రొ
వ్వారుచునుంట నీవెఱుఁగ ♦ వా? ప్రియ! హా! తెఱగంటి కంటి కె
వ్వారికిఁ గెంపురాదె? తగ ♦ వా మగవారల దూఱ, నీవిభుం
డారసి నీనిజం బెఱుఁగు ♦ నంతకు నంతకు నోర్వ నెచ్చెలీ.

అను పద్య మొక్కటిమాత్ర ముదాహృతమయినది. వల్లభరాయకృతముగాఁ బ్రకటిత మైన క్రీడాభిరామమను వీథినాటకము శ్రీనాథరచితమే యని కొందఱ యభిప్రాయము.

దానిని గూర్చి ముందు చర్చింపఁబడును. శ్రీనాథుని సిద్ధహస్త మీ వీథినాటకమునఁ బలుతావుల వ్యక్తమగుచుండును. గ్రంథకర్త వల్లభరాయుఁడేయైనను శ్రీనాథుని సాయము నతఁడు గ్రంథరచనమున నత్యంతముగా నందియుండునను నిక్కువము. సప్తశతీశ్లోకముల కాంధ్రీకరణము లనఁదగిన దిగువపద్యములు రెండీవీథినాటకమునఁ గాన వచ్చుచున్నవి. అవి ప్రాయశః శ్రీనాథుని గ్రంథముందలివే యని నాయభిప్రాయము.

మ॥ పటురుంధ్రూపవనోత్పలాలయములో ♦ భద్రంబుగాఁ బట్టె కం
కటిపై ముచ్చముడింగి నిర్భరవియో ♦ గగ్లానిశోషిల్లియొ।
క్కటి నిద్రించుచు నున్నవాడ వనితన్ ♦ గర్జావచఃప్రౌఢిమన్
దటిదుద్యోతము నూపునట్ట నడురే ♦ ధారాధరశ్రేణికిన్.

గీ॥ మాఘమాసంబు పులిఁగలె మలయుచుండఁ ♦ బచ్చడంబమ్మకొన్నాఁడు పసరమునకు।
ముదితచన్నులు పొగలేని ♦ మురుమురములు చలికి నొఱగోయ కేలుండు సైరికుండు.

పై మూఁడు పద్యములవలన శ్రీనాథుని సప్తశతీరచనము తెఱంగు కొంత నెఱుంగ వచ్చును. శ్రీనాథుని కృతిని జదివి యానందించియే కాఁబోలుఁ దరువాత నాతనికాశ్రయుఁడుగా నుండిన పెదకోమటివేమభూపాలుఁడు సప్తశతీశ్లోకములలో నుత్తమములగు నూఱుశ్లోకములను గైకొని సప్తశతీసాటీకయను పేరితో వానికి వ్యాఖ్యానమొసర్చెను.

3. పలనాటివీరచరిత్ర:—పాఠనాటిసీమలోఁ బర్యటన మొనర్చినప్పుడు శ్రీనాథుఁడు తత్సమీపమందలి పలనాటికిఁ బోయి యచ్చట సంచారమొనరించుచుండెను. పలనాటివీరులచరిత్రము శ్రీనాథునికాలమునాఁటికే సుప్రసిద్ధమయి విశేషముగ జనాకర్షణము నందియుండెను.

ఇందలి యితివృత్తము చూలవఱకు భారతగాథను బోలియుండును. గురిజాల రాజధానిగాఁ బలనాడు పాలించు అనుగురాజునకు వీరవిద్యాదేవి, భూరమాదేవి, మైలమాదేవి యను మువ్వురు భార్యలుండిరి. అతఁడు మైలమవలన అలగామరాజును, తక్కినభార్యలవలన మల్లిదేవాదులను బుత్రులఁగాంచెను. సోదరులందఱలో అలగామరాజు జ్యేష్ఠుఁడు. అనుగురాజు చనిపోవునపుడు పుత్రులను దనయనుగుమంత్రి బ్రహ్మనాయని కప్పగించెను. బ్రహ్మనాయఁడు రాజపుత్రులనందఱను సమానప్రేమమునఁ బెంచుచు రాజ్యనిర్వహణ మొనర్చుచుండెను. ఆకాలమున నాగాంబికయను నొక్కపడఁతి గొప్పపలుకుబడి గలిగియుండెను. ఆమె బ్రహ్మనాయనిప్రాభవమును సహింపకుండెను. అలగామరాజునొద్దఁ గ్రమముగఁ జనవుసంపాదించి యామె దన కపటదుస్తంత్రములవలన నాతనికి సవతితమ్ములపై ద్వేషమును రవులుకొలిపి, బ్రహ్మనాయఁడూరలేనిసమయమున వారిని జెఱఁబట్టించెను. బ్రహ్మనాయఁడు తిరిగి వచ్చినపు డిదియంతయు గ్రహించి మల్లిదేవాదులను జెఱనుండి విడిపించి వారికి రాజ్యమును బంచి మాచెర్లకుఁ గొనిపోయి యచ్చట వేఱురాజ్యమును వారికేర్పఱచెను. నాగమ్మ యిదియు సహింపనేరక మలిదేవాదులను రాజ్యభ్రష్టులుగఁ జేయనెంచి యిరురాజ్యములవారికి కోడిపందెములఁ బన్ని యోడినకోడిగలవా రేడుసంవత్సరములు రాజ్యమునువీడి దేశాంతరవాస మొనరించు

నట్లు నిబంధన మొనరించెను. ఈపండెములలో దైవగతివలన మలిదేవరాజాదులోడిపోయిరి. ఒడంబడికప్రకారము వారు పలనాడువిడిచి శ్రీశైలప్రాంతములకేగి భిక్షావృత్తిమఠాధీశ్వరులవలనఁ గొన్ని భూములు గొత్తగొని జీవించుచుఁ గాలముగడిపిరి. మొదటినుండియుఁ బెంచి పెద్దలుగఁజేసిన ప్రేమమునఁ బ్రవాసమున బ్రహ్మనాయఁడు గూడ వారి ననుగమించెను. ప్రవాసకాలపరిమితి తీఱినతరువాత మలిదేవాదులు తమరాజ్యమును దమకు మరలనిమ్మని కోరిరి. నాగాంబికపోర్దబలమున అలగామరాజందుల కియ్యకొనఁడయ్యెను. అందువలన నిరుపక్షములవారికి దారుణమగు రణము సిద్ధమయ్యెను. అలగామరాజుపక్షమున నాగాంబిక నాయకురాలై యా పేరనే యప్పటినుండియుఁ బ్రసిద్ధికెక్కెను. మలిదేవాదులపక్షమున బ్రహ్మనాయఁడు సైన్యాధిపత్యము వహించెను. అవక్రపరాక్రమంబు నెఱపి యుభయపక్షములయందును పలువురు వీరాధివీరులు వీరస్వర్గ మలంకరించిరి. బ్రహ్మనాయని పుత్రుఁడు బాలచంద్రుఁడు బాలుఁడయ్యును భారతయుద్ధమున నభిమన్యునివలె నద్భుతపరాక్రమము ప్రదర్శించి మరణించెను.

ఈ వీరరణమున మరణమందిన వీరపురుషులను దైవతములుగ భావించి వారి పేరులతో లింగములఁ బ్రతిష్ఠించి పలనాటిప్రజలు పూజింపసాగిరి. ఆబాలగోపాల సన్నుతమగు నీవీరుల చరిత్రము నాబాలగోపాలముగ జనులందఱు గేయముగఁ బాడి యానందించుటకై మన కవివరుఁడు శ్రీనాథుఁ డాచరిత్రమును ద్విపదరూపమున రచింప దొరకొనెను. ద్విపదలలోఁ గూర్పఁబడిన పాల్కురికి సోమనాథుని బసవపురాణము, పండితారాధ్యచరిత్రముల నాతఁడు చిన్నతనమున ననురక్తితోఁ బఠించి జనాకర్షణమున వానికిఁగల శక్తిని గ్రహించియుండెను. అందుచే జనానురంజనమునకయి యిరువది యుప్పదేండ్ల నడిమివయస్సులో శ్రీనాథుఁ డీద్విపదకావ్యమును సులభశైలిలో రచించి యుండును. పసిడికిఁదావియబ్బినట్లు లీవీరచరితము శ్రీనాథరచితమగుటచే మఱింత విశ్రుతికెక్కి "వేయి యూహడపోయియైనను వీరకథ వినవలెను." అను సన్నుతికిఁ దావలమయ్యెను. కాని శ్రీనాథుఁడు సంగ్రహముగవ్రాసిన యీగ్రంథమును జూచి తరువాతి మఱికొందఱు కవులు దాననుసరించి తామునూడ ద్విపదలలోనే విస్తరించి దానిని వ్రాయఁగడంగిరి. ఇందుచే శ్రీనాథకృతమయిన వీరచరితము, తరువాతివారు వ్రాసిన దానితోఁ గలిసిపోయి శ్రీనాథరచిత మేదియో సరిగా నిర్ణయింప రాక యమోమయస్థితిలో గ్రంథప్రతు లేర్పడుటకుఁ గారణమయినది. దీనిచే శ్రీనాథుని వీరచరిత్ర మింత దనుక సరిగా నిర్ణీతమయి ప్రకటితమగు నవకాశము లేకపోయినది.

(4) కాటమరాజు కథ:— పలనాటిలో వీరకథవలెఁ బాకనాటిలోఁ బ్రసిద్ధికెక్కిన దీకాటమరాజుచరితము. తిక్కనసోమయాజి కాశ్యపుఁడు నెల్లూరివిభుఁడు మనుమసిద్ధిరాజునకు, నెఱగడ్డపాటి యేలికయగు కాటమరాజునకుఁ బశువులమేఁతబీళ్ళగుటించి జరిగినపోరాట మిందలి యితివృత్తము. కవి తిక్కనపెదతండ్రికొడుకు రణతిక్కన వీరశయనమొందిన దీమహారణమునఁ నే. పైని జెప్పినకాలమునఁనే పాక

నాటిజనులనాకర్షించి రంజింపుటకై శ్రీనాథుఁ డీచరితమును గూడ ద్విపదలో రచించియుండును. కాని పల నాటి వీరచరితమువలెనే దీనిని గూడ నితరులనుసరించి వేఱుద్విపదకావ్యములు వ్రాయుటచే దీనికిఁ గూడఁ బయిని జెప్పినగతియే పట్టినది.

ఇందుచే నిది గూడ నింతవఱకు ముద్రితముకాలేదు. గొల్లసుద్దులు మున్నగు గేయరచనములు శ్రీనాథుఁడొనర్చెనందురు. అట్లయినచో వానినాతఁ డీకాలమునఁ జెప్పియుండును.

(5) పండితారాధ్య చరిత్రము:— పైని జెప్పిన ద్విపదకావ్యములు వ్రాయఁగనే తదీయచనము నెడఁదనకుఁ బొసఁగిన పాల్కురికి సోమనాథుని బసవపురాణ పండితారాధ్యచరిత్రములపై శ్రీనాథుఁడు దృష్టినిబఱపి ద్విపదలలోఁ గూర్పఁబడినను, శ్రుతిస్మృతిపురాణప్రమాణనిబద్ధమై, నిగమార్థసారసంగ్రహమై పౌఢపాకమునఁ బడి జనసామాన్యమునకంత సులభబోధము గాకయున్న పండితారాధ్యచరిత్రమును బద్యకావ్యముగా రచించుటమంచిదని తలంచియుండును. అందుచే నతఁడు స్వబుద్ధిచేనైననేమి శివభక్తుఁడు, మిత్రుఁడు, పెదకోమటి వేమభూపాలసైన్యాధీశుఁడు నగు మామిడి పెద్దయ్యప్రార్థనముననైననేమి యీపండితారాధ్యచరిత్రమును బద్యకావ్యముగాఁ గూర్చి యాపెదయ్యకే యంకితమొసంగెను. మఱికొన్ని యితరకృతులు గూడఁ బెక్కులాతని కొసంగెనఁట. వానిపేరులైనను దెలియరాకున్నవి. ఈగ్రంథము పదిరెండవశతాబ్దియందు బసవేశ్వరునకు సమకాలీనుఁడును, గోదావరీమండలస్థుఁడును అగు మల్లికార్జునపండితారాధ్యుఁడాంధ్రదేశమున వీరశైవమతవ్యాప్తికై యొనర్చినప్రయత్నములను ప్రకటించిన మహిమాదికములను వర్ణించును. సోమనాథుని ద్విపదకావ్యము ముద్రితమయినది. కాని శ్రీనాథునిగ్రంథ మింతవఱకు దొరకలేదు. ఱేఁటియొకశతాబ్దితరువాత సోమనాథుని బసవ పురాణమునుబద్యకావ్యముగారచించిన పిడుపర్తి సోమనాథుఁడు తనగ్రంథావతారికలో

సీ॥ విరచించె జైమిని వేదపాదస్తవం ♦ బొకపాదమున వేదయుక్తి నిలిపి
హరభక్తి వైదికం బని శ్రుతులిడి చెప్పెఁ ♦ బ్రతిభసోమేశుఁ డారాధ్యచరిత
సరవి శ్రీనాథుఁ డా చరితపద్య పద్ధిబం ♦ ధముఁజేసె ద్విపదలు తఱుచు నిలిపి
ఆతఁడు పద్యకావ్యముచేసె నైషధ ♦ మంచిత హర్షవాక్యములఁ బెట్టి
గీ॥ సోమగురువాక్యములుపెట్టి ♦ భీమసుకవి గరిమ బసవపురాణంబు ♦ కన్నడించెఁ
గానఁ బూర్వకావ్యము వేఱు ♦ గతిరచించు వారికాదికావ్యోక్తులు ♦ వచ్చినెగడు.

అని వ్రాసి శ్రీనాథునిపండితారాధ్యచరిత్రస్వరూపమును గొంత వివరించినాఁడు. చాల వఱకు సోమనాథుని ద్విపదపంక్తులే శ్రీనాథుని పద్యములలోఁ బొందువడినవఁట. శ్రీనా

థునిగ్రంథము పిడుపర్తి సోమనాథాదులకాలమువఱకు వ్యాప్తిలో నుండినట్టు లిందువలన వ్యక్తమగును.

(6) శృంగారనైషధము: నిండు జవ్వనమున దీనిని సంతరించితినని శ్రీనాథుఁడు చెప్పికొనినాఁడు. సంస్కృతభాషలోఁ బాండిత్యశౌండీర్యము మెఱయ నారికేళపాకమున శ్రీహర్షుఁడు రచించిన నైషధశృంగారకావ్యమున కిది యాంధ్రీకరణము. మహాభారత ములోని నలదమయంతులచరిత్రములోని విషాదవృత్తమును విడిచి వారివివాహపర్యం తముగల శృంగారకథను మాత్రము గైకొని శ్రీహర్షుఁడు శృంగారవర్ణనలతో, నైషధ మనుపేరితో సంస్కృతమున నిరువదిరెండుసర్గల మహాకావ్యమును రచించినాఁడు. శ్రీహ ర్షునివలెనే పాండిత్యప్రకటనార్థము శ్రీనాథుఁడు నిండుజవ్వనమున నీకావ్యాంధ్రీకరణము నకుఁ గడంగి యుచితజ్ఞుఁడగుటచే దానికి శృంగారనైషధమనిపేరిడెను. ఇది పెదకోమటి వేమారెడ్డి మంత్రియు, పండితారాధ్య చరిత్రకృతిపతియగు మామిడి పెద్దగడయ్యకుఁ దమ్ముఁడు నగు సింగనామాత్యున కంకితమొసంగఁబడినది. గ్రంథమెప్పుడెచ్చట రచిం పఁబడినది గ్రంథమునఁ గానరాదు. పూర్వోక్తమైన శ్రీనాథునిజన్మకాలనిర్ణయము ననుసరించి యాతనికి ముప్పది లేక ముప్పదియైదు వత్సరములప్రాయమప్పుడు రమారమి క్రీ॥ శ॥ 1395—1400 సంవత్సరములమధ్య నీగ్రంథము రచింపఁబడి యుండవలెను. అప్పటికిఁ గొండవీటి సామ్రాజ్యము పెదకోమటి వేమారెడ్డికి హస్తంగతమైనట్లు కాన రాదు. కొమరగిరిరెడ్డియే కొండవీటిని బరిపాలించుచుండెను. కావున నీగ్రంథము కొండ వీటనుగాక మఱొకచోటనే రచింపఁబడియుండును. పోలయవేమారెడ్డి యద్దంకిలో రెడ్డి రాజ్యమును మొదట స్థాపించినప్పుడే తనసోదరులకు రాజ్యవిభాగ మొనర్చి వారిని వేర్వేఱు సీమలందుఁ బరిపాలకులుగా నియమించినట్లు ఎఱ్ఱాప్రెగ్గడ యాతని కంకిత మొసంగిన హరివంశమువలనను, శాసనములవలనను గాననగును. కావున పోలయ వేమారెడ్డి జ్యేష్ఠసోదరుఁడు పెదకొమటివేముని పితామహుఁడు నగు మాచారెడ్డి యా రాజ్యవిభాగములలో నొక గరిష్ఠభాగమునే పడసి దానిని బరిపాలించుచుండి యుం డును. శాసనములందు గ్రంథములం దాతనియెడ నుదాహృతములైన "హేమాద్రిదాన విభవుఁడు, ఆదిరాజన్యతుల్యాచారవిధి" మున్నగు విశేషణములీవిషయమును రాద్ధాంత మొనరించును. రెడ్డిరాజధానులుగా నుదాహరింపఁబడిన నెల్లూరు, దువ్వూరు, గండ వరము, కొండపల్లి మున్నగు తావులలో నెచ్చటనో మాచారెడ్డి రాజ్యమొనరించియుం డును. కొమరగిరిరెడ్డికొండవీటరాజ్యముచేయుచున్నప్పుడు పెదకోమటివేమారెడ్డి వంశా

నుగతమయిన తనతాతరాజ్యమునే పరిపాలించుచుండియుండును. మామిడి సింగనతాత నెల్లూరితూర్పు రాజని గ్రంథాంతమున జెప్పబడినది. అతనిపూర్వులసలు నెల్లూరి వాస్తవ్యులై యుండవచ్చును. గ్రంథమందాతనికి బ్రయుక్తములైన విశేషణములఁ బట్టి గ్రంథరచనమునాఁటికాతఁడొక సామ్రాజ్యమును నిర్వహించుమహామంత్రిగా గోచరించునియు నందుచేఁ బెదకోమటి వేమారెడ్డి మహావైభవముతోఁ గొండవీడు పరిపాలించుచున్నప్పు డాతనిరాజ్యమధ్యకాలమున క్రీ॥ శ॥ 1415 ప్రాంతముననే గ్రంథమురచింపఁబడియుండుననుటయే సమంజసమునియుఁ గొందఅభిప్రాయపడుచున్నారు. కొండవీటి రాజ్యము నాశ్రమింపకపూర్వము సామ్రాజ్యవిశేషణోచితమగు నొక గొప్పరాజ్యవిభాగమును బెదకోమటివేమారెడ్డి పాలించుచుండెనని యంగీకరించినప్పుడు సింగనామాత్యునకుఁ బ్రయుక్తములైనవిశేషణము లసంగతములని తలంపనక్కఱయుండదు. పెదకోమటి వేమారెడ్డి కొండవీటి రాజ్యమొనరించునప్పుడు వెలయించినశాసనములఁజూచినచో క్రీ॥ శ॥ 1404 సంవత్సరమునాఁటికే శ్రీనాథుఁ డాతని యాస్థాన విద్వాధికారిగానున్నట్లు స్పష్టమగును. శ్రీనాథుఁడు తనకున్న వైభవప్రాభవములను వర్ణించుకొనుటలో నెప్పుడు నుదాసీనతవహించు స్వభావముకలవాఁడు కాఁడు. గ్రంథము క్రీ॥ శ॥ 1404 తరువాతనే రచింపఁబడినచో నాతఁడు తనవిద్వాధికారిపదవిని గ్రంథమం దుదాహరించియేయుండును. కాని యట్టిదేదియుఁ గానరాదు. కొండపీటిప్రశంస గ్రంథమందెచ్చటను గానరాదు. గ్రంథావతారికను జదివినచో సింగనామాత్యుఁ డప్పటికిఁ దమ యాస్థానమున నున్న విద్వాధికారినే పిలిచి కృతియడిగినట్లు కానరాదు. మామిడి సింగన జ్యోతిశ్శాస్త్రమునందు గొప్ప పండితుఁడు. సోమసిద్ధాంత మనుగ్రంథమున కీతఁడు క్రీ॥ శ॥ 1418 సం॥లో వ్యాఖ్యరచించినాఁడు. ఈగ్రంథరచనముగాని తద్విషయకమైనయుద్యముగాని శృంగారనైషధములో నెచ్చటను బేర్కొనఁబడలేదు. "పంచాంగస్థిరమంత్రి రక్షణకళాప్రౌఢుండు". అను విశేషణములో సింగనామాత్యుని యీపాండిత్యము సూచితమయ్యెనని కొందఱందురు. కాని యుదటి పంచాంగములు రాజ్యాంగసంబంధికములగు సహాయ, సాధనోపాయ, దేశకాలవిభాగ, వినిపాతప్రతీకార, సిద్ధులని శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు వ్రాసియున్నారు. దమయంతీ స్వయంవరసందర్భమునఁ జేయఁబడిన సరస్వతీస్తవములోనున్న, "నమసోమసిద్ధాంతకాంతాననాయై" అను స్తుతివాక్యములోఁ గూడ నిది సూచితమైనదని కొందఱు తలంతురు. ఇదియు వట్టిభ్రమయే. "సోమసిద్ధాంతమే అనఁగా (ఆపేరుగల) కాపాలిక దర్శనమే లేక చంద్రునియొక్క అఖండరూపమే సుందరమైన ముఖముగాఁ గల నీవు" అని పై స్తుతికి శ్రీ వేంకటరాయ

శాస్త్రిలుగా రర్థము వివరించినారు. పైగా నీస్తుతి శ్రీహర్షుని మూలగ్రంథమున నే గలదు. చూడుఁడు.

శ్లో॥ యాసోమసిద్ధాంత మయాననేవ। శూన్యాత్మతావా దమయోదరేవ।
విజ్ఞానసామ్రాస్య మయాంతరేవ। సాకారతా సిద్ధిమయా ఖిలేవ॥

ఇత్యాది కారణములచే శృంగారనైషధము కొండవీట కీ॥శ॥ 1415 ప్రాంతమున రచిం పఁబడిన దనుసిద్ధాంతమునే నంగీకరింపఁ జాలకున్నాను. పెదకోమటివేమన తాను కొండ వీటిసామ్రాజ్యమును హస్తంగతమొనరించుకొన్నతరువాతఁ గొండపల్లి రాజ్యము దన తమ్ముఁడు మాచారెడ్డికొసంగినట్లు లాతనితమ్ముఁడు మాచారెడ్డి కీ॥శ॥ 1400 లో వెల యించిన బలిజేపల్లి శాసనమువలన ద్యోతకమగును. కావున శృంగారనైషధ రచనము నాఁటికిఁ బెదకోమటి వేమన కొండపల్లిలోనే రాజ్యమొనర్చుచుండినట్లు తలంచుట సం తముగా నుండునేమో? శ్రీనాథుని కాల్పట్టణము, కొండపల్లియు నేకమండలములోనివే గదా! ముందొనర్చు హరవిలాసరచనాకాలనిర్ణయమునుబట్టి గూడఁ బైనిజెప్పిన నిర్ణయ మందలి సామంజస్యము బోధపడఁగలదు.

శృంగారనైషధమువంటి యుద్గ్రంథరచనమువలన లోకమునకు వెల్లడియైన శ్రీనా థుని పాండిత్యపరిష్కర్షము, కవితాప్రహ్వత్వము నాధారములుగా సింగనామాత్యుఁడీకృతి సమర్పణమువలనఁ గలిగిన యభిమానముచేఁ దనయేలిక పెదకోమటి వేమనకుఁ గొండ వీటి సామ్రాజ్యము హస్తగతముకాఁగానే సిఫారసుచేసి శ్రీనాథునికి విద్యాధికారిపదము నిప్పించియుండును.

(7) హరవిలాసము:—శ్రీనాథునిపద్యకావ్యములలో నొకవిధముగ స్వతంత్ర్ గ్రంథమని చెప్పఁదగిన దిది యొక్కటియే. చిఱుతొండనంబిభక్తిపరీక్షణము, గారీకళ్యా ణము, దారుకావనవిహారము, హాలాహలభక్షణము, కిరాతార్జునీయము, అను హరుని విలాసములను గూర్చి వ్రాయుటచే దీని కీపేరు గలిగినది. ఇందు మొదటి లీల పాలకురికి సోమనాథుని ద్విపద బసవపురాణమునందలి సిరియాళకథ ననుసరించి వ్రాయఁబడినది. రెండవది కాళిదాసుని కుమారసంభవము ననుసరించిన యనువాదము. మూఁడు నాలుగు లీలలు స్కాందబ్రహ్మాండపురాణకథలఁబట్టి కూర్పఁబడినవి. అయిదవది భారవిసంస్కృ తకావ్యమునుండి గాక భారతారణ్యపర్వకథ ననుసరించి స్వతంత్రముగ వ్రాయఁబడినది. "ఆంధ్రభాషానైషధాబ్జభవుని" అను విశేషణము నిందు శ్రీనాథుఁడు చెప్పుకొనుటచే నీగ్రంథము నైషధానంతరము రచింపఁబడుట విస్పష్టము. కాని శ్రీనాథుని విద్యాధికార పదమిందుఁ గూడ సూచింపఁబడలేదు. కుమారగిరిరెడ్డి కొండవీట జరగించు ప్రతిసంవ

త్సరవసంతోత్సవములందతని సుగంధభాండాగారాధ్యక్షుఁడై, విరివిగా సముద్రవ్యాపారము నెఱపుచు నానాఁటి రాజులకెల్ల బహుదేశములనుండి పలువిధములగు వస్తువుల రప్పించి యుర్పించుచు వారిచే విశేష సత్కారముల నందుచుండిన కిరాటకులరత్నము శ్రీనాథుని బాల్యసఖుఁడు నగు అవచి తిప్పయసెట్టి ప్రార్థనముపై నీగ్రంథము రచింపఁబడి యాతని కంకితమొసంగఁబడినది. శృంగారనైషధము రచించిన కొలఁదికాలములోనే కొమరగిరి జీవితకాలములోఁ గొండవీటఁగాని యటుగానిచోఁ గొమరగిరి యనంతర మత్యంతసమీపకాలములోఁ గాని శ్రీనాథునికిఁ బెదకోమటి వేమని కొండవీటిరాజ్యస్థానమున విద్యాధికారిపదము లభింపకపూర్వమే యిది రచింపఁబడి యుండవలెనని నాయభిప్రాయము. శృంగారనైషధమునఁ బెదకోమటి వేమన యెచ్చట రాజ్యమెఱ్ఱుచుండినది చెప్పకున్నను శ్రీనాథుఁ డీగ్రంథావతారికలో "కొండవీడు పురంబు రాజధానిగాఁ గీర్తిలతాధిష్ఠితాష్టాదశ ద్వీపాంతరాళుండు నగు కొమరగిరి వసంతనృపాలువలన నాందోళికాఛత్రిచామరతురంగాది రాజ్యచిహ్నములు వడసి" అని తిప్పయ్యను వర్ణించుసందర్భమునఁ గొమరగిరిరెడ్డి కొండవీటిని బరిపాలించుచుండినట్లు పేర్కొనినాఁడు. తిప్పయ్యసెట్టి పూర్వులు కాంచీపురవాస్తవ్యులు, "కాంచిపురీనివాస" అను సంబోధనముకూడ గ్రంథమందొకయెడఁ దిప్పయ్యసెట్టికిఁ బ్రయుక్తమగుటచే నప్పటికిఁ గూడఁ గాంచీపురమే యాతనికాణాచి యని తలంపవచ్చును. కాని తిప్పయతాత పావాణిసెట్టి "సింహవిక్రమపట్టణశ్రేష్ఠుఁడైన సెట్టి జగజ్జెట్టిపావాణిసెట్టినిభుఁడు" అని వర్ణింపఁబడుటచే రెడ్డిసామ్రాజ్యమున వాణిజ్యమొనర్పుటకై పావాణిసెట్టియో యాతనిపూర్వులో నెల్లూరునందుఁ గూడ నొకనివాసము నేర్పఱచుకొని రెడ్డిరాజ్యమునందలి తమవ్యాపారమునకై యాపట్టణము కేంద్రస్థానముగా నేర్పఱచికొన్నట్లు కాననగును. కావునఁ దిప్పయసెట్టి నెల్లూరినుండియే పోలయవేమనకాలమున నద్దంకికి, అనవేమ కొమరగిరి రెడ్డకాలమునఁ గొండవీటికి వచ్చుచు వసంతోత్సవసమయములందచ్చటఁ దాత్కాలికముగ నివసించుచుండినట్లు లెంచవచ్చును. ఇందుచే హరవిలాసరచనము కాంచీపురమునఁ దప్పక జరగియుండవలెనని తలంపనవసరములేదు. గ్రంథారంభమునఁ గాంచీపురాధిదైవతములగు, వరదరాజు, ఏకామ్రనాథుఁడు, కామాక్షి వర్ణింపఁబడుటకుఁ గారణము కాంచీపురము తిప్పయసెట్టికి నాతనిపూర్వులకుఁ గాణాచియగుటయుఁ బ్రథమ ద్వితీయాశ్వాసములలోఁ గాంచీపురమున జరగిన తిప్పయకూటస్థుఁడగు చిఱుతొండని చరితము వర్ణితమగుటయు నని యెంచవచ్చును. కావునఁ గొమరగిరిరాజ్యకాలమునఁ గొండవీటనో, నెల్లూరనో యీగ్రంథము రచింపఁబడియుండునని నాయూహయము. తిప్పయసెట్టి

రెడ్డి సంచిక

కొక్క కుమారగిరితో గాక యాకాలమందలి పలువురు రాజ్యాధిపతులతో వాణిజ్య సంబంధమున్నప్పుడు గ్రంథావతారికయందును, అంకితాంకపద్యములందును గూడ నాతడు కుమారగిరివలన నొందినసమ్మానములే విరివిగా మాటిమాటికి నుగ్గడింపఁబడుటచే నీగ్రంథము కుమారగిరి జీవితకాలమునఁ గాని తప్పినచో దదనంతర మత్యంత సమీపకాలములోఁగాని క్రీ॥శ॥ 1400-1403 ప్రాంతమున రచింపఁబడెనని తలంచుటయే చాల సంగతముగా నుండును. "మంటి బహువత్సరంబులు" అని గ్రంథావతారికలో తిప్పయసెట్టి చెప్పికొనిన మాటనుబట్టి యీగ్రంథము నందికొనునాఁటి కాతఁడు రమా రమి యెనుబది తొంబది వత్సరములప్రాయపువాఁడై యుండునని తలంపవచ్చును. కొం దఱు తలంచునట్లు "బాల్యసఖ" విశేషణముచే శ్రీనాథుఁడు తిప్పయసెట్టియు సమవయస్కులైయుందురనియు శ్రీనాథునివార్ధక్యదశలో క్రీ॥శ॥ 1440 ప్రాంతమున నీగ్రంథము రచింపఁపడియుండుననియు భావింప నవసరములేదు. శృంగారశ్రీనాథకవులు చెప్పినట్లు క్రీ॥శ॥ 1425 ప్రాంతమున నీగ్రంథరచనము జరగియుండుననియుఁ దలంప నక్కఱలేదు. అనవేమునికాలమునుండియు శ్రీనాథుఁడు కొండవీటికి, రాజాస్థానములకుఁ బోవుచుండెనని యు నప్పటినుండియు స్వమతస్థుఁడు, శివభక్తుఁడు నగు తిప్పయసెట్టితో నీతనికి సఖ్యమేర్పడియుండెనని యు మొదటనే వ్రాసియుంటిని. కావున నిరువదియేండ్లపైనుండి యున్న స్నేహమును బురస్కరించుకొని బ్రిస్తావించినప్పుడు తిప్పయసెట్టి శ్రీనాథుని బాల్యసఖునిగాఁ జెప్పటలో నసంగతియేదియు సహృదయులకుఁ దోఁపనేరదు. తిప్పయశ్రీనాథులు సవయస్కులనిగాని, క్రీ॥శ॥ 1400 తరువాతఁ జాలకాలమునకే యీగ్రంథము రచింపఁబడెనని గాని తలంచుట కొన్ని గ్రంథస్థపరిమాణములకే బోధకముకాఁగలదు. తిప్పయసెట్టియు నాతనితండ్రి దేవయసెట్టియు, నిరువురుగూడ శ్రీశైలపర్వతసోపానస్థాపకుఁడగు బోలయవేమారెడ్డికాలమున వ్యాపారిముఖ్యులుగా నుండినట్లు లిఖించి పద్యములవలన వ్యక్తమగును.

క. శ్రీపర్వతసోపాన ♦ స్థాపకుఁడగు రెడ్డివేమ ♦ జగతీపతికిన్
ప్రాపైన యపచిదేవయ ♦ యాపావాణికి జనించె ♦ నభ్యుదయముతోన్

క. శ్రీపర్వతసోపాన ♦ స్థాపక వేమక్షితీశ ♦ సామ్రాజ్యశ్రీ
వ్యాపారిముఖ్య! యన్వయ ♦ దీపక! యలకాధిరాజ ! దేవయతిప్పా !

తండ్రికొడుకు లేకకాలమున వ్యాపారిముఖ్యులుగా నుండుటలో నసంభవమేమియులేదు గదా! పైఁగాఁ బైపద్యములవలన దేవయసెట్టి శ్రీపర్వతసోపాననిర్మాణమునఁ బోలయ

వేమారెడ్డికిఁ బ్రీతిగా నుండినట్లు ద్యోతకమగును గాని సామ్రాజ్య వాణిజ్యవ్యాపారములలోఁ దిప్పయసెట్టియే ముఖ్యుఁడుగానుండినట్లు స్పష్టమగును. వేమారెడ్డి రాజ్యకాలములో వ్యాపారి ముఖ్యుఁడుగా నుండిన తిప్పయసెట్టి కాతని రాజ్యావసానకాలమగు క్రీ॥ శ॥ 1350 నాఁటికైన నలుబదియేండ్లప్రాయ ముండియుండునని తలంచినచో క్రీ॥శ॥ 1400నాఁటికాతఁడుతొంబదియేండ్లవాఁడగును. అట్లయినచో "మంటి బహువత్సరంబులు" అను నుడి యర్థవంతమగును. అప్పటికాతఁ డేయఱువదియేండ్లవాఁడో యని తలంచుట యసంగతము. జనసామాన్యమున కాయురారోగ్యములిప్పటికంటె సర్వవిధముల నెక్కువగనుండిన యాకాలములో నఱువదియేండ్ల వయస్సు ప్రత్యేక ప్రశంసకుఁ దావలము కాఁదగియుండదు. కావున హరవిలాసము క్రీ॥ శ॥ 1425-1440 ప్రాంతమునచే రచింపఁబడెనని తలంచినచో నప్పటికిఁ దిప్పయసెట్టి 115-130 సంవత్సరములవయస్సు కలవాఁడగును. అప్పటి కాతఁడు కైలాసమునఁ బ్రీతికాపై యుండునుగాని నెల్లూరఁగాని కాంచీపురమునఁగాని, పెద్దసెట్టిగా నుండుట యసంభవము. కావునఁ బైసిద్ధాంతములు సర్వవిధముల నసంగతములైనవని నాయభిప్రాయము. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు పైని జెప్పిన రెండవపద్యములో "అన్వయదీపక" అనుపాఠము "సత్కులదీపక" అనిమార్చి దీపకసమాసముగా నన్వయించుట మంచిదని సూచించిరి. మనమేర్పఱచుకొన్న సిద్ధాంతములనిల్వరించుటకై కవిపాఠములనిచ్చవచ్చినట్లు మార్చుసాహసమెవ్వరికి నెప్పటికిఁ బనికిరానిది. పాఠము నెందు కిచ్చట మార్పవలెను? తండ్రికొడుకులైన దేవయతిప్పయ లొకే రాజుకాలములో నుండిరనుటలో నసంభవ మేమి యున్నది? గ్రంథస్థపాఠములఁ బట్టి యేర్పడినసిద్ధాంతములే సహృదయసమ్మతములగును. శ్రీనాథుని రచనాసంవిధానము నెఱింగినచో "సత్కులదీపక" యను పాఠము నిచ్చట నాతఁడు చెప్పియుండఁడని గ్రహింపవచ్చును. ఆపాఠపరికార మర్థమేమని చెప్పఁదగును? పోలయవేమునివ్యాపారి ముఖ్యుఁడైన దేవయసెట్టి సత్కులమును దీపింపఁజేయువాఁడా! దేవయతిప్పా! అని గదాయర్థము చెప్పవలయును. ఇట్టిచో "దేవయతిప్పా" అను సంబోధన మసంగతముగానుండును. అంతరమంతగా లేనప్పుడు కొడుకును తండ్రి సత్కులమును దీపింపఁజేయువానిగా సంబోధించుటకూడ సందర్భవిహీనముగానే యుండును. కావున వీరభద్రరావుగారు సూచించు పాఠము శ్రీనాథహృదయసమ్మతముగాదని చెప్పనవసరము లేదు.

శ్రీ పరిభాకరశాస్త్రిగారి సంస్కరణముతో ఆనందముద్రణాలయమువారు నూతనముగాఁ బ్రకటించిన హరవిలాసములో "వ్యాపారిముఖ్య" యనుశబ్దము తరువాత సంబోధనచిహ్నమునుంచియు, "అన్వయదీపక" యనుటకు మాఱు "సాన్వయ దీపక"అను

పాఠము ముద్రింపఁబడినది. దీనివలనఁ గూడఁ దిప్పయసెట్టి పోలయవేమునకు సమకాలీనుఁడు కాడని చెప్పటకాకరమేమియు నేర్పడఁజాలదు. శ్రీకాశ్రీగారైనను నీ పాఠపరియోజనమునుగూర్చి యవతారికలో నేమియుఁ జర్చింపరైరి. తిప్పయసెట్టి కుమారగిరికి వసంతోత్సవసామగ్రి నొడఁగూర్చు సందర్భమును వర్ణించుటలో, "రాజ్య చిహ్నములు వడసి, ద్రవ్యంబు లొడఁగూర్చియు, మాణిక్యగాణిక్యంబులు తెప్పించియు, అర్థంబులు గుప్పించియు, విఖ్యాతిగాంచిన యవచి దేవయతిప్పపృభుండు" అని శ్రీనాథుఁడు భూతకాలికక్రియ లుపయోగించెననియుఁ గొమరగిరిజీవితకాలమునసే యీవిషయములుజరుగుచున్నకాలమునసే గ్రంథము రచింపఁబడినచో "వడయుచు, నొడగూర్చుచు, విఖ్యాతిగాంచుచు," మున్నగు శత్రర్థక్రియ లుపయోగింపఁబడి యుండుననియు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తమవాదసాధకమునకై యొక యాక్షేపమును వెలార్చిరి. ఇందలి సారస్యమును విస్తరించుట యనవసరము. పైనిజెప్పినవి సత్యార్థమునందుఁ జెప్పిన క్త్వార్థకరూపములుగాని యెన్నఁడో గడచిన వృత్తాంతములఁ దెలుపు కేవల భూతకాలికరూపములు కావు. ఇట్టి విపరీతార్థములే చెప్పవలసినచో "శ్రీ చెలువంబుగైకొనిన చేడియ యన్నమదేవి భార్యగా గొచరమే నేతింప నయకోవిదునింద్రపురాంతకాధిపున్" అను పాఠమున నెట్టి వైపరీత్యమేర్పడునో పాఠకులూహింతురుగాక. కావున శాస్త్రిగారిపై యాక్షేపము వారి హరవిలాసరచనాకాలమును నిలువరింపనేరదు.

కాని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు శృంగారశ్రీనాథవిమర్శనములో హరవిలాసరచనాకాలమును గూర్చి నే నుగ్గడించిన విషయములకుఁ బ్రత్యేకముగ సమాధానము లేమియు నొసంగకున్నను బూర్వోక్తమగు హరవిలాసనూతనముద్రణముయొక్క యవతారికలోఁ దమవాదమునకు సాధకముగా నీకిందివిషయమొకటి యుదాహరించినారు.

సముద్రమథనకథ శ్రీనాథుని భీమఖండములోను హరవిలాసములోను గూడఁ గలదు. అందులో "క॥ కటుకమగు విషము విషధర। కటకంబగు కేలఁబూని ♦ కౌతూహలియై। ఘటికాసంసిద్ధుఁడు రస। ఘుటికయునుంబోలె మృడుఁడు ♦ గుటుకున మ్రింగెన్" అను పద్యమును శ్రీనాథుఁడు మార్చేవియు లేకయే రెండు గ్రంథములందుఁ గూడఁ గూర్చినాడు. ఇది సంస్కృతభీమఖండమందలి "గ్రసతేస్మ జగత్త్రాతా। విష భృద్భూషణో విషం। ఘుటికాంఘుటికాసిద్ధో। బధ్వారసమయీమివ"అను శ్లోకమున కాంధ్రీకరణమనియు భీమఖండరచనానంతరము క్రీ॥శ॥ 1430 సంవత్సరములో హరవిలాసమును రచించుటచేతనే భీమఖండపద్యము నాతఁడాగ్రంథమునఁ గైకొనుట పొసఁగెనని

యు శ్రీశాస్త్రిగారి యభిప్రాయము. పూర్వోక్తములైన పరిబలబాధకములకు శాస్త్రి గారు తగిన సమాధానములు చెప్పియున్నచో వారిప్పుడు ప్రకటించిన యీ వాదము సమంజసమని కొంతవఱ కంగీకరింపవచ్చును. కాని యీగొడవలన్నెల్ల దడవఱ కేవలమీ పద్యమునుబట్టియే హరవిలాసము భీమఖండముతరువాత రచియింపఁబడెనని నిర్ణయింప రాదని నాయభిప్రాయము. శ్రీనాథుఁడు హరవిలాసములోఁ గైకొనినకథలకు మూలము లెంచున్నవో కొంత యీవఱకే చెప్పియుంటిని. మూలకథలనాతఁడు మూలమునకు దగ్గ ఱగా నుండునట్లు లాంఛీకరింపక యిష్టమువచ్చినట్లు మార్చియుఁ బెంచియు నించుమించుగ స్వతంత్రరచనములుగ వెలయునట్లు లాతఁ డీగ్రంథమున గ్రహించి యున్నాఁడు. అందులో గౌరీకళ్యాణమునుమాత్రము కాళిదాసునికవితారసమునందలి గౌరవముచే నాతని కుమారసంభవమునకుఁ జాలఁజేరికగా నుండునట్లు రచించినాఁడు. హరవిలాసమును శ్రీనాథుఁడు తొందరతొందరగఁ గొన్నిదినములలో రచించినట్లుకానవచ్చునని శ్రీ శాస్త్రిగారు తమ యవతారికలో సెలవిచ్చి యీతొందరకతమునసే యీతఁడు కాళిదాసునిమూలము నందలి రసమునకుఁ గొన్ని పద్యములలోఁ గలిగించిన భంగమును వివరించి యున్నారు. హరవిలాసమునందలి సముద్రమథనకథను గూడ శ్రీనాథుఁడు స్కాందపురాణాంతర్గత మగు గోదావరీఖండమునందలి కథనుబట్టియే భీమఖండరచనమునకు ముందే రాజమహేం ద్రవరమునకేఁగి బెండపూడి యున్నయమంత్రి యాశ్రయమొందకపూర్వము కొండవీటి సీమలోనున్నప్పుడే తనకుఁదోఁచినమార్పులతోరచించెనని నాయభిప్రాయము. హరవిలా సభీమఖండములంనున్న సముద్రమథనకథకును భాగవతమందలి క్షీరసాగరమథనకథకును సంబంధములేదని శాస్త్రిగారు కూడ నంగీకరించియున్నారు. ఇఁక హరవిలాసకథకు నేఁ జెప్పినట్లు సంస్కృతగోదావరీఖండ (భీమఖండ) కథ గాని లేక వేఱొక శివపురాణము నందలి మఱియొక కథ గాని మూలమై యుండవలెను. పర్యాలోచించినచో భీమఖండ కథనే శ్రీనాథుఁడు హరవిలాసములో మూలముగఁ గైకొని తక్కిన యితర కథలవలెనే మూలమునకు దూరముగ నించుమించుగ స్వతంత్రరచనముగ నుండునట్లు కొన్ని మార్పు లతో రచించినట్లు కాననగును. ఈక్రింది దృష్టాంతములఁ జిత్తగింపుఁడు.

సముద్రమథనావసరమున దేవదానవులు నిర్విఘ్నముగఁ గార్యము నెఱవేఱుటకై విఘ్నేశ్వరపూజ గావించినట్లు హరవిలాసభీమఖండములు రెండింటిలోఁ గూడఁ గలదు. (భాగవతములో నిట్టిదిలేదు). కాని భీమఖండములో సంస్కృతగ్రంథానుసారముగ మొదట హాలాహలము సముద్రగర్భమునుండి యుద్భవించినప్పుడు వారెల్ల భీతిల్లి శివుని

శరణుసొచ్చి యా దేవదేవుఁడు దానిని గళమున నిలిపి లోకసంరక్షణ మొనర్చినపిమ్మట ముందట్టి యరిష్టవస్తువు లుద్భవింపకుండుటకై యాతని యుద్బోధనపై గణాధిపతిని బూజించినట్లున్నది. శ్రీనాథుఁడు హరవిలాసమును శాస్త్రిగారు చెప్పినట్లు తొందరగా రచించుటచే నిది సరిగా గమనింపక తొలుదొలుతనే మామూలు లోకమర్యాద ననుసరించి సురాసురులచే విఘ్నేశ్వరపూజ చేయించి యటుపిమ్మటనే హాలాహలముతరువాత నితరవస్తువులు పొడమినట్లువర్ణించినాఁడు. భీమఖండము రచించినతరువాతనే శ్రీనాథుఁడు హరవిలాసము రచించిన-చో నిట్లు జరగించియుండఁడని బుద్ధిమంతులకుఁ దోఁపకపోదు. మఱియు సముద్రమథనమునకు ముందు విష్ణువు మందరాచలమును గవ్వపుఁగొండకై త్రవ్వితెచ్చుటనువర్ణించుసందర్భములో సంస్కృతభీమఖండములో నీక్రిందిశ్లోకములున్నవి.

"అథ నారాయణో దేవ। స్సతోత్థానహ విజృంభితః। భుజాస్తంభై రుద్ధృత వాం। శ్చతుర్భిర్మందరాచలం। ఉత్తుంగశృంగోల్లిఖిత। స్వర్ణగర్భాండకర్పరం। ఏతద్దండో పలధ్వాన। ప్రపూరితదిగంతరం। ధృత్వా తం కందుక మివ। స్వభుజాగ్రేచతుర్భుజః నినాయచక్షీరవార్ధిం। పరిహృష్య ద్దేవదానవమ్॥"

దీనిని స్వేచ్ఛగా నాంధ్రీకరించుటలో శ్రీనాథుఁడు హరవిలాసములో "కందుక మివ" అను మూలమునందలి యుపమానమునుమాత్రము గైకొని పర్వతోన్మూలనవిధానమును మూలమునలేని విశేషణములతో నొక సీసపద్యమున వర్ణించినాఁడు.

సీ॥ అంగదాభరణంబు ♦ లందుఁ గీలించిన । వజ్రాలకీలన ♦ వదలకుండ
వక్షస్స్థలంబున ♦ వైచిన నవకంపుఁ ♦ దులసిదండకు వాడు ♦ దోఁపకుండ
గడునొప్పుఁదీర్చిన ♦ కస్తూరితిలకంబు ♦ చెమటబిందులచేతఁ ♦ జెదరకుండ
నెట్టెంబుసుట్టిన ♦ నెమ్మిపించముదండ ♦ కొనరేక యొక్కింత ♦ గుదియకుండ

గీ॥ శ్రవణకల్హారముకుళంబు ♦ జూఱకుండ । విరులకీల్కొప్పవదలికై ♦ పెక్కకుండ
నెత్తె శృంగారకందుకం ♦ బెత్తినట్లు । కైటభారాతిమందర ♦ క్ష్మాధరంబు॥

ఇఁక దీనినే భీమఖండములో నాంధ్రీకరించునప్పుడు ముఖ్యమగు కందుకోపమానమును విడిచిపెట్టినాఁడు.

శా॥ బాహాస్తంభచతుష్టయంబున ముర ♦ పరిధ్వంసి లంఘించి యు
త్సాహంబొప్పుఁగ నెత్తెమందరమహీం ♦ ధ్రం బుద్ధతిం గూట సం
దోహంబుల్ ద్రుహిణాండకర్పరము ను ♦ న్మూలింప దిక్సీమలం
గాహింపంబరయాభునిష్ఠుర మహా ♦ గండోపలధ్వానముల్॥

అటుతరువాత మందరాద్రిని క్షీరాంభోనిధి దరికిఁ జేర్చినసంగతి చెప్పకయే భీమ ఖండములో "కపటకచ్ఛపమైన ♦ కైటభాంతకువీఁవు ♦ కొమరుమీఱిన చుట్ట ♦ కదురు గాఁగ.....బలిపురోగములగుదైత్య ♦ పరివృఢులును దివిజనాయకుఁ డాదిగా ♦ దేవత లును। దటీచిరంభోధి....." అనిసముద్రమథనప్రారంభమును వర్ణించినాఁడు. కాని హర విలాసములో మూలమందలి "నినాయచ క్షీరవార్ధిం ప్రహృష్యద్దేవదానవమ్" అను చివరిపాదములను

గీ॥ మందరాద్రిని మోయించి ♦ మాధవుండు। పట్టి తెప్పించె నిర్జర ♦ ప్రతతిచేత
నసురయూథంబుచేత దు ♦ గ్ధాబ్ధిదరికి। నబ్జగర్భుండు నేనును ♦ నభినుతింప॥

అని యాంధ్రీకరించినాఁడు. వీనినిబట్టి చూచిన శ్రీనాథుఁడు హరవిలాసభీమఖండములలో రచించిన సముద్రమథనకథకు మూలము సంస్కృతభీమఖండమే యనియు దానినాతఁడు రెండుగ్రంథములందును గూడఁ గొంత స్వాతంత్ర్యముతో వేర్వేఱుగ నాంధ్రీకరించినట్లును గాననగును. అట్లూనర్చుటలో "గ్రసతేస్మ..... అను శ్లోకమునకు "కటుకమగు విషము....." అను పద్యమును మొదట హరవిలాసముననే రచించి యాపిమ్మట భీమ ఖండాంధ్రీకరణసందర్భమున దాని నాగ్రంథమున మార్చేమియు లేక యట్లే గ్రహించి యుండునని తలంచుట సత్యదూరము కానేరదు.

ఇంతకు హరవిలాసభీమఖండముల బాగుగఁ జదివినవారికి శైలినిబట్టి యేమియిత రకారణములచేనైననేమి హరవిలాసమే ముందు రచింపఁబడెనని తోఁపక మానదని నా తలంపు. మఱియు శ్రీనాథుఁడు కొండవీటి సీమవిడిచి, రాజమహేంద్రవరమునకు వచ్చి బెండపూడి యన్నయమంత్రిపాపుచే వేమవీరభద్రరెడ్డయాశ్రయమందినతరువాత మరలఁ గాంచీపురప్రాంతమునకు గ్రంథరచనమునకై యేఁగియుండుననుటసంగతముగఁగాన రాదు. దక్షారామక్షేత్రమును సందర్శించి యచ్చటి భీమేశ్వరమంగళ విగ్రహమును విలోకించి యాస్వామికి నిత్యకైంకర్యమొనర్చు నచ్చటి గంధర్వాప్సరసల నృత్తగీతాదిపాండిత్యము లకు సంతసించినతరువాత నాతఁడు రచించిన గ్రంథములలో సందర్భమున్నను లేకున్నను దక్షారామమును నచ్చటి వేశ్యలను నేదోయొకవిధమునఁ బ్రవేశపెట్టి స్మరించుట యా గ్రంథములఁ జదివినవారికి దోషకము కాకమానదు. హరవిలాసములో నట్టి దేదియుఁ గాన రాదు. సముద్రమథనకథలో నప్సరోజననవృత్తాంతసందర్భమున నైనవారిని దడవి యుండలేదు. పైఁగా దక్షారామమునకు రూఢమైయున్న దక్షిణ కాశికావిశేషణమును శ్రీనాథుఁడు హరవిలాసములోఁ దిప్పయసెట్టి వర్ణనములో "శ్రీమద్దక్షిణకాశికాపురమహా శ్రీకాళహస్తీశ్వర। ప్రేమాతోద్భవ కాలభైరవ కృపాశ్రీవర్ధితైశ్వర్య" అని వ్రాసి కాళ

హస్తిక్షేత్రమునకువాఁడియున్నాఁడు; కాళహస్తికిదక్షిణకైలాసమనువిశేషణము రూఢమై యున్నది గాని దక్షిణకాశి యనువ్యవహారమున్నట్లు లేదు. ధూర్జటి కాళహస్తి మాహాత్మ్యము చిత్తగించునది. శ్రీనాథునకుఁ గొండవీటిసీమలో నున్నప్పుడాతనిదృష్టిలో దక్షిణ కాశియైనను, దక్షిణకైలాసమైనను గాళహస్తిక్షేత్రమేగాని దక్షారామము కాదు. దక్షారామము సందర్శించి భీమఖండము రచించినపిమ్మటనే హరవిలాసము రచించినచో నాతఁడు దక్షిణకాశికావిశేషణమును కాళహస్తికిఁ గూర్చియుండఁడనియే నా యభిప్రాయము. మఱియు బాలసఖుఁడగు తిప్పయసెట్టికోరికపై నొక నూతన శైవప్రబంధము రచించునప్పు డాతఁడు తానదివఱకు రచించిన గ్రంథములోని కథను దత్ప్రబంధమునందలి కథాంగములలో నొకదానిగఁ బరిగ్రహించుట సంభవింపనేరదు. అనేకములగు శివలీలలు, హరవిలాసములు నున్నప్పుడు భీమఖండమును ముందే రచించియున్నచో నందలి సముద్రమథనకథను నాతఁడు హరవిలాసములోఁ గైకొనియుండఁడుం.

(8) ధనంజయవిజయము: పెదకోమటివేమారెడ్డికొండవీటిసామ్రాజ్యమును గైవసమొనర్చికొనినకొలఁదికాలములోనే శ్రీనాథుని కాసంస్థానమున విద్యాధికారిపదము లభించెను. స్వయముగఁ బెదకోమటివేమన విద్యారసికుఁడు. సంస్కృతమున శృంగారదీపిక యను నమరుకవ్యాఖ్యానము, సప్తశతీసారటీక, సాహిత్యచింతామణి యను గ్రంథములీతఁడు రచించినవి కానవచ్చుచున్నవి. విద్యాధికారిపదవి సులభమైనది కాదు. రాజదర్శనార్థమై దినదినమరుగుదెంచు బహుదేశబుధులతో భాషించి వారునేర్చినవిద్యలలో వారిని బరీక్షించి రాజుతోఁ జెప్పి యుచితరీతిని వారిని సత్కరింపఁజేయవలెను. కావున నాదినములలో శ్రీనాథునకుఁ జాలఁగాల మీవిద్యాపరీక్షణములందే వినియుక్తమయియుండును. పైఁగా రాజుతో విద్వద్గోష్ఠినెఱపుచు నఖిలపురాణ విద్యాగమముల వినిపించుచు నాతనిని "సర్వజ్ఞచక్రవర్తి"గాఁ జక్కదిద్దుటలోఁ గూడ శ్రీనాథునికాలము గడచియుండును. ఇత్యాదికారణములచేతనే కాఁబోలు క్రీ॥ శ॥ 1420 వఱకు రమారమి యిరువది వత్సరములు విద్యాధికారిగా శ్రీనాథుఁడు కొండవీటిలోనున్నను నాకాలమున నీతఁడు వ్రాసిన గ్రంథములేమియుఁ గానరాకున్నవి. పెదకోమటి వేమన కంకితముగా నీతఁడేమైన గ్రంథములప్పుడు వ్రాసినదిలేనిది తెలియదు. వ్రాసినవేమైననున్న నవి కాలగర్భమం దడఁగెనేమో? కాని కిరాతనార్జునీయకథను హరవిలాసమున సంగ్రహముగ రచించుటతో సంతుష్టినందక శ్రీనాథుఁడు ధనంజయవిజయమునుపేరితో దానిని బ్రత్యేకప్రబంధముగరచించి యీకాలమునసే దానిని బెదకోమటి వేమారెడ్డిమామయు, ధాన్య

వాటీపురాధీశ్వరుఁడునగు గన్నభూపాలునకంకితమిచ్చినట్లు తెలియుచున్నది. పెదకోమటి వేమన ప్రేరణము గూడ దీనికిఁ గారణముకానోపును. క్రీ॥ శ॥ 1410—15 ప్రాంతమున నీగ్రంథరచనము జరగియుండును. కాని మనదురదృష్టవశమున నిదియునింతదనుక లభింప లేదు. గన్నభూపాలుని వంశ్యుఁడు దంతులూరి బాపిరాజు తన మూర్తిత్రయోపాఖ్యాన ములో నుగ్గడించుటచేతనే యీగ్రంథరచనావిషయము మనమెఱుంగఁగల్గితిమి. బహుశః శ్రీనాథుఁ డీగ్రంథమును "భారవేరర్థ గౌరవ"మ్మనుగౌరవమునకుఁ దావలమైన సంస్కృత కిరాతార్జునీయకావ్యము ననుసరించి రచించియుండును.

(9) భీమఖండము: పెదకోమటివేమన 1420 ప్రాంతమునఁ జనిపోయెను. మఱి నాలుగేండ్లలో నాతనితనయుఁడు రాచవేమనదౌర్బల్యమునఁ గొండవీటిరెడ్డిరాజ్య మంతరించెను. గజపతులో, నరపతులో దాని నాక్రమించిరి. రాజమహేంద్రవరమునఁ గొమరగిరిరెడ్డి జీవితకాలమున నేర్పడిన రెడ్డిరాజ్యశాఖ యింతను వైభవమును నెఱపుచుండెను. శ్రీనాథునకు రెడ్డిరాజ్యముపైఁగల యభిమానమునకు మేరలేదు. రాజమహేంద్రవరమున రాజ్యమేలుచున్న యళ్ళయవేమవీరభద్రరెడ్డకుఁ దనకుఁ బూర్వాశ్రయుఁడైన పెదకోమటి వేమనకు మనస్పర్ధలున్నను బాకనాటింటివాఁడు, బాంధవుఁడు శివ భక్తుఁడు, నగు బెండపూడి అన్నయ్యయే వారియొద్ద మంత్రిగానుండుటచేతను, వేమవీర భద్రరెడ్డుకూడశివభక్తులగుటచేతనుదనకువారియొద్దనాశ్రయముదొరకకపోదనునూహతో కొండవీటిని వీడి శ్రీనాథుఁడు రాజమహేంద్రవరమునకుఁ దరలెను. అనుకొన్నట్లే యన్న మంత్రి యాతనిని సగౌరవముగ నాదరించెను. అతనికి దక్షారామభీమేశ్వరుఁ డింటివేల్పు. తన్మాహాత్మ్యప్రకటనపరంబగు స్కాందపురాణాంతర్గత గోదావరీఖండము నాంధ్రీకరించి తనకంకితమొసంగుమని యాతఁడు శ్రీనాథునిఁ బ్రార్థించెను. దక్షిణకాశియగు దక్షారామమును నచ్చటి భీమనాథేశ్వరమహాలింగమును సందర్శించినంతనే శ్రీనాథుని సహజ శివ భక్తి కూడ నినుమడించెను. అందుచేఁ దీర్థము, స్వార్థముకూడ నొనగూడెనని వల్లెయని భీమేశ్వరపురాణ మనుపేరితో దానినాతఁ డాంధ్రీకరించెను. అప్పటికి శ్రీనాథునకు రమా రమి యయువదియేండ్లవయస్సుండును. అందుచేతనే "ప్రౌఢనిర్భరవయఃపరిపాకమునఁగొని యాడితి భీమనాయకునిమహిమ" అని యాతఁడు చెప్పికొనినాఁడు. నిర్భరశబ్ద తద్భవమే నిబ్బరము. ప్రౌఢము, నిబ్బరము నగు విద్యావయోనుభవములుగల కాలమునే యీవాక్యమునూచించుచున్నది. భీమఖండమునందలికవితాపరిపాకముగూడ నిందుకాదర్శముగ నున్నది. శృంగారశ్రీనాథకృతికర్తలు తామేర్పఱచుకొన్న నిర్ణయప్రకారము శ్రీనాథునకు

అప్పటికి నలుబది, యేఁబదియేండ్లవయస్సుండుననియు నప్పటికాతఁడు దక్షారామచళు క్యభీమవరగంధర్వాప్సరోభామినులతో శృంగారసముద్రమునఁ దొప్పదోఁగుచున్నాఁడని యు నసంగతవాక్యములు వ్రాసిరి. అవి పరిహరణీయములు. నిర్భరశబ్దమునకు దుర్భర మర్థమని వీరు దుర్భ్రమనొందిరేమో? అన్నమంత్రియొనర్చిన దేవకార్యములను వర్ణించు సందర్భమున "దక్షవాటికయందుఁ దరుణేందుమౌళికి మొగలివాకిటధామ ♦ మునురచిం చె। పార్శ్వశావప్రగోపుర ♦ ప్రాంగణమున। సప్తమునిసింధుసోపాన ♦ సరణి కెలనఁ దీర్చె భవనంబు భీమయ ♦ దేవునకును," అని శ్రీనాథుఁడీగ్రంథావతారికయందువ్రాసెను. ఈకార్యములను బ్రశంసించుచు, శా॥ శ॥ 1350 (క్రీ॥ శ॥ 1428)లో నెలకొల్పఁబడిన శాసనము భీమేశ్వరాలయమున నున్నది. ఇందుచే భీమఖండరచనము క్రీ॥ శ॥ 1430 ప్రాంతమున జరగియుండునని నిర్వివాదముగ నెంచవచ్చును.

(10) క్రీడాభిరామము: భీమఖండరచనమువలన శ్రీనాథునకు రాజమహేం

ద్రవరరెడ్డి రాజాస్థానమునఁ గొంతయాశ్రయమేర్పడినది. పరిపాలకులగు వేమవీరభద్ర రెడ్డలయాదరము గూడఁ గొంతవఱకుఁ గుదిరినది. కావుననే యీగ్రంథావతారికలోవారి వంశవర్ణనాదికమును గూడఁ బ్రసక్తానుప్రసక్తముగఁ గొంత నెలకొలిపినాఁడు. అప్పుడు విజయనగరమునఁ బ్రౌఢదేవరాయలు కర్ణాటరాజ్యాధినేతయై వెలయుచుండెను. అష్ట దిగ్గజయశోవష్టంభులు, డిండిమభట్టారక బిరుదాంకితులునగు పండితులు కొంతకాలమై కర్ణాటరాజాస్థానము నలంకరించుచుఁ బాండిత్యశౌండీర్యమున దిగంతవిశ్రాంత యశస్వం తులై విరాజిల్లుచున్నవార్త శ్రీనాథునకు వినవచ్చుచుండెను. ప్రౌఢదేవరాయల యాస్థా నమున నప్పుడీపదవియం దుండినవాఁ డరుణగిరినాథుఁడు. ప్రౌఢనిర్భరవయఃపరిపాకము నిరంతరయశోభిలాషియగు మన కవివరున కా కర్ణాటకాస్థానపండితునితో వివదించి యాతనిజయించి యనన్యసామాన్యయశంబు నార్జింపఁ బ్రేరించెను. దీనికిఁ దోడు ప్రౌఢ దేవరాయలు వీరశైవదీక్షస్వీకరించి,వీరశైవకవులఁబలువురనాదరించుచున్నవార్త శ్రీనాథు నకుఁ గర్ణానందముగ వినవచ్చెను. నిజమనోరథసిద్ధికై యిదియెయదనని యెంచి, ఆతడు కర్ణాటదేశమునకు జైత్రయాత్రోన్ముఖుఁడయ్యెను. బెండపూడి అన్నమంత్రియు, వేమ వీరభద్రగెడ్డలు గూడ నీయుద్యమము నామోదించి యాతనిని బ్రోత్సహించి యుందురు. ఈప్రయాణమున మధ్యేమార్గమున శ్రీనాథునకు వినుకొండ దుర్గాధ్యక్షుఁడు, ప్రౌఢదేవ రాయలభాండాగారాధ్యక్షుఁడు, శివభక్తుఁడునగు వల్లభరాయనితో వినుకొండయందో ములికినాటిలోని మోపూరునందో, విజయనగరమందో స్నేహము సంఘటిల్లెను. వల్లభ

రాయనిపూర్వులుకర్నాటకరాజులయొద్దసేనానులుగనుభాండాగారాధ్యక్షులుగనునుండిరి. ఇతనితండ్రియుఁ దాతయుఁ గూడఁ దిప్పనామాంకితులు. వినుకొండసమీపమందలి త్రిపురాంతఃక్షేత్రమున వెలసిన త్రిపురాంతకేశ్వరునకు వీరు భక్తులు. తాత తిప్పన్న "గంధవతీప్రతీరపురఘుస్మరపాదబిసప్రసూనపుష్పంధయచక్రవర్తి" యనియు "శ్రుతి పర్వత దుర్గ మహాప్రధానరాడ్గంధగజం"బనియు వర్ణింపఁబడినాఁడు. తండ్రి తిప్పన్న "మూఁడుగ్రామ గ్రాసములతోడఁగూడుంగ", ములికినాటి మోపూరుఁ బాలించెననియు, రాయనవరపు భండారరక్షకుఁడుగా నుండెననియుఁ జెప్పఁబడినాఁడు. ఇందుఁ బేర్కొనబడిన రాయలు మొదటి దేవరాయలో లేక యాతనిపౌత్రుఁడు రెండవ (ప్రౌఢ) దేవరాయలో యైయుండును. తండ్రి యధికారములన్నియు నాతనికుమారుఁడు వల్లభామాత్యునికిఁ గూడ సంక్రమించియుండును. రావిపాటి త్రిపురాంతకదేవుఁడను ప్రఖ్యాతకవీశ్వరుఁడు త్రిపురాంతక క్షేత్రమందలి త్రిపురాంతకదేవునకుఁ బాదసేవకుఁడై యాదేవునిపై త్రిపురాంతకోదాహరణమును మనోహరగ్రంథమును దెలుఁగున రచించెను. అతఁడే యాస్వామి తిరునాళ్ళకరుదెంచుభక్తులవినోదార్థము ప్రదర్శితమగుటకుఁ గాఁబోలు సంస్కృతమునఁ బ్రేమాభిరామమను నాటకమునుగూడ రచించెను. ఆకూపక మింకను లోకమునకు లభింపలేదు. అందలి శ్లోకములు మాత్రము కొన్ని ఛందోలంకారగ్రంథములలోనుదాహృతములైనవి. వల్లభరాయనితాతకు రావిపాటి త్రిపురాంతకునకు స్నేహబాంధవము లుండియుండును. త్రిపురాంతకక్షేత్రమునఁ దిర్పురాంతకాలయమువలె మలికినాటఁ గడపజిల్లా పులివేండ్ల తాలూకాలోనున్న మోపూరునందు భైరవాలయము సుప్రసిద్ధము. ఈ భైరవస్వామిని బ్రత్యక్షమొనరించి వల్లభామాత్యునితండ్రి తిప్పన సిద్ధసారస్వతశ్రీని వరించెను. తండ్రి వలెనే వల్లభన్నకూడ నీభైరవస్వామి భక్తుఁడు. అందుచే నాతని తిరునాళ్ళ కేతెంచు భక్తులయెమటఁ బ్రదర్శించుటకై ప్రేమాభిరామమును గ్రీడాభిరామ మనుపేరితో వీథినాటకముగ నాంధ్రమున ననువదించి రచింపవలెనని యాతఁ డభిలషించుచుండెను. పైని జెప్పఁబడినట్లు శ్రీనాథునితో సమాగమము కలుగునప్పటికే గ్రంథరచనమునాతఁ డుపక్రమించి యుండును. ఈయుద్యమమును వినినంతనే నన్నయకు నారాయణభట్టువలె శ్రీనాథుఁడాతనికిఁ దోడ్పడి గ్రంథమతిత్వరితముగ ననతికాలమునే ముగింపఁబడుటకై సాయమొనర్చియుండును. కావునఁ గ్రీడాభిరామమును వల్లభరాయఁడు శ్రీనాథునిసాయముతో రచించి యుండునని నాయభిప్రాయము. ఈగ్రంథకర్తృత్వముఁ గూర్చి వలసినంత వివాదమున్నది. ఈగ్రంథమునకు మనకు దొరకినది తంజావూరు సరస్వతీమహాలు నందలి యొక్క ప్రతిమాత్రమే. అది మిక్కిలి శిథిలమైనది. అందును నవతారికాభాగ

ముమఱింతశిథిలమై పెక్కుగ్రంథపాతములు గలిగియున్నది. లుప్తమైన యవతారికాభాగ ములో శ్రీనాథునితోడ్పాటు పేరొక్కనఁబడియుండును. కాని నన్నయభారతము నన్నయ యొక్కనిపేర వెలసినట్లే యీగ్రంథముకూడ వల్లభరాయని యొక్కనిపేరనే వెలసినది. ఈగ్రంథమును మొదటఁ బ్రకటించిన శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు తమపీఠికలో శ్రీధరచ్ఛందములోనిదని "మంచనవింటివో వినవో" యనుపద్యము వల్లభరాయని రామములోనిదిగా నుదాహృతమయినట్లును, ముద్దరాజు రామన్న, గణపవరపు వేంకట కవి, మున్నగు లాక్షణికులుగూడ వల్లభరాయనిపేరనే పద్యముల నుదాహరించి రనియు అప్పకవి, కూచిమంచి తిమ్మకవి తమ లక్షణగ్రంథములలో నిందలి పద్యములను శ్రీనా థునిపేర నుదాహరించిరనియు వ్రాసియున్నారు. అప్పకవికిఁ దిమ్మకవికిఁబూర్వుఁడగుపెద పాటి జగన్నాథకవి తన పరిబంధరత్నాకరములో దీనిలోనిపద్యములను వల్లభరాయని వీథినాటకములోనివనియే యుదాహరించెను. దీనినిబట్టి యీ గ్రంథకర్తృత్వముఁ గూర్చి పూర్వులలోనే భేదాభిప్రాయములున్నట్లు వ్యక్తమగును. ఇందుకుఁ గారణము గ్రంథము వల్లభరాయనిపేరనుండుటయు, నవతారికలో శ్రీనాథునితోడ్పాటు బహుశః ప్రశంసింపఁ బడియుండుటయు ననివేఱ చెప్పనక్కఱలేదు. పూర్వోదాహృతులైన లాక్షణికులలో శ్రీధరుఁడు ప్రాచీనుఁడు. శ్రీనాథుని కించుమించుగ సమకాలీనుఁడు. అప్పకవి, తిమ్మకవి యర్వాచీనులు. శ్రీధరచ్ఛందము మనకింకను దొరకలేదు. పద్యనిర్దేశముకూడఁ జేసియుం డుటచే శ్రీరామకృష్ణకవిగారు దానినెచ్చటనో చూచిరనియే స్పష్టపడుచున్నది. ముద్ద రాజు రామన్న, గణపవరపు వేంకటకవి రచించిన లక్షణగ్రంథముల వ్రాఁతప్రతులను దాము చూచితిమనియు వానిలో నిందలి పద్యములు వల్లభరాయనిపేర నుదాహృత ములుకాలేదనియు శ్రీ పరిభాకరశాస్త్రిగారు వ్రాసినారు. నిజమే కావచ్చును. ఏది యె ట్లున్నను, శిథిలాతిశిథిలమైన యేకప్రతినిబురస్కరించుకొని ప్రత్యక్షపరిమాణమునకు భిన్న ములగు సిద్ధాంతములఁ బ్రకటించుట సరిగాదని నామతము.

శ్రీనాథుఁడే గ్రంథమంతయుఁ వ్రాసి ధనలోభమునగ్రంథకర్తృత్వము వల్లభరాయని కంటఁగట్టెనని శ్రీపరిభాకరశాస్త్రి మున్నగువారివాదము. ఇదివట్టి సాహసము, వల్లభ రాయుఁడే గ్రంథకర్తయని శ్రీ వీరేశలింగముపంతులు మున్నగువారి యభిప్రాయము. ఈగ్రంథావతారికలో వల్లభరాయని స్తుతించు పద్యములెక్కువగా నున్నవనియు, గ్రంథాంతమున మోపూరి భైరవస్వామి వల్లభరాయనికి వైభవాభ్యుదయములు ఘటిం చుఁగావుతమని యాశీర్వచనమున్నదనియు, నిదిగూడ గ్రంథమన్యకవి రచితమే కాని

వల్లభరాయకృతము కాదనుటకు నిదర్శనమనియుఁ గొందఅమతము. కాని యిదితగిన కారణముకానేరదు. ఈగ్రంథము రూపకమని మనమెఱుంగవలయును. ఈ స్తుతిపద్యము లన్నియు సూత్రధారుని సంభాషణములోనివి. గ్రంథాంతమున భరతవాక్యముగూడ నాతఁడు పలికినదే. నాటకకర్తలలో నటీసూత్రధారుల సంభాషణద్వారమున నాత్మస్తుతి యొనర్చుకొనువారు నేటికాలమునఁగూడ నెందఱులేరు? ఇతరకవికృతమైనను గ్రంథము వల్లభరాయనిపేర రచింపఁబడినప్పుడు పయిదోషమెట్లును వచ్చితీఱును. కావున నీ యాక్షేపము సమంజసముకాదు. శ్రీనాథుని సిద్ధహస్తము గ్రంథమునఁ బలుతావులవ్యక్తమగును. శ్రీనాథుని రచనాసంవిధానము, ఆతని యితరకృతులందలి పద్యపాదైక దేశములు, మరిపెంపుఁబడ్రయోగములు, సన్నిహితసాదృశ్యముగల సంవాదములు లెక్కకు మిక్కిలిగనిందుఁ బెక్కుతావులఁ గాననగును. శ్రీనాథునకీ గ్రంథముతో నెట్టిసంబంధమును లేదనినచో వల్లభరాయనికి గ్రంథచౌర్యదోషమనివార్యముగా నంటఁగట్టఁదగును. భరతవాక్య పద్యమున వల్లభరాయుఁడు "కవీంద్రకాంక్షితత్రిదశమహీరుహం" బని వర్ణింపఁబడుటచేత శ్రీనాథుఁడు ధనలోభముననే యీగ్రంథమును వల్లభరాయనిపేరఁ బ్రకటించెననరాదు. హరవిలాసకృతిపతిగూడ, "కవిసంఘమనోరథ కల్పకద్రుమా" యని సంబోధింపఁబడినాఁడు. వాంఛాపరివృత్తి కిట్టి కవికల్పములకుఁ గృతిపతిత్వమొసఁగినఁ జాలును. ఇంతకుఁగ్రీడాభిరామము రమారమిమూఁడువందల పద్యములుగలిగినయేకాంక రూపకము. విధముచెడినను ఫలములభింపవలెను గదా! కావున ధనవ్యయముచే నిట్టి స్వల్పకృతికర్తృత్వారోపణమున వల్లభరాయుఁడుసంతుష్టినందుట యసంభవము. కావునఁ బూర్వోక్తవిధమున స్నేహసంబంధము వలననే లబ్ధమయిన శ్రీనాథునితోడ్పాటుతో వల్లభరాయుఁడు దీనిని రచించెననుట సహృదయసమ్మతమగునని నాయాశయము. శ్రీనాథుని యితరగ్రంథములందలి పదజాలము పోలికలుమున్నగువాని మాటయట్లుండ నీక్రిందివిషయములు శ్రీనాథునకీ గ్రంథముతోఁగల సంబంధమును రాద్ధాంత మొనరింపఁ జాలును.

సంస్కృత భీమఖండములో వ్యాసుని దక్షారామపురప్రవేశమునకయి కాల శుద్ధిని విమర్శించుచు నగస్త్యుఁడు వ్యాసునితో వచించినట్లుగా నీక్రిందిశ్లోకములున్నవి.

"ఉషస్యాద్ధార్ధి సిద్ధాంతశ్శకునం తు బృహస్పతేః
త్వన్మతం చిత్తనైర్మల్యం, విప్రవాక్యం హరేర్మతం
కీర్తనీయోభి జిత్కాల స్సర్వసిద్ధాంత సమ్మతః॥"

ఇందు వ్యాసుని పురపర్యవేశమునకయి యుగస్త్యుఁడు నిర్ణయించి నిశ్చయించినది సర్వసిద్ధాంతసమ్మతమగు నభిజిత్కాలమే. శ్లోకపాదములన్నియుఁ బ్రథమపురుషములో నుండి మూఁడవపాదము మధ్యమపురుషములో నుండుటఁజూచి శ్రీనాథుఁడుచితజ్ఞుఁడగుటచే నామూఁడవపాదమును విడిచి తన భీమఖండములో శ్లోకము నిట్లాంధ్రీకరించెను.

గీ॥ గార్గ్యసిద్ధాంతమత ముషఃకాలకలన ♦ శకునమూనుట యది బృహస్పతి మతంబు
విప్రజనవాక్య మరయంగ విష్ణుమతము ♦ సర్వసిద్ధాంత మభిజిత్తు సమ్మతమగు.

క్రీడాభిరామములోఁ గథానాయకులగు గోవిందమంచనశర్మ టిట్టిభసెట్టు లుషఃకాలశుభముహూర్తమునకే యేకశిలానగరపర్యవేశ మొనర్తురు. వీథినాటక ప్రదర్శనము కూడ నుషఃకాలమునఁ బ్రారంభమయి సాయంకాలమునఁ జంద్రోదయముతో ముగిం చుట ప్రాచీన సంప్రదాయముగఁ గాననగును. ఈ సందర్భమున నుచితమగు పద్యమును రచించుటలో శ్రీనాథుఁడుపయి భీమఖండశ్లోకమునే గైకొని యందుఁ బ్రస్తుతమునకుఁ బ్రస్తుతించని యభిజిత్కాలమును విడిచి దానికి బదులుగా భీమఖండపద్యమున విడిచిన వ్యాసమతమును బ్రథమపురుషములో గ్రహించి యీకింది పద్యమును క్రీడాభిరామమున రచించినాఁడు.

గీ॥ గార్గ్యసిద్ధాంతమత ముషఃకాలకలన ♦ శకునమూనుటయది బృహస్పతిమతంబు
వ్యాసమతము మనఃప్రసాదాతిశయము ♦ విప్రజనవాక్య మరయంగ విష్ణుమతము.

ఉచితములగు మార్పులతోనిట్లు సంస్కృత భీమఖండశ్లోకభావమును వేర్వేఱు తావుల వేర్వేఱురీతుల రచించుట యుచితజ్ఞుఁడగు శ్రీనాథునిపనియేయని వేఱుచెప్పనక్కఱలేదు. శాలివాహనసప్తశతీ శ్లోకములకు దెలుఁగుసేతలనఁదగి క్రీడాభిరామమునఁ గాననగు "పటురుచంచూపవనోత్పలాలయములో", "మాఘమాసంబు పులివలెమలయుచుండ", అను పద్యములనిదివఱకే పేర్కొనియుంటిని. శ్రీనాథుఁడే తన సప్తశతినుండి వాని నీగ్రంథమునసుచితస్థలములఁగూర్చియుండుననుటకుసందియముండరాదు. క్రీడాభిరామము ప్రేమాభిరామమునకుస్వేచ్ఛానువాదమే కాని కేవలమూలానుసరణముగాదు. గ్రంథనామమును మార్చుటగూడ దీనికిఁ దారాకాణము. పైకారణములచే శ్రీనాథునకీ గ్రంథరచనమున విశేషసంబంధ మున్నదని నిస్సందేహముగ నెంచఁదగును. శ్రీనాథుని వీథినాటక మను పేరితో ముద్రింపఁబడి ప్రచారమందున్న చిన్నిపొత్తమచ్చటచ్చటి చాటుపద్యముల గ్రథనమే గాని యదియొక గ్రంథముగాదు, దానికిఁ దలయుఁ దోఁకయు లేవు. శ్రీనాథుని నాటకముకోనివని అప్పకవి యుదాహరించిన క్రీడాభిరామపద్యములు "కుసుమం బద్దిన చీరకొంగు వొలయన్" "కండుకకేళి సల్పెడి పరికారమునన్" అనునవిగూడ నందుఁ

జేర్చి ముద్రాపకులు ముద్రించినారు. ఆనుపూర్వ్వగ వీథీరూపలక్షణములుగలిగిన నిక్కమ
యిన శ్రీనాథునివీథినాటకము క్రీడాభిరామమే. పయిని జెప్పఁబడినట్లులిది శ్రీనాథుని
విజయనగర ప్రయాణములో వినుకొండయందో మోపూరునందో, లేక విజయనగర
మందో క్రీ. శ. 1432 ప్రాంతమున రచింపఁబడియుండును. ఇరువురువిటులు మంచన
శర్మ యను బ్రాహ్మణుఁడు టిట్టిభసెట్టి యను కోమటియు రెండవప్రతాపరుద్రుని కాల
ములో నొరుగంటి పురంబున నుదయమునసే ప్రవేశించి సాయంకాలమువఱకుఁ బుర
వీథులంచు, వివిధవాటికలంచు విహరించుచుఁ గనఁబడిన వినోదములను మనోహరముగ
వర్ణించుచుఁ బోవుటయే యిందలి యితివృత్తము. ప్రాసంగికముగ శ్రీకాకుళాంధ్రదేవుని
తిరునాళ్ళలో జరగు దుర్వ్వర్తనములు గూడ నిందు వర్ణింపఁబడి కేలియొనర్పఁబడినవి.
ఓరుగంటియందలి వేశ్యవాటికలు, పూటకూటిళ్ళు, కోడిపందెములు, పొట్టేళ్ళ పోరాట
ములు, మున్నగునవి హృదయంగమముగా వర్ణితములైనని. శృంగారరసమే యిందుఁ
బ్రాధాన్యము వహించును. పదునాల్గవ శతాబ్దినాఁటి యాంధ్రనగరస్థితి నెఱుంగఁ
గోరువారి కిది యత్యంతోపకారకము. కర్ణాటకాస్థానమునఁ బ్రవేశముగల్గుటకై వల్లభ
రాయఁడు గూడ శ్రీనాథునకుఁ దగిన యవకాశము లొనగూర్చియుండును. కొంతకాల
విలంబమైనను మున్మోవి మున్నగు నాస్థానకవుల యాదరమువలననేమి, చంద్రశేఖర
క్రియాశక్తి యొడయరు మొదలగు వీరశైవోద్యోగుల సాయమువలననేమి, శ్రీనాథునకుఁ
బ్రౌఢదేవరాయల దర్శనమును, అరుణగిరినాథునితోడి వివాదమున కంగీకారమును
లభ్యమయినవి. వివాదవిషయములఁ గూర్చి యిదమిత్థమని నిరూపింపఁదగిన యాధార
ములు లేవుగాని యాసందర్భమున శ్రీనాథుఁడుచెప్పిన చాటువులుమాత్రము కొన్ని దొర
కినవి. కవిసార్వభౌముల కిర్వురకు నుద్భటవివాదమే జరగినది. అరుణగిరినాథుని నోడించి
యాతని విజయడిండిమముఁ బగులఁగొట్టించి, కవిసార్వభౌమాదికబిరుదములఁ గెడపి
తన కవిసార్వభౌమ బిరుదము నచటఁ బాదుకొల్పి ప్రౌఢదేవరాయలచేఁ గనకాభిషేక
మును బడసినాఁడు మన కవివతంసుఁడు. శ్రీనాథుని జీవితములో నిది యొక యుత్కృష్ట
సంఘటనము. వచ్చినపని యైనవెంటనే యాతఁడు మరల స్వదేశోన్ముఖుఁడైనాఁడు.
అతఁడచ్చటి కేఁగినది యశోధన సంపాదనార్థమే గదా? వలసినచో ప్రౌఢదేవరాయ
లీతనిని దన యాస్థానమున నిలిపియుండెడివాఁడేకాని యది శ్రీనాథుని కిష్టములేదు.
అతఁడు కాణాచియగు రెడ్డిరాజాస్థానమును విడువఁజాలఁడు. శ్రీనాథుడు కర్ణాటుఁడు
కాఁడనుట కీవిషయము గూడఁ దోడుపడఁగలుగును. పచ్చినపప్పు డాతఁడు రాచకొండ

కేఁగి సర్వజ్ఞ బిరుదాంకితుఁడగు రావుసింగభూపాలునిఁ గూడ దర్శించి యాతనిచేఁ గూడనత్కారములందినాఁడు. అప్పుడు చెప్పినదే "దీనారటంకాల" పద్యము.

(11) కాశీఖండము :— నూత్నవిజయోత్సాహముతో శ్రీనాథుఁడు రాజ మహేంద్రవరమునకుఁ దిరిగివచ్చెను. దక్షిణకాశీఖండమును (భీమేశ్వరపురాణమును) రచించునప్పుడే శ్రీనాథునకు ఉత్తరకాశీఖండమునుగూడ నాంధ్రీకరింపవలెనను కుతూహలము సహజముగనే యుదయించియుండును. పెదకోమటి వేముని జీవితకాలములో నాతనితోఁగాశీయాత్ర కేఁగియచ్చటి సన్నివేశములఁగూడ నాతఁడదివఱకే స్వయముగా సందర్శించియుండెను. విజయనగరమున కేఁగక ముందో యటనుండివచ్చిన స్వల్పకాలమునకోయాతఁడు కాశీఖండాంధ్రీకరణమున కుపక్రమించియుండును. ఈయుద్యమము నాకర్ణించి వేమ భూపాలుఁడాకృతిని దనతమ్ముఁడు వీరభద్రారెడ్డికంకితమిమ్మని శ్రీనాథుని హెచ్చరించెను. పదియార్వన్నె బంగారమునకుఁ బద్మరాగముతోడి సంపర్కము గలిగినట్లు సంతసించి శ్రీనాథుఁడాప్రార్థన మంగీకరించి వీరభద్రారెడ్డికంకితముగా గ్రంథమును ముగించెను. కాశికాక్షేత్రమహాత్మ్యమే యిందలి యితివృత్తము. మూలమునకు భీమఖండమంతసన్నిహితముగా లేకయీకాశీఖండరచనము సంగ్రహముగాఁగొనసాగినది. కవితాపద్ధియందు నిది భీమఖండమునకుఁ గీసవెలితియే మోయని నాయభిప్రాయము. "నైషధమ్ విద్వదౌషధమ్" "కాశీఖండమయఃపిండ" మ్మను నాభాణకము శ్రీనాథు తెలుఁగుకృతులఁగూర్చి యేర్పడినదే యని కొందఅందురు. కాని శ్రీనాథుని కాశీఖండమిట్టినానుడికి గుఱికాఁదగినంత కఠినశైలిలో లేదనుట నిక్కువము. "ప్రాయమింతకు మిగులఁగైవాలకుండ" సీగ్రంథమునాంధ్రీకరించెదనని శ్రీనాథుఁడు చెప్పినాఁడు. భీమఖండరచనమునకు దీనికి మధ్యవిశేషకాలవ్యత్యానమున కవకాశములేదు. క్రీ॥ శ॥ 1440 ప్రాంతమునాఁటికి రాజమహేంద్రవరమున వేమవీరభద్రారెడ్డ రాజ్యమేయంతరించినది. కావున క్రీ॥ శ॥ 1435 ప్రాంతమునసే శ్రీనాథునకించుమించుగ డెబ్బదియేండ్ల ప్రాయమప్పుడే గ్రంథమురచింపఁబడెనని నిర్ణయింపఁదగును. "కర్ణాటపద్మవనహేళి శ్రీనాథభట్టమౌళి" యని యీగ్రంథావతారికలో "చిన్నారిపొన్నారి" యను సీసపద్యము చివరను జెప్పికొని విజయనగరమునఁ దానొనర్చిన కవి విబుధరంజనమును శ్రీనాథుఁ డిందుగ్గడించెను. "కర్ణాటక్షితిపాలమౌక్తిక సభాగారాంతరావర్తిత స్వర్ణస్నాన జగత్ప్రసిద్ధ కవిరాట్సంస్తుత్యచారిత్ర" యని యంతిమాశ్వాస సంబోధనమునఁ దనకుఁబ్రౌఢదేవరాయలొనర్చిన కనకాభిషేక సత్కారముఁ బ్రకటించెను.

(12) శివరాత్రి మాహాత్మ్యము: ఈశ్వరవిధానము లద్భుతావహములు. చంచలాకటాక్షము లతిచంచలములు. సకల కళ్యాణగుణశోభితంబై, పరమేశ్వర సేవా పరంబై, దానధర్మక్రియాసంరంభకంబగు రెడ్డిసామ్రాజ్యము కొండవీటనంతరించిన యిరువది యేండ్లలోనే "సుకృతీగతాయుః" అను సూక్తికి లోనై గౌతమీతీరమునఁ గూడ నస్తమయమును బొందించెను. అఖండశౌర్యనిధులయ్యు దైవమర్మవిఘాతమున నల్లయ వేమవీరభద్రారెడ్డు శత్రులగు గజపతులతోడి సంగరములలో క్రీ. శ. 1440 పైంత మున వీరశయనమలంకరించి శివసాయుజ్యమునందిరి. హతాశుఁడై శ్రీనాథుఁడు నిర్విణ్ణత నొందెను. అత్యధికగౌరవమునఁ దన్నాదరించు రెడ్డిసార్వభౌములతో దివికేఁగలేక యాతఁడు జీవచ్ఛవంబై యుండెను. పరమేశ్వరుఁడాతనికింకను మోక్షమును బ్రసాదింపఁ డయ్యెను. ముదిమి గదిరి ముప్పుతిప్పలనొంద నాతనిపాలనుండెను. చేయునదిలేక గౌత మీతీరమునువీడి యాతఁడు మరలఁ గృష్ణాతీరమును జేరుకొని యొడ్డెరాజులయొద్ద నేవో కొన్ని గ్రామములను గుత్తగొని జీవనముచేయ నిశ్చయించుకొనెను. శ్రీనాథుని సహజ శివభక్తి చిన్నతనమునుండియు నాతనిని శివక్షేత్రసందర్శనమునకై పురికొల్పుచుండెను. సుప్రసిద్ధక్షేత్రమగు శ్రీశైలము నాతఁడు మొదటినుండియు ననేక పర్యాయములు సంద ర్శించెననుట కనేకావకాశము లున్నవి. శ్రీశైలక్షేత్రమున కాకాలమున వీరశైవ సింహా సనము లైదింటిలో నాల్గవదియగు పండితారాధ్యపీఠమున కధ్యక్షులగు భిక్షావృత్తిమఠ స్థులు పరిపాలకులుగా నుండిరి. శ్రీనాథునికాలమున శాంతభిక్షావృత్తియతీశ్వరుఁడు తన్మఠాధికారియై యుండెను. శ్రీశైలమున కేఁగినప్పుడు శ్రీనాథుఁడీ భిక్షావృత్తిమఠజం గములను దర్శించి వారి యాదరసత్కారముల నందుచుండెను. కావుననే హరవిలాస ములోఁ జిఱుతొండనంబిని నిష్టలింగాభిషేకమునకై యిక్షురసంబు తూమెఁడిమ్మనియభ్య ర్థింపవచ్చిన జంగముని నాతఁడు భిక్షావృత్తిమఠజంగమునిగనే వర్ణించినాఁడు.

"అయ్యారూద్భవ వంశసంభవుని నేకామ్రాధినాథాంబికా।
శయ్యామందిరనిర్మలాత్మకుని భిక్షావృత్తిజంగం బొకం।
డొయ్యం జేరఁగవచ్చి—"

క్రీ. శ. 1405 సంవత్సరమునఁ గూడ నీతఁడు పెదకోమటివేమనతో శ్రీశైలమున కేఁగి యుండెను. అప్పుడే మామిడి సింగనామాత్యునిగురువు గురుశంకరారాధ్యులకుఁ బెదకోమటి వేముఁడు పినపాడుగ్రామము నగ్రహారముగానొసంగినది. రాజమహేంద్రవర మును విడిచివచ్చిన యాకడవటిదినములలో శ్రీనాథుఁడు మనశ్శాంతికై మరల నొక

సారి శ్రీశైలమునకుఁ జని శాంత భిక్షావృత్తి యతీశ్వరుని సందర్శించెను. ఆతండును, భృత్యుండగు ముమ్మయశాంతయ పేర నొక శైవప్రబంధంబు రచింపుమని యాజ్ఞాపించెను. వల్లెయని యీశానసంహితం జెప్పఁబడిన యురులింగోద్భవంబును సుకుమార చరిత్రాత్మకంబగు శివరాత్రి మాహాత్మ్యంబును గైకొని శ్రీనాథుఁడు పయిగ్రంథమును రచించెను. దొరకినంతవఱ కీగ్రంథ మసమగ్రముగా నున్నది. ఇందు నాలుగాశ్వాసములు మాత్రమే కలవు. చతుర్థాశ్వాసాంతమునందలి గద్యలో సర్వము సంపూర్ణంబయ్యెనని చెప్పఁబడలేదు. పయిగా నీయాశ్వాసములోని చివరపద్య మిట్లున్నది.

గీ॥ పరమమునులు సూత్యాహసం ♦ భవుని సూతు । భక్తిఁ బూజించి యధిక తా ♦ త్పర్యగరిమ ।
భటులు ప్రమథులచే భంగ ♦ పడుటఁ జూచి । చిన్నవోయి యమండేమి ♦ చేసెఁ బిదప.

దీనినిబట్టి యింకను గొంతగ్రంథ ముండియుండునని వేఱుచెప్పనక్కఱలేదు. దీనికిఁ గూడ శిథిలాతిశిథిలమయిన యొక్కప్రతియే దొరకినది. అందునను నవతారికాభాగము మఱింత శైథిల్యమునొందినది. దీనికి మూలమనఁదగు నీశానసంహితా భాగము రమారమి నూఱు శ్లోకములుగలది, పాశ్చ్యలిఖిత పుస్తకాలయమున నున్నదనియు దానిని బట్టికూడ నాల్గవయాశ్వాసము తరువాత మఱికొంత కథ యున్నట్లే గోచరించుచుననియుఁ దెలియుచున్నది. కథాభాగము తక్కువయగుటచే బాణుని కాదంబరిలోని వర్ణనలతో దానిని విస్తరించి శ్రీనాథుఁ డీగ్రంథమును గొలఁది దివసములు శ్రీశైలములోనుండి యచ్చటనే రచించినట్లు కాన్పించును. కాదంబరీవర్ణన లిందు విశేషముగా నున్నవి. శ్రీనాథుఁడు పెదకోమటివేమన యాస్థానమునన్న యిర్వదియేండ్లలోను రచించిన గ్రంథ మేదియుఁ గానరానందున శ్రీ వీరేశలింగముపంతులుగా రీగ్రంథమప్పుడు రచింపఁబడియుండునని విషయ విమర్శనమొనర్పక స్థూలదృష్టితోఁ దమకవిచరిత్రమున లిఖించినారు కాని యిది సరికాదు. గ్రంథమంచలి యంతస్సాక్ష్యమును గవితాపరిపాకమును నిది కాశీఖండానంతరమే రచింపఁబడెనని సూచించును.

కవిసార్వభౌమ చిరుదమిందుఁ బేరొక్కనఁబడినది.

'సత్కవి సార్వభౌముఁడగు శ్రీనాథకవివరేణ్యునిఁ గృపావిశేషంబునఁగాంచి'

(ఆ 1 వ 13)

వేడ్కఁగవిసార్వభౌముని విమలచరితు

(ఆ 1 ప 37)

దుర్గుణనిధియై వఱలిన (కాశీఖండమందలి) గుణనిధి, చరిత్రమునకును నీగ్రంథ మందలి కథానాయకుఁడగు సుకుమారుని చరిత్రమునకును విశేషసామ్య మున్నది.

కాశీఖండమున గుణనిధి తండ్రిచే బహిష్కృతుఁడై యడవులం బడిపోవునపుడు తుత్పి పాసాపీడితుఁడయి పలవించు సందర్భమున సంస్కృత కాశీఖండమున నీక్రిందిశ్లోక మున్నది.

"సదాహ్యభ్యుదితే భానౌ ప్రసూశ్లేష్మృష్టభోజనమ్ దద్యాదద్యాత్రికంయాచే యాచేహ జననీనమే" దీనికి శ్రీనాథుఁడు కాశీఖండమందొనర్చిన రసవదాధ్రీకరణము.

చ॥ అరుణగభ స్తిబింబముద ♦ యాద్రి పయింబొడతేర గిన్నెలోఁ
బెరుగును వంటకంబు వడ ♦ పిండెలునున్ గుడువంగఁ బెట్టు ని
ర్భరకరుణాధురీణయగు ♦ పార్శిణము పార్శిణము తల్లియున్నదే
హర హర! యెవ్వరింకఁ గడు ♦ పారసి పెట్టెదకీప్సితాన్నముల్.

సమానమగు కథపట్టువచ్చినప్పుడీ పద్యమునే శ్రీనాథుఁడు మార్పేమియులేకయే శివరాత్రిమాహాత్మ్యమునఁ దృతీయాశ్వాసమునఁ బదుమూఁడవపద్యముగా నుపయోగించుకొనెను. కాశీఖండములోని మూలశ్లోకమే యీశానసంహితయందుఁగూడ నుండెనను టకు వీలులేదు. మఱియు భీమఖండకాశీఖండములలో నుదాహృతులయిన దక్షారామపంచారామ వేశ్యల ప్రశంసకూడ శివరాత్రిమాహాత్మ్యమునఁ గానసగును. పయి కారణములచేఁగాశీఖండము పిమ్మటనే యీగ్రంథము శ్రీనాథుని యవసానదశలో రచింపఁబడెననుట కెట్టి సంశయమునులేదు. శ్రీనాథుఁడు నైషధహరవిలాస గద్యలలో "సకలవిద్యాసనాథ శ్రీనాథనామధేయ" యని వ్రాసికొనినను భీమఖండకాశీఖండము లలో దానిని "సుకవిజనవిధేయ శ్రీనాథనామధేయ" యనిమార్చి వినయముఁబ్రకటించి నాఁడు. కాని శివరాత్రిమాహాత్మ్యముగద్య నైషధగద్య విధమునసేయున్నది. కానియిది యొక గొప్పవిశేషముకాదు. ఇదిలేఖకులపొరపాటున నయిననుజరగి యుండవచ్చును. బ్రహ్మవిష్ణువులు మదాంధులయి పరస్పరాధిక్యమునకయి పోరాడునపుడు శివుఁడు రుతరజ్యోతిర్లింగ రూపమున నుద్భవించి దానియాద్యంతములఁ జూచిరమ్మని వారిని నియోగింప వారందుకుద్యమించియు ఫలంబునొందనేరక గర్వభంగమునొంది శాంతించి యురులింగప్రభావంబు నెఱుంగుటయు, సుకుమారుఁడను మంత్రికుమారుఁడు సౌందర్య మదమత్తుఁడై కులపాలికలయిూలువులఁజెఱుచుచు విచ్చలవిడి సంచరించుటచే రాజుచే దేశమునుండి బహిష్కృతుఁడై విదేశముల కేఁగి చండాలాంగనాసంగమాదికములగువిశేష దోషములచే దూషితుఁడయ్యి నొక మహాశివరాత్రినాఁ డలవోక నాగేశ్వరలింగమును దానికి భక్తులొనర్చు పూజాదికము నాలోకించి, క్షుధాపీడకోర్వలేక భక్తులు నిద్రించు తఱి శివాలయములోఁ బ్రవేశించి యచ్చటి ఫలాహారములను దొంగిలించికొనిపోవు

నపుడు భక్తులు మేల్కొని చావమోఁదఁగా మరణించి శివరాత్రివిలోకనప్రభావముకతన సకలపాపవిముక్తుఁడై శివసాయు జ్యమునందుటయు నిందలి యితివృత్తము. శ్రీనాథుని గ్రంథములలో నెల్ల నిదియే కడపటిదిగఁ గానవచ్చును. ఇం దవతారికాభాగము నాశ్వాసాద్యంతపద్యములు శ్రీనాథునినిసర్గశైలికన్నఁబేలవముగనుండుటచేతను, అవతారికాపద్యములలోఁ గొన్ని దోషము లుండుటచేతను శ్రీనాథుఁడీ గ్రంథమురచించి యెవరికి నంకిత మొసంగకపూర్వమే ముమ్మయశాంతయ దానినెట్లో సంగ్రహించి యప్రౌఢకవితాబంధముగా నవతారికాదుల నవతరింపఁజేసి కృతిపతిత్వము తన కంటఁగట్టుకొనెనని శ్రీ కట్టి సాంబమూర్తి శాస్త్రిగారు తమ యభిప్రాయమును బ్రకటించిరి. గ్రంథమున కొక్కటియే శిథిలాతిశిథిలప్రతి దొరకినప్పుఁ డిట్టి సిద్ధాంతముల వెలువరించుట సరిగాదని నామనవి. వలయువారిందుఁగూర్చి నేనొనర్చినచర్చలకు విమర్శనప్రతివిమర్శనములకు ఆంధ్రపత్రిక, కోధన అమృత సంవత్సరాది సంచికలను ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలను (సం 17. సం 5. సం 18. సం 5-6) జిత్తగించునది.

శ్రీనాథుని రసజ్ఞత, రాజనీతిజ్ఞత.

శ్రీనాథుని గుణవిశేషములలో గుణగ్రహణత యెన్నఁదగినది. పెదకోమటి వేమన విద్యారసికత కాతని విద్యాధికారి శ్రీనాథుని రసజ్ఞత తోడ్పడుటచేతనే పలువురు విద్వాంసు లాకాలమునఁ బలుసీమలయం దగ్రహారములఁ బడయుటకుఁ గారణమయినది. కవులు, పండితులు, తార్కికులు, జ్యోతిష్కులు, భిషక్కులు వీరు వారనేల వివిధవిద్యలయం దాజి తేటిన నెల్లవారలను శ్రీనాథుఁడు పెదకోమటి వేమనచే నుచిత రీతిని సత్కరింపఁజేసెను. శ్రీనాథుఁడు శాసనకర్తగా పెదకోమటివేమన క్రీ.శ.1404-1420 సం॥ మధ్య వేయించిన శాసనములలో మన కుపలబ్ధములయిన పొన్నుపల్లి, కసుకర్రు, కల్వవాముల, పినపాడు, పొట్లపాడు, ఫిరంగిపురము, నందమూరు, ఆలపాడు, పుల్లరిబోడు, రుద్రవరము మున్నగు శాసనములు పయినిషయమును వ్యక్తీకరించును. విద్యాధికారియయ్యు వేమభూపాలునొద్దఁ బెద్దపలుకుబడిఁ గలిగియుండియు శ్రీనాథుఁడు తానేమియు నాతనివలన నగ్రహారాదికము గైకొనకుంట యాతని నిస్పృహత్వమునకుఁ బ్రబల నిదర్శనముగ నున్నది. రాజోద్యోగులలో నొకఁడై యాతఁడీవిషయమున నుదాసీనతఁ బూనినట్లు కాననగును. రాజనీతిజ్ఞతయందుఁ గూడ నీతఁ డనన్యసామాన్యమగు ప్రతి

భానిర్వహణమొనర్చియుండెను. మనుమసిద్ధియాస్థానమున తిక్కనామాత్యుఁడు కేవల కవిమాత్రుఁడుగఁ గాక యాతనిరాజ్యస్థితికే మూలస్తంభమై యుండినట్లు చరిత్రము వలనఁదెలియుచున్నది. కాకతిచక్రవర్తిగణపతిదేవునిఁ దనకవితామహిమమున మెప్పించి, తిక్కన మనుమసిద్ధిరాజ్య మాతనిశత్రులచేఁ గబళితముగాకుండ సురక్షిత మొనర్చె ననుట సుప్రసిద్ధము. రెడ్డిరాజులకు రాచకొండ, దేవరకొండలలో రాజ్యమేలు వెలుగోటి వెలమవారితోఁ దరతరములనుండి ప్రబలవైరము ప్రబలియుండెను. యుద్ధములో వా రొండొరులను నిర్జించి పగతురవిగ్రహములను దమకాలియందెలయుందును, తమ్మపడి గలయందును బొదిగించి విజయప్రశస్తిసూచకములగు సింహతలాటములను ధరించుచుం డిరి. పెదకోమటి వేమనకు దేవరకొండలో రాజ్యమేలు మాదయలింగమనీఁడు ప్రక్కలో బల్లెముగా నుండెను. సంగ్రామరంగమున నాతఁడు వేమారెడ్డినోడించి వంశానుగతం బై నందికంతి పోతిరాజనుపేరుగల రెడ్లపేర్మి కటారిని గూడఁ గైవసమొనర్చుకొనెను. ఇది పెదకోమటి వేమనకు మిక్కిలి తలవంపుగా నుండెను. లింగమనీనియభంగుర పరాక్రమ మునెఱింగిన యాతఁడు చేయునది లేక కార్యసాధనమునకై శ్రీనాథునే ప్రార్థించెను. అతండును రాజనీతిజ్ఞత మెఱయ దేవరకొండకేఁగి తనకవితామాహాత్మ్యంబున మాద యలింగమనీని వశంవదునిగఁగావించుకొని యాతనియొద్దనుండి యాకటారిని గొనితెచ్చి వేమారెడ్డి కర్పించి యాతనిఖడ్గధారచే నెఱవేఱని యీదుష్కరకార్యమును దనకవితా ధారచే నిర్వహింపఁగల్గెను. పేరెన్నికగన్న యీవిన్నాణము కవిసన్నుతులకఁ గూడఁ దావలమై మన్ననగాఁ జెను. వల్లూరి నరసింహకవి రచించిన నాగ్నజిత్తీపరిణయమునం దలి యీక్రింది పద్యమును జూచునది—

మ॥ ధనరాజ్యంబులు మాని నెమ్మదిఁ బ్రమో ♦ దంబంది తన్గోరు న
ట్టి నృపాలాగ్రణికోర్కి తీర్చుటకకుం ♦ ఠీభూత చేతస్కుఁడై
చని సాధించిన సత్కవి ప్రవరు రా ♦ జన్యాగ్రణీమాన్యునేఁ
బ్రణుతింతున్ బహుశైవ సంగదితశుం ♦ భద్ధాథు శ్రీనాథునిన్.

శ్రీనాథుని మతము.

శ్రీనాథుఁడు పాకనాటి నియోగి బ్రాహ్మణుఁడని పైని నిరూపించి యుంటిమి. అతనిగ్రంథములఁబట్టి యతఁడు శైవుఁడని చాలమంది యంగీకరించుచున్నారు. శైవ ములో దశవిధభేదములున్నట్లు కారణాగమాదులవలనఁ దెలియునగును. ఇష్ట లింగధా

రణము నంగీకరించిన శైవవిభాగములలోఁ గూడ శ్రౌతశైవము, మార్గశైవము, వీరశైవము మున్నగు నవాంతరభేదములు గలవు. బసవేశ్వర, మల్లికార్జున పండితారాధ్య పాలకురికి సోమనాథాదులచే నుద్ధరింపఁబడిన మార్గవీరశైవాదికములు శ్రీనాథునికాలము నాఁటికి విశేషవ్యాప్తిలో నున్నవి. రాజులు, రాజగురువ్రలు, రాజమంత్రులు పలువురు తన్మతావలంబకులై యుండిరి. ఉపనయనసంస్కారసహితముగ లింగధారణము నందినని యోగిబ్రాహ్మణులు, ఆరాధ్యబ్రాహ్మణులనియు, ఉపనయన మక్కఱలేకుండ మను క్రియావేధాదీక్షాతయుపూర్వకముగఁ గేవలము లింగయజ్ఞోపవీతమునే యనఁగా నిష్ట లింగమునుమాత్రమే ధరించు శైవులు వీరశైవులు (లింగావతులు) అనియు నేఁడు వ్యవ హరింపఁడుచున్నారు. ఉపనయన సంస్కారసహితముగ లింగధారణమొందు బ్రహ్మ క్షత్రియవైశ్యులు శ్రౌతమార్గశైవవిభాగములక్రిందఁ జేరునట్లు లాగమాదులవలనఁ కాన్పించినను వాఙ్మయమునందు వారు గూడ స్థూలదృష్టితో వీరశైవనామముతోనే వ్యవహరింపఁబడినట్లు గోచరించును. శ్రీనాథుఁడు గూడ వీరశైవ, వీరమాహేశ్వరశబ్ద ముల నట్టిదృష్టితోనే తనగ్రంథములయందు వాడియున్నాఁడు. ఉపలబ్ధములైన శ్రీనా థునిగ్రంథములన్నియు "తస్మైదేయం తస్మా ద్గ్రాహ్యం"అను రహస్యము ననుసరించి కాఁబోలు వీరశైవులకే యంకితములైనవి. పండితారాధ్యచరిత్కృతిపతియగు మామిడి పెద్దిగడయ్యయు, శృంగారనైషధ కృతిపతియగు నాతనితమ్ముఁడు సింగనామాత్యుఁడు గురుశంకరారాధ్యశిష్యులైనట్లు నైషధమందలి "శ్రీగురు శంకరమౌని దయాగౌరవనిత్య వర్ధితాన్వయ" అను సంబోధనముఁబట్టి వ్యక్తమగును. ఈ గురుశంకరారాధ్యులకే క్రీ. శ. 1405 సంవత్సరములో మహాశివరాత్రి పుణ్యసమయమున సింగనామాత్యుఁడు పెదకోమటి వేమనచే బినపాడుగ్రామము నగ్రహారముగా నిప్పించెను. ఈ గురుశంక రుఁడు దభ్రటారాధ్యవంశ్యుఁడనియు పినపాడులో నిప్పటికి నతనిసంతతివా రున్నారనియు కొన్ని పురుషాంతరములక్రిందటివఱకు వారు లింగధారులుగా నుండిరనియుఁ జెలియు చున్నది. హరవిలాసకృతిపతి అవచితిప్పయసెట్టి లింగధారివైశ్యుఁడని యాగ్రంథావతా రికవలన వ్యక్తమగును. "వీరశైవమయవ్యాపార పారీణతా౽సామాన్య ప్రతిభాతి నిర్వ హణదీక్షా శాక్కరాధీశ్వరా"అను సంబోధనము. దీనిని మతాంత రాద్ధాంతమొనర్చును. భీమఖండకృతిపతి బెండపూడి అన్నామాత్యుఁడు కాశ్యపసగోత్రుఁడని దక్షారామభీమే శ్వరుఁడతని కిలువేలుపని శ్రీనాథున కాతఁడు బంధువని యాగ్రంథావతారికలోఁ జెప్పఁ బడినది. శ్రీనాథుఁడీతనితండ్రి దేవయామాత్యుని "సింధుకరివాళభల్లాణ, సేనయాది, పరమమాహేశ్వరాచారపరులనరణి, నన్నవిభుదేవయామాత్యనెన్నగవచ్చుఁ, బార్వతీ

వల్లభునిమీది భక్తిగరిమ" అని పురాతనవీరశైవులతోఁ బోల్చినాఁడు. అన్నమంత్రి పరాశక్తిమాములతో పాటూతని వీరశైవాచారసంపత్తి గూడ విశేషముగ భీమఖండమున వర్ణితమైనది. బెండపూడివారిలోఁ గాశ్యపసగోత్రులలో నారాధ్య బ్రాహ్మణులు నేఁటికి నున్నారు. కాశీఖండకృతిపతి వీరభద్రారెడ్డి వీరశైవుఁడని "విలసితకీర్తిశాలియగు వీర మహేశ్వరుదేహరంబు శ్రీనిలయమునన్" అనుపద్యమువలన వ్యక్తమగును. అతని కుల గురుఁడు ఘూఁడెరాయభీమేశ్వరుఁడు పట్టిసక్షేత్రమున వీరభద్రారాధకుఁడుగా నుండి నట్లు నిశ్శంకులకొమ్మన శివలీలావిలాసము నవతారికవలనఁదెలియనగును. వీరభద్రుఁడు వీరశైవగోత్రకర్త లేవురిలో నొకఁడు. కాశీఖండావతారికలోఁ దన సాహిత్యసౌష్ఠవము నకుఁ గారణములు నుద్బోధకములుగా శ్రీనాథుఁడు వర్ణించిన సాధనసామగ్రిలో నీగురు వర్యుని పదసమారాధనమొకటి, శివరాత్రి మాహాత్మ్యకృతిపతి ముమ్మయ్య శాంతయ్య శ్రీశైలమందలి వీరశైవభిక్షావృత్తిమఠస్థజంగముఁడు. ఇక గ్రంథస్థసాక్ష్యమును విచారించినను శ్రీనాథుని వీరశైవత గోచరమగును. తనకును మామిడి సింగనకును గూడ గోత్రకర్తయగు భారద్వాజమునీంద్రుని నైషధావతారికలో శ్రీనాథుఁడిట్లు వర్ణించుచున్నాఁడు.

శా॥ తోరంబైన తపోవిశేషమున ♦ సద్యోజాతవక్త్రంబునన్
గౌరీవల్లభుచేత దీక్షగొని ♦ యొన్ సప్తర్షులం దొక్కఁడై.
తారావీథి నలంకరించెఁ గొని ♦ యొన్ ద్రయ్యర్థసంఘాతమున్
భారద్వాజ మహామునీంద్రుఁ దగడే ♦ భక్తిం బ్రశంసింపఁగన్. (ఆ. ప. 19.)

"దీయతే లింగసంబంధః । క్షీయతే చమలత్రయం దీయతే క్షీయతే యస్మాత్ ।తస్మాద్దీక్షేతికథ్యతే.

అని శైవాగమపురాణములలో దీక్షాశబ్దము నిర్వచింపఁబడినది. మఱియు భారద్వాజాది పూర్వమునీశ్వరులు లింగధారణ దీక్షనందినట్లు స్మృతిపురాణము లనేకము లున్నవి. కావున శ్రీనాథుఁడు తాను వీరశైవుఁడు కావుననె పైపద్యమునఁ దన గోత్రకర్తయగు భారద్వాజునివీరశైవదీక్ష నుల్లేఖించినాఁడని బుద్ధిమంతులకుఁ దోఁపకపోదు. "ఈశ్వరార్చనకళాశీలుండ" వని బ్రహ్మాండాదిమహాపురాణచయనిర్ధారిత బ్రహ్మజ్ఞానకళానిధాన మ"వని నైషధకృతిపతి యీతని సంబోధించినాఁడు. ఈశ్వరశబ్దము శివునియందు రూఢమని కాళిదాసుఁ డుగ్గడించిన "యస్మిన్ ఈశ్వర ఇత్య నన్యవిషయ శ్శబ్దో యథార్థరః" అను వచనమును శ్రీనాథుఁడుకూడ హరవిలాసములో ఏవేల్పులకులేని యీశ్వర శబ్దంబు దాల్చునెవ్వఁడు సుధాధామతోడ". (ఆ. ప. 61) అని యనువదించినాఁడు. "వరుసనెనిమిది యన్యదేవతలఁ జెప్పి పదిపురాణంబు లీశ్వరుఁ బ్రస్తుతించు" అని శ్రీనాథుఁ డుద్ఘోషించిన పది శైవపురాణములలో బ్రహ్మాండపురాణమొకటి. శ్రీనాథుఁడు

తన గ్రంథములోఁ బలుమాఱులుస్మరించు పంచబ్రహ్మషడంగమంత్రములలోఁగడపటిదగు ఈశానమంత్రము శివుఁడే పరబ్రహ్మమని రాద్ధాంతమొనర్చుచున్నది. "విశ్వేనోచ్యతే విద్యా । శివజ్ఞానేశ్వబోధినీ । తస్యాంరమంతయేశైవాఃI వీరశైవా ఇతి స్మృతాఃII అని సిద్ధాంతశిఖామణి. కావున శ్రీనాథునివంటి శివార్చనాశీలునకు బ్రహ్మాండాది శివపురాణములచే నిర్ధారితమైన బ్రహ్మజ్ఞానము వీరశైవమతగ్రంథప్రతిపాదితమగు శివజ్ఞానేశ్వజ్ఞానమే (లింగాంగసామరస్యము)అని గోచరింపకమానదు. బ్రహ్మజ్ఞాన మాతనిదృష్టిలో నిట్టిదే యనుటకు హరవిలాసములో చిఱుతొండ భక్తుఁడు శివయోగికాహారమై శివునియందైక్యముకానున్న సిరియాలకుమారునిస్వహస్తములతో ఖండింప నుద్యుక్తుఁడగుసందర్భమున శ్రీనాథుఁడు రచించిన క్రిందిపద్యముకూడ నిందుకు నిదర్శనము.

"మదిశంకింపకు మన్న; మావలని ♦ ప్రేమస్నేహవాత్సల్యసం ♦ పద
పాటింపకుమన్న నాలుక తుదిన్ పంచాక్షరీమంత్రమున్ ♦ పదిలం
బొప్ప పఠింపుమన్న ! పరమబ్రహ్మార్థసంసిద్ధి యి ♦ య్యది
సుమ్మన్న ! యనుంగు నందన ! ♦ సిరాలా వీరశైవ వ్రతా."

మఱియు శివరాత్రిమాహాత్మ్యములోఁ గథాసందర్భమున కంతగాఁ బ్రసక్తిలేకున్నను శ్రీనాథుఁడు సుకుమారుని నోట అద్వైతమతసిద్ధాంతము నిట్లు కేలి చేయించినాఁడు.

"జహుఁవేదాంతమతానుసాధిత మహాబ్రహ్మ । బహ్మహంమంచాడు దు
ర్మహిమోహాంధులు కొందఱేనియఁటె । బహ్మం బెట్టిదారెట్టిరో ।
యహహా ! బ్రహ్మమువారెయేన్నులుక । శయ్యం బ్రొద్ది నిద్రింతురో ।
జహదు త్సర్గముగాఁగఁ జేయుదురొ । విష్టామాత్రనిరోమ్మక్షముల్. (ఆ. 3 ప. 9)

శ్రీనాథునిగ్రంథములన్నియు శివభక్తిప్రబోధములు. నిండుజవ్వనమునకు ముందే వీరశైవగ్రంథమగు పాల్కురికి సోమునిపండితారాధ్యచరిత్రమును బద్యకావ్యముగా ననువదించుట యాతని వీరశైవమతాభిమానమునకు ద్యోతకము నైషధకథానాయకుఁడగు నలుని శ్రీహర్షుఁడే శైవునిగా వర్ణించినాఁడు. శ్రీనాథుఁడు కూడ నాతని నట్లే నిరూపించినాఁడు. అంతతోఁ బోవక శ్రీహర్షుఁడు మూలమునకు వ్యతిరేకముగ శివపూజాగృహమున కేఁగునప్పుడు నలునకుఁ గైదండయొసంగిన బ్రాహ్మణునిఁగూడ శైవునిగాను, అతనిమామభీమరాజును వీరశైవునిగను వర్ణించినాఁడు. "శైవుఁడగు బ్రాహ్మణబ్రహ్మచారి యిచ్చుహస్తమువలంబనంబుగ నల్లనడచి" (ఆ. 8 ప. 103) "వీరమాహేశ్వరాచారపారగునకు తనకు శశిమౌళియొసఁగిన కనకరథముఁ గామగమనమ్ము నైషధక్ష్మాధవునకు మామయిచ్చెనుమాయని మహినుతింప" (ఆ. 6 ప. 95) ఇత్యాద్యనేక కారణములచే శ్రీనా

థుఁడు కేవలస్మార్తశైవుఁడుగాక వీరశైవుఁడని యనుమానింపఁదగిన పర్యాలోచకాశము లుండుటచే, ఆంధ్రపత్రిక రుధిరోద్గారి సంవత్సరాదిసంచికలో శ్రీనాథుఁడారాధ్యబ్రాహ్మణుఁడా?) యను వ్యాసమును వ్రాసియుంటిని. దీనిపైఁ గొందఱు బుద్ధిమంతులు వాదోపవాదములొనర్చిరి. మఱికొందఱు నాయభిప్రాయము నంగీకరించి, తాము గూడ శ్రీనాథునిని ఆరాధ్యబ్రాహ్మణునిగా గ్రహించిరి. ఇందుగుఱించి విశేషాంశముల నెఱుంగఁదలచువారు. "శ్రీనాథుఁడారాధ్య బ్రాహ్మణుఁడు కాఁడా?" (కళాపత్రిక.) శృంగార శ్రీనాథవిమర్శనమందలి శ్రీనాథునిమతము (సారస్వత సర్వస్వము సం॥ 1ఱు 07) అను అను శీర్షికలుగల నావ్యాసములను జిత్తగించునది. సత్యాన్వేషణపరులు దురభిమానము వీడి విషయవిమర్శనమొనర్చి తమకుఁ బోలిన తెఱఁగున శ్రీనాథుని మతతత్త్వమును గ్రహింతురుగాక!!

శ్రీనాథుని. శీలము

ఇందుఁ గూర్చి కొందఱు మహనీయులకు విపరీతాభిప్రాయములుండుట శోచనీయము. శ్రీ వీరేశలింగముపంతులుగారు కవిచరిత్రమందును శ్రీ వంగూరి సుబ్బారావు గారు వాఙ్మయచరిత్రమందును శ్రీనాథుఁడు ధనలోలుఁడనియు నందుచేతనే రాజాశ్రీయాదులకయి పర్యటించి రాజులు, మంత్రులు, దండనాథులు మున్నగువారికిఁ దన గ్రంథములనంకిత మొసంగెననియు నిందువలననే యాతఁడు పెద్దపెద్ద పురాణములను వేనిని నాంధ్రీకరింపలేదనియు, పురాణాంధ్రీకరణమీతనిచేతిలో ఖండములుగా విభక్తమయ్యెననియు వ్రాసియున్నారు. శ్రీనాథునకు యశోభిలాషమపారమనియుఁ దనప్రతిభాపాండిత్యములు రాజాశ్రయమునఁ గాని శోభింపనేర వనునభిప్రాయముచేతనే యాతఁడు రాజాస్థానములనాశ్రయించెననియు, వెనుకనే వ్రాసియుంటిని. ఒకమూలఁ గూర్చుండి యేసాఁదపురాణమాంధ్రీకరణమునకో గడంగి జీవితమెల్ల నందే వినియోగించినచో నాతఁడింతపర్యంతమునకి వచ్చుటగాని యాంధ్రవాఙ్మయమున కింతసేవ యొనర్చుటగాని జరగియుండదనియే నాయాశయము. శ్రీనాథునిగ్రంథములేయేపరిస్థితులలో నెప్పు డెట్లురచింపఁబడినవో పైని నిరూపించియుంటిని. అతనిమతతత్త్వమును యథార్థముగ గుర్తించువారికాతని కృతిసమర్పణమందలి రహస్యము గోచరమగును. శ్రీనాథుఁడు తాను వీరశైవుఁడగుటవలన తస్మైదేయంతస్మాద్గ్రాహ్యం అను తన్మతరహస్యమును శివునకుఁ దద్భక్తునకు భేదములేదను మూలసూత్రమునుగుర్తించి తనగ్రంథములనెల్లఁ బరమమహేశ్వరాచారసంపన్నులగు వీరశైవులకే యొసంగి తనతోపాటు వారిని గూడఁ గీర్తిశరీరజీవులుగ

నొనర్చినాఁడని నాయాశయము. పాల్కురికి సోమనాథుఁడు కూడ తనగ్రంథములకు శివ భక్తులగు తనమిత్రులను గథానాయకులుగఁ గూర్చికొనినాఁడు. పూర్వమెప్పుడో పరమ పదించిన శివభక్తుఁడగు శ్రీరామునకుఁబోతనభాగవతమంకితమిచ్చుటలోను, శ్రీనాథుఁడు సమకాలీనులగు శివభక్తులకుఁ దనగ్రంథములనొసంగుటలోను గలపరమార్థము మతదృష్టి యందొక్కటియే గాని వేఱుకాదు. రాజులమెప్పులకై వారియుంపుడుకత్తెలపై గూడ భోగినీదండకాదిలఘుకృతులజెప్పనికృష్టత్వమునకు పోతన యొకప్పుడైన నించుక పాల్పడి నట్లు తెలియుచున్నది. కాని శ్రీనాథుఁ డట్టిపనుల కెన్నఁడు సిద్ధపడలేదు. కావునఁ బోతన కేవలనిస్పృహుఁడగు మహాయోగియనియు. శ్రీనాథుఁడందుకు వ్యతిరేకముగ ధనలోలుఁడగు మహారాగియనియు మాటిమాటికిఁజాటు మహనీయులకది తగనిపని యని మనవి చేయుచున్నాను. విద్యాధికారిగా నున్నపుడు పలువురు పండితులకుఁ బలుసీమలయందగ్ర హారముల నిప్పించి వానికై తానేమియు నాసపడకుండుట శ్రీనాథుని నిస్పృహత్వమునకు బలనిదర్శనము. ఈగుణవిశేషమునే "ధనరాజ్యంబులు మాని నెమ్మదిఁ బ్రమోదం బంది" అని వల్లూరి నరసింహకవి మున్నగు పూర్వకవు లుగ్గడించి నమస్కరించిరి. నేఁటి విద్యాధికులందుకు విపరీతముగ వర్తించుటకుఁ గాలవైపరీత్యమే కారణము కాదగును.

ఇంతకంటె గణనీయమైనది శ్రీనాథుఁడు స్త్రీలోలుఁడను నపవాదము లోకమున నచ్చటచ్చటఁ బ్రబలినది. దిక్కుమాలిన పుక్కిటికథలు బూటకంపుఁబ్రాయములగుచాటు వులను విడిచిచూచినీయపవాదమును సమర్థించుఁబలలాధారములు శూన్యములు. శ్రీనా థునకాంధ్రవాఙ్మయమునఁ గవిసార్వభౌమత్వ మున్నంతవఱకు, అయినవికానివి చాటువు లాతని కంటఁ గట్టబడుటలో నబ్బురములేదు. అపరిమాణములగు నిట్టి యాధారములపై మృతజీవియైన యొకమహాపురుషుని కీర్తిమూర్తిని గళంకితమొనర్చుట చరిత్రకారులకుఁ దగనిపని. ఇట్టిపట్టులవా రౌదాసీన్యము వహించి యూరకుండుటయే యొప్పగుఁ గాని యూహలపై నూహలఁబన్ని సిద్ధాంతపూర్వకముగ శాశ్వతములగు గ్రంథములందు వ్రాయుట చాల శోచనీయము. శ్రీ వీరేశలింగంపంతులుగారు తమకవులచరిత్ర ప్రథమ భాగపునర్ముద్రణములో నిందుఁగూర్చి యనవసరగ్రంథము పెంచి శ్రీనాథునకుఁ జాల నప చారమొనరించిరి. అందుపై బంతులుగారిగ్రంథము వెలువడిన కొలఁది కాలమునకే వారివ్రాఁతలను విమర్శించుచు "శ్రీనాథమహాకవి గుణతత్త్వవిచారము" అనువ్యాసమును వ్రాసితినిగాని యది పెద్దగ్రంథముగాఁదయారయ్యెను. అంతలో శ్రీపంతులుగారు పరమ పదించుటచే నాగ్రంథము బ్రకటించునుత్సాహము గూడ నీరసించెను. నా దౌర్భాగ్య మూలమునను ధనభావముకతనను నది యింతవఱకుముద్రితమే. కేవల చారిత్రాత్మకము

లగు నందలి రెండుఖండములు "క్రీడాభిరామము శ్రీనాథునకు దానితోనున్న సంబంధము" "శివరాత్రిమాహాత్మ్యరచనాకాలవిమర్శనము" అనునవిమాత్రము ఆంధ్రపత్రికా సారస్వతానుబంధములో 1922 సంవత్సరములోఁ బ్రకటితములైనవి. అటుతరువాతఁ బ్రకటితమైన శ్రీ వేఁటూరి ప్రభాకరశాస్త్రిగారి శృంగారశ్రీనాథములోఁ గూడ వారు శ్రీనాథుని శృంగారిశేఖరునిగాఁ దలంచి సూక్ష్మముగ నీవిషయమునే నిరూపించుటచే సారస్వత పత్రికలోఁ బ్రకటితమైన నాశృంగారశ్రీనాథవిమర్శనము నిందుగూర్చి కొంత విషయమిమి ర్శనమొనర్చియుంటిని. అందుకు సమాధానముగా శృంగారగ్రంథమాలలోఁ బ్రకటితమైన క్రీడాభిరామముయొక్క యవతారికలో శ్రీశాస్త్రిగారు "బూతుం బద్దెములిఁకపైఁ జేతులు వడకఁడ మనసు చీదరపడఁగా। రోఁత జనింపఁగఁ గూర్చెద। నీతిపరుల్ లోఁజదువుఁడు నిర్మత్సరులుగాన్" అను నెత్తుగడతో నశ్లీలములగు చాటువులనుఁ బెక్కింటిని బ్రకటించి వానికర్తృత్వమును శ్రీనాథున కారోపించి వానినిబట్టి శ్రీనాథుని స్త్రీలౌల్యము రాద్ధాంతమగుననిప్రకటించిరి. చాటువులయుఁబుక్కిటికథలయు నపామాణ్యము నొకవిధముగా శాస్త్రిగారు మొదట శృంగారశ్రీనాథములోనే యంగీకరించి యుండిరి. అపరిమాణములగునట్టి యాధారములు చారిత్రకవిషయసిద్ధాంతీకరణమునకుఁ బనికిరావని నేనుఁబూర్తిగనిరాకరించునప్పుడు మరలవానినేపట్టి ప్రమాణీకరించుటలో సారస్యములేదు. ఈపద్యములు శ్రీనాథీయములే యని, అని ఆశాస్త్రిగారు చెప్పినారు. ఈయవధానులు గారొప్పినారు. వానిలోఁ గొన్నిటిని బ్రౌనుదొరగారు వివరణములు గూడ వ్రాసిపెట్టినారనినంతమాత్రమున నాపద్యములదెస శ్రీనాథునికర్తృత్వము చరిత్రకారులదృష్టిలో నిలువనేరదు. కావున శ్రీశాస్త్రిగారు తమవాదసమర్థనమునకై క్రీడాభిరామపీఠికలోఁ జూపిన ప్రమాణములు క్రొత్తవి మఱేమి లేవనియే చెప్పవచ్చును. ఈ చాటుపద్యములో శ్రీనాథునిస్త్రీలౌల్యమును వేశ్యాసంపర్కమునుస్థాపింపఁగలవనివీరుముఖ్యముగాఁ జెప్పినవి రెండు

(1) "అక్కుయ్యంబుగ సాంపరాయుని తెలుంగాధీశ! కస్తూరికా భిక్షాదానమునేయురా సుకవిరాడ్బృందారక శ్రేణికిన్. దక్షారామ చళుక్య భీమపుర గంధర్వా స్పరోభామినీ వక్షోజద్వయ కుంభికుంభములపై వాసించుఁ దద్వాసనల్" అను పద్యము లో గీతగీసినభాగము కాశీఖండావతారికలోని "ఈక్ష్మోణిన్ నినుబోలు సత్కవులు లేరీనాఁటికాలంబునన్" అను పద్యములో మార్పులేకుండ నుండుటచే నిది తప్పక శ్రీనాథకృతమే యని వీరివాదము. ఇంతమాత్రముననే యట్లు నొక్కి వక్కాణింప నక్కరలేదని నా యభిప్రాయము. శ్రీనాథునికంటెఁ బూర్వుఁడగు వేములవాడ భీమకవిగూడ నొక తెలుంగురాయనిఁ గస్తూరికా ఘనసారాది వస్తువులకే యర్థించినట్లులు "ఘనుఁ

డన్ వేములవాడ వంశజుఁడ దక్షారామ భీమేశ నం । దనుఁడన్ దివ్య విపామృత ప్రక టనానాకావ్యధుర్యుండ భీ । మనపేరు వినంగఁ జెప్పితిఁ । దెలుంగాధీశ! కస్తూరికా । ఘనసారాది సుగంధవస్తువులు వేగండెచ్చి లాలింపురా" అను చాటువువలన వ్యక్తము గును. ఇందలి తెలుంగురాయుఁడు సాంపరాయని తెలుంగురాయుఁడవుననిగాని కాదని గాని చెప్పఁజాలము. తెలుంగురాయని మొదట సందర్శించినవుడు భీమకవి స్వనామ చరిత్ర ప్రకటనాదికముగ నీపద్యమును జెప్పి కృతపరిచయుఁడయి నాతనిని మఱొకపరి దర్శించినపుడాతని తండ్రిపేరితోఁగూడ "సాంపరాయని తెలుంగాధీశ" అని సంబోధించి "అక్కియ్యంబుగ" అను పద్యమును జెప్పియుండునని తలంచుటభోన సంగతమేమియు నులేదు. దక్షారామపురప్రాంతమున భీమకవి జన్మస్థలమగు వేములవాడకు రెండుమైళ్ల దూరమునన్న "సంపర" అను గ్రామము. సంస్కృత భీమఖండమునను దెలుఁగుభీమ ఖండముననుగూడ సాంపరాయనిపురమని పలుమాఱు పేర్కొనఁబడినది. ఇదికూడఁ బూర్వమొకరాజు పాలించు పట్టణమేయని స్థలజ్ఞులు చెప్పుచున్నారు. భీమకవి తన గ్రామసమీపమున సాంపరాయని పురమేలు తెలుంగాధీశుని సందర్శించి పై పద్యములు చెప్పియుండుననుట చాల సంగతముగా నుండును. భీమకవి పేర్కొనిన తెలుంగురాయ నికి సాంపరాయనిపురమునకుఁ గల సంబంధము పరిశోధింపఁదగినది. కాశీఖండావతారి కలో "ఈక్ష్వాకిన్" అను పూర్వోక్తపద్యము వెనువెంటనే శ్రీనాథుఁడు వచియింతు వేములవాడ భీమనభంగి నుర్దండలీల నొక్కొక్కమాటు" అను సీసపద్యమును వ్రాసి నాఁడు. భీమకవి యుద్దండశైలియుండలి లోభగౌరవములచే శ్రీనాథుఁడు "ఈ" ప్రాసతో తానుగూడఁ పద్యము రచించి "అక్కియ్యంబుగ" అను భీమనచాటువులోని మూఁడవ పాదమునందలిభాగమును తన పద్యమునఁ గైకొని తత్స్మారకముగనే తరువాతి సీసప ద్యములో నాతని స్తుతించినాఁడని నా యభిప్రాయము. పూర్వకవీంద్రారాధనరూపక మగు నిట్టి యనుకరణము గ్రంథచౌర్యము కానేరదు. భీమకవికూడ దక్షారామ వారవి లాసినీమణుల నృత్తగీతాది పాండిత్యముల కలరెడివాఁడని యాతని నృసింహపురాణ ములోనుండి లక్షణగ్రంథములో నుదాహృతమయిన "ఈక్షితివచ్చి వేగమే దక్షారామ మున వారతరుణుల నృత్యం । బీక్షించి యంతకంటెను దత్క్షణమున నేర్చి రంభతగవేర్ప డఁగన్" అను పద్యమువలన వ్యక్తమగును. శ్రీనాథుని యవసానచాటువులో "రంభఁ గూడెఁ దెనుంగురాయ రాహుత్తుండు కస్తూరికేరాజుఁ బ్రస్తుతింతు" అనియుండుటచే నాతఁడుగూడ నొక తెలుంగురాయనిఁ గస్తూరి నర్థించుచుండినట్లు తెలియనగును. కాని

యాతఁడు సాంపరాయని తెలుంగురాయఁ డవునో కాదో నిర్ణయింప నవకాశములేదు. శ్రీనాథునికాలములో సంబురాయనికొడుకు తెలుంగురాయఁ డొక డుండినట్లు లాతఁడు నెల్లూరిజిల్లాలో పొదిలిపార్శ్వమున రాజ్యమేలినట్లు కొన్ని శాసనములున్నవి. క్రీ॥ శ॥ 1428 లో నాతఁడు సింహాచలయాత్రకు వచ్చి యచ్చట గూడ నొక శాసనమును వెల యించినట్లు కానవచ్చుచున్నది. ఈతఁడే "అక్కయ్యంబుగ" "ధాటీఘోటకరత్న" అను చాటుపద్యములలోఁ బేర్కొనఁబడిన సాంపరాయని తెలుంగురాయఁడు కాఁదగునని మనవారు తలంచుచున్నారు. కాని నే నుదాహరించిన సాంపరాయనిపురముఁగూర్చి సమ్యక్పరిశోధనము జరగినఁగాని యిదమిత్థమని నిర్ణయింపరాదని నా యభిప్రాయము. శ్రీనాథుఁడు వేమవీరభద్రారెడ్డి యాస్థానమున రాజమహేంద్రవరమునననున్నప్పు డాతని కచ్చటఁ గస్తూరి కబ్బవయ్యెనా? దానికొఱకయి చాలదూరమున నెల్లూరిపార్శ్వమున రాజ్యమేలు మఱొకరాజు నర్థింపవలసివచ్చెనా? ఇత్యాది సంశయములకుఁగూడ నవకాశము లేకపోలేదు.

ఇంతకు నీపద్యమును జెప్పినది భీమకవియైనను శ్రీనాథుఁడైనను మఱొకఁడైనను దానినిబట్టి యాతఁడు దక్షారామ చళుక్య భీమపుర వేశ్యాభుజంగుఁడని నిర్ణయింపరా దని నాయభిప్రాయము. మాంసము తినువాఁడయినను నెమ్మొలను మెడకుఁ గట్టుకొనఁ డుగదా? ఎట్టి దుండగీడయినను దనమిండల చనుగొండలపయి రాయటకుఁ గస్తూరి నిమ్మని యాచించునా? ఈ పద్యార్థమునుగూర్చి శృంగార శ్రీనాథ విమర్శనములో నిట్లు వ్రాసియున్నాను. "చక్కఁగ నాలోచించువారికి మనోహరమగు వ్యంగ్యార్థమిందు ధ్వనించుచుండును. తెలుంగురాయ నరేంద్రా! సుకవీశ్వరుల కమ్మయముగా కస్తూరికా భిక్షాదానముచేయుము. అందువలన నీకు రంభాసంభోగాది రూపకమగు స్వర్గప్రాప్తి లభించును." అను నర్థమిందు ధ్వనించునని కొందఱు పండితులు చెప్పుచున్నారు. "గంధ ర్వాప్సరోభామినుల సంతతివారగు దక్షారామచళుక్యభీమపుర వేశ్యామణుల నృత్తగీ తాదులకు మెచ్చి స్వామి మహోత్సవ సమయములందు రాజులు మంత్రులు కవీశ్వ రులు వారిని సన్మానింతురు. ఈవేశ్యామణులకు వాంఛనీయములగు కస్తూరికాది సుగంధ ద్రవ్యముల నిట్టిపట్టుల బహుమానమిచ్చుట కవీశ్వరుల కుచితముగ నుండును. కావున నందునిమిత్తమయి సుకవీశ్వరశ్రేణికిఁ గస్తూరికాదిసుగంధ ద్రవ్యదాన మమ్మయముగా నొసంగుము. వానినాకవీశ్వరులనుండి గ్రహించి యా వేశ్యారత్నములు తమ మకరికా పత్రరచనలకయి వినియోగింతురు. ఈపుణ్యముచే వీరికిఁ బరిభవకారణములయిన గంధ

ర్వాప్సరోభామినులతోడి సమాగమరూపకమగు స్వర్గప్రాప్తి నీకు లభించును.'' అను భావమీపద్యమున స్ఫురించునని నాయభిప్రాయము. పద్యమందుఁ బ్రియుక్తములయిన బృందారక గంధర్వాప్సరోవిశేషణము లిందుకు స్ఫోరకములు. నేను ముచ్చటించిన వసురాయకవి శ్రీపాద కృష్ణమూర్తి కవిరాజు మున్నగు పండితకవులు కొందఱీదృశం బగు భావములనే సెలవిచ్చిరి.'' ఇందుకు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు క్రీడాభిరామపీఠికలో నిస్సారములు నిరర్థకములునగు నాయాక్షేపముల ననువదించి సమాధానముచెప్పుట కిప్పుడు పూనుకొనను.'' అని వ్రాసి సమాధాన సంతృప్తి నందిరి. తమువాదమున కుప కరింపని యర్థములెల్ల వారిదృష్టిలో నిస్సారములు నిరర్థకములు నగుటలో నాశ్చర్యము లేదు. కవిశేఖర కవిసార్వభౌమ బిరుదాంకితులగు సుప్రసిద్ధ కవులంగీకరించినదే నేఁజె ప్పినయర్థము. శ్రీనాథుని యవసాన చాటువులోఁ దక్కినయాశ్రయులకుఁ (గాశీవిశ్వే శ్వైశ్యము కైలాసగిరిశయనము, స్వర్గస్థత్వముఁ) జెప్పి తెలుంగరాయని విషయమున రంభా సమాగమమునే చెప్పుటగూడ పైపద్యమునకు నాయొనర్చిన యర్థమునకు సాధకమగునని సహృదయులు తలంతురని విశ్వసింతును.

ఇంక రెండవ పద్యము: "హా జలజాక్షి! హా కిసలయాధర! హా హరిమధ్య! హాశర! దాక్షిణ్యభాస్య! హాసురత తంత్రికళానిధి! యెందుఁబోయితే! రాజమహేం ద్రవీథిఁ గవిరాజుననుంగికురించి భర్గకం! తాజితకాలకూట ఘుటికాంచితమైన యు మాసచీకటిన్" అనునది ఇది శ్రీనాథునిచాటుధారయని తాతంభట్టుకవిలోకచింతామణి కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసారసంగ్రహము బాలబోధచ్ఛందము, లక్షణదీపిక యన్న గ్రంథములలో నుదాహృతమైనదనియు, పద్యమందలి రాజమహేంద్రవీథి, కవి రాజుశబ్దములు శ్రీనాథకర్తృత్వమునకు సాధకములనియు శ్రీశాస్త్రిగారివాదము. లక్షణ గ్రంథములలో నుదాహృతములైనంతమాత్రమునఁ జాటుపద్యములకుఁ గర్తృత్వమును నిర్ణయించుటలో విశేషప్రామాణ్యము లభింపనేరదు. లక్షణగ్రంథకర్తలు తమ కిష్టమైన భాషాచ్ఛందఃపరియోగముల నిల్వరించుటకై పూర్వులపేరఁ బద్యములు వ్రాసి గ్రంథ నామములు లక్షణగ్రంథనామములు గూడఁ గల్పించినారనియు శ్రీనాథునిపేరని ట్లుదా హృతమైన నందనందనచరిత్ర మీగణములోనే చేరుననియు, శృంగారశ్రీనాథములో సిద్ధాంతమొనర్చిన పరిభాకరశాస్త్రిగారు పైపద్యమును పెద్దగా గణించి రాద్ధాంత మొనర్చుట యాశ్చర్యమే? సర్వశాస్త్రపారంగతుఁడగు విద్వాంసుఁడు చౌర్యరతమునకు నిర్ణయించుకొనిన శుభముహూర్తము మహాపర్వమగు నమావాస్యయందలి నిశీథమా?

అంతతోఁబోక యాతఁడామిండకత్తెయొనర్చిన మోసమువలన గలిగిన యాశాభంగము నకా యర్ధరాత్రిమున వీధినిబడివాపోవుటయా?, బలే! ఎంతచిత్రముగానున్నది. పోనిండు పట్టరాని వికారముతో నీ కలిగిన యనుభవము పద్యరూపముగా నాతఁడా క్షణమునఁ బఱిపలె నచ్చట వేలార్చెనసియే యంగీకరింతము. తరువాత నిదిలోకమునకెట్లు వ్యాప్త మయ్యెను? ఎవరైన బొంచియుండి దానిని వ్రాసికొని ప్రకటించిరా? లేదా తగుదునని యాతఁడే విచ్చలవిడి రచ్చలందు మరల దాని నుచ్చరించెనా? ఇట్టి బూటకపుఁజాటు వులు విమర్శమున కెంతమాత్రము నిలువఁజాలవనియు, వాని ప్రామాణ్యము శూన్యమ నియు, బుద్ధిమంతులకుఁ జెప్పనక్కఱలేదు. వానినిబట్టి మహాపురుషులకీర్తిని గళంకిత మొనర్చుట మహాపరాధము. ఈసందర్భమునసే శ్రీనాథుని చాటువనిచెప్పి "గొఱియల మేఁకపోతుల" అను మఱొకపద్యము శ్రీనాథకృతము కానేరదని శ్రీ వీరేశలింగము పం తులుగారుకూడ వ్రాసియున్నారు.

శ్రీనాథుఁడు సామాన్యుడుగాఁడు. వీరవిహారమొనర్చి డిండిమభట్టారకాద్యుద్దండ పండితుల గూర్చినవాఁడు. అసూయగొనిన రాజమహేంద్రవరపండితులకు "శ్రుతిశాస్త్ర స్మృతు లభ్యసించికొని" "హంసీయానకుఁ గామికిఁ" ఇత్యాదిపద్యములతోఁ దలవం పులు గలిగించినవాఁడు. అట్టివాఁడు దుశ్శీలుఁడే యైనచోఁ గసితో వారాతనిని గేలిసే యుటకై యూనాఁడేమయినఁ గొన్ని ప్రహసనాదులో పద్యములో వ్రాసియుండకపోరు. కాని యట్టివేవియుఁ గనరావు, వినరావు. ధూర్జటిఁగూర్చి నిజమున్నను లేకున్నను, "స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటిపల్కుల కేలగల్గె నీ యతులిత మాధురీమహిమ మా తెలిసెఁ" అను పద్యమును బారంపర్యముగ లోకము మోసికొని వచ్చుచున్నది. కావున శ్రీనాథునికాలములో నాతని శీలమునుగూర్చి యవపర్థయేమియు నుండినట్లు కానరాదు. శ్రీనాథుఁడు స్త్రీలోలుఁడనువారందుకు సాధకముగ, నాతనివనిచెప్పి చాటు వులనే యుదాహరింతురు. గాని తత్సూచకముగ నితరు లాతనిఁగూర్చిచెప్పిన పద్యమొ క్కటియు నుదాహరింపఁజాలకున్నారు. ఈసందర్భమున నేను సామాన్యదృష్టితో శృం గార శ్రీనాథ విమర్శనములో "ఎట్టి జారుడయినను దన దుశ్చారిత్రము తానే ప్రకటిం చుకొనుచుఁ బద్యములు వ్రాయునా?" అను వాక్యముపయి శ్రీ పరిభారరశాస్త్రిగారు క్రీడాభిరామపీఠికలో విశేషవిమర్శనమొనర్చి, యిందుకు లోకజ్ఞతచాల నవసరమనియు మానవప్రకృతి వివిధరీతులు గలదవుటచేఁ దమ దుశ్చారిత్రమును దామే వెల్లడించుకొ నువారుకూడఁ గలరనియు వ్రాసి యందుకు నిదర్శనముగా కీర్తిశేషులు విద్వాఁ అభి

నవ పండితరాయు బిరుదాంకితులు శ్రీమాన్ మాడభూషి వేంకటాచార్యులుగారు రామామణియను వేశ్యపైఁ జెప్పిన చాటువుల నుదాహరించినారు. నేను వ్రాసినవాక్యము సామాన్యవిధి ననుసరించినది. ప్రతివిధికి నుపవాదములుండకపోవు. ఇందుకై శాస్త్రిగారేనాఁడో పరమపదించిన వేంకటాచార్యులుగారికి భిక్షావందన మాచరించుట యనవసరము. తమ వేశ్యాసాంగత్యము నాచార్యభూమికతో గ్రంథరూపమున వెలయించుకొనిన శాస్త్రులుగూడ నేఁడున్నారు. ఇట్టివానినిబట్టి శ్రీనాథుఁడుగూడ నట్టివాఁడేయని, యాతని యూరుపేరులేని పద్యముల నాతని కారోపించి వాని ననుసరించి యాతని శీలమును నిర్ణయించు సిద్ధాంతములు శాశ్వతములుగా నుండఁదగు గ్రంథములలోఁ జేయరాదనియే నా వాదము.

ఇఁక శ్రీనాథునిగ్రంథములఁ దిలకించినచో నవి యాతనియెడ నీదోషము నారోపించుట కెంతమాత్రము సాధకముగావనియే నాయభిప్రాయము. సుప్రసిద్ధకవులు పెక్కురవలెనే యాతఁడు గూడ శృంగారరసప్రియుఁడవుట నిక్కువము. శ్రీ ప్రభాకర శాస్త్రిగారుద్దేశించిన యర్థమునగాక "శృంగారీ కవిశ్చే త్కావ్యం రసమయం జగత్" అను నిర్వచనముప్రకారమాతనిని శృంగారియని నిరూపించుట కెట్టియభ్యంతరమును లేదు. మొత్తముమీఁద నాతనిగ్రంథములు పరమ శివభక్తి ప్రబోధకములు. భక్తిరస ప్రదర్శనములోగూఁడ నెడనెడమిళితమయిన శృంగారము భక్తిశృంగారమేగాని కేవలము రక్తిశృంగారముకాదు. శ్రీనాథుని గ్రంథములలో వ్యభిచారాది దురాచారములు కేలిసేయుఁబడి దుర్నీతి భంజింపబడినదేగాని, యెచ్చటను బోషింపఁబడలేదు. శివరాత్రి మాహాత్మ్యములో "కాయజ వికృయంబడయ గానికలంబున నుద్భవించి, యన్యాయము సేయునే యిటు దురాత్ముఁడు వీఁడు త్రపాభిమానముల్ మాయఁగదట్టియుంచు" అని యాతఁడున్నతనీతిని బోధించి బ్రాహ్మణుల కంగజవికృతి పనికిరాదని యుద్బోషించినాఁడు. క్రీడాభిరామములో శ్రీకాళహస్తీశ్వరుని తిరునాళ్ళలో జరుగు దుర్వర్తనములు కేలిసేయుఁబడి నిరసింపఁబడినవి. ఆ గ్రంథము సాంఘికదురాచారములఁ బ్రకటించి నిరసించుట కేర్పడిన హాస్యగ్రంథమేగాని దుర్నీతిని వ్యాప్తిచేయుట కుద్దేశింపఁబడినదికాదు. శృంగారనైషధములో నశ్లీలపద్యము లొండు రెండున్నను వానికుత్తరవాది మూలగ్రంథకర్తయగు శ్రీహర్షుఁడేగాని శ్రీనాథుఁడుకాడు. హరవిలాసములో దారుకావనవిహారనం దర్భమునఁ బ్రయుక్తమయిన శృంగారముకూడ దానికి మూలమగు శివపురాణాదుల లోని కథయందలి వర్ణనల ననుకరణమేగాని శ్రీనాథుఁడు నిరంకుశముగా స్వయముగఁ

దెచ్చిపెట్టినదికాదని నాయభిప్రాయము. (వలయువారు సంస్కృత బ్రహ్మాండపురాణ మందలి దారుకా వనవిహార కథం జూచునది.) శ్రీనాథుని వేశ్యాప్రియత్వమునకు భీమ ఖండమందలి వేశ్యా వర్ణాదికము సాధకమని తలంచుట శోచనీయము. ఇందుండు దక్షారామ భీమేశ్వరునకు భీమమండలము ధారవోయునప్పు డాతనినిత్యకైంకర్యమునకై యాఱువంద లప్సరస్త్రీలఁగూడ నర్పించెనని సంస్కృత భీమేశ్వరపురాణమునఁ జెప్పఁ బడి యుండలి ద్వాత్రింశాధ్యాయమున వారిసౌందర్యము, నృత్తగీతాది పాండిత్యము భక్తిసేవాపరతంత్రిత మున్నగునవి విశేషముగ వర్ణింపబడినవి. భీమఖండము షష్ఠాశ్వా సములో 77-79 పద్యగద్యములలో శ్రీనాథుఁడు వానిననువదించినాఁడు. ఈవిషయమునే కాశీఖండములోఁగూడ "మహిత భక్తినే భామల మనుమఠాండ్రి, దక్షిణానంద వనమహాస్థానపతికి | భీమనాథేశ్వరునకు సుతాగ్రిముఁడొసగె"॥ అని యుదాహరించి నాఁడు. దీనిని బురస్కరించుకొనియే పరిథమాశ్వాసమందలి యవతారికలో స్వతంత్రి ముగ నొసర్చిన దక్షారామపురవర్ణములో నీవేశ్యాంగనలా శ్రేత్రిపరివారగణములోని వారేకావున వారినిగూడ బేరొక్కని వర్ణింపవలసినవాడయ్యెను. ఆపురములో సానులు తప్ప బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులెవ్వరును లేనట్లుగా నొక్క సానులనుమాత్రమే యత్యధికముగా శ్రీనాథుఁడు బహుపద్యములలోన వర్ణించె ననియును, వారి నెప్పుడు పర్ణించినను వారి గౌరవమునకుం గొఱఁతరాకుండునట్లుగా, సాధారణముగా వారికి గం ధర్వాప్సరోభామినీత్వాది విశేషణముల నాతఁడు ప్రయోగించుననియు, శ్రీ వీరేశలింగ ముపంతులుగారు వ్రాయుట యవిచారమూలకము. దక్షపురియందలి సాను లిందుండు మొదట నొసంగిన గ్వంధర్వాప్సరస్త్రీసంతతివారగుటచే నెడనెడ శ్రీనాథుఁడు వారికి పైవిశేషణములను బ్రయోగించెనేగాని వారు సానులేకయునుమాట యెచ్చటను దాఁచిపె ట్టలేదు సరికదా,? "సానులనుపేరి యప్సరశ్చందర్ముఖులు" (ఆ 1 ప 79) "సానియా శానియై మహోత్సవమునందు" (ఆ 1 ప 104) "దక్షపురిసానికూతుల దవిలినాఁడు" (ఆ 1 ప 111) సానివాడకరుగుఁ (ఆ 1 ప 111) సాని పెండ్లియెప్పుడు (ఆ1 ప 112) సానికూఁతుల పల్లవోష్ఠములఁబోలు (ఆ 5 ప 110) నిలింప గంధర్వాప్సరోభామినులగు సానికూఁతులు గొలువ (ఆ 1 ప 117) ఆవంశమ్మున సానికూఁతురులు (ఆ 6 ప 78) ఇత్యాదిగాఁబలుచోటుల దానిని బాహాటముగాఁ జాటినాఁడు. భీమఖండపురాణ మవు టచేఁ బ్రబంధపుర వర్ణనమున కంగములగు బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రాదివర్ణనము శ్రీనాథునకిట నవసరములేదు. ఆపురమందలి దైవతములతోపాటు పయినిచెప్పినట్లు పరి

వారగణములోనివారవుట దేవదాసీగణము నభివర్ణించెనేగాని యామహాక్షేత్రిమందలి తక్కిన పౌరులెల్ల నాతనిదృష్టిలో ప్రమథగణములగు మహేశ్వరమూర్తులే. కావుననే యొక్కపద్యములో వారినిట్లు వర్ణించినాఁడు. "ఏదెసఁజూచినఁ విబుధు లేదెసఁజూచిన మౌనిమండలం | బేదెసజూచినఁ హరిదధీశ్వరవర్గము వాసవాదియం | దేదెసఁజూచిన న్నవమహేశ్వరమూర్తులు శ్రీనికుంభకుం | భోదరతండు భృంగిరిటి హూహుకుహాహులు దక్షవాటికఁ"॥ "వర్తనంబెల్ల శంభుసేవావిత్తంబు, మాటలెల్లఁ బంచాక్షరీ మంత్ర రాశి | భోగమోక్షనివాసైక భూమియైన | దక్షపురినున్న జనులకో తలిరుబోణి॥ (భీమ అ 6 ప 39) శ్రీనాథుని శివభక్తిలో లవలేశమయిననేని మనబోటులాతని వర్ణనలందలి పరమార్థమును గ్రహింపక పయిగ నాతనిఁ బరిహసించుట పరమాపచారము. **

దక్షారామమందలి వేశ్యలానాఁడు భీమేశ్వరునిఁ ద్రిసంధ్యమును బరమభక్తితో గొలుచుచుండుటచే నీ స్వామిభక్త సంబంధమును భాగవతమందలి శ్రీకృష్ణ గోపికా సంబంధమువలె శ్రీనాథుఁ డౌపచారికముగ భార్యాభర్తృ సంబంధముగ నొండు రెండు చోటుల నభివర్ణించినాఁడు. అంతియేగాని కొందఱనునట్లు తనకున్న సానితగులము నీశా నున కంటఁగట్టలేదు. "దక్షపురి సానికూఁతుల దవిలినాఁడు" (అ 1 ప 110) "దక్ష వాటికా కటక విలాసినీ విటశిఖామణికిఁ" (ఆ 6 ప 65) అను ప్రయోగములందలి భావార్థమిదియే. అట్లేగాకున్న నెట్టిమూర్ఖుఁడైన శిలారూపమునన్న శివలింగముతో వారికిఁ గామసంబంధమును గల్పించునా? మఱియు "పదునాల్గు మహాయుగముల | ముదుకగు భీమేశ్వరునకు మొగచాలై యుం | డదు సానిపెండ్లియెప్పుడు | నది దక్షారామ మహిమ యగునోకాదో॥ (ఆ 1 ప 112)" అను పద్యమునుబట్టి యానాఁడు స్వామి కళ్యాణసందర్భమునఁ బ్రతివత్సరము భీమేశ్వరునకు దేవదాసీలలో నొకసానికిఁ గన్నె పెండ్లి తంతుజరుపు నాచారమొకటి ప్రబలుచున్నట్లు గోచరించును. దానిని బురస్కరించుకొనియే యీశాని (శివునిభార్య) యైన యీసాని నటరాజమూర్తియు నాదిభిక్షువు నగు నాతని ధర్మమును స్వీకరించి యీస్వామి మహోత్సవదినములలో భిక్షుకురాలి వేషముతో వీథులలో నృత్యమొనర్చుచు నింటింట బిచ్చమెత్తుచుండినట్లుకూడఁ గాన వచ్చును. ఈ క్రిందిపద్యమును దిలకింపుఁడు.

** భీమఖండమునను దరువాత వ్రాసిన గ్రంథములందును శ్రీనాథుఁడు దక్షారామవేశ్యలను ప్రశంసించినది వేములవాడ భీమకవివలె నీతఁడుగూడ వారి నృత్తగీతాది పాండిత్యముల కెంతయు సంతసించియుండుట చేతనేయని బుద్ధిమంతులకుఁ జెప్పనక్కఱలేదు. అగస్త్యుఁడు కాశివిడిచి దక్షిణాపథమునకు వచ్చి దక్షారామ

సీ॥ విరులదండలతోడి వేణికాభారంబు పొంకంబుపిఱుఁదులఁ బొదలియాడ, మణి తులాకోటి కోమలఘనతారంబురవలి మట్టెలమ్రోఁత యవఘళింప, కుదురునిండినచిన్ని గుబ్బచన్నులమీఁద ముత్యాలతిన్నరంబు మురుపుజూప, వలమూన తాటంక వజ్రాంకుర చ్ఛాయ లేతవెన్నెలఁ బుక్కిలించియుమియ, గీ॥ సానియాశానిదై మహోత్సవము నందుఁ। గేలనవచంద్రికాంతంపు గిన్నెఁబూని। వీధిభిక్షాటనమొనర్పు వేళఁజేయు। మరుల నృత్యంబు జగముల మరులుగొలుపు॥ (ఆ 1 ప 104) ఇంతేకాక భీమేశ్వరుని యుత్సవవిగ్రహము నాదినములలోఁ బెండ్లియైన యాసానియింటికి రాత్రిలంచుఁ బడ కకుఁ బంపుచుండునట్లును గాననగును. చూడుఁడు "మ॥ ఎనయంగల్గినకూర్మి..... కన్నేరుకాదారి పొర్దిన భీమేశుఁడు సానివాడ కరుగుఁ ధూర్తప్రకారంబునఁ" (ఆ 1 ప 111) సీ॥ గజచర్మమెన్నఁడో గానిచ్చలుగట్టు పసిడికమ్మలపట్టు పచ్చడంబు॥ (ఆ 1 ప 115) ఈయూహాచారము నిరసించి కేలియొనర్చుటకే పయిపద్యములను శ్రీనాథుఁడు రచించెనని నా తలంపు. "అది దక్షారామమహిమగునో కాదో" "ధూర్తప్రకారంబునఁ" అను పదములు పరిహాసోద్దేశమునసే ప్రకటింపనేర్చును. ఇట్టిసంగతులు పర్యాలోచింపక శ్రీనాథుఁడు తాను దక్షారామవేశ్యల వలచినవాఁడవుటచేఁ దనసంబంధమును దేవునకుఁగూడ నంటఁగట్టెనని విమర్శకులు వ్రాయుట యుచితముకాదు. ("సమర్థస్య హి దేవరాట్") అనుచో "దేవరాట్" శబ్దమును శ్రీనాథుఁడు దేవవేశ్యా భుజంగుఁడని యాంధ్రీకరించుట శ్రీ వీరేశలింగము పంతులుగారి దృష్టిలో నసభ్యమయ్యెను, ఆకాలపు గ్రంథములలోను శాసనములలోను రాజులకు రాజమంత్రులకుఁ ప్రయుక్తమైన "రాయవేశ్యాభుజంగ" విశేషణముపయి దానికిస్ఫోరకమని పంతులుగారు గుర్తింపకుండుట శోచనీయము. కాని శ్రీ పరిభాకరశాస్త్రిగారు దీనిని సంభావించుట ముదావహము.

భీమఖండ కాశీఖండములలో బెండపూడియన్న మంత్రిని వీరభద్రారెడ్డిని వర్ణించుసందర్భములలో వారి సౌందర్యనిరూపణముకై "మహిళాపాంచాల రమణీప్రద్యుమ్న క్షేత్రిమును సందర్శించినప్పు డాతఁడుకూడ నీ వేశ్యామణుల యీ పాండిత్యమునకు మెచ్చినట్లు శ్రీనాథుఁడు కాశీఖండములో వ్రాసిన

మ॥ మునిచూడామణి యెల్ల సత్కళలకున్ మూలాభిషిక్తుండుగా।
వునఁ జారీకరణాంగహారముల రావున్ మెచ్చి కీర్తించుచున్।
శనివారోత్సవ మాచరించి కనెనా స్థానంబునన్ రాజనం।
దనయు దానును దేశిమార్గమునగం ధర్మాప్తనోన్నృత్తమున్॥

అను పద్యముకూడ నిందుకు నిదర్శనము కాఁగలదు.

భావభవాకార" మున్నగు విశేషణములతోపాటు శ్రీనాథుఁడీ క్రింది విశేషణములను వాడియున్నాఁడు.

శా॥ కాంచీకంకణ తారహారకటక గ్రైవేయ భూషావళుల్,
లంచంబిత్తురు దూతికాతతికి లీలన్ బెండపూడన్నికి
బంచాస్త్రోపముఁ దారతారకవయన్ బార్థించి లోలోపలన్
బంచారామములందుఁ బల్వెలపురిం బ్రౌఢింపు బిం బావనల్.
(ఆ 1 ప 77)

కం॥ పంచారామవధూటీ, పంచాస్త్రవిహార కేళి పాంచాలునకున్॥ (అ 1 ప 80)

కం॥ దక్షారామ వధూటీ వక్షోరుహా మృగమదాది వాంఛిత విలసద్వృత్తిఁ కవాట (ఆ 3 ప 227) కం॥ వేశ్యాకటాక్ష దీక్షావశ్య విహారాపహసిత వాసవతనయా (ఆ 4 ప 212).

కాశీఖండము.

కం॥ పంచారామ వధూటీ పాంచాల (అ 3 ప 247)

శా॥ దక్షారామ ప్రమదా కఠోర కుచకుంభాభోగ సంక్లప్త కస్తూరీ స్థాసక ముద్రిత స్థగిత వక్షోవీథికాభ్యంతరా (ఆ 1 ప 140) శా॥ దక్షారామ ప్రమదాటాక్షలహరీ వ్యాపారసీరాజితా । కారశ్రీజిత మత్స్యకేతన॥ (ఆ 5 ప 337)" ఇందలి పరమార్థమును గ్రహింపక శ్రీనాథుని వేశ్యాలోలత్వమునకివి కూడ సాధకములనియు నా కాలములో వేశ్యాసంపర్కము పెద్దపదవులందున్నవారికి దోషముగాక ప్రతిష్ఠావహముగనే పరిగణింపఁబడుచుండెననియుఁ గావునసే నిట్టి వర్ణనలాకృతినాయకులకు సహ్యము లయ్యెనని యుఁ బంతులుగారు ప్రభాకరశాస్త్రిగారు కూడఁ దలంచుట శోచనీయము. దోషమే కాలమందును దోషమేకాకుఁగాని గుణము కానేరదు. ఉల్లికొకకాలమున సువాసనయు మఱొకకాలమున దుర్వాసనయు సంభవింపవు. పణ్యస్త్రీసాంగత్యమును బూర్వులు ప్రతిష్ఠావహముగనే పరిగణించిన-చో "పణ్యస్త్రీణాం పరిత్యక్తరాకిణాం" అను నిర్వచనము లకు పరిసక్తియే లేకుండవలెను. శ్రీనాథునికి మఱొకశతాబ్దితరువాతనున్న భూర్జటిగూర్చి పరిహాసపూర్వకముగఁ బూర్వోక్తమయిన పద్యము రచింపఁబడుట కవకాశమే కాన రాదు. ఉన్నవారికి వేశ్యాసంపర్కమేకాలమందును నున్నది. కాని దానికీకాలమున నగౌరవమును బూర్వకాలమున గౌరవము నుండెనని మన కవులగ్రంథముల వర్ణనలండలి

భావముల గుర్తింపఁ సిద్ధాంతమొనర్పుట సరిగాదు. ఆలంకారికులు నాయకగుణములలో "సౌజ్వల్యము" ఒకటిగాఁ బ్రతిపాదించిరి. దీనిని దమ కృతినాయకులకు ఘటించుటలో మనకవులు పలుమార్గములఁ దొక్కిరి. "నారీమన్మథ","కామినీ పంచబాణ" మున్నగు సామాన్య విశేషణములు పరిపాటిగఁ గవులందఱు నుపయోగించెడివే. కావునఁనే "మంటి బహువత్సరమ్ములు" అని చెప్పికొనిన యువచి తిప్పయసెట్టివంటి వయోవృద్ధుని వర్ణించుటలోఁ గూడ "లలనాజనతా రుషలక్ష్మనిభా!" "కామినీహృద్యమూర్తి" మున్నగు విశేషణముల గూర్చుట శ్రీనాథుని కావశ్యకమయ్యెను. నిశ్శ్రమగు వలపు నెఱుఁగక పురుషుని సౌందర్యమునుగూర్చిగాక ధనమునే వలచి యాతనిని గైవసమొనర్చుకొనుట వేశ్యాధర్మము. కావుననే పణ్యస్త్రీ రూప్యాజీవశబ్దములు వారికి నామాంతరములయ్యెను.

ఇందుచే సామాన్యస్త్రీలుగాక వేశ్యలుగూడ వలచునంతటి సౌందర్యముగలవారిని వర్ణించుటలోఁ గృతినాయకుల యౌజ్వల్యమున కౌత్కృష్టము నాపాదించుటయే శ్రీనాథుని యభిమతముకాని మఱొకటికాదు. కవులు నిరంకుశులు కావున వర్ణనలు భిన్నభిన్నమార్గముల నడచుట సాజముగాని భావమొక్కటియే. పయిపద్యములలో శ్రీనాథుఁడుద్దేశించిన దక్షారామ పర్వుదామణులు, పంచారామవిలాసినులు, వేశ్యలేగాని కొందఱు తలఁచినట్లు లాక్షేత్రములందలి పుణ్యాంగనలు కారు. వారిపాతివ్రత్యమునఁ కాతఁడెట్టి మాలిన్యమునుఁ గూర్పలేదు. ఈవేశ్యలుతమంతట తాము వలచియున్న మంత్రి పొందుగూర్చుటయిు తమ దూతికాతతికి లంచములిచ్చుచున్నారని వర్ణించుటలో నాతని సౌందర్యాతిశయముతోపాటు వారి మాయోపాయములకు వశ్యముకానేరని యాతని ధీరహృదయముకూడ సూచితమగునేకాని వేఱుకాదు. కావున వినివలన శ్రీనాథుఁడు వేశ్యాసాంగత్యము నామోదించువాఁడనికాని, తన కృతినాయకులను వేశ్యాలంపటులుగ నిరూపించుట యాతని యభిమతమనికాని సహృదయులు తలంపకుందురుగాక. ఇట్టివర్ణనలితరగ్రంథములందును గలవు. ఈ క్రింది దృష్టాంతములఁ దిలకింపుఁడు.

శం॥ బాలరతికేళీ పాంచాల (మారన మార్కండేయపురాణము ఆ-1 ప-233)

ఉ॥ వారవిలాసినీ వదన వారిజమిత్ర (మా॥ మార్కండేయ పు॥ ఆ-7 ప-284)

ఉ॥ సుముఖీజనరంజన! కామకేళీ పాంచాల! సముల్లసత్కుసుమ సాయకశాస్త్ర
విశారదా॥ (జక్కన విక్రమార్క చరిత్ర).

శా॥ నేపాళీకుంభ పంకలిప్త కుచకుంభ న్యస్త హస్తాంబుజా (ఆ-8 ప-240 పిన
వీరన జైమినీభారతము)

క॥ శ్రీమత్కనుము శరోపము । సామగ్రి జనితహృదయ సంజ్వరవిలుఠ । దాభ
మానఖీ సమర్చిత । కోమల చరణాభిరామ కోమటివేమా !॥ (ఎట్లాపెగడ హరివం
శము ఆ-8 ప-1) వీనిపయి వ్యాఖ్యాన మనవసరము. ఎట్లాపెగడ పోలయవేమునిఁ
గూర్చి చెప్పిన పైపద్యము శ్రీనాథునివర్ణనలను దలఁదన్నుచున్నది. పరమమాహేశ్వరా
చార సంపన్నులగు వారిరువురశీలమునుగూర్చి యెవరికి నెట్టిసంశయమును లేమగదా ?
కావున శ్రీనాథుని గ్రంథములందలి వర్ణనలంబట్టియేయైనచో నాతనియొక్కయు నాతని
కృతినాయకులయొక్కయు శీలమునుగూడ నట్లే సంభవించుట సమంజసము. ***

*** చాటుపద్యములమాట యటుండ శ్రీనాథుని శీలమును నిరూపించుట కాతని గ్రంథములలోని పద్యములుకూడఁ గొంత తోడ్పడునని శ్రీ పర్వతాకరశాస్త్రిగారు క్రీడాభిరామపీఠికలో నొకింత ముచ్చటించి యీ క్రింది యుదాహరణముల నొసంగిరి.

(1) కాశీఖండములో శివశర్మోపాఖ్యానములోఁ గాంచీపురవర్ణనములో మూలవిరుద్ధముగ "ముదు వంగనేర్తురు మూలదాపటికిరాఁ జికురబంధము వీఁగ జీరువాఱు" అను కంచియఱవతలఁగూర్చిన సీసపద్యమును జేర్చుట.

(2) కాశీఖండములోనే దక్షాధ్వర ధ్వంససందర్భములో యాగమునకువచ్చిన దేవతలను వీరభద్రునిచే దిట్టించుటలో "శితికంఠునకును నెచ్చెలికాఁడు గాఁబోలు యటమటీఁడైన యీ యక్షభర్త"..... ఇత్యాది సీసపద్యము గీతిలో "ఏమి గుడువంగవచ్చినా రిండ్లువిడిచి । హరుని వెలివెట్టునట్టి యీ యాగమునకు" అని పోషముగ వాసి యశ్లీలార్థమును స్ఫురింపఁజేయుట.

(3) హరవిలాసమున మాయాకిరాతవేషమునమున్న శివునిచే నర్జునుని "వెండిపర్వతోజన మేదీ। రండా సుత! దీనిపై శరము నిగుడింపను" అని తిట్టించుట.

(4) శివరాత్రిమాహాత్మ్యములో సుకుమారునకుఁ జండాలాంగనలతోడి సాంగత్యము వర్ణించుటలో నౌచిత్యము పాటింపకుండుట. కంచియఱవతలఁగూర్చిన పద్యము శ్రీనాథుని చాటువయియుండుననియు నది పయిఁగా నున్నచో నశించునేమోయని తలంపుతో నందలి లోభముచే దానిని బ్రస్తికిలేకున్నను గాంచీక్షేత్ర వర్ణనలలో మూలమునలేకున్నను శ్రీనాథుఁడు కాశీఖండములోఁ జేర్చెననియు శాస్త్రిగారు శృంగార శ్రీనాథములో సమాధానమును జెప్పియేయున్నారు. దీనివలన నాతని శీలమునకు మాలిన్యమెట్లొర్వఁడునో ? ఇంతకు దీనిని శ్రీనాథుఁడే బుద్ధిపూర్వకముగఁ జేర్చెనో లేక దానిని శ్రీనాథుని చాటువుగానెంచు లేఖకులే చేర్చిరో నిజము దైవమునకెఱుక.

శ్రీ శాస్త్రిగారుచెప్పినట్లు "ఏమిగుడువంగవచ్చినారు" అను పద్యమును శ్రీనాథుఁడు వీరభద్రుని నోటఁ బలికించలేదు. ఈశ్వరునివద్ద సెలవుగైకొన్నతడవుగ వీరభద్రుఁడు దక్షునియాగవాటికకేతెంచివచ్చియు వచ్చుటతోడనే యచ్చటి సభ్యులకె దండపరిహారముల తోసంభావనలు వడ్డించుటకే పూనుకొనెను. అతఁడు నాతనిభటులు కొట్టుటకేగాని తిట్టులకేమాత్రము దొరకొనలేదు. ఇఁక శాస్త్రిగారు సెలవిచ్చినపద్యము చానికి ముందువెనుకలనున్న యితరపద్యములు "పరమమహేశ్వరుండు దధీచుండను విపర్షి" పలికినవే గాని మఱొకటికావు. శాస్త్రిగారు కాశీఖండమును జక్కఁగఁ జిత్తగింతురుగాక. ఇంతకు నీపద్యమును శ్రీనాథుఁడు

శ్రీనాథునికవిత.

ఇది సర్వజనహృదయంగమమయినది. దీనిఁగూర్చి భేదాభిప్రాయములులేవు. కావున నిందువిషయమయి విశేషచర్చలొనర్పవలసిన యవసరములేదు. శ్రీనాథుఁడు తన గ్రంథములలోఁ గవితాలక్షణములఁగూర్చినవివరము లంతగా వ్రాసియుండలేదు. పూర్వాచారమునఁనుసరించి పూర్వకవుల స్తుతియించుటయేగాని కుకవిదూషణమునకుఁ గూడ నాతఁడు పూనుకొనలేదు. కొండవీటినుండి రాజమహేంద్రవరమునకుఁ గొత్తగా వచ్చినప్పు డచ్చటిపండితులు, కవులు మత్సరగ్రస్తులయి యీతని కవితాపాండిత్యములఁ గూర్చి కొంత యసహనమును వ్యక్తపఱుపగా నప్పుడుమాత్రము వ్యంగ్యమర్యాద ననుసరించి తన్ని రాక్షరణరూపముగఁ గొన్నిపద్యములాతఁడు భీమఖండావతారికలో రచించి నట్లు గోచరించును. ఈసందర్భమునసే కొన్నిపద్యములు గవిత్వలక్షణమునుగూర్చియుఁ దనకవితనుగూర్చియు వ్రాసియున్నాఁడు. ఇతనిహృదయమునలరించు కవితాస్వరూప మీకిందిపద్యమున ద్యోతకమగును.

మ॥ హరచూడా హరిణాంక వర్ణితయుఁ గాలాంతస్ఫుర చ్చండికా।
పరుషోద్దాఢ పయోధర స్ఫుటతటీ పర్యంతకాఠిన్యమున్।
సరసత్వంబును సంభవించె ననఁగా సత్కావ్యముల్ దిక్కులన్।
జిరకాలంబు నటించుచుండుఁ గవిరాజీ గేహరంగంబులన్॥

బుషిసత్తముఁడగు దధీచినోటఁ బలికించినను రౌద్రమూర్తియగు వీరభద్రునిచేఁ బలికించినను "కుడుచు" అను పద్యమును వ్యంగ్యముగ నాతఁడు శాస్త్రిగారుద్దేశించిన యశ్లీలార్థమునే యుపయోగించినను వారేమరల సెలవిచ్చినట్లు దానివలన నాతని పొగడ్తత, కవిసార్వభౌమత్వము వ్యక్తము కాఁగలవేకాని యది యీతని శీలమునకు రవంతయుఁ గొఱంతగలిగింపదని నాయభిప్రాయము.

కిరాతార్జునీయములో "రంధ్రానుత"యను నిందావాచకముకూడ నిట్టిదే దీనిపయి వ్యాఖ్యాన మనవసరము. శ్రీనాథుని శీలమునకది కళంకదాయకము కాఁజాలదు. అది యీతని పొగడతనమునే మెఱయించును.

శివరాత్రిమాహాత్మ్యములో నుకుమారునకు జండాలాంగనాసాంగత్యమును గల్పించి దానినించుక జుగుప్సాకరముగ వర్ణించుటలో శ్రీనాథుని యుద్దేశ మెట్టితలఁపరాని పాపములయినను దుష్కార్యములయినను శివరాత్రియందు శివసందర్శనమువలనఁ బటాపంచలగునని చెప్పి తన్మూలమున శివరాత్రి మాహాత్మ్యమునఁ కాత్కృష్టము నాపాదించుటయేగాని యశ్లీలశృంగారమును వర్ణించి యుబలాటమును దీర్చుకొనుటకాదు. ఇది దోషమే యగుచోఁ బురాణకర్తలు పలువురందుకు గుఱికావలసినవారే. అది యొక్కశ్రీనాథునికే లేదు. ఇంతకు దీనిని శ్రీనాథుఁడే స్వయముగఁ దెచ్చిపెట్టెనా? మూలమగు నీశానసంహితలో నుకుమారునకు జనంగమపరిమదతోడి కూటమి యసలు కూర్పఁబడనేలేదా! ఏదియెట్లున్నను శాస్త్రిగారు తలంచినట్లుది శ్రీనాథుని శీలమును నింద్యమొనర్పనేరదని సహృదయులకుఁ జెప్పనవసరములేదు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.N.M.L.
D.P.R.I.
Acc. No.

వక్రోక్తి, వ్యంగ్యము, ధ్వనియను నవి యాలంకారికమతములో నించుమించుగఁ బర్యాయపదములుగఁ బరిగణింపవచ్చును. కుంతకుఁడను నాలంకారికుఁడు వక్రోక్తికి గొంత విలక్షణత యొసంగి "వక్రోక్తిజీవితము" అను గ్రంథము రచించినాఁడు. శ్రీనాథుడుద్దేశించిన వక్రోక్త కుంతకుని మతము ననుసరించినదేయని కొందఱ యభిప్రాయము.

శ్రీనాథుఁ డుద్దేశించిన కాఠిన్యము గాఢసమాసబంధమని యెంచనగును. ఈతని గ్రంథములలోఁ బలుతావుల నది ప్రత్యక్షమగుచుండును. శ్రీనాథుని కవితయందలి యీ గుణవిశేషమునుగూర్చి రాధామాధవకవిగూడ నిట్లు స్తుతియించినాఁడు.

"సూనాస్త్ర ప్రమదా మదస్ఖరిత వక్షోజాత కాఠిన్యమున్। బూనంజాలు వచో విలాసముల నేర్పుల్ సూపి కర్ణాటక। క్ష్మానాథేందుని సభ్ర కవిత్వ విజయోత్సాహంబు గైకొన్న మా। శ్రీనాథుం గవిసార్వభౌముఁ గొలుతున్ సేవాంజలుల్ గీల్కొనన్॥ పోతన దేవరాయల యాస్థానమున డిండిమభట్టు నోడించినప్పుడీ కాఠిన్యగుణంబు కలిమినే శ్రీనాథుఁడు కవిత్వవిజయమును గైకొనినట్లు పయిపద్యముఁబట్టి యూహింపదగును. అరుణగిరినాథుఁ డెంతపండితుఁడైనను నిట్టికవితజెప్పుటలో శ్రీనాథునకు బెండువడియుండును. అన్నిటికంటె శ్రీనాథునకు హృదయంగమమయినది సరసత్వము. అదిలేని కవిత తక్కినగుణము లెన్నియున్నను రాణింపనేరదు. ధ్వనికాఠిన్యములు కావ్యమునఁ బ్రతిపద్యమున నెలకొల్పుట సులువుకాదు. అదియంతగా నవసరముగూడఁగాదు. వాని కతివ్యాప్తి కల్గినచోఁ గావ్యము వన్నె కెక్కఁజాలదు. కవిత్వమునకుఁ బ్రాణమనదగినది రసమే. బ్రహ్మానందమువలెనే రసస్వరూపముగూడ ననిర్వచనీయము. అది యనుభవైకవేద్యము. ఏభాషలోఁజెప్పినను సమర్థుఁడైనకవి మృదుమధుర పదసమ్మేళనమొనర్చు విన్నాణమువలననే ముఖ్యముగాఁ దనకవిత్వమున సరసత్వమును సంఘటించుచుండును. శ్రీనాథుఁ డిందు సిద్ధహస్తుఁడు. అతఁడేపద్యముఁజెప్పినను పదములఁగూర్చు వైఖరినిబట్టియం దనిర్వచనీయమగు రససంపత్తి వెల్లివిరియుచుండును. కావునసే రసికకవితంసుఁడగు రఘునాథభూపాలుఁ డీతనిగ్రంథముల నిట్లు స్తుతియించినాఁడు.

శా॥ సందర్భంబున వార్థగర్భమగుచున్ జాటుక్తియున్ మించఁగా। జిందుల్ దొక్కుచు నిండియంతట రస శ్రీమెచ్చు గొల్పంగనా। నందాంభోధి తరంగముల్ బలె పరిబంధంబుల్ భువిన్ నిల్పి దా। నం దెల్లంబుగఁ గీర్తిగాంచిమను శ్రీనాథున్ బ్రశంసించెదన్॥

కావ్యరచనమున శ్రీనాథుని మదికినెప్పుడు హెచ్చుగనచ్చినది యీ సరసత్వమే. రాజమహేంద్రవరమున కీతఁడు వచ్చినవ్వు డసూయగొనిన యచ్చటిపండితులలో నితని

కవితగూర్చి గుసగుసలు బయలుదేతియుండును. శృంగారనైషధము నుద్దేశించి కొందఱీ తనికి సంస్కృతమందున్న పాండిత్యము తెలుఁగులోలేదని, హరవిలాసాదులఁ దిలకించిన వారికితనికి తెలుఁగులో నున్నంత పరివేశము సంస్కృతములోలేదని ఇత్యాదిగా సందర్భ రహితముగ వాకొనియుందురు. అట్టివారినుద్దేశించియే శ్రీనాథుఁడీ కింది పద్యమును జెప్పియుండును. "పొడి బరికింప సంస్కృతభాషయండ్రి। పలుకు సుడికారమున నాంధ్ర భాషయండ్రు। యెవ్వరేమన్న నండ్రు గా కేమికొఱఁత। నాకవిత్వంబు నిజము కర్ణాటభాష॥ ఇందు నాల్గవపాదములో హరచూడాహరిణాంకవ్రతదోత్తకమగుచున్నది. ఈపండితులు వాకొనునట్లు నాకవిత్వ మాంధ్రగీర్వాణములు రెంటిలో నేదియుంగాదు. మఱి యందుకు విలక్షణముగ మూఁడవది కర్ణాటము. (కన్నడము అని పరిహాసపూర్వకమగు బాహ్యార్థ మును నేఁజెప్పినది సంస్కృతముగానిండు, తెలుగుకానిండు ఏదిజెప్పినను రసవధానమై (గర్ణములలో హాయిగఁ బ్రివేశించి) వీనులకు విందుగొల్పుచు హృదయమున కానంద మును గూర్చునదియే నాకవితయను నాంతరంగికార్థమును నిందు ధ్వనించుచున్నదని నాయభిప్రాయము. శాశ్వతముగ నిలుచు నసనగ్రంథముల రచింపనేర్చ స్వపాండిత్య ప్రకటనార్థ మేవియో గడబిడగలశబ్దములతో శ్లోకములనో పద్యములనో చెప్పి జీవించు శుష్కపండితులగూర్చికాఁబోలు నాసందర్భమునసే యీ కింది పద్యము నాతఁడు చెప్పినాఁడు.

వెనవసుధాస్థలంబున గవీంద్రులు గొందఱు శేముషీమషీ । రసము మనఃకటా
హకుహరంబుల నించికలంచి జిహ్వికా । కిసలయతూలికంగొని లిఖింతురు కబ్బము
లెన్నఁగా మహా । వ్యసనముతో నిజానన విమత్తల తాళపలాశరేఖలన్॥

డిండిమభట్టారకునితో వివదించుటకయి కర్ణాటకాస్థానమున కేగినప్పుడుకూడ సరసత్వమునెడనే మనముంచి తన కవితాస్వరూపము నాతఁడిట్లు వ్యక్తమొనరించినాఁడు.

సీ॥ పంపావిరూపాక్ష ♦ బవమానజటాజూటికా
రగ్వధ పరిసవసా ♦ రభ్యములకు ।
తుంగభద్రాగి సము ♦ త్తుంగవీచీఘటా
గంభీర ఘుమఘుమా ♦ రంభములకు ।
కళసాపురప్రాంత ♦ కదళీవనాంతర
ద్రాక్షాలతాఫల స్తబకములకు ।

కర్ణాటకామినీ ♦ కర్ణహాటకరత్న
తాటంకయుగధాళ ♦ ధళ్యములకు ।
గీ॥ నిర్మిబంధ నిబంధమై ♦ నెనయుకవిత
తెలుఁగునను సం ♦ స్కృతంబునఁ బలుకనేర్తు॥

శ్రీనాథుని గీర్వాణభాషాపాండిత్య మపారము. ఆభాషయందివ్వటికి వెలసిన నిగమాగమ పురాణేతిహాసములు కావ్యనాటకాలంకారములు, శాస్త్రములన్నియు నీతనికిఁ గరతలామలకములు. వివిధగ్రంథములఁదలి శ్లోకములు సూక్తులు నీతని జిహ్వాగ్రమునఁ దాండవమాడుచుండెడివి. అందుచేతనే యపర్యుత్పన్నముగ ననేక సంస్కృతశ్లోకముల కనువాదము లీతనికృతులలో దొరలుట, రచన చాలవఱకు సంస్కృతపదబాహుళ్యము కలిగియుండుట సంభవించినది. బాల్యోన్మాదత్తవరవర్ణినీసాదుఁడగు నీతఁడు కాశీఖండావతారికలలో నొనర్చిన భారతీస్తవము, "కఁఠపీఠిక నోంకార ఘంటమెఱయఁ। జెలఁగుఁ గావుత మన్మనఃక్షేత్రసీమ। కవికుటుంబంబు పాలిటి దివిజసురభి। జలజసంభవుబోఁటి భాషావధూటి॥" అను పద్యముగూడ భట్టగోపాలుఁడు కావ్యప్రకాశికపయి రచించిన సాహిత్యచూడామణి యను వ్యాఖ్యయొక్క యవతారికలోని "ప్రణౌమిర్వాణదోంకార।మణిఘంటా విభూషితాం। కవిలోక కుటుంబస్య। కామధేనుం సరస్వతీమ్॥" అను శ్లోకమున కనువాదమేయని నామిత్రులు శ్రీ నిడుదవోలు వేంకటరావుగారివలనఁ దెలియవచ్చినది. సంస్కృతవాఙ్మయమునకీతని హృదయము పై నెంతయధికారముండెనో దీనివలనఁ దెలియఁగలదు. పూర్వకవిస్తుతులలో నీతఁడుదాహరించినంతమంది సంస్కృతకవులను మఱే యాంధ్రకవియుఁ బేర్కొనలేదు. వీరిలో లోకమునకిప్పటికిని దెలియురాని చిత్తవుఁడు మొదలగువారున్నారు. ఈసంస్కృతకవులలో వాల్మీకి, వ్యాస, కాళిదాస, భవభూతి, భట్టభాణ, మయూర, మురారికవుల రచనల కనుకరణములు శ్రీనాథునికవితలో నెక్కువగఁ బ్రత్యక్షమగుచుండును. ఘాటీకాఠిన్యములు మెఱయు సమాసజటిలముగఁ జెప్పిన పద్యములలోఁగూడ నితఁడు మృదుమధుర సంస్కృతపదములనే యుపయోగించునుగాని కర్కశములగు మూఱుమూలపదముల మచ్చునకైనఁ బ్రయోగింపఁడు. సరసత్వము ప్రధానలక్ష్యమగుటయే యిందుకుఁ గారణము. శ్రీనాథుని కవితాస్వరూపము నిరూపించుటకివిచాలును. ఇఁక నీతని రచనావిధానమునుగూర్చి యాలోచింతము. శ్రీనాథుని గ్రంథములు చాలవఱకు ఆంధ్రీకరణము లేయని మొదటనే చెప్పియుంటిని. ఆంధ్రీకరణపద్ధతిలో నీతఁడు చాలవఱకు భారతకవులమార్గమునే యనుకరించెను. మూలము

లతో బోల్చిచూచిన నీతని కృతులలో న్యూనాతిరిక్తములు విశేషముగనే కాననగును. శృంగారనైషధము కావ్యాంధీకరణమగుటచే నిది కొంతవఱకు మూలమున కెక్కువ చేరికగనుండునుగాని బొత్తిగా నాంధీకరింప కసలే విడిచిపెట్టినశ్లోకములు, మూలశ్లోకాతిరిక్తముగఁజేసిన యనువాదములు, పరివర్తనములు. చేర్పులు మార్పులు నిందుకూడ ననేకములున్నవి. ఈకృతినిగూర్చి పాటించినవిధానము నాతఁడే యిట్లు చెప్పికొనినాఁడు. "అశేషమనీషి హృదయంగమంబు గా, శబ్దంబనుసరించియు, నభిప్రాయంబుగురించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు, మూతృకానుసారంబునం జెప్పఁబడినఁ యీభాషానైషధకావ్యంబు." "అనౌచిత్యంబు పరిహరించితినని శ్రీనాథుఁడు చెప్పినను, "లలనయొఱ్ఱు వగ్గుకళలాసము" (ఆ 6 ప 111) అవ్వలిదిక్కు-మోము (ఆ6 ప113) యజమాన ప్రియదావికస్వర(ఆ 7 ప 133)మున్నగుచోటుల నది పాటింపనేలేదని కొంటఱ యాక్షేపము. వీనిలో మొదటి రెండుపద్యములు నలుని వివాహసందర్భమున జరిగిన బువ్వపుబంతివర్ణనలలోనివి. అచ్చట స్త్రీపురుషు లన్యోన్యమొసరించిన హాస్యచేష్టా వినోదములు వివరింపబడినవి. అందు ప్రతిపాదింపబడినది హాస్యరసము. మూడవపద్యము కలిపురుషుఁడు నిషధపురమునఁ బ్రవేశించి యందందు చరించుచు నొనరించిన చర్యల వర్ణించుసందర్భములోనిది. ఇచ్చట హాస్యము, జుగుప్స రెండును కూఁడ బ్రదర్శితములు. కావ్యములయందలి యౌచిత్యవిచారము చాల సూక్ష్మమయినది. ప్రకరణమునుబట్టి యౌచితీస్వరూపము మాఱుచుండును. ఒకచోఁ ననుచితమైన వర్ణన మన్యోకసందర్భమున నౌచితినే నెలకొలుపఁగలుగును. కావున నాయాకావ్యములం దుద్దేశింపఁబడినఁ యాయారసంబులఁ బోషించుటకయి శ్రీనాథుఁడు పైపద్యముల విధువళ యాంధ్రీకరించెను గాని యౌచిత్యమునందు దృష్టిలేకకాదు. నైషధము తృతీయసర్గలో హంస దమయంతికి నలుని సౌందర్యమును వర్ణించుసందర్భములో దేవకాస్త్రీలుకూడ నాతని సౌందర్యాకరణమునఁ గామవికారము జెందుచున్నారని సూచించు శ్లోకములను గొన్నిటిని శ్రీహర్షుఁడు రచించినాఁడు. ఆపట్టున నప్సరస్త్రీరత్నమగు రంభ లోనయిన వికృతితోపాటు జగజ్జననులగు ఉమారమాశచీసరస్వతుల చాపలమునుకూడ నాతఁడు సూచించినాఁడు. ఇది యనుచితమనియెంచి రంభఁగుఱించిన శ్లోకమునుమాత్రమే తెలిఁగించి శ్రీనాథుఁడు తక్కినవానిని విడనాడి తన యనౌచితీ పరిహరణవిధానమును బ్రదర్శించినాఁడు. "సకలస్త్రీపరిశీలితుండయా, గమికర్మీకృత నైకనీవృతా। అతిథి త్వమనాయిసా

దృశో । స్నదసత్సంశయగోచరోదరీ॥ అను శ్లోకములో గీతగీసిన ప్రయోగములందలి ప్రలోభముచే శ్రీనాథుఁడొక్కపద్యమునువ్రాయుటతోఁ దృప్తినొందక "మృదురీతిం బ్రతివాసరంబు" (ఆ 2 ప 20) "కమలేందీవరషండమండిత (ఆ-2 ప-21) అను రెండు పద్యములను వ్రాసి పయిప్రయోగమునన్ను గైకొనినాఁడు. దీనినిబట్టి కొందఱవిచారమూలకముగ శ్రీనాథుని నైషధము సంస్కృత పదభూయిష్టమనియు మూలపదములకు డు, ము, వు, లు చేర్చుటతప్ప నాతఁ డొనర్చిన పరివర్తన మంతగా లేదనియుఁ జెప్పసాహసమునకు సిద్ధమగుచున్నారు. ఇది కేవలము భ్రమ. ఈశ్లోకము నిట్టు లాంధ్రీకరించుటకుఁ బై పదములందలి మక్కువయే కారణముగాని వేఱుకాదు. "గమికర్మీకృత" ప్రయోగమునందలి యాసక్తిని దరువాతరచించిన భీమఖండములో గూడ నాతఁ డిట్లు ప్రకటించినాఁడు. "శితికంఠప్రియమందిరం బయిన యాక్షేత్రంబునం దెచ్చటన్ । మృతుఁడై యున్ననరుండు పొందు గమికర్మీభూతకైవల్యమున్॥ మఱియు సంస్కృత గ్రంథముల సరసముగ నాంధ్రీకరింప నెంచువారికిఁ గొంతవఱకు సంస్కృత పదబాహుళ్య మావశ్యకమే యగునని నా యభిప్రాయము. నిక్కముగా మాలోచింప శ్రీనాథుని భీమఖండ కాశీఖండాదులలో గాననగు సంస్కృతసమాసజటిలత్వము నైషధమున నంతగా నగుపడదు. మృదుమధురము లగు నాంధ్రగీర్వాణపదములతో లలితముగ రచించిన పద్యములు నైషధమునం దనేకము లున్నవి. కొన్నికొన్నిచోటుల మూలమును మార్చి కొత్తభావములం జేర్చి మూలమునకు పన్నెవెట్టిన పట్టులు గూడ నం దెక్కువగానున్నవి. మచ్చున కొండు రెండు దృష్టాంతములఁ జిత్తగించుఁడు.

శ్లో. మదేకపుత్రా జననీ జరాతురా । నవప్రసూతిర్వరటాతపస్వినీ ।
గతిస్తయోరేష జనస్తమర్దయ । న్నహో విధే త్వాం కరుణారుణద్మినో॥
(నైష. 1-135)

నలునిచేఁ బట్టువడినప్పుడు హంస విలపించు పట్టునందలిది యీశ్లోకము. దీనికి శ్రీనాథుఁడు మూలమును బెంచి యాంధ్రగీర్వాణపదంబులు సముంబుగ జతగూర్చి జాతీయతజాలువాఱ నిసర్గమనోహరముగ నొక సీసపద్యమును వ్రాసినాఁడు.

సీ. తల్లి మదేకపుత్రిక పెద్దకన్నులు గానవిప్పుడు; మూఁడు కాళ్ళముసలి;
యిల్లాలు గడుసాధ్వి యేమియు నెఱుఁగదు; పరమపాతివ్రత్య భవ్యచరిత,
వెనుకముందరలేదు నెనరైనచుట్టాలు, లేవడి యెంతేని జీవనంబు;
గానక కన్నసంతానంబు శిశువులు, జీవనస్థితికేన తావలంబు;

వడునట్లు గావించిన కూర్పుపేర్పు గొనబుఁదనమును గుబాళించుచున్నది. మతిగొన్ని తావుల మురిపెము గడుసుఁదనము దొలుకాడు నొండురెండు పదముల వలయుచోటుల నెలకొలిపి యందు మూలమున నెనలేని రామణీయకమును బద్యమున కాతఁడు గలి గించుచుండును.

గీ. వనిత నీచి తమున కేను వతునేని
కామతంత్రింబునకు సంచ రర్వుగాఁగఁ
జుంబనము సేయు నిమ్మోము బింబమిపుడు
గండుగోయిల చిగురాకుఁ గమిచినట్లు (శివ ఆ. 3 ప. 68)

ఇది సుకుమారుఁ డరణ్యమునఁ బ్రథమసమావేశమునఁ జండాలాంగనతో నెఱపిన ప్రసంగములోనిది. ఇందలి సంచరర్వు (బజానా) అను పదప్రయోగమునఁ గలుగు ననిర్వచనీయానందము వివరింప నవసరములేదు, నాలవపాదమున యతిస్థాన ములందుండియు "గండు" "కమిచి" యనుపదము లర్థసంపదకు బలుపు గూర్చు చున్నవి.

సీ. హారాహాలంబను నల్లానేరేడుపండు
మిసిమింతుఁడును గాని మ్రింగినాఁడు
పెనువ్రేలికొనగోర బిసరుహాసను మోము
కెందమ్మి విరివోలె గిల్లినాడు
పంచవన్నియతోడఁ బ్రసవనారాచుని
నెత్తిచిచ్చుఅకంట జుట్టినాఁడు
మెఱుఁగుఁ గోఱలుడుల్ల మృత్యుదేవతనోరు
ధట్టించి యుఅకాలఁ దన్నినాఁడు
గీ. త్రిపురకైతవ్యవరోధనారీవిలాస
దంత తాటంకముల కెగ్గు దలఁచినాఁడు
దక్షపురి సానికూఁతులఁ దవిలినాఁడు
విశ్వలోకకుటుంబి భీమేశ్వరుండు. (భీము ఆ 1 ప 110.)

సి. ఎవ్వాఁడు డాచేతి కొక్కివ్వాడి నఖమునఁ
జిదిమె భూపాదేవి చిగురుముక్క-

కనకమేఖలఁగుర్చి కటిఁదాల్చె నెవ్వాఁడు
చెలఁగుపైఁ బూపారుక మెలుఁగుఁబండ్లు
కోరకెవ్వఁడు పదాంగుష్ఠభాగంబున
నుదురాజుపొట్ట గుజ్జుఱుకనూఁదె
తఱిగె నెవ్వఁడు ఖడ్గధారాచలంబున
నగ్ని నాలుక లేసు సంటఁగట్టి
గీ. మోదె నెవ్వాఁడు ముప్పది మూఁడుకోట్ల
వేలుపులఁ బాఱఁబాఱ వెన్వెంటఁదగిలి
యట్టి శ్రీవీరభద్రుఁడీ యుర్విమీఁద
భద్రికాళియుఁ దానుండుఁ బద్మనయన. (కాశీ ఆ 3 ప 32)

ఈ పద్యములలో గీతగీసిన జానుతెనుంగుపదములు గూర్చినవిన్నాణపు సొంపు చెప్పనలవికాదు.

సీస, గీత పద్యరచనమునం దీతఁడు చూపిన సంస్కారము తరువాతి కవులకు మార్గదర్శకమయి యాపద్యముల కపూర్వశోభను గలిగించినది. సీసరచనమున నిట్టి సంస్కారమును దొలుదొలుతఁ బాల్కురికి సోమనాథుఁడు తన అనుభవసారచతుర్వేద సారములలోఁ బ్రారంభించి శ్రీనాథ నాచనసోమనాథాదుల కాదర్శకుఁడయిన విధమును "పాలకురికి సోమనాథకవి అనుభవసారము" (ఆంధ్రసాహిత్యపరిషత్తు రజతోత్సవసంచిక) అనువ్యాసమున నిరూపించియుంటిని. శ్రీనాథుఁడు సోమనాథుని మార్గమును దీర్చిదిద్ది యందు సిద్ధహస్తుఁడయినాఁడు. సాధ్యమయినంతవఱకు సీసరచనమునఁ బ్రతిపాదమునను బూర్వోత్తరార్థములందు వేసికి వానికే యెచ్చటి కచ్చటికే పదములు తెగి విడివడునట్లు రచించుటలో శ్రీనాథుని నిపుణత నిరుపమాన మయినది. ఇందుకుఁ బయినిఁ జూపిన సీసగీతపద్యములే నిదర్శనములు. శ్రీనాథుని సీసగీతములఁ జదువునపుడు పాఠకునికిఁ బ్రాణములు లేచివచ్చును. మత్తేభశార్దూలాదివృత్తరచనములోఁగూడ నిట్టి సంస్కారమునే యీతఁడు చాలవఱకు నెఱపుచుండెను. అందుచేఁ దూఁగుటయ్యేలలోఁ బరుండుచప్పటి సుఖపారవశ్యము చదువరుల కీతని పద్యములఁ జదువునప్పు డనుభూతమగుచుండును. మచ్చున కీక్రిందిపద్యములఁ జిత్తగించునది.

శా॥ ప్రాలేశకాలము తీవ్రభానుఁ డుదయింపన్ సప్తగోదావరీ
సోలేశపూరనమునన్ మునింగి యభవున్ సోమార్థచూడామణిన్

జ్యోతిర్లింగమయస్వరూపు గొలిచెఁ శుద్ధాంతరంగంబునఁ
బాతివ్రత్య మహాప్రభావనిధిలోపాముద్రి భీమేశ్వరుఁ॥

(కాశీ ఆ 3 ప 17)

గీ. భూపఁ దలంపఁగదయ్య యోన్నృపవరేణ్య!
యభయ మీవయ్య యో తుహినాంశువంశ!
కావఁగదవయ్య యర్థార్థి కల్పశాఖ!
నిగ్రహింపకుమయ్య యో నిషధరాజ! (అ-1 ప-109)

శ్లో. సువర్ణశైలాదవతీర్యతూర్ణం । స్వర్వాహినీవారి కణావకీర్ణైః
తంవీజయామః స్మరకేళికాలే । పత్రైర్నృపంచామరబద్ధసఖ్యైః॥ (నైష 3-22)

ఇది హంస దమయంతితో నలునిఁ గూర్చి ప్రశంసించు సందర్భములోనిది. ఇందు "స్మరకేళికాలే" అనునది నలుని సపత్నీకత్వమును సూచించి వైరస్యజనక మగునని యెంచి శ్రీనాథుఁడు శ్లోకము నెంతసరసముగఁ దెలిగించెనో చూడుఁడు.

గీ. కనకశైలంబు డిగ్గి యాకాశసింధు । సలిలములఁ దోఁగి మిగులంగఁ జల్లనైన
చారుహాటకమయగరుచ్చామరముల । వీతు నతనికి వైశాఖవేళలందు.

(అ-2 ప-51)

శ్లో. యశో యదస్యాజని సంయుగేషు । కండూతిభావం భజతా భుజేన
హేత్యోర్గుణాదేవ దిగావగాహీ । కూలంకషత్వ వ్యసనం తదీయమ్.

(నైష. 3-39)

ఇది హంస దమయంతియెదుటఁ జేయు నలుని పరాక్రమాదికవర్ణనములలోనిది. రణ వ్యాపారమునందుఁ గండూతిగల నలుని భుజములవలనఁ బొడమిన యాతనికీర్తి కారణ గుణంబునఁ బోలె దిక్కులను నదులయొక్క యొడ్డులతో నొరయుచున్న దని దీని యర్థము. శ్రీనాథు డిచ్చట మూలమునకు వన్నెపెట్టి కీర్తికిఁ బ్రివాహారోపణ మొనర్చి యా కీర్తిప్రవాహము దిగ్గజకుంభకూలములతో నొరయుచున్నట్లుగా మార్చి వర్ణించినాఁడు.

మ. రణకండూభరదుస్సహం బయిన యా రాజన్య దేవేంద్రి ద
క్షిణబాహాగ్రమునన్ జనించిన మహాకీర్తిప్రవాహంబుగా
రణసంక్రాంతగుణానుషంగమున నోపర్యస్థిత దిఙ్మత్త వా
రణగండస్థలకుంభకూలములతో రాయుం దివారాత్రముల్. (అ-శ ప-52)

వేయేల. విద్వదౌషధ మగు శ్రీహర్షనైషధమును శ్రీనాథుఁడు విద్వదమృతముగ నాంధ్రీకరించినాఁడని శ్రీవేదము వేంకటరాయశాస్త్రిగారు వ్రాసినది సత్యసమ్మతము. దీనితరువాతరచించిన హరవిలాస మించుమించుగ స్వతంత్రగ్రంథ మగుటచే నందు సంస్కృతపుఁబాలు తక్కువయైనది. నైషధాంధ్రీకరణమునుగూర్చి యాతని సమకాలీనులలోఁ గలిగిన యభిప్రాయముఁ గూడఁ గొంతవఱ కిందుకుఁ గారణ మయియుండును. లలితములగు తెలుఁగుపలుకుబడుల మార్పునకు శ్రీనాథుని కృతులలో హరవిలాసమే తగిన లక్ష్యము కాఁదగును. దీనితరువాత రచింపబడిన భీమఖండ కాశీఖండములు సంస్కృతపురా ణాంధ్రీకరణము లగుటచే వీనిలో మరల సంస్కృతపదబాహుళ్యమున కవకాశ మెక్కువయైనది. ఈ రెండుగ్రంథము లించుమించుగ నొక్కపాఠమునవే పడినవి. మూలముతోఁ బోల్చిచూచిన న్యూనాతిరిక్తములు నైషధమునకంటె నిం దెక్కువగఁ గానిపించును. అందునను భీమఖండమునఁగంటెఁ గాశీఖండరచనమున శ్రీనాథుఁడు సంగ్రహీకరణము నెక్కువగఁ బాటించినాఁడు. క్రీడాభిరామమునకు మూలమగు పేర్మాభిరామము లభింపనందున నిందు మూలానుసరణ మెంతవఱకున్నదో నరిగా నిర్ణయింపరాకున్నది. శివరాత్రిమాహాత్మ్యము ప్రకరణానుకూలముగ బాణుని కాదంబరినుండి గ్రహింపఁబడిన వర్ణనలతో విశేషముగ విస్తృతి నందినది. ఇందుఁ గథాభాగము చాలఁ దక్కువయే. మూలమగు నీశానసంహితలో రమారమి నూఱు శ్లోకములందున్న కథను గైకొని నాలు గాశ్వాసములకు మించిన గ్రంథము రచించుట కూడ నీవిషయమును విశద మొనరించును.

శ్రీనాథుఁడు తనకృతులయందు నెఱపిన సరసత్వము సర్వతోముఖమయినది. దాని నిరూపించుటకయి గ్రంథవిస్తరభయంబునఁ గొలది దృష్టాంతములమాత్ర ముదాహరించెదను. ఇంతకు ముందు చెప్పినట్లు ముఖ్యముగ నీతఁడు పద్యములఁగూర్చు విన్నాణమును బట్టియే యీతనిపద్యములయం దాసరసత యుద్గతమయి హృదయానందము గలిగించును. మచ్చునకీ క్రింది గీతపద్యము చూడుఁడు.

గీ. చలి ప్రవేశించు నాగుల చవితినాఁడు
మెఱయు వేసవి రథసప్తమీ దినమున
నచ్చసీతు ప్రవేశించుఁ బెచ్చుపెరిగి
మార్గశిర పుష్యమాసాల మధ్యవేళ. (శివ అ 3 ప 15)

ఇందెట్టి యలంకారముగాని యుర్థవిశేషముగాని లేదు. మామూలుగా మనమా డుకొను జల్లిమాటలే శ్రీనాథుని కలమునుండి పద్యబద్ధమయి వెలువడి నవ్యత, సరసత,

మెఱయు నొప్పుగులుకుచున్నవి. అచ్చసీతు, పెచ్చుపెరిగి యనుజాను తెనుగుపదములు "మాసముల" అనుటకు "మాసాల" అను విశేషరూపము, "మధ్యవేళ" అను లలిత మధుర సంస్కృతపదము అనువగు తావుల నెలకొని వింతసొంపులు వెలార్చుచున్నవి. అందుకుదోడు చెక్కితీర్చినటు పదములు పద్యపాదములు నెక్కడినక్కడికిఁ దెగి విడి

మ॥ శనివారోత్సవమాచరించె ముని శిష్యవ్రాత ముందాను గ
మ్మని పణ్యారముతోడ బూరెగమితో మండెంగ తండంబుతో
ననుగుంబాసెముతోడఁ బాండుకలమాహారంబుతోనేతితో
ఘనరంభాఫల ఖండశర్కరలతోఁ గారుణ్యపాథోధికిన్॥

(భీమ ఆ 2 ప 67)

ఉ॥ స్థాణుని లోచనాంచలము దావుగఁ దీవ్రితరార్చులన్ నిజ
పాణిముఁ గొన్ననాఁటిపగ యూత్మదలంచియె నీకటాక్ష దృ
క్కోణము పాఁపుఁగన్నరుఁడు గోల్కొని పంతమెలర్పగాఁగొనెన్
బాణ దశార్థపాతమునఁ బావకు భూరిమనోభిమానమున్॥

(నైష ఆ 4 ప 31)

చ॥ బలబలవేగ జేపఱడఁ బంకజదీర్ఘికఁ దీర్థమాడి నె
చ్చెలులును దాను నిందుముఖి శేషవిభూషణముఁ బూజసేయ ని
చ్చలు దెలికన్నులున్మొలక చన్నులు బొమ్మలమోఁద హ్రీలుకుం
తలములు సూచిపోరులు మనంబున నువ్విళులూరుచుండఁగాన్॥

(కాశీ ఆ 5 ప 144)

ధాటీకాఠిన్యముగల దీర్ఘసమాసబంధమును శ్రీనాథుఁడు సాధారణముగ నార భటియు గాంభీర్యము నవసరము గల పట్టులనే ప్రదర్శించు చుండును. అట్టిపట్టుల నాతఁడు ముఖ్యముగ మత్తేభశార్దూలముల రచించును. చూడుఁడు.

శా. సందర్శించిరి భీమనాథుఁ: డ్రిజగత్సమ్మోహనాకారు, న
ర్థేందూత్తంసుని దక్షిణాబ్ధిలహరీ హేలావిహారశ్రమా
స్పందాయాగతగంధవాహ పరిషత్సానాతిరేక స్ఫుర
త్తుంది స్వాంగన దందశూకఘటకాస్తోకేష్ట బాహార్గళున్.

(భీమ. అ-3 ప-185)

శా. అష్టాశీతి సహస్రసంయమి జనవ్యాకీర్ణతీరద్వయీ
జుష్టోదంచిత సప్తసింధు సలిలస్రోతోవగాహక్రియా
తుష్టస్వాంతుఁడనై భజింతుఁ గరుణాదుగ్ధాబ్ధి భీమేశ్వరున్
దృష్టాదృష్టఫలప్రధాన విభవాధిష్ఠానచేతస్కునిన్. (భీమ. అ-3 ప-200)

శా. ఆడెం దాండవమార్భటీపటహ లీలాటోపవిస్ఫూర్జిత
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుఁడు జూటాటవీ
కోడాఘాతకఠోర కోటకరుటీ కోటీలుఠచ్ఛింధు వీ
చీడోలాపటలీ పరిస్ఫుటతర స్ఫీతధ్వనిపోషమున్. (భీమ. అ-4 ప-148)

శా. ఆటోపారభటిన్మనీశ్వరుఁడు దన్నుందంద వర్ణింపఁ ద
చ్చాటుపోషికిఁ జేసె ధూర్జటి మహాశ్లాఘాశిరఃకంపమున్
జూటీకోటవిటంకకోటి విలుఠత్ఫోత్కితస్వానీవీచికా
కోటీఘాటి రటత్కరోటి కుహరక్రీడాపకాశంబుగన్.

(కాశీ. అ-4 ప-253)

ఇందులో ఘాటీసమారంభ మెంతయున్నను సమాసబంధ మెంత జటిలముగ నున్నను జాలవఱకు మృదుమధురములగు సంస్కృతపదములతోనే వాని నాతఁడు గూర్చుచుండును. కాని కొంతదనుక శబ్దాలంకారమును మన్నించి యందు కనువగు పదములనే గయికొనును. ఇంతకు నీపదము లన్నియు సహజగంభీర మగు పరివాహముతో వాని యంతట నవి దొరలివచ్చినట్లు కాన్పించునేగాని వానికై యాతఁ డించుకయుఁ దడువులాడిన జాడలు గానరావు. సమాసబంధము లేనిచోటులఁ గూడ మొత్తముమీఁద నీతఁడు సంస్కృతపదములనే యెక్కువగ వాడి వానియం దభిరుచి చూపుచుండును గాని పదములు, ముక్తియములు మేళవించి గూర్చిన తావళములవలె లలితములగు గీర్వాణపదములను దెలుఁగుపదములను గుదిగూర్చి రచించిన పద్యములు, పద్యపాదములు గూడ నీతని రచనములలో లెక్కకు మిక్కిలిగనే కానపచ్చును. ఈ క్రింది దృష్టాంతములఁ జూడుడుఁడు.

సీ. పాటలంబగు జటాజూటంబు నడునట్టు
వూసచుక్కలరాజు పొడవుచూపు
వెడఁదయైన లలాటవీథీవిటంకంబు
కట్టుటకొక్రివ్వేడి కన్నుఁగూర్చు

గంబుసన్నిభమైన కంఠపరిదేశంబు
గరళకూటముచాయఁ గ్రిచి యుమియుఁ
గడు మనోజ్ఞములైన కర్ణపార్శ్వంబులఁ
బెనుపాఁపపోఁగులు బిత్తరించు
గీ. వివిధకైవల్యకల్యాణవేదియైన
భీమమండలికాపుణ్యభూమియందు
గీటపక్షి సరీసృప కృమిచరాది
జంతుకోటికిఁ బ్రాణావసానవేళ. (భీమ. అ-3 ప-19)

సీ. చీకిలించుకయుండుఁ జిగురుఱెప్పలలోనఁ
గుసుమసాయకువైరి నొసలికన్ను
పద్మనాభుని కౌస్తుభముకాంతి పొలివోవుఁ
బద్మచన్నులమీఁది పసుపుదాఁకి
తళుతళుక్కనిఁగిఁ దాటించి చనుఁగాని
నిలువనేరదుహృదినీపరికాశ
మస్తినాస్తిపరికాశానుసారంబున
మినుమినుక్కమనుచుండు ననలుదీప్తి
గీ॥ పగలు వగలయ్యె శశివిభాపరిసరమునకుఁ
దానపోదిక్కు దీప్తిసంతానమునకు
ననఁగఁ బొగడొందు కనకవర్ణాభుఁడైన
భానుఁ డిప్పారవరసమీపమునఁనడుచు॥

(కాశీ ఆ 3 ప 195)

ఉ॥ కందక గాజువాఱక వికాసము దప్పక మందహాస ని
ష్యందము చెక్కుటద్దముల జాఱఁగ నెమ్మది నిద్రిఁపోవున
ట్లందమునొందె ధాత్రిసిరి యూలకమారుని వక్త్రచంద్రిఁ డా
నందమునొందె నప్పుడెల నాఁ గమనంబును భర్తచిత్తముఁ॥

హర ఆ 2 ప 119)

చ॥ జిలుఁగగు వల్కలాంచలము చెన్నయి చన్నులమీఁద జాఱఁగా
నలుకఁ దుషార శైలసుత యవ్వలిమోమయి నాలుగే స్పదం

బుసునని భూకుటీపటిల ముగ్గలలాటము ఖేదుబింబమై
మలఁగి కనుంగొనెఁ భుజగ మండనుసళ్ళపట ద్విజోత్తము॥

(హర ఆ 4 ప 34)

ఇఁక గేవలము ముద్దుమురిపెములు గురియు జాను దెనుఁగుపలుకులనే చాలఁగ జాలువార్చి రసము గురియించిన తావులుగూడ నీతని కృతులయందనేకములు గాన నగును.

గీ॥ కుడిచికూర్చుండి మీరేల కొఱతయైన | కుమ్మలాడెదరోయన్న దమ్మలార
గొఱ్ఱెకొఱ్ఱివ్వియు సెలగట్టఁ గొఱికినట్లు | కటకటా మీవివేకంబు గీడుపడఁగ.

(భీమ ఆ 4 ప 54)

సీ॥ శ్రీపాదములఁ బైడి చిరుగజ్జియలతోడ
రవణిల్లు గండపెండారమమర
వెలిదామరలఁబోలు వెడఁదకాల్గన్నులు
మద్దికాయలతోడ నుద్దివడయ
మొలకకూఁటిఁగాలు ముత్యాల రవికేక
భసితంపుఁ బొట్టుతో బాదరింపఁ
బాలబుగ్గలకాంతి పల్లవంబులతోడఁ
జిన్నిలేనగవులు చెలిమిసేయ

గీ॥ లజ్జయెఱుఁగని కటిమండ లంబుమీఁద
వలుఁద వజ్రాల కమరు గర్వంబుసూప
దివ్యబాలకుఁ డొక్కఁడు తేజరిల్లెఁ
గాశివిరేశ శంభులింగంబు నడుమ॥

(కాశీ ఆ 3 ప 240)

సీ॥ కమ్మఁగాఁ గాచిన కట్టుసంజుళ్ళను
నీరువెళ్ళఁగ నొత్తి నేతవేఁచి
చక్కఁగాఁ దఱిగిన సన్నమాంసఁబులు
పరిపాటిమై జుట్టుఁ బదనువండి
మూల్గుపెమ్ములతోడ ముదగగాకుండఁగ
జాఁదుబాగునన్నల చారుగాచి

వలయు సంభారాలు వడియాలు బలియించి
దళమైనకొత్తివ్వుతోఁ దాలఁబోసి
గీ॥ పడ్డిసోపేతములుగాఁగఁ జమరభంగి । నమృతపాకంబులుగఁ జేసి రాటుణాంబ
సెట్టిసిరియాలువంశాబ్ధి శీతకరుని । సతులు తిరువెంగనాంచియుఁ జందనికయు॥
(హర ఆ 2 ప 121)

సీ॥ తలమీఁది చదలేటి దరిమాలఁ దినఁజేరు
కొంగలు చెలఁగి కొంగొంగురనఁగ
మెడదన్ను పునుకుల నిడుపేరులొండొంటిఁ
బొరిపొరిదాఁకి బొ ణొబ్బణుగురనఁగఁ
గట్టినపులితోలు కడకొఁగు సోఁకి యూఁ
బోతుతత్తడి చిఱ్ఱు బుఱ్ఱుమనఁగ
గడియంపుఁబాములు కపాలలోనున్న
బూదిమ్మిఁ జిలికిన బుస్సురనఁగ
గీ॥ తమ్మిపూఁజాని పునుకఁచమ్మిసాచి । దిట్టతినమున బిచ్చము దేహియనుచు
వాడవాడల భిక్షించు కూడుగాని । యిట్టిదివ్యాన్నములుమెచ్చునేశివుండు.
(హర ఆ 5 ప 16)

ప్రతిపాదించినవిషయము చిత్తమున బొగుగా హత్తుటకుఁ బాఠకులకు రసావేశము కలుగుటకుఁ బాల్కురికి సోమనాథుఁడు తన బసవపురాణ పండితారాధ్య చరిత్రములలో బలుతావుల సమానార్థకములగు బహువిధపదములను శర పరంపరలుగఁ బ్రయోగించియుండుట యాగ్రంథములఁ జదివినవారికెల్లఁ దెల్లమగును. నాచన సోముఁడు, శ్రీనాథుఁడు నీవిషయమునఁగూడఁ బాల్కురికి సోమసపథమును గొంతవఱకనుగమించి తమ కృతులలో రసవిస్ఫురణము గావించియున్నాఁడు. శ్రీనాథుని గ్రంథములందలి యిట్టిపట్టులఁ గొన్ని కనుంగొనుఁడు.

సీ॥ అనువుదప్పిరి నొచ్చి రలసిరాపదనొంది
రదవదల్లైరి చీకాకుపడిరి
యుంగలారిచి కేడ్చి రారటంబొందిరి
బ్రియసిరి పాఱిరి పల్లటిల్లిరి
బెగ్గడిల్లిరి పికాపికలైరి సొలసిరి
కులకులఁగూసిరి కుతిలపడిరి

గగ్గులకాడైరి కలఁగి రోటాడిరి
వెలవెల్ల నైరి నివ్వెఱఁగుపడిరి
గీ॥ అవుకుసవ్వుకైరి ఱురిఱురియైరి డస్సి
రొల్లఁబోయిరి వేగిరి తల్లడిలిరి
సిగ్గువడి రొచ్చువడిరి యిస్సియిస్సియైరి
తారకునిచేత మునులు బృందారకులును॥

(హర ఆ 3 ప 10)

"ముక్కంటీ! నీకు మ్రొక్కెదను శివా! నీకు నవాంజలి; భవా! నీకభివాదసంబు; పాండురంగా! నీకుదండంబు; రాజశేఖరా! నీకుజేజే! హరా! నీకుజోహారు; గిరీశా! నీకు వరివస్య; యష్టమూర్తీ! నీకుఁ బ్రతిష్ఠ; యీశానా! నీకు దాస్యంబు; త్రిపుర హరా! నీకుపాసన; మృడా! నీకు శరణు; మృత్యుంజయా! నీకుఁ బ్రపత్తి; పృథుధాధిపా! నీకు నారాధనంబు; పినాకీ! నీకు నమస్కారంబు; కైలాసనిలయా! నీకుఁ గోపులు; పశ్యల్లలాటా! నీకు నేటికోళ్ళు; గౌరీమనోహరా! నీకు నమస్కారంబు."

(భీమ. అ-3 ప-211)

"కినాశకింకరుల ముసలభిండిపాలతోమరముండలాగ్నిత్రిశూలపట్టసంబులఁ బ్రహరించిన, విచ్ఛిన్న బాహూరుచరణవటిక .....లలాటకృకాటులై పచ్చియు నొచ్చియుఁ జచ్చియుఁ దెరలియుఁ బొఁలియుఁ దోఁగియు డాఁగియుఁ గుస్సిన్నయు, డస్సియుఁ గందియుఁ గుందియు, మొగ్గియుఁ దగ్గియు, నలసియు సొలసియు వికావికలై దిక్కొమొగంబులయి యూరసొరులై గురియై బందబందై భండనంబు విడిచి.....వెలవెలంబోయి కృతాంతుని సన్నిధికిం బోయిరి—" (శివ. అ-4 ప-83)

పదములకూర్చు విన్నాణంపుసొంపుచేతనే రసము వెల్లివిరియఁ జేయు జాణతనము సాజముగ నలవడియుండుటచే శ్రీనాథుఁడు శ్లేషయమకాదిశబ్దాలంకారములకుఁ గాని యుత్ప్రేక్షాద్యర్థాలంకారములకుఁగాని యంతగా దొరకొనఁడు. శృంగారనైషధ మర్థాలంకారభూయిష్ఠమగు శ్రీహర్షనైషధమున కాంధ్రీకరణ మవుటచే నందులో నట్టి యలంకారములు విశేషముగఁ గాననగును గాని తక్కిన కృతులలో నాతఁ డట్టి యర్థాలంకారములకయి తడవులాడక కొన్నియెడల శబ్దాలంకారముల మాత్రమే మన్నించి వానిని బ్రదర్శించును. కొన్నిపట్టుల నెడనెడ నర్థాలంకారములఁ బ్రయోగించినచో నందు ముఖ్యముగా నుపమయు నుత్ప్రేక్షయుఁ గయికొనును. సూర్యచంద్రోదయాస్తమయాది

ప్రకృతివర్ణన సందర్భములలో నీతడు కొంతవఱ కర్థాలంకారముల నాశ్రయించును. భీమఖండ ద్వితీయాశ్వాసమునను, గాశీఖండ పృథమాశ్వాసమునను నిట్టిపట్టుల నాతడు రచించిన పద్యము లిందుకు నిదర్శనములు. కాశీఖండమందలి సూర్యోదయవర్ణనలోని పద్యములు చాలవఱకు మయూరుని సూర్యశతకశ్లోకముల కానీకరణములుగ గాన నగును. కాని భీమఖండ ద్వితీయాశ్వాసమందలి పద్యములు కేవలము స్వకపోలకల్పిత ము లనియే చెప్పవచ్చును. సంస్కృతభీమఖండమున నీవర్ణనలు గానరావు. శ్రీనాథుఁ డాదరించు నర్థాలంకారస్వరూపము నెఱుంగుట కీక్రిందిపద్యములు చిత్తగించునది.

క. చరమాచలశిఖరంబునఁ
దిరమై యొక్కింతతడవు దినకరుఁ డొప్పెన్
వరుణుని శుద్ధాంతంబున
నరవిందాతులకు మించు టద్దం బగుచుక్క. (భీమ. అ-2 ప-27)

గీ. సంజ కెఱుపును దిమిరపుంజంపు నలుపు
గమిచి బ్రహ్మాండభాండంబు గరము మెఱసెఁ
బరమపరిపాక దశవృంతబంధ మెడలి
పతనమగు తాటిపండుతోఁ బ్రతిఘటించి. (భీమ. అ-- ప-30)

ఉ. కాయజవిక్రియం బడయఁ గానికులంబున సంభవించి యా
న్యాయము సేయునే యిటు దురాత్ముఁడు వీఁడు త్రిపాభిమానముల్
మాయఁగఁ దట్టియుంచు నతిమాత్రిము లజ్జితుఁడైన కైవడిన్
దోయజషండబాంధవుఁ డధోముఖుఁ డయ్యె నభోంగణంబునన్.
శివ. అ-3 ప-91)

సీ. గిరినికుంజములఁ గుంజరపుంజ మనుశంక
గంభీరవ బులుత్కఁర నెగయఁ
బల్వలంబులఁ గిరి పర్యంతరంబు లనుశంక
నెలుకురాజులు విండు లెక్కవెట్టఁ
గడలి మధ్యంబునఁ గాకోల మనుశంక
జలదేవతలు భీతి సంభ్రమింప
నదములఁ గువలకాననవాటి యనుశంక
నిం డిందిరశ్రేణు లెదురుకొనఁగ

గీ॥ రజతగిరియందుఁ దాండవా రంభరభస
భంగిపతిత పరశ్వధ పాణివికట
కంధరారుద్ధ గజకృత్తి కంథశంక
పృమథులకుఁ దోఁప నంధకారంబుపృబలె॥ (భీమ ఆ 2 ప 35)

శబ్దాలంకారములలో యమకానుప్రాసముల దెసను గొంతవఱకు ముక్తపదగ్రస్తము నెడను నీతఁడు మక్కువగొనును. అనుప్రాసములలో నంత్యానుప్రాసమును బోత నామాత్యునివలె నతిమాత్రముగఁ గాక పరిమితముగనే యీతఁడు పాటించును.

శా॥ ఆలోకించె మహామునీంద్రుఁడు గుమారారామమున్, వింధ్యకు
తీక్ష్ణలోపాంత ధరాలలామము, బహుకీడావనశ్యామమున్
పృాలేయాచాల కన్యకాధవజటా భారాసనార్ధేందు రే
ఖా లానాయిత హేమకూటకలధౌ తాట్టాలకగ్రామమున్॥
(భీమ ఆ 2 ప 61)

ఉ॥ వేదవిభాగముం బరిఢవించినపుణ్యుఁడు వేడ్కఁబూన్చె బి
ల్వీదళపూజనంబు గడులెస్సఁగఁ గూరిమి శిష్యపంక్తితో
నాదిమభిల్ల నిత్యకరుణామృతపూరముజల్ల బుండరీ
కోదరభల్ల కృత్తకరి యూథపుమల్లునిఁ గొండయల్లునిన్॥
(భీమ) ఆ 2 ప 73)

శా॥ కాంచెన్ గాంచన గర్భసంభవుఁడు దగ్గిగ్రావకోటిస్థల
చ్చంచన్నిర్ఝర వేణికాసలిల సంజాతాబ్జ సౌగంధ్యమున్
బంచాస్యస్ఫుట కంఠనాదహత శుంభత్కుంభి గర్వాంధ్యమున్
న్యంచద్ఘాటక భూమిభృచ్ఛిఖర గర్వావంధ్యమున్ వింధ్యమున్॥
(కాశీ ఆ 1 ప 87)

ఇట్లు పద్యముపొడవునను నంత్యానుప్రాసము పాటించినపద్యము లీతని కృతులందు లెక్కకుమిక్కిలి తక్కువగానేయుండును. ఇంతకన్న నీ యంత్యానుప్రాసమును బ్రిదర్శించిన పాదైకదేశములు గద్యభాగములు నెక్కువగఁ గాసనగును.

గీ॥ శౌర్యమునను గ్రిభుజవీచి సవ్యసాచి (హర ఆ 7 ప 144)
ఉ॥ .....వచ్చితిఁగాశికిఁ బుణ్యరాశికిన్॥ (భీమ ఆ 2 ప 95)

సీ॥.....చటుల నక్రికుళీర పాతీన తోయగర్భాభోగ తుల్యభాగ॥
(భీమ ఆ 3 ప 20)

గీ॥ గాఢ సమ్మోదభవనేత్రి కంకణునకు మంకణున కాత్మధృతభోగి కంకణునకు॥
(భీమ ఆ 5 ప 3)

గీ॥ కొతమీవారిం దరవారిం గడిగినాఁడ॥ (కాశీ ఆ 3 ప 30)

గీ॥ "వత్సలతమీఱి నవలోక వశసుమేఁకి"॥ (కాశీ ఆ 5 ప 333)

వ॥ అక్కిరీటి చిక్కనిమనఁబు పక్కగానక కానక కాసినవెన్నెలయుంబోలెఁ.
(హర ఆ 7 ప 134)

వ॥ సాష్టాంగంబెరఁగిన ఫల్గును ఫల్గున వాత్సల్య హేలాసముత్సేకంబున గూఢ గూహన సంభావితుం జేసి (హర ఆ 7 ప 143)

వ॥ అని చూడంజూడ నయ్యిందు చూడుండానంద క్రీడావాటికాకోడ క్రీడావి హార హేలాచికోడ్డం బద్దంబులోని నీడయుంబోలెఁ బొడసూపి యవిముక్తక్షేత్రాధీ డంబగు వీరేశ్వరలింగంబునందుఁ గుడుంగఁబునందునుంబోలె డాగియుండె.
(కాశీ ఆ 3 ప 245)

ఇఁక దక్కిన వృత్త్యనుప్రాసాదులను యమకమును నెలకొలుపుచు సీతఁడు ప్రకటించిన భంగులు పలుతెఱంగులు. మచ్చుకుఁ గొన్ని పరికింపుఁడు.

సీ॥ కుంభినీధరసుతా కుచకుంభపరిరంభ సంభావనాకేలి శాలిచేత
గగనకల్లోలినీ కల్లోలమాలికా స్ఖాలిత బాలేందు వాళిచేత॥
(భీమ ఆ 2 ప 21)

సీ॥ చంద్రబింబానన చంద్రరేఖామౌళి నీలకుంతలభార నీలగళుఁడు
ధవళాయతేక్షణ ధవళాఖిలాంగుండు మదనసంజీవిని మదనహరుఁడు
(భీమ ఆ 2 ప 147)

సీ॥ భవుభవానీభర్త భావసంభవవైరి భవరోగభంజను ఫాలనయను
భోగపర్వదుసభోగి భోగిరాజవిభూషు భూనభోభివ్యాప్తు భువనవంద్యు
భగవంతుభర్గుని భసితాంగరాగుని భానుకోటిపర్భా భాసమానుఁ
భాగీరథీమౌళి భగదృగ్విపాటను భూరథాంగునిభదర్భ భూతిధరుని॥
(భీమ ఆ 3 ప 83)

క॥ నీహారభూదరేశ్వరు నీహారమణీయమూర్తి నిందుకరహిమా
నీహారహారకుముద సుధాహార సమానకాంతి నభివర్ణింతున్॥
(భీమ ఆ 3 ప 161)

వ॥ వెండియుఁ బాకవశవిశీర్ణ దిశాశాల్మలీగుల్మ తూలరాశి దేశీయంబులు వియ
దురగ నిర్మోకశకల భ్రమంబులు నభ్రముపతి శరీరశుభ్రంబులు నగు సితాభ్రంబుల
భ్రంబునం బరీభ్రమించి ఖండఖండఁబులై యాఖండల కోదండంబుల గగనమండలంబు
నలంకరించె. (కాశీ ఆ 3 వ 23)

వ॥ అనంతరంబయమ్మ్ల నీశ్వరుండు తపఃప్రభావంబున భవుని ఫాలలోచనుభర్గు
భాగీరథీతీరభవను భక్తనిధి భావనా సులభస్వభావు భజింతుగాకయని భవభయోదన్య
దుత్తారయాన పాత్రంబైన కాశీక్షేత్రంబునకుంజని (కాశీ ఆ 3 వ 223)

ముక్తపదగ్రస్తము ముఖ్యముగ నాశ్వాసాంతపద్యములలోనే క్వాచిత్కముగ
నీతఁడు ప్రదర్శించినాడు.

ఉ॥ భానుసమాన మానగుణ బంధుర బంధురమానిదాన, దా
నానుకృతాంబువాహధన దాఁబురవాహన కామధేను సం
తానకర్ణ కర్ణసుఖదాయి వచోరచనాధురీణ, రీ
ణానతరాజ, రాజమకుటాంఘ్రి సరోరుహ భావితాత్మకా॥ (నైష ఆ 3 ప 206)

మ॥ అవనీభారధురీణ, రీణరిపుసైన్యాధీశ, ధీశక్తివై
భవలీలాజితకావ్య కావ్యరచనా పారీణతావాస, వా
సవభోగ ప్రతిమాన, మానవినయా చారార్థ సంభార, భా
రవినంకాశ మహాకవీంద్ర పరిషత్ప్రస్తూయమానోదయా॥ (భీమ ఆ 4 ప 211)

వచనరచనయందుఁగూడ శ్రీనాథుఁడు గనఁబఱిచిన మెఱుంగులు బహుముఖం
బులు. గద్యరచనమునందును గొన్నియెడల నీతఁడు గాఢ దీర్ఘసమాసబంధముతో
ధాటీకాఠిన్యములఁ బ్రకటింపుదును. మఱికొన్ని తావుల లలితములగు తెలుఁగుపదము
లను సంస్కృతశబ్దములను మేళవించి సమానపాటవము లేకుండ మృదుమధురరచనపచ
రించును. కొండొక పట్టుల నలఁతి యలఁతి తునియలనే నెలకొలిపి ముద్దుమురిపెములు
గురియించును. ఋతువర్ణనలయందుఁ దత్తత్సమయమున్పన్నములగు సస్యసంతతుల
సౌందర్యమును బ్రదర్శించుచుఁ బ్రిన్నని సన్ననన్నశబ్దములతో విన్నాణమును మెఱ
యించును.

"ఓం జయజయ దేవదేవ ! గంధర్వ సిద్ధ విద్యాధర చారణ కిన్నర కింపురుష లహాంపూర్వికా సంఫుల్లపుటంబు లగు చేతస్సంపుటంబులం బుటపుట నగు భక్తివిశేషం బుల శేషాహికటకభూషావిశేషాభిరామంబులగు మీ కోమల శ్రీపాద కిసలయంబుల ఘుస్మణమణి కోటీరకోటీవిటంక సందానిత మందార మాలికా మకరంద బిందుధారా ధోరణీపరివాహంబుల నహారహంబును నభిషేకింతురు;..... (భీమ. అ-3 వ-211)

"అక్కటకటా ! దైవంబ నీకంటికి బేలగింజయుం బెద్దయయ్యెనే? జనసీ! ముదిసి ముప్పుం గాలంబున సుతశోకసాగరం బెబ్బంగి నీదం గలదానవు? పార్శ్వేశ్వరీ! యేచం దంబున మద్విరహవేదనాదవానలంబునఁ దరిగొనియెదవు. సఖులార! యేపరికారంబు నం బుటపాకపరితీకాశంబైన కరుణరసంబునం బురపురం బొక్కెదరు. బిడ్డలార! యేలా గున నతిమూర్ఛాపాసాకులంబులై కులాయకూలంబులం గులకులం గూసెదరు...

(నైష. అ-1 ప-110)

"కావునం దీరంబులేని విరహభారపారావారంబున మునుంగం బాఱుచున్న నాకుం దెప్పగా విరించి నిన్నుం గల్పించినాఁడు. మిముబోంట్లగు పెద్దల గుణంబులు పరార్థపరిణంబులుగదా. పొమ్ము, గార్యమ్ము సాధింపుము. పునస్సమాగమంబయ్యెడు నీవు వచ్చునంతకు నిచ్చోటన యుండుదుం జుమీ. భూతముగదా నీగమనవేగం బని పల్కి- యన్నిడజంబు వీడుకొల్పి కీడావనంబులో నొక్కనికుజకోడంబునీడ నన్నఁ రేం దుర్గంకు చందర్శికాంతశిలాతలంబున విశ్రమించి, రాయంచపలుకులు మనంబునం దల పోయుచుండె. (నైష. అ 2 ప 35)

"దివ్యస్వయంభూజ్యోతిర్లింగమూర్తి భీమేశ్వరుండు నిర్వికల్పంబును నిరస్తసమస్తో పాధికంబును నైన నిష్కళంకస్వరూపంబు విడిచి, యారకూటపాటలంబై కుసుంభ చ్ఛాయ నగు జటాఘటలంబును బాండురపుండరీకముకుళడుండుభంబు లను శంక నంక రింపఁజేయుంజాలు బర్హిపాలమాల్యంబును, జిఱునవ్వు జిగి మెఱుంగిడిన చెక్కుటద్దం బుల నీడచూచు నిద్దంపు నాగకుండలంబులును, గొత్తయజినసంజకెంజాయ రంజిలు కాటుమొగులు కైవడిఁ జిలుపచిలుపని నెత్తురుల జొత్తిల్లిన పచ్చియేనికతోలు పచ్చడం బును, గంతోత్కంఠ భువన భవన రక్షణ దాక్షిణ్య లక్షణ కస్తూరికాలేపనన్నైపథ్యంబు నుంబోని కాలకూటవిషమషీకంఠంబును, సాయాహ్నసమయసంఫుల్లమల్లికాకుసుమ సములాస్యంబు నుల్లసంబొడు తెల్లని మేనును.....ధరియించి...

(భీమ అ 4 వ 123)

"ఇవ్విధంబున సురాసురవ్యూహంబు లుత్సాహంబులు మదంబులు ముదంబులు శౌర్యంబులు ధైర్యంబులు కార్యంబులు వీర్యంబులు హుంకారంబులు హుంకారంబు లుల్లాసంబులు ప్రహాసంబులు బలంబులు చలంబులు జవంబులు రవంబులు నదల్పులు విదల్పులు తీఱులు తాఁకులు వీఁకలు కూఁకలు మూఁకలు వీఁకలు తెగింపులు నగింపులు నింపులు సొంపులు పెంపులు గుంపులు పరువులు మురువులు గెలియు మెలియు మాహా వష్టంభ సంరంభ విజృంభణంబునఁ దరతరంబు తరువం దరువఁ దరిత్రాడు పాపఱేని యొడలు మలకలు పురులువిడి తరులువడి..... (భీమ అ 4 వ 60)

"దక్షారామ కటకాప్సరస్తాటంకినీ వదనారవిందలావణ్య బిందునిష్యందంబు చందురుఁడు కందర్పదిగ్విజయకీర్తి స్ఫూర్తియుంబోని యచ్చవెన్నెల విచ్చలవిడిం గాయం దోడంగె. కుముదంబులు ముదంబందె, లాంగలి చెంగలించె, తెల్లుల్లసిల్లె, కాసర గాచె, దోస దోరగిలంబారె, వయ్యేర విసరె, వారివం డఱియె, కరిమదంబు గురిసె, నంఘిపోతు పోతరించి ఖణిల్లున ఱంకెవైచె, అసలడుగుపడియె, నెఱి నిసుకదిబ్బ చూపె, నిదగ్ధ చవియయ్యె, ఏడాకులపొన్న కగ్గిన పెరిగె, వరిగ వెరిగె, గసగస యెసకమెసఁగె, పెసరుసురుకొనియె, దవసక పొదలె, తెక్కపాగ్గిసంగు ముక్కపడియె, మదకలకలహంస సారసకలాలాపకోలాహలవ్యాజృంభితకమ భంబులయిన విహారవేశం తంబులు కాంతాకుచద్వయద్వయసవారిపూరితంబు లయ్యె. నయ్యవసరంబున (కాశి అ 3 వ 23)

జాతీయములగు పలుకుబడులను దెలుఁగు నుడికారపు సొంపుమెఱయు సామెత లను సమయోచితముగఁ బ్రయోగించుటలోఁ గూడ నీతఁడు జాణతనమును బ్రకటిం చును. మచ్చునకుఁ గొన్ని పరికింపుఁడు

గీ. పైత్యదోషోదయంబునఁ బరుసనైన
జిహ్వకకుఁ బంచదారయుఁ జేదుగాదె (నైష అ 2 వ 82)

గీ॥ ఆలుమగఁడును నొకకుత్తుకైనఁగాక యిట్టిధర్మంబు మిన్నక యేలకలుగు॥
(హర ఆ 2 ప 76)

గీ॥ దానవుఁడుగాక వాఁడేటి తండ్రిచెపుమ చెక్కఁగీటిన వసవల్చు చిఱుతవాని॥
(హర ఆ 2 ప 60)

ఉ॥ కట్టియూచూడఁగ దోసకాయలె విశుద్ధ యశోధన! యన్యచిత్తముల్॥
(హర ఆ 2 ప 63)

గీ॥ ఆవగింజంత బూదిమై నలఁదికొనిన వెలఁది గుమ్మడికాయంత వెట్టిపుట్టు॥
(హర ఆ 2 ప 99)

క॥ "మానవతీ! మగవాఁడో మానో," యనుమాట నేటి మాటయెచెపుమా॥
(హర ఆ 2 ప 100)

చ॥ పడితిమి కుక్క–లుంబడని పాటులు.....లోఁ
బడితిమి పాలలోఁ బడిన బల్లుల కైవడి..... (హర ఆ 3 ప 15)

క॥ పఁకింపఁ జంకదుడ్డును శరణార్థియునైన నట్టిచందము దోచెఁ॥
(హర ఆ 7 ప 17)

గీ॥ పువ్వుముడిచిన పురవీథి భూమియందుఁ గట్టెమోవంగపలసిన కారణమున॥
(భీమ ఆ 2 ప 10)

ఉ॥ ముక్కు–మొగంబు చూడ కొకమోసపుమూటకు విశ్వనాయకుం
డెక్కడి కైనఁ బొమ్మనుచు నెట్టనిచూపులఁ జూచెనల్క–తో॥ (భీమ ఆ 3 ప 8)

మ॥ సరిసామంతుఁడు శ్రీకుమార వనికా చాళుక్య భీమేశ్వరే
శ్వరి దేవుం డుపకంఠ బాంధవుఁడు శ్రీ సంవేద్య రాజ్యేశ్వరుం
డిరువుంబొర్వును బల్వలేశుఁడు మృకండేశుండు గానేలె....."
(భీమ ఆ 5 ప 89)

గీ॥ అడుసులోపలఁ దాటీపం డదిమిసట్టు లదుముమనెకాని॥ (కాశీ ఆ 1 ప 114)

గీ॥ ఉడుము నడికిననడుకునే జడియపెట్టు (కాశీ ఆ 2 ప 144)

గీ॥ మోసపోక ముసానమ్మా ముద్దరాలు దారెసడిసప్పులేక పాతాళమునకు
(కాశీ ఆ 5 ప 289)

గీ॥ చులకఁగాల్వట్టి యీడ్చినఁ జూరువట్టి వేలుదురుగాక తనవారి విడుతురెట్లు॥
(కాశీ ఆ5 ప 293)

మ॥ సనెకల్దాఁచినఁ బెండ్లిమానునొకో! దుశ్చారిత్రముల్ గంటిరే॥
(కాశీ ఆ 5 ప 311)

గీ॥ ఈశ! పల్లేరుచుడిచి పాడెకిక్కినారు (కాశీ ఆ 6 ప 155)

గీ॥ వంటయిలుసొచ్చెఁ గుండేలు వనజనయన॥ (కాశీ ఆ 6 ప 221)

గీ॥ మొససి హితమాచరించిన ముండముక్క–
కోఁతపడెననుమాటయే గోచరించె॥ (కాశీ ఆ 6 ప 225)

గీ॥ అవ్విశిష్టుఁడు విష్టపాభ్యంతరమున
వీసమంతటిమాత్రంబు వెలితిసృష్ట॥ (కాశీ ఆ 6 ప 277)

గీ॥ కిన్న రాధీశు నగరికిఁ గీసవెలితి॥ (శివ ఆ 2 ప 3)

గీ॥ తాతకట్టిన చెఱువుచుఁ దగునెమునుఁగ
నిల్లు విడువంగలేక చావేలమనకు?॥ (కాశీ ఆ 6 ప 294)

గీ॥ అదివిహంగమమేను విహంగమంబ
పెసరగింజకుఁ దక్కువే పెసరగింజ॥ (కాశీ ఆ 6 ప 296)

గీ॥ అల్లువారికి నెల్లనీ యవగుణంబు
వెన్నతోఁ బెట్టినదియింత విసుపనేఁ॥ (కాశీ ఆ 7 ప 50)

గీ॥ ఏమి గుడువంగవచ్చినా రిండ్లువిడిచి
హారుని వెలి వెట్టిసట్టి యీయూగమునకుఁ
బంచవదనుని కనుజేవురించెనేని
తల్ తృణమునంద తమయాండ్రి తాళ్ళుదెగవె॥ (కాశీ ఆ 7 ప 60)

గీ॥ కాలకంఠునికంఠె ముక్కంటికంఠెఁ
దీర్థములు దైవములులేవు త్రిభువనముల
సత్యమింకను సత్యంబు సంయమీంద్ర! (కాశీ ఆ 7 ప 122)

గీ॥ ఒట్టువెట్టినభంగినే యుగ్మలియును
బిలిచి యొకపట్టెడన్నంబు వెట్టదయ్యె॥ (కాశీ ఆ 7 ప 135)

గీ॥ చేలపంటలఁ గొయ్యలే చెప్పఁగాదె॥ (కాశీ ఆ 7 ప 143)

ఉన్నయూరు కన్నతల్లియు నొక్కరూపన్న రీతి॥ (కాశీ ఆ 7 ప 163)

శ్రీనాథునిపాండిత్యము.

శ్రీనాథుని శిష్యుఁడు మఱియుఁదియునగు దగ్గుబల్లి దుగ్గనామాత్యుఁడు తన నాసికే తోపాఖ్యానమున శ్రీనాథుని నుతించుచు వ్రాసిన "సంస్కృత ప్రాకృత శౌరిసేనీముఖ్య భాషాపరిజ్ఞాన పాటవంబు....." అను పద్యమును మునుముందే యుదాహరించియుంటిని. అందువలన నాతని బహుభాషాపరిజ్ఞానము వేదవేదాంత న్యాయవైశేషిక సాంఖ్య శబ్దశాస్త్రాది పాండిత్యము పాఠకులకు ద్యోతకము కాఁగలదు. శ్రీనాథుని గ్రంథములను సవిమర్శముగఁ బరికించినచో నిందుకు వలసినన్ని నిదర్శనములు లభింపఁగలవు. గ్రంథ విస్తరభయంబున, గొలఁది దృష్టాంతములమాత్ర ముదాహరింతును.

చ. విలసితకీర్తిశాలియగు వీరమహేశ్వరు దేహరంబు శ్రీ
నిలయమునం దిసంధ్యమ ను..... (కాశీ అ 1 ప 49)

దేహర మనునది దేవాగారశబ్దమునకుఁ బ్రాకృతరూపముగఁ గాననగును.

శా. మాళిం గోహళి సంఘటించిన క్రియా మధ్యాహ్న వేళా మహా
కాళంబైన నభోవిటంకమున వీఁకన్ గాసె బీతెండ (హర అ 7 ప 109)

ఇందలి కోహళి శబ్దముగూడ "కళ్ళాయి" లేక "మేలుకట్టు" యను నర్థమిచ్చు ప్రాకృత భాషాపదముగఁ గానవచ్చును. ఇట్టియర్థమునసే నాచన సోముఁడు గూడ దీనిని వాడియున్నాఁడు. ఇట్లే మన నిఘంటువుల కెక్కని ప్రాకృతశబ్దము లనేకములు శ్రీనాథుఁ డెడనెడఁ దన కృతులలో వాడియున్నాఁడు.

"గారాపుం గొడుకు పొలసు మేలోగిరంబుతోడం గూడ భరితభోజనంబు
గా వడ్డించి..... (హర అ 2 వ 125)

భరితవ్రీతమన శైవులలోఁ గావలసిన భోజనపదార్థ మంతయు నొక్కమాఱుగ మును ముందే వడ్డించుకొని శివార్పితము గావించి యించుకయు మిగులకుండఁ బారణము సేయు వ్రీసాదనియమము.

తోరహత్తంబునందుఁ బార్థుండు గడిమి సలిపె..... (హర అ 7 ప 83)

(తోరహత్తము = మల్లబంధవిశేషము)
(నాట్యపరిభాష)

చారీకరణాంగహారముల తావుల్ మెచ్చి కీర్తించుచున్ (కాశీ అ 3 ప 19)

ఇత్యాదిశబ్దములు శ్రీనాథునకుఁ బలువిద్యలందుఁ గల పారిభాషికపదవిజ్ఞానమును వెల్లడించును.

సీ॥ ముక్తిప్రయోజనంబునఁగు టీచరకోటి
సావిత్రీతత్త్వంబు సంగ్రహించెఁ
బరమహంసలు పుర బ్రీహ్మార్థమీమాంస
శోధించి రుపనిష ద్వీథులందు
నిగమాంతవాసనా నిర్వృతస్వాంతులై
హంసులుండిరి దృష్టైకాంతపదతఁ
బ్రీత్యగ్నిగోజాల రజ్జుసంబంధంబు
దండంబులు బహూదకుండుదాల్చె (కాశీ ఆ 3 ప 236)

"పుండరీక చర్మాసనంబునం బ్రాఙ్ముఖుండై దక్షిణజానూరుమధ్యంబు వామ పాదంబును, వామజానూరుమధ్యంబున దక్షిణపాదతలంబును విన్యసించి సమగ్రీవామూర్ధకాయుండును, సంవృతాస్యుండును నిశ్చలుండనునై, నాసాగ్రంబున సుధాధారా బిందు నిష్యందంబునందు నిందుబింబంబు వీక్షించుచుం బ్రాణాయామంబుచేసి.....

(కాశీ ఆ 3 వ 239)

సీ॥ గజదైత్యదమనుండు కార్పాసఫలతూల
వర్తిపరిరోహ భావము భజింప
వడకు గుబ్బలిరాచ వారికూరిమిఁగన్య
యాలంబనస్తంభ యష్టిగాఁగ
బరమవిశ్వాస తాత్పర్య నిర్భరభక్తి
సంపద్విశేషంబు చమురుగాఁగఁ
బ్రవితత ధ్యాన ధారానముచ్ఛ్రియంబు
సమధికోజ్జ్వలతర జ్వాలగాఁగఁ
గీ॥ గామమును గ్రోధమును నాదిగాఁగఁగలుగు
శాత్రవులు పాతకములైన శలభములుగ
విమలవిజ్ఞానదీపంబు వెలుఁగఁజేసె
నపరితమధైర్య సంపత్తి యాజ్ఞదత్తి॥

(కాశీ ఆ 4 వ 141)

"ఇవ్విధంబున యాజ్ఞదత్తి విజాతీయ ప్రత్యయావ్యవహిత సజాతీయ ప్రత్యయ సంతానానువృత్తి రూపంబైన నిధిధ్యాసనంబున నివాత నిష్కంప దీపంబునుంబోలెఁ బెద్దకాలంబు కాలకంఠ మంగళజ్యోతి ర్లింగమూర్తి సంతరంగంబున నాలింగనంబు సేయుచుండె.

(కాశీ ఆ 4 వ 142)

సత్యంబు నిత్యంబు శుద్ధంబు బుద్ధం బనంతంబు శాంతంబు కూటస్థ మాత్మ ప్రతిష్ఠం బఖండంబు నత్తద్వితీయంబు చిత్తేశ మానంద మాద్యంబవేద్యంబు దిగ్దేశ కాలవ్యవచ్ఛేదనీయంబు బ్రహ్మంబు దత్త్వమ్ వేదవేదాంతవిద్యా మహావాక్య మీమాంస హంసుల్విచారింతు రధ్యాత్మయోగంబునఁ, షణ్ణవత్యంగుళీమాన యుద్దేహ మధ్యాంత రాళానలావాస కోణత్రియీగేహ రోహత్ప్రభాలేఖికా స్యూతనిర్భిన్న షట్పుష్కరీగర్భ విష్కంభ నిష్కంప నీవార శూకోపమాధామ ధామచ్ఛటాకోటి శంపాలతాలంఘిత ద్వాదశారేందు నిష్యందమానామృతాసార ధారాప్లవా స్పందితానందులై యోగిబృం

దారకుల్ లీలతో లోనఁ గండ్రితనిక,నిక్కమై, యాతఁడొక్కండ భూతాత్మభూతంబు నందుండి నానాత్వముంబొందినట్లుండు నెట్లాఘటాంతస్థితంబై ఘటాకాశమయ్యుఁ మఠాంతస్థితంబై మఠాకాశమయ్యుఁ నిజంబొక్కయాకాశ మాకాశముల్ పెక్కులై నట్టి చందంబులఁ భ్రాంతి దోఁచుంగదా! (కాశీ ఆ 7 దండకము 73)

కం॥ పర్ణమిల్లిరి పులకాంకురములు మేనులఁ బొడమఁ
హ్లాల్లేఖామంత్రోపని షల్లతికా కుసుమునకు సతియుంబతియుఁ॥
(కాశీ ఆ 3 ప 39)

ఇత్యాదిస్థలములఁ దిలకించిన శ్రీనాథునకు మంత్రియోగశాస్త్రములందు సాంఖ్య వైశేషికాది తత్త్వములందుఁగల యభినివేశము వ్యక్తముకాఁగలదు.

గీ. అదవీయసి మోక్షపదవి యధికవివేకా (కాశీ అ 6 ప 294)

ఉ. వేదపురాణశాస్త్ర పదవీనదవీయసియైన పెద్దము
తైమవ.....
(కాశీ అ 7 ప 160)

సీ. సౌఖశాయనికులై సనకాది యోగీంద్రు లనురాగ వీక్షణం బభిలషింప
(భీమ ఆ 4 ప 49)

మాలిని॥ సారస్వతశ్రీహిమితసుకవిరోధీడ్డృత్సరోజాతజాతా (భీమ ఆ 4 ప 213)

మ॥ నీ నయనాబ్జంబులకిచ్చు భవ్య శకునానందైక కల్యాణముఁ
శయనోత్థాయము భోజరాజతనయా సంఫుల్ల నేత్రాబ్జముల్॥ (నైష ఆ 8 ప 3)

శా॥ ప్రాతఃకాలము వాయసంబు ఫణినాం పత్యుక్తశాస్త్రంబులో
దాతజ్ఞానులు చెప్పఁడెవ్వియను చందంబొప్పఁ "గాకా" యనం
జాతుర్యం బలరార నుత్తరము విస్పష్టంబుగాఁ గోకిల
వ్రాతంబిచ్చెఁ "దుహీతుహీ"యని గృహారామప్రదేశంబులఁ॥
(నైష ఆ 8 ప 19)

శా॥ మృత్స్నా స్వాదనవర్తిక్రియా వ్యానంగంబునఁ గమ్మనైన
యదసీయంబైన బింబోష్ఠముఁ (శివ ఆ 2 ప 4)

ఈ మొదలగు తావులు శ్రీనాథుని "పన్నగపతిసార్వభౌమ భాషితమహాభాష్య విద్యాసమభ్యాస బలము" వెల్లడింపనేర్చును. సంస్కృతకవులలోఁ గాళిదాసు, భవభూతి, బాణుఁడు, మయూరుఁడు, మురారి,మున్నగువారి గ్రంథములలోని భావములకుఁ బదజాలమునకు నాంధ్రకవులలోఁ గవిత్రయ నాచనసోముల పద్యరీతులకు శ్రీనాథుని

కృతులందెల్ల ననేకములగు ననుకరణములు ననువాదములు గోచరించి యాతని "పూర్వ కవి ముఖ్యవిరచితా పూర్వకావ్య భావరస సుధాచర్వణ పోషితను" గాథముగ విశదీకరించును. వాని కిట నుదాహరణము లొనంగిన మటీ:తగ్రంథవిస్తరమగును. గాన నందుకుబూనుగొనను.

శ్రీనాథుని యవసానము.

ఎట్టివారికిని గాల మొక్కరీతిఁ గడువఁబోదు. శ్రీనాథుఁడెప్పుడును గీర్తిధనము గొఱకుఁ బ్రాకులాడినవాఁడేగాని దనధనంబగు వట్టిధనము నార్జించుటకుఁగాని దానిని నిలువసేయుటకుఁగాని పాటుపడినవాఁడు గాఁడు. ధనసంపన్నులగు రాజాధిరాజులయుఁ దదుద్యోగులయు నాశ్రయ మొంతయున్నను గేవల ధనార్జనమునకయి దానినాతఁ డుపయోగించుకొనియుండలేదు. ప్రదాతయని పేరువడసిన కమలనాభామాత్యుని మనుమఁడవుటచే నుపలబ్ధమయిన ధనము నెప్పటికప్పు డాశ్రితసంరక్షణమునకుఁ గుటుంబపోషణమునకు వినియోగించుటయేగాని ముప్పుగడచుటకయి యాతఁ డేమియు మూటగట్టినట్లు కానరాదు. శ్రీనాథుని యవసాన మెట్లుగడచెనో సరిగా నిర్ణయించుటకుఁ దగిన యాధారములులేవు. కాని శ్రీనాథరచితములేయని పలువురు విశ్వసించు నీకింది పద్యములవలన నాతఁడు వార్ధక్యమున మిక్కిలి యుగబాట్లకు లోనయినట్లు కాననగును.

సీ॥ కవిరాజుకంఠంబుఁ గొగిలించెనుగదా
పురమేఁగ నెదురెండ బొగడదండ
సార్వభౌమునిభుజాస్తంభమెక్కెనుగదా
నగరివాకిటనుండు నల్లగుండు
ఆంధ్రనైషధకర్త యంఘ్రియుగ్మంబున
దగిలియుండెనుగదా నిగళయుగము
వీరధరాధీశ్వరుఁడు విద్వాంసుముంజేత
వియ్యమందెనుగదా వెసురుగొడియు
గీ॥ కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాతూలు తినిపోయెఁ దిలలుఁ బెసలు
బొడ్డుపల్లెను గొడ్డేలు మోసపోతి
నెట్టుచెల్లింతుఁ డంకంబు లేదునూరు॥
సీ॥ కాశికావిశ్వేశుఁ గలిసె వీరారెడ్డి
రత్నాంబరంబులే రాయఁడిచ్చుఁ

కైలాసగిరిఁబంట మైలారవిభుఁడుండెఁ
దినవెచ్చమేరాజు తీర్పఁగలఁడు
రంభఁగూడెఁ దెనుంగురాయరాహుత్తుండు
కస్తూరి కేరాజుఁ బ్రస్తుతింతు
స్వర్ణస్థుఁ డయ్యె లిన్ననమంత్రి మఱి హేమ
పాత్రిన్న మెవ్వని పంక్తిఁగలదు
గీ॥ భాస్కరుఁడు మున్నె దేవుని పాలికరిగెఁ
గలియుగంబున నిఁకనుండఁ గష్టమనుచు
దివిజ కవివరు గుండియల్ దిగ్గురనఁగ
నరుగుచున్నాఁడు శ్రీనాథుఁ డమరపురికి॥

ఈపద్యములు చాటువులగుటచేతను నివి శ్రీనాథకృతములే యని నిశ్చయించుటకుఁ దగిన ప్రమాణములులేకుండుటవలనను శ్రీ గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వీని కర్తృత్వమునుగూర్చి శంకించిరి. ప్రథమపురుషములోనున్న రెండవపద్యమును బ్రబంధావసానసమయమున శ్రీనాథుఁడు స్వయముగఁ బలికియుండుట కొంతవఱకు సంశయాస్పదమగుటచే నాపద్యమును శ్రీనాథు నుద్దేశించి మఱియొకఁడెవఁడయిన రచించియుండునని తలంపఁదగునే మొకాని మొదటిపద్యమునుగూడ నట్లే యితరులు చెప్పియుండు రనుట కవకాశము కానరాదు. అట్టిపద్యము నన్యులు చెప్పనవసరముండదు. అది తప్పక శ్రీనాథకృతమేయని యంగీకరింపఁదగును. రాజమహేంద్రవరమునఁగూడ రెడ్డి సామ్రాజ్య మస్తమించిన యనంతరము నిలువ నాశ్రయములేక మరల జన్మభూమండలమున కేగి "కృషితోనాస్తి దుర్భిక్షమ్" అను సూక్తినాలోచించి శ్రీనాథుఁడు వ్యవసాయమునకుఁ గడంగి యప్పటి దేశనాయకులయొద్ద నొంతభూమిని కృష్ణాతీరమున గుత్తకుఁ గొనియుండును. కాని దినములు మంచివికానప్పుడే కృషియు ఫలింపనేరదుగదా! బొడ్డుపల్లె నేఁడు కృష్ణాతీరమునఁ గానరాదు. ప్రాయశః కాలవశమున నది నదీగర్భమున నడగియుండును. కృష్ణానది వఱదవలనఁ బండినపంట నష్టమయి యేర్పఱచుకొన్నపన్ను చెల్లింపనేరనప్పుడు కవితారసికులుకాని యప్పటి నాయకులు పన్నుకయి శ్రీనాథుని వలుబాములఁ బెట్టియుందురు. అప్పుడా యెడ్డిదొరలకు శాశ్వతమగు నపకీర్తి కలుగునట్లు వారినిమాత్రమేమియు నిందింపక తనకర్మమునే దూఱుకొనుచు శ్రీనాథుఁడు పయిచాటు

పులలో మొదటిపద్యము చెప్పియుండును. దీనిని జదివి కంటఁదడిపెట్టని కవితాభిమాను

లుండఁజాలరు. దైవోపహతుండయి శ్రీనాథుఁ డవసానమున నెట్టికడగండ్లకు లోనయి నను నది యాతని చరిత్రమున కేపాటి కళంకమును గలిగింపక యాతని కీర్తిమూర్తిని నాంధ్రహృదయముల బాగుగ హత్తించి యాతనియెడ భక్తిగౌరవములఁ బెంపొందించుటకే మఱింత తోడ్పడఁగలదని నానమ్మిక.

మన కర్తవ్యము.

మహాశయులారా! శ్రీనాథుఁడు రెడ్డిసామ్రాజ్య కీర్తివిస్తారమునకు, ఆంధ్ర సారస్వతస్ఫూర్తివికాసమునకుఁ గావించిన పరిశ్రమ మనిర్వచనీయము సంతతస్మరణీయము రామరాజ భూషణుఁడు తన వసుచరిత్రమున ఆంధ్రవాఙ్మయమునకుఁ బోషణకర్తగా సంభావించిన యీ కవిసార్వభౌముని ఋణమును నాంధ్రసోదరు లెన్నటికిఁ దీర్పఁజాలరు. ఆతని గ్రంథముల సేకరించి చక్కఁగ ముద్రించి సవిమర్శముగఁ బఠించి యీనం దించుటకంటె నామహాపురుషునియెడ మనము చూపఁదగిన విశేషకృతజ్ఞత యుండనేరదు. శ్రీనాథుఁడు రచించితినని చెప్పికొనిన గ్రంథములలో మరుత్తరాట్చరిత్ర శాలివాహన సప్తశతి, పండితారాధ్య చరిత్రము నిప్పటికిఁగూడ నలభ్యములే. లక్షణగ్రంథో దికోదాహరణములవలన నాతనిపేర వినవచ్చు నందనందన చరిత్రము, వల్లభాభ్యుదయము, ధనంజయవిజయముకూడ నింతవఱకు దొరకలేదు. ఇఁక నాతఁడు చెప్పినట్లు తెలియవచ్చు గేయకృతులు పలనాటి వీరచరిత్ర, కాటమరాజుకథ మున్నగువానిగతి పయిని వివరించియే యుంటిని. ఉపలబ్ధములయి ప్రచారమందున్న శృంగారనైషధము హరవిలాసము, భీమఖండము, కాశీఖండము, శివరాత్రిమాహాత్మ్యమునను కావ్యములు గూడఁ బరిశుద్ధములగు పర్త్యంతరములు పరిశోధించి సరియైన పాఠములతోఁ బరిష్కరించి బాగుగ ముద్రింపఁబడలేదు. వీనిలోఁ గడపటి మూఁడుగ్రంథముల ముద్రణము చాల శోచనీయస్థితియందున్నది. కావున రెడ్డిచరితాభిమానులుఁ ఆంధ్ర భాషాభిమానులు విశేషపరిశ్రమమొనర్చి యలభ్యములగు శ్రీనాథుని కృతులను సంపాదించుటయు, ముద్రితగ్రంథములకుఁగూడ జక్కని వ్యాఖ్యాతపత్రులను సేకరించి యొక పండిత పరిషత్తు నేర్పఱిచి మూలగ్రంథములయినను బాగుగఁ బరిష్కరించి యా పరిషత్పీఠమునఁ బరిశుద్ధముగఁ బ్రకటించుటయు నత్యంతావశ్యకమయియున్నది. శ్రీమంతులగు భూపాలురు, విశ్వవిద్యాలయాధికారులు కూడ నిందుకుఁ దోడ్పడి శ్రీనాథుఁ డాంధ్రభాష కొనర్చిన మహోపకారమున కాతని ఋణమును గొంతవఱకయినఁ దీర్చి కృతార్థులయ్యెదరుగాక యని ప్రార్థించెదను.

కాటయవేముని వైదుష్యము.

వ్యాకరణ విద్యాప్రవీణ విద్వాన్ చిలుకూరి పాపయ్యశాస్త్రి.

ఆంధ్రదేశమున జనించి, ఆంధ్రదేశమును పాలించిన కుమారగిరిరెడ్డికి-ఇంద్రునకు బృహస్పతివలె, యుధిష్ఠిరునకు శ్రీకృష్ణునివలె మంత్రిత్వమునెఱపి, తనయసహాయశూరతచే సంగ్రామార్జునుఁడను ఖ్యాతివడసి, ప్రభువై, పండితుఁడై, కవిపండితపోషకుఁడై ఖ్యాతిగాంచిన యుత్తమపురుషుఁడు కాటయవేముఁడు. ఈతఁడు మారక్ష్మాపతిపౌత్రుఁడు. అనవేమభూపాలునిదౌహిత్రుఁడు. ఈశుభచరిత్రునిఁగన్న తలిదండ్రులు కాటక్షోణిపతి దొడ్డాంబికలు. కుమారగిరితోబుట్టువయగు మల్లాంబికయీతనియర్ధాంగి. ఈతనిశూరతకుఁ గార్యచతురతకుమెచ్చి కుమారగిరి, రాజమహేంద్రవరము మున్నగు తనరాజ్యమునందలి తూర్పుదెస నీతనికిఁ బాలింపుమని యిచ్చినట్లు తోత్తరమూడిశాసనము దెలుపుచున్నది.[1]

ఈతఁడు మంత్రిత్వముసంగీకరించి కార్యములఁజక్కఁ జేయునపుడు కుమారగిరి రెడ్డి శత్రుజయభారమంతయు నీతనికివదలి, తా నెల్లపుడు నర్తనప్రదర్శనములతోడను, వసన్తోత్సవములతోడను గాలముగడపెనఁట.[2]

అట్లు మంత్రిపదవియందున్నప్పుడే యీతఁడు వైరికుల పరశురాముఁడై దుర్గముల

---

1. శ్లో. కుమారగిరి భూపాలో యస్మై విక్రమతోషితః
ప్రాదాత్ ప్రాచీం భువం రాజమహేంద్రినగరీముఖాం.

See Epigraphia Indica Vol. IV page 318-327.

2. భాగ్యం నామ సమగ్రమీదృశ మతిస్నేహైకపాత్రం యతో
వీరం కాటయవేమ ముద్ధతరిపుధ్వంసే నియుజ్యస్వయమ్
నిత్యం నందతి నర్తనై రభినవైః కాన్తై ర్వసన్తోత్సవైః
సంతానాభ్యుదయైః కుమారగిరి భూపాలో నృపాలోత్తమః.
మాళవికాగ్ని మిత్రవ్యాఖ్య. శ్లో. 4.

జయతి మహిమాలోకాతీతః కుమారగిరి ప్రభోః
సదసిలతమా దేవీయస్య శ్రియా సదృశీప్రియా
నవమభినయం నాట్యార్థానాం తనోతి సహస్రధా
వితరతి బహూనర్థానర్థి వ్రజాయ సహస్రశః.
కాకుంతల వ్యాఖ్య. శ్లో. 3.

నైదింటిని జయించి, కొండవీటిరాజ్యసీమను సింహాచలమువఱకు వ్యాపింపజేసెను. ఆ కుమారగిరివలనఁ బారితోషికముగ నందిన భూభాగమిదియే. తనకు రాజ్యము నొసఁగి విఖ్యాతునిగఁ జేసిన కుమారగిరియెుఁ దీతనికి కృతజ్ఞత మెండుగఁ గలదు. కావుననే కాటయవేముఁడు తాను నెలకొల్పిన శాసనములందుఁ దఱుచుగ కుమారగిరిని, తత్పూర్వులను నుగ్గడించియే యున్నాఁడు. ఇంతియగాక కుమారగిరి రచియించిన 'వసన్తరాజీయ'మను నాట్యశాస్త్రగ్రంథము నుదాహరించుచు 'కుమారగిరిరాజీయ'మను పేర కాళిదాసుని రూపకత్రియమునకు వ్యాఖ్య యొనరించినాఁడు. ఈ విషయములన్నియు శాకుంతలవ్యాఖ్యానారంభమున విపులముగఁ దెలిపినాఁడు. ఆశ్లోకముల నిటఁ బొందుపఱుచుచున్నాఁడను.

కీర్తిప్రతాప సౌభాగ్య త్యాగభోగవిభూతిభిః
ఏకఏవ కలౌశ్లాఘ్యః కుమారగిరిభూపతిః. ౧
వీర శ్రీరమణీవిలాసముకురో వైరిగ్రహాగ్రామణీః
సర్వాగ్రిసవిధుంతుదః సితయశః పుష్పాభివర్షీఘనః
దత్తాశాసనపత్రికా వసుమతీరక్షావిధౌశంభునా
ఖడ్గో దిగ్విజయీ కుమారగిరి భూభర్తు స్సముజృంభతే. ౨
జయతి మహిమాలోకాతీతః కుమారగిరిప్రభోః
సదసిలకుమా దేవీ యస్యశిష్యా సదృశీప్రియా
నవమభినయం నాట్యార్థానాం తనోతి సహస్రధా
వితరతి బహూనర్థానర్థిప్రజాయ సహస్రశః. ౩
రాజవేశ్యా భుజగః శ్రీ కుమారగిరి భూపతిః
శస్త్రీ కాటయవేమస్య ప్రిగల్భ తత్ప్రిదూతికా.
పాదారవిందాత్పరమన్య పుంసో
వర్ణశ్చతుర్థోఽజని విశ్వవంద్యాత్
పునాతినిత్యం భువనాని సింధుః
పుణ్యైః ప్రివాహైః సహజాయదీయా. ౪
వంశేఽస్మిన్నుదితో మహీయసి మనోర్వంశే జగత్పావనే
ధీరోదాత్త గుణోత్తరో రఘురివ శ్రీకాటయాఖ్యోనృపః
దానకాత్రిప్రరేణ యేన విదధే భూదేవసంతర్పణం
భూయింష్ఠైః పరిపంథిపార్థివ జగయ [1]వ్యాజేనలబ్ధైస్థితైః. ౫

తస్మాదభూదఖిల 2ధర్మ్మవిదాం వరేణ్యో
3మారట మాధిపతి రపర్తిమప్రభావః
అన్యానపాస్య నృపతీనభిరూపముచ్చై
ర్వవ్రే స్వయం యమజ మిందుమతీవ కీర్తిః. ౭
తస్యాస్తాం తనయా సమగ్రవినయా విఖ్యాతదోర్విక్రమా
కాటక్షోణి పతిశ్చ 4మారనృపతిః కాన్తానికాన్తాజసా
లక్ష్మీకీర్తి వసుంధరాభి 5రభజ త్సౌభాగ్యమాద్యస్తయోః
కౌసల్యాది వధూజనై ర్దశరథశ్శోభాం పరిప్రేదయథా. ౬
అసహాయ శూర ఇతి కాటయపర్తిభుం
పర్తివదన్తి 6మారనృపతే స్తనూభవం
భువనాది దుర్గజయ సాహసేనయో
జలదుర్గమల్ల బిరుదః పర్తిశస్యతే ౮
పృథ్వీం బార్తిహ్మణసాచ్చకార విదధే 7హేమాద్రి దానానియః
సోపానావలి మాతతాన విషమే పాతాలగంగాపథే
దొడ్డాంబా ముపయమ్యతస్య తనయాం వేమపర్తిభోః కాటయోః
పుత్రం వీరమలబ్ధ రామసదృశం వేమం విభూత్యైభువః. ౧౦
గుణానాం పుణ్యానాం వసతి 9రనపోతక్షితిపతేః
స్వసా శ్రీ దొడ్డాంబా సమభవదుమాయాః పర్తినిధిః
పితా భూభృన్నాథః పతిరపిమహేశః పర్తియసుతో
మహాసేనో యస్యాః స్వయమథయ దార్యేతి కథితా. ౧౧
10మారక్ష్మారమణః పితామహతయా, మాతామహత్వేనచ
శ్రీ వేమక్షితినాయకః పర్తియతే యస్యాభిజాత్యశ్రియమ్
ధన్యాః కాటయవేమభూపతి రసౌయద్యాగినేయ స్తతో
జామాతాస్వయ మన్నపోతనృపతేః క్ష్మోణీశచూడామణేః. ౧౨
శ్రీకృష్ణేనసమః కుమారగిరి భూపాలో నృపాలోత్తమః

పరిషద్భాండాగారమునందలి 1864 సంఖ్యగల తాటియాకుపర్తియందలి పాఠభేదములు—

1. పార్థివజన వ్యాపాదలబ్ధైః. 2. అఖిలధర్మ్మవిదాం. 3. రామ. 4. రామనృపతిః. 5. అభవ
త్సౌభాగ్యం. 6. రామ. 7. సోమాదిదానాని. 8. విషయే. 9. రకరోత్తత్క్షితిభువః. 10. రామ.

స్వామ్యాయుస్య వసన్తరాజ బిరుదో[1] వీరాన్నపోతాత్మజః
సంగ్రామార్జున మామనన్తి సుధియస్తం భీమసేనాకృతిం
భూమా కాటయవేమ[2] భూధరమహా కర్ణప్రియాస్తద్గుణాః. ౧౩
వల్వలపంచక మకరో త్ప్రథనే నిర్జిత్యవైరిణోరామః
వైరికులపరశురామః కాటయవేమస్తు కీర్తివారిశతమ్. ౧౪
ధాటీఘూటీ ఖురాగ్ర తుణ్ణితగిరితటే యత్ర మాల్లేటిదుర్గం
దుర్గం కిమ్మీరసంజ్ఞం దలితరిపుబలే దుర్గమంబెండపూండిమ్
దుర్భేదం వజ్రికూటం జితవతి రభసా రామగిర్యాఖ్యదుర్గం
విఖ్యాతం వీరఘూటం గలిత మసుహృదాం[4] వీరసన్నాహధార్ష్ట్యమ్. ౧౫
మునీనాం భరతాదీనాం భోజాదీనాంచ భూభుజామ్
శాస్త్రాణి సమ్యగాలోచ్య నాట్యవేదార్థవేదినామ్. ౧౬
ప్రోక్తం వసన్తరాజేన కుమారగిరి భూభుజా
నామ్నా వసన్తరాజీయం నాట్యశాస్త్రం యదుత్తమమ్. ౧౭
తతోక్తే నైవమార్గేణ దర్శితాశేషలక్షణమ్
కవీనామాశ్రయో మంత్రీ కాటభూపతనూభవః.
సోఽయం వేమవిభుః కుమారగిరిణా రాజ్ఞానియుక్తఃకృతీ
నాట్యానాం త్రితయంకృతం కృతధియా శ్రీ కాలిదాసేనయత్
తస్యోదీర్ణరసార్ణవస్య రసికః శాకున్తలాదేస్స్వయం
వ్యాఖ్యానంకురుతే కుమారగిరి రాజీయాఖ్యమస్మైహితం.

కి. శే. జయంతి రామయ్యపంతులుగారు Epigrophia Indica Vol. IV (1896-97)లో కాటయవేమునితొ త్తరమూడిశాసనమును బ్రకటించుచు, దాని కనుబంధముగ నీశ్లోకములను బ్రకటించియున్నారు. ఆనాఁడు వారి కీశ్లోకములు పరవస్తుజగన్నాథ స్వామిగారివలన లభించినట్లును దెలిపినారు. పిమ్మట పరిషత్పత్రిక 10వసంపుటము 1వ సంచికలో బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వీనిలో 15 శ్లోకములను (పాదార విందాత్పరమస్యపుంసః అనుశ్లోకము మొదలుగఁ దుదివరకు) మాత్రము ప్రకటించినారు.

పరిషత్పుస్తకభాండాగారమునందలి 1864 సంఖ్యగల వ్రాతప్రతియందుఁబైశ్లోకములన్నియుఁగలవు. కాని 1940 లో బాలమనోరమాగ్రంథమాల వారు ప్రకటించిన

1, పీఠో. 2. భూభువం. 3. మాక్షిపిదుర్గం. 4. దుర్గసన్నాహ.

యీ శాసనంతలవ్యాఖ్యానమునఁ బైశ్లోకములు లేవు.

కాటయవేమునిఁగూర్చి, యీ శ్లోకములు దెలుపుచరిత్రాంశములకును శాసనముల వలనఁదెలియు నాతని చరిత్రాంశములకును సామ్యమేగాని విరోధముగానరాదు. ఈశ్లోకములవలనఁ దెలియు కాటయవేముని వంశవృక్ష మిట్లీతిగ నున్నది.

కాట

|

మార

|

కాటఁదొడ్డాంబ — మార. లేక-రామ

|

వేమ(మల్లాంబ)

మారనృపతికి, కాటనృపతి మారలేక రామనృపతిలను పుత్త్రులిద్దరున్నట్లు శ్లోకము లు మాత్రమే తెలుపుచున్నవి. శాసనములం దట్లగపడదు.

వీనిలో నాల్గవశ్లోకమున 'సదసిలకుమాదేవీ యస్యశిష్యాసదృశీప్రియా' అను చోట 'యస్య ప్రియాసదృశీప్రియా' అనుపాఠము నంగీకరించి కుమారగిరి రాజ్యకార్యములను వీడి వేశ్యలతో విహరించుచుండెనని కొందఱనినారు, కాని రామయ్యవంతులు గారు ప్రకటించినప్రమును, పరిషత్ప్రతియుంను 'శిష్యాసదృశీప్రియా' అనియే గలదు. ఈపాఠమునందే ఔచిత్యమును గానవచ్చుచున్నది. ఏలయన ఆపె లక్ష్మితోఁ దుల్యయయినపుడే 'లకుమాదేవి' యను నామమును యాచకబృందమునకు వేలకొలఁది ధనము నొసఁగుటయుఁ బొసఁగును. మఱియు, కుమారగిరి 'వసన్తరాజీయ'మను నాట్యగ్రంథమును రచించెనుగానఁ దాఁ దెలిపిన నాట్యాంశముల నభినయింపఁజేసి యానందించుటకై చతురయగు నీ లకుమాదేవి నాస్థానలాసికనుగ గ్రహించియుండవచ్చును. ఇంతమాత్రమున నీకనికి వేశ్యాలోలుపత్వము నంటఁగట్టనక్కఱలేదు. ఈతనితండ్రి యగు అనవేమభూపాలుఁడును వసన్తోత్సవములను విరివిగ జరిపెననియు, నాతనికి వసన్తరాయ బిరుదమున్నట్లును, తొత్తరమూడి శాసనము చాటుచునేయున్నది.[3] కావున వసన్తోత్సవముల జరుపుట నీతనితోడనే యుపక్రమింపఁబడినదిగాదు.

---

3. తొత్తరమూడి శాసనము. శ్లో. 12, 14.

పరిషత్తునందలి వ్యాఖ్యాతపద్ధతిలో 'మార' అను చోటులందెల్ల 'రామ' అనుపా
ఠము గానవచ్చుచున్నది. ఎనిమిదవశ్లోకమున 'కాటక్ష్మోణిపతిశ్చరామనృపతిః' అని
యుండుట సమంజసముగాని మిగిలినతావుల 'రామ' అని యుండుట యుక్తముగాదు.
కాటనృపతి తండ్రి 'మారనృపతి' అనియే శాసనములందెల్లెడలను గానవచ్చుచున్నది.
సుబ్రహ్మణ్యశాస్త్రిగారు పరిశీలించిన శ్లోకములందును 'కాటక్ష్మోణి పతిశ్చరామనృపతిః'
అనియే కలదు.

ఇక, కాటయవేమునికాలము శాసనాద్యాధారములచే క్రీ. శ. 1385 మొదలు
1423 వఱకనని స్పష్టముగ దెలియుచున్నది. కుమారగిరిరాజీయ వ్యాఖ్యాన రచనా
కాలమెప్పుడో యెఱుఁగఁదగియున్నది. ఆవిషయమునుగూర్చి తెలిపెదను. పైశ్లోకము
లలో 16,17,18,19 శ్లోకములు కాటయవేముఁడు కాళిదాసు రచించిన రూపకత్రయ
మునకు వ్యాఖ్యసేయ నేలయుద్యమించినాఁడో తెలుపురీతి యిట్లున్నది. "నాట్యవేదార్థ
మును బాగుగ నెఱిఁగిన భరతాది మహర్షులును, భోజుఁడు మున్నగు ప్రభువులును ర
యించిన నాట్యశాస్త్రములను బాగుగ నవగతము చేసికొని 'వసన్తరాజ' బిరుదభూషి
తుఁడయిన కుమారగిరి 'వసన్తరాజీయ' మను నుత్తమమయిన నాట్యశాస్త్రగ్రంథమును
రచించెను. అందుఁదెలుపఁబడిన మార్గము ననుసరించి కవుల కాశ్రీయభూతుఁడు మం
త్రియు, కాటభూపాలుని పుత్త్రుఁడు నగు వేమభూపాలుఁడు కుమారగిరిచే నియోగింపఁ
బడి, పరిపక్వబుద్ధిగల కాళిదాసునిచే రచింపఁబడిన ఉద్వేల రసార్ణవమగు నాట్యత్రిత
యము (అభిజ్ఞాన శాకుంతలము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము) నకు
'కుమారగిరిరాజీయ'మనుపేర వ్యాఖ్య యొనరించుచున్నాఁడు." దీనినిబట్టి చూడ కాట
యవేమునుఁడు కుమారగిరియొద్ద మంత్రిగ నున్నపుడే యీవ్యాఖ్యల రచించినట్లు స్పష్టమ
గుచున్నది. ఈకాలము 1390 ప్రాంతమగును. కావున మల్లినాథుఁడు కాళిదాసుని శ్రవ్య
కావ్యత్రియమునకు వ్యాఖ్య రచించినకాలముకంటె నలువదివత్సరములు పూర్వమే
యాతఁడీ రూపకత్రియవ్యాఖ్య యొనరించియుండెను. "కోలాచల మల్లినాథసూరి రెం
డవ ప్రౌఢదేవరాయలకాలములోనివాఁడని యాతఁడు రచియించిన 'వైశ్యవంశసుధా
కర'మను గ్రంథమువలన నిర్ధారితమగుచున్నది. రెండవ ప్రౌఢదేవరాయలకాలము
క్రీ. శ. 1426 మొదలు 1466 వఱకుఁ గాన నాకాలమువాఁడగు మల్లినాథసూరియు
1425 సంవత్సరమునకుఁ దరువాతివాఁడగును." అని డాక్టరు వి. రాఘవన్ గారు 'కోలాచల

మల్లినాథసూరి-వైశ్యవంశసుధాకరము' అను వ్యాసమునఁ దెలిపియున్నారు.[4] కావునఁ గాళిదాసుని కావ్యముల యుత్తమమగురీతిని వ్యాఖ్య రచించినవారలలోఁ బ్రథముఁడీతఁడే యనవచ్చును. ఈ వ్యాఖ్యలకుఁ బూర్వమునను, తరువాతను బెక్కు-వ్యాఖ్యలు వెలువడినను వానిలో నీతనివ్యాఖ్యయే యుత్తమము. కృమముగ నీవిషయమును తెలిపెదను.

కాటయవేముని వ్యాఖ్యతోఁగూడిన యీ మూఁడురూపకములు మున్నొకప్పుడు తెలుఁగులిపిలో ముద్రితములైనవి. కాని యీ పత్రులిప్పుడు లభించుటలేదు. నిర్ణయసాగరముద్రణాలయమువారు మాళవికాగ్నిమిత్రము నీవ్యాఖ్యతో ముద్రించియున్నారు. నేటికి బాలమనోరమాగ్రంథమాలవారు శాకుంతలము నీవ్యాఖ్యతోపాటు నాగరిలిపియందే ముద్రించియున్నారు. విక్రమోర్వశీయవాఖ్యమాత్రము తిరిగి ముద్రితముకాలేదు. నాకు శాకుంతల మాళవికాగ్నిమిత్రవ్యాఖ్యలు లభించినవి. విక్రమోర్వశీయవాఖ్య లభింపలేదు. నాటకలక్షణసమన్వయమును దెలుపునపుడీ వాఖ్యలయం దుదాహరించిన శ్లోకమునుబట్టి వసన్తరాజీయము కేవలము నాట్యవిషయములను దెలుపు గ్రంథముగాఁ దెలియవచ్చుచున్నది. వసన్తరాజీయమను గ్రంథము కలదని దీనివలన మన మెఱుఁగుటయేగాని యట్టి వ్రాఁత ప్రతిమాత్రము నేటిదనుకఁ గానరాదయ్యె.

కాళిదాసుని కవిత్వము 'హ్రీదాకిప్రసన్నా ఇవగూఢనకాక్షి' అనునాతని సూక్తిరీతిని ప్రసన్నమధురవగాహము. సాధారణముగ నా కవితయందలి భావము లందరకవగతమగుచున్న ట్లగపడినను లోకవ్యవహారమునందు శాస్త్రములందు నిష్ణాతులగు పెద్దలకుఁగూడ దుర్బోధములు. అట్టితఱి నా కవిహృదయము నవగతముచేసికొనుటయే గాక వ్యాఖ్యానరూపమున వ్యక్తముచేయ సమకట్టుట కాటయవేముని వైదుష్యాతిశయమో స్ఫోరకమని వేఱే చెప్పనేల?

కావ్యములందు నాటకము రమ్యమనియు, నాటకములన్నిటిలోను శాకుంతలము రమ్యమనియుఁ బెద్దల సూక్తి. ఇట్టి యీ శాకుంతలనాటకమునకు వ్యాఖ్య రచించిన పెద్దలును బెక్కురు గలరు. కావున నీ కావ్యమున కీతఁడెట్లు వ్యాఖ్యసలిపియున్నాడో తెలిపినచో నీతని వైదుష్యము వ్యక్తమగును గాన నా పద్ధతిని దెలిపెదను. కాళిదాసుని

---

4. See A Volume of Indian and Iranian Studies presented to Sir E. Denison Ross Kt. C. I. E.

page 234-35.

దృశ్యశ్రవ్యకావ్యములకు వ్యాఖ్యలు రచించిన విజ్ఞులు పెక్కుఱుగలరు గాని శ్రవ్యకావ్యములకు మల్లినాథుఁడును దృశ్యకావ్యములకు కాటయవేముఁడును అన్యూనాతిరిక్తముగ వ్యాఖ్యానమొనరించినవారిలో నగ్రగణ్యులు.

కావ్యవ్యాఖ్యానపద్ధతులు చిత్రవిచిత్రగతుల నడచును. కొందఱు పర్యాయపదములనెత్తి తన్మూలమునఁ బ్రకృతవిషయము నుపపాదింతురు. కొందఱు పదార్థవివరణమొనరింతురు. మఱికొందఱుభయమును గూర్తురు. కొందఱు విశేషణసార్థక్యములను వెలువఱుతురు. కొందఱు శాస్త్రీయవిషయములను బాగుగ విమర్శించి యితరవిషయములఁ దాటస్థ్యము వహింతురు. కొంద ఱలంకారసమన్వయముమీఁదనే దృష్టి నిగుడింతురు. ఏయే తావుల నేయేయంశము నెంతవఱకుఁ జర్చింపవలయునో యంతవఱకు నాయా సంప్రదాయానుసారముగఁ జర్చించి, పాఠకులకు సంశయ మొదవకుండ రచియించుట యుత్తమ వ్యాఖ్యాపద్ధతి. కాటయవేముఁ డట్టి పద్ధతినే యంగీకరించియున్నాఁడు.

కాటయవేముఁడు వ్యాఖ్యసలుపుతతిని సాధారణముగఁ గవివాక్యములను వదలకయే క్లిష్టపదముల కర్థవివరణముచేయుచు వచ్చినాఁడు. దీనిచే వ్యాఖ్యానము చదువు నవుడే కథాభాగమును నవగతమగుచుండును. మూలమునందలి సంశయములు వివరణముచే గతార్థమగుచుండును. అనఁగా మూలముఁ జదువుకొనుచు వ్యాఖ్యానముఁ జదువ నవసర మంతగఁ గలుగఁబోదు. కావున నీవ్యాఖ్య లోకరీతిగా స్వతంత్రగ్రంథము లన దగియున్నవి.

పదపదార్థములను నిర్ణయించునపు డోక శబ్దముయొక్క నిష్పత్తిప్రకారమును దెలుపు వ్యాకరణాంశములను బాగుగఁ జర్చించి, ప్రమాణముగఁ బాణినీయాదిసూత్రములను దాహరించియేయున్నాడు. దీనిచే నీతనికిఁగల వ్యాకరణశాస్త్రపరిజ్ఞానము బాగుగ వ్యక్తమగుచున్నది. ప్రాకృతపదముల నిష్పత్తినిగూర్చి యీతఁ డితరవ్యాఖ్యాతలకంటె విస్తృతముగ వివరించియున్నాఁడు. అట్టితావులయందలి పదపదార్థవివేచన మీతనికిఁగల ప్రాకృతవ్యాకరణజ్ఞానమును జాటుచునేయున్నది. అష్టభాషాపాండిత ధురీణుఁడనని యీతఁడు చెప్పుకొనలేదుగాని నిజమున కీతని కట్టి ప్రాకృతాదిభాషాపాండిత్యము సమగ్రముగఁ గలదు గాన నీతని కీబిరుద ముండదగినదనియే భావింపవచ్చును.

దృశ్యకావ్యములు నాట్యప్రధానములు. వానికి వ్యాఖ్య యొనరించునపు డేయే నాట్యాంగము లేయే తావులఁ గూర్పబడినవియో, ఆ యంగములకు నితివృత్తమునకు నెట్టిసంబంధముగలదో తెలుపుచు సందిగ్ధస్థలములందుమాత్రమే యర్థవివరణ మొనర్చుట

యుత్తమపద్ధతి. అంతియగాని విశేషణసార్థక్యములకొఱకే విశేషయత్నము సలుపుట సరిగాదు. శబ్దార్థోభయాలంకారసరణి సరిపడినదా? లేదా? యని చర్చించుటయు సమంజసముగాదు. విశేషార్థములనునవి పాఠకుని బుద్ధివైశద్యము ననుసరించి విచిత్రముగ స్ఫురించుచునే యుండును. ఈ యర్థమే కవ్యభిప్రేతమని నిర్ణయించుట యేరికిని శక్యముకాదుకదా? కావున నట్టి బాహ్యాడంబరమున కీతడు గడంగక యా మూల చూడముగ నాటకలక్షణసమన్వయముఁ దెలిపి దురవగాహములగు విషయములను సుబోధమగు రీతిని వ్యక్తపఱిచినాఁడు.

మఱియొక విశేషముగూడఁ గానవచ్చెడిని. సాధారణముగ నలంకారశాస్త్రగ్రంథములలో శబ్దార్థోభయాలంకారములను, రసభావాదులను జర్చించిన గ్రంథములు పెక్కులుగలవు. నాట్యవిషయములను జర్చించిన గ్రంథములే తక్కువ. వీనికిఁ బ్రచారము నల్పము. అట్టితఱి నాట్యలక్షణములను తన వ్యాఖ్యలందంతటను లగింపఁ జేయుటయేగాక, వీనిపై పూర్వపక్షసిద్ధాంతములనుగూడ సాఁగించినాఁడు. అట్టియొకయంశము పరికింతము.

విచిన్తయన్తీయమ నన్యమానసా
తపోధనం వేత్సినమాముపస్థితం
స్మరిష్యతితాం నసబోధితోఽపిసన్
కథాంప్రమత్తాఃప్రథమంకృతామివ.

శాకుంతలము 4 అంకము.

ఈశ్లోక వ్యాఖ్యానసందర్భమున—"ఇతరమునందు చిత్తములేనిదానివై యెవనిఁ గూర్చి యాలోచించుచు, తపోధనుఁడనైన ననున్న గుర్తింపకుంటివో యాతఁడు బోధితుఁడయ్యును నిన్ను స్మరింపఁడు" అను నీవాక్యముచేఁ దోఁచుచున్న శకుంతలాభిభవరూపమయిన బీజమునకు పార్శ్వ్యశాసమన్వయముచే నిట గర్భసంధియని యెఱుఁగఁదగును. పార్శ్వ్యశాపతాకలకు సమన్వయము గలిగినపుడే గర్భసంధియగునుగదా? పార్శ్వ్యశా బీజముల సమన్వయముచే గర్భసంధియగుఁజెట్లని పూర్వపక్షముచేసి, పతాక సంభవింపనప్పుడు బీజసంబంధమును గర్భసంధి నిష్పత్తి ప్రయోజకము గావచ్చునని "పతాకా సంభవే బీజంబిందుంవా విన్యసేద్బుధః" అనుకారిక నుదాహరించినాఁడు. దీనివలన నీతనికి నాట్యాంశవిచారణమునఁగల సూక్ష్మదృష్టి వ్యక్తమగుచున్నది.

జనాన్తిక భాషణము, అపవార్యభాషణము, ఆకాశభాషణము, ఆత్మగతభాషణము, పరికాశభాషణము మున్నగు రూపకముల యందుపయోగించు విషయములనీతడు సోపపత్తికముగఁ దెలిపినాఁడు. ఇదియు నీతనికిఁగల నాట్యశాస్త్రజ్ఞానమును వ్యక్తము చేయఁజాలియున్నది 5

తానేదియేని యొక విశేషార్థమును దెలుపఁదలఁచినచో దానిని సమర్థించుటకై కావ్యాంతరములందలి వాక్యములను గైకొనినాఁడు. అట్టివానిని గొన్నిటినిట బ్రదర్శింతును.

మాళవికాగ్నిమిత్రమున—"దేవానామిదమామనన్తి మునయః శాన్తం క్రతుం చాక్షుషం",6 అను ప్రసంగమున నాట్యమునకుఁ గ్రతుత్వమునుఁ 'కర్మయజ్ఞః ఫలంస్వర్గః,7 అను కుమారసంభవశ్లోకముచే సమర్థించినాఁడు.

శాకుంతలమున—పరిథమశ్లోకమునందలి పరిత్యక్తాభిః పరిపన్నస్తనుభిరవతువః,8 అను సంశయమును మిగిలిన భూతములు పరిత్యక్తమలైనను ఆకాశముపరిత్యక్తమగుటయెట్లని? కొందఱుమతమున 'నీలం నభః' అను వ్యవహారము గలదుగాన ఆకాశమునకుఁ బరిత్యక్తత్వముగలదనినాఁడు. మఱియు నీవిషయమును సమర్థించునట్టి 'తేఽప్యాకాశమసిశ్యామమ్',9 అను కుమారసంభవశ్లోకము నుదాహరించినాఁడు.

తృతీయాంకమున—'అంగైరనంగతప్తై రవిరలమాలింగితుం పవనః',10 అనువాక్యమునకు వ్యాఖ్యయొనర్చుసందర్భమున 'పవనః ఆలింగితుం శక్యం' అనునపుడు, పవన శబ్దము పుంలింగము. శక్యం అనునది నపుంసకలింగము. ఈరెండింటికిని సమన్వయము పొసగుటెట్లని 'శక్యం' అను శబ్దకువ్యయముగాన సరిపడునని తెలిపినాఁడు. ఈవిషయమును సమర్థించుటకై 'శక్యమంజలిభిః పాతుంవాతాః కేతకిగంధినః' అను రామాయణ ప్రయోగము నుదాహరించినాఁడు.

చతుర్థాంకమున—'గుర్వపి విరహదుఃఖ ఆశాబంధ స్సాహయతి',11 అను వాక్య వ్యాఖ్యానావసరమున ఆశాపాశము దుర్భరమయిన విరహదుఃఖమును సహింపజేయునను

---

5. చూ. శాకుంతలము-కుమారగిరి రాజీయోపేతము. పుట. 22-23-61.
6. మాళవికాగ్నిమిత్రము. 1 అంకము. శ్లో 4.
7. కుమా. 2 వ సర్గ. శ్లో 11.
8. శాకు. ప్రథమాంకము. 1 శ్లో.
9. కుమా. 6 సర్గ. 36 శ్లో.
10. శాకుం. 3 అంకము. 4 శ్లో.
11. శాకు. 4 అంకము. శ్లో. 16.

నీయంశమును 'ఆశాబంధః కుసుమసదృశం ప్రాయశోహ్యంగనానాంసద్యఃపాతిప్రణయి హృదయం విప్రియోగే రుణద్ధి'12 అను పూర్వమేఘశ్లోకవాక్యముచే సమర్థించినాఁడు.

ఈతనిఁ లోకవ్యవహారజ్ఞాన మధికముగ నున్నట్లు తెలియవచ్చెడిని. 'యయాతే రివశర్మిష్ఠా భర్తు ర్బహుమతాభవ- త్సుతంత్వయిపి సమ్రాజం సేవపూరు మవాప్నుహి' శాకు. 4 అం. 7 శ్లో.

అను శ్లోకవ్యాఖ్యానమున 'పురుచక్రివర్తి' అని గదా వాడుక? 'పూరు' అనుట పొసఁగుఁజెట్లని- పురు-పూరు అను ప్యవహారముండుటచే సమర్థితమగునని తెలిపినాఁడు.

ప్రథమాంకమున—'భగవాన్ కాశ్యపఃశాశ్వతే బ్రహ్మణిస్థిత ఇతి ప్రకాశః' అనుచోట భగవాన్ 'కణ్వాః' అనఁదగియుండ 'కాశ్యపఃఁ' అని యేలవనినాఁడని శంకించి, విప్రకృతిప్రియుల నామములను గోత్రము ననుసరించిచెప్పవలెను 'విప్రకృతిప్రియనామానికుర్యాద్గోత్రానుసారతః' అను వాక్యము నుదాహరించి, కావునసే పౌరవ, "కాశిక" యనుట యని సమర్థించినాడు.

ప్రభువును 'భర్త' అని, 'స్వామి' అని పిలువఁదగినవారి నిట్లు తెలిపినాఁడు. పరిజనులు భర్తయని, మంత్రులు మున్నగువారు స్వామియని పిలువవలెను. 'స్వామిశ్చైవేతి నృపతిఃభృత్యై ర్భర్తేతిచాధమైఃఁ, అను శ్లోకము నుదాహరించినాఁడు.

ఇఁక నీతనికిఁగల ధర్మశాస్త్ర పరిజ్ఞానముఁబరికింతము. తృతీయాంకమున "ఆగామినిచతుర్థదివసే నివృత్తపారణోమే ఉపవాసోభవిష్యతి. తత్రిదీక్షాయుపావశ్యం సన్నిహితేన భవితవ్యం" అనుచోట నీహార్యముచే జ్యేష్ఠశుద్ధ పూర్ణిమ యందు మూఁడు రాత్రి లుపవసించి చేయఁదగిన :తటాక సావిత్రీవ్రతము తోఁచుచున్నది. "త్రిరాత్రం లంఘయిత్వాతు చతుర్థేదివసేఽహ్యహం" ఇత్యాది స్కాందపురాణస్థ శ్లోకము నుదాహరించినాఁడు.

'అధ్యాక్రాంతా వసతిరమునా' ఇత్యాదిశ్లోకమున ప్రజాపాలనము తప స్సెట్లగునో సమర్థించుచు విజ్ఞానేశ్వరీయమునందలి "అభిషేకాది గుణయుక్తస్య రాజ్ఞఃప్రజాపాలనం వరమోధర్మఃఁ" అనువాక్యము నుదాహరించినాఁడు.

షష్ఠాంకమున-'ననుగర్భఃపత్న్యింరిక్థ మ్హర్తి' అను వాక్యవ్యాఖ్యానముఁ బరికింతము. పెక్కుమంది భార్యలున్నపుడు, విభక్తుఁడై పుత్త్రులు లేకుండ మరణించినవాని

---

12. మేఘ. 1 సర్గ. 10 శ్లో.

యాస్తిని భార్యలు మున్నగు వారు గ్రహించుట కర్హులని 'పత్నీదుహితరశ్చ' ఇత్యాది యాజ్ఞవల్క్యస్మృతి వ్యాఖ్యానావసరమున విజ్ఞానేశ్వరుఁడు తేలిపియుండ, గర్భము లేనప్పుడు పత్నినివదలి అపుత్త్రికనిధనము రాజును బొందునని కాళిదాసెట్లువచించినాఁడనుశంక నుద్భవనచేసి, విజ్ఞానేశ్వరునికంటెఁ బూర్వులయిన ధారేశ్వరుఁడు మున్నగువారు 'పుత్త్రిలులేనివానిధనము రాజును బొందును' అని యాశ్లోకమునకు వ్యాఖ్యానము చేసియున్నారుగాన, ఆకాలమువాఁడగు కాళిదాసు ధారేశ్వరాదుల వ్యాఖ్యానమునను సరించి యట్లు ప్రతిపాదన చేసియున్నాఁడని సమర్థించినాఁడు.[12] ఇది ఈతనికిఁగల ధర్మశాస్త్రపరిజ్ఞానమును బాగుగఁదెలుపుచునేయున్నది. యాజ్ఞవల్క్యస్మృతికి ధారేశ్వరుని వ్యాఖ్యానమున్నట్లు మితాక్షరివ్యాఖ్యానమున ధారేశ్వరుఁడుగ్గడింపఁబడుటచే సుస్పష్టమే. కాని ఈధారేశ్వరుఁడెవఁడో, యేకాలమునాటివాఁడో మనకు నిర్ధారితముగఁ దెలిసినచో నాతనికాలము బట్టి కాళిదాసుని కాలము నిర్ణయింపవచ్చునను సంశయము నీవాఖ్యానము మనకుఁ దెలుపుచున్నది. కాళిదాసుని కాలనిర్ణయము చేయుటకై, ననుగర్భఃపిత్ర్యంరిక్థ మర్హతి' అను నీవాక్యము నాధారముగాఁ జేసుకొని, యాజ్ఞవల్క్యాదిస్మృతులు బయలుదేఱుటకుపూర్వమే యిట్టి వ్యవస్థయున్నదిగాన కాళిదాసు A.D. మొదటి శతాబ్దివాఁడని కాళేపండితులు నిర్ణయించినారు. కాని యీవ్యాఖ్య యీ యంశమునకు విరుద్ధముగనే బోధించుచున్నది.

కాళిదాసునికాలము నిర్ణయించుట యిప్పుడు కేవల మూహామీఁదనే నిర్భరమైయున్నను నేఁటికి సుమారైదువందల యేఁబదివత్సరములకుఁ బూర్వుఁడయిన కాటయ

---

12. ననుగర్భఃగర్భస్థఃపిత్ర్యం పితృసంబంధి రిక్థం ధనం దాయ మర్హతి.
అత్ర పత్నీషు విద్యమానాసు విభక్తస్యాపుత్త్రిస్యవిత్తం పత్న్యాదయో గృహ్ణీయురితి 'పత్నీదుహితర' శ్చేత్యాది వచనబలాత్, విజ్ఞానేశ్వరే. పత్న్యాదీనాం ధనగ్రహణే ప్రతిపాదితమేతత్. తత్కథం పత్నీం పరిహృత్య గరాభభావే ధనస్య రాజగామిత్వం ప్రతిపాదిత మితినాశంకనీయమ్. విజ్ఞానేశ్వరాదిభ్యఃపూర్వైఃధారేశ్వరాదిభిఃఁఁఅదాయికం రాజగామి యోపిదభృత్యోర్థ్వదైహికమ్. అపాస్య శ్రోత్రియద్రవ్యం శ్రోతియేభ్య స్తదర్పయేత్. అన్యత్ర బ్రాహ్మణాత్కింతు రాజాధర్మపరాయణఃతత్ స్త్రీణాం జీవనం దద్యాదేషదాయవిధి స్స్మృతఃఁఁ ఇతి అపుత్త్రిక ధనస్య రాజగామిత్వం ప్రతిపాదితమ్. అత స్తథానీంతనే నానేన కవినా తదాఖ్యానుసారేణ ఇత్థముక్తమిత్యనుసంధేయమ్.
చూ. శాకుంతలము. కుమారగిరిరాజీయోపేతము పుట. 166.167.

వేమునినాఁటికింకను నాతతికాలాదికమునుగూర్చిన ప్రసంగము పరంపరాగతముగ నుండి యుండవచ్చునుగాన, అట్టి వినికిడినిబట్టియుఁ, పై ప్రామాణ్యమునుబట్టియుఁ దనవ్యాఖ్యానమున కాటయవేముఁ డట్లు వ్రాసియుండవచ్చును.

వ్యాఖ్యాతలలోఁ గొంద ఱారంభమునఁ దమ పాండిత్యప్రకర్షనుఁ దెలుపుటకై విపులముగఁ జర్చించి రానురాను సంగ్రహముగ రచింతురు. ఈతఁడును మల్లినాథుఁడును ఉపక్రమోపసంహారములం దెల్లెడలను సమానముగనే వ్యాఖ్యచేసి యున్నారు. వైఖానసకులతిలక శ్రీమాన్ శ్రీనివాసాచార్యులుగారు తమ శాకుంతల వ్యాఖ్యానమున నాలుగంకములవఱకు విపులముగ :విశేషణసార్థక్యములనుఁ దెలిపియున్నారు. తరువాతి యంకములందంతటి విపులత గానరాదు. కాళిదాసుని వాక్యములలోని కొన్ని పదములు విశేషార్థములనుఁ దెలుపునవి, కొన్ని తెలుపనవియు నుండుననుట కెవ్వరు సమ్మతింతురు?

మఱియొక సంగతి శ్రీనివాసవ్యాఖ్యకుఁ జాలవఱకుఁ గాటయవేముని వ్యాఖ్య యాధార మనవచ్చును. కారణమేమనఁ జాలవఱకు నిందలి వాక్యములు, నందలి వాక్యములు తుల్యములే. పోనీ శ్రీనివాసవ్యాఖ్య కాటయవేమునివ్యాఖ్యకంటఁ బ్రాచీనమందుమా? అదియుఁ బొసఁగదు. అటనటఁ గాటయవేమునఁడుఁ దెలిపిన వ్యాఖ్యానాంశము లీవ్యాఖ్యానమున ఖండింపబడుచు వచ్చినవి.[13] కావున శ్రీనివాసవ్యాఖ్య యర్వాచీనమే రాఘవభట్టు మున్నగువారు రచియించిన వ్యాఖ్యలయం దిట్టిపోలిక గానరాదు. కాటయవేమునఁడు సూక్ష్మముగఁ దెలిపినవానిని విపులీకరించినతావులును బెక్కులు శ్రీనివాస వ్యాఖ్యయందుఁ గలవు. వానిలోఁ గొన్నిటి నిటఁ జూపువాఁడ.

ప్రథమాంకమున—రాజా- 'అలమన్యథామాం సంభావ్య రాజ్ఞి పరిగ్రహాయమ్,

అను వాక్యమునకు—

అస్మా నన్యథా సంభావ్య అలం-రాజేతి నమన్తవ్యమ్. పరిగృహ్యతే స్వీక్రియతే ఇతి పరిగ్రహః. స్వపరిగ్రహమిద మంగులీయకం రాజ్ఞస్సంబంధి ఏవంమన్తవ్యమితి శేషః. అనేన రాజరాజకీయయో స్సామాన్యేన సత్యరూపేణైవ వచనేన ప్రచ్ఛాదనం కృతమితి గమ్యతే. కుమారగిరి రాజీయవ్యాఖ్య.

అన్యథా సంభావ్య రాజేతిమత్వా. పరిగృహ్యతే స్వీక్రియతే ఇతి పరిగ్రహః ఇద మంగులీయకం రాజసంబంధీతినమన్తవ్య మితి శేషః. అనేన రాజరాజకీయ

13. చూ. శ్రీనివాసవ్యాఖ్యానము. షష్ఠాంకము. శ్లో. 2. వావిళ్ళ ప్రతి. పుట. 265.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

స్నానాన్యేన వచనేన పరిచ్ఛాదనం కృతమితి బోద్ధవ్యమ్.

శ్రీనివాస వ్యాఖ్య.

ద్వితీయాంకమున—రాజా-'భగ్నో ఽస్నానాః కృతో ఽస్మిమృగయాపవాదినామాధవ్యేన' అను వాక్యమునకు—

మృగయామపవదతి దూషయతీతి తథోక్తస్తేన-మాధవ్య ఇతి విదూషకస్యనామ.

కుమారగిరిరాజీయవ్యాఖ్య.

మృగయాపవాదినా-మృగయామపవనతే దోషానుక్త్వాదూష యతీతి స తథోక్తః శీలార్థక పరిత్యయేన సార్వకాలికనిందావ్యజ్యతే. మాధవ్య ఇతివిదూషకస్యనామ.

శ్రీనివాసవ్యాఖ్య.

తృతీయాంకమున—"శక్యమరవిందసురభిః..... అవిరలమాలింగితుం పవనః" అను శ్లోకమునకు—

పవనః ఆలింగితుం శక్యమ్ అత్రిశక్యమితవ్యయమ్ అన్యథా శక్య ఇతిస్యాత్ తథా చోక్తం రామాయణే శక్యమంజలిభిః పాతుం వాతాఃకేతకి గంధినః-ఇతి.

కుమారగిరి రాజీయవ్యాఖ్య.

అవిరళం గాఢం ఆలింగితుం శక్యం శక్యమిత్యవ్యయమ్ నచేచ్ఛక్య ఇతి పరియోగస్స్యాత్ తథా రామాయణే ఽపి శక్యమంజలిభిః పాతుం వాతాః కేతకిగంధిన ఇతి.

శ్రీనివాస వ్యాఖ్య.

షష్ఠాంకారంభమున—

నాగరికః నగరే నియుక్తః తత్రనియుక్త ఇతిఠల్ స్వాలః రాష్ట్రియః కర్తేవ్యర్థః మణి ర్బధ్యతే అస్మిన్నితి మణిబంధనం మణిస్థాపనస్థానమ్ తతోగౌరాదీత్వాత్ కీర్ణం లిఖితం నామధేయం యస్య తత్తథోక్తమ్ దక్షిణోరనయోరితినీచ పాత్రిత్వా న్నాగధీ భాషా.

కుమారగిరి రాజీయం.

నాగరికః నగరేనియుక్త ఇతి నాగరికః. తత్రనియుక్తఇతి ఠప్రత్యయః. నగర పాలక ఇతి యావత్ తస్యస్యాలః. పత్నీ భార్యా మణిర్బధ్యతే అస్మిన్నితి మణిబంధనం. మణిస్థాపనస్థానం. తతోగౌరాదీత్వాత్కీర్ణం వ్యక్తం నామధేయం దుష్యన్తస్యేతి తథోక్తం. దక్షిణోరతి నీచపాత్రత్వా న్నాగధీ భాషాపరియుక్తా. —శ్రీనివాసవ్యాఖ్య.

ఇట్టి పోలికలింకను ననేకములు గలవు. విస్తరభీతిచే విడచినాఁడను. దీనినిబట్టి శ్రీనివాసవ్యాఖ్యానమునకుఁ గాటయవేమని వ్యాఖ్య విశేషముగ నుపకరించినదని చెప్పక తప్పదు.

కుమారగిరిరాజీయముతోఁ గూడిన శాకుంతలనాటకమును జదివి జర్మనీదేశమున విఖ్యాతపండితుఁడగు 'గెయిటీ' అనునాతఁడు తాండవమొనర్చెనని చరిత్రకారులు వ్రాసియున్నారు. నిక్కముగఁ బరికించినచోఁ గాళిదాసుని హృదయముఁ జూఱఁగొని కాటయవేముఁడు రచించిన వ్యాఖ్యాత్రీయము సహృదయుల హృదయములను దాండవింపఁ జేయదగియే యున్నది.

ప్రాచీనాంధ్రప్రభువులలో నెవరేని గ్రంథకర్తలన్నవెంటనే నాకర్తృత్వముఁ దదాస్థానకవులకో, పండితులకో యంటఁగట్టుటయే తఱుచుగఁ దటస్థించుచు వచ్చినది. కాని, కాటయవేముని వ్యాఖ్యానములకుమాత్రము నేటిఁదనుక నట్టి యపవాదము బయలుదేఱియుండలేదు. కాళిదాసుని రూపకత్రీయమునకుఁ గాటయవేముఁడు వ్యాఖ్య రచియించినట్లందఱు నైక్యకంఠ్యముగ నొప్పుకొనియే యున్నారు. ఆంధ్రుల కిదియొక మహాభాగ్యమే.

కావున మధురమగు ఫణితిని, సరళమగు రీతిని, అన్యూనాతిరిక్తముగ రచియించిన యీ రూపకవ్యాఖ్యాత్రీయమును బాఠకులు సహృదయతతోఁ బరికించి, కాటయవేముని వైదుష్యమును గనుఁగొని యానందించెదరుగాక యని యాశించుచున్నాఁడను.

ఓమ్, శమ్.

శివలీలావిలాసము.

నిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ.

1. రాజమహేంద్రవరమున నేలిన రెడ్డిరాజులచరిత్రమును తెలిసికొనుటకు నాధారములైన ప్రాచీనాంధ్రకావ్యములలో శివలీలావిలాస మొకటి. ఇది నిశ్శంకకొమ్మ నాత్యునిచే రచియింపఁబడినది. శ్రీనాథ మహాకవి కాశీఖండమునకుఁ గృతిపతియగు వీర భద్రారెడ్డితమ్ముఁడగు దొడ్డారెడ్డి కీగ్రంథమంకితముగా వెలయుచున్నది. కావున నాంధ్ర వాఙ్మయమున [1]"శ్రీనాథ యుగము"న బుట్టిన గ్రంథములలో నిదియు నొకటియై చారిత్రికముగ, సారస్వతముగ మనకెంతయు నుపయోగపడుచున్నది.

2. అయినను వాఙ్మయాభిమానులదురదృష్టమువలన నీగ్రంథమంతయుఁ బూర్తిగ లభింపలేదు. మొదటి రెండాశ్వాసములు మాత్రమే లభ్యమైనవి గ్రంథావతారికయందు దైవస్తుతి, కవిస్తుతి మొదలగు భాగములు లేవు. కాని యదృష్టవశమున వంశక్రమ మునుండి మాత్రము క్రమముగనే యున్నది. ఇందులనుఁ గొన్ని పద్యము లచ్చటచ్చట నసంపూర్ణముగా నున్నవి. అయినను నాకాలమునఁ బుట్టి శ్రీనాథాదిమహాకవుల గ్రంథ ములఁదోడ్పాటున నిందుల చారిత్రకవిషయములు కొన్ని సమన్వయింపవచ్చును. కావున సీమాత్రము దొఱికినదియు మనభాగ్యమే.

ఈరెండాశ్వాసములును బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు సంపాదించిరి. ఈవ్యాసమున కాధారమైనది వారివ్రాఁతపుస్తకపుమాతృకకుఁ బ్రతికయే.

3. శివలీలావిలాసమున దొడ్డారెడ్డి వంశక్రమ మిట్లు వర్ణింపఁబడినది— "శ్రీ తరుణీశపాదసరసీరుహాదేశమున నొక నిర్మలవంశము సంభవించెను. అందు దేసటులత్యు దారులైరి. ఆవంశమున దొడ్డజనపాలుఁ డనేకరాజులనొక జన్మించెను. ఆతనిభార్య జన్నమాంబ. ఈ దొడ్డ జన్నమాంబాదంపతులకు 'అల్లాడ క్షితిపతి' జన్మించెను. అల్లాడ రాజు చోళభక్తిక్షితీశ్వరునిపుత్త్రియు భీమలింగమనుజేశ్వరునిపుత్త్రికయునగు వేమాంబి కనుఁ బెండ్లియాడెను. అల్లాడరాజునకు వేమాంబవలన వేమ, వీరభద్ర, దొడ్డ, అన్న

---

1. శ్రీనాథ యుగమనగా క్రీ.శ. 1350 నుండి క్రీ. శ. 1500 వఱకునని వాఙ్మయచారిత్రకవిశారదు లభిప్రాయము.

యులు' అను నలువురు కొడుకులఁగాంచెను. వారిలో మూఁడవవాఁడగు దొడ్డరాజు శివలీలావిలాసకృతిపతి".

4. పైని యుద్ధరించిన విషయము స్పష్టముగ నుండుటకై వంశవృక్షమిందిగూర్చ నిచ్చుచున్నాఁడను.

(దేసటివంశమున)

దొడ్డ-జన్నమాంబ

|

అల్లాడ-వేమాంబ

|

వేమ	వీరభద్ర	దొడ్డ	అన్న
	(కాళీఖండకృతిపతి)	(శివలీలావిలాసకృతిపతి)	

(వేమాంబ భీమలింగరాజు కూతురైనను నామె చోళభక్తిరాజు పొత్తిగాఁ బేర్కొనుట నాకాలమున చోళభక్తిరాజునెడల గలిగిన గౌరవమే కారణము. ఆతఁడు చాల ప్రసిద్ధుఁడు).

5. కొమ్మన వంశవృక్షమునఁదొలివాఁడగు దొడ్డరాజునుఁగూర్చి చారిత్రికము గ విశేషములఁదెలిపియుండలేదు. తరువాతి యాతని తనయుఁడగు నల్లాడ రాజునుఁ గూర్చి యిట్లు చెప్పియున్నాఁడు.

సీ॥ పెద్ద కోమటివేమ పృథ్వీశు వెను సూచి అతని సంపదనెల్ల నపహరించె
ఖాధిపతిగెల్చి గజపతి దళావిభాళా ఖ్యాన బిరుదంబునలవరించె
వి విభుఁదోలి యొగివాని యిండ్ల పట్టులు దర్పించి బలువుచెరిపె
రసురతాణిఁ బోరనిర్జితుఁజేసి కొల్లపట్టించెఁ దత్కూటములను
గెరలుచుండి తురగ రేవంతు డవఘళురాయుమాన మర్దనాయురాంక
దీప్యమాన నిష్ప్రతిప్రతాప విహారి దొడ్డవిభుని యల్లదొడ్డశౌరి

---

2. శివలీలావిలాసమున కొమ్మన వీరిని దేసటివంశమువారినిగాఁ బేర్కొనినను వీరెవ్వరికిని పేరులచెనుక 'రెడ్డి' అను పదము నుపయోగింపలేదు. మనకు లభ్యమైనగ్రంథమున నీ రెడ్డిశబ్దములేదు. మిగిలినభాగమున ప్రయుక్తమైనదేమో? కొమ్మన వీరినెప్పుడు పేర్కొనినను, 'మనుజవిభుఁడు జనవిభుఁడు' మొదలగు విశేషణములతోఁజెప్పును. శ్రీనాథునిగ్రంథమున వీరికి రెడ్డిపదము చేర్పఁబడియున్నది చూడుఁడు కాశీఖండము. ఎఱ్ఱాప్రెగడ హరివంశమునను నీ రెడ్డిపదము ప్రయుక్తమైనటుల గాన్పింపదు.

ఈ పద్యము నాచేసినసంస్కరణములుకుండలీకరణముగావించి వ్రాయుచున్నాను. అప్పకవీందుల చారిత్రకవిషయములించుక గ్రహించుట కవకాశమున్నది.

సీ. పెద్ద కోమటివేమ పృథ్వీశు వెనుసూచి యతని సంపదలెల్ల నపహరించె
(కటకా(ళా)ధిపతిగెల్చి గజపతిదళవిభాళాఖ్యాన బిరుదంబునలవరించె
(ఒడ్డాది(వి)విభుఁదోలి యొగివాని యిండ్లెల్ల పట్టులుద్రవ్వించి బలువుచెఱిపె
(ధారా(ర)సురత్రాణుఁ బోరనిర్జితుఁజేసి కొల్లవట్టించెఁదత్కూటములను
గెరలుచుండి తురగరేవంతుడవఘళ రాయమాన మర్దనాయకాంక
దీప్యమాన నిష్ప్రతిపక్షతాపవిహారి దొడ్డవిభుని యల్లదొడ్డనౌరి

అల్లాడరాజునుఁగూర్చిన విషయములఁ గొన్ని చారిత్రకముగ సరిపోవుచున్నవి.

1. ఈతఁడు క్రీ.శ. 1400-1420 వఱకు కొండవీటి నేలిన రెడ్డిరాజును శ్రీనాథ మహాకవి కాశ్రీయదాతయునగు పెద్దకోమటి వేమారెడ్డిని జయించినట్లు అల్లాడరెడ్డి కోరుమిల్లి శాసనమిట్లు తెలుపుచున్నది.

శ్లో. జిత్వానల్పవికల్పకల్పితబలం తంచాల్పఖానుంరణే
మిత్రీకృత్యసమాగతం గజపతింకర్ణాటభూపంచతం
హత్వాకోమటివేమసైన్యనికరం భూయోపి రామేశ్వరాత్
రాజ్యం రాజమహేంద్రిరాజ్యమకరో దల్లాడభూమీశ్వరః.

(కోరుమిల్లిశాసనము)

ఒడ్డాదిని యల్లాడరాజు జయించినట్లు కాశీఖండమందలి యీ క్రిందిపద్యము తెలుపుచున్నది.

మ. జయధాటీసమయంబులన్ విలయజంఝూమారుతాడంబర
స్మేయహరిప్రవిజృంభమాణ ఘననిస్వానోగ్రభేరీస్వనం
బయియొడ్డాది భయంకరోడ్డమర శౌర్యంబైన శ్రీరెడ్డి దొ
డ్డయు యల్లాడనృపాలునకు బట్టల్లాడుదిక్చక్రముల్. 1-29

తక్కినవిరెండును కొంతవఱకు నతిశయోక్తులేకావచ్చును. లేక తొలుతవారి రాజ్యమునఁగల ప్రదేశముల బట్టుకొనునప్పుడు వారినోడించి యావెనుక వారితో మైత్రి పొసగియుండవచ్చును.

6. అల్లాడరెడ్డివెనుక వేమభూపాలుని పట్టాభిషిక్తుఁ తెలుపఁబడియున్నది.

ఉ. ఆరఘురాముఁ డాశ్రీదరసమగ్రతలంకవిభీషణు(న్ యాశం
బారగనిల్పి రాజ్యమహనీయతుఁజేసిన పోలెఁ వేమయ)

క్ష్మాధీశ్వరఘురాముఁడాశ్రితుని సంగరభూమిని బుంగశైలారి శృం
గారపుకోట నిల్పుడె తగన్ శరణాగతరక్షణాంకుఁడై

♦ శృంగారంకోటను బుంగరాజాకాలమునఁ బరిపాలించుచుండె ననుట మనకుఁ గొత్తవిషయము.

కాని యీశృంగారంకోటను దొడ్డరాజు జయించినట్లు కాశీఖండమున నిట్లు చెప్పబడి యున్నది.

శా. ఔరా! అల్లయరెడ్డి దొడ్డవసుధాధ్యక్షుండు ధాటీచమూ
భేరీభాంకృతిఘోరఘోషము నటించె నిర్భేదించె నొడ్డాది శృం
గారంకోటయు లోతగడ్తయును నుద్ఘాటించె సత్యుద్ధతిన్
క్షీరాంభోధితటంబున స్ఖలిపె దిక్కీమాజయస్తంభముల్.

ఇచ్చట 'అల్లయరెడ్డి దొడ్డ' అనుదానికి బదులుగా దొడ్డయరెడ్డి యల్లడని యుండఁదగును. అల్లయరెడ్డి నందనుఁడు దొడ్డారెడ్డియే కదా శివలీలావిలాస కృతిభర్త. వాస్తవముగ దొడ్డారెడ్డి జయించినచో నావిషయము కొమ్మన తనగ్రంథమునఁ జెప్పకుండునా? తన కృతిపతినిఁగూర్చిన యంశమే విడుచునా. కావున లేఖకప్రమాదముచే నిట్లయ్యెనని యూహింపదగును. ఇంతియకాక వేమరా జనేక రాజులను, రాజ్యములను జయించెనని యిట్లు చెప్పఁబడియున్నది.

మా (రా) కవరపువానమనుజవల్లభు నోర్చి పల్లవక్షినయనోద్భాసితయుగుచు
నందపురేశ్వరు నళువార్చి యూగఢాంధకార జగజ్జోతి కరణియగుచు
రంప యిమ్మడి రాజు సొంపుమా నెన్నిక.....

గీ. మాడియములఁ, ధరణిపులగెల్చి తత్తదుద్దండబిరుద
సముదయములెల్లఁ దన యధీనములుగాగ, వెలయునల్ల భూపాలకవేమవిభుఁడు.

ఇందు మొదటిపాదమునఁ గల మాకవరమున వానరాజును పారఁదోలి పల్లవో జ్జ్వలవంశ్యుఁడగు పురుషోత్తమునఁ డనురాజునకుఁ బట్టముఁగట్టెనని కొమ్మన యిట్లు చెప్పుచున్నాఁడు.

అలఘుం డల్లయవేమభూవిభుఁడు రాయస్థాపనాచార్యుఁ డిం
పలరం మాకవరబునందు శుభరాజ్యప్రాప్యుగా పల్లవో

♦ శృంగారంకోట నేఁడు శృంగవరపుకోటగాఁ బరగుచున్నది. విశాఖపట్టణమండలమున విజయనగర మునకు 20 మైళ్లదూరమునన్నది.

జ్వలవంశ్యుం బురుషోత్తమాఖ్యునిడి విశ్వస్తుత్యకృత్యంబునన్
విలసిల్లెం బ్రతియెవ్వరవ్విభునకున్ విశ్వంభరామండలిన్.

మాకవరము విశాఖపట్టణమండలమున నరసీపట్నము తాలూకాయందు కలదు. ఇది మాడుగులకు నఱ్ఱోసుదూరమున గలదు. మాడుగులే సప్తమాడియములు.

మాకవరమున నల్లాడరెడ్డి జయించిన సంగతి శ్రీనాథమహాకవి కాశీఖండమున నిట్లు వక్కాణించి యున్నాఁడు:

మ. కొనియెఁ కంచుకముల్ సముద్భట నటత్ ఘూర్ణీభటప్రౌఢిఁ గై
కొనియెఁ వేడుక జీడికోట యుహాతక్షోణీశు లల్లాడఁ జే
కొనియెఁ మాకవరంబు లీలమదవత్ ఘూర్ణారిసంహారియై
ఘనుఁ డల్లాడ మహీశు వేమన నిరాఘాటైకఖాటీగతిన్.

పల్లవవంశ్యుఁడగు నీపురుషోత్తమరాజు విశాఖపట్టణమండలమున వీరఘట్టమును పరిపాలించుచుండెను. ఈతనినే మాకవరమున నల్లాడ వేమన నిలిపియుండును. ఈతని కొమారుఁడగు సౌభాగ్యరాజులశాసనము క్రీ. శ. 1420 నాఁటిది శ్రీసింహాచల క్షేత్రమునఁ గలదు. అది ఇది.—

స్వస్తి శ్రీ అవ్యాత్ కరీంద్రరిపుభూధ (ద) రనాయకస్య శ్రీపల్లవాఖ్యకులజాత మహీపవర్యం। సౌభాగ్యదేవమనిశం నతతం నృసింహపుత్రకళత్ర సహితం ద్విజ పారిజాతం] శ్రీ శకవరుషంబులు 1342-వ గునేంటి జ్యేష్ఠ శుక్ల 10 మిధుదవరాననువీరగోట పరిపురుషోత్తమరాజులకొడుకు భారద్వాజగోత్రుండైన సౌభాగ్యదేవరాజులు తమకు సుకృతంగాను శ్రీ నరసింహనాథ్యునికి నిత్యం సమర్పించెను.

ఈవేమారెడ్డి తనతమ్ముఁడగు వీరభద్రారెడ్డికి రాజమహేంద్రి నగరరాజ్యము పట్టముగట్టినట్టును, దానాతనికి సహాయుఁడైనట్టును కొమ్మన యిట్లు చెప్పియున్నాఁడు.

ఉ. తేజమెలర్ప నవ్వసుమతీవర శేఖరుఁ డొప్ప సర్వ ధా
త్రీ జనరక్షణక్రమధురీణుని తమ్ముని వీరధీమణిన్
రాజమహేంద్రనామనగరంబునఁ బట్టముకట్టె నంచిత
శ్రీజయకీర్తి సౌరభవిశేషవిజృంభిత దిక్కమేతుఁడై.

(South Indian Inscriptions Vol. VI No. 1101. Simhachalam Inscriptions Page 443) పురుషోత్తమరాజును నాతని భార్యయగు మదనరేఖయు శ్రీ సింహాచలస్వామికి సమర్పించిన శాసనములందు గలవు.

రాజమహేంద్రవరమునేలిన రెడ్డిరాజులలో నల్లాడరెడ్డితనయుఁడు వేమారెడ్డి శ్రీసింహాచలక్షేత్రమున శాసనమువేయించెనని నిశ్శంక కొమ్మనతనశివలీలావిలాసమునం దిట్లు చెప్పియున్నాఁడు.

"సీ. ఉత్తవేళల పోడశోపచారంబుల, శివునిచిత్తంబు రంజితముసేయుఁ
బ్రతివత్సరంబు నుద్భటవసంతోత్సవ, శ్రీలదిక్చయము వాసితముసేయు
దయతోడిచూపుల [నయరీతిని] ంబదా, నత నృపాలురఁ బదోన్నతులఁజేయు
హోమాదిక్రియామహాత్మ్యంబున, విప్రుల నతిదశాన్వితులఁజేయు
ననినఁ గొనియాడఁదరముగా దతని మహిమ, ప్రకట సింహాచలోత్తర భాగవిఖత
వివిధ జయశాసనాకర విసరకరస, మిద్ధగుణుఁడల్లవిభుని వేమేశ్వరుండు"

సింహాచలమున నీక్రింది యుదాహృత శాసనమట్టి శాసనమని నేను తలఁచు చున్నాఁడను.

శుభమస్తు। రస శరగుణ శశిపరిమిత శకవర్షానంద్దనభసి సితపక్షే
భౌమచుద్దశ్యాం శ్రీవేమేందోర్ దేవవిపక్షధనమముచత్
అల్లమితిపవేమేందర్గిః స్వకరస్థ మదాత్కరం
దేవేభ్యవ విపక్షభ్యః కాళింగ్గంస్వభుజోజ్జితం
దేవానాంబ్రాహ్మ[ణా]నాంచ్చ పుర్వం పూర్వగతంకరం
వేమేందోర్ దానశౌండ్డోయం పక్ష్మ[త్యా]దద్దానవారిణో

స్వస్తిశ్రీ శకవరుషంబులు గఁ3౫౬ అగు నేఁటి ఆనంద సంవత్సర శ్రావణ శు గర
మ। అల్లాడరెడ్డింగారు కుమారుండైన వేమారెడ్డింగారు తమకు రాజ్యాభివృద్ధిగానున్న, ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిగానున్న, పుత్ర ప[పు]త్రాభివృద్ధిగానున్న, స్వభుజార్జితమైన కలువపల్లి, ఒడ్డాది, పొట్నూరు, సైతమైన స్థలాలకుం జెల్లిఉళ్ళంగల దేవ బ్రాహ్మణశీమలకుం జెల్లి అగ్రహారాలకును, ఖండికలకును పూర్వము నుండుకున్న మటియాదర్గిమానం బెట్టిరి. ధర్మం శ్రీవైష్ణవరక్షశ్రీక్షేంజేయును దరాపోశి పూర్వా ననుతారుపాలించి దేశాలంగల దేవబ్రాహ్మణశీమల అగ్రహారలఖండికలతోటి మరియా దాగ్రిమాననే ఆశంద్రార్కస్థాయిగానుమానిరి మంగళ మహా శ్రీ శ్రీ.

(దక్షిణహిందూదేశ శాసనసంపుటము VI. పుట. 471. నెం. 1168 రు.).

పైశాసన మాస్థానమండపమున నుత్తరద్వారముపైని చెక్కబడియుండుటచేతను 'సింహాచలోత్తరభాగలిఖిత' అని కొమ్మన చెప్పియుండుటచే నిదియే యాతఁడు సూచించి

యుండునని తెలియుఁదగియున్నది. ఈశాసనకాలము రస-6, శర-5, గుణ-3, శశి-1 శాకాబ్దములు 1356 అనఁగా క్రీస్తవమానము 1434 అగుచున్నది. కాగా శివలీలా విలాసము క్రీ. శ. 1434 సంవత్సరమునకు వెనుకనే రచియింపఁబడిన ట్లూహింపఁదగి యున్నది. వేమారెడ్డి 'స్వభుజార్జితమైన' కాళింగదేశమని శాసనమునఁ జెప్పఁబడియుం ఘటచే కలువపల్లి, పొట్నూరు, ఒడ్డాది మున్నగుస్థలములనాతఁ డింతకుముందు కొలఁది కాలముక్రిందటనే తనపరాక్రమముచే జయించెనని తెలియుచున్నది.

7. వేమారెడ్డి తరువాత రాజమహేంద్రవరమును నొక పెద్ద గద్యతో వర్ణించి వీరభద్రారెడ్డిఁగూర్చి కొమ్మన కొంత ప్రశంసఁ గావించెను. ఇందులో చారిత్రక విష యము లేవి లేవు.

8. ఆపైని కృతినాయకుఁడగు దొడ్డరాజు ఈతఁ డిరువదినాల్గు మూళ్ళ నిడుపు గుబ్బముచే దాఁటించినట్లు కొమ్మన యిట్లు చెప్పినాఁడు.

మ. అరరే అల్లయ దొడ్డభూవిభుఁడు వాహారోహ రేవంతుడిం
పరుదాఁకన్వడి మూలగూరి కడ వాహ్యాళిస్థలిన్ రాజకుం
జరసింహంబను వారువంబును యదృచ్ఛాలీల దాఁటింపఁడే
తిరమై యిర్వదినాల్గుమూళ్ళ నిడుపు త్సేకంబుచే యొత్తుగ.

ఈవిషయమును శ్రీనాథమహాకవి తనకాశీఖండమున నిట్లు ప్రస్తావించియున్నాడు.

మ. హరిదాఁటించెఁ బురోపకంఠమున వాహ్యాళి ప్రదేశంబునన్
దరుదై యళ్ళయరెడ్డి నందనుఁడు దొడ్డయ్యక్షమాధీశ్వరుం
డిరువెన్నాలుగుమూళ్ళ మేరయని గోసిగ్గింపగాఁ నెలయ
ద్ధరణీనాథుని కీర్తిదాఁచె కడు నుద్దండించి బ్రహ్మాండమున్.

కాశీఖండము.

ఈతఁడు ఘోడియరాయ భీమేశ్వర మహాదేవుని శిష్యుడు. ఈ మహానీయుఁడు రాజమహేంద్రవరమునేలిన రెడ్డిరాజుల వంశగురువు. ఈతఁడు పట్టిసక్షేత్రవాసి. ఈతని ప్రశంస శివలీలావిలాసమున నిట్లు కలదు.

క. వీరల వంశగురుండును
దారగుణోత్తరుఁడు నగుచు తత్త్వమహత్త్వం
శ్రీరుచి ఘోడియరాయప
దారూఢుఁడు భీమదేశికాధిపుఁ డొప్పున్.

సీ. అవిర ళైశ్వర్యమహత్త్వ సంపన్నత
మాళెన బాసట మలయువాఁడు
సంశ్రిత రక్షణాస్థా పరిపూర్ణత
నాభామహోజ్జ్వలు ననువువాఁడు
వేదశాస్త్రేతిళ విద్యానిరూఢత
వదన సరస్వతి వడువువాఁడు
వివిధాన్న వితరణ.....
చరణే సమీహిత సమతవాఁడు
తగుఁ బ్రశంససేయు దండచ్యున్మద నిభం
జనుఁడు వినయు వినతమణి కిరీట
ధ్వనిఁ సమంచితుఁడు ఘోడియు రాయాంక
గుణుఁడు భీమదేవ గురువరుండు.

మ. నిపుణత్వంబున బ్రస్తుతింపవలయున్ శ్రీవీరభద్రాచలా
గ్రిపుదివ్యాతత భర్మ్యహర్మ్యతల జాగద్వీరభద్రా.....
.....సంపూర్ణ భీమేశ్వరున్
త్రిపురారీంద్ర గురూత్త మాత్మభవునిం దేవేంద్ర కోలాహలున్.

ఆశ్వాసాంతపద్యములలో ద్వితీయాశ్వాసాంతమునఁ బంచారామప్రశంసకలదుఁ పంచారామ ప్రశంస భీమఖండమునఁ గలదని విమర్శకులకుఁ దెల్లమే.

ఈవిధముగ శివలీలావిలాసమునందలి చారిత్రక విషయములు సమకాలికుల గ్రంథములతోడను శాసనములతోడను సరిపోవుచున్నవి. ఇఁక గ్రంథవిషయము.

శివలీలావిలాసమున ముప్పదియాఱు శివలీలలు వర్ణింపఁబడినవి. శివలీలలనుఁ బంచవింశతి లీలలుగాఁ బాల్కురికిసోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమున వెలయించినాఁడుఁ గొమ్మన శివలీలా విలాసకృత్యాదినాలీలల నిట్లు పేర్కొనినాఁడు.

1. శివుఁడు సచ్చిదానంద రూపంబునవెలుఁగుట, 2. యదృచ్ఛాప్రకృతి సంబంధమునఁ బురుషత్రయభంగి నంగీకరించుట, 3. సృష్టికర్తయై భాషాధిపుఁ బ్రబోధించుట, 4. ప్రజాభివృద్ధికై సతీపరిగ్రహణము, 5. గజముఖ పట్టాభిషేకము, 6. చంద్రధారణము, 7. ధర్మపురుషతపోవిభవంబున కలరి వాహనముగావించుట, 8. భృంగిరిటి కాత్మీ

యనర్మసఖిత్వమొసఁగుట, 9. గంగధారణము, 10. యమ గర్వభంజనము, 11. జలం ధరవధ, 12. దారుకావనవిహారము, 13. హాలాహలభక్షణము, 14. సుదర్శనదానము, 15. దక్షిణామూర్త్యవతారము, 16. దక్షుని యాపిర్యంబులకు దుఃఖితుగాఁ జేయుట, 17. మన్మథదహనము, 18. పటుభావంబున గిరిజభావముఁ దెలియుట, 19. ఆమెనిష్ఠ మెచ్చి యామెనుఁ బెండ్లియాడుట, 20. తారకవధోద్యోగము, 21. కుమారు నుత్పా దించుట, 22. శతమన్యువిభవంబున కలుగుట, 23. ఉపమన్యు గరుణించుట, 24. త్రిపు రాసురసంహారము, 25. విరించి శిరఃఖండనము, 26. విరించిని భిక్షాటనమునకుఁ బంపుట, 27. నందకుని కాలభైరవునిచేఁ జంపించుట, 28. దక్షాధ్వరధ్వంసము, 29. మృత్యువును జయించుట, 30. అర్ధశరీరము నంగీకరించుట, 31. శరభావతారము, 32. చండీశ్వర పరిసాదము, 33. త్రివిక్రమ కంకాళధారణము, 34. కిరాతవేషము, 35. పాశుపతాస్త్ర దానము, 36. ఊరులింగరూపమున విలసిల్లుట.

ఉపలబ్ధమగు గ్రంథములోఁ బదునొకండవ లీలయగు జలంధరునివధతో ద్వితీ యాశ్వాసము ముగియుచున్నది. ఆపై నెంతగ్రంథమున్నదో యెఱుఁగరాదు. శివలీలా విలాసమున గణాధిపతిజననము నన్నిచోడదేవుని కుమారసంభవమునందలి గణాధిపజన నమువలెనే వర్ణింపఁబడియున్నది. కేవలము పౌరాణికముగ ననఁగా నలుఁగుపిండి బొమ్మకుఁ బ్రాణప్రతిష్ఠగావించి విఘ్నేశ్వరునిగా వెలయుచుంటఁగాక, పార్వతీపరమేశ్వ రులు గజరూపములతోఁ గ్రీడింపఁ గజాననుఁడుత్పత్తియైనట్లు శివలీలావిలాసమున వర్ణిం పఁబడినది. కొమ్మనకు ముందు నన్నిచోడదేవుఁ డిట్లే గజాననోద్భవము వర్ణించినాఁడు.

నన్నిచోడుఁ డీవిషయమును 'సుప్రభేదాగమ' మను నాగమగ్రంథమునుండి గ్రహించియున్నాఁడు. కొమ్మన నన్నిచోడనినుండి యీవిషయము గ్రహించియున్నాఁడు. శివలీలావిలాస మంతయు లభ్యమగునేని యాంధ్రశైవవాఙ్మయమునకు నది యొక నూతనాలంకారముగా విలసిల్లును.

కుమారగిరిరెడ్డి నూతన అనపర్తి తామ్రశాసనము

(శా॥ శ॥ 1312 క్రీ॥ శ॥ 1390)

రాళ్లబండి సుబ్బారావు, ఎం.ఎ ,ఎల్.టి., ఎం.ఓ.,యూస్.

చరిత్రోపన్యాసకులు, సర్కారుకళాశాల.అనంతపురం.

కొన్ని సంవత్సరములక్రిందట ఈ పట్టణమునకు సమీపముననున్న కోరుకొండ గ్రామమున దొరికిన రెడ్డిరాజుల తామ్రశాసనపు రేకులు కొన్ని నాకును, కొన్ని నా మిత్రులు భావరాజు వెంకటకృష్ణారావునకును దొరకగా వాటిని పరిశోధించి ప్రతిబింబములతో సహా వాటినిగూర్చి మే ముభయులమును మా ఆంధ్రచేతిహాస పరిశోధకమండలి త్రైమాసిక పత్రికలో ప్రకటించితిమి. ఇదివరలో తెలుగున ప్రకటింపబడమి, ఇప్పుడీ రెడ్డివర్ధంత్యుత్సవ సంచికయందు దీనిని ప్రకటించడమైనది.

ఈ దానశాసనకర్తయగు కుమారగిరిరెడ్డి క్రీస్తుశకము 1382 మొదలు 1403 వరకు తూర్పు ఆంధ్రదేశము నేలెను. ఈతని భావమరదియు, కళింగదేశమును సింహాద్రి పర్యంతము జయించినట్టియు, కాటయవేమా రెడ్డి దానశాసనములు మరిరెండుకూడా దీనితోపాటు కోరుకొండగ్రామమున దొరికినవి. కాటయవేముడు కుమారగిరిరెడ్డికి ముఖ్య మంత్రియు, సేనాధిపతియునై ఆతనిని కొండవీడు సింహాసనమున సుస్థిరముగ ప్రతిష్ఠా పించెను. మరియు వాయువ్యమూలనున్న భామిని సుల్తానులును, ఈశాన్యమూలనున్న తూర్పు గాంగ రాజులును, నైరృతిమూలనున్న విజయనగరరాజులును, పశ్చిమదిశను రాచకొండను పరిపాలించుచున్న వెలమరాజులును, కొండవీడురాజ్యమును కబళింప జూచుచుండగా కాటయవేముడు వారినందరిని పారదోలి గోదావరికి ఉత్తరమునను, సింహాద్రికి దక్షిణముననున్న కళింగదేశమును జయించి, దానిని రెడ్డిరాజ్యముతో కల్పి యుండుటచేత కుమారగిరిరెడ్డి ఆభాగమునకు రాజధానియైన రాజమహేంద్రనగరమున తన కుమారుడైన రెండవ అనపోతరెడ్డిని రాజప్రతినిధిగా నియమించి, కాటయ వేముని రాజ్యసంరక్షకునిగా నుంచి, అనపోతు అకాలమరణానంతరమున రాజమహేంద్ర నగరము రాజధానిగాగల సింహాద్రి పర్యంత భూభాగమును కాటయవేముని స్వతంత్ర పరిపాలనమునందుంచివేసెను. గనుకనే రాజమహేంద్రినగరమునకు చేరువనున్న కోరు కొండ గ్రామమున కుమారగిరి శాసనముతోపాటు కాటయవేముని శాసనములుకూడ రెండు దొరుకుటకు కారణమైనది.

ఈ శాసనము 11 అంగుళములు పొడవు. 5 అంగుళములు వెడల్పుగల్గిన 5 రాగి రేకులమీద చెక్కబడినది. ప్రతిరేకునకు ఎడమప్రక్కనున్న రంధ్రముగుండా రాగి కడియమును తొడిగి, దాని కొనలు ఒక ముద్రియం దమర్చబడినవి. ముద్రిమాత్రము మాత్ర దొరకలేదు. రేకుల అంచులు రేకులమీదనున్న వ్రాత అరిగిపోకుండ కొంచము పైకి ఎత్తబడినవి. వ్రాత మొత్తముమీద బాగుగనేయున్నది. శాసనపుభాష సంస్కృతము. కాని 14-వ శకాబ్దపు తెలుగులిపితో వ్రాయబడినది. 84 పంక్తులు గలవు. అక్షరములన్నియు ఒకే లేఖకునిచేత వ్రాయబడినట్లు కనబడదు. ఇప్పటి అక్షరములవలెగాక తలకట్లు, గుడియు వేరువిధముగా వ్రాయబడినవి. ఎ, ఏలకు, ఒ, ఓలకు, ద, ధలకు, డ, ఢలకు భేదము కనపర్చకపోవుటచేత సందర్భమునుబట్టి మనము సరిగా తెలుసుకొని వ్రాయవలసియున్నది. రేఫము వలపలగిలుక వల్ల చూపబడినది. పాదాంతమందు "మ" కారపు పొల్లునకు బదులుగా అనుస్వారమే అనేకచోట్లవ్రాయబడినది. శాసనమంతయు చక్కని సంస్కృతశ్లోకములచేత నలరారుచున్నది. దానముచేయబడిన గ్రామము యొక్క పరిహద్దులుమాత్రము తెలుగుభాషయందే ఇవ్వబడినవి.

కుమారగిరిరెడ్డియొక్క తామ్రశాసనము ఒక్కటైనను ఇదివరలో దొరికినట్లుగాని నాకు తోచదు. ఇదే మొదటిశాసనము. గనుకనే దీని ముఖ్యత. చారిత్రిక ముఖ్యత కూడ చాలగలదు. కుమారగిరికాలమున కళింగదేశము కాటయవేమారెడ్డిచేత జయింపబడినట్లును, రాజమహేంద్రినగరము ఆ జయింపబడిన దేశమునకు రాజధానిగా నియమింపబడినట్లును, ఆ జయము దానకాలమునకు అనగా శక సం॥ 1312కు సరియైన క్రీస్తు సం॥ 1390 కి కొంచము పూర్వమునగాని ఆ సంవత్సరమునగాని జరిగినట్లును, కుమారగిరికొడుకు అన్నపోతయనియు, దానగ్రామముపేరు "అనుపఱుతి" యనియు, జయింపబడినదేశమునకు అన్నపోతుని రాజప్రతినిధిగాను, కాటయవేముని రాజ్యసంరక్షకునిగాను నియమించినట్లును, రెడ్డిరాజ్యమునకు కొండవీడు రాజధానిగా నుండెనని యు, ఇంకను అనేక ముఖ్య చారిత్రికవిషయములు మనకు తెలియుచున్నవి. ఈ శాసనకాలమునకుముందే కుమారగిరితో తనరాజ్యమునకు దక్షిణ, పశ్చిమ, పశ్చిమోత్తర దిశలందున్న రాజులు సఖ్యము చేసుకొనిరనియు, ఉత్తరతూర్పు దిశనున్న కళింగ రాజు మాత్రము వైరముబూనియుండుటచేత అతని నోడించుటకు తన భావమరదియగు కాటయవేముని బంపగా ఆతడు సింహాద్రి పర్యంతప్రదేశమునేగాక మహానది వింధ్య పర్యంతప్రాంతములవరకు వ్యాపించియున్న ప్రదేశము నంతనుగూడ జయించెనని తెలియుచున్నవి. ఈ విషయమే శ్రీనాథుడు తన హరవిలాసమున దెల్పెను.

"హరిహరాయ ఫేరోజసహా సురధాణ గజాధిపాధి భూ
వరులు నిజపరిభావ మభివర్ణనసేయఁ గుమార గిర్య ధీ
శ్వరుని వసంత వైభవము సర్వము నొకఁడ నిర్వహించుమా
తిరుమలనాధశెట్టికిని ధీగుణభట్టికి నెవ్వరీడగున్."

మరియు రాజధానియైన కొండవీడునుగూర్చి ఇట్లు వర్ణించెను:—

"పరరాజ్య పరదుర్గ పరవైభవశ్రీల । గొనకొని విడనాడు కొండవీడు
పరిపంథి రాజన్య బలముల బంధించు । గురుతైన యుబుతార్చిడు కొండవీడు
ముగురు రాజులకును మోహంబుబుట్టించు । కొమరుమించినవీడు కొండవీడు
చటుల విక్రమళా సాహసంబొనరించు । కటిలారులకుజోడు కొండవీడు
జవనఘోటక సామంత సరసవీర । భటనటానేక పక్షటగర్వంధ
సింధురార్భటీ మోహనశ్రీలఁ దనరు । కూర్మి నమరావతికిజోడు కొండవీడు.


ఈ శాసనమువట్టియు, శ్రీనాథుని వ్రాతలనువట్టియు, కుమారగిరి వసంతోత్సవములు జరుపుచుండెననియు, అందుచేత వసంతరాయడను బిరుదము పొందెననియు, మరియు వసంతరాజీయమను నాట్యశాస్త్రమును వ్రాయగల్గెననియు, వసంతోత్సవములు జరుపుటకు సుగంధశాల నొకదానిని నిర్మించి దానికవసరమగు ద్రవ్యములను అవచి తిప్పయ్య మొదలగువారిద్వారా తెప్పించుకొనుచుండెననియు, తెలియుచున్నది. శ్రీనాథునిదని చెప్పబడు ఈ క్రిందిపద్యమువలన ఈ విషయములు కొన్ని తెలియుచున్నవి.

"పంజాబు కర్పూర పాదపంబులు తెచ్చి । జలనోగిబంగారు మొలక తెచ్చి
సింహళంబున గంధసింధురంబులు తెచ్చి । హరుమంజి బలుతేజి హారులు తెచ్చి
గోవ సంశుద్ధ సంకుమదద్రవము తెచ్చి । యాఁ పగనాణి ముత్యాలు తెచ్చి
చోటంగి కస్తూరి కాటంకములు తెచ్చి । చీనిచీనాంబరశ్రేణిఁ దెచ్చి
జగదగోపాలరాయ వేశ్యాభుజంగ । పల్లవాదిత్య భూదాన పరశురామ
కొమరగిరిరాజు దేవేంద్ర కూర్మహితుడు । జాణజగజెట్టి దేవయ చామిసెట్టి.


ఈ పద్యమునుబట్టి ఆకాలమున కొండవీటిరాజ్యమునకు పంజాబు, గోవా, చీనా, ఆర్మజ్, జావా మొదలగు దూరప్రాంతములనుండి విలువగల వస్తుసామగ్రి వచ్చుచుండెననియు, రాజులు యుద్ధములయందేగాక వస్తుకాభివృద్ధికి వాజ్మయాభివృద్ధికిగూడ చాల పాటువడుచుండెడివారనియు తెలియును.

3803


మూడవరేకు : మొదటిపెడ.



మూడవరేకు : రెండవపెడ.



నాలుగవరేకు : మొదటిపెడ.



రెండవరేకు - రెండవప్రక్క.

17. సేతు శీతక్షితిధరయుగలీ మధ్యదీప్త ప్రతాపస్సీమా
శైలేంద్ర సామస్థల చరఖచరీగీ
18. తవిఖ్యాతకీర్తిః । రాజ్రాజన్యవయ్యాస్ఫుట
ముకుటతటీ రత్ననీరాజితాంఘ్రివేమ
19. క్ష్మామండలేంద్ర స్సకల సుకృతినామగ్రణీ
రుగ్రశైయ్యాః [౧౧] పవనజవనవాజి వ్రాతరం
20. గత్తరంగే యువనబల మహాబ్ధి భూతధాం[4]త్రీం
నిమగ్నాం । విపులవిజయధామా
21. యస్సముధ్ధ్[5]రత్య చక్రే నిజభుజమణిభూషాం
పీరనారాయణాంకః । [౧౨]
22. సోపానాని కృతాని యేన కృతినా పాతాలగంగా
తటే శ్రీశైలస్య మహేశ మౌలిమ
23. ణినా తాన్యేవ చిత్రంపునః [౧౩] సోపానాని భవంత్తి
మేరు శిఖరా రోహాయ నాకాప
24. గా గ్లాహాయ త్రిదశాంగనాజన మహాసౌధాధి రోహాయచ
[౧౪] హేమాద్రిదానాభ
25. రణోన్నతస్య తస్యక్షితీశస్యసుతా పభూతాం శ్రీ
యన్నవోత క్షితిపాన్న వేమ మహీ

మూడవరేకు — మొదటిప్రక్క.

26. శ్వకా శాశ్వత ధర్మలోకా [౧౫] తయోద్వయో
రగ్రభవో భవాంఘ్రిసమచ్చ
27. నా సంభృతరాజ్యవృద్ధిః ఘాటీముఖై రేవ విరోధి
రాజదుర్గాణి జగాహ చతువిధాని [౧౬]
28. హేమాద్రి నిర్దిష్ట మహావిశిష్ట దానాని దీనావన
కేలిలోలః చకార యస్సర్వ దిగంతరాల న్న
29. పాలమాలిస్థిత శాసనశ్రీః [౧౭[తదన్నవోత క్షితిపాంబురాశౌ కుమా

---

4. 'ధాత్రీం' అని చదువవలయును.
5. 'సముద్ధృత్య' అని యుండవలయును.
6. 'భవన్తి' అని చదువవలయును.

30. రగియ్యాఖ్య నృపాలచంద్రిః అఖండవిభ్రాజి
మండలశ్రి శ్రియాస

31. మం ప్రాపు రభూత్ కలావాన్ । [౧౮] అభ్రంలిహా
గ్రగేష్వరి రాజసౌధజా

32. లేషు దూవాఁనిచయం సమంతాత్ అంకూరిఇత్వా
స నృపః కృపావా నరీరజ చ్చాం

33. ద్రమసం కురంగమ్ [౧౯] వసంతవేలా సు
దిశావధూనాం కర్పూరఖండ్డైః కృతమండ(న) శ్రీఃకు

34. మారగియ్యాఖ్య వసంతరాయుః కీర్తి పరితాపా
భరణో విభాతి । [౨౦] పుత్రః ప్రాదుర భూ

35. త్తస్య కుమారగిరి భూపతేః అన్నవోత ఇతిఖ్యాత(ః)
స్థపితా మహావిక్రమః । [౨౧]

మూఁడవరేకు — రెండవపుట.

36. సుకుమారతరాకార స్న కుమారశిఖామణిః । జయావ హా
తు మహశక్తిః కుమా-

37. ర ఇవ రాజతే । [౨౨] తం బాలమంకమారోప్య
కుమారగిరిభూపతిః సిద్ధాక్షా

38. రామే తులాదానమకార్షీ దతికాతుకాత్ । [౨౩]
అధ తస్మై కుమారాయ యో రా [౮]

39. విభాసినే । దేశం దిగ్విజయాక్రాంతం దాతు
కామ స్న భూపతిః । [౨౪] చ

40. తుర్విధోపాయనయ ప్రవీణం సాం
రాజ్య నిర్వాహ మహా పరి

41. భావం । స్వసుః పతిం కాటకువేయభూపం
రాగాద వాదీదతిగా

42. రవేణ । [౨౫] ఉదీచ్యా దాక్షిణాత్యశ్చ
ప్రతీచ్యశ్చ మహేశ్వరాః ఆచరం

---

7. 'శ్రిః' అని చదువవలయును.

8. 'అంకూరయిత్వా' అని చదువవలయును.

9. 'దాక్షా'—అని చదువవలెను.

43. తి సదా మైతి మస్మాభి రతికాతుకాత్ । [౩౬]
తస్మా త్సింహాద్రి పర్యంత ప్రాచ్యా వేవ
44. మహీశ్వరాః । జేతవ్యాస్తన్మహీపాలా నధు నా
జయలీలయా [౩౭] ఇతి ప్ర][ప] తాపాభరణే

నాల్గవరేకు — మొదటిపక్క.

45. న తేన వసంతరాయాంక మహీశ్వరేణ ఆజ్ఞాపితః
కాటయవేమశౌరి రపాంసు
46. కేలివ్యధితారివీర: [౩౮] తతశ్శైల పురాత్తస్య
కుమారగిరిభూపతేః । రమ్యం రాజమహేం
47. ద్రాఖ్యనగరీం ప్రత్యపద్యత । [౩౯] తన్నగర్యాం
గరీయస్యాం ప్రాకారాంతరభూషణం ఆ
48. స్తే శ్రీ గోపికాధీశ శ్ఖకబ్రంహ్మ ప్రతిష్ఠితం [30]
చక్రం నియుజ్య సమదాసుర భంజనాయు బు
49. ద్ధిం నియమ్య భువనత్రయు రంజనాయు । సంక్రీడ తే
జగతి యస్సురమాలి—
50. రత్ననీరాజితాంఘ్రి కమలః కమలాసహాయుః
[3౦] ఇత్థం ప్రభవోదయు భా-
51. సమానం తం గోపికానాథ మశేషశేవ్యం
మహామతిః కాటయు వేమశౌరి జయప్రశీ[సి]
52. ద్వై [ధ్వై] మనసాప్రణమ్య । [3౧] అస్మిన్ దిగ్వి
జయే తుభ్యంగ్రామ మత్యార్జితం విభోదాస్య
53. మితి ప్రతిశ్రుత్య సత్యశాసనవైభవః । [33]
మాహమూర్తికస్యత్త మనోజ్ఞలగ్నే వ్రిస్తాన-
54. భేరీపటహప్రణాదైః । వీరావయుర్ విశ్వదిగంత
రాణి ప్రీతిష్ట [ష్ఠ] త ప్రాజ్ఞృపతీన్ విజేతుం । [3౪]
55. తతో విధ్యాంద్రి సింహాద్రివర్తి మహీశ్వరాన్
జిత్వా తద్దేశదుర్గేషు నియుజ్య న్వాధికారిణః । [3౫]
56. అధ గజపతిముఖ్యై రర్పితోదాత్త మత్త ద్విప
హయమణి భూషాడంబరోపాయనాని ।

57. కోమరగిరిమహీశస్యాగ్రిభాగే విధాయ పర్శిత
విజయధామా కాటయాధీశవేమః । [36]
58. పర్శిణమ్య తస్మై ధరణీశ్వరాయ సంభావితస్తేన
బహుపర్శికారైః । కృతార్థ (త్థ) జన్మానమమం
59. స్త సమ్యగాత్మానమా నమర్శివిరోధివీరః। [38]
తతో నిజభుజాలబ్ధ మహావిజయ-
60. హేతవే హిమాచల సముత్తుంగ పతిరేతవే ।
రాజదార్శిజమహేందార్శిఖ్య-
61. పురీ నిత్యనివాసినే శ్రీమద్గోపాలదేవాయ
శాశ్వతైశ్వర్యదాయినే । [3౮] కుమారగిరి
62. భూభర్తుస్సుతేన రవితేజసా అన్నవోతకుమారేణ
సామ్రాజ్యరుచిరశ్రియా । [3౯] తుల్య
63. భావినదీతీరే గ్రామముద్దామవైభవం । సోయం
కాటయవేమాంకః । ప్రదాపయదుదా
64. రధీ: । [౪౦] సకుమార స్తత స్తస్య దేవస్యార్చన
కోవిదా వైఖాన సకులశ్రేష్ఠావాద్యే శింగయ -

ఐదవరేకు, మొదటిపుక్కకి


65. వేంగలా [౪౦] సంభావ్యదేవో భవదీయ ఏష పుష్ణాతి
రాజ్యశ్రియ మస్మదీయాం । అతో
66. మహాగ్రిమ మనేక సస్య మస్మైదదామీతి ముదా బృ[1]
వాణః [౪౨] శాకాబ్దే నేత్రి చంద్రి జ్వలనశశి
67. మితే మాసివైశాఖ సంజ్ఞే స పక్ష్యాం శుక్ల పక్షే కోమర
గిరి విభో స్సూనురిందర్శి పర్శితాపః గ్రామం శ్రీ
68. యన్నవోత పర్శిభురనుపఉతి పోర్శిణామాభిరామం
ప్రదా దాచంద్రితారం నిజవిజయకృతే గో
69. పికాధీశ్వరాయ [౪3] పార్శిచ్యాం కడపులపుంతః
పశ్చిమతః తాడితోంట కడయోరగోం
। ఉమరూబండ ఉదీచ్యాం వేలంగలపుంతశ్చ
గే [౪౪] ఆగ్నేయాండిశి

ని చదువవలయును.

384A "రెడ్డి సంచిక."

కుమారగిరి వసంత భూపాలుని అనపత్తి దాన శాసనము, శ. వ. ౧౩౧౨

నాలుగవరేకు : రెండవపెడ.



ఐదవరేకు : మొదటిపెడ.



ఐదవరేకు : రెండవపెడ.



384

71. భాతి సర్వవిదితో నేరేడుబండ స్తతో నైర్ఋత్యాం
దిశి పుణ్యజీవనవతీ సాతుల్యభాగా నదీ
72. వాయవ్యే పిచసీమ్ని లోక విదితో మాసాయు చెటువు
దిశీశాన్యాం కొక్కెరబండ ఇత్యభిమ
73. తో గ్రామస్యసీమా ఇమాః [౫౫] రాజ్ఞాం మౌలిమణేః
కుమారగిరి భూపాలస్య సూనుః పృభాభా
74. నుధీ సిధిరన్న్ర్ణోత నృపతి శ్రీవీరనారాయణః । ధత్తాం
భూరమణిం భుజే విజయతాం.

అయిదవశేష - రెండవపుక్క.

75. పృత్వ్యర్థి పృథ్వీపతీ ధర్మాన్ పాలయతాత్ శ్రియం
వితనుతా దాచందర్ తా 1 రకం [౫౬] సా
76. మాన్యోఽయం ధర్మసేతు ర్నృపాణాం కాలే కాలే పాల
నీయో భవద్భిః । సర్వానేవం భావినః
77. పాత్తి [థి] వేందార్ భూయో భూయో యాచతే
రామచందర్ిః [౫౭] శ్రీమనుమదుర్గ సుధీయ సా
78. తేర్ణ సుతేన పిన్నయాయ్యస్య అన్నయకవినా విర
చితం శాసన మాభాతి గోపికా భర్తుః [౫౮]
79. శింగనాయ్యో వల్లభశ్చ వేంగలాయోద భావ
నః అయ్యలుశ్చేతి దేవస్య సమా
80. రాధనశోవిదాః [౫౯] ఆందోలికాల సచ్ఛత్రిచామ
రాది విరూజితఃి లబ్ధస్థా
81. నాధిపత్య శ్రీయోభలాయ్యశ్చ విశ్రుతః [౬౦]
ఏవం సావృత్తయో రాజని నిరాజన
82. విశ్రుతః । కొమరగిరివార్లు.

సంక్షిప్తార్థము.

శాసనము విష్ణునియొక్కయు, చందుర్నియొక్కయు, స్తోత్రముతో పారంభించి, మూడులోకములకు ఆధారభూతమైన మేరుపర్వతమును దానికి దక్షిణముననున్న భరత

---

1. 'తారారుణమ్' అనికాని 'తారాగణమ్' అనికాని చదువవలెను.
2. 'విరాజితః' అని యుండవలయును.

వర్షమును, అందుండు భరతఖండమును పేరొక్కనును. అందు క్షత్రియవంశమునకు చెం
దిన అనేకరాజులు భూమిని పాలించిరి. అందు కాకతీయ వంశాబ్ధిచంద్రుడగు ప్రతాప
రుద్రుడు మిక్కిలి బలమైనరాజు. అతనితరువాత దేశము అరాజకమై అంధకారమున
మునిగెను. కొంతకాలమునకు రాజ్యమునకును ప్రజలకును సంతోషము కలిగించులాగున
విష్ణుపాదములనుండి జనించిన కుటుంబమునకు చెందిన వేముడనురాజు ఆసేతు హిమా
చలపర్యంతము తన నిర్మలమైన కీర్తిని వ్యాపింపజేసెను. ఆతడు ఒకరాజ్యమును సం పా
దించెను. యవనులు, లేక మహమ్మదీయుల స్వాధీనమునందున్న దేశమును సంరక్షించి
వీరనారాయణుడను బిరుదమును పొందెను. అతడు పాతాళగంగ, లేక కృష్ణానదీతీరము
నుండి శ్రీశైలపుకొండ చిగురువరకు సోపానములు కట్టించెను. అతడు అనేకదానములను
చేసెను. అతనికి అన్నవోత, అన్నవేము అను కొడుకులిద్దరుండిరి. అన్నవోత తన శత్రు
వులను జయించి వారికోటలను పట్టుకొని రాజ్యమును వ్యాపింపజేసెను. ఆతనితరువాత
అన్నవేముడు రాజై అనేకదానములను చేసి అనాధులను సంరక్షించెను. తరువాత
అన్నవోతకుమారుడగు కుమారగిరి రాజ్యమునకువచ్చెను. అతడు సర్వకళలను శాస్త్ర
ములను అభ్యసించెను. వసంతోత్సవములు జరుపుటచేత వసంతరాయ బిరుదమొందెను.
కుమారగిరి కొడుకు రెండవవీర అన్నవోత అందమునను, ధైర్యమునను కుమారస్వామిని
బోలెను. ఆతనిని తొడయందుంచుకొని తండ్రియగు కుమారగిరి దాక్షారామమందు
తులాపురుషదానమునుచేసెను. తనకొడుకునకు కొత్తరాజ్యమును సంపాదించియిచ్చు
నుద్దేశముతో తన భావమరదియు మంత్రియు, సేనాపతియు నగు కాటయవేమునిపిల్చి
కుమారగిరి యిట్లుచెప్పెను. "ఉత్తరమునను, దక్షిణమునను, పశ్చిమమునందున్న రాజులు
తమంతటతామై మనతో స్నేహముగనున్నారు. కాని, తూర్పుదిశనున్న రాజులును,
సింహాచలమునకు అవతలనున్న రాజులును, మనతో స్నేహముగలేరు. గనుక వారిని
జయించి వారిదేశములను మనదేశములో కలిపివేయవలెను"

అట్లు వసంతరాయనిచే ఆజ్ఞాపింపబడి కాటయవేముడు పెద్దసైన్యముతో శైల
పురము, లేక, కొండవీడును వదలి రాజమహేంద్రినగరము చేరెను. ఆనగరమధ్యమందు
శుకబ్రహ్మచే నిర్మింపబడిన అసురధ్వంసకుడగు గోపీనాధుని, లేక గోపాలస్వామియాల
యమునుండెను. తన దండయాత్రయందు విజయము కలుగవలెనను ఉద్దేశ్యముతో
కాటయవేముడు గోపీనాధుని పూజించి తనకు విజయము సిద్ధించి, తాను తిరిగివచ్చినచో
దేవుని పూజకై ఒక మంచిగ్రామము నిచ్చెదనని ప్రతిజ్ఞచేసెను. తరువాత సుముహూ
ర్తమున జయభేరి మోగించి, తూర్పుదిశనున్న రాజ్యమును జయించి, తన రాజ్య

మును విస్తరింపజేయు నుద్దేశ్యముతో తన సేనతో బయలువెడలెను. ఉత్తరమున వింధ్యాద్రి, దక్షిణమున సింహాద్రి మధ్యనున్న దేశముల రాజులను జయించి, ముఖ్యమైన పట్టణములకు కోటలకు తన ఉద్యోగులను నియమించెను. కటకము రాజధానిగా గల గజపతిరాజు (నార్లవ వీరనృసింహదేవు) వద్ద కప్పముగైకొనెను. అనేక మదపుటేనుగులను, గుర్రములను, అమూల్యములగు ఆభరణములను, విలువలేని లోహములను గైకొనెను. వీటిని గొంపోయి కాటయవేమునకు కొండవీటనన్న తన యేలిక కుమారగిరికి సమర్పించెను. తన బావమరిది సాహసకృత్యమునకు సంతసించి కుమారగిరి అతనిని అనేకవిధముల బహూకరించెను. తరువాత కాటయవేమునకు కుమారరాజగు రెండవ అన్నపోతుతో కూడి రాజమహేంద్రినగరమునకు వచ్చెను. వీరనారాయణ బిరుదము పొందిన అన్నవోతు నూతనముగ సంపాదించిన రాజ్యమునకు రాజప్రతినిధిగ రాజమహేంద్రినగరమున నియమింపబడెను. అప్పుడు తన యేలికయగు అన్నవోతును ఒప్పించి గోపీనాథదేవుని దేవభోగమునకై ఒక మంచి గ్రామమును దానమిచ్చుటకు అనుజ్ఞ పొంది, గోపీనాథుని అర్చకులను, వైఖానస కులమునకు చెందినవారును, అగు శింగయ, వెంగళల నిద్దరను అన్నవోతు సమక్షమునకు పిలిపించెను. అప్పుడు ఆతడు వారితో యిట్లనెను. "మా శత్రువులను ఓడించి విజయము లభింపజేసి మా ఐశ్వర్యమునకు మా రాజ్యమునకు ముఖ్యాధారభూతమైన గోపీనాథదేవుని అర్చకులు మీరు. ఆదేవుని అర్చనకై మేమివ్వడు ఒక మంచి గొప్ప గ్రామమును దానమిచ్చుచున్నాము".

దానకాలము శకసంవత్సరము 1312. అనగా క్రీస్తు 1390 సంవత్సరమున యీ దానము చేయబడెను. తుల్యభాగీతీరమున నున్న అనుపఱి గ్రామము అన్నవోతవరము అనుపేర దేవభోగముగ చేయబడి దానమివ్వబడెను. దానగ్రామముయొక్క సరిహద్దులు:—తూర్పు కడమలపుంత, పశ్చిమము యోరగొంగు, ఉత్తరము ఉమరుబంద, దక్షిణము వెలగలపుంత, దక్షిణ తూర్పుమూల నేరేడుబండు, దక్షిణ పడమరమూల తుల్యభాగ, ఉత్తర పశ్చిమమూల పోకమాసాయి చెరువు, ఉత్తర తూర్పుమూల కొక్కెరబంద.

ఈశాసనమందలి శ్లోకములు మనుమదుర్గ మనుమడును, పిన్నయార్యుని కొడుకును అగు అన్నయకవిచే కూర్చబడినవి. దానప్రతిగ్రహీతలు శింగయ. వల్లభార్య, వెంగళార్య, అయ్యలార్య స్థానాధిపతి ఓభలార్యకురాజు, ఒక పల్లకి, గొడుగు, చామరములు మొదలగునవి యిచ్చెను. కొమరగిరివాస్తులు అని ఉన్నది.

—

రెడ్డిపదోత్పత్తి వికాసము *

కందుకూరి ఈశ్వరదత్తు, బి.ఏ.,

ఓ

రెడ్డిపదోత్పత్తి వికాసమునుగూర్చి వ్రాసిన పరిథమవ్యాసమునందు రాష్ట్రికూట, రట్టడి, రెడ్డిపదములు సమానార్థకములనియు, నివివృత్తిసూచకములై తర్వాత ఉద్యోగ ద్యోతకములై పిమ్మట కులసంజ్ఞను దాల్చెననియు నిరూపించితిని. ఆర్థికరూపమును విడ నాడి అధికారవేషమును ధరించి, ఆంధ్రిదేశమునం దిప్పుడొక పరిత్యేకకులమును నిరూ పించుచున్న రెడ్డిపదము సాంఘికపరిమాణమును, చారిత్రిక విచిత్రమును, సారస్వత వికాసమును పరిదర్శించుచున్నది. ఈవ్యాసమునందు రట్టడి రెడ్డివాచ్యులనుగురించియు, సారస్వతమున రట్టడిపదార్థమునుగూర్చియు జర్పించుచున్నాను.

రట్టడి రెడ్డివాచ్యులలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, వెలమ, కమ్మ, కులాదు రులకు జెందినవారుగలరు. అట్టిరట్టడి రెడ్డినామాంతముగలవారిని నాలుగుకులములకు జెందినవారిని వాఙ్మయమునుండియు శాసనములనుండియు నీదిగువ పేర్కొనుచున్నాను.

కాకునూరి అప్పకవి తనతాతయైన పెదసోమయను వర్ణించుచు నాతడు రట్టడి యని పేర్కొనెను.

ఉ॥ వట్టెము పోతనార్యసుతవర్యుఁ డనందగు పెద్దిభట్టు తో
బుట్టువ కృష్ణఁ గైకొని సుపుత్త్రిల వెంగనఁ గన్నిభట్టు బ
లిట్టను గంగయు, న్నుతలఁ దిమ్మను, రంగను లింగ గోనమన్
దిట్ట రట్టడిఁ గాకునూరి పెదరంగయసోముఁడు గాంచె వేడుకన్.

పరిథమాశ్వాసము, పీఠిక ప. 80.

పైనుదహరించిన కాకునూరి అప్పకవి వైదికుడు. తాతను తాను రట్టడిగా వర్ణించెను. ఈ సోమయ్యతాత సోమయ్య, అనగా, కాకునూరివంశమునకు మూలపురుషుడు గొప్ప పండితుడై కాకునూరి అగ్రిహారమును, నిడుదవెల్లి, బొద్దినేపల్లి, నివరళిపురి అను గ్రామ ములలో మాన్యక్షేత్రములను సంపాదించెను. ఆతనిమనుమడే రట్టడియైన పెదసోమయ. కాకునూరి అప్పకవి తన తాతను రట్టడిగా వర్ణించునప్పుడు దాని కొక విపరీతమైన నిం ద్యార్థ మేమియు నుండదనియు, ఆత డొక అగ్రహార, మాన్యక్షేత్రములు గాణాచిగా ననుభవించుచున్న సంతతిలో జన్మించుటచేత నాతడు రట్టడిగా పేర్కొనబడె ననియు నూహించుటయే సమంజసమని నా మనవి.

---

* ఈశ్వరదత్తుగారి పేరితో వ్రాసిన యీ సంచికలోని వ్యాసమునకు అనుబంధము—సంపాదకుడు.

భట్టుమూర్తి కవిస్మృతమైన చాటుపద్యములలో నొకదానియందు తాను రట్టడి నని చెప్పుకున్నాడు. కృష్ణదేవరాయల మంత్రిశిఖామణియైన తిమ్మరుసుపై కోపోద్దీపి తుడై, భట్టుమూర్తి యీ క్రిందిపద్యమును జెప్పెనని చాటుపద్య మణిమంజరిలో వ్రాయబడెను.

ఉ. గొట్టుదు దుష్కవిద్విరదకోటులఁ బంచముఖోద్భటాకృతిన్
బెట్టుదు దండములో సుకవి బృందముకే నతిభక్తిసారెకున్
గట్టితి ముల్లెలేబదియుఁ గాఁగల నూటపదాటులెయ్యెడన్
రట్టడ భట్టుమూర్తికవి రాయని మార్గమెఱుంగఁజెప్పితిన్.

పై నుదాహరించిన పద్యములో రట్టడి పదమునకు నిందితుడు కవినుడు బెట్టి దుడు అను నింద్యార్థముగాక యిదియొక బిరుదువాచకముగా నుపయోగింపబడెనని యూహించుచున్నాను.

రామరాఘవ శతకకర్తయైన పల్లిపార్వతీశకవి కపిశుడై యొక వైశ్యకులోత్తంసుని నిందించుచు నీక్రింది పద్యములను చెప్పెనని తెలియుచున్నది.[1]

కం॥ ఆలఁగుచు రేపల్లెంగల
బలవంతుల చుట్టునిన్ను బలిదిర్పుచు బొ
లిమేరయొద్దఁ బెట్టెద
వెలయుఁగ పువ్వాడ మొండి వెంకటరెడ్డీ!

కం॥ భూవరులు నర్హవారులు
భాసురుల పదీశులంత భావింపంగా
శ్రీసహితులెల్ల వైశ్యులు
వాసిగ రేపల్లెఁ బొగడ వశమే మాకున్!

కం॥ ఇలలోఁ దాతల నెన్నఁగ
ఫలమేమిఁక నిన్నుఁజూడఁ బొల్పడితిని నా
బల మెఱుఁగ వేమి చెప్పుదు
వెలయుఁగ పువ్వాడ మొండి వెంకటరెడ్డీ!

కం॥ బలిముఖులై నినుఁగొని
బలమున నూరూరఁ బాతచెప్పు తకలచే

---

1. భక్తిరస శతక సంపుటము ౫. వావిళ్ళ ప్రచురణము. శ్రీ అక్కిరాజు ఉమాకాంతముగారు వైశతకమునకు పీఠిక వ్రాయుచు "ఈ పద్యములలోని వెంకటరెడ్డి యనువారు రెడ్డికులజులని భ్రాంతి కలుగవచ్చును గాని వైశ్యులేయని యెఱుఁగనగు" నని తెలిపిచ్చిరి.

నలగఁగ గొట్టుచుఁ దిరిప్పెద
వెలయఁగ పువ్వాడ మొండి వెంకటరెడ్డీ!

వెలమకుల తిలకులును, వెంకటగిరి సంస్థానాధీశ్వరులు నైన వెలుగోటివారు తమ వంశ చరిత్రలో రెడ్డిశబ్దవాచ్యులైన పోలిరెడ్డి, చెవిరెడ్డి అనువారలను తమ మూల పురుషులుగా వ్రాయించుకొన్నారు.[2]

సీ॥ అనుమనగల్లను - ఘనమైన పురమున
ననుమనగంటి గో - త్రాగ్రేసరుండు
పొలుపొందు చేయూరి పోలిరెడ్డి సుతుండు
రెండెడ్లఁ గట్టుక రేచఁడనెడు...
.....
ఆ చెవ్విరెడ్డియు నంత సంతసమున
(జెలువు మీఱఁగ బోయి) చేనిఁజూచి
.....

అట్లే కమ్మవారిలో రెడ్డి బిరుదమును జేర్చుకొన్నవారు గలరు. దుర్జయవంశజుల మని చెప్పుకొను కమ్మవారిలో కొందరు రెడ్డినామాంతము గలవారున్నట్లు శాసన దృష్టాంతము లున్నవి. కాకతీయగణపతి మహాప్రధానియు, దుర్జయ వార్ధిపర్ధనుడును నగు మల్లెల వేమాదిరెడ్డి యొకడు గలడు.[3] కమ్మవారిలో వాసిరెడ్డి, కొమ్మారెడ్డి మొదలైన గృహనామములు గలవారున్నారు.

నాయుడు, నీడు, నాయకుడు అను బిరుదులు గలవారు బ్రాహ్మణులలో నున్నట్లు శాసన దృష్టాంతము లున్నవి. చూడుడు.

"బాగిమాదిమయ్య నాయకుల కొడుకు గోవిందరాజులయు, మాకవ్వ కొడుకు కొడుకు శ్రీమల్లట్మ్మణ దండనాయకుల మహాప్రధాని సిద్ధిమయ్యనాయకులు".

శ్రీ వేంగీ వసుధాంగనా తిలకమై శిష్టజమా దేవ బృందావాసంబగు వాన రంబుపతి యుద్యత్కీర్తి యజ్ఞత్రయ వ్యాపరిష్ణు మహిష్మతప్రకట పుణ్యారంభుడై యొప్పి సద్భావిం బోతనసోమయాజి నిచిత బ్రహ్మాండ తేజుండిలన్.

---

2. వెలుగోటివారి వంశావళి. పుటలు 1—2. శ్రీ వెంకటరమణయ్యగారిచే సంస్కరింపబడి, మదరాసు యూనివర్సిటీవారిచే ప్రకటితమైన గ్రంథము.
3. కాకతి గణపతిదేవ దివ్య శ్రీపాద శేఖర పరబల ళీకర దుర్జయకుల వార్ధివర్ధన శ్రీ మన్మహాప్రధాని మల్లల వేమాద్రిరెడ్డి. S. I. I. Vol. IV. No. 1333.
S. I. I. Vol. IV. Nos. 675, 1094.

అతనికి నాత్మజుండు సుజనాగ్రణి దోడ్డపనాయకుండు దత్సుతుడనవద్య కీర్తిమతి సూర్యుడు.....

రట్టడి, రెడ్డి, నాయుడు, నీడు, నాయకుడు అను పదములు పర్యాయపదములనియు, నవి పూర్వకాలమున నాల్గువర్ణములవారును, భిన్నకుల సంజాతులును బిరుదవాచకములుగా తమ నామముల తుదలనో మొదలనో తాల్చెదు వారనియు నిరూపించినాను.

కీర్తికాంతకున్ను కవితాకాంతకును రట్టడి బిరుదు చేర్చిన కవులును గలరు. వెలుగోటివారి వంశావళిలో నొకచోట (పుట 63) కవి కీర్తికాంతను రట్టడిగా వర్ణించినాడు.

క. భట్టనఁగ రుద్రరూపము
భట్టనఁగా రాచవేల్పు పాటించని యా
తొట్టరి రాజులకబ్బునె
రట్టడి సత్కీర్తికొంత రావుపసంతా.

అట్లె ఎడపాటి ఎఱ్ఱనమహాకవి తాను రచించిన శృంగారభల్లాణ చరిత్రలో కావ్యకన్యను రట్టడిగా వర్ణించె

ఉ. ఇట్టిమహాప్రధాన పరమేశ్వరమూర్తివిగాన నీవు చే
పట్టితి మేలుచుండి పురపాలక కాళనమంత్రి చంద్రమున్
గట్టిగఁ గృష్ణరాయుజన కాంతునకీయఁగ దాఁచినట్టు యా
రట్టడియైన యెఱ్ఱకవి రాజిత మల్లాణ కావ్యకన్యకన్.

ప్రథమాశ్వాసము. పుట—9.

శృంగారభల్లాణ చరిత్రలో నొకచోట రట్టడిపదప్రయోగమున్నది. శివుడు విట జంగముడై భల్లాణరాజు భక్తిని పరీక్షించుటకై వచ్చి, సంభోగార్థము వారకాంతను గూర్పగోరిన సందర్భములో విటజంగముడు చేసిన ప్రసంగమునందు దానురట్టడి సంగమరాజునని వచించుకొనెను.

ఈమాటవినినేను నీరూపుఁదాల్చి
వేమాఱుభక్తుల వేశ్యలనణగి
పుట్టునే విటుఁడనై భోగింతు నిత్య
రట్టడి సంగమరాజునునేను.

ద్వితీయాశ్వాసము. పుట—34.

ఆంధ్రసారస్వతమునందు రట్టడిపదము విశేష్యముగాను మఱియొక యర్థమున గన్పట్టుచున్నది. ఈ పదమునకు ఉద్ధతుడు బెట్టుదుడు, నిందితుడు, కఠినుడు, అనునర్థములును, బెట్టిదమైన, నింద్యమైన, కఠినమైన అను నర్థములును గలవు. రట్టడి పదమునకే యర్థము 'రట్టు' (దూఱు-నింద) అనుపదమునకు అది పర్యాయమును జేర్చినచో గల్గిన దని తలచుచున్నాను. శబ్దరత్నాకరములో రట్టడి పదమునకు 'నింద్యము' అని యర్థ మిమాయబడినది.

శ్రీనాథునికి సమకాలికుడైన గౌరనమహాకవి ద్విపద హరిశ్చంద్ర కావ్యమునందు రట్టడిపదము విశేష్యముగాను, విశేషణముగాను పై యర్థములందే ప్రయోగించెను. హరిశ్చంద్రుడు చంద్రమతిని అమ్మజూపు సందర్భమునందును,

మగటిమినని మొనమార్కొని పోరి
పగరకు వెన్నీని భటముఖ్యులార
కట్టలక్ వేటాఱు గావడివ్రేయు
రట్టడి బిరుదుల రాహత్తులార. (పుట 139)

కాలకౌశికుని గుణవర్ణన సమయమునందును,

కోరినధనములు కొండుకొండనుచు
నక్క-అగండడై యుప్పటప్పటికి
వెక్కసంబుననూర్లు వేలునప్పిచ్చి
రట్టడై తిరిగి పత్త్రింబులు గొనుచు
బెట్టపచ్చినఁగల్ల పెనపులు వెనఁచి
తిట్టువారును దానుఁదిరి తీపులాడి
.....
వృద్ధినిలెక్కించి వెసనప్పలెత్తి
కాలకౌశికుఁడనఁగాఁ బేరువడసి. (పుట 144)


రట్టడిపదము 'బెట్టదమైన' కఠినుడు అనునర్థమునందె గౌరన ప్రయోగించినట్లు శ్రీ వేదము వెంకటరాయశాస్త్రులుగారు టిప్పణము వ్రాసిరి.

రట్టడిపదము ఆంధ్రసారస్వతములో నిప్పుడు నాయకుడు, భూస్వామి, యను నర్థమునందుగాక బెట్టిదుడు నిందితుడు అను నర్థమునందె వాడుకలోనున్నది. మొదటి యర్థమున నీపదము పదమూడవ శతాబ్దముననుండి వాఙ్మయమున కనబడ దని వ్రాసి నది పొంబాటు. అట్టియర్థమున పదునేడవ శతాబ్దివఱకు గలదని చెప్పవచ్చును. కాని రెండవయర్థమునందె యీ పదము సారస్వతమున బహుళముగా ప్రయోగింపబడినది.


392A



రాజమహేంద్రవరం పాతకోటకు ఈశాన్య భాగమునందలి శిథిలబురుజులు.



కోట ఉత్తరభాగము. నదినుండి కోటలోనికిపోవు మార్గము.




గోదావరీ దియొడ్డున కోటశి

కొండవీడు; కోటబురుజు మెట్లు.



కొండవీడు దేవాలయములోని మువ్వడినాయకుడు - భార్య.



కోరుకొండ రెడ్ల చరిత్రము.

కోరుకొండసీమ.

వడ్డాది అప్పారావు.

రాజమహేంద్రవరమున కుత్తరభాగమున మన్నెపాంతములు సరిహద్దుగా కల కోరుకొండసీమ కలదు. దీనికి పశ్చిమభాగమున గోదావరినదియు, దక్షిణభాగమ గుర్తిధ్రివాటీవిషయమును, ఉత్తరమున అంపయును, తూర్పుభాగమున పోర్లాడును కలవు. ఈ కోరకొండసీమ సస్యసంభరితమై నివాసయోగ్యమైన స్థానము. శత్రువులకు సులభముగా చొరుటకు వీలులేని వనదుర్గమని చెప్పవచ్చును. కాకతీయ చక్రవర్తులకు పూర్వకాలమునుండియు ఇదియొక నాయంకరముగానుండి సిద్ధేశ్వరము కోటయను నగరము రాజధానిగా గోదావరీతీరమంతయు కోనసీమసహా నాయకులచే పరిపాలింప బడుచున్నట్లు స్థానికచరిత్రలు వాకొనుచున్నవి.[1] మల్లపదేవుని యనంతర మీసీమ అన్నల దేవునిచే పరిపాలింపబడినది. ఈ అన్నలదేవుని ప్రతాపరుద్రుడు జయించి ఈ సీమను తనరాజ్యములో కలుపుకొనెను. ఈ అన్నలదేవుడు గొప్ప నీతివేత్త; ప్రజారంజకముగా దేశమును పరిపాలించెను. కోరుకొండసీమలో కొంతభాగము అడవులతోనిండియున్నది. అన్నలదేవుడా యరణ్యములను కొట్టివేయించి రయితులకు భర్మకవుళ్ళిప్పించి, ఈసీమను వృద్ధిపఱచెను. దీనిని ఆనాడు కోటసీమయని ఉదహరించుచున్నటుల తోచుచున్నది.

మంచికొండగోత్రపు రెడ్లు.

క్రీ॥శ॥ 1323 లో ప్రతాపరుద్రదేవుడు బందీగా కొనిపోబడుటచేతను ఆంధ్రదేశము లోని చాలాభాగములు మహమ్మదీయులచే కొల్లగొట్టబడుటచేతను, దుర్గముల పదలి నాయకులు అశ్వభటాదికములతో అడవులబట్టిపోవుటచేతను, దేశ మరాజకమయ్యెను. అప్పుడు ప్రోలయ కాపయనాయకుల అధ్యక్షతను కాకతీయనాయకులు సమ్మేళనమై మహమ్మదీయులను దేశమునుండి తరిమివేసిరని ఇదివరలో వ్రాసియేయున్నాము. ఆ మహా విపత్కాలమున కోరుకొండసీమను గణపతినాయకుడను మంచికొండగోత్రికుడు కోరుకొండరాజధానిగా పరిపాలించుచుండెను. గణపతితండ్రి కేశవనాయకుడు. కాకతీయ ప్రతాపరుద్రదేవుడు ఈ కోటసీమను అన్నలదేవుని జయించి తీసుకొని కేశవరెడ్డి నాయకునిగా నియమించియుండెనని ఊహించవచ్చును. మంచికొండ కేశవనాయకుడు చిరజీవియై బహుకాలము నాయంకరము ఏలెను. అక్కలపూడి శాసనములోని "స్వర్గత్రి పశ్చిమేవయసి, అససంజ వసుధాం నిజేభుజే" యను వాక్యములచే నీయూహా

1. Local Recards Vol. 19—63.

బలమగుచున్నది. గణపతి కొంతకాలము నాయకత్వమునకుండి, స్వర్గస్థుడుకాగా, సమర్థుడగు కూనపనాయకుడు నాయంకరత్వభారము వహించెను. కూనయ బహుగుణాన్వితుడనియును, విఖ్యాత దోర్విక్రముడనియును, గంభీరస్థిరధీయనియును వర్ణింపబడియున్నాడు. ఈ కూనయకుమారుడు ముమ్మడీంద్రుడు. ఈ ముమ్మడీంద్రుడు క్రీ॥ 1340-70 వరకును రాజ్యమేలెను. ఈ వంశములో ఈ ముమ్మడీంద్రుడే మిక్కిలి పరాక్రమవంతుడు. ఈతని భార్య 'ప్రఖ్యాత ఆంధ్రసురత్రాణుడగు' ముషునూరి కాపయనాయకుని సోదరికుమార్తె. కాపయనాయకుడు స్వయముగా నీ వివాహముచేయించెనని అక్కలపూడి శాసనములో తెలుపబడినది. తత్కారణమున ఈతనికి బలవద్బంధుసహాయములభించెను. ముమ్మడినాయకుడు కోరుకొండరాజధానిగా ఉభయగోదావరీ తటమధ్యప్రాంతమందలి చెంగటి, కుఱవాడ, కోన, వానారముల సౌభాగ్యవంతుడై చిరము పాలించెను.

"ప్రథితోభయ గోదావర మధ్యప్రాంతేషు మహితసౌభాగ్యవాన్
పాలయతి ముమ్మడీందశ్చెంగటి, కుఱవాట కోనవానారాన్॥"

ప్రథితోభయగోదావర మధ్యప్రాంతములనగా కొందరు గోదావరి ఉభయతటములని యర్థము చెప్పుచున్నారు. అది సరియైనది కాదు. రెండుగోదావరుల నడిమి దేశమునకు సమీపమందున్న చెంగటాదినాడులనియే పైదాని యభిప్రాయము. చెంగటియనునది చెంగటనాడు; ఇప్పుడిది చాగల్నాడని వ్యవహరింపబడుచున్నది. ఇది కోరుకొండసీమకు తూర్పుగానున్నది. ఇప్పుడిది పెద్దాపురం తాలూకాలోని భాగము అయిఉన్నది.

కుఱవాట, కుఱవాడ, కూరాడ అయివుండును. ఇది ఏదియో తెలియుటలేదు. కోన నువ్విసిద్ధమగు కోనసీమ. ఇది ప్రస్తుతపు అమలాపురపు తాలూకా అయివున్నది. వానారమనునది ఏది? దీని ప్రశంస శాసనములలో కనుపడుచున్నది. శా. శ. 1062 నాటి ఒక శాసనములో[2]

శ్రీవేంగీ వసుధాంగనా తిలకమై శిష్టప్రమోదావ బృందావాసంబగు వానరంబు
పతియుద్యత్కీర్తి యజ్ఞత్రియవర్ధిష్ణు మహిష్ణుత ప్రకట పుణ్యారంభుడైయొప్పె సద్భావిం
బోతనయాజి నిచిత బ్రహ్మాండ తేజుండిలన్॥

అనపోతురెడ్డి కొమ్మ్రిచిక్కాలవలస శాసనములో[3] కూడ నీవానారసీమ కలదు. చిక్కాలగ్రామమునకు "పోలయ కొమరగిరిపురమ"ని నామకరణముచేసి తనఅన్నగారి పుణ్యముకొరకు అనపోతురెడ్డి పింనట్లయను బ్రాహ్మణునకు దానముచేసెను. ఈచి

2. S. I. I. IV—No. 675.
3. J. A. H. R. S. III—229.

గౌతమీనదికి పడుమరగా యోజన దూరమున వానారసీమలోని సుప్రసిద్ధనగరమైన పాలకొల్లుకు దగ్గరగా నున్నదని చెప్పబడినది. ఆకాలమున పాలకొల్లు, నరసాపురము, భీమవరము, మొదలగు గ్రామములకు వానారసీమయని వ్యవహారమైనట్లు విదితమగు చున్నది. పైవానినిబట్టి ముమ్మడినాయకుడు ప్రస్తుతపు రాజమండ్రి తాలూకా, పెద్దాపురం తాలూకాలోని కొంత భాగము పాలకొల్లు నరసాపుర ప్రాంతములు కోన పాలించెనని చెప్పవలసియున్నది. కాని ఇది నిజముగ కాన్పించుటలేదు. కోన హైహాయ వంశజులు పాలించుచుండిరి. వానారసీమలోని భాగములు ఉండీశుల పాలనలోకూడ నుండినట్లు ఇదివరలో వ్రాసియున్నాము. వారిని జయించి తద్దేశభాగములు తమ రాజ్యములో కలుపుకొనినటుల ప్రమాణములు లేవు. ముమ్మడినాయకునకు సింగానాయుడు, గంనానాయుడు అను ఇద్దరు తమ్ములు కలరు. తాను కోరుకొండనుండి సింగయనాయని కోటయందును, గంనానాయని తాడిపాకయందును ఉంచి ముమ్మడిపరిపాలన సాగించుచుండెను. ఈకోటి కోటిఫలిగాని కోశాముగాని కాదు. రాజమండ్రితాలూకాలోని కోటియనుగ్రామము. నేటికిని కలదు. తాడిపాక, తాటిపాక. పోలవరము జమీందారీలోనిది కాదగును.[4] తాడిపాక యనునది రాజవోలుతాలూకాలో ఒక గ్రామమున్నది. శ్రీ వీరభద్రరావుగారీతాడిపాక అదియని ఊహించిరి. స్థానికచరిత్రలలో సింగానాయుడు, గన్నానాయుడు కొమ్మనాపల్లె ముఖ్యస్థానముగా చేసుకొనియుండిరని కలదు. కొమ్మనావల్లె అమలాపురంతాలూకాలోని గ్రామముగా నున్నది.

ముమ్మడినాయకుడు—పరాశరభట్టరు.

ఈ ముమ్మడినాయకుని పితృపితామహులును, బంధువులును ఆగమశైవమునందు అభిమానముకలవారు. ఆకాలమందు శైవమతవ్యాప్తి విశేషము. వైష్ణవమత ఆదరణము తక్కువ. కాని ముమ్మడినాయకుడు వైష్ణవమత మవలంబించి, శ్రీరంగమునందలి వైష్ణవగురువులకు శిష్యుడయ్యెను. పరాశరభట్టను వైష్ణవగురువు వీరల దేశికుడు. ఆపరాశరభట్టు ముమ్మడియాహ్వానమున కోరుకొండకువచ్చి ముమ్మడికిని ఆతని సోదరులకు వైష్ణవమిచ్చెను. ముమ్మడికి రంగవర్ధనుడని మతాంతరప్రవేశకాలమున నామకరణమొనర్చెను. ఆతడు కోరుకొండలోనే చనిపోయినట్లు తోచుచున్నది. మరణ మాసన్నమైనవ్వుడాతడు ముమ్మడినాయకుని బిలచి, తాను చనిపోయినతరువాత నృసింహస్వామిరూపముతో కోరుకొండ శిఖరముపై వెలసెదనని చెప్పి మరణించెను. తరువాత కొంతకాలమునకు లక్ష్మీదాసియను వేశ్య స్వప్నమున పరాశరభట్టు దర్శనమిచ్చి, కోరు

4. Ep. Ind. XIII—page 261.

కొండపై వెలసితినని చెప్పెను. లక్ష్మీదాసి ముమ్మడీందుర్గినకీ స్వప్నవృత్తాంతమును తెలుపగా ఆతడు పశ్చాత్తాపపడి, దేవాలయము నిర్మించుటకై లక్ష్మీదాసికి సహాయమొనర్చెను. లక్ష్మీదాసియే నృసింహమూర్తిని కోరుకొండపై ప్రతిష్ఠగావించెను. ఆదేవుని అంగరంగభోగములకు రెండు గ్రామములకూడ దానమిచ్చెను. కోరుకొండ కీకారణమున పరాశరశైలమని పేరు. ఈదేవాలయము క్రీ. శ. 1353 లో నిర్మాణముచేయబడినది. ఇది చిన్నఆలయమైనను బహుసుందరముగా నిర్మించబడినది. ఇందు ముమ్మడినాయకుని విగ్రహము చక్కగా చెక్కబడినది. అక్కలపూడిశాసనమునాటికే ఈదేవాలయము నిర్మింపబడినట్లును అది దివ్యస్థల మయినట్లును, ఈక్రిందిశ్లోకమువలన చున్నది.

"కిముచ్యతే పురస్యాస్య సౌభాగ్యం పరమంపుమాన్
దివ్యస్థానాని సంత్యజ్య యదత్రాస్తేశ్రియాసహా.॥

ముమ్మడినాయకుని యనంతరము ఆతని సోదరుడు సింగయనాయకుడు సింహాసనమెక్కెను. ఈతని పరిపాలనమైనతరువాత ముమ్మడికుమారులు కూనారెడ్డి, రామారెడ్డి, కాటమరెడ్డి మొదలగువారు ఐదుగురు కుమారుళ్ళు.[5] ఇందు అగ్రజుడు కోనారెడ్డి సింగయనాయకుని అనంతరము కోరొకొండసీమ పాలించెను. కూనారెడ్డి సుమారిరువదియెను సంవత్సరములు పరిపాలించి స్వర్గస్థుడుకాగా ఆతని కుమారుడు ముమ్మడిరెడ్డి క్రీ. శ. 1394 సంవత్సరమున సింహాసనమెక్కెను. సింహాద్రిసెట్టి బలిసెట్టి యనువారలు వైశ్యులీతని కార్యకర్తలుగా నుండిరని స్థానికచరిత్రలు వాకొనుచున్నవి.[6] ఈతనితరువాత కోరుకొండసీమ కొండవీటిరెడ్ల రాజమహేంద్రివర రాజ్యములో కలసిపోయి, వారలచే పరిపాలించబడినది.

ఈకోరుకొండరెడ్లు అనవేమారెడ్డికాలమువరకును స్వతంత్రులుగానే యుండిరి. అనవేమారెడ్డి గోదావరీపరిసరప్రదేశమును కొండవీటిరాజ్యములో కలుపుకొనుటకు మూడునాలుగు దండయాత్రలను చేసెను. బహుశా క్రీ.శ. 1377 సంవత్సరములో నతడు కోరుకొండపై దాడి వెడలి ముమ్మడీందుర్గిని తమ్ముడగు సింగయనాయుని నోడించి కోరొకొండసీమను రాజమహేంద్రి దుర్గాధ్యక్షుని పాలనములోనికి తెచ్చెను. ఈసమయములోనే అనవేముడు ఇమ్మడీందుర్గిడను తన మంత్రికి లోహితగోత్రజుడగువానికి మల్లయమంత్రి కుమారునకు ఇమ్మడిలంకయను గ్రామమునకు అనవేమపురమని పేరు

5. L. R. 19—page 100.
6. L. R. 19—page 102.

పెట్టి అగ్రిహారదానము చేసెను. సింగయనాయుడును తరువాత కూనపనాయుడును రెండవ ముమ్మడినాయుడును కొండవీటిరెడ్డి సామంతులుగానే పరిపాలనచేసిరనుటకు సందేహములేదు. రెండవ ముమ్మడిరెడ్డి తరువాత నీరాజ్యము ఏకారణముననో అంత మొందియుండును.

కోరుకొండ రెడ్డిశీలము.

ఈ మంచికొండరెడ్లు ఉన్నతగోత్రసంభవులు. సమకాలికులలో వీరికి అధికగౌరవము కలదనుటకు "ప్రఖ్యాతాంధ్ర సురతాణుడును" త్రిలింగరాజ్యనేతయును అగు ముషునూరి కాపయనాయకుని చెల్లెలికుమార్తెను ముమ్మడినాయకునకిచ్చి ఆతడు స్వయముగా వివాహముచేయుటయే తార్కాణము.

ప్రఖ్యాతాంధ్ర సురతాణిః స్వయం కాపయనాయకః।
తస్మై స్వసు స్సుతాం ప్రదాన్ముమ్మడీందాయ భూభుజే॥

పరితాపరుద్రుని నిర్యాణమైనపెనుక ఆంధ్రదేశమునుండి తురకల వెడలగొట్టి తెలుగువారి స్వాతంత్ర్యమును కాపాడుటకు సాయపడినవారిలో ఈనాయకులు ముఖ్యులు. తరువాత వీరు కోరుకొండసీమను పరిపారంజకముగా పాలించిరి. కోరుకొండసీమయందు అభివృద్ధికాదగిన విషయము లెన్నియేనిఉండెను. అడవులకొట్టి భూమిని వ్యవసాయార్హముగ చేసి పాడిపంటలు వృద్ధిచేయవలసిఉండెను. అన్నలదేవుడు చూపినమార్గమును వీరుపట్టి దేశసంపదను వృద్ధిచేసిరి. ఇతరదేశములపై దండెత్తి అనవరతమును పరరాజులతో పోరాడుచు దండయాత్రలు నలుపుచు, కాలమును చిలిపికయ్యములలో, ఆనాటి సంపద్వ్యయపరికారము వ్యర్థపుచ్చలేదు. ఇతరులను వృథాభిమానిత్వమును పూని నిందసల్పు కార్యముల చేయలేదు. శూరులైనను బలహీనులగు పరరాజుల తలలనరికి తమ్ము పడిగములబెట్టి యుమ్మ్మివేయుటవంటి ఘోరాచారముల తలపెట్టలేదు. వీరు అభ్యస్తవిద్యులు. ధర్మశాస్త్రవేత్తలు. వైదికమత ఉద్ధారకులు. వీరు శుద్ధస్వాంతులు; రాగాది దోషదూరులు. తమోగుణరహితులగుటచేతనే త్యక్తశాఠ్యులు. పరిపత్తి మార్గపథికులు. శ్రీరంగమెక్కడ; కోరుకొండయెక్కడ? పరాశరభట్టరువంటి మహాగురూత్తమునిపై వీరిశీలము వలనే ఆకర్షించి, ఆగమశైవమత విజృంభణ అధికమై వైష్ణవాగమములు మరుగుపడుచున్నకాలములో నారాయణపర్వతమును తిరుగ స్థాపించిరోయన్నటుల లక్ష్మీనృశింహస్వామిని ప్రతిష్ఠించి, దివ్యస్థలముగా నొనర్చిరి. అంతటినుండియు ఈదేశమున విష్ణుభక్తి వీరిమూలమున హెచ్చినది. శాసనములలో వీరి పౌరుషముకంటె వీరి శాంతాదిగుణములే వర్ణింపబడినవి. అక్కలపూడి శాసనములోని

తజ్జాతీయాః కర్మఠాః త్యక్త శాఠ్యాః
శుద్ధస్వాంతాః శ్యామంత రాగాదిదోషాః
రాజన్యానామేత్య సాహాయ్య ముర్వ్యాం
సర్వంభారం నిర్వంహంత్యేవ నమ్యక్.

అనువాక్యములు మధ్వవైష్ణవము ముదిరిననాటి ఆత్మశ్లాఘా పరములగు వాక్యములు కావు. దివంగతులగు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు "వైష్ణవగురుపరిబోధనల గళం కువాసి యుత్కృష్టమైన రాజ్యపదవికి వచ్చినతరువాత నావిర్భవించిన కులాభిమానజనిత వాక్యములుగా మనమూహింపవలసినదే" యను వాక్యములు అనాదరణపాత్రములని నిస్సంశయముగా ఘోషింపవచ్చును.

ముమ్మడినాయకుని కుమారుడుకూడ విశిష్టాద్వైత పక్షపాతి. ఈతడు తండ్రిచేసిన ధర్మకార్యముల వృద్ధినొందించి తానుకూడ మరికొన్నిధర్మముల జేసెను. స్వామికొండకు దక్షిణభాగమున దిగువ నొక దేవాలయమును ఆతడు నిర్మించి అందు రంగనాయక స్వామిని ప్రతిష్ఠచేసి, కైంకర్యాదులకు భూదానములను చేసెను. ఆ దేవాలయ ప్రాకారములో వైభవరాయని ప్రతిష్ఠజేసి ఆలయమును కట్టించెను. కట్టళ్ళేర్పాటు జేసెను. అర్చకులకును, ఉత్సవములకును, అంగరంగభోగములకును భూదానములజేసెను.

మంచికొండగోత్రము.

కేశవనాయకుడు 1250-1300

గణపతినాయకుడు 1300-1325

కూనపనాయకుడు 1325-40

సింగయ	గంనయ	ముమ్మడీందుగ్రీడు 1340-70

అన్నారెడ్డి	రామ	కాట	కూనపనాయకుడు 1385-1394

ముమ్మడి 1394-1395

ఎఱ్ఱాప్రెగ్గడరామాయణము♦

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి.

౧

చదలువాడ యెఱ్ఱాప్రెగ్గడ భారతారణ్యపర్వశేషమును, రామాయణమును, నృసింహపురాణమును, హరివంశమును రచియించెను. హరివంశమున నిట్లున్నది.

"శా. నాతమ్ముండు ఘనుండు మల్లరథినీ నాథుండు ని న్నాతత
శ్రీ తోడ్త సముపేతుఁజేసి యెలమిన్ జేపట్టి మా కిచ్చుటన్
జేతోమోద మెలర్ప రామకథ ముక్ జెప్పించి యత్యుత్తమ
ఖ్యాతిం జెందితి నింకనుం దనియ నేఁ గావ్యామృతాస్వాదన."

దీనినిఁబట్టి రామాయణము హరివంశమునకుఁ బూర్వకృతి యనియు, నది పోలయ వేమారెడ్డిగారి ప్రేరణముననే రచితమయ్యెననియుఁ దెలియనగును.

"వల్మీకభవు వచోవైఖరి రామాయణంబు నాంధ్రీపబంధంబుఁ జేసె"

నని యెఱ్ఱాప్రెగ్గడ వంశమువాఁ డిటీవలివాఁడు చదలువాఁడ మల్లయకవి చెప్పినాఁడు. దీనిఁబట్టి యీరామాయణము సంగ్రహ రూపమయినదిగాక సకల వర్ణనాపూర్ణమయిన సంస్కృత రామాయణానుసారియయిన, ప్రశస్తప్రబంధముగాఁ దెలియనగును.

ఇట్టి యెఱ్ఱాప్రెగ్గడ రామాయణమిప్పుడు గానరాదు. లక్షణ గ్రంథములలో నెఱ్ఱాప్రెగ్గడ రామాయణ పద్యములు పెక్కులుదాహృతము లయియున్నవి.

౨

కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహమున ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములోనివని యీ క్రిందిపద్యముల నుదాహరించినాఁడు.

ఉ. "అంగముతోడఁ గట్టు మిట యజ్ఞవిభూతక చోరు నెందు వో
వంగలవాఁడ వింక నిటు వైళమ తాపసవేషధారివై.

ఉ. " సందడి యధ్వరక్రియ క సంగతమేని బలంబుతోడఁ బెఁ
గ్రిం దదియేల యేన తగఁ గార్ముక హస్తుఁడనై కడంగి మీ
ముందఱ నిల్చెదఁ గ్రితువు ముట్టక యుండఁ బ్రిచండదైత్యరా
జిం దగ దవ్వుదాల వెసఁ జించెదఁ బెంచెద మీకు మోదమున్.

♦ ఈ వ్యాసము రెడ్డిరాజ్యవర్ధంత్యుత్సవమువాడు చదువుటకు వ్రాయబడినది. 'భారతి' పత్రికలో కూడ ప్రకటింపబడినది. — సంపాదకుడు.

చ. అనుటయు మంత్రిమాటకుఁ బ్రియంపడి యాతని నాదరించి యా
మ్మనుజ కులేంద్రుఁడు.....

ఉ. నూర్వురు నొక్కచందము మనోగతి సైరణచేసి నన్ను నా
సర్వకులంబు నుత్తమయ శంబున నుంచితి రమ్మలార, మీ
కర్వని సాటి యే యబల లొండొరు దేవతలున్ బటుతీమా
నిర్వహణం బొనర్చుటకు నేరరు మర్త్యులఁ జెప్పనేటికిన్.

చ. అనఘ యకళంపమై విమలమై పరిపూర్తియు లోఁతుఁ దియ్యమున్
ఘనతయుఁ గల్గి సజ్జనమ నస్సదృశస్థితిఁ జాల నొవ్వ మీ
టినయది యన్నదీజలము జేపును నుంచిది.....

ఉ. కోటలు నుగ్గునుగ్గయిన కూర్మరఫణీంద్రి గతిన్ దరంగముల్
మాటిన భూరివారిధి కృమంబున రాహుకరాళవక్త్రిమున్
దూటిన తీవ్రభానుకిరి యు దుర్బలసైన్యతఁ బుత్రహీనతన్
గీటి పరాభవాభిగతిఁ గిడ్డడి భూపతి నెమ్మనంబునన్.

శా. తాఁజంగ్రిగినేల తంపటిఱుఁ బాతాళంబు దాఁకన్ జనం
దూటుం జల్మరి మిన్ను దాఁకి తరఁగల్ తోరంబులై నల్దడల్
పాటుం బెల్లుగ నేటు లుబ్బటముగాఁ బైపైన నీరెక్కి పై
వాటిన్ జెర్వులు చెన్నుమీఱె నఖిల ప్రాణుల్ ముదంబందఁగాన్.

క. నూటు చెటింగుల నెటసులు
మీటఁగ నీవిభ్రమములు మెటయించి మునిం
గాటఁగఁ జేయుము మేనక
చూటకొనదె యతనితెలివి సొమ్ములు మున్నున్.

మ. చెటకుందోఁటలఁబెంచిశాలిమయ సుక్షేత్రస్థలుల్ నించి యా
కటలేకుండఁగఁ బూగనాగలతికా కాంతారముల్ ప్రోచి యే
ర్పెటు నంతం గుముదోత్పలాళివనవాటీకోటిఁ బాటించి పె
ర్జెటువుల్ వోల్చెఁ బురంబునల్దెసలఁ బ్రస్ఫీతాంబు పూర్ణస్థితిన్.

కూచిమంచి తిమ్మకవి గోదావరిమండలమున పిఠాపురమునకు చేరువను 'కందరాడ, చంద్రిమపాలెము' అను గ్రామముల వసించెను. ఈ గ్రంథమును క్రీ. శ. ౧౭౫౦ సంవత్సరప్రాంతమున రచించెను. ఆతఁ డుదాహరించిన యెఱ్ఱాప్రెగ్గడ రామాయణ పద్య

ములు ఇతరలక్షణ గ్రంథములనుండి సేకరింపఁబడినవికావు. ఆతఁడు స్వయము గ్రంథమును బరిశీలించి యుద్ధరించినవే. ఇన్ని పద్యముల నితరలాక్షణికు లెవరు నుదాహరింపలేదు. ఇప్పటికి ౧౯౦ ఏండ్లనాఁడు గోదావరిమండలమున కూచిమంచి తిమ్మకవి యింట ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము సురక్షితమై యుండెనని దీనివలనఁదెలియఁగలదు.

చదలువాడ యెఱ్ఱాప్రెగ్గడ రచనముతో నీ కవిస్తుతివద్య మొకప్రాచీన పద్యసంకలనమునఁ గానవచ్చినది.

శా, సా రోదార సమంచిత స్ఫుర దురుస్ఫార ల్లస ల్లాలిత
(స్ఫారంబుల్ వె?) సఁ దిప్పి పెట్టుచును శబ్దవ్యూహమ్ములన్ సదా
తారుం జెప్పితి మంచుఁ జెప్పికొనుటల్ తప్పే నిరాఘాటవా
క్ప్రౌఢభ్యప్రతిభా విజృంభితులు మెచ్చంగాక యానందముల్.

ఇది యెఱ్ఱాప్రెగ్గడ రామాయణ కృత్యవతరణికలోనిది గావలెను.

ఈ కిందిపద్యమును, 'ఎట్టిన రామాయణములోనిదా?' అని యెప్పుడో నోటు బుక్కులో వ్రాసికొంటిని. ఎక్కడనుండి యుద్ధరించితినో యిప్పుడు గుర్తింపజాలను.

ఉ. చువ్వన మేను వంచి రవి సోఁకఁగఁ దోఁక విదల్చి పాదముల్
వివ్వఁగఁ బట్టి భావువులు వీచి మొగంబు బిగించి కొండ జొ
జవ్వన నూఁగి ముందటికిఁ జూఁగి పిఱిందిఁ దూఁగి వార్ధిపై
తివ్వన దాఁటె వాయుజుఁడు జెక్కలతోడి సురాద్రియో యనన్.

కూచిమంచి తిమ్మకవిగాక మఱికొందఱు లాక్షణికులును ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములోని పద్యములను తమ లక్షణగ్రంథములం దుదాహరించినారు. అట్టివి మఱికొన్ని యీ కిందివి:

గణపవరపు - వేంకటకవి వ్యాకరణాకరము:

క. ధాత్రీ సురసేవారతి
భాత్రృ భృతి గురూక్తి పాలబంధురమతి దు
శ్చాత్రివహారణ చణస్థితి
మిత్రానందకర విఖ్యాతి మీయుం దమరున్.

"బాలసుధాంశునిటాలుని నవసుధా లావముల్ వినవలె ననెడునాసం."

క. ఆదశరథ సూనుండు ప
యోధిజలం బింకనేసి యొకశరమునఁ గ్రీ

వ్యాద విభుఁ దునిమి సీతను
మోదంబునఁ జేకొని కపివుంగవుతోడన్.

—ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణము.

గణపవరపు వేంకటకవి ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణము లోనివిగా నుదాహరించిన పద్యములు ప్రిశస్తరచనము కలవికావు. అతఁడు ప్రిబంధరత్నాకరమున కొన్ని లక్షణములను గల్పించి వానికి లక్ష్యపద్యములను ప్రసిద్ధకవుల గ్రింథములలోని విగాఁ గొన్నింటిఁ గల్పించి యుదాహరించినట్లున్నాఁడు. ఈత డుదాహరించిన ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణపద్యములు కల్పితములైనను గావచ్చును; లేక, ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములో గ్రింథారంభభాగమగు సంక్షేపరామాయణములోని వయినను గావచ్చును. అంతేకాని ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణమని వేఱొక గ్రింథమును రచియించియుండఁ డనుకొందును. ఎఱ్ఱాప్రెగ్గడ తనతండ్రి సంస్కృతాంధ్రకవితావిశారదుఁడు సూర్యసుకవి యని తనగ్రింథములఁ జెప్పికొన్నాఁడు. సూర్యకవి కృతము సంస్కృతమున సంక్షేపరామాయణ మొకటి యముద్రితము కలదు. ఆ సూర్యసుకవి మనయెఱ్ఱాప్రెగ్గడ తండ్రియగునేమో! ఆ సంస్కృత సంక్షేపరామాయణమునకు ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణమునకు సంబంధమేమైనఁ గలదేమో - ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము దొరకినప్పుడు తెలియవలెను.

3

ఇపుడు సముద్రితమై వెలసియున్న భాస్కరరామాయణమునఁ గూడ ఎఱ్ఱాప్రెగ్గడరామాయణపద్యము లనేకములు యుండియున్నట్లు తెలియవచ్చుచున్నది. పెక్కేండ్లక్రిందట పూర్వము పాశ్చ్యలిఖిత పుస్తకభాండాగారమున తెలుఁగు గ్రింథములకు డిస్క్రిప్టివ్ కాటలాగు (Descriptive Catalogue) వ్రాయునపుడు భాస్కరరామాయణమును సామాన్యదృష్టిని పరిశీలింపఁగా పాఠభేదములు చాలఁగాఁ గానవచ్చినవి. ఆ విషయ మప్పు డందు వెల్లడించితిని. ఆనందముద్రణాలయముపారి భాస్కరరామాయణముద్రణముకొఱకు వారియొద్ద పండితులుగా నుండిన కీ॥ శే॥ తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్యగారు ఆరణ్యకాండమున పరిధానపాఠముగా గ్రహింపఁబడిన పద్యము లనేకములు ఏ తాళపత్రిప్రతిలోను గానరాకుండెను. పాఠాంతరములుగా పుటలయందుగుచిన్నచైపుతో ముద్రింపఁబడిన పాఠములే తాళపత్రిప్రతులలో నున్నవి. తొలుఁదొలుత భాస్కరరామాయణమును ముద్రించినవాడు కరాలపాటి రంగయ్యగారో, నిశ్చింత తేవప్పెరుమాళ్ళయ్యగారో యని మే మప్పుడు గుర్తించితిమి. వా రేప్రతులను చూచి

ముదిగించిరో యెఱుఁగరాదు. కరాలపాటి రంగయ్యగారు గొప్పకవి. ఆయన కొన్ని పౌరాణిక గ్రంథములను రచించెను. ఆరణ్యకాండమున ప్రధాన పాఠముగా గ్రహించిన పద్యముల నాతఁడు రచించి చేర్చినేమోయని కూడ మే మప్పు డనుకొంటిమి - తాళ పత్రిప్రతులలో నా పద్యములు కానరాలేదు గాన.

ఇటీవల భాస్కరరామాయణమును పరిశీలించుచుండగా వావిళ్లవారి ముద్రిణమున యుద్ధకాండములోని ఈక్రింది పద్యము 'ఎట్టాపెగడవారి పద్యమని ప్రతీతి' అను అధోజ్ఞాపికతో కానవచ్చెను.

ఉ. తగివ్వెడు గంటులం గురువు దేఁటెకు నెత్తురు రాకమున్న యే
నొవ్వియు నేవికారము మనోగతిఁ జెందకమున్న సాయకం
బవ్వలఁ బోకమున్న మకుటాట్టవిఘట్టనరావ మొప్పఁగా
నువ్వున నుప్పతిల్లె నసురోద్వహ మూర్ధచయంబు గ్రిక్కునన్

—ప. ౧౧౫౮.

అది చూచి వ్రాత ప్రతులను పరిశీలింతునుగదా ఉదాహృతమైన యీ పద్యము ఎట్టాపెగడ వారిదని యుండుట మాత్రమే కాక దీని పూర్వపద్యము

ఉ. ఉన్నవి యున్నయట్ల తల లుర్వికి డిగ్గె శిరఃపరివాహముల్
మొన్నొకసారె నిండురెగ మోపినసాయక మట్లె యుండఁగా
గె న్నెఱఁదూపు వెల్లియని ఖేచరకోటినుతించె నంచితో
త్పన్న దశాస్య రాఘవ తపఃకరలాఘవ చిత్రసంపదల్.

అను పద్యము 'భాస్కరుని వారి' దనికూడఁగలదు. ఈ పద్యములు పెక్కుప్రతులలోఁ గానరావు. కొన్ని ప్రతులలోనే కలవు. ఇవి రాముఁడు రావణుని తలలు తెగఁగొట్టు ప్రకరణము నందలివి. యుద్ధకాండములోని యీ భాగము పెదవేదగిరి నాయనింగారి ప్రేరణమున అయ్యలార్యుఁడు పూరించినది. ఈ భాగమునకు భాస్కరరచనము నేఁడు కానరాదు. భాస్కరుఁడు కడమట్ట నారణ్యకాండము రచించినట్టు ప్రతీతియు లేదు. ఇందు భాస్కరరచనముగ పద్యముండుటనుబట్టి చూడఁగా భాస్కరుఁడు యుద్ధకాండమును కడమట్ట రచించెనని యేర్పడుచున్నది. ఇవేకాక, యుద్ధకాండమున మఱికొన్ని పద్యములు కొన్నిప్రతులలో మాత్రమే యధికముగఁ గానవచ్చుచున్నవి. దొరకిన యుద్ధకాండ ప్రతులనెల్ల పరిశీలించినయెడల నట్టివి మఱికొన్ని పద్యములుకూడ భాస్కరునివిగనో, ఎట్టాపెగ్గడివిగనో వేర్పడఁగల వనుకొందును. యుద్ధకాండవిషయ మిట్లుండెను.

అరణ్యకాండమున ముదగ్రిణములందు పగ్రిధాన పారముగ గగ్రిహింపఁబడిన గ్రంథ భాగములు తాళపత్రిపగ్రితులలో సాధారణముగా దొరకుచున్నవియు, పాఠాంతరముగా నధఃకరింపఁబడినవియు నగు గగ్రింథభాగములకంటెఁ బగ్రిశస్త రచనము కలవి. ఒకవేళ నవియెల్ల ఎఱ్ఱాపెగ్రిగ్గడ రచనమేమోయని యొకపెద్దసందేహము నాకుఁ గలిగెను. ఆ గగ్రింథభాగములలో వాల్మీకిరామాయణానుసారులు కానివి కొన్నిరచనములు కలవు.

చ. "తపసుఁడు వేఁపఁజొచ్చెననుఁ దమ్ముఁడ, వృక్షముకగ్రిందఁ బెట్టు నాఁ
దవసుఁడు రేయి లేఁడు వసుధావర, చందుగ్రిఁడుగాని, చందుగ్రినిన్
నృపసుత, యెల్లెఱింగితిని నీవు, మృగాంకముచూడ నున్కిహా
చపలమృగాక్షి, చందగ్రిముఖి, జానకి, యెక్కడ నున్నదానవే."
"సామితే గ్రి, నను సేవ్యతాం తరుతలం చండాంశు రుజ్జృంభతే
చండాంశో ర్నిశి కాఽథా రఘుపతే, చందోగ్రోదయ మున్మీలతి,
వత్తైతద్విదితం కథన్ను భవతా ధత్తే కురంగం యతః
కాన్యసి పేగ్రియసి, హా కురంగనయనే, చందాగ్రిననే, జానకి."
—పగ్రిసన్న రాఘవము.

ఇత్యాదులు.

ఇట్టి యీ పగ్రిధానపాఠరచనముకూడ పాగ్రిచీనకవికృతమే కావలెను. కాని, యిది భాస్కరరామాయణమను పేర లభ్యమగుచున్న గ్రంథములోనిదికాదు—భాస్కర రామాయణ తాళపత్రిపగ్రితులలోఁ గానరాదుకాన. ఇట్టి సందేహములతో నేను చీకాకు పడుచుండఁగా డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు తమ కానెగొందిలో నొక భాస్కరరామాయణపుఁ దాళపత్రిపగ్రితి దొరకెననియు, అం దారణ్యకాండమున ఎఱ్ఱాపెగ్రిగ్గడ కృతములుగా కొన్ని పద్యములు గానవచ్చె ననియు తెలిపి ఈ కగ్రింది పద్యములను నాకుఁ జూపిరి.

ఉ. ఆనెఱి జోదు కేలు దొనఁకై నిగుడించుట యమ్ము మౌర్వి సం
ధానము సేత నిండఁ దెగఁ దార్కొని లక్ష్యము సేయు డేయుడున్
గాన నజస్ర మండలిత కార్ముక మొక్కటి గంటిఁ గంటి న
ద్దానవదీర్ఘు దేహసము దాయు నిరంతరపాతవేగముల్.

స్రగ్ధర. కరిణీయూనంబు నప్పుడ్ గతి నవలతికాకార మంగంబు చందగ్రిన్
బురుణించుస్ ముద్దుమో మంబురుహదళములంబోలు, గన్నుల్ వివంచీ

స్వారసంకాశంబు పల్కుక జలదళినిచయ స్ఫర్థియై యుండు వేణీ
భర మాతన్వంగి కింద ర్మిముఖ నిఖిల దిక్పాలకాభీలశౌర్యా.
చ. అలినిభవేణి చంద్రిసదృశానన యుత్పలపత్రనేత్ర కో
మల లతికాభిరామభుజ మంజులవృత్తలసత్తుక చద్వయీ
కలిత సుమధ్య హృద్యకటి కామ్యతరోరువు రమ్యజంఘ యు
జ్జ్వలచరణాబ్జ తద్వనిత జానకినా విలసిల్లు రావణా.

వా రిందుకై మదరాసులోని యితర తాళపత్రప్రతుల నెల్లఁబరిశీలించిరట! ఆ విషయము నిట్లు చీటిలో వ్రాసి పంపిరి.

"ఈపద్యాలు నేను ఆనెగొంది నుంచి తెచ్చిన పత్రిలోనివి. అందు 'ఎఱ్ఱా ప్రగ్గడ పద్యాలు' అను శీర్షికతో గూడియున్నవి. ఇదిగాక అడయారు లైబ్రరి G. No. XXXII T. 13G. 'యెరపగ్గడవారి పద్యం' (తాళ. ప ర్ట పం. ౧) అనుమాటఱ తరువాత పైమూడు పద్యాలు కలవు. ఇంకను మద్రాసు యూనివర్సిటీ కలెక్షన్ (ఎఱ్ఱాప్రగ్గడ పేరులేకున్నను) ౧/౧౫౦ నంబరు పత్రియందు మూడుపద్యము లును గానవచ్చుచున్నవి. అట్లే ౧/౪౨౬ లో కూడా పద్యాలు పేరులేకుండా కాన్పించుచున్నవి. G. Or. Mss. Madras 14-10-7 దీనిలో 'ఎఱ్ఱాప్రగడ పద్యాలు' అన్నమాటలేమ కాని ఆపద్యాలలో "కరిణీయానంబు", "అలినిభవేణి" అన్నపద్యాలు కాన్పించుచున్నవి."

ఈమూఁడు పద్యములతోపాటు తక్కిన ఆరణ్యకాండ రచనాభేదము లెల్లఁగూడ ఎఱ్ఱాప్రెగ్గడ రచనములు కావచ్చునేమో యనికూడ నే ననుమానించుచున్నాను.

అయోధ్యాకాండమునఁగూడ రచనాభేదములు చాలఁగాఁ గలవు. అందుఁగూడ గొన్ని యెఱ్ఱాప్రెగ్గడ పద్యము లుండునేమో! ఇట్లు భాస్కర రామాయణగ్రంథ భాగము లెన్నో చిక్కులతో నున్నవి. అవి యెల్ల జాగ్రత్తగాఁ బరిశీలించి యిదమిత్థ మని నిర్ణయింపవలసి యున్నవి. భాస్కరరామాయణమున ఎఱ్ఱాప్రెగ్గడ రచనములు గొన్ని చేరియుండుట తథ్యము.

౪

ఈ నడుమ నేను ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని యొక సంకీర్ణపద్యముల తాళ పత్రి సంపుటమును పరిశీలించుచుండఁగా అందు రామాయణ యుద్ధకాండమున పద్యములు ముప్పది కానవచ్చినవి. చదువఁగా నవి ప్రసిద్ధములైన భాస్కరరామాయణాది గ్రంథములలోనివిగా తోఁచలేదు. భాస్కర రామాయణమును, భారతారణ్యపర్వం

తర్గత రామాయణమును, భాగవతాంతర్గత రామాయణమును, మొల్ల రామాయణమును, రామాభ్యుదయమును, ఘనగిరి రామకవి సకలవర్ణనాపూర్ణ రామాయణమును పరిశీలించి చూచితిని. ఈ కానవచ్చిన ముప్పది పద్యములు నం దెందును గానరాలేదు. ఈ పద్యములుగూడ ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములోనివి కావచ్చు ననుకొనుచున్నాను. అవి యీకింద చూపుచున్నాను:

చ. అనిలజ రావణానుజులు హస్తములన్ గయిదండ గొంచుఁ గ్రి
క్కునఁ జనుదెంచి, భానుజుఁడు గొల్వ సుఖంబున నున్న రామచం
ద్రునిఁ గని పాదముల్ శిరముతో నొఱయున్ బ్రణమిల్లి లేచి ని
ల్చిన యెడ నెమ్మొగమ్ము వికసిల్లి విభీషణుడుం బ్రియంబునన్. ౧

* * *

ఉ. తమ్ముఁడ! నేఁడు నాకుఁ బ్రియుదంబు ఘటిల్లె దశాస్యనందనుం
డిమ్మెయిఁ గూలుటన్ మనకు నింక జయం బగునంచు సిగ్గు లో
గిమ్మఁగ నున్న లక్ష్మణుని గ్రిక్కున నంకమునందు నుంచి వ
ఱమ్మునఁ జేర్చుచున్ శిరము సారెకు మూర్కొనుచుం గ్రియంబునన్. ౨

* * *

చ. కరముల నవ్విభుం డతని గాయము లంటుచు నూర్పు వుచ్చుచున్
బురఁబురఁ బొక్కుచున్ శిరము మూర్కొని యెంతయు నూఱడింపుచున్
దురమున లెస్స గూల్చితివి దుర్దముఁ డైనవిరోధిఁ భక్తిఁ
ధరుఁడును నింకఁ గూలునని నామది నిశ్చయబుద్ధి నొండెడన్. ౩

* * *

చ. ♦మసలక రామరావణులు మూర్కొని యుద్ధము సేయుచుండఁగా
నిసిత శరంబులు లొండొకటి నేర్పునఁ ద్రుంచుచు నుగ్రశక్తిమై
దశశిరుమస్తక ప్రితతి దాఁకినఁ జిత్రమ డుల్లు నూపుమై
నుసిరిక మ్రానిమోఁదఁ బిడు గూనినఁ గాయలు డుల్లునాకృతిన్. ౪

* * *

♦ ఇట్టి పద్య మొకటి బాలబోధ మనులక్షణ గ్రంథమునను ఉదాహృతమయి యున్నది. అది యిది:

చ. దశరథరాజ సూనునకు దానవనాయకుఁ డేపుసూపినన్
విసరుహమిత్రనందనుఁడు భీతి యొకింతయు లేక యుగ్రుఁడై
వెస గద వ్రేసె వ్రేసినను వేగమ రాలెఁ గిరీట రత్నముల్
ఊసిరిక మ్రానిమోఁదఁ బిడుగూనినఁ గాయలు డుల్లు నాకృతిన్॥ ఈ పద్య మెవ్వరిదో?

ఉ. అక్కట ధూళిఁ బ్రింగుడయి యంగము నెక్కుటఁ దోఁగి వేదనన్
స్రుక్కుచు ధాత్రిపైఁ బొరలుచున్ బడి లక్ష్మణుఁ డిట్టులుండ నా
కెక్కడియుద్ధకాంక్ష యిఁక నెక్కడివిక్రమగౌరవక్రమం
బెక్కడిపాణి మెక్కడిమహీసుత యెక్కడి రాజ్యసంపదల్. ౫

* * *

ఉ. కందక గాజువాఱక మొగంబు వికాసముఁ జెందఁ జేతు లీ
యందము లైనకాళ్లు నరుణాంబురుహాంబులలీలఁ జూడఁ జె
న్నొందెడు జీవహీను లిటు లుండరు ప్రాణముతోడ నున్నవాఁ
డిందు సహోదరుండు ధరణీశ్వర, నీకు విషాద మేటికిన్. ౬

* * *

చ. మనమున నిశ్చయించి పవమానతనూజుఁడు మూఁడుమాఱు లే
పునఁ గదలించి యంశుధర ముంబలె నీలరుచిం జెలంగుత
ద్వనగిరిశృంగమున్ బిడిచి కైకొని పై కెగురంగవైచి యా
చి నిలువఁ బట్టుచున్ వెస సుషేణునిఁ జేరఁగ వచ్చి యిచ్చటన్. ౭

* * *

ఉ. ఆతనిరాద్రిరేఖ గని యబ్ధి గలంగెఁ జలించె శైల మా
కాశతి వారిదంబు లతి దారుణరావములై జనించె ధా
త్రీతలమెల్ల బిట్టదరె దిక్కులు వ్రీలె సమస్తభూతముల్
భీతి వహించె డెంద మగలెన్ రజనీచరలోకభర్తకున్. ౮

* * *

చ. అనయము సర్వభూతముల యందును గోద్విజులందు శైలకా
ననగగనాఖిలాసల ఘనత్వము మించ సహస్రపాదలో
చవశతశీర్షమూర్తివయి సారగతిన్ వసియించి సాద్రికా
వనియు సమస్తభూతముల వారి వహింతువు నీవె రాఘవా! ౯

* * *

మ. తరుణాదిత్యనిభద్యుతిన్ మెఱసి రక్త శ్రీచ్ఛటాశాటికా
ధరయుం దప్తసువర్ణభూషణయు నుద్యన్నీలభూమాభ్రిబం
ధురధమ్మిల్లయు నౌ విదేహతనయయున్ దొల్లొల్ల బెన్మంటలో
జొరనేతెంచిన రూపుతోన జగముల్ సోద్యంబునన్ జూచినన్. ౧౦

* * *

చ. అవనిజనంబులెల్లను దశాననునంతిపురంబునందుఁ బె
క్కవు దివసంబులున్న జనకాత్మజ శోధితఁజేయు కీయనా
ర్యవిహితవృత్తిఁ దెచ్చె రఘురాముఁడు బాలిశుఁ డంచు నెంచ రా
భువనములెల్ల నమ్మొటకుఁ బో యిటుసేసితి హవ్యవాహనా. ౧౧

* * *

చ. ప్రకటత రాత్మతేజమున రక్షితయా మిథిలాధిరాజక
న్యకను బయోధివేలఁబలె నాశరుఁ డెందు నతిక్రమింపఁ డె
న్నికకును నివ్వనంటి మహనీయచరిత్రము గల్గు నిట్టి జా
నకిని దరంబె వానికి మనంబున నేనియుఁ జుల్కఁ జూడఁగాన్. ౧౨

* * *

ఉ. వైరిజయంబు గాంచి బలవంతుల మిత్రులఁ గూడి తేజమున్
సారయశంబునున్ గనిన నాదు సమాగమనంబు నీవు సొం
పారఁగఁ జెప్పుచో నతని యానవవర్ణవిలోకనేంగితా
కార వచోవిశేషముల కైవడి నేర్పునఁ జూడు మేర్పడన్. ౧౩

* * *

మ. అతులంబై వశవర్తియై రథతురంగానేక పాకీర్ణమై
పితృపైతామహమైన రాజ్యము మదిన్ భేదింపఁగాఁ జేయు సం
తత మెవ్వానికినైన రాజ్యఫల మాత్మన్ గోరినన్ గైకయా
సుతుఁడే యేలుచునుండఁగాక విపుల క్షోణీతలం బంతయున్. ౧౪

* * *

చ. అతఁ డడరించుశత్రుముల యారవముల్ శరపుంఖజాతమా
రుతములు గ్రమ్మినన్ గులగిరుల్ గదలెక్ గలఁగెన్ బయోనిధుల్
క్షితి వడఁకెక్ మనంబునఁ జలించిరి పన్నగలోకవాసు లు
న్నతరుచిఁ బాసి మాసె దిన నాథుఁడు మందటిలెన్ సమీరుఁడున్. ౧౫

* * *

చ. వడి నమరేంద్రముక్తమగు వజ్రములీల యుగాంతకాలుఁ కై
వడిఁ బరతెంచి రావణుని వక్షముగాఁడి ధరిత్రిఁదూలెఁ బ
ల్విడి దశకంఠుఁ డ్రుంచి రఘువీరుఁడు నేఁడని మేలువార్త యే
ర్పడ ఫణిలోకవాసు లలరన్ వివరింపఁగ నేఁగెనో యనన్. ౧౬

* * *

శా. ఆపుణ్యావ్రతఁ బట్టినప్పుడె తదీయాంబై యనిర్వార్యమా
కోపాగ్నిన్ మసిగాక నీవునికి రక్షోనాథ లోకంబునన్
బాపాత్ముండగువాఁడు పాపఫలమున్ భాక్తవ్యకాలంబునన్
భాక్తపించెన్ నిజపాపకర్మఫల మిబ్భంగిన్ నినుం జెందుటన్. ౧౬

* * *

చ. సవిత్రుఁడు చండ్రిడుక దిశలు సంధ్యలు రేలుఁ బగళ్ళు గాలియున్
భువియును నాదిగా పటలమున్ గను సాక్షులు వీ రెఱుంగ నేఁ
బ్రవియల సద్గుణోత్తర ధురాపరిభూషిత నైతినేని హా
వ్యవహరుఁడు నన్ను నిప్పుడు దయాయతచిత్తతఁ బోర్చుఁగావుతన్. ౧౭

* * *

శా. ఆరీతిన్ భువనత్రయిక గలుగువా రత్యంతశోకార్తులై
ధీరత్వంబు పరిత్యజించి యిలధాత్రీనందనం జెందుదు
ర్వారాపన్నత యెంచుచున్ బలుకఁ ద ద్వాక్యంబు లాలించుచున్
ధారాళాశ్రులతో మనం బెరియఁ జింతన్ రాముఁ డున్నత్తటిన్. ౧౮

* * *

చ. ఖలునిఁ గబంధునిన్ నిశిత కాండములన్ దునుమాడి వాని ప
లుకులు విని ఋష్యమూకమునకున్ జని భానుజుఁగూడి వాలి ను
జ్జ్వలబలుఁ గూల్చి యర్కసుతు వానరరాజ్యమునందు నుంచి యా
వ్యాలఘుఁడు పంపె భూమితనయున్ వెదకన్ గపివీరకోటులన్. ౧౯

* * *

చ. నిరుపమమూర్తి రామధరణీపతి శోభనవేళ నాడి ర
చ్చరపువుఁ బోండ్లు కిన్నరులు సారెకుఁ బాడిరి దేవదుందుభుల్
మెరసెను ధాత్రి సస్యములు మోహనలీల వహించె వృక్షముల్
వరసురభిప్రసూన ఫలవర్గములన్ విలసిల్లె నెంతయున్. ౨౧

♦ ♦ ♦

చ. అని కొనియాడుచున్ జలరుహాక్షులు సేసలు మీఁదఁ జల్లఁగా
ననఘచరిత్ర! రామ! సుగుణాకర! వర్ధిలుమంచుఁ బౌరు లె
ల్లను దనచుట్టుఁగొల్వఁ గ నలంకృతమైన రథంబుపై ముదం
బున భరతాగ్రజుండు రఘుపుంగవుఁ డీగతి వైభవంబులన్. ౨౨

♦ ♦ ♦

చ. జలనిధిగట్టి మించుకపిసైన్యముతో వనరాశి దాఁటి దో
ర్బలమున లంకపై విడిసి రావణముఖ్యనిశాటకోటులన్
గలన జయించి భూతనయ గ్రిమ్మఱఁ గైకొని నిత్యకీర్తులన్
వెలసినవాఁడు రాముఁ డిటు వింటిమె కంటిమె యిట్టిచిత్రముల్. 23

♦ ♦ ♦

శా. భేరీకాహళశంఖతూర్యములు గంభీరంబులై మ్రోయుఁగాఁ
దారామార్గమునందు దేవబుషిగంధర్వస్తుతుల్ మీఱి సే
వారూఢిం దగ వందిమాగధులు కైవారంబు గావించుచున్
సారోదారవిచిత్రవైఖరుల నానందంబు గల్పింపఁగన్. 24

♦ ♦ ♦

ఉ. రావణుఁ గూల్చి గ్రిమ్మఱి ధరాసుతఁ జేకొనివచ్చుచున్న వాఁ
డావసుధాతలత్రి డిదె యూప్తులతోడ మహేంద్రితో శచీ
దేవియుఁబోలె సీత జగతీతలనాథునిఁ గూడి సంతత
శ్రీవిలసిల్ల నున్నయది చేరినవాఁడు సుమిత్రపట్టియున్. 25

♦ ♦ ♦

చ. అలికుల వేణులన్ జలరుహోష్ఠులఁ జంద్రనిభాస్యలన్ విని
ర్మలమణిహేమభూషణ సమగ్రిల భార్యలఁగా వరింపు గ
న్యల గుణజాతియుక్తలఁ బదార్థర గ్రిమశతంబుఁ జూడఁ జె
న్నలరెడు లక్ష్మీగోవులఁ బ్రియం బెజఁగించిన నీకు నిచ్చెదన్. 26

* * *

ఉ. కొంచక కోటపై నిలిచి కొందఱు భీమబలాఢ్యులైన
ట్టంచరు లుగ్రతోమరగ దాపటుశక్తుల వానరాలి మె
ప్పించిరి వానరేంద్రిలును బేర్చి రణంబునఁ గోటపైకి లం
ఘించి నిశాటులన్ ధరణికిం బడనీడిచి నొంచి రుద్ధతిన్. 27

* * *

మ. నిను సేవించినఁ గల్గు మానవులకున్ వీటీవధూటీఘటీ
ఘనకోటీశకటీకటీతటిపటీ గంధేభవాటీపటీ
రనటీహారిపటీ సువర్ణమకుటీ ప్రిచ్ఛోటికా పేటికల్
కనదామ్నాయ మహాతురంగ శివలింగా నీలకంఠేశ్వరా! 28

* * *

ఈ ఆఁ-వ పద్యము, నీలకంఠేశ్వరస్తుతి రూపమయినది. అది వేఱొకగ్రంథము లోనిది యయినను గావచ్చును. కాని, యీ సంకీర్ణ పద్యసంపుటమున నుదాహృత రామాయణ పద్యములతో నున్నది. కాన రామాయణములోనిది గావచ్చుననుట సంగతమగును. ఎఱ్ఱాప్రెగ్గడ నెల్లూరు మండలమందలి గుడ్లూరి నీలకంఠేశ్వరస్వామి భక్తుఁడు పోలయ వేమారెడ్డిగారి ప్రేరణమున నాతడు రామాయణము నా నీలకంఠేశ్వర స్వామి శంకితముగా రచించెనేమో! ఈ పద్యము గుడ్లూరి నీలకంఠస్వామి స్తుతి సందర్భములోనిదిగావచ్చును!

※

ఈ పై పద్యములలో ఎఱ్ఱాప్రెగ్గడ రచనాగౌరవము కానవచ్చుచున్నదా యని సందేహము తోఁచును పద్యము లన్నియు సలక్షణములై యున్నవి. గొప్ప రచనా పోషిము కానరాకున్న దనవచ్చును కాని యెఱ్ఱాప్రెగ్గడ తొలుతటికూర్పుకాన యిందు రచనమునఁ గొంత వెన్నాటు గలదేమో!

శ్రీనాథుఁడు 'వరిష్ఠవింతుఁ బ్రబంధ పరమేశ్వరునిశేవ సూక్తివైచిత్రి నొక్కొక్క మాటు' అని తన యెఱ్ఱాప్రెగ్గడ రచనానుకరణాభిమానమును వెల్లడించుకొన్నాఁడు. ఈక్రిందిపద్యద్వయమున ఎఱ్ఱాప్రెగ్గడ సూక్తి వైచిత్రియు, శ్రీనాథుని తదనుకరణమును గాననగును.

ఉ. కందక గాజువాఱక మొగంబు వికాసమునొందఁ జేతు లీ
లుందములైనకాళ్లు నరుణాంబురుహంబులలీలఁ గాంతిఁ జె
న్నొందెడు జీవహీనులిటు లుండిరు ప్రాణముతోడనున్నవాఁ
డిందు సహోదరుండు ధరణీశ్వర నీకు విషాద మేటికిన్.

ఉ. కందక గాజువాఱక వికాసము డిందక మందహాసని
ష్యందము చెక్కుటద్దముల నాఱక నెమ్మది నిద్రిలోవున
ట్లందమునొందె ధాత్రి సిరియాలపమారక వక్త్రిచంద్రుఁడా
నందమునొందె నవ్వి డెలనాఁగమనంబును భర్తచిత్తముక్.

—శ్రీనాథుని హరవిలాసము.

ఎఱ్ఱాప్రెగడ "సూక్తివైచిత్రి" శ్రీనాథుని సమకాలపుఁ బ్రసిద్ధకవి జక్కనకూడ,

"ఈత్రియిఁ దాఁ బ్రిబంధపరమేశ్వరుఁ డై విరచించె శబ్దవై
చిత్రి నరణ్యపర్వమున శేషము ... ..."

అని ప్రశంసించెను.

సంస్కృత వాల్మీకిరామాయణమునకును ప్రాచీనాంధ్రరచనములగు రంగనాథ భాస్కర రామాయణములకును జాల భేదములుగలవు. రంగనాథ భాస్కరరామాయణములుగూడఁ గొన్ని కాండములందుఁ బోలికలు గలిగి, కొన్ని కాండములందు లేకయున్నవి. రంగనాథరామాయణమున విశిష్టాద్వైత విషయములు గొన్ని యధికముగాఁ జేరినవి. కొన్ని కథాభేదము లున్నవి; అధికకథ లున్నవి. అందుఁ గొన్నిటికి సంస్కృత మూలము గానరాదు. దేశికథాసంప్రదాయముల ననుసరించి వానిని కవి చేర్చియుండవచ్చును. ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణాంధ్రీకరణము హరివంశాంధ్రీకరణమును బోలియుండు ననఁదగును. ఇప్పు డుపలబ్ధములయిన పద్యములు సంస్కృతానుసారులుగా నున్నవి. ఆయాపద్యముల పట్టులను సంస్కృత వాల్మీక రచనములతోను, తెలుఁగు రంగనాథ భాస్కరరామాయణ రచనాభాగములతోను బోల్చి చూచిన నీ యెఱ్ఱాప్రెగ్గడ పద్యములు సరిగా సంస్కృతానుసారులుగా నుండుట వ్యక్తమగును.

రంగనాథ భాస్కరరామాయణములు ఎఱ్ఱాప్రెగ్గడ రచనమునకంటెఁ బూర్వము వెలసిన వనఁదగినవి. ఎఱ్ఱాప్రెగ్గడ కించుక తర్వాతికాలమువాఁడగును భాస్కరరామాయణ యుద్ధకాండశేషమును బూర్తిసేసిన అయ్యలార్యుఁడు. ఇంచుమించుగ నాతని కాలమునసే తెలుఁగున మఱొక రామాయణాంధ్రీకరణము వెలసినది.

క. రామాయణకృతికృతియై
తా మెఱయుచు నాంధ్రకవిపితామహుఁ డనఁగా
భూమిం బినభిమన యను
నామంబున వెలసె సత్యనారన ఘనుఁడై.

—సింహాసనద్వాత్రింశిక.

'పిన్నభీమన్న' యని 'ఆంధ్రకవిపితామహు' డని పేరందిన, రామాయణకృతికర్తయైన యీ సత్యనారన అనపోతనమాత్య సింగభూపతి (వెలుగోటి వెలమరాజు) కాలమువాఁడు. అయ్యలార్యున కీతఁ డించుమించుగా సమకాలమువాఁడగును. ఈ రామాయణముగూడ నిపుడు గానరాదు. ప్రాచీనలక్షణగ్రంథకారులుగాని, యితర ప్రాచీనకవులుగాని యీ సత్యనారనను స్మరించినట్లు గానరాదు.

ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము ఎఱ్ఱాప్రెగ్గడ నాఁటనుండి కూచిమంచి తిమ్మకవి నాఁటిదాఁక సుప్రచారము గలదిగాఁ దెలియవచ్చుచున్నది. నూటయెనుబదియేండ్ల క్రిందటిదాఁక సురక్షితమై యున్న యీ గ్రంథ మీనాఁడుగూడ నెక్కడనేని అపరిజ్ఞాతముగా నుండవచ్చును. గోదావరీమండలమున కందరాడ, చంద్రమపాలెముల (కూచి

మంచి తిమ్మకవి యూళ్లు) చుట్టుపట్టులఁగాని, కృష్ణా గుంటూరు నెల్లూరు కడప కర్నూలు మండలములలోఁ గాని అది దొరకఁదగు ననుకొనుదును నెల్లూరు కర్నూలు కడప మండలములలో ప్రాచీనగ్రంథపరిశీలన మింకను సరిగా జరుగవలసియున్నది. ఆయాచోట్ల నపరిచితముగా నున్న తాటియాకుపట్టలను పరిశీలించి యెట్టాపెద్దన రామాయణము నే పుణ్యాత్ముఁడేని యుద్ధరింపఁ గల్గునని విశ్వసించుచున్నాను. ఎట్టాపెద్దన నృసింహపురాణము తప్పులతో నొకప్రతిమాత్రమే ప్రాచ్యలిఖిత పుస్తక శాలలోఁ గలదు. దానికిని మంచిప్రత్యంతరము కావలెను. ఆంధ్రవిశ్వవిద్యాలయాధ్యక్షులగు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఎట్టాపెద్దన రామాయణమును సంపాదింప గల్గితిమేని యది మన కొకభాగ్యవిశేషమనియు, దాని నార్జింపఁగలవారి కెంత సహాయ్యమేని చేయు నుత్సహింతు మనియు రాజమహేంద్రవరమున జరిగిన రెడ్డి సామ్రాజ్యవర్ధంత్యుత్సవమునఁ జెప్పిరి. శ్రీ రామలింగారెడ్డిగారి పవిత్రాశయము సఫల మగుట కపేక్షించుచున్నాను.

అధ్యక్షోపన్యాసము

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి.

సహృదయవర్యులారా!

ఆంధ్రపరిశోధకమండలివారి దింతకుముందు చాళుక్య కాకతీయ రాజ్య వర్ధంతుల జరపిరి. రాజమహేంద్రివరమున గోదావరీతరంగ డోలావిహార వినోదముల నాలమై త్రైలోక్య విజయసౌధ విశాల మహానంద చంద్రశాలాధిరూఢులై సర్వవిద్యాగోష్ఠులు నెఱపిన రెడ్డిరాజుల రాజ్య వర్ధంతికూడ వారు నెఱపుట, అందును రాజమహేంద్రివర మున నెఱపుట పరమానందవిషయము. ముప్పదియేండ్లనుండి యాంధ్రులలో చరిత్ర పరిశోధన కుతూహలము వెల్లివిరియుచున్నది. దానిఫలితమే రాజమహేంద్రివరమున పరిశోధకసమితి నిర్మాణము. ఇందు మిత్రులు శ్రీ రాళ్ళబండి సుబ్బారావుగారు, భావ రాజు వెంకటకృష్ణారావుగారు, వడ్డాది అప్పారావుగారు మొదలగువారు మంచిపరిశ్ర మల నెఱపుచు, పరిశోధకపత్రిక నాంగ్లమున వెల్లడించుచు, నెన్నో యపూర్వాంశరత్న ముల దర్శింపజెత్తి యిచ్చుచున్నారు. ఇట్టిమిత్రుల యాదరానురాధమే నన్నీనాడీ యా ధ్యక్షమున నిర్బంధించినది. పెక్కేండ్లనుండి సారస్వత చరిత్ర వ్యవహారములకు దూర స్థుడనై ముక్కమూసికొని యేకతమున కాలము గడపుకొనుచున్న నేను పయిమిత్రుల యాదరము నిర్బంధింపకున్నచో నేదో యిందదుకుల యాధ్యక్షోపన్యాసము కావించు టకుగాని, యిక్కడికివచ్చుటకుగాని వూనుకొనియుండను. మిత్రుల నిర్బంధమొకపక్క మహనీయమైన రెడ్డిరాజ్యమునుగూర్చి తలచినపుడెల్ల నాలో బొడము నానందోద్బోధ మొకపక్క రెక్కలువట్టి నన్నిక్కడికి లాగికొనివచ్చినది.

ఆదికాలమునుండియు ఆంధ్రవాఙ్మయ భాగ్య భాండాగారమున రెడ్డిజెండ్లు గొప్ప భాగస్వాములయి ప్రఖ్యాతి గాంచుచున్నారు. వారి మహనీయతను పదింపదిగా నేను ప్రశంసించుచునేయున్నాను.

ఇప్పటికి ముప్పదియైదేండ్లకుముందు నే నిర్వదియేండ్ల ప్రాయమువాడనయియుం డగా చెన్నపురికరిగితిని. నాడు పాశ్చ్యలిఖిత పుస్తకశాలలో గ్రంథసామగ్రిని బరిశీలింప జొచ్చినప్పు డందు 'మెకంజీ లోకల్ రికార్డ్సు' అనుపేర మున్నూటదార గలదేశచరిత్ర పంపుటములలో ఎక్కడబట్టినను రెడ్డిరాజుల దానధర్మములయు, శాసనములయు ప్రశంసలు పుష్కలముగా గానవచ్చెను. మధ్యాంధ్రదేశము—అనగా నేటి గోదావరి కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప మండలములు. ఆనాడు వేదవేదాంగాది విద్యలు నేర్చిన బ్రాహ్మణులతో నిండియుండుటకును, అం దనేకులు అగ్రహారికులై

సంవత్సమృద్ధు లగుటకును, దుర్గములు, చెఱువులు, కాలువలు, ధర్మవనములు, పాడి వంటలు, గలిగి దేశము సుభిక్ష మగుటకును, దేవాలయములు నిత్యోత్సవములతో దేజరిల్లుటకును, వేయేల! నేటి తెలుగునాటివారి తెలివితేటలకు, నాగరకతకును గూడ పదునాలుగు పదునైదు శతాబ్దులలో నూటయేబదియేండ్లే అయినను పెంపొందియున్న రెడ్డిమహారాజ్యము నొక ప్రధానకారణమన్న చరిత్రాంశ మాచరిత్రాంశపు సంపుటము లలో కరతలామలకముగా గోచరించెను. నేడు మధ్యాంధ్రదేశమున—బ్రాహ్మణులు అన్నవస్త్రములుగలిగి విద్యావిభవములు గలిగి పలువురున్నారనగా దీనికి గొప్పకారణ మానాడు రెడ్డిరాజులు, వీరి పూర్వుల విద్యావిశేషముల నాదరించి చేసిన యగ్రహా రాదిసత్కారములగుననుట యథార్థకథనము కొండవీటిరెడ్డిరాజులయు, రాజమహేంద్ర వర రెడ్డిరాజులయు, శాసనముల గొన్నింటినేని జూచినను నీవిషయము లెల్లడికాగలదు. శ్రీనాథు డిట్లు చెప్పినాడు.

సీ॥ ధరియింపనేర్చిరి దర్భవెట్టెడువేళ్ళ
లీల మాణిక్యాంగుళీయకములు
కల్పింపనేర్చిరి గంధమట్టియమీఁదఁ
గస్తూరి కాపుండ్రకములు నొసల
సవరింపనేర్చిరి జన్నిదంబుల మోకిలఁ
దారహారములు ముత్యాలసరులు
చెఱువంగనేర్చిరి శిఖల నెన్నడుములఁ
గమ్మని కొత్త చెంగల్వవిరులు
ధామములవెండియును బైడిఁ దడబడంగ
బ్రాహ్మణోత్తము లగ్రహారములలోన
వేమభూపాలుఁడను జన్మ వీరభద్రి
ధాత్రి యేలింప గాతమీతటమునందు.

'భీమఖండము'

శ్రీశైలము అహోబలము, పంచారామములు, మొదలగు పుణ్యస్థలముల వైభవమును రెడ్డిరాజు లెంతో పెంపొందించిరి. మధ్యాంధ్రదేశమున వేద, శాస్త్ర, స్మార్తోభయమీమాంసా, తర్క, వ్యాకరణ, సంగీత, సాహిత్య, వైద్య, జ్యోతిషాది శాస్త్రములకు వారు చాల నభ్యుదయము గూర్చిరి. వారు షట్కాలశివపూజాధురం ధరులయి ఆముష్మిక పరాయణులయి వెలసిరి. నేడును రెడ్డికులమువారిలో పలువురు

భాగ్యభరితులు, శీలశోభితులు, త్యాగులు, భోగులు, పతిభాషాలులు, విద్వాంసులు, కవులు వెలయుచున్నారనగా దానికి ఆనాటి రెడ్డిరాజేందుల వంశపారంపర్యపు సంస్కారమే పరిధానకారణ మనట యసంగతము గాదు ముప్పదియేండ్లనుండియు నా రెడ్డిరాజ్య వైభవానుస్మరణమున నభిమానము మెండు. ఇట్టి యభిమానము నానాడే 'శ్రీనాథ చరిత్ర' రచనాసందర్భము గొంత తీర్చుకొంటిని.

నేడిక్కడ రెడ్డిరాజుల విద్యావిలాసములగూర్చి మాత్రమే కొంతవివరింతును.


మ మహనీయంబుగ నంధ్రభూపలయమున్ బాలించుచున్ బాజ్ఞలై
బహుకావ్యంబులు చెప్పుచున్ మతియుఁ జెప్పంజేయు చామ్మిక
స్పృహతో ధర్మములాచరించుచు జగజ్జేగీయమానంబుగా
నహముల్ వచ్చిన రెడ్డిరాజుల సముద్యత్కీర్తిఁ గీర్తించెదన్.

గోనబుద్ధారెడ్డిగారు తత్పుత్రులు.

పాల్కురికి సోమనాథుని మూలమున తెలుగున ద్విపదరచనకు విలువపెచ్చెను. ద్విపదరామాయణమున దత్కర్తలు బుద్ధయు. తత్పుత్రులు కాచయు విద్ధయులనియే కలదు. కాని వారికులమేదో యందు దెలియరాదు. వారియింటిపేరుమాత్రము 'గోన' యని యనేకపత్రులలోను 'కోన' యని కొలదిపత్రులలోను గలదు. వారు రాజ్యము నేలినయేలికలగుట గ్రంథమున స్పష్టముగా నున్నది. పశ్చిమాంధ్రదేశమున 13, 14 శతాబ్దులలో రాచూరుదుర్గ నిర్మాతలై రాజ్యమేలినవారు 'గోన' వంశమువారు రెడ్లను ప్రఖ్యాతులు. వారియింటిపేరు 'కోన' యనుట సరికాదు. ఆనాటి శాసనములందెల్ల వారియింటిపేరు 'గోన' యనియే కలదు. ఆనాడు 'కోన' యింటిపేరువారి కీర్తియులు. కోనసీమ (గోదావరీమండలము) పాలకులు వేఱుగా నున్నారు. గోనపదసంగతి, బుద్ధ, కాట, విఠనామసంగతి[1] రాచూరుదుర్గ నిర్మాతలగు రెడ్డిరాజులకే కలదు. కావున రంగనాథ రామాయణ ప్రస్తుతులు రెడ్లేకాని కీర్తియులు గారని నిశ్చయింపవలెను. ఇతిహ్యమును, ఆప్తవాక్యమును బ్రమాణముగాగొనకున్న చో బ్రాచీనచరిత్రనిర్మాణమును దుష్కరమగును. రంగనాథుఁడను కవియేలేడని అతడు కల్పితపురుషుడని నే ననజాలను. బుద్ధారెడ్డిగారును తత్పుత్రులును వాల్మీకిరామాయణమును దెలుగున ద్విపదరచనలో వెలయించిరంటిని. గ్రంథమున గ్రంథకర్తలు బుద్ధభూవిభుడును దత్పుత్రులును అనియే

1. రాచూరు దుర్గ నిర్మాణము రెడ్డిరాజులు కావించినదనుట శాసనములబట్టియే కాక వింతగా "గోన కోటారెడ్డిగారికథ" యన్న బదకవితా రచనవల్లను దెలియనగును. ఆకథను రేడియోపన్యాసంగమున నేను వెల్లడించితిని.

X1914



రెడ్డిరాజ్య వర్ధంత్యుత్సవ సభ్యులు; మండలి కార్యవర్గము.

416B



కోరుకొండ దేవాలయములోని మువ్వడినాయకుని శిలావిగ్రహము.

కలదు. కాని దానిని రంగనాథుడను కవి రచించినట్లు ప్రతీతి. తదనుగుణగాథలు ప్రాచీనములగు వెలుగోటివారి వంశ చరిత్రక శిలానగర చరిత్రాదులలో గూడ నున్నవి. రంగనాథుడు కల్పితుడు కాకున్నను ఆతనితోడ్పాటుగ్రంథరచనమునందున్నను గ్రంథోత్పత్తికి బైపర్భువులు కారణమగుట స్పష్టముగదా! పూర్వోత్తరరామాయణములు వేర్వేఱు పురుషుల రచనములుగా నాకు దోపవు. తెలుగునరేంద్రులు వెలయించిన ద్విపదరామాయణము ప్రౌఢకవితా రసికులకేగాక పామరజనులకుగూడ సాహిత్యానందము సమకూర్చుచు నత్యధిక ప్రచారము కలదిగా నున్నది. ఆంధ్రరామాయణములలో రసపారవశ్యమును గలిగించు రచన మిట్టిది వేఱొకటిలేదు. ప్రాచీనలాక్షణిక కవులందఱును నీ రామాయణప్రయోగములను బరమప్రమాణముగా బరిగ్రహించిరి. ఆంధ్రప్రజాసామాన్యమును రామాయణకథామాధురిని నాస్వాదింపజేసిన రామాయణమిదియే.

పోలయవేమారెడ్డిగారు

వీర కృష్ణ, గోదావరి, పినాకిని అను నదీత్రయముచే రక్షితమయిన మధ్యాంధ్రదేశము నేలిన రెడ్డిరాజవంశమునకు మూలపురుషులు. కవిత్రయములోని యెఱ్ఱాప్రెగ్గడ కవీశ్వరుని ఆస్థానకవినిగా నాదరించి పోషించినమహనీయులు. కవిత్రయములోని వాడు యెఱ్ఱాప్రెగ్గడ భారతారణ్య పర్వశేషమున గొన్నిపట్టుల నన్నయరచనమె మెఱుగుగూర్చియు, హరివంశమున గొన్నిపట్టుల దిక్కనరచనము జక్కవగూర్చియు నిర్వహించినాడు. ఆరణ్య పర్వశేష పూరణమున షష్ఠాశ్వాసమున సైంధవావమాన ఘట్టమును, హరివంశమున శ్రీకృష్ణ బాల్యవిలాసఘట్టమును నా కభిమానగ్రంథభాగములు. అనాగరికులయిన వేపిల్లె గొల్లవారియిళ్ళలో జగన్మోహనమూర్తి శ్రీకృష్ణమూర్తి యవతరించి బాలక్రీడలు, దివ్యానుభూతులును వెలయించుట, అక్కడి పామరజనుల కందుచే గలిగిన యానందాశ్చర్య సంరంభములు ఎఱ్ఱాప్రెగ్గడవారు చాల చక్కని తీరునదేసి తెలుగు మఱుగులు వెలయుగా వేఱితల యిళ్ళలో శ్రీకృష్ణు డాడగించిన వెన్నామీగడ రుచుల దలపించు మించు రచనతో వెలయించినారు. ఆంధ్రపరిబంధ వాఙ్మయమున నిట్టి రసవద్ఘట్టము మఱి యన్యత్ర కానరాదని నానమ్మకము. పోలయవేమారెడ్డిగారు రామాయణమును, హరివంశమును నత్యాదరముతో నాలకించువారట.

ఖ. రామాయణహరివంశ

శ్రీమన్మధుర పరిబంధసేవ, చిరయశ

స్నానమర్థ్య, నిత్యనిపుణ
శ్రీమల్ల చమూవరేణ్య సేవిత హృదయా.

ఇందు బేరొక్కనబడిన రామాయణ హరివంశములు ఎఱ్ఱాప్రెగ్గడగారు రచియించిన యాంధ్రీపబంధములే కావచ్చును.

హరివంశరచనకు బూర్వము పోలయవేమారెడ్డిగారికే అంకితముగా మన పబంధ పరమేశ్వరుడు రచియించిన రామాయణమహాపబంధ మీనాడు గానరాకుండుట శోచనీయవిషయము.

పోలయవేమారెడ్డిగారు సాహిత్యమునసేగాక సంగీతమునను జాల రసికులు. హరివంశమున నిట్లున్నది.

క. కేళాదిరాయ వితరణ | కేళీనిరపాయ నృత్యగీత కథా లీ
లాలలితోత్సవ నిరతిశ | యాలంకృత భాగ్య సుస్థిరాయుర్భాగ్యా!

వారియాస్థానమున లొల్లమహాదేవకవియని యొక విద్వాంసుడుండెను. ఆయునను గూర్చి యీవంశమున నేడవతరమువాడు లొల్ల లక్ష్మీధరుడిట్లు చెప్పెను.

యుఃకర్ణాట వసుంధరాధిప మహాస్థానే సువర్ణాయితో
యో విద్వన్నికషాయితో నృపగృహే వేమాఖ్య పృథ్వీశితుః
శ్రీమల్లొల్లటభట్టశిష్యఇతి యోలొల్లాఖ్యయా శ్రూయతే
శ్రీశేషాన్వయ శేఖర స్సహిమహాదేవో విపశ్చిన్మహా"

ఈ మహాదేవకవికి లొల్లవాడని యింటిపేరు. భరతమహాముని రచియించిననాట్యశాస్త్రమునకు వ్యాఖ్యానము రచియించిన లొల్లటభట్టునకు శిష్యుడగుటచే వచ్చినదట. ఇది నిజమేని నాట్యశాస్త్రవ్యాఖ్యాత లొల్లటభట్టు ఆంధ్రుడగుట ఆతడుగూడ రెడ్డిగారి పాలుగలవాడగుట అనుమానింపదగినదగును. ఈ లొల్లమహాదేవకవివంశమున తర్వాతి వారెల్లరుగూడ మహావిద్వాంసులు. వీరు క్రమముగా రెడ్డిరాజుల యాస్థానమున విద్వాంసులుగానుండి, తర్వాత వచ్చిన గజపతుల యాస్థానమునను విద్వాంసులుగానుండి వారితర్వాతవచ్చిన కృష్ణదేవరాయలవారి యాస్థానమునను విద్వాంసులుగానుండిరి. ఈ గజపతులయు కృష్ణరాయులయు నాస్థానమునన్న లొల్ల లక్ష్మీధరపండితునకును, మహాదేవకవికిని నడుమనున్న విద్వాంసులు: మహాదేవాచార్యుడు లక్ష్మీధరార్యుడు, విరించిమిశ్రుడు, పురుషోత్తమమహోపాధ్యాయుడు, లక్ష్మణార్యుడు, విశ్వనాథభట్టు అనువారు రెడ్డిరాజుల యాస్థానమునసే ఉన్నవారగుదురు. వారు సంగీత సాహిత్య పూర్వోత్తర మీమాంసాది శాస్త్రములందు గొప్పగ్రంథములు రచియించిరి.

వానిపేర్లివి: భట్టలొల్లటగ్రంథవివరణము, సాహిత్యపారిజాతము, స్మృతికల్పతరువు, భరతార్ణవపోతము, సాహిత్యమీమాంస, మీమాంసాజీవాతువు, ప్రౌఢకావ్యామృతవాహిని పద్యావళీఖండనము, సత్కవివివేకదీపిక—అనునవి. ఈవంశమువారిప్పటికిని సంవన్మహితులై కొల్లూరవెలయుచున్నారు.

హరివంశమున నీపోలయవేమారెడ్డిగారిని యెట్టాప్రెగడ యిట్లుప్రస్తుతించినాడు.

సీ. అగ్రహారములు విద్యాతపోవృద్ధ విప్రులకిచ్చి యజ్ఞకర్తలుగమనిచె
గొమరారఁజెఱువులు గుళ్ళుప్రతిష్ఠించి లోకసంభావ్యంబులుగ నొనర్చె
నిధులునల్లండ్లు నునిలిపెఁ దోఁటలు సత్రములు చలువపందిరుల్ వెలయఁబెట్టె
హేమాద్రి పరికీర్తి తామితవ్రతదాన నివహంబులన్నియు నిర్వహించె
జేసె జేయుచు నున్నాఁడు సేయనున్న
వాఁడు పునరుక్తకృతి శుభావలులనెల్ల
ననఁగ శ్రీవేమ విభున కయ్యలరుపేర్మి
ఎసమెవర్ణింపఁ దద్భాగ్య వైభవంబు.

సీ. కేయూరకంకణా కృతిఁ బరాక్రమ వితరణములు భూషణతనొంద
ననుకూలగృహిణి చాడ్పున నృపశ్రీయొద్దఁ గదలక సకలసౌఖ్యములనొసగ
నమృతసేవనము చందమునను సద్ధర్మ తాత్పర్య మధికమోదంబు బెనుప
గరతలామలక విఖ్యాతి నాతతనీతి గరిమంబు నిజవివేకమున వెలయ
జాహ్నవీ ప్రవాహముభంగిఁ జరితమఖిల, భువనపావన పరిపూర్తిఁబొలుపుమిగుల
బరగువేమక్షమానాథు పాటిసృపులు, గలరెయెవ్వారు ధారుణీతలముందు.

ఎట్టాప్రెగడగారిడిట యీక్రిందిపద్యము. చాటువుకాబోలును.

ఉ. ఫీపున హోసెఁ గచ్ఛపము వెండిభుజంగమరాజు మస్తక
స్థాపితఁజేసెఁ నీవు వసుధారమణిన్ బెదకోమటీంద్ర! భా
హాపరి రంభగుంభ సముదంచితఁ జేసితి వింతయొప్పనే
మోపరులే మెఱుంగుదురు ముగ్ధలతోడి విహారసౌఖ్యముల్.

ఈయనకాలమున 'మోటుపల్లి' యను ప్రాక్సముద్రతీరగ్రామము రేవుపట్టణముగానొ
డెడిది. అక్కడి సముద్రపు టవలియొడ్డుననుండి తవాయి (నేడు తవాయిను లిదుణాసీరి
(నేడు తెన్నాసిరమ్) మొదలగు ద్వీపాంతరప్రదేశములనుండి యోడవ్యాపారములు
చాల జరుగుచుండెడిది. ఎట్టాప్రెగ్గడ యిట్లుచెప్పినాడు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

శా. "బాహాదర్పమునన్ బ్రితీపధరణీ పాలాపలిందోలి యు
తా్నహూాదగుర్రిడు మోటుపల్లిగొని సప్తద్వీప పద్వస్తు సం
దోహంబున్ దనకిచ్చు నెచ్చెలి సముద్రం బ్రితిగావించుచున్
మాహాత్మ్యంబు వహించె మల్లరథినీనాథుండు గాథోద్ధతిన్".

ఈ పోలయవేమా రెడ్డిగారు బంధుసముద్రులు. ఎనుబదినాలుగు స్థలములలో దుర్గము లను నిర్మించి తనబంధువుల నాయా దుర్గములందు నెలకొల్పిరి. ముప్పదియాఱగ్రహార దానముల దానముచేసిరి. శ్రీశైలమునకు నహూబలమునకు మెట్లుకట్టించిరి.

అన్నపోతా రెడ్డిగారు.

ఈయన తనతండ్రికాలమున రాజధానిగానున్న యద్దంకిని విడిచి కొండవీటిని రాజధానిగా జేసికొని దానిని చాల బెంపొందించినాడు.

"కొండవీడుం రాజధానీం సవిచిత్రామకల్పయత్
దృష్ట్వాత్వష్టాపి వైచిత్ర్యమ భూద్యస్యాస్సవిస్మయః

* * *

సోఽన్నపోత నృపస్యైన నిర్మితాయాం పురిస్థితః;
కుర్వన్ హేమాద్రి దానాని చిరంభువ మపాలయత్.

ఎఱ్ఱాప్రెగ్గడ హరివంశమును రచించుకాలమున ననపోతారెడ్డిగారు యువరాజుగా నుండిరి. ఈయన రాజ్యమునకు వచ్చునాటి కెఱ్ఱాప్రెగ్గడ పుణ్యలోకముల కరిగియుండును. బాలసరస్వతియను కవీశ్వరుడీయన యాస్థానమున విద్యాధికారిగా నుండెను. "అన్న పోతనరేంద్రస్య విద్వాన్ బాలసరస్వతిః" అని యాతడు శాసనకృతులందుఁ జెప్పికొనెను. వెన్నెలకంటి యింటిపేరుగల కవీశ్వరులీయన్నపోతభూపతిపేర నేవోగ్రంథములు రచించిరట. అవి యేవో దొరకలేదు. "వేమయ యన్నయోతభూజానికి సత్ప్రబంధము లొనంగిన వెన్నెలగంటివారిలోఁ" అని విష్ణుపురాణకర్త వెన్నెలకంటి సూర్యకవియు, "వెన్నెలకంటి సూర్యుఁడు వివేకగుణాఢ్యుఁడు వేదశాస్త్రసంపన్నుఁడు రెడ్డివేమ నరపాలకుచేత మహాగ్రహారముల్| గొన్నకవీంద్రకుంజరుఁడు" అని జక్కనయు నీవిషయమును బ్రశంసించిరి. ఈమహారాజు రెడ్డిరాజ్యమును బాఁగ బెంపొందించినవాఁడు; బాల యుద్ధములు జరిపి జయములందినవాఁడు.

అనవేమారెడ్డిగారు.

అనపోతారెడ్డిగారి యనంతర మీయన రాజ్యమునకు వచ్చెను. ఈయన చాల ధర్మాత్ముఁడు. ఈశ్వరభక్తుఁడు; షట్కాలశివపూజాధురంధరుఁడు.

MEMORIAL LIBRARY ACC. NO. ARAVA D.

"అరుణోదయ తపనోదయ
సంగవ మధ్యాహ్న సాయ మర్ధనిశాః;
శివపూజా సమయాష్టక్
పర్తిదిన మనవేమ పార్థివేంద్రస్య"

అని వర్ణనగలదు. ఈయన యాస్థానమునఁ గొన్నాళ్లు బాలసరస్వతికవియే విద్యాధికారిగా నుండెను. పిదప, త్రిలోచనార్యుఁడను నుద్దండకవి విద్యాధికారిగా నుండెను.

"మహానట జటాచ్ఛటానట దమంద మందాకినీ
కలక్వణితకంకణ వ్రిజవిజృంభి వాగ్గుంభనః;
కవిః కవికులోద్భవో భువనభవ్య దివ్యోదయ
శ్శివాగమ విశారదో జయతి శారదాపల్లభః

ఈ త్రిలోచనార్యుఁడు గొప్పకవియుగుటేకాక శైవాగమ విశారదుఁడునట! 'పర్తికాశభారతియోగి' యని పేరుగలవాఁడు ఆంధ్రకవీశ్వరుఁడింకొక్కఁడుకూడ నీయన యాస్థానమున నుండెను. దాక్షారామ భీమేశ్వరాలయమున ననవేమభూపాలుఁడు కట్టించిన గొప్పకట్టడములఁగూర్చి యీపర్తికాశభారతియోగి మంచి సీసపద్యములతో శాసన కావ్యమురచించినాఁడు. ఈయన కైలాసవాసికాఁగా నొకవిద్వాంసుఁడిట్లు విలపించినాడు.

భువిసత్యన వేమభూపతీంద్రో విదుషాంజీవన మేవజీవనమ్
దివిసత్యన వేమభూపతీంద్రో విదుషాంజీవన మేవజీవనమ్.

కొమరగిరి రెడ్డిగారు.

అనవేమారెడ్డిగారికి పిదప నాయన యన్నకుమారుఁడు కొమరగిరిరెడ్డి రాజయ్యెను. ఈయన చాల అదృష్టవంతుఁడు. ఏలనఁగా, ఈయనకు మనుతుల్యుఁడని పొగడ్తగాంచిన పార్థివుఁడు కాటయవేమారెడ్డి మంత్రిగా నుండెను.

"ఆసీదమాత్య రత్నం కాటయవేమ పర్థివస్తస్య,
అతి సురగురు భార్గవమతి రతిభార్గవ విజయవిజయ విఖ్యాతః"
"సింహాసనే నిధాయాసౌ కుమారగిరి భూవరమ్
అతేజయన్మహా తేజాశ్శ్రీకృష్ణ ఇవధర్మజమ్."

—తొత్తరమూడి శాసనము.

శ్రీకృష్ణదేవుఁడు ధర్మరాజును బోలె కాటయవేమారెడ్డి కొమరగిరిరెడ్డిని సింహాసనమున గూర్చుండఁబెట్టి సర్వాభ్యుదయములను సమకూర్చుచుండువాడు. రాజ్యపరిపాలనతంత్రి మెల్ల కాటయవేమారెడ్డిగారు నిర్వర్తించుచుండగా, భోగభాగ్యపరాయణులై

కొమారగిరిరెడ్డిగారు వసంతోత్సవములతోను, వారాంగనాభినయములతోను కాలము గడుపుచుండువారు. వీరికాలమునఁ గొండవీటిరెడ్డిరాజ్యము గొప్పదశలో నుండెను.

"భాగ్యం నామసమగ్రి మీదృశ మతిస్నే హైకపాత్రింబుతో
వీరం కాటయవేమ ముద్ధతరిపు ధ్వంసేని యుజ్యస్వయమ్;
నిత్యం నందతి నర్తనైరభినవైః కాంతైర్వ సంతోత్సవైః
సంతానాభ్యుదయైః కుమారగిరి భూపాలోన్నపాలోత్తమః"

ఇచట 'సంతానాభ్యుదయైః' అనుటచే సప్తసంతానముల యభ్యుదయములని అర్థము చెప్పుకొనవలెను.

కొమరగిరిరెడ్డిగారికి ధర్మపత్ని నిర్విశేషురాలు 'లకుమాదేవి' యను ప్రియురాలుండెడిది. ఆమె కొమరగిరిరెడ్డిగారి కొల్వున వేలతెఱఁగుల నవనవాభినయములు వెలయించుచుండెడిది. అర్థివ్రజమును వేలకొలఁదిగా ధనమొసఁగి యాదరించుచుండెడిది. ఈ లకుమాదేవి వేశ్యకాబోలును.

"జయతి మహిమా లోకాతీతః కుమారగిరిక్ష్మభో
స్సదసిలకుమాదేవీ యస్య ప్రియాసదృశీప్రియా;
నవ మభినయా నాట్యార్థానాం తనోతిసహస్రధా
వితరతి బహూనర్థా నర్థివ్రజాయ సహస్రశః."

కొమరగిరిరెడ్డిగారి కాలముననే కొండవీట 'గ్రహారాజసౌధ' మను గొప్ప ప్రాసాదము నిర్మింపఁబడెను. ఇంతదాఁక నీసౌధము, పెదకోమటి వేమారెడ్డి కాలమున వెలయింపఁబడినట్లు తలఁపఁబడుచుండెను. ఈనడుమ కొత్తగా దొరకిన తామ్రశాసనములు (ఇవి శ్రీ భావరాజు వెంకటకృష్ణరావుగారిచే ఆంధ్ర హిస్టారికల్ రీసర్చి సొసైటీ జర్నల్‌లో ప్రకటింపఁబడినవి.) ఈసౌధమును కుమారగిరిరెడ్డిగారే కట్టించిరని తెలుపుచున్నవి. మఱియుఁ గుమారగిరిరెడ్డిగారు 'వసంతరాజీయ' మనుపేర నాట్యశాస్త్ర గ్రంథము నొకదానిని రచించిరట. అది యిప్పుడు కానరాదు.

"మునీనాం భరతాదీనాం భోజాదీనాం చభూభుజామ్,
శాస్త్రాణి సమ్యగాలోచ్య నాట్యవేదార్థ వేదినామ్
ప్రోక్తం వసంతరాజేన కుమారగిరి భూభుజా
నామ్నా వసంతరాజీయం నాట్యశాస్త్రం యదుత్తమమ్."

శ్రీనాథుని హరవిలాసమును కృతినందిన యువచి తిప్పయశెట్టి తన చిన్ననాట నీ కుమారగిరిరెడ్డిగారి ప్రతివర్ష వసంతోత్సవములకు తరుణాసీరి, తవాయి, గోవ, రమణ, పంజార,

జలనోగి, హుంరుమంజి, యాంప, బోట ఇత్యాది ద్వీపాంతరములనుండి తెప్పించిన సుగంధద్రవ్యములను కొండపీటికి గొనివచ్చి సుగంధద్రవ్య భాండారము నెలకొల్పి యమ్మిపోవుచుండెడివాడు.

కాటయవేమారెడ్డిగారు

ఈయన కుమారగిరిరెడ్డిగారి సోదరికిభర్త. కాళిదాసీయమయిన నాటకత్రయమునకు కుమారగిరీయములు అను వ్యాఖ్యానములు రచియించినవాడు. ఈవ్యాఖ్యానములు చాల ప్రసిద్ధములయినవి.

కుమారగిరి భూనాథో యస్మై విక్రమతోషితః
ప్రాదాత్ప్రాచీం భువం రాజమహేంద్రినగరీముఖామ్.

రాజమహేంద్రివర రాజ్యమును కాటయవేమారెడ్డియు, కుమారగిరిరెడ్డికుమారుడు అనపోతారెడ్డియు, కాటయవేమారెడ్డియల్లుడు వీరభద్రారెడ్డియు, నాయన యన్నదమ్ములగు వేమారెడ్డి, దొడ్డారెడ్డి, అన్నారెడ్డి అనువారును గలసి చీకటి చిలకసముద్రము దాక వ్యాపింపజేసి పాలించిరి. కొమరగిరిరెడ్డిగారి తుదికాలమునకే కొండవీటిరెడ్డిరాజ్యము, రాజమహేంద్రివర రెడ్డిరాజ్యము వేఱుపడెను. కొండవీటిరెడ్డిరాజ్యమునకు పెదకోనుటివేమారెడ్డి రాజయ్యెను.

పెదకోమటి వేమారెడ్డిగారు.

ఈ రెడ్డిరాజ్యమునకు దొలిపురుషుడగు కాటయవేమారెడ్డిగా రెట్టిజగద్ధ్యకీర్తులో ఇంచుమించుగా కొండవీటిరెడ్డిరాజ్యమునకు దుదివాడనదగిన యీ పెదకోమటి వేమారెడ్డిగారుకూడ నట్టివారు. ఇంచుమించుగా క్రీ. 1404 నుండి 1420 దాక సీమహానీయుడు కొండవీటిరెడ్డిరాజ్యము నేలెను. ఈయనకు రాజమహేంద్రివర రెడ్డిరాజ్యము పరిబలవిరోధిగా నుండెను. కాటయవేమారెడ్డిగారివలె నీయన స్వయముగొప్పవిద్వాంసుడు. కవిసార్వభౌముడయిన శ్రీనాథుని నాస్థానమున విద్యాధికారినిగా జేసికొని పోషించిన మహాభాగ్యశాలి. పరిబంధ పరమేశ్వరుని, కవిసార్వభౌముని నాస్థానకవులగా నాదరించి పోషించు మహాభాగ్యము పోలయవేమారెడ్డిగారికిని, నీ పెదకోమటివేమారెడ్డిగారికిని చిరకాలము లభించినది. ఈ వేమారెడ్డిగారికి 'సర్వజ్ఞచక్రవర్తి' యని బిరుదు.

"చూడామణి ర్మృపాణాం దుర్మద పరిపంథిశిఖరి దంభోళిః;
సర్వజ్ఞచక్రవర్తీ పెదకోమటివేమభూపతిర్జయతి"

ఈ శ్లోకము శ్రీనాథుని శాసనకృతులందేకాక వామనభట్టబాణుని వేమభూపాలచరిము నఁగూడ గలదు. రాచకొండ దేవరకొండలు రాజధానులుగా పశ్చిమాంధ్రదేశము నేలిన రేచెర్ల వెలమరాజులకును, కొండవీడు, రాజమహేంద్రవరము రాజధానులుగా రాజ్యమేలిన వంటదేసటి రెడ్డిరాజులకును పరిబలవిరోధము. వారు ఒఁడొరులమీఁది కీర్తిప్రతాపయశస్సుల నార్జింపయత్నించిరి. రేచర్ల సింగభూపాలుఁడు సర్వజ్ఞబిరుద మందగా కొండవీటి రెడ్డిరాజు, మనపెదకోమటివేమారెడ్డి సర్వజ్ఞచక్రవర్తి బిరుదమం దెను. అక్కడ నొక సింగభూపాలుడు సంగీతరత్నాకర వ్యాఖ్యానమును రసార్ణవసుధా కరమును రత్నపాంచాలికను, రచింపగా మనరెడ్డిగారు సంగీతచింతామణిని, సాహిత్య చింతామణిని అమరువ్యాఖ్యను సప్తశతీసారవ్యాఖ్యను నింకగొన్ని నాటకకృతులను రచి యించిరి. విశ్వేశ్వరకవిచంద్రాదులు వెలమరాజులు యాస్థానమున కవులుగానుండగా వామనభట్టబాణాదులక్కడ నుండిరి. మహనీయుడు బమ్మెరపోతనవారి యాస్థానమున నుండెనుగాని యానిస్పృహుడు నరస్తుతివిముఖుడై వారిగౌరవాదరముల నపేక్షింపడ య్యెను. మనరెడ్డిగారి యాస్థానమున పోతరాజుగారికి దీసిపోని విఖ్యాత కవీశ్వరుడు శ్రీనాథుడు విద్యాధికారిపదమున వెలుగొందెను. ఇక్కడ నించుక శాఖాచంక్రమణము. వెటగోటివారి వంశమున సింగభూపాలురు పలువురున్నారు. అందు కవితాపక్షపాతులు పదునాల్గవశతాబ్ది తుదను, పదునైదవశతాబ్ది మొదటను వర్తిల్లినవారిర్వురు సింగభూ పాలురు. అందు తొలి సింగభూపాలుఁడు రసార్ణవసుధాకరము, రత్నపాంచాలిక మొద లగు గ్రంథములకుఁ గర్త. చమత్కారచంద్రికారుఁడగు విశ్వేశ్వరకవి చంద్రి నాస్థాన కవిగా నాదరించినవాఁడు.

ఈతని మనుమఁడు వేఱొకసింగభూపాలుఁడున్నాడు. ఈతనికే సర్వజ్ఞుఁడనిబిరుదు, శ్రీనాథకవిసార్వభౌముఁడు, బమ్మెరపోతరాజు, నీసర్వజ్ఞ సింగభూపాలునితో సంబంధము గలవాడు. ఈతని తల్లిదండ్రులు పోచమాన్నపోత భూపాలకులు. వసంతావనీనాథుఁ డీతని తమ్ముఁడు. బమ్మెర పోతరాజు భోగినీదండకము నీతనిపేరనే రచించెను. శ్రీనాథుఁ డీతనినే దర్శించెను. ఈతఁడు పదునైదవశతాబ్ది మొదటికాలమువాఁడు.

ఈతని తాత సింగభూపాలుఁడే రసార్ణవసుధాకరాది గ్రంథకర్త. ఆతనికి శ్రీనాథ పోతనలతో సంబంధముగలదనుట యుపపాదనీయము. ఆతఁడన్నమాంబా పోతభూప తుల కొడుకు. ఆతని సోదరులపేళ్ళు వేఱు. ఇంతవిస్పష్టచరిత్ర విషయము నెందుకో కొందఱిప్పుడు తారుమాఱుచేయుచున్నారు.

పెదకోమటివేమారెడ్డిగారి మంత్రియు, శ్రీనాథుని శృంగారనైషధకృతిపతియు

నగు మామిడి సింగనమంత్రి సోమసిద్ధాంతమను జ్యోతిష్గ్రంథమునకు వ్యాఖ్యరచించెను. పెదకోమటివేమారెడ్డిగారు అనేకులకు జ్యోతిషవిద్వాంసులకు, గొప్ప వైద్యవిద్వాంసులకు, యజ్ఞములుచేసిన శ్రోత్రియులకు, శైవాచార్యులకు, అనేకాగ్రహారములు దానము చేసెను. ఆదానముల కన్నింటికిని, శ్రీనాథకవీశ్వరుఁడు శాసనకావ్యకర్త. వారి వైదుష్యములను శ్రీనాథుఁడే పరీక్షించువాడు.

సీ. వినిపించినాఁడవు వేమభూపాలున
కఖలపురాణ విద్యాగమములు
భాషించినాఁడవు బహుదేశబుధులతో
విద్యాపరీక్షణ వేళలందు
వెదచల్లినాడవు విశదకీర్తిస్ఫూర్తి
కర్పూరములు దిశాంగణములందు
కల్పించినాఁడవు గాఢపాకంబైన
హర్షనైషధకావ్య మాంధ్రీభాష.

ఇవియెల్ల పెదకోమటివేమారెడ్డిగారి యాస్థానిలో శ్రీనాథుఁడు జరిపిన విద్వాధికారి కృత్యములు. 'విద్వాధికారీ శ్రీనాథోవీర శ్రీ వేమభూపతేః' అని శాసనకృతులలో నాతఁడు చెప్పుకొన్నాడు.

పెదకోమటివేమారెడ్డిగారి కృతులు: (1) శృంగారదీపిక—ఇది అమరుశతకము నకు వ్యాఖ్యానము. అమరుశతకవ్యాఖ్య లన్నింటికంటె దీనికే గౌరవము హెచ్చు. రసభావాలంకార నాయికానాయక లక్షణాదివిషయ విచారముతో నీవ్యాఖ్యానము చాల విపులముగా నున్నది. ఇది ముద్రితమయియున్నది. (2) సప్తశతీసారటీక:—రెండువే లేళ్ళకుముందు హాలుడను ఆంధ్రశాతవాహనచక్రవర్తి సంధానించిన 'గాథా సప్తశతి' యను నేఁబూరు ప్రాకృతగాథలనుండి సారతరములగు - నూఱుగాథలను - పెద కోమటి వేమారెడ్డిగారు సంగ్రహించి వానికి వ్యాఖ్య రచించిరి. ఈగ్రంథ మింకను ముద్రితముకాలేదు. దీని కొక్కప్రతిమాత్రమే దొరకినది. అది ఓరియంటల్ లైబ్రరి (పాచ్యలిఖిత పుస్తకశాల) లోఁ గలదు. నూనూగుమీసాల నూత్నయౌవనమున శ్రీనాథుఁ డీగాథాసప్తశతిని దెలిఁగించినాఁడు. శ్రీనాథుని యీబాలగ్రంథ మింపుడు గానరాదు. అది మనరెడ్డిగారి కంకితమయియుండును. (3) సాహిత్యచింతామణి:—ఇది యలంకారశాస్త్రగ్రంథములలోఁ జేరొక్కనఁదగిన యుత్కృష్టగ్రంథము. కావ్య ప్రకాశమువంటిది. ప్రతాపరుద్రీయ వ్యాఖ్యాత కుమారస్వామి సోమపీథి దీని నుదాహ

రించినాఁడు. మహిమభట్టు వ్యక్తివివేకము నిది ఖండించును. ధ్వనికారుని మతమును పరిపోషించును. ఇరవనేక గ్రంథములలోని శ్లోకము లుదాహరింపఁబడినవి. "యథామమైవభాణే" అనియు, "యథామమైవకావ్యే వీరనారాయణచరితే" యనియుఁ బెక్కు శ్లోకము లుదాహరింపబడినవి. కోమటివేమారెడ్డిగారి కృతులగు నాగ్రంథము లివ్వఁడు తెలియరావు. (4) సంగీతచింతామణి:—ఈగ్రంథము తిరువనంతపురమున నున్నది. కవీశ్వరు లీసర్వజ్ఞచక్రవర్తి నిట్లు పొగడిరి:

"జ్ఞాతా యది నహిదాతా, దాతాచేత్కోఽపి భువినచజ్ఞాతా;
జ్ఞాతా దాతా చాభూఃపెదకోమటి వేమభూపతే చిత్రమ్."
"అర్థిజనచింతితార్థా, దధికంచేత స్తతోఽపితేవాణీ,
అస్యా అపి దిశతికరః, పెదకోమటి వేమభూపతే చిత్రమ్."
"శ్రితపోషణ రిపు శోషణ, బుధతోషణ సత్యభాషణాది గుణాన్,
ధత్తే దశరథరామః, పాగ్రద్యకలాతు కోమటి విభువేమః."

* * *

వామనభట్టభాణుఁడను కవీశ్వరుఁడు పెదకోమటి వేమారెడ్డిగారి చరిత్రమునే 'వేమభూపాలచరిత్ర' మనుపేర సంస్కృతమున గద్యకావ్యముగా రచించిరి. శ్రీనాథుడే కాళోలును పెదకోమటి వేమారెడ్డిగారిమీఁద రచించిన చాటుధారలు పెక్కులు చాటుపద్యమణిమంజరిలో జూడదగును.

ఈకాలమునసే కందుకూరు రాజధానిగా రాజ్యమేలుచున్న పిన్నకోమటిరెడ్డి గారి కుమారుడు శివలింగభూపతి హరదత్తాచార్యుడు "చతుర్వేదతాత్పర్యసంగ్రహ" మనుపేర రచించిన ప్రౌఢసంస్కృత గ్రంథమునకు వ్యాఖ్య రచియించెను. ఆయన యాస్థానమున నీశ్వరభట్టు అను గొప్ప విద్వాంసుడుండెను. ఆయన తోడ్పాటుతో రెడ్డిగారా గ్రంథమును రచించిరి.

పెదకోమటివేమారెడ్డిగారితర్వాత తత్పుత్రుడు రాచవేమన మూడేండ్లుమాత్రమే రాజ్యమేలెను. అంతటితో కొండవీటిరెడ్డిరాజ్య మంతమందెను. కాని, పెదకోమటి వేమారెడ్డిగారు తాము జీవించియుండగానే తనతమ్ముడగు మాచారెడ్డిగారికి కొండపల్లె దుర్గము రాజధానిగాఁ దత్పార్శ్వదేశమును గొంత రాజ్యమేలుకొనఁ బంచియిచ్చి పంపిరి.

"పెదకోమటి మాచేందో వేధసా నిర్మితోఽనృపః
ఇతరేతునృపా స్సర్వే విశ్వామిత్రేణ నిర్మితాః"

అని యీయున పొగడ్తం గనెను. ఈ రెడ్డిగారు క్రీ. 1414 సం॥రమునగు, తత్పుత్రుండు తిప్పయ రెడ్డిగారు క్రీ. 1415 సం॥రమునను చేసిన యగ్రహారదానశాసనము లున్నవి.

పెదకోమటి మాచారెడ్డిగారు కొండపల్లిలో రాజ్యమేలుచు

"అకలంక సకలభాషా కవితా మూర్ధాభిషిక్తాయ,
విద్వన్నిరూఢ రాజాస్థాన సుధాంభోధిపూర్ణచంద్రిమసే.,,
"గద్యశ్రీ బాణకవేః పద్యేఽపి తథైవ కాళిదాసకవేః,

* * * *

ఉజ్జ్వలత రాష్ట్రభాషా కవితాసామ్రాజ్య పట్టబంధస్య,
పుత్రాయాస్మయ సుకవేః శ్రీభారద్వాజగోత్రాయ"
"అనుజేనపాణి బదరీకృతపాణిని ఫణితిమార్గేణ,
త్రిపురారి సుకవిమణినా సంస్మరయి త్రేస లక్ష్మణం రామమ్,,
పాల్గుమి శ్రీకంఠగురోః పంచాక్షరమంత్ర పూనరుక్తన్య,
శిష్యాయ ... ..."

బల్లేపల్లిగ్రామము నగ్రహారముగా నొసఁగెను. తర్వాతివత్సరమున మాచారెడ్డిగారి కుమారుఁడు తిప్పయ్యారెడ్డిగారు గుడివాడతాలూకాలో పామర్రునగ్గరగల యేకమూరు గ్రామమును పరితాపరుదర్శిదేవుని భాండాగారాధిపుఁడగు మల్లనకు మున్నఁడగు బంక మల్లయాయను బ్రాహ్మణునికి దానముచేసెను. తండ్రికొడుకు లిద్దఱుదగ్గరను సరహరి యను విద్వాంసుఁడాస్థానకవిగా నుండెను.

కొండవీటిరెడ్డిరాజ్యముతోపా టేకొండపల్లిరాజ్య విభాగమును జెడిపోయినది. వెలుగోటి వెలమరాజులు కొంతభాగమును విజయనగరరాజ్యము కొంతభాగమును వేమ వీరభద్రారెడ్డిల కొంతభాగమును గొనియుందురు.

వేమ వీరభద్రారెడ్డి.

క్రీ. 1425 సం. ప్రాంతములఁ గొండవీటి రెడ్డిరాజ్యము కూలిపోఁగా శ్రీనాథుడటుపయి సమధికాభ్యుదయముతో నున్న రాజమహేంద్రవర రెడ్డిరాజ్యమునకుఁ జేరినాఁడు. అంతదాఁక శ్రీనాథున కాశ్రయమయిన పెదకోమటి వేమారెడ్డిగారికి ప్రబల శత్రువులై రాజమహేంద్రవర రాజ్యమును బెంపొందించినవారు—కుమారగిరిరెడ్డిగారి కుమారుఁడు అనపోతారెడ్డి, వేమ వీరభద్రారెడ్డిల తండ్రి అల్లాడరెడ్డి, కాటయవేమారెడ్డి, తత్పుత్రుఁడు కుమారగిరిరెడ్డి వీరెల్లరు రాజమహేంద్రవరమున క్రీ. 1390-1420

సంవత్సరముల నడిమికాలమునఁ జనిపోయిరి. రాజమహేంద్రివర రాజ్యము కాటయ వేమారెడ్డిగారి కుమార్తె యగునని తల్లిమూలమున తద్భర్తయగు వీరభద్రారెడ్డిగారికి సంక్రమించెను. వీరభద్రారెడ్డి మంత్రియగు బెండపూఁడి యన్నమంత్రి శ్రీనాథునకు బంధువు. తొల్త శ్రీనాథుఁ డాతని ప్రాపుఁ బడసెను. ఆతని కంకితముగా క్రీ. 1430 కి దరువాత భీమఖండము రచించెను. ఆకృతి యవతరణికలో వేమవీరభద్రారెడ్డిను వర్ణించెను. కృమముగా 1430 తర్వాత శ్రీనాథుఁడు 'రాజమహేంద్రివరపు' "వీరభద్రారెడ్డి విద్వాంసుఁ" డయ్యెను.

ఈకాలమున శ్రీనాథునితోపాటు రాజమహేంద్రివరమున నిశ్శంకు కొమ్మనామాత్యుడని మఱొక యాంధ్రకవి యుండెను. అతఁడు వీరభద్రారెడ్డి తమ్ముఁడగు దొడ్డారెడ్డి కంకితముగా శివవీలావిలాసమని ప్రౌఢపరిబంధము రచించెను.

వీరభద్రారెడ్డిగారి కంకితముగా శ్రీనాథుఁడు కాశీఖండము రచించెను. శ్రీనాథుఁడు ఆంధ్ర కవీశ్వరులలో వింతతీరువాఁడు. అతఁడు తత్పూర్వాంధ్రకవులు చేయు పురాణాంధ్రీకరణ పద్ధతికిఁ జాల మార్పు కల్గించినాఁడు. కాశీఖండభీమఖండ పురాణములను దెలిఁగించినను వానిని స్వతంత్ర పరిబంధములు వోలెఁ దెలిఁగించినాఁడు. భీమఖండము గోదావరీతీరదేశ దివ్యవైభవ వర్ణన మనఁదగినది. కాశీఖండము గొప్ప పురాణగ్రంథ మయినను నీతఁడు దాన తన యిచ్చకువచ్చినతీరునఁ గొన్ని కొత్తవిషయములు జేర్చి కొన్ని మార్చి మూలముతో నంతగా సంబంధము లేనితీరున అతి ప్రౌఢమయిన పరిబంధశయ్యతో స్వతంత్రకృతి యనఁదగినట్లు రచించినాఁడు. తెలుఁగు కాశీఖండము నెవరుగాని కాశీ మహాత్మ్యాది పురాణకథాపరిజ్ఞానమునకయి చదువరు. అది ప్రౌఢాంధ్ర కవితాపరిజ్ఞానమునకయి చదువఁదగిన పరిబంధమే. ఇట్లే శివరాత్రిమహాత్మ్యమని మఱియొక గ్రంథమును శ్రీనాథుఁడు రచించినాఁడు. ఈశాన సంహితలో దానిమూలము నూఱు శ్లోకములు గలది. తెలుగుగ్రంథము విచ్చలవిడిగా వర్ణనలతో, శృంగార పరిసక్తులతోఁ బెరిగినది. పురాణాంధ్రీకరణమని పేరేగాని శ్రీనాథుని తెలిఁగింపుట ఆయన యిష్టపరికారము సాగినవే. శ్రీనాథునకు ప్రౌఢకవితాపాకముమీఁదఁ బ్రీతి. తదనుగుణముగా నాతఁడు గ్రంథగ్రంథియయమయిన శ్రీ హర్షనైషధమును దెలిఁగించినాఁడు. ఆయన డెందము మెచ్చిన కవితాసందర్భ మిట్టిది.

"హరచూడా హరిణాంక వర్ణితయుఁ గా
లాంత స్ఫురచ్చండికా
పతిపోద్దాఢ పయోధరస్ఫుటతటీ
పర్యంత కాఠిన్యమున్

పరసత్వంబును సంభవించె ననఁగా
సత్కావ్యముల్ దిక్కులన్
జిరకాలఁబు నటించుచుండుఁ గవిరా
జీ గేహరంగంబులన్.

ఈయన గ్రంథములలోకెల్ల కాశీఖండము పండఁబాటిన కవితారచనా శైండీర్యము గలది. ఇట్టి కవితావైభవమునకుఁ గారణములను శ్రీనాథుఁడిట్లు చెప్పుకొన్నాడు.

ఆంధ్ర క్షమామండలా ఖండలుండైన
వేమభూపతి కృపావీక్షణంబు
ఘోడెరాయాంక నద్దురురాజ భీమేశ్వ
రస్వామి పదసమారాధనంబు
కమలాది నిలయు మార్కండేయ శివమౌళి
చంద్రాంశు నవసుధాసారధార
వేదాద్రి నరసింహ విపులవక్షస్థలి
కల్హార మాలికానందలహరి.
కారణంబులు నుద్భోధతములుగాఁగ
సంభవించిన సాహిత్య సౌష్ఠవమున
వీరభద్రేశ్వరుఁ బ్రబంధ విభునిఁజేసి
కాశికాఖండముఁ దెనుంగుగా నొనర్తు.

ఈ సాహిత్య సౌష్ఠవకారణములెల్ల శ్రీనాథునకు రాజమహేంద్రవరమున సమకూరినవే.

ఇట్టి కవితావైభవముల వెలయుఁజేయుచు, సర్వ సౌఖ్యముల ననుభవించుచు నించుమించుగా క్రీ. 1450 సం॥ దాఁక శ్రీనాథుఁడు రాజమహేంద్రవరమున వర్తిల్లినాఁడు. అంతలో రాజమహేంద్రవరమున వేమవీరభద్రా రెడ్డి రాజ్యమును సంతరించినది.

రఘువంశమున దశరథుఁడు రాజ్యపట్టాభిషిక్తుఁడగునాఁటనుండి మహామంత్రిగానుండి దశరథమహారాజు మరణము మొదలుగాఁ దద్వంశక్లేశములనెల్ల ననుభవించుచు సుమంత్రుఁడు చిరకాలము జీవించినట్లు, మన శ్రీనాథుఁడును పెదకోమటి వేమారెడ్డిగారి రాజ్యలాభము నాఁటినుండి తదాస్థానమున విద్యాధికార్యున్నతోద్యోగము వహించి, కొండవీటి రెడ్డిరాజ్య వైభవములు పిదప రాజమహేంద్రవర రెడ్డిరాజ్య వైభవములు సమసిపోయినపిదపఁ గూడ జీవించి దీర్ఘజీవితమును బరువును మోపినట్లు మోపవలసినవాడయ్యెఁ. దాని నిఁక స్మరింపను.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

మహావైభవ మనుభవించిన రెడ్డిరాజ్య మిట్లంతరించినను చాఁప చిరిగి చదర లయినట్లు తదాశ్రిజ్యము చెదరులుగాఁ గొన్నిచోట్ల నేటికిని వర్తిల్లుచున్నది. ఆంధ్రాభ్యు దయమునకు వారెంతో తోడ్పడుచున్నారు. గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, దోమకొండ, మునగాల, ఇంకను గుఁటూరుమండలమున రావూరు రాజధానిగా విజయనగర రాజులకింద రాజ్యమేలినవాఁడు, బసవయ రాఘవరెడ్డి వెన్నెలకంటి సూర్యనార్యునిచే పదునాఱవ శతాబ్ది యారంభమున విష్ణుపురాణమును ఆంధ్రీకరింపించెను. ఈ విష్ణుపురా ణము శ్రీనాథుని పురాణాంధ్రీకరణ పద్ధతిని దలఁపించుచు మూలానుసారముగాఁ జాల హృద్యముగా నున్నది.

గోదావరీతీరమున బిక్కవోలు రాజధానిగా రాజ్యమేలిన కామినేనివారు కృతి కర్తలై కృతిపతులై యాంధ్రభాషకు చాల నభ్యుదయము గూర్చిరి. పట్టమెట్ట సోమ నాథకవి కామినేని కామిరెడ్డిగారి కవీశ్వరుఁడై సూత సంహితాదిగ్రంథముల రచించి నాఁడు. ఈ మహాకవి రచనము చాల మేలయినది. కామినేని మల్లారెడ్డిగారు షట్చక్ర వర్తి చరిత్రమని విశిష్ట ప్రబంధము రచించిరి. వీరి యాస్థానిలో పెక్కుగ్రంథములు వెలసినవి. పదునేడవశతాబ్దిలో అద్దంకిసీమలోని మూగచింతపల్లెలోఁ బుట్టి సర్వాంధ్ర ద్రవిడదేశ సంచారియై వేలకొలఁది యాఁటవెలఁదులను విజ్ఞుల జిహ్వారంగములపై నాట్యమాడించిన దొడ్డకవి వేమన పద్యకర్త వేమారెడ్డిగారు రెడ్డిజాతి జగజ్జ్యోతి. సహజకవితాధారల యూటగడ్డ.

గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, దోమకొండ, మునగాల సంస్థానులు పేర్వెలసిన కాలముననుండియు నంధ్రవాఙ్మయాభ్యుదయమున కెంతేని తోడ్పడుచున్నవి. గద్వా లలో ముప్పిపల్లి సోమభూపాలుని కాలమున కాణాద పెద్దనసోమయాజి మహాకవియై యధ్యాత్మరామాయణ ముకుందవిలాసాది గ్రంథములఁ బెక్కింటిని రచియించినాఁడు. సోమభూపాలుఁడును సంగీతసాహిత్య చతురుఁడై స్వయము కవియై జయదేవగీత గోవిం దము పద్యగేయాత్మకముగాఁ జాల చక్కగా జెలిగించినాడు. గద్వాలసంస్థానమువలె నే ఆత్మకూరు, వనపర్తి, దోమకొండ సంస్థానములును గవిపోషణమున వాఙ్మయరక్షణ మున నాటికి, నేటికి బేర్వెలయుచున్నవి. నేడును నైజాంరాష్ట్రమున రాయలసీమలో, మధ్యాంధ్రదేశమున సుగుణగణ్యులగు రెడ్డిగృహస్థు లెందఱో కలరు. అందు గవు లెందఱో కలరు. ఆంధ్రాభ్యుదయమునకు నాడు, నేడునుగూడ రెడ్డిసంఘము గొప్ప యాలంబమై వెలసినది, వెలయుచున్నది. నేటికిని అంధ్రసారస్వత భాగ్య భాండాగార ములో రెడ్డికులమువా రొక గొప్పభాగస్వాములనియు, రేపటి యాంధ్రాభ్యుదయమున వా రొక ముఖ్యనిర్వాహకులై నిలువగలరనియు, వారియెడ నాకుగల పరితోషమును మరల బ్రకటించుచు నీ యుపన్యాసము ముగించుచున్నాను.

రెడ్ల ఆధునిక విధి

డాక్టర్ నిర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఎం. యే., (కాన్‌టబ్)
వైస్‌ఛాన్సలరు, ఆంధ్రీయూనివర్సిటీ.

మనకులమందు బుట్టిన యమానుష శౌర్యులు మున్ను సంగరా
వని తమ కార్యసిద్ధిగని వన్నెయు వాసియు గాంచిరిప్పుడో
ఘనతర బాహునంపదకు గాలము కాదు, వచోమయంబులీ
దినములు కత్తులేలయిక? తీటగ బూనుడు నాలుకల్ వడిన్॥

—

గీతిక.

కవికొండల వేంకటరావు

1. కొండలకొనలు చెరువులనీట
కత్తుల మొనలు శత్రురుధిరమున,
ప్రతిబింబింపగ పాలించారు
రెడ్డిప్రభువులు కోరుకొండలో!
2. బావులు కాల్వలు తవ్వించారు,
మన్యంబంతా ధాన్యపుఁబంటఁ
గన్నపండువు గావించారు,
రెడ్డిప్రభువులు కోరుకొండలో!
3. దేవాలయంబు గట్టించారు,
ద్వారముముందు నిలబడ్డారు;
నిలువువిగ్రహాలై వెలిశారు.
రెడ్డిప్రభువులు కోరుకొండలో!

—

రెడ్డిరాజ్యవర్ధంతి.

శతావధాని, కవిభూషణ, కృత్తివెంటి వెంకటసుబ్బారావు, ఎం. ఏ.

ఉ. రెడ్డిధరాతలేందుర్లు వరిష్ఠకవీందుర్లపోర తమ్ము తా
మొడ్డిరి గారడీ యని, యయారె! రసగ్రహణైకశీలుర్ై
యుడ్డము లేమి వోటులపు, డట్టిఁడ రెడ్డియు, నెల్లనాథుఁడున్,
'దొడ్డ'యు, 'రామలింగఁ' డనుతోడనె తత్కవియున్, ప్రభుండునై.

మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ.

శా. శ్రీరాజీవదళాయతాక్షుడు రమాసీమంతినీ హృత్ప్రియుఁ।
పారావారశశాంకు డుజ్వలమణీభర్మాంగద వ్రాతవి।
స్తారాలంకృత నీలదేహుడగు సీతారామచంద్రుండు వి
ద్యారాశి ప్రతిభాభిశోభిత సభాస్తారావళిన్ బ్రోచుతన్. ౧

సీ. శ్రీమంతులై యశఃశ్రీ నెల్లదిశల నటించి మించంగఁ బోషించినారు
హేమాద్రి దానచింతామణి ముఖరభవ్యాంకమున్ గొని కీర్తినలరినారు
కొండవీడనదగు కొండవీటిని రాజ్యపదవినిగావించి పరఁగినారు
శ్రీనాథముఖ కవిశ్రేణికి ముంగొంగు వసిడియనంగ సొంపెసగినారు

తే. గీ. అరసి నలుబదినా ల్గగ్రిహారములను, భూసురులకిడి యైహికాముష్మికముల
గాంచినారు, మతంబురక్షించినారు, పాపహరులు:మా రెడ్డిభూపాలవరులు. ౨

శా. దేవబ్రాహ్మణ భక్తియుక్తులగుచున్ దివ్యస్థలశ్రేణికిన్
తోవల్ గూరిచి ధర్మముల్ సలిపి సంతోషాత్ములై యాతిథుల్
సేవల్ జేసి తరించి మించువథల్ సృష్టించి పుణ్యాత్ములై
ధరిన్ మోక్షముగాంచినారుగద రెడ్డిక్ష్మామనోనాయకుల్. ౩

ఉ. శాంతశమాది సద్గుణవిశారదు లార్యులు కోవిదుల్ బుధుల్
స్వాంతములందు సంతసిలి చాలగ నాదృతిసేయ గేయులై
యెంతయు వాఙ్మయ ప్రచయనిష్ణతమునాదగి రెడ్డిరాజ్య వ
ర్ధంతి యమోఘులై వెలయుతన్ సితపక్షశశాంకరీతిగన్. ౪

శా. అయ్యా మీరలు పంపినట్టి శుభలేఖార్థంబు వీక్షించగా
వెయ్యార్నిచ్చినమాడ్క నాదుమది యుర్వీభృద్ధి పైనంబుగాన్
దయ్యాలట్టుల విఘ్నపాశములు బాధల్ వెట్టగామానితిన్
నెయ్యంబొప్ప ననుగ్రహించి నను మన్నింపంగ ప్రార్థించెదన్.

—

రెడ్డిపౌరుషము.

బండారు తమ్మయ్య.

చ॥ వననిధిగర్భమందడఁగి వంతలనెంతయుఁ దూలుధారుణీ।
వనరుహవ్రతనేత్ర, నవ పంకజకోరక దంష్ట్రికోద్వహం।
బొనరిచి ప్రోదిసేయు పురుషోత్తము పౌరుషకేళి, రెడ్డిరా।
ట్తనయుల పౌరుషంబును సదాధరణిన్ వెలుఁగొందఁ జేయుతన్. ౧

సీ॥ దుష్టులశిక్షించి శిష్టులరక్షించు
పరమార్థ ధర్మ నిర్వహణమందు।
అరులను సర్జించి యరులను నార్జించు
కలితమహార్థ సంగ్రహణమందు।
కవిపండితులఁబోషించి కావ్యసత్కళలను
భరియించు కామతత్పరతయందు।
షట్కాల శివపూజ సరవిమైజరగించు
మోక్షసంపాదైక దీక్షయందు।
బహుశాస్త్రనిధులకుఁ బలుసీమలం దగ్గి
హారంబు లొసఁగు దోహలమునందు।
వాణిజ్యవృద్ధికై పరదేశములతోడ
వ్యాపారముల్ నల్పు యత్నమందు।
సాగరప్రతిమాన సరసుల నిర్మించి
భూతతృప్తినిగొల్పు పూనికయందు।
స్థిరతరంబుగ నిల్వ దేవాలయములకు
నిత్య వనతిగూర్చు నిష్ఠయందు। :

గీ॥ వ్యక్తమౌ రెడ్డిరాజుల పౌరుషంబు।
తెల్లినాటను సతతప్రదీప్తమగుచు।
వెల్లుచున్నది సకల దిగ్వీథులందు।
అదియు భజియించి తరియింపు డాంధ్రులార!॥ 4

రాజమహేంద్రవర రెడ్డిరాజ్యము.

అల్లాడరెడ్డి కొండవీటిఏలిక అనవేమారెడ్డి బంధువగుటచే సేనాధిపతిగ నియమింపబడి, ఆతని తూర్పునాటి విజయములలో పాల్గొనినాడు. గోదావరి పరిసర ప్రాంతములు కుమారగిరి కాటయవేములనాడుగాని, కొండవీటి రెడ్డిరాజ్యములో భాగములు కాలేదు. ఇందు శత్రురాజులు జలిష్ణులై చిరకాలము ప్రతిఘటించుచుండిరి. అందుచే అనవేమారెడ్డి యాతనిని రాజమహేంద్రిమునందు తన 'చమూనాథు'నిగా నిల్పియుంచెను. అల్లాడరెడ్డి బహు పరాక్రమవంతుడు. ఈతడు బెండపూడి లింగామాత్యుని దండనామాత్య మంత్రాంగమున, ఒకవైపు ఉండ్రాజులతోను, మన్యులదొర లగు (అంప) నాగవంశ్యులతోను, రుూడు, వంతు, మాడెములు, ఒడ్డాది రాజులతోను కయ్యములు సాగించుచు కొండవీటిసామ్రాజ్యమును కాపాడుచువచ్చెను. ఈ విషయములు శ్రీనాథుని భీమఖండములోని బెండపూడి లింగనామాత్యుని వర్ణనాసందర్భమునందలి పద్యములవలన గ్రహింపవచ్చును. అనవేమారెడ్డి అనంతరము కుమారగిరిరెడ్డి ప్రభుత్వమునకు రాగానే కాటయవేమారెడ్డి మహామంత్రియు, మహా దండనాయకుడుగను నియమింపబడెను. కాటయవేమారెడ్డి తూర్పునాటిని జయించి కొండవీటిరాజ్యములో కల్పుకొనెను. ఈ విజయములు అల్లాడరెడ్డియు అతనికుమార్లు వేమారెడ్డి, వీరారెడ్డి, దొడ్డారెడ్డి పరాక్రమములవల్ల సాధింపబడినవే. ఈ సందర్భములో కాటయవేమనకును అల్లాడరెడ్డికిని అన్యోన్యమునైత్రి ఏర్పడెను. కాటయవేమారెడ్డి కూతురు అని తల్లిని వీరభద్రారెడ్డికి ఇచ్చి వివాహము చేసియుండిరి దీనితో వీరలనైత్రి దృఢమాయెను. కాటయవేమనుడు కుమారగిరివద్ద రాజమహేంద్రిరాజ్యమును గ్రహించి వీరల పరాక్రమముతో పాలించుచుండెను.

అని తల్లికలువచేరు శాసనము బయలుపడువరకును అల్లాడరెడ్డి రాజమహేంద్రి రాజ్యాధిపతియని చరిత్రకారులు భావించుచుండిరి. దీనికి శ్రీనాథుడు భీమఖండములోని "తత్సంబంధ చాందవంబున.....అల్లాడ భూవల్లభుండు రాజమహేంద్రిఁబు రాజధానిగా.....భువనమండలంబు పరిపాలించె" ననువాక్యము ఆధారమైయుక్తి. నిజముకాదు. అల్లాడరెడ్డి ఎప్పుడును రాజుకాడు. రాజమహేంద్రిరాజ్యము స్వతంత్రము కాగానే కాటయవేముడు ప్రథమప్రభువు. ఆతడు చనిపోయినతర్వాత అతనికుమారుడు కుమారగిరి రాజయ్యెను. కాని ఆతడు కొలదికాలములోనే చనిపోయెను. అప్పుడు దేశము "కన్యపతి జలరాశి నివగ్నము" కాగా అల్లాడరెడ్డి రాజ్యమునుద్ధరించి

వేమాత్మజ అనితల్లికి పట్టముగట్టెను. అంతటినుంచి రాజమహేంద్రిరాజ్యావసానము వరకును అనితల్లియే రాణిగా దేశము పాలించెను. ఇది ఈ కింది కలువచేరుశాసనము లోని శ్లోకమువల్ల స్పష్టము.

"వినత నరపాల పాళీకన దురుమాళి స్ఫిగుదిత గంధ వదాబ్జా
అనితల్లీ పతిదైవా ఘనసచివీభూత భావుకో భువమవతి

దీనికాత్పర్యమేమనగా,

అనితల్లి రాజ్యపాలనములో భావగారు మంత్రియునియును, పతి దైవమునియును. ఇదియే నిజము. వేమావీరభద్రారెడ్డి రాజ్యము చేసినట్లు వ్రాయువ్రాతలు స్తుతివాక్యములు.

అల్లాడరెడ్డి విజయములు.

అనవేమారెడ్డి ఒడ్డాదివత్సవంశరాజ్యమును జయించుటకు చెన్నమనాయుని దండనాయకాగ్రణిగా నియమించి అల్లాడరెడ్డి నాతనికి సహాయముగా పంపెను. అప్పటి మత్స్యవంశభూరాజు వీరార్జునుడు కళింగ గజపతుల సామంతుడు. పరాక్రమవంతుడు. ఈతని జయించుటలో అల్లాడరెడ్డి తన పరాక్రమమును చూపి ప్రసిద్ధిగాంచెను. శ్రీనాథుడు కాశీఖండములో ఈ విజయమును ఇట్లు వర్ణించినాడు.

జయధాటీ సమయంబుంగ విలయ జంఝూమారుతాడంబర
స్మయహారి ప్రవిజృంభమాణ ఘననిస్సాణాగ్ని భేరీస్వనం
జయి యొడ్డాది భయంకరోడ్డమర శౌర్యంబైన శ్రీరెడ్డి దో
డ్డ అల్లాడ నృపాలువాలునక బిట్టల్లాడుదిక్చక్రముల్.

అల్లాడరెడ్డి ఈ యొడ్డాది జయము అనేకతావుల వర్ణింపబడినది.

భీమఖండములో ఈసంగతియే

"ఒడ్డాది మత్స్యవంశో దయార్జును చేత బల్లనోడ్డవుచేత జలచమంది"—

అనివర్ణింప బడినది. ఈతడు కళింగదేశములో ఝూడు, సప్తమాడెములు, వంతురాజులను, అంపయనెడి పాటికొండలోని గిరిదుర్గమును పాలించుచున్న నాగరాజులను కూడ జయించెను. కాని ఈ రాజ్యములు రెడ్డిరాజ్యాంతర్గతము అనవేముని కాలమునాటు కాలేదు. ఈపూరగిరి యనంతరము పెదకోమటివేముడు రాజమహేంద్రి రాజ్యమున్

దండెత్తినపుడు రామేశ్వరముపద్ద ఆతని నెదుర్కొని, అల్లాక రెడ్డి ఓడించెను. ఓటమితో పెదకోమటి హతాశుడై తిరుగ రాజమహేంద్ర రాజ్యమును కన్నెత్తియైనను చూడ లేదు—

అల్లాడరెడ్డి రాజ్యతంత్రములో చాల నిపుణుడు అప్పటికి బలవంతులుగానున్న యవన, కర్ణాట, కటక భూధవులతో ఆతడు చెలిమివాటించి తనసాయుక్యము క్రిందనున్న రాజ్యమును నిలిపి వృద్ధి నొందించెను. పెదకోమటి వేమడు రాజమహేంద్ర రాజ్యముపై దండెత్తినపుడు గణపతిని రాజమహేంద్ర రాజ్యమును తూర్పునుండి దండెత్తుటకు ప్రోత్సహించి పంపియుండెను, కాని అల్లాడరెడ్డి రాజనీతి వైదృత్వముచే ఈ గజపతితో సంధి గావించుకొని పంపివేసెను. ఈ విషయము కోరుమిల్లి శాసనములో "మిత్రీకృత్య సమాగతం గజపతిం" అని వర్ణింపబడినది. లింగనామాత్యుని వర్ణించుచు శ్రీనాథుడు—

"యవన కర్ణాట కటక భూధవులతోడ చెలిమి
వాటించి యేలించె దేలుగుభూమి,
దనసిజస్వామి యల్లాడ ధరణినాథు భళిర
యరియేటి లింగన ప్రభువరుండు"—

జ్ఞానప్రసూన మాలికలో ప్రచురింపబడిన భీమేశ్వర పురాణములో, పైపద్యములో చెలిమియని యుండవలసిన చోట బలిమి అని తప్పుగా పడినది.

అల్లాడరెడ్డివంశ్యులు సినాఁనీనదీతీరస్థ దువ్వూరిగ్రామవాసులు. ఈ దువ్వూరు నెల్లూరిజిల్లాలోనిది. కొంవీటిపంటరెడ్ల పంటకూడ నెల్లూరిజిల్లాలోనిగ్రామమే. భీమఖండములో శ్రీనాథుడు శివలీలావిలాసములో సోమ్మనామాత్యుడును, వీరిదేసటులుగా వర్ణించినారు. ఈదేసటిశబ్దనిచారణ నేను వేరొకవ్యాసములో విపులముగా వర్ణించినాను. ఈ దేసటి ఉద్యోగవాచకము. వీరిగోత్రము. పోల్వాలిగోత్రమని కొమ్ము చిక్కాలవలసశాసనములో నున్నది.

"పోల్వాధిపోభూత్, పరిధనేషశూరః పోల్వాలిగోత్రార్ణవ పూర్ణచంద్రః"
తత్రాసీ న్మహితో మహీప తిలకో సతాముస్నతః క్వాణీ।
దొడ్డమహీపతిః సకృతవాన్ పోల్వాల గోత్రాగ్రణీః॥

Ep. Ind XIII—P. 241.

కొండవీటిరెడ్డగోత్రము వెల్లచేరుగోత్రము అనవేమునిగోత్రము వెల్లచేరుగోత్రమని శ్రీశైల వీరశిరోమండపశాసనములో కలదు. — (No. 20 Ann. Rep. for Epi. for 1915).

అల్లాడరెడ్డి వంశకర్త కోటయ్య. ఆతని కుమారుడు పెరుమాండిరెడ్డి. ఈతనికి ఐదుగురు కుమార్లు:—అల్లాడరెడ్డి—పోలారెడ్డి — పెదకోటారెడ్డి— దొడ్డారెడ్డి — చినకోటారెడ్డి. అందు దొడ్డారెడ్డి చెన్నాంబికలకు, పోలారెడ్డి, కోటారెడ్డి, అల్లాడరెడ్డి అనువారలు కుమార్లు. ఇందులోని పోలారెడ్డికి కొమరగిరిరెడ్డి అనపోతారెడ్డి అను కుమార్లు. వీరు వానారసీమను పాలించుచుండిరి.

అల్లాడరెడ్డి కొండవీటిరెడ్లకు బంధువు. అనవేమారెడ్డి పొత్తి వేమాంబిక సీతడు పెండ్లియాడెను.

అనవేమయిటిపాలు పొత్తియగు వేమాంబా మహాదేవికిన్
ఘనుడయ్యల్లడ భూమిపాలునకు సంగ్రామస్థలీగాంశివుల్, -

అనవేమునికొడుకెవ్వరో తెలియదు. శ్రీ వీరభద్రారావుగారు (ఆం॥ చ॥ 3—263) "ఈ పైపద్యమందలి పొత్తియను శబ్దమునకు దౌహిత్రి (పుత్రికాయాః పుత్రి) యని యర్థము గ్రహింపవలయును" అని వా-సినారు. (శృం॥ శ్రీ॥ పుట 290) శివలీలా విలాసములో అవతారికలో అల్లారెడ్డిభార్య వేమాంబికయనియును "చోళ చక్రేశ్వర సూనుడగు భీమలింగరాజు" కూతురనియును కలదు.

"భరిత శ్రీనిధియు మ్మహీరమణు డొప్పన్ చోళచక్రేశ్వర
శ్వర సూనుండగు భీమలింగ మనుజేంద్రశ్రేష్ఠు సత్పుత్తి భా
స్వరకారుణ్య దశాజనావన విధా సంధాతి వేమాంబికన్
వరియించెన్ జతిభక్తి గౌరవ దృఢ వ్యాపారరీత్యంబికన్.

కా॥—1—32.

పై చుట్టరికమును సందేహించుటకు వీలులేదు. చోడచక్రేశ్వరునకు భీమలింగమనియును, అనచేవుడనియును ఇర్వ్వురు కుమార్లున్నట్లు భావించవలసియున్నది. అనదేవుని రాజమహేంద్రవరశాసనములో ఈ యూహను బలపరచుసంగతులేవియును కానరావు. కాని యిట్టిసంబంధబాంధవ్యములానాడు కలవు. అల్లాడరెడ్డి పెద్దకుమారుడు వీరారెడ్డి భార్య హంరాంబ. ఆమె కాటయవేముని పొత్తియనియును, కాటారెడ్డికూతురనియును, హరిహరరాయల దౌహిత్రియనియును కోరుమిల్లి శాసనములోనే కలదు. దీనినిబట్టి కాటయవేమునికుమారుడు కాటయకు హరిహరరాయల కూతురునిచ్చి వివాహము చేసినట్లు తోచుచున్నది. పరిభాకరశాస్త్రిగారు పొత్తిం కాటయవేమ యేశ్యాదిశ్లోకములో.

"వుత్కృం కాటయవేమయు క్షితిపతేః అనియును పొత్కృంచ కాటప్రభోః అనియును ఉండవలెననియును, అది శాసనోత్కీర్ణమని తప్పనియును, వ్రాసినారు. (శృం॥ శా॥ వుటలు—286—287). ఈ యూహ సరియైనదని మా అభిప్రాయము. కాటయ వేమునకు కాటయయను కుమారు డున్నట్లు ఇతర ఆధారములు లభించి యుండలేదు. కుమారగిరియను ఒకే కొడుకుకలడు. ఆతడు చనిపోవుటచేతనే రాజమహేంద్రిరాజ్యము అతనితల్లికి సంక్రమించినది. ఈనాడు ఈ దేసట్టి రెడ్లను క్షత్రియులుగ పరిగణింపబడినట్లు స్పష్టము. అందుచేతనే నిశ్శంకకొమ్మన"

వరకమలాప్తవంశమున గాంచి యుమోఘమూర్తగా ।
దరమునమించి శాంభవ కథా సరణిన్మదినుబ్బి యుల్లస
ద్ధరతమత పరివర్తన ముడంబు వహించి తనర్తు రింపుసొం
పరుదుగ రామభద్రుడును నల్ల నృపాలక వీరభద్రుడున్॥

ఇది పరియైనవే యనుటకు శాసనాధారమునుకలదు. కోరుమిల్లిశాసనములో Ep. XIII. 241 to 259 లో

.....రాజ్యం రాజమహేంద్రి రాజ్యమకరో దల్లాడభూమీశ్వరః
శచీవశక్రస్య శివేవశంభోః పద్మేవసా పద్మవిలోచనస్య
వేమాంబికా చోడ కులేందు భీమభూపాత్మజా భూన్మహితాస్యజాయా
శ్రీవేమ భూమీశ వీరభద్రిభూనాథ దొడ్డయితిపాన్నభూపాః
అల్లాడశౌరేరభవన్ కుమారాస్తస్యాం యథాపంక్తి రథస్యచక్రాః"

వీనిబట్టి సందేహమునకు తావులేదు. అనవేమారెడ్డి తన కూతును చోడభక్తి రాజున కిచ్చి పెండ్లిచేసెను. ఈ చోడభక్తిరాజు కుప్పసిద్ధుడు. మహా పరాక్రమశాలి. మహా శైవభక్తుడు. అనవేమచోడునితండ్రి. ఈ చోడులు క్షత్రియులుగా పరిగణింపబడిన వారు. రెడ్లు చతుర్థవంశజులనియే శ్రీనాథాదులచే వర్ణింపబడినారు. శ్రీనాథుడు కాశీ ఖండములో వేమారెడ్డి ఈశ్వరార్చనము చేయు నవసరము వర్ణించుచు, ఆతడు ఆఘు మర్షణస్నాన మాచరించెననియును, మూలమంత్రోచ్చారములతోడి మంత్రించిన భూతి ధరించుననియును, 'పాత్రిసాదపంచాక్షరీ'యుక్తపూజనము సల్పుననియును వ్రాసినాడు. వీనినిబట్టి వీరు క్షత్రియులుగా భావింపబడుచున్నట్లు ద్యోతపడుచున్నది. కాని శ్రీనాథాదులు కంతోక్తిగా వీరు చతుర్థ కులజులని చెప్పియున్నారు. ఈ యుభయాభిప్రాయములను సమర్థించుట చాల కష్టము. కాని ఈ రెడ్లు క్షత్రియజాతిచ్యుతులైన శూద్రులు

లుగా భావింపబడినట్లు స్పష్టము. వీరిలో కొందరు యజ్ఞోపవీతమును ధరించుచున్నటుల తోచుచున్నది. క్షత్రియధర్మమైన ప్రజాపాలనాదికమును సమర్థతతో నిర్వహించినారు. దుష్టశిక్షణమును శిష్టరక్షణమును చేసినారు. అవైదికములును, పరదేశ సమ్మద్భూత ములు నగు మతములనుండి హిందూమతమును రక్షించి పునరుద్ధరించినారు. అట్టి వీరి రంతె క్షత్రియులెవ్వరు?

అల్లాడ్డి వేమారెడ్డి

అల్లాడరెడ్డి పెద్దకుమార్డు వేమారెడ్డి మహాపరాక్రమవంతుడు. వీరత్వమునను ఈతడు అల్లాడరెడ్డి కొమార్ల్లలో మేటి. ఈని సహాయమునసే రాజమహేంద్ర రెడ్డి రాజ్యము విస్తరించెను. ఈతడే అతని తల్లికి పరాయమగనుండి, రాజ్యమును శత్రువుల నుండి కాపాడెను. ఈతడే వీరభద్రారెడ్డిని ప్రేరేపించి, శీనాధునిచే కాశీఖండము తెలుగు చేయించెను. ఈతని విజయములనట్లు శీనాధుడు పేర్కొన్నాడు.

కొని యొంగంచుకములో సముద్భటనటద్ఘోటీఘటప్రౌఢి గ్రై
కొనియెన్వేడుక జీడికొట మహిపక్ష్మోణిసుల్లాడజే
కొని యెన్మాకవరబు వీకమదవద్ఘోరారి సంహారియై
ఘనుడల్లాడ మహీశువేమన నిరాఘాటైక ధాటీగతిన్॥
నప్తమూడియూరాయు చంద్రబింబాననా చికురవల్లరులపై జిన్నిలువ్వ
ర్ఘూడె జంతుర్నాటి జననాథశుద్ధాంత కుచకుంభములమోది కుంకుమంబు
బారహాద్రొంతి భూపాల లీలావతీ గండస్థలంబుల గలికినవ్వ
కలువ పల్నాడ్డాది కటకాధిపతి వధూసీమంత వీధులజేయచుక్క.—

వీరభద్రారెడ్డినిగూర్చి వ్రాయుచు—

ప్రాకట విక్రమస్ఫురణ రాజమహేంద్రము రాజధానిగా
నేకసితాపత్రమువ నేలెను వీరనృపాలుడుత్తమ
శ్లోకుడు వేమశౌరియునుజుండు సమున్నతవైభవాఢ్యుడై
చీకటియున్ గళింగయును జిల్కసముద్రము సింహశైలమున్.

అని రాజ్యవిస్తారమును చెప్పినాడు.

ఆశ్వాసాంత పద్యములలో వీరభద్రుడు

కసివిమికోట వెంకటాయి కప్పకొండ కిల్లెడాది
విరోధిరాజుల హాలహాలమునియును, ధారాపట్టణ సార్వభౌమ
సురథాణ్డక్పోవహారితమునియును స్తుతింపబడెను.

వీరిరాజ్యము ప్రస్తుతపు తూర్పుపశ్చిమ గోదావరి జిల్లాలుగల ప్రదేశమంతటైనయును స్థిరముగా నాటుకొనియుండెను. వీరిపాలనము ప్రజారంజకముగ నుండెను.

వేమ వీరభద్రారెడ్డు—లింగనాయుడు.

లింగమనాయునికిని పెదకోమటి వేమారెడ్డికిని జరిగినయుద్ధములు ఇదివరలో కొండవీటిరెడ్ల చరిత్రములో వర్ణింపబడినవి. లింగమనాయుడు పెదకోమటి వేమారెడ్డిని జయించి, రాజమహేంద్రవర రాజ్యముపై దండెత్తెను. ఈ ధాటిలో వేమ వీరభద్రారెడ్డు ఓడిపోయి సంధి గావించుకొనిరి. వెలుగోటివారి వంశావళిలోని పద్యములలో లింగనాయని ఈవిజయము ప్రశంసించ బడియున్నది. (వెలుగోటివారి వంశావళి-మద్రాసు యూనివర్సిటీ ప్రచురణము-పుటలు 41-42) ఈ పరాజయముతో వేమ వీరభద్రారెడ్డు బలహీనులైరి. ఒకప్రక్క ఒడ్డరాజులను, మరియొకప్రక్క విజయనగర రాజులును విజిగీషువులై, వీరి రాజ్యముపై ఒత్తుకొని వచ్చుచుండిరి. కొండవీటిరాజ్యము నాశనమై పోగానే రాజమహేంద్రారెడ్డిరాజ్యము నిలుచుటకు అవకాశము ఆనాటి రాజకీయ పరిస్థితిలో లేకపోయెను. క్రీ. శ. 1444 సంవత్సరమునకు పూర్వమే విజయనగరాధీశుడగు ప్రౌఢదేవరాయులు రాజమహేంద్రవర రాజ్యముపై దండెత్తి వేమ వీరభద్రారెడ్డిని జయించెను. వేమవీరభద్రారెడ్డి యుద్ధములో నిహతుడైయుందురు. అంతతో ఈరెడ్డి రాజ్యము అంతమాయెను. ద్రాక్షారామ భీమేశ్వర దేవాలయములోని ఒకశాసనములో (S. I. I. IV-no. 1375) ప్రౌఢరాయలు రాజమహేంద్రవర రాజ్యాధిపతియని చెప్పబడినది. రాజమహేంద్రవర రాజ్యము ప్రౌఢదేవరాయుల పాలనములో విలీనమవలేదు. కొలది సంవత్సరములలో కపిలేశ్వర గజపతి ఈరాజ్యమును జయించి ఒడ్డరాజ్యములో కలుపుకొని సుస్థిరముగా పాలించునట్లు శాసనములు చాటుచున్నవి.

వడ్డాది అప్పారావు.

రెడ్డిపుట్టుక

౨

రాష్ట్రికూట వంశోద్భవుల్ ♦ రడ్డులంచు
రూఢిపఱచుచు హంపిలో ♦ ప్రోలిరెడ్డి
ప్రవాసెనొక శాసనంబట్లు ♦ పల్వారనిరి
రవికులోత్పన్నులని మన ♦ డ్డివరుల.

౩

మాన్యఖేతంబు చాలించి ♦ మహితకీర్తి
గొన్నరాష్ట్రి కూట్వంశజు ♦ లన్న నెవరు?
రవికులాంతర్గతంబున్నై ♦ రాణజెందు
చంద్రవంశాన్వయులునగు ♦ సాత్యకేయు
లంచు నుడివెడి శాసనా ♦ ద్యఖిలకృతులు.

౩

పదినైదు శతాబ్దపు ♦ ప్రముఖులందు
నాగిరెడ్డియు వేమభూ ♦ నాథుఁడొకఁడు
దాము రవివంశజులమని ♦ దానశాస
నములు లిఖించి రవి ప్రమా ణములు గావె?

౪

ఇంక ప్రాచీనులగు వార ♦ లిట్లు ప్రాసి
రవియు దార్కాణములుగాగ ♦ నలరుచుండు,
మన్మకుల వంశజుండని మారసాని
కేతిరెడ్డి శాసనము బ ♦ లెక్కడినిసూవె?

౫

సూతసంహితఁ గూర్చిన ♦ జేత సోమ
నాథుఁ డధ్యాత్మరామాయ ♦ ణమురచించె
ఘనుఁడు కాణాదపెద్దన ♦ కవివరుండు
రవికుల వంశ్యులందు ♦ రడ్డివరుల.

౬

సూర్యవంశజుఁడగు భీమ ♦ చోడుపుత్రి
వేమయల్లాడరెడ్డిని ♦ బెండ్లియాడె
చంద్రవంశ్యహరిహరు పుత్రి ♦ చారుగాత్రి
కాటరెడ్డిని జేపట్టె ♦ గాదె యిట్టు
లేన్ను ధృవపఱచెడి రెడ్ల ♦ యినకులంబు.

౭

హరిహరుని మన్మరాలగు ♦ హరిహరాంబ
కాటరెడ్డికి బుట్టిన ♦ కన్నెమిన్న
దనరె యల్లాడభూపతి ♦ తనయుఁడైన
వేమభూపాలు భర్తగా ♦ స్వీకరించి.

౮

అనవేమరెడ్డి భూపతి
తనయయు బెండ్లాడె చోడ ♦ ధాత్రిశు భర్తృ
శునిపుత్త్రి భీమ చోడుని
నినకుల సంజాతు నిట్టి ♦ వెన్నగలిగెనో.

౯

అయిన శ్రీనాథ సుకవీంద్రుఁ ♦ డలఘు కావ్య
ములను హరిపాదజులుగాగ ♦ ముచ్చటించె
మతవిభేదము లందిన ♦ మహిత కులము
నెఱుఁగడేమొ పూర్వాపర ♦ చరితలతఁడు.

౧౦

దేశకాలానుగుణ్యాలై ♦ తేజరిల్లి
తుదకు వాఖోపశాఖలై ♦ చెదరి రెడ్లు
పంట, రేనాటి, మోటాటి ♦ పాకనాటి
మొరస, మోధ్యాదీ నాములై ♦ వరలిరిలను.

౧౧

పల్లవాదిత్య నామాది ♦ పలుబిరుదులు
రడ్డిప్రభువులు ధరియించు ♦ రీతిఁజూడ
నాదిపల్లవ నరపతు ♦ లైనవారి
తోడ బంధుత్వములుగల్గు ♦ జూడదెలియు.

—♦ కొండవీటి రెడ్డి ప్రభువులు ♦—

౧

పదునాల్గు శతాబ్దంబున
సదమల రత్నఖని నాంధ్ర ♦ క్ష్మాతలమెల్లన్
విదిత యశోభవుండయి
ముదమున వీరప్రతాప ♦ భూపుండేలెన్.

౨

ముష్కర తురుష్కదాసులు ♦ ముమ్మరముగ
నమ్మహారాజు సీమల ♦ నాక్రమింప
ధంచి తండోప తండాల ♦ ముంచిపడఁగఁ
ఘోరులతి భీకరంబుగఁ ♦ బుడమిఁ గలిఁగె.

3

అభయంకర రణముల ♦ నాంధ్రవీరు
లెంతగా శౌర్యముంజూపి యేపుఁగొన్న
దుదకు నేకశిలాపురి ♦ తురకప్రభుల
కైవసంబయ్యె నేమందుఁ ♦ గాలమహిమ.

౪

ప్రాపయి హిందువు లెల్లరు
కాపయ నాయకునిగూడి ♦ కటకుతురకలన్
రాపాడి మోరుగల్లున
స్థాపించిరి రాజధాని ♦ చతురత మెఱయన్.

౫

అచటిమేటి చమూపతు ♦ లల్లనల్ల
నన్నిజాభ్యుదయమ్మున ♦ కానబడిరి
రాచకొండకు వెల్మవీ ♦ రవరులరిగి
తమదు రాజ్యాభివృద్ధికై ♦ శ్రములఁబడిరి.

౬

అల్లెదేసటి పోలయ ♦ యనువిభుండు
పంటరెడ్డి కులీనుఁడు ప్రాభవమున
నొక్కసైన్యాధిపతిగాగ ♦ నొప్పియుంట
నతని సుతుఁడగు వేమయ ♦ యశయమున
సైన్యములఁద్రిప్పి, దాటికృ ♦ ష్ణాస్రవంతి
పూంగినాఁ డాక్రమించెనా ♦ పుణ్యమేమొ.

౭

అచటి హింసా సురత్రాణు ♦ ననుసరించి
ధరణికోటను బాలింప ♦ తమ్ముమల్ల
ధాత్రిపుని నియమించియు ♦ ద్ధామశక్తి
రాజ్యమును విస్తరించెన ♦ ఖ్యాతిచయము
భయము దక్కి ప్రతాపంబు ♦ బైటబడఁగ.

౮

—♦ దేసటి వేమారెడ్డి ♦—

తన రాజధాని నద్ధంకిగా నొనరించి
పూంగినాఁడేలెనే ♦ పుణ్యమూర్తి
శ్రీశైల సామీప్య ♦ కృష్ణా స్రవంతికిఁ
జిత్రసోపానముల్ ♦ జెలఁగఁజేసె
నట్టు లహోబలు ♦ నాలయంబునగూడ
నిర్మించె నెవ్వాఁడు ♦ ధార్మికుఁడయి
అమరేశ్వరస్వామి ♦ కతిభక్తి నర్పించె
బంగరు కలశముల్ ♦ రంగుమీర
హరివంశ రామాయ ♦ ణాది కావ్యంబుల
గృతినొంది శాశ్వత ♦ కీర్తిఁబడసె
గీ. నగ్రహారంబులుగ జేసి ♦ యాతుకూరు
బ్రీతి మంచాలఁ వలివేరు ♦ పెరవలియును

బ్రాహ్మణోత్తముల కొసంగె ♦ భక్తిమీర
బ్రాతనల్లిలు లన్నిటి ♦ వరుసనిలిపె
దురకరాజులు హరియింపఁ దోలివారు.

౯

రామామాత్యుఁడు మల్లినాథుఁడును మం
త్రాంగంబులన్ మేటులై
భూమీశుం గడు నేర్పుమై నడుపఁగాఁ
బేల్సారె రాజ్యంబునం
దేమేమో ఘనదాన ధర్మ్రవ్రతముల్
హేమాద్రిఖండంబునం
దామోదించినిరీతి సల్పి నితఁడా
యారీతులన్ భక్తిచే.

౧౦

తనదు దాస్తాన కవిశంభు ♦ దానుజేసి
యాంధ్రభాష నెక్కుడు శ్రద్ధ ♦ నాదరించి
శాస్త్రవిదులను బోషించి ♦ శత్రుకోటిఁ
బారఁద్రోలె దేసటివేమ ♦ పార్థివుండుఁ
ప్రోలిరెడ్డి సుతుండు నా ♦ పూంగినాట.

౧౧

అడిగినట్టి వారి ♦ కమిత భూదానమ్ము
లొసఁగుచుండి సీమ ♦ నిర్ధకీర్తి
వరలిదాల్చెనితఁడ ♦ పరిమితభూదాన
పరశురామ బిరుదు ♦ ప్రాభవమున.

౧౨

చెరువులును బావులెన్నో న ♦ చ్చెరువుగాగ
సీమలో నిర్మితముజేసి ♦ సీమమొప్ప
నచ్చటచ్చట జలివేంద్ర ♦ లాదినిల్పి
ప్రజల సౌఖ్యాభి వృద్ధికై ♦ పాటుపడియె.

౧౩

అనుజులగు మల్లరెడ్డియు ♦ నన్నరెడ్డి
కొమరుఁడన పోతరెడ్డియు ♦ గూచ్చబావ
మఱఁది నూకయరెడ్డి లో ♦ బఱుప నరుల
వేమభూపాలు పాలన ♦ విస్తరిల్లె.

౧౪

అనపోత నాయఁడాతని
యనుజుడు మాధవునిగూడి ♦ యనిఁదారసిలన్
ఘనముగను ధరణికోటం
జెనకుచు బారంగద్రోలె ♦ సింహ సదృశుఁడై.

౧౫

కటకభూపాలుఁడైనట్టి ♦ గజపతింద్రుఁ
డిట్టు లొకమూఁడు దండెత్తి ♦ యితనిరాజ్య
మపహరింపఁ దలంపఁగా ♦ నమితశౌర్య
సాహసంబున నోడించి ♦ సాగనంపె.

౧౬

పరమపూజ్యాంధ్రలోక త ♦ ఃఫలంబు
సీమ నివసించు విబుధాళీ ♦ నోముపంట
కాపుజన సంఘమునకును ♦ గల్పతరువు
నాగనీపంట కులమహీ ♦ నాథుఁడొప్పె.

౧౭

పంచవింశతి వత్సరాల్ ♦ ప్రాభవమున
జగదభీష్టంగా భువి ♦ సాకి యతఁడు
స్వర్గధామంబు జొరగ వి ♦ శ్రాంతిఁగోరి
రాజ్యలక్ష్మి వరించెనా ♦ రాజసుతుని
పూజ్యపతి యగు నా ♦ యనపోతనృపతి.

♦ అనపోతారెడ్డి ♦

౧౮

మణికేశ్వరమునను ♦ మాపతికి నొసంగె
నారామ భూముల ♦ త్యంతభక్తి

శ్రీగిరి లింగంబు ♦ శ్రీశైమల్లినాథ లిం
గంబుల నిర్మించి ♦ ఖ్యాతినొందె
ముకుళపురిన్ తృణ ♦ ముగ నున్న పరదేశ
వ్యాపార సుంకముల్ వదలివైచె
రణమునకై వచ్చు ♦ ననపోత మాదయ
లను వెల్మవీరుల ♦ వెనుకకంపె
దన రాజధాని న ♦ ద్దంకినిఁ దొలఁగించి
కొండవీఁటున నెల ♦ కొల్సినాఁడు
గీ. కాటరెడ్డియు నల్ల నూ ♦ కయ్యరెడ్డి
భావుకులు దమ్ముడఁనవేమ ♦ పార్థివుండు
రాజ్యమును విస్తరింప ద ♦ ర్పంబు బూని
పుడమిబాలించె నాయన ♦ పోతనృపతి.

౧౯

ఒక్క సూర్యోపరాగాన ♦ నుత్సుకతను
పోతభూపతి కోడూరు ♦ పురవరంబు
బ్రాహ్మణులకు నల్లిల్లుగా ♦ బంచి యొసఁగె
వివిధదేశాల తనకీర్తి ♦ విస్తరింప.

౨౦

ద్వాదశ షష్టాబ్దము లీ
మేదిని బాలనమొనర్చి ♦ మేటినృపాలుం
డాదర్శ భూవరుండని
మోదంబున జనులు బొగడ ♦ బుణ్యుం డొప్పెన్.

౨౧

అనపోతరెడ్డి వర్యుఁడు
జనినన్ స్వర్లోకమునకు ♦ శాశ్వతముగ నా
యనుజన్మ్మలలో నొకఁడగు
నన వేమ నృపాలుఁడంత ♦ నధిపతి యయ్యెన్.

♦ అనవేమారెడ్డి ♦

౨౨

హేమాద్రి దానచిం ♦ తామణి రీతుల
వ్రత దాన ధర్మ్ములు ♦ వరుసలిపె
దనతండ్రి సోదరుల్ ♦ దారిజూపఁగ బ్రాహ్మ
ణాగ్రహారంబుల ♦ నచ్చటచట
మన్యమాపురము ని ♦ మ్మడిలంక, కొల్లూరు
పెదచెరుకూరులఁ ♦ బ్రీతినిచ్చె
మామిడి పెద్దనా ♦ మాత్యుండు మంత్రిగా
జేరికొల్వఁగ యశ ♦ శ్శీలఁగాంచె
రాజమహేంద్ర పు ♦ రంబును నిరవద్య
పుర్యాది దుర్గముల్ ♦ పోరఁగూల్చె
గీ. సింహపురిదాక రాజ్యంబు ♦ జేర్చియేలె
వెలమనృపతులదేశంబు ♦ వీఁకఁజొచ్చె
వాడపలి ప్రాంతమునదన ♦ ప్రతిభఁజూపి
విమల సత్కీర్తిపరుఁడన ♦ వేమనృపతి.

౨౩

వేనవేలుసువర్ణముల్ ♦ విరివిగాఁగ
సంస్కృత కవీంద్రులకువెద ♦ జల్లినాఁడు
ప్రాక్నముద్రాధిపతియము ♦ వణిజ వరుల
దేశవాణిజ్య సంపదల్ ♦ దీర్చి దిద్ది
ధీమహితుఁడగు నాయన ♦ వేమవిభుఁడు.

౨౪

ముల్లఁ గూరమ్మ దేవతన్ ♦ మోదమలర
నిలిపి పడిదరగ్రామంబు ♦ పలకలూరు
ముల్లగూరునొసంగెనా ♦ భోగములకు
దేవతాభక్తిమెజగ ♦ ద్ధితముగాగ.

౨౫

సరస సంగీతసాహిత్య ♦ చతురవచన
వివిధకళలాది బేర్గొన్న ♦ వేశ్యలకును
భూరి దేవాలయములకు ♦ పొలుపుమీర
సర్వమాన్యంబులిచ్చియ ♦ శంబుగాంచె
వివిధసీమల నాయన ♦ వేమనృపుఁడుఁ

౨౬

అష్టాదశవత్సరములు
విష్టపమున నేలుచుండ్రి ♦ విష్టపతుల్యున్
గష్టసుఖంబులంగాచెను
శిష్టజనోద్ధరణ సల్పి ♦ చిరకీర్తనుఁడై.

౨౭

మచ్చరము రాజ్యకాంక్షయు ♦ బెచ్చుపెరిగి
వెలమరెడ్డి నృపాలుర ♦ చలము హెచ్చి
నంతబవరములెన్నియో ♦ యాంధ్రభూమి
గల్గె జయమెవ్వరికిగాని ♦ గానబడక.

౨౮

పినవేదగిరి నృపాలుని
ననిలోఁదెగటార్చి వేర్చి ♦ యనవేముండున్
ఘనసింహతలాటబిరుదు
గొనియెన్ దనవైరివరుల ♦ గుండెలవియఁగన్.

౨౯

ఇట్టి రణరంగములమధ్య ♦ నేపుమీరి
వెలమ నృపతులతోఁ బోరి ♦ భీకరముగ
గడకు సింగయయనపోత ♦ కాంతువలన
నాజిలోవీరసర్గంబు ♦ నందెనితఁడు.

౩౦

ఇమ్మహీనాథుఁ డిటుల స్థ ♦ మించినంత
కొమరగిరి యనపోతని ♦ గూర్మిసుతుఁడు
రాజ్యభారంబుబూనెన ♦ రాతులెల్ల
నతనితోమైత్రి సలిపిరి ♦ చతురుఁడంచు.

౩౧

—♦ కుమారగిరిరెడ్డి ♦—

సంస్కృతభాషావి శారదత వసంత
రాజీయనాట్యశా ♦ స్త్రముర చించె
వింతగాసలిపి వ ♦ సంతోత్సవములవ
సంతరాజను పేరు జగతిఁగాంచె
కొమరుఁడంకస్థలిఁ ♦ గూర్చుండ ఘనతులా
పురుష దానంబుల ♦ బూన్కి-సలిపె
అవచితిప్పయ శెట్టి ♦ యఖిలద్వీపంబుల
వస్తువుల్ దేగవై ♦ భవతఁగొనియె

గీ. నాల్గుచెఱఁగుల రాజ్యాధి ♦ నాథులెల్ల
దనకుహితులుగ నుండఁగా ♦ ధరణినేలె
వినయవిద్యావివేకసం ♦ జనితకవికు
మారగిరిరెడ్డి భూపతి ♦ మహితయశుఁడు.

౩౨

ఆపదోద్ధారకుండునా ♦ నధికదాన
ధర్మగుణశాలిగానొప్పి ♦ తండ్రిఁబోలి
భోగదేవేంద్రుఁడనిప్రజల్ ♦ బొగడుచుండ
కొమరగిరి పదునేడేండ్లు ♦ సమతనేలె.

౩౩

చీనిచీనాంబరాల్ గంధ ♦ సింధురమ్ము
పరిమళించెడి కర్పూర ♦ పాదపములు
ఘుమ ఘుమాయించుచుండ సం ♦ కుమదద్రవము
నాణిముత్యాల సరులును ♦ హారులు కరులు
దేశదేశాలదెప్పించి ♦ తేజరిల్లె.

౩౪

నీమమొప్పారగాటయ ♦ వేమనృపతి
విపులరాజ్యంబు రక్షించు ♦ వీరవరుఁడు
తోడునీడయి యుండనే ♦ కీడులేక
శాంతియుతమగుపాలన ♦ జరపెనితఁడు.

౩౫

తనదు ప్రతినిధిగాజేసి ♦ దనయనుంగు
సుతుని వీరాన్నపోతభూ ♦ పతినిరాణ్మ

హేంద్రపురినిల్పి రాజ్యంబు ♦ నేలినాఁడు
దర్పమునగొండవీటి నీ ♦ ధాత్రిపుండు.

3ఀ

వీరాన్నపోతవర్యకు
మారుఁడు దనముండెయెట్లో ♦ మరణింపగన్
ఆరాజమండ్రి రాజ్యము
నేరుపుమైకాటవేమ ♦ నృపతికొసంగెన్.

3౭

పెంచివెద్దఁజేసి ♦ వృద్ధికిదెచ్చిన
పుత్రమరణమునకు ♦ బొగిలిపొగిలి
కొమరగిరియు దనదు ♦ కొండవీట్రాజ్యంబు
వారసులకు నదలి ♦ పరముజెందె.

3౮

వంశముఖ్యుఁడు పెదవేమ ♦ పార్థివుండు
కొండవీఁడాక్రమింపఁగా ♦ గోరెనంత
కాటవేముఁఎదిర్చి సం ♦ గరములెన్నో
సల్పిననురాజ్యలక్ష్మీవ ♦ శంబుగాక
జేరెపెదవేమ పార్థివ ♦ శేఖరునకు.

— ♦ పెదకోమటి వేమారెడ్డి ♦ —

3౯

నిజబాహుబలముచే ♦ నిర్జించిపాలించెఁ
గొండవీడ్సురమునా ♦ ఖండలువలె
వీరనారాయణ ♦ బిరుదాంకుఁడయ్యెదే
వరకొండ వెల్మలఁ ♦ బారఁద్రోలి
యమరుకావ్యమునకు ♦ వ్యాఖ్యతానెరచించి
సర్వజ్ఞబిరుదంబు ♦ నరవిఁగొనియె
విద్వాంసులందఱిఁ ♦ బ్రీతి గాఁగనుచుండి
సంస్కృతభాషయ ♦ శంబునిలిపె.

గీ. పండితుండగు వామన ♦ భట్టుచేత
సంస్కృతంబున వ్రాయించె ♦ చరితమెల్ల

వేదగిరిరాజు ననిలోన ♦ వెదకిచెండె
వీరుఁడావెదకోమటి ♦ వేమనృపతి.

౪౦

శ్రీనాథకవినివిద్యా
స్థానాధిపుఁ జేసిసర్వ ♦ సంస్థానములన్
మానిత యశోధనమ్ములఁ
బూనిక నార్జింపఁ బంచెఁ ♦ బుధపూజితుఁడై.

౪౮

గృహరాజ సౌధమున న
త్యహమును వసియించెశిల్పి ♦ తత్వజ్ఞుఁడనన్
ఇహమున నేరాజ్యంబున
"నహి" యీనిర్మాణమనిజ ♦ సంబులుమెచ్చున్.

౪౯

పొన్నపలిఁ కనుపూరులు ♦ భూసురులకు
నగ్రహారంబులుగ జేసి ♦ ఖ్యాతినందె
ములకలూరును బండారు ♦ పలియుమున్ల్లఁ
గూరమా దేవతకునిచ్చి ♦ పేరుగాంచె.

౫3

సింగనామాత్యుఁ డనుమంత్రి ♦ శేఖరుండు
బ్రజ్ఞమైరాజ్యతంత్రంబుఁ ♦ బలుకమెచ్చి
ఛత్రచామరాందోళికా ♦ చయమునిచ్చి
యగ్రహారంబుల నొసంగి ♦ ఖ్యాతిఁగాంచె.

౫౫

గన్నభూపాలు సత్పుత్రి ♦ కామతల్లి
సూనమాంబను బెండ్లియై ♦ సుతులఁగాంచె
నామె సంతానముగరం ♦ బనెడిచెర్వు
నిర్మితముజేసి పేరొందె ♦ ధర్మబుద్ధి.

౫౫

కదసగాండీ విఁగనొబ్బ ♦ గండఁడొది
బిరుదముల నేకముందాల్చి ♦ వెలమప్రభుల

దండయాత్రల నన్నిటి ♦ దరిమికొట్టి
నిలిపెనీరెడ్డిరాజ్యంబు ♦ నిపుణుఁడగుచు.

౪౬

ఫిరోజిషాయను గుల్బర్గ ♦ ధరణివిభుఁడు
దనకునెచ్చెలియైసాయ ♦ మొనరఁజేయ
వీరవరుఁడయి కాటయ ♦ వేమఁతోడ
రాచకొండాది విభులతో ♦ రణములెన్నో
నల్పెజయలక్ష్మి యెవ్వరి సరకుగొనదు.

౪౭

ముల్లగూరమ్మదేవత ♦ మోదమొంద
గుడియు బ్రాకారమొక్కటి ♦ గోపురాలు
విశ్వమోహనముగ గట్టె ♦ వేమవిభుఁడు
ముల్లగూరున ప్రజలెల్ల ♦ నుల్లసిల్ల.

౪౮

వేదగిరిరాజుఁజంపిన ♦ విధమెఱింగి
వీకమైలాగ యనపోత ♦ విభులు రేగి
ఘోరరణములు సల్పిదు ♦ ర్వారముగను
దుదకుపెదవేమ భూపాలు ♦ ద్రుంచిరందు
రాచవేమ సుతుండంత ♦ రాజ్యమందె.

—♦ రాచవేమన ♦—

౪౯

నాల్గువర్షంబులేలెను ♦ నాల్గుచెఱఁగు
లెట్టిపాలన నల్పెనో ♦ యెఱుకపడదు
రాచవేమనకొండవీ ♦ ట్రాజ్యమందు
భూరిసంతాన సాగరం ♦ బునకుకాల్వ
యొండునిర్మించి విఖ్యాతి ♦ నొందెనతఁడు.

౫౦

రాచకొండ నృపాలురు ♦ రణమునందు
దేవతా ఖడ్గమొకదాని ♦ దెచ్చియుండ
వైరిలింగయ కేమని ♦ పలుకుమనెనో
నందిపోతకతారి శ్రీ ♦ రాధసుకవి
బంపి తెప్పించు టొకకార్య ♦ భరముబూనె.

౫౧

ప్రజలకీ వేమవర్ముని పాలనంబు
వచ్చలే దండ్రుపన్నులు ♦ హెచ్చుకతన
నాయసంతృప్తిగలయట్టి ♦ యల్లుఁడెవఁడీ
వెనుకఁగాఁబొంచి యీవిభుఁ ♦ దునిమెనంట

౫౨

ఆరాచ వేమనార్యుని
గారాపుందమ్ముఁ డంద్రు ♦ గావేమకవిన్
ధారుణి యోగీశ్వరుఁడయి
కారణజన్మకవి యనగ ♦ ఖ్యాతివహించెన్.

౫౩

తనసుధామధురోక్తుల ♦ దన్పఁబ్రజల
గన్పడినరాళ్లపై నెల్లఁ ♦ గవిత్రవాసి
శిలలఁ బలికించిగీతాల ♦ నిలపెనంద్రు
వేమసుకవీంద్రునెంతని ♦ వినుతిజేతు
పరుసవేదిని గాంచిన ♦ బరమయోగి.

౫౪

పూజ్యమా కొండవీటిసా ♦ మ్రాజ్యమెల్లఁ
గైవశంబయెమెల్లన ♦ దేవరాయ
నరపతికి, రెడ్డిరాజ్యవి ♦ నాశనంబు
గాలవశమున గల్గుట ♦ గానుపించు.

౫౫

కాకతీయాంధ్ర రాజ్యంబు ♦ కలిమిదగ్గి
రడ్డిరాజ్యంబుశతవత్స ♦ రములుచెల్లె
గాలచక్ర పరిభ్రమ ♦ ణాలఁదెలియఁ
గాలముందాటనేరికిఁ ♦ గాదుగాని.

౫౬

దేవబ్రాహ్మణ విద్యావి ♦ దేశవణిజ
సంపదలనెల్లగాపాడి ♦ పెంపుఁజేసి
కీర్తిగొన్నారవీరెడ్డి ♦ నృపతులెల్ల
నాంధ్రలోకంబు హర్షింప ♦ ననవరతము.

౫౭

ముష్క-ర తురుష్క-పాలన ♦ మునకురోసి
యాంధ్రదేశంబునకు గొప్ప ♦ యానకట్ట
గాగనీరెడ్డిరాజ్యంబు ♦ గ్రాలుచుండఁ
దురకవాహి నిరాకుండఁ ♦ దొలఁగెనపుడు.

౫౮

కొండవీటిదుర్గ ♦ కోటలు పేటలు
పాడువడిన విపుడు ♦ జూడఁగలము

అచటగానబడెడి ♦ యఖిలవస్తువులందు
పూర్వవైభవముల ♦ పొలుపుదెలియు.

—♦—

—♦ రాణ్మహేంద్రపుర రెడ్డి ప్రభువులు ♦—

పదియునాల్గు శతాబ్దంపు ♦ ప్రాభవమున
నాంధ్రహింసూ సురత్రాణుఁ ♦ డైనపిదపఁ
గాపన్నృపతి గోదావరీ ఖండమునకు
దనదుతోబుట్టు నల్లుని ♦ దర్పశాలి
మంచికొండ కూనారెడ్డి ♦ నెంచియొంచి
కోరుకొండ నేలుమటంచుఁ గూర్మిఁబంచె.

౨

కోరుకొండకు బోయియా ♦ కూనరెడ్డి
దుర్గమొక్కటి నిర్మించి ♦ తురకచయము
నడచి పాలించెనంతట ♦ నతనిసుతుఁడు
ముమ్మడీంద్రుఁడు రాజయి ♦ ముదముగొలిపె.

3

—♦ ముమ్మడి నాయకుఁడు ♦—

అంగర సీమయు ♦ జాంగలునాట్సీమ
కురవాటి సీమయు ♦ గోనసీమ
కొత్తాముసీమయు ♦ గోదావరీనదీ
సారభూఖండాల ♦ జనులనేల
బూనియు నిజరాజ ♦ ధానికోరొక్కండను
నిలిపి శత్రులనెల్ల ♦ నులిమివైచి
లక్ష్మీనృసింహునా ♦ లయము కోరొక్కండను
గట్టించి రెండూళ్ల ♦ కానక్నిచ్చి
ముప్పదేడులు రాజ్యంబు ♦ మోదమునను
జేసి సత్కీర్తినార్జించె ♦ చెలువుమెరయ
మంచికొండ కూనారెడ్డి ♦ మాన్యసుతుఁడు
ముమ్మడీంద్రుఁడాప్రభువువర్యుబొగడవశమె

౪

జ్ఞాతివైరంబు బూనక ♦ నీతిదమ్మి
సింగనృపతిని గన్నయన్ ♦ చేతిక్రింద
నుంచి పరిపాలనంబిచ్చి ♦ కాంచెఁగీర్తి
భ్రాతృప్రేమంబు జూపిన ♦ రాజనంగ
వైష్ణవమతానురక్తి నీ ♦ ప్రభుఁడు శిష్యుఁ
డై పరాశరభట్టును ♦ యార్యునకును
దనదురాజ్యమునందామ ♦ తంబువృద్ధిఁ
గాఁజేసెను సత్కీర్తి ♦ కాముఁడగుచు.

౫

పంచ పాండవులనురీతిఁ ♦ గాంచెనితఁడు
పుత్రపంచకమును జనుల్ ♦ బొగడుచుండ
నగ్రజుఁడు కూనరెడ్డియు ♦ నన్నరెడ్డి
వరుస గాటమరెడ్డియున్ ♦ ధరణిపతులు
నతనితర్వాత బొలించి ♦ ఖ్యాతిగనిరి.

౭

దేవతాసౌధ నిర్మాణ ♦ దీక్షఁబూని
వాని బోషింపభూముల ♦ దానమిచ్చి
తండ్రిబోలిన తనయులు ♦ దారులనెఱి
యశము నార్జించి నారలీ ♦ యవనిపతులు.

౮

వీరికాలమునకు ♦ బోరులుహెచ్చైన
వెల్మ వీరవరులు ♦ భీమపురిని
గాపసార్వభౌము ♦ గదిసి దోర్బలమున
హతముజేసిరంత ♦ నాహవమున.

౯

—♦ కొండవీటి ప్రభుత్వము ♦—

వీరిజాడ పిదప ♦ నేరికిదెలియరా
దొక్కవేళనందె ♦ స్రుక్కినారొ
యైనగొండవీటి ♦ యధిపతి యనపోత
విభుని పాలనంబు ♦ వెలిఁగె నిచట.

౧౦

అతనిపాలనమున ♦ కడ్డు దగిలిభక్తి
రాజుమొదలుగాగ ♦ ప్రభువతంసు
లాక్రమించినంత ♦ నారాజ్యభాగంబు
విడచిపెట్టి కొండ ♦ వీటినేలె.

౧౧

కొండవీటిరాజ్య ♦ కువలయ పతియన
వేమనృపతి మరల ♦ వీకవెడలి

కోరుకొండలోని ♦ కోటలంగూలిచి
సీమలేకముగను ♦ జేర్చియేలె.

౧౨

ఆతనిపిమ్మట కొమరగి ♦ ర్యాఖ్యనృపతి
కైవశంబయె రాజ్యంబు ♦ క్రమముగాను
కాటరెడ్డి వేమారెడ్డి ♦ ఖ్యాతిఁబడసి
యా ప్తబంధువై పాలన ♦ మంతజరుప.

౧౩

—♦ కాటయ వేమారెడ్డి ♦—

కొమరగిరికి నరవర్యుని ♦ కూర్మిబల్మి
రాణ్మ హేంద్ర రాజ్యంబున ♦ ప్రతిభవడసి
వీరవర్యుఁడు కాటయ ♦ వేమనృపుఁడు
పాలనమొనర్చె నచ్చటి ♦ ప్రజలుమెచ్చ.

౧౪

కొమరగిరి సామంతుఁడై ♦ కొన్నియేండ్లు
కొన్నియేండ్లు స్వతంత్రుఁడై ♦ కోర్కెమీర
దీక్ష ముప్పదివత్సరాల్ ♦ తెరిపిలేక
యేలినాఁడెల్ల నృపతుల ♦ నేపడంచు.

౧౫

తూర్పుదేశాల నిర్జించి ♦ దుర్గమునందు
దర్పశాలి వీరాన్నపో ♦ తవిభుగూడి
గోపినాథునకును మొక్కు ♦ కొనియెసంగె
కొమరగిరి భూపుడనపర్తి ♦ గూర్మినిడఁగ.

౧౬

వింధ్యాద్రిమొదలుగా ♦ వివిధ ప్రదేశముల్
సింహాద్రివరకును ♦ జేర్చియేలె
పాలకొలను సర్వ ♦ వరముద్రాశ్రీరామ
దేవాలయంబుల ♦ దీక్షగనియె
వీరుఁడై కోమటి ♦ పెదవేమ భూపాలు
రణమున నెదిరించి ♦ రాజ్యమేలె
సంస్కృతవిద్యావి ♦ శారదుఁడైకాళి
దాసకృతములకు ♦ వ్రాసెవ్యాఖ్య

గజపతులతోడ నైరంబు ♦ కతననెన్నో
కదనముల్ గల్గినను లెక్కగనకపోరె
నౌరయల్లాడరెడ్డిసా ♦ యపడనేలె
విపులరాజ్యంబు కాటయ ♦ వేమనృపతి.

౧౭

రాణ్మ హేంద్రమునమా ♦ రకొండేశ్వరులనుబ్ర
తిష్ఠింపగాజేసె ♦ దేవిచేత
గోపవరంబును ♦ గోపినాథస్వామి
కర్పించిభక్తిచే ♦ ఖ్యాతినొందె
నౌబలార్యాదుల ♦ కగ్రహారములిచ్చి
బ్రాహ్మణోత్తములందు ♦ భక్తిజూపె
మల్లవరంబను ♦ మహిత్రాగహారంబు
నరసింహ పండితు ♦ నకునొసంగె.
ఫిరోజిషా వెల్మవీరులు ♦ వీకతోడ
సాయపడు నన్నెచోడుని ♦ సంగరమున
గుండుగొలను ప్రాంతమ్మున ♦ గూలెనకట
కడకు గజరావుతిప్పని ♦ ఘాతబలిమి.

౧౮

కాలగతిదప్ప నెవరికిన్ ♦ గాదుగాన
నపుడె కాటయవేముని ♦ యాప్తసైన్య
దశసహస్రంబు భీతిల్లి ♦ తారసిల్ల
జాలకను నన్నదేవుని ♦ శరణుజొచ్చె.

౧౯

ఎంతకాలము జరగెనో ♦ యిట్లుమరల
రేగి దొడ్డయ యల్లండ ♦ రెడ్డినృపతి
యన్నదేవు జయించిరా ♦ జ్యాధిపతిగ
గొమరగిరి నాముబ్రభుపుత్రు ♦ గూర్మినిలిపె.

౨౦

అతఁడుగొన్ని నెలలె ♦ యవనిబాలించిన
ద్గతికిజేరినంత ♦ నతనియనుజ
యమల గుణగణాంబ ♦ యనితల్లికైవశ
మయ్యెరాజ్యలక్ష్మి ♦ నెయ్యమొప్ప.

౨౧

—♦ అల్లాడరెడ్డి ♦—

అల్లాడరెడ్డి భూపుం
డల్లననామె ప్రతినిధిగ ♦ నవనీశుండై
చెల్లించితనదు దర్సం
బెల్లెడలఁ బదేండ్లురాజ్య ♦ మేలెన్‌వీఁకన్.

౨౨

జనవిభుని పుత్రులందున
ననితల్లికినీడుజోడు ♦ నానొప్పుయశో
ధనమూర్తి వీరభద్రుం
డనితల్లిం బెండ్లియాడి యధిపతియయ్యెన్.

౨౩

—♦ వీరభద్రారెడ్డి ♦—

చిల్క-సరసుదాక ♦ జెండాడు శత్రువీ
రులను జయస్తంభ ♦ ములను నిలిపె
భానుదేవుఁ జయించి ♦ ప్రబలాధివీరుఁడై
పొలుపారఁగఁ గళింగ ♦ భూమినేలె

తెలుఁగుబాసకు వన్నె ♦ దెచ్చినశ్రీనాథ
కవిచేత గృతినొందెఁ ♦ గావ్యములను
కంచిపంచారామ ♦ కాశిశ్రీగిరులందు
స్వాములసేవించి ♦ భూములొసఁగె.

పరహితాచార్యవైద్యుని ♦ పటిమఁగాంచి
కలువచేరను గ్రామంబు ♦ గానుక-నిచ్చె
పట్టమహిషియా యనితల్లి ♦ వాక్కు-నింపి
వీరభద్రానృపుండు వి ♦ వేకశాలిన్.

౨౪

ఈనృపాలుని సామంతుఁ ♦ డెన్నదగిన
వాసిరెడ్డి కులీంద్రుఁడై ♦ వరులువాఁడు
పోతవిభుఁడొన్న దేవళాల్ ♦ ఖ్యాతినిల్పెఁ
బీఠికాపురమందున ♦ విమలభక్తి.

౨౫

తాళవృక్షంబులిచ్చట ♦ దక్కువైన
నాల్గులక్షల దెప్పించి ♦ నాఁటెనితఁడు
కమ్మవంశజులందున ♦ ఘనయశుండు
మన్నె దేవేంద్రుఁడనిజను ♦ లెన్నుచుండ.

౨౬

ప్రజలసౌఖ్యాళికిటుపాటు ♦ బడుచునుండి
వెలమప్రభువగు లింగయ ♦ వీరవరుఁడు
రణమొనర్పంగ రాఁబరా ♦ క్రమముజూపి
వీరసర్గంబునొందెనా ♦ వీరనృపతి.

౨౭

ఆంధ్రజనులకు సంతాప ♦ మతిశయిల్ల
రాణ్మహేంద్ర పురంబున ♦ రడ్డిరాజ్య
మస్తమించెను వీరభ ♦ ద్రానృపుండు
బ్రాణముల నాహవంబున ♦ బాసినంత.

౨౮

రెడ్డి, వెల్మ, నృపాలుర ♦ రడ్డికంబె
యాంధ్రభూమిని స్థిరమయి ♦ యలరకున్నె
యొండొరులకును వైరంబు ♦ లుద్భవిల్లి
యతిశయిల్లి వారలపుట ♦ మార్చకున్న.

౨౯

వివిధసీమల శాసనాల్ ♦ వెలయఁజేసి
గ్రంథముల్ వ్రాయఁజేయస ♦ త్కవులపూన్కి-
నీనృపాలురచరితంబు ♦ లింతవరకు
తేట తెల్లంబులయ్యె శో ధించిచూడ.

—♦ కొత్తభావయ్య చౌదరి ♦—

—:♦:—

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B145
పుస్తకం పేరు	రెడ్డి పంచిక
తారీఖు	24 December 2025
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	469
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేవి పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	